

జ్ఞాన యోగం
విచారణ
బ్రహ్మజ్ఞానానందము


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖



మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓం.

పరబ్రహ్మణేనమః

బ్రహ్మజ్ఞానానందము.

ఇది

పెర్వర్గ జమీదారు

యర్రా రామస్వామి నాయనిచే

రచియింపబడినది.

మొదటికూర్పు 1000 ప్రతులు.

ఈగ్రంథమునందు 1 వ పేజీమొదలు 126 వ పేజీవరకు
గ్రాక్ యిండస్ట్రియల్ మిషన్ ముద్రాక్షరశాల
యందుముద్రింపబడి-

127 మొదలు 381వ పుటవఱకున్న గ్రంథాదినికల
గ్రంథప్రభాకరున్ను-
తెనాలిపుర్ పు॥ వి. వి. రమణారావుపంతులుగారి
శ్రీసావామినీ ముద్రాక్షరశాలయందు
ముద్రింపబడినది.

1913.

 వెల రూ 2—0—0

ఓమ్

జగద్గురువేసమ

బ్రహ్మజ్ఞానానందము.

గ్రంథ పీఠికావము

భగవంతుని కృపవలన ప్రకాశించుచున్న ఈప్రపంచము చరా—చర—భూతములచే శోభించుచున్నది. వాటి—వాటి—చర్యల స్వభావము ఈగ్రంథమువలన విశదమగును.

1 శ్లో॥ (1) చంద్ర—చందనయో ర్మధ్యే శీతలం సాధు సంగతం.

1 శ్లో॥ (2) సూర్య—అగ్న్యోర్మధ్యే —ఉష్ణం—దుర్జన సంగతం.

3 ఈగ్రంథమును చదివినవారు చంద్రుని చందన మధ్యమున్న శీతలమనే సాధు సాంగత్యము నభ్యసించి సూర్య అగ్నిమధ్యమున్న ఉష్ణమువంటి దుర్జన సాంగత్యమును వదలి పావనులగుదురు. పాపము లేనివారగుదురు.

1వ పీఠిక.

4 (1వ పీఠిక.) గ్రంథఆరంభమును గురించి ప్రశ్న ప్రోత్రము లుపదించినవారికి మోక్షమునచేత నుండును. గ్రంథసారాంశము ముందు కనుగొనవచ్చును. 1వ పీఠిక చూడుము,

అవతారిక.

5 అవతారిక 6 పత్రములు 22 సంఖ్యలుగల పద్ధతులు గ్రంధమగాలము తెలియపర్చును. 1టవ పత్రమునుంచి 6వ పత్రమువరకు చూడుము.

2వ పీఠిక.

6 (2వ పీఠిక) ప్రపంచసృష్టిక్రమమును గురించి పూర్ణస్తోత్రమును పఠించినవారికి భగవంతుని ప్రాప్తించేవిధము తెలియును. 2వపీఠిక చూడుము. పత్రముసంఖ్య. 7—

ప్రపంచసృష్టిక్రమము.

7 ప్రపంచసృష్టిక్రమము ఆరంభమునుంచి 6పత్రములు.32సంఖ్యలుగల పద్ధతులు 1టవ ప్రకరణము చూడుము.

8 శ్రుతి॥ (3) సృష్టేఃపురా—నామరూప—వివర్జితం, జగత్॥ తా॥ సృష్టికిపూర్వము ఈప్రపంచము నామరూపము లేనిదిగానుండెను. శ్రుతి॥ (4) సదేవ, సౌమ్య. ఇదమగ్ర, ఆసీత్॥ ఛాందోగ్యోపనిషత్తు॥ తా॥ సృష్టికిమునుపు ఈప్రపంచము నామరూపము లేనిదై కేవలనిర్విశేష, నిర్వికార, అచలము, విరాటుపరిపూర్ణ బ్రహ్మముండెను. మఱిన్ని—ఆ—బ్రహ్మమే రెండవవాడు లేక యొక్కటయి యుండెను.—

9 శ్రుతి॥ (5) చైతన్యము బ్రహ్మ॥ నిరాలంబోపనిషత్తు తా॥ నిర్విశేషశుద్ధజ్ఞానమే అచలపరిపూర్ణబ్రహ్మము. శ్రుతి॥ (6) తత్పవిత్రం, పరమేశ్వరాఖ్యం। అద్వైతరూపం విమలాంబరాధరం। పైంగలోపనిషత్తు॥ తా॥ అక్షరబ్రహ్మము పరమపావనమైనది సర్వోత్కృష్టమైనది. తనకురెండవ పదార్థము లేనిది. ఒక్కటియై వెలుగుచున్నది. ఆకాశమువలె స్వరూపము లేనిది. నిర్వికారమైనది.

10 శ్రుతి॥ (7) స్వయంభూః చతురాననః॥ తా॥ "చతురాననః" అనగా ఆఅచలపరిపూర్ణబ్రహ్మము "స్వయంభూ" అనగా తానే ఉద్భవించినవాడు. ఒకరివల్లసృష్టించ బడనివాడు. పుట్టుగిట్టుటలు లేనివాడు. శరీరఅవయవాంగములు లేనివాడు, కులగోత్రములు లేనివాడు, పొడుగు, పొట్టి, లావు, సన్నము, గొప్ప, కొంచెము, అణువు అను మాత్రలు, మొదలగునామ రూపములు లేనివాడు, ఇట్టిశుద్ధ నిర్గుణ నిరాకార, నిర్వికార, పరబ్రహ్మమునందు మాయప్రకృతి యనను, లేని, మాయ ఒకటి కలిగెను. ఆపరబ్రహ్మము ఆమాయను స్వాధీనము చేసికొని, సూక్ష్మమైన (1) పృథివి, భూతము, (2) జలభూతము, (3) అగ్నిభూతము, (3) వాయుభూతము. (5) ఆకాశభూతము, వీటిలో (1) పృథివికంటె, జలము శ్రేష్ఠమగును. (2) జలముకంటె, అగ్ని అధికమగును. (3) అగ్నికంటె వాయువు అధికమగును. (4) వాయువుకంటె ఆకాశము అధికమగును. ఇట్లుపంచభూతములుగా ఉద్భవింపచేసెను. ఈపంచభూతముల వలన ప్రపంచమాయెను. ప్రపంచమునందు, శ్రుతి॥ 8 శరీః పంచభూతాని॥ అన్నశ్రుతి చెప్పిన పంచభూతములతో సకల చరా, చర, భూతములను ఉద్భవింపచేసి. బ్రహ్మ, విష్ణు, రుద్రరూపములతోడ ప్రపంచమునందు సృష్టి, స్థితి, సంహారములు, చేయుచున్నాడు. ఆఉద్భవించిన పంచభూతములలో శ్రేష్ఠమైన జలభూతము వృద్ధిపొంది భూమ్యాకాశములమధ్య జలప్రళయమువలెనిండి యుండెను. చీకటిగాయుండెను. మాయవలన భూమినుంచి ఉప్పొంగిన జలము నందంతటా ఆ అచలపరిపూర్ణపర బ్రహ్మమే వ్యాపకమైగానుండెను.

11 పైనిఉదాహరించిన శ్రుతులలో చెప్పినప్రకారం ప్రపంచ సృష్టిక్రమము తెలియుటకయి 9వ పత్రమునుంచి 14వ పత్రమువరకు చూడుము. చూచినమొదల ప్రపంచసృష్టి బ్రహ్మలక్షణము గుర్తి

కలిగినవారగుదురు. ఈవిషయమై 18వ పత్రము 505 వ సంఖ్యవద్ద తెలిపినాము.

12 అచలపరిపూర్ణ బ్రహ్మమునకు నామము లేదని చెప్పినను అచలపరిపూర్ణబ్రహ్మమని చెప్పుటయే ఒకనామముగా నున్నదని శంక రాగా:—

13. అచలపరిపూర్ణ బ్రహ్మమను నామము సృష్టిలోబడినట్టి వస్తువులకు గలిగిన నామముల వంటిది కాదు. అయితే లోకుల కంటికి కనబడినట్టి వస్తువుకు గలిగిన నామ మగును.

14 మరియు— లోకుల కంటికి కనబడినట్టి దేవునికి బదులుగా, ఒకవిగ్రహమును చూపి, దేవుడొక్కడున్నాడను జ్ఞప్తి పుట్టించునట్టి (ఏకుక.)

15 సృష్టికిపూర్వము రూపనామములు లేని నాశరహితమగు వస్తువొకటి తనకుతానే స్వతస్సిద్ధముగా నుండెను. పైనిఉదాహరించిన 8వ సంఖ్యవద్దనిచూడుము.

16 అవస్తువుకు, పరమపదము, బట్టబయలు విరాటుఅచలము పరిపూర్ణము అనే బ్రహ్మమును నామములుఉపచారవార్తగా ఈగ్రంథమునందున్న మొదటిప్రకరణము ప్రపంచసృష్టిక్రమములో 12 వ పత్రము 27వ సంఖ్యవద్దతిలో చెప్పిన ప్రకారము ఆర్యులవలన చెప్పబడ్డనామములగును. ఉపచారవార్త అనగా గొప్పమర్యాదగల నామములకు చెప్పబడును. అట్టినామములు అద్భుతముగా ఉద్భవించిన నామరూపములేని వస్తువునకు మనవారి యుగములలో నెవ్వరికిన్నీ కలుగజాలదు. అదిఅనగా—తనకుతానే ఉద్భవించినదే పరమపదము. జనన మరణములు లేనిదే, పరమపదము. ద్వంద్వములు కానిదే పరమ పదము స్థూల, సూక్ష్మ, శరీరాత్మలు లేనిదే పరమపదము. ఇట్టిదట్టిదని నిర్దేశింపరానిదే పరమపదము. సర్వకాలముల యందును, సర్వదేశముల

యందును, సమస్తవస్తువుల యందున్ను, చలించక, నిండి—నిర్వికల్పముగా నుండునదే పరమపదము. మాయకు చిక్కనిదే పరమపదము. సత్తు, చిత్తుల, సంగతినేమియు తెలియునదే పరమపదము. భూతభవిష్యద్వర్తమానములు తెలిసినదే పరమపదము. పరమపదము బట్టబయలైన శాశ్వతపరిపూర్ణబ్రహ్మము, ఆబట్టబయలయిన శాశ్వతపరిపూర్ణబ్రహ్మమే పరమపదము. ఆబట్టబయలయిన శాశ్వతపరిపూర్ణబ్రహ్మమే త్రిలోకములను పరిపాలించుచున్నది. ఈదిగువ నుదాహరించిన శ్రుతులను చూతుము.

అఖండనిర్ణయము.

17 శ్రుతి॥ (9) నేహనానాస్తి—కించన। పురుషాన్న పరం కించిత్, కఠోపనిషత్॥

18 తా॥ ఈజగత్తు బ్రహ్మముకంటెను వేరుగా లేదు. బ్రహ్మము నకంటెను అన్యముగా కించిత్ వస్తువైనను లేదు.

19 శ్రుతి॥ (10) ఏకమేవాద్వితీయం బ్రహ్మ। సర్వం ఖల్విదం బ్రహ్మ। ఇదంసర్వం యదయమాత్మా। ఆత్మైవేదం సర్వం॥ ఛాందోగ్యోపనిషత్.

20 తా॥ తనకు రెండవపదార్థములేక సర్వము తాను గానుండునదే బ్రహ్మము ఈప్రపంచము సర్వముబ్రహ్మమే! ఆ బ్రహ్మమే ఆత్మగాను ఇదియే సర్వప్రపంచముగానున్నది.

21 శ్రుతి॥ (11) సర్వం చిన్మాత్రమేవహి, బ్రహ్మైవ సర్వం చిన్మాత్రం। బ్రహ్మమాత్రం జగత్త్రయం॥ తేజోబిందూపనిషత్.

22 తా॥ సర్వచిన్మాత్రమె, సర్వముబ్రహ్మమే, త్రిలోకంబులున్ను బ్రహ్మమే॥

23 శ్రుతి॥ (12) దేవఏకో, నారాయణః॥ నద్వితీయోస్తి, కశ్చిత్।నారాయణ ఏవేదం, సర్వం॥ నారాయణోపనిషత్.

24 తా॥ నారాయణ పరబ్రహ్మము ఒక్కడే, అతనికి రెండవ వస్తువులేదు. జగత్తుసర్వము అపరబ్రహ్మమే.

25 శ్రుతి॥ (13) చైతన్యంవినా, కించిన్నాస్తి॥ నిరాలంబోపనిషత్తు.

26 తా॥ చైతన్యమే పరబ్రహ్మము దానికి రెండవపదార్థము ఏదిన్నీ లేదు. ఈవిషయమై 260వ పత్రిం 208వ సంఖ్యనుంచి యున్న శృతులను శ్లోకములను చూడుము, ఈబ్రహ్మమహత్తు యావత్తుయింనున్న ప్రపంచసృష్టి— సాంఖ్య— తారక— అమనస్క—పరిపూర్ణ యోగములయందు కనుగొనుము. మోక్షపదవిచెందుము.

ప్రపంచ లయము.

మాతృక్రాహిత.

27 శృతి—(14) నదీనాం సాగరోగతిః అనునట్లు సకలనదుల జలము సముద్రములోబడి కలిసిపోవునట్లు సకలచరా—చర—జగత్తు ఆదినిఏ అచలపరిపూర్ణ బ్రహ్మమునందుండి కలిగెనో, మరల అపరిపూర్ణ బ్రహ్మమహిమచే ఏజలప్రళయమువలన ఆకలిగినసకల చరా—చర, జగత్తునామరూపములు లేక లయమైనవి. పైనిదిదాహరించినట్లు ఆదినిఏఅచలపరిపూర్ణ బ్రహ్మమునందు కలిగినట్లు ఆ అచలపరిపూర్ణబ్రహ్మమునందే యిమిడియుండును. అయిమిడియుండిన సకలచరా చర జగత్తు నామరూపములులేనివి మరల ఆ అచలపరిపూర్ణ బ్రహ్మమునందేపుట్టించునామరూపములతోతోచుచు మరల జలప్రళయమువలన నామరూపములు లేక లయించినవి ఆఅచల పరిపూర్ణ బ్రహ్మమునందు యిమిడియుండి ఏకచక్రముగా తిరుగుచున్నను ఆ అచలపరిపూర్ణబ్రహ్మముమాత్రము ఏవికారము లేక ఏకరీతిగానే సత్యముగా నుండును. ఈవిషయమై 11వ పత్రము 12—18 సంఖ్యలవద్దనున్న 216 వవ

త్రము. 710వ సంఖ్యవద్దఁనిన్ని చూడుము. చూచినమొదల గ్రహింపు లోకి రాగలదు.

(1) సాంఖ్యయోగమనగా శరీరలక్షణ పరిభాషను గురించి.

3వ పీఠిక.

28 (3వ పీఠిక.) సాంఖ్యయోగమునుగురించి యున్న పాత్రము వఠించినవారికి జ్ఞానము తెలివి గలుగును. 3వ పీఠికనుచూడుము పత్రముసంఖ్య 15—

(2) సాంఖ్యయోగమనగా శరీరఉత్పత్తి

24 ఇంద్రియములుగలది.

29 సాంఖ్యయోగమనే శరీరఉత్పత్తి మొదలైన లక్షణములు ఆరంభమునుంది 18వ పత్రములు 73 సంఖ్యలు గలపద్ధతులు 2వ ప్రక రణముచూడుము.

30 శృతి॥ (15) సాంఖ్యయూత్మరూపవిచారకంబు॥ శృతి॥(16) సాంఖ్యదేహ విచారణంచ॥ తా॥ శరీరలక్షణఅవయవాంగములు తేట గా తెలియపర్చి బ్రహ్మ్యాత్మజ్ఞాన గల వాడని తెలియపర్చును. తెలివిగలు గును. ఇంద్రియజ్ఞానులుగా చేయును. ఇంద్రియములను బలపర్చిదమే ఛువిసారము అఇంద్రియముల బలమును తగ్గించదమే బ్రహ్మజ్ఞానము 15వ పత్రమునుంచి 40వ పత్రమువరకుచూడుము.

(2) తారకయోగమనగా తత్వజ్ఞాన పరిభావము.

4వ పీఠిక.

31 (4వ పీఠిక) తారకయోగమును గురించియున్న స్తోత్రమును వఠించినవారు పుణ్యాత్ములగుదురు. 4వ పీఠికను చూడుము. పత్రము సంఖ్య—41

తారకయోగమనగా తత్వజ్ఞానఉత్పత్తి.

32 తారకయోగమనే తత్వజ్ఞానము ఆరంభమునుంది 177వ పత్రములవ 461 సంఖ్యలుగల పద్ధతులు 3వప్రకరణము చూడుము.

33 లౌకిక, కర్మ, కర్త, క్రియలం బొరయక అందువలననే, అంటక నిర్మలముగా సంచరించు విధమున్ను, గృహస్థాశ్రమమార్గమును జరిపించే విధమున్ను, జనన మరణములు, పునర్జన్మములు, ప్రారబ్ధకర్మములు, పునర్వివాహము, పూర్వజన్మమందు చేసిన (1) పాపము (2) పుణ్యము (3) భక్తి అనుమూడింటి ఫలములు ఈజన్మమందనుభవించుచు ఈజన్మమందే అంత్యకాలమువరకు చేయునట్టి (1) పాపము, (2) పుణ్యము, (3) భక్తి, అనుమూడును ఆగామిసంచితములుగానుండి అనంతముగా నుండి మరుజన్మమందు లభించేవిధము మొదలయినటువంటివి తెలియపర్చి శ్రుతి (17) "తారకంబు మనస్సుద్ధికారకంబు" అను శ్రుతినిబట్టి బ్రహ్మజ్ఞానము సాధించుటకై మనస్సును శుద్ధిచేసే విధమున్ను, ఉల్లమును భక్తిమార్గమువలన రంజింపం జేసును. తత్వజ్ఞానులనుగా జేసును. విమలుడగును. అనగా నిర్మలుడగును. సద్గతిజెందుటకు అర్హుడగును.:—

34 నరకలోకములు ఐదు. వాటి—వాటి—పేర్లతో కనుపర్చును. 41వ పత్రమునుంచి 217వ పత్రమువరకు చూడుము.

3 అమనస్కయోగమనగా బ్రహ్మజ్ఞాన ప్రభావము.

5 వ పీఠిక.

35 (5 వ పీఠిక.) అమనస్కమును గురించిన స్తోత్రించిన స్తోత్రమును పఠించినవారు బ్రహ్మజ్ఞానము పొందుదురు. మోక్షమార్గము తెలుసుకొనియెదరు. (5 వ పీఠికను) చూడుము.—పత్రము సంఖ్య—218.

అమనస్కయోగమనగా బ్రహ్మజ్ఞానఉత్పత్తి.

36 అమనస్కయోగమనే బ్రహ్మజ్ఞానము ఆరంభము నుంచి 102వ పత్రములు 420 సంఖ్యలుగల పద్యములు, 4 వ ప్రకరణము చూడుము.

37 శృతి (18) "అనుభవజ్ఞాన మనునది మఱ్ఱి గాన" అన్నది తెలిపినట్టి బ్రహ్మజ్ఞానమును, వేదములను, మూర్తి—మంత్రార్థ—మంత్రములు—మంత్రపారములతో బీజాక్షరమంత్రములను—పూజ, పుణ్యస్థానములు, పుణ్యక్షేత్రములు, పుణ్యనదులు, శ్రీరాములవారి జనన ము, రావణుని యుద్ధము. నైగాగ్యగానులు తెలుపును. విద్యుదీక్షాశాసనములు, వాటి—వాటి—సంకృతి తెలుపును. పరిమాండనములు, స్థలములు. 219వ పుటనుంచి 320వ పత్రములవరకు చూడుము.

4 పరిపూర్ణయోగమనగా సకలంత్యాగము చేసుకున్న పరిపూర్ణజ్ఞానిపరిభావము.

6వ పీఠిక.

38 (6వపీఠిక) పరిపూర్ణమును గూర్చి ప్రారంభించి స్తోత్రమును పలికి పరిపూర్ణమును గుర్తెరిగిన వారికి పునర్జన్మము లేదు 21వపత్రి ముచూడుము.

39 పరిపూర్ణమనగా సకలముత్యాగము చేసుకున్నవారికి ఐక్య సంధానము—పారమార్థికముక లుగును—పరిపూర్ణముఆరంభమునుంచి 51 పత్రములు 164సంఖ్యలుగల పద్ధతులు

5వప్రకరణము

40 అనంతాంగ్వైవేద అనుస్మృతులను ననుసరించిచూడగా వా డుకగానున్నవి శ్రు (9) ఋగ్వేదోథ యజుర్వేదసామవేదో హ్యథర్వ ణః॥ తా॥ వేదములు నాలుగు ఆవేదములసారాంశశృతులున్ను ఆవే దములు ఏర్పర్చిన ఋషుల పేర్లున్ను, సప్తమహాఋషులపేర్లున్ను షో డశమహారాజుల పేర్లున్ను, షట్చక్రవర్తులపేర్లున్ను, అద్యులువర్చిన బ్రహ్మాండకల్పముల్కకల్పిత నామములున్ను॥ శ్రు॥ (10) గురుబ్ర హ్మగురుర్విష్ణుర్గురుర్దేవో మహేశ్వరః గురుస్సాక్షాత్పరంబ్రహ్మ అను పట్టుగురువుయొక్క ప్రఖ్యాతిన్ని శిష్యుల ధనిన్ని శ్రు॥(21)త్రైమా

ష్ఠాబిఖ అనునట్లు భక్తిని చేకొనినవారు వైకుంఠపదవి పొందుదురని న్ని భగవద్గీతాగ్రంథమున్ను తెలియవచ్చును. జీవన్ముక్తులుగా చేయును. ముక్తికి అర్హులగుదురు. పరమార్థము నొందుదురు అనగా ఎక్కువైన నిజస్థితిగలుగును 321వ పత్రమునుండి 371వ పత్రముల వరకు చూడుము.

5 భగవంతుని ప్రభావము.

7 పీఠిక.

41—(7 పీఠిక) గ్రంథపూర్తినిగురించి స్తోత్రించినస్తోత్రమును పఠించినవారికి జనన—మరణములు నశించి పరమార్థమును నొందుదురు. 7వ పీఠిక చూడుము.

6 గ్రంథపూర్తి ప్రభావము.

42 గ్రంథపూర్తి ఆరంభమునుంచి 8వ పత్రములు 12సంఖ్యలుగల పద్ధతులు 6వ ప్రకరణము.

43॥శ్లో॥ (22)గురుమూర్తింసదాధ్యాయేత్ అనునట్లు గురువును ధ్యానించు విధమున్ను ॥శ్లో॥ (23)అవని సమస్తజంతునివహంబుల జొచ్చెనగ నత్యంతుండవై అనునట్లు ఈజగమునందున్నసకలచరాచరములను అమృతుండై పోషించుచున్నట్టి ఆభగవంతుని ప్రఖ్యాతిని తెలియపర్చును 376పత్రమునుంచి 381పత్రములవరకు చూడుము.

ముఖ్యతాత్పర్యము

ఈగ్రంథమునందున్న:—

44(1) ప్రపంచసృష్టి గ్రహించినవారు మాయనుగుర్తెరిగినవారగుదురు.

45 (1) సాంఖ్యయోగమును గ్రహించినవారు ఇంద్రియజ్ఞానులగుదురు.

46 (2) తారకయోగమున్ను గ్రహించినవారు తత్త్వజ్ఞానులగుదురు. మోక్షమార్గమును కనుగొనగలుగు సద్గతి నొందుటకు అర్హులగుదురు.

47 (3) అమనస్కయోగమును గ్రహించినవారు జీవన్ముక్తు లగుదురు. పరమపదమార్గమును చూడగలరు. నిజస్థితిని కనుగొనగలరు.

48 (4) పరిపూర్ణయోగమును గ్రహించినవారు ముముక్షుల లగుదురు అనగా సకలం విడువనిచ్చగలవారగుదురు. ముక్తికి అర్హుల గుదురు. అనగా జీవాత్మను పరమాత్మలో చేర్చుకొనే వారగుదురు. విము లుడు పరిశుద్ధుడగును. విముక్తులగుదురు అనగా సకలంత్యాగము చేసు కున్నవారు బ్రహ్మైక్యమును పొందేవారగుదురు.

49 (5) భగవంతుని ప్రఖ్యాతిని పొగడి స్తుతించినవారు పరమార్ధము పొందుదురు. వైకుంఠవాసులగుదురు. జనన—మరణము లు నశించినవారగుదురు.

50 బ్రహ్మజ్ఞానానందమనే ఈగ్రంథములో పైనిదాహరించిన యోగములకు ముఖ్యమైనవి (1)సాంఖ్యయోగము (2)తారకయోగము(3)అమనస్కయోగము (4)పరిపూర్ణయోగము (5)భగవతుని ప్రఖ్యాతియోగముచే పంచరంగులుగా శోభించుచుండును. వీటిలో ఈప్రపంచము నందున—సకల—చరా—చర—భూతముల కోటిచర్యలన్నియు నున్నవి. గ్రహించినవారు వైకుంఠవాసులగుదురు. వీటినిగ్రహించనివారు సిద్ధాంతులైనను పండితులైనను వైకుంఠపదవి పొందజాలరు. వీటినిగ్రహించనివారు భక్తులుగానున్నను మూఢభక్తులనబడుదురు. ఒకరికిబోధించేశక్తి కలుగజాలదు.

ముఖ్యతాత్పర్యము.

51 ॥క॥(24) కోరినవారల కెల్లను। చేరును కైవల్యపదము చేవదుపదము
దీనిగోరని వారలకెల్లను। దూరము మోక్షప్రాప్తి యెన్నిత్రోవలనైనన్॥

జనులగుణములు.

52 వేదాంతసారంబు వేదాంతులెరుగుదురు. విద్యలోసారంబు విద్యార్థులెరుగుదురు, విరాగులకు ప్రేమ కవిహార్యుటకును, గురువృత్త

కు ప్రేమశిష్యులకు బోధించుటకును, సుజనులకు ప్రేమ దిశ్శుద్ధి శాం తాదిగుణములు రాజయోగ ప్రేమ దైవమంత్రరసంబును, భగవంతుని పై ప్రేమ భక్తులకును భక్తుల పై ప్రేమ భగవంతునకు కలుగునటువలె ఇట్టివారికి కైవల్యపదవి చేయువగానుండును. పామరులకు మోక్షాప్తి దూరముగా నుండునని ఈగ్రంథము తెలుపును—

63. ఈసంఘములోనున్న బ్రహ్మ క్షత్రియ, వైశ్య, శూద్రాదులలో, బాల్య యౌవన, కౌమార, వార్ధక్యములోనున్న వారందరిలో కలిమి గలవారు ఈ బ్రహ్మజ్ఞానానందమను గ్రంథమును కొనవలయును సహాయము సేయుటను—లేమివారుగానున్న వారును కొని చదివి ముక్తి పొందుటకు ప్రేమించుచు. ధైర్యలక్ష్మితో సమానమైనదేదియు లేదుగాని సుజ్ఞానధైర్యలక్ష్మి యనియు అజ్ఞానధైర్యలక్ష్మి యనియు రెండుగలవు. వీటిలో సుజ్ఞానధైర్యలక్ష్మి వలన మోక్షము ప్రాప్తించును. అజ్ఞానధైర్యలక్ష్మి వలన నరకము ప్రాప్తించును.

64. సుజ్ఞానధైర్యలక్ష్మిని పొంది సుజ్ఞానకార్యములను జరుపువారే సాంప్రదాయకులు. ఎప్పుడున్ను ధైర్యలక్ష్మిని విడువకూడదు. అధైర్యలక్ష్మిని పొందకూడదు. సామెత॥ జాగ్రతః భయంనాస్తి అనునట్లు జాగ్రత్తగానున్న వారికి భయము లేదు.

కలిమి లేములు కావటికుండలు.

65॥ పద్యం ॥(25) సిరిదావచ్చినవచ్చును। సలలితముగ నారికేళజలముల భంగిగ। సిరిగాపోయినపోవును। కరిమ్రింగిన వెలగపండుగ దరా సుమతీ॥

అటువట్లు భాగ్యలక్ష్మి వచ్చునపుడు టెంకాయయందలిజలము వచ్చినట్లువచ్చును. పోవునపుడు ఏనుగభక్షించిన వెలగపండులో గుంజహరించినటువలె హరించిపోవును. ఈ రెండున్ను అశాశ్వతములు. శరీరముతో నశించిపోవును. తనతో కూడ రావు.

56॥ పద్యా (26)వ్యాపింపజేందకవగవక। పాపిష్ఠించిన లేశమైన్య। పది వేలను మణా। తృప్తిం జెందిసి మనుజులు। సప్తద్వీపంబులందుచక్కం బడునే॥

అనువట్లు గృహస్థధర్మములో నున్న వారుగాని ఇతరులుగాని తమ తమకుగలి గే చింతలన్నియు మానవ్సునందుంచక తిమతులభించేవస్తువులు లేశమైనను వాటినే గొప్పగాఁ నెంచుకొని తృప్తి జెందిన వారే యోగ్యులు. సిరి—సంపదలు దైవయోగము వలనగలుగును—అనగా—వారి వారి—అదృష్టమువలన గలుగును—వీరి సునానుని లాభము లేదు.

ముక్తిమార్గము

57 తత్వము (27)మూఁడుది మ్మలముచ్చటగని—యుప్పొంగకే మనసా॥ ఈ—పాడుశరీరము—బొసివపుడు—నీ—పాపియే మే మనసా॥మూ॥

58(2) మనరజన్మము—ఎంతో దుర్లభ—మిది యెరుంగవె ఓమనసా। ఇంక। హీనజన్మములు—నెత్తక—మోక్షం—లెక్కచూడుమ నసా॥మూడు.

59 (3) హత్య—అసత్యము—అన్యాయము—శౌర్యము—వ్యభి చారమును న సా।ఇవి—పరిత్యక్తముని—బ్రతుకునధోగతి పాలు సేయు మనసా॥ మూ॥

60 (4) కామక్రోధ—వికారసర్గమును— క డ తేర్పకు మనసా। ఈ—భూమి విత్తాదినీ—భోగముస్థిరమని బొర్లబడకె మనసా॥మూ॥

61(5) వారి—వీరిగని—వాకలు బెట్టగ—వలదే ఓ మనసానీ—దాడిలోన—నీ చర్యలోను గలతప్పులు నుమన సా॥మూ॥

62 (6)దారాపుత్రాదుల మాతి సోదరులపై (అతి) ప్రేమపడకె ఓమనసా।యమదూతలుపిలువగ—తోడుపడరు—బంధువులెవ్వరు మ నసా॥మూ॥ అనుతత్వమును బట్టి ఈగ్రంథమునను సరించి చిత్తశుద్ధి

పొందిమోక్షమార్గమును కనుగొనినవారు ధన్యులగుదురు. ఈవిష యములో సద్గోష్టిని వినియోగించవలెను. అనగా మంచిసంభాషణ.

జాగ్రితః భయంనాస్తి ఇందులో రెండు విధములు గలవుఅవి అనగా:— దైవజాగ్రిత। లౌకికజాగ్రిత॥ వీటిరెంటిని మనసావహించు కొని మెలగుచున్నయెడల యేయొక్క కొరత లేక యెప్పుడప్పే పరము వేదమోక్ష మార్గమునమూదురు. మఱియొకటి —ఎవరికివారే— యమునా తీరే॥ అన్న జనశృతిని కూడా మతిలోనుంచి ఈగ్రింథమునమసరించి బ్ర హ్మజ్ఞానము పొంది మోక్షమార్గముకనుగొని పరమపదముజెందినవా రేనై కుంతవాసులు.

64 ఈగ్రంథమునందున్న 207—259 పత్రములలోనున్నవ ట్కర్మలవివరము.

(1) యజన(2) యాజన(3) అధ్యయన (4) అధ్యాపన (5)దాన (6)ప్రతిగ్రహ ఈఆరున్ను షట్కర్మలనబడును.

(1) యజనఅనగా—యజ్ఞముచేయు హవిస్సులను ఋత్విజులు.

(2)యాజన—అనగా—యజ్ఞము చేయించువారు యజ్ఞమం డుగల అగ్ని హోత్రిమందు హవిస్సులను ఋత్విజులు వ్రేల్చిహో మము చేయుదురు. అఫలముయజ్ఞము చేయించేకర్తకు వచ్చునుగాని అఋత్విక్కులకు రానేరదు. అకర్తకు మోక్షము లేదుగాని పుణ్యలోక మునందు భోగభాగ్యము లనుభవించిన పిదవ ఇహలోకమందు పున ర్జన్మములో పురుషుడుగానో స్త్రీగానో జన్మించి మంచిఐశ్వర్య వంతు లగుదురు.

(3) అధ్యయన—అనగా—వేదము లు చదవడము.

(4) అధ్యాపన—అనగా—వేదములునేర్పించడము.వీరిరువురు వై కుంఠ వాసులగుదురు.

(5)దానమనగా దానమివ్వడము.

(6) ప్రతిగ్రహ అనగా దానముపుచ్చుకొనటము. పిదప చేసిన సత్కృతములవలన పుణ్యలోకము నందు భోగ భాగ్యము లనుభవించిన పిదప ఇహలోకమునందు పునర్జన్మములో పురుషుడుగానో—స్త్రీ—గానో జన్మించి మంచి ఐశ్వర్యవంతులగుదురు—.

65 దివ్యమైనట్టి వంటి వేదాంతమార్గమును పెడమార్గమున బెట్టి విపరీత మార్గముగా తెల్పి దివ్వ్యముచు బోధించు వారు శుష్క వేదాంతులనబడుదురు. కార్య గురువులనబడుదురు. కృష్ణలీలలనే కాముకోత్తరులు బాధి కవిరాయులు వెల్లడి చేయుచున్నారు. ఇది దైవనింద యగును. వ్యభిచార, జారత్వముననుకూలవాదియగును. అట్టి గ్రంథము పాపమునకు కుదురగును. అట్టి గ్రంథములను చూడకూడదు. తాను చెడ్డకోరి వనమంతా [illegible] రిపివట్లాగును. ఆభోధ॥శ్రుతి॥(28)= జ్ఞానహీనానాం॥తా॥జ్ఞానహీనులకు సమ్మతించను గాని॥శ్రుతి॥(29)జ్ఞానచక్షుషాం॥తా॥జ్ఞానదృష్టి గలవారికి సంమతించదు. జ్ఞాన—అజ్ఞాన—బోధ మధ్యనున్న మేలు కీడు గ్రంథమునను సరించి గ్రహించుము

66 శ్రుతి॥ (30)"ఆత్మబుద్ధి సుఖం చైవ"అనునట్లు తన ఆత్మను జ్ఞాన వెలుతురు వలన కార్యములను జరిగించు కొనువారు కడతేరగలరు

67 శ్రుతి (31)"అజ్ఞానతిమిరాంధస్య"అనునట్లు తన అజ్ఞానమనే చీకటి వలన కార్యములను జరిగించు కొనువారు కడతేరలేరు.

68 శ్రుతి॥(32)"యద్భావ్యం తద్భవతి॥"అనునంస్కృత భాషలో దీనికి అనేక అర్థములు గలవు ఎదటి వాని మనోవికారమువలెనే—తన మనోవికారము అటు వలెనే పుట్టును—ఎట్లా తలంచితే—అట్లాగే అవును.

69 జగములో నున్న కొందరు జనులు నిట్టవేదాంతము నేర్పు కొని గురువులను భక్తులను గ్రంథములను తిరస్కరించుచు క్రియములను వచ్చిన గ్రంథములను తమకు తట్టించినపని యనుసరించి గ్రంథము. ల[illegible]

కానివారిని కానివిగా అందుకు తగిన మిట్టవేదాంతము చెప్పుచు తిరుగ దమవమ్మివారు—నమ్ముదురు. నమ్మనివారు నమ్మరు—ఇట్టి దుర్బోధలు చేసేకార్యగురువులు అనగా ఉదర పోషణ జరిగించుకొనువారు వరకవాలగుదురు సుమా. ఇట్టికుమత గోగానీతికుల మిట్ట వేదాంతకులనే, కార్యగురువుల, బోధను వినిని నష్టము. తుదిపోతులు కోరికలు కోరుదురు.

70 శు॥ (33) కం. దుర్జన సాంగత్యంబున । కష్టంబులు గలిగి వారుకడతేరరుగా । సజ్జనసాంగత్యంబున । సౌఖ్యంబులు కలిగి వారు కడతేరుదురె మనసా॥ తా॥ దుర్జనసాంగత్యంబున కష్టములు కలిగి కడతేరరు. సజ్జనసాంగత్యంబున సౌఖ్యములు గలిగి కడతేరుదురట—

71 గీ—(34) చెప్పెడివారితో స్నేహంబుచేసి తేని । కీడుతప్పక సరునకు మూడుచుండు అనువాక్యములను విని చెవిని బెట్టి॥ గీ॥ (35) మంచివారితో మైత్రిఘటించిరేని—మేలు జనులకు కలుగును చాలగాను. అనువాక్యములను మదిని తలచి నడిచినవారే యోగ్యులు.

72 సా మెలి॥ (36) సహవాసయోగేపి గుణాఢ్యవంతి॥ అనునట్లు ఎట్టి సాంగత్యము చేయుదురో అట్టిగుణములు పొందుదురుగావున—

73 హిందూమతస్థులలో ఏకులస్థులవారైనను జ్ఞానశీలులైనగురువుల వారివల్ల ఏకులస్థులుగానున్న వారును నిస్సందేహముగా జ్ఞానోపదేశముపొందిన మొదల చాలాదుర్గుణములుమానును. ఈ గ్రంథము వశనచేసినందు వలననున్ను దుర్గుణములు నశించి సద్గుణములుకలుగును.

74 గురువుల ప్రఖ్యాతి—

జగద్గురు—వనగా—త్రిలోకములు పరిపాలించేవాడు—సృష్టి—స్థితి—ల[illegible]—కర్త. నరుల—పాప—పుణ్యా—భక్తిని—బట్టి వారి—వారి—కర్మలకు తగినఫలముల నిచ్చేవాడు—

7 రసగ్గురువు — 76 కారణగురువు — 77 విహితగురువు —	అనగా—పరిపూర్ణజ్ఞానులు అనగా బ్రహ్మ మహిమను కనుగొనినవారు. సకలం త్యాగముచేసికొని బ్రహ్మనే ధ్యానించు

వారు—వీరే పరిపూర్ణజ్ఞానులు.

78 గురువు—అనగా—జ్ఞానశీలుడు—క్షమా—శాంతి—ఆశాపాశములను ఖండించునట్టి—మోక్షమార్గమును జూపు ప్రభువు. గురువును నరుడని భావించకూడదు.

జ్ఞానిలక్షణము

79— ఈగ్రంథము చదివిన మనుజుడు వినిన మనుజుడు జ్ఞానశీలతగల గురుబోధ విను మనుజుడు ఇది ఒప్పు అది తప్పు అని చెప్పక కేవలము న్యాయమార్గమునే ప్రవర్తించుచుండును. ఎల్లకార్యములయందు స్వభావవిహితమైన బుద్ధితో మెలగుచుండును. అతనికి దేనిపైనను రాగాను—రాగములుండవు. అట్లు మిక్కిలి విరక్తిచేత కార్యములు చేయకయునుండడు. అనగా అతడు ఒకదాని పైనను ఎక్కువ ఆశలేక కార్యములు జరిపించుకొనుచుండును. అతనికి వైరాగ్యముగాని వాంఛగాని అపరిమితముగా నుండదు. అన్నియు సమముగానే యుండును. ఇతరు లెవ్వరిని దూషింపడు. భూషింపడు. తానే కార్యమునందును కోపపడడు. ఇతరుల సమాచారములను తాను చెవియొగ్గి ప్రీతితో వినడు. గృహకృత్యములయందు క్రమముగా జరుపుకొనును. జ్ఞానేంద్రియకర్మేంద్రియములనగా—జ్ఞానేంద్రియములనగా (1) చెవులు (2) దేహము (3) నేత్రములు (4) నాలుక (5) ముక్కు—కర్మేంద్రియములనగా (1) నోరు (2) చేతులు (3) కాళ్లు (4) స్త్రీ—పురుషుల మర్మస్థానము—వీటిని చెడు కార్యములకు పోనివ్వక వీటికి రాజైన మనస్సును వశపరుచుకొని ఇతర చింత లేక

ద్భుగలిగి నేర్పుతో నుండును. ఇట్లు గృహస్థధర్మమార్గమున నుండు జ్ఞాని యనబడును.

జనులస్వభావము.

80 సజ్జనులు—ఎల్లప్పుడు భగవచ్చింతలో నేయుందురు.

81 దుర్జనులు—ఎల్లప్పుడు మన్మథుని కేళీవిలాసమే చాలాకోరుదురు.

82 సజ్జనులు—ఎల్లప్పుడు భగవంతుని నామకీర్తనలు పఠనచేయు చుందురు.

83 దుర్జనులు—ఏవేళను దాసులనుచూచి పరిహాసము చేయుదురు.

84 సజ్జనులు—సకలప్రాణికోట్లను తమవారిగా సమముగానే యెంచుదురు.

85 దుర్జనులు—సకలప్రాణికోట్లను తమవారిగా సమముగా నెంచక అన్యాయపడుదురు.

86 సజ్జనులు—శరణన్నవారిని ప్రాణమైననిచ్చి సంరక్షణచేయుదురు.

87 దుర్జనులు—సకలకార్యములు దుష్టకార్యములచే తమపొట్ట నింపుకొనయుదురు.

88 సజ్జనులు—సంకటములు పడేసంసారమునందు నీతిప్రవర్తనగా సంచరించుచు వెంకటపతిని వినా వేరొకటెంచరు.

89 దుర్జనులు—సంకటములు పడేసంసారమునందు చాలాకాలి గలవారై వెంకటపతిని మరచియుందురు.

90 పైనిచెప్పినప్రకారము సజ్జన—దుర్జనులలో కొట్టిముందరలైన టువంటిచర్యలున్నవి. గ్రహించవలెను. ఈగ్రంథము ననుసరించినం దువలన దుర్జన సాంగత్యమును విసర్జించి సజ్జనసాంగత్యమును

పొంది॥ శ్రుతి॥ (28) భక్తే మోక్షం దిచ్చును అనుశ్రుతినిబట్టభక్తి నిసాధిం చువారే పరమపదము నొందగలరు. సత్యజ్ఞానానందుని చెందగలరని అర్థమగును. సజ్జనత్వమే బ్రాహ్మణత్వము, దుర్జనత్వమే చండాలత్వము.

91 వేదశ్రుతి (37) వేదవేదార్థ శబ్దార్థం। త్రైలోక్యం మాతృరూపిణీ —

92 ॥తా॥ ఓం ఈ వేదార్థ శబ్దార్థము త్రిలోకములకు తల్లిస్వరూపమయినటువంటిది.

93 వేదశ్రుతి (38) జ్ఞాతవ్యం వేదవాక్యంచ। బుద్ధిసర్వప్రయత్నత॥

94 ॥తా॥ వేదవాక్యమును ఎవరు బోధపడుచున్నారో వారు సర్వప్రయత్నములయందున్న బుద్ధిగలవారని చెప్పబడుచున్నది—

95 వేదశ్రుతి॥(39) వేదశబ్దం నజానాతి। సర్వథా సర్వశాస్త్రవిత్॥ వేదశబ్దముయొక్క రహస్యము ఎవరెరుగరో వారు ఎన్నిశాస్త్రములు చదివినావృథా అని వేదశాస్త్రములు చెప్పుచుండగా భగవత్స్మరణ చేసితే పాపము లేలవచ్చునని ఆలోచించి ఈగ్రంథమునందు ముద్రించినవేదశ్రుతులనుపఠించి కడతేరవచ్చును. ఎవరైనను వేదములను జ్ఞానార్థముగా పఠించవచ్చునని వేదశ్రుతులు పలుకుచున్నవి. ఇదిగాక ఋగ్వేదసారమైన స్తోత్రప్రకరణములలో శూద్రులకు యజుర్వేదవుపదేశములు చేసినదని చెప్పియుండలేదా? అధర్వణ వేదమంత్రములు శూద్రులభ్యసించవలదా? ఈప్రకారముగా కృతయుగము త్రేతాయుగముద్వాపర. యుగములలో వేదములు నాలుగు వర్ణాస్తులున్ను సమముగా అనుష్టించబడియుండగా ఈ కలియుగములో మాత్రం వేదములు శూద్రులు పఠనచేయకూడదని చెప్పెమంత్రశ్వేదములు యేమి? యజుర్వేద అధ్యాయము లోరెండో శ్రుతివాక్యము।

96॥ శ్రుతి (40) యొధేమాంవాచంకళ్యాణీ—మావధానిజనేభ్యః। బ్రహ్మరాజన్యాభ్యాగుం—శూద్రాయచార్యాయచ—స్వాయంచారణాయచ॥ అని నాలుగు జాతులు వేదములు పఠన చేయుమనియున్న దేయన్నిజ్ఞానవేదపారసంగ్రహము" అన్నగ్రంథములో వ్రచురపరచియున్నారు ఇదిగాక ఎవ్వరైనను వేదాంతమార్గమును కనుగొనినవారే ద్విజులు అనగా బ్రాహ్మణులు అనగా॥ శ్రు॥(41) బ్రహ్మజ్ఞానాత్తుబ్రాహ్మణః॥ అనగా బ్రహ్మజ్ఞానము పొందినవారే బ్రాహ్మణులు అని ఈ బ్రహ్మజ్ఞానానందము చేత తెల్లముగా తెలియువచ్చుచున్నది. (ఈ విషయమై 260 వ పత్రిం 208 వ సంఖ్య నుందిచూడుము.) ఇట్లుండగా శ్రీమహా భారతము అనుశాసనిక పర్వములో శూద్రులవిషయమై వ్రచురపరచిన వాక్యములను నమ్ముటకు వీలులేదు. మరియు—శూద్రులవిషయమై వ్రాసినది కపటమాత్రముగా నున్నదనుటకు సందేహము లేదు.

—భగవత్సేవ—

97 ॥శ్లో॥ (42) శతవర్షాణిజీవతి। మరణంనిశ్చయంజగత్ ॥ తా॥ జగమునందున్న జీవకోట్లుయావత్తు నూరు సంవత్సరములు జీవించినను మరణమునిశ్చయము. అంతములేని భగవత్సేవకు మించినవస్తువు యేమియులేదు. గనుక అట్టి కైంకర్యమనే భగవత్సేవ ఎవరుచేయుచున్నారో అట్టినిజభక్తునియందు భగవంతుడు ప్రసన్నుడగును. అనగా భగవంతుడు సంతుష్టిని పొందును. నిదవలభక్తి హెచ్చు అయినాలది అభక్తునకు భగవంతుడు దర్శన మిచ్చును. కైంకర్యమనగా భగవంతునకు చేయు సేవయని అర్థమగును.

98—ఈ బ్రహ్మజ్ఞానానందమనే గ్రంథపత్రికలను లెక్కించిచూడగా 381—పత్రములగును. ఈ పత్రములలోనున్న సంఖ్యలు 803 రత్నములగును. ఆరత్నములను చదివి జల్లించి వెదకి నికరమైన

రత్నమును కమగాని (మేలిమిబంగారు వస్తువులలో, వజ్ర, వైడూర్య గోమేధిక, మరకత, మాణిక్య, పుష్యరాగ, నీలములు మొదలైనటు వంటివి స్థాపించినటువలె) ఆరత్నమును మనస్సునందు స్థాపించుకొన్న యెడల పరమపదము నొందగలరు. జననమరణములునశించుననీ శ్రీగ్రంథము తెలియపర్చుచున్నది.

99 ఈగ్రంథమునందున్న ఒక్కొక్కసంగతి రత్నములవంటి యని తలంచవచ్చును.

110—ఈగ్రంథము కొనినవారు ఇందున్న బీజాక్షరీ మంత్రములను ఈగ్రంథముపర్చిన జ్ఞానశీలతగల గురువు శ్రీ ను శోభితురాలయినసందిగాంతుల శమ్మగారి వలన జ్ఞానోపదేశము పొందినటువలె నభావించుకొని త్రికరణశుద్ధిగా పఠించేవారి కున్ను—(4)పునరపిజననం—పునరపిమరణం—అనుశృతినిబట్టి జనన మరణములునశించిపరమపదము నొందుదురు. ఇటువలెనే ఈగ్రంథమునందున్న వేదశృతులలోనున్ను అనేక గ్రంథములలోనున్ను ప్రచురపరచి యున్నారు.

101—॥శ్లో॥ (44)గురుబ్రహ్మ గురుర్విష్ణు। గురుర్దేవో మహేశ్వరః। గురుస్సాక్షాత్పరబ్రహ్మ। తస్మై శ్రీగురువేనమః॥

॥తా॥ గురుడేబ్రహ్మ గురుడేవిష్ణువు, గురుడేమహేశ్వర సదాశివులు. ఈపంచకర్తలే, సాక్షాత్పర బ్రహ్మస్వరూపుడని గురునిభావించుకొని తస్మైశ్రీ గురువేనమః అనునట్లు గురువులగువారలకు ఎవ్వరైతే నమస్కరించుచున్నారో వారే సత్యజ్ఞానులనబడుదురు—

102—గురువులగు వారలు వాక్యాలముగా ఉపదేశమిచ్చిన మంత్రములను గాని—వారు చేసిన గ్రంథములయందు చెప్పిన మంత్రములుగాని గురిగావరించినవారు సైకుంఠవాసులగుదురు.

108 పరమపదము. పరమార్థమనునది మహాసౌఖ్యమయిన నివముగలిగినది. ప్రకృతిద్వయము లేనిది, అరహస్యము కనుగొని చెప్పు

టను అలవికానిది. ఆదినిజాము రూపములేనిది. తామున్పృష్టించినఆర్యుం వలన ఉపచార వర్తనగా విధాతఅనే అచల పరిపూర్ణ బ్రహ్మ యని కల్పితనామము వహించిన బ్రహ్మమే స్వయంభువుడు, అనగా తనకుతానే ఉద్భవించినవాడు, ఒకరివల్ల సృష్టించ బడనివాడు, నిరామయుడు, అనగా రోగములు లేనివాడు, నిర్జరుడు అనగా ముదిమిలేనివాడు, అంతములేనివాడు పుట్టుగిట్టుటలులేనివాడు, అనగా, చావుపుట్టుకలులేనివాడు, స్వప్రకాశి, నిర్భయుడు బట్టబయలుగనున్నాడు, యుగములను భూతములను సృష్టించేవాడు ఆభూతములను పోషించేవాడు, కడపట, ఆభూతముల కర్మానుసారమునుబట్టి వారి—వారి ఆయుస్సుముగించిన తోడనే ప్రాణులను రప్పించుకొను చుండువాడు. మరల భూతములకు వారి వారి కర్మానుసారమును పట్టి పునర్జన్మము ఆయుస్సు కలుగచేయువాడు—కలుగచేయనివాడు.

104 పునర్జన్మము లేనివాడు ఒకడే పరమాత్మం ప్రథమదేవత శివుడనబడును. త్రిమూర్తులు వకరే యగుదురు.

105 యుగములు మారునపుడు వైకుంఠము జెందిన భూతములు మరుయుగముకు రాక వైకుంఠ వాసులుగానే భగవత్స్వరూపులుగా నుందురని ఆర్యులు చెప్పిన వాక్యము.

106 యేమిహావ్రాసినావనే తలంపు తలచకుడి,యిందున్నగ్రంధ ఆరంభము 1 టవపేజీనుంచి చదువుడీ, ఆనందించుడి. మోక్షము చెందుడి. క్షమించుడి.

107 ఈగ్రంథము నెవరు ఎవరు చదివినను ఆవాక్యములు ఒకరికి బోధింప నటువలె నున్ను భగవంతునితోను స్మరించి నటువలె నుండును.

108 ఈగ్రంథము చదివినవారికి వినినవారికి సకలైశ్వర్యపుత్రపౌత్రసామ్రాజ్య వృద్ధికలుగును.

109 ఈగ్రంథమును పఠించిన పురుషులకు బాలురకు— స్త్రీలకు బాలికలకు వారి—వారి వాక్కులును మనస్సులును పవిత్రమగును. అత్యంతానంద ప్రదము.

110 గ్రంథప్రభావము. ముగిసెను.

111 ఇహ—పరలోకములకు కర్తయైన

ఈ శ్వ రు న కు

న మః న మ స్కా ర ము.



బ్రహ్మజ్ఞానానందము

వినాయకుని స్తోత్రం.

తొండము యేకదంతమును తోరపు బొజ్జయు, వామహస్త
మున్ మెండుగ మ్రోయు గజ్జలును మెల్లని చూపుల మం
దహాసముల్ కొండొక గుజ్జురూపమున, కోరిన విద్యలకెల్ల
నొజ్జవై యుండెడి పార్వతీ తనయ యోయి గణాధిపనీకు
మ్రొక్కెదన్

శ్లో॥ గురుర్బ్రహ్మా గురుర్విష్ణు గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్పరబ్రహ్మ తస్మైశ్రీగురవేనమః 1

శ్లో॥ బ్రహ్మానందం పరమసుఖదం కేవలంజ్ఞానమూర్తిం అను
వేదశ్రుతిని బట్టిన్ని.— 2

శ్లో॥ ఆహారనిద్రాభయమైథునాని సమానమేతత్పశుభిర్నరాణాం
జ్ఞానంనరాణామధికం విశేషోజ్ఞానేనహీనః పశుభిస్సమానః॥
అను స్మృతిని బట్టిన్ని.— 3

4 ॥ ఈ మానవజన్మమెత్తినందుకు జ్ఞానముపొంది మోక్షము సంపాదించుటయే ఫలము, అట్టిజ్ఞానము లేని మానవులు పశుప్రాయులని ఎన్నబడును

5 ఈ కలియుగమునందున, మానవజన్మమెత్తుట మనుజులగుదు అట్లు ఎత్తి జ్ఞానముపొంది మోక్షము సంపాదించుటే ఫలముగనుక అజ్ఞానము తొలగించి సంపూర్ణజ్ఞానము కలుగుటకై అనేక గ్రంథములను పరిశీలించి ఈ బ్రహ్మజ్ఞానానందమనే గ్రంథము వలన మానవులు కడతేరుటకు బ్రహ్మజ్ఞానము తేట తెల్లగా తెలియుటకై సాధారణమైన తెలుగుభాషకు మాటలచే ఆ బ్రహ్మజ్ఞానముయొక్క అన్వయం వచనకావ్యముగానున్ను అందున అచ్చటచ్చట (1) ఇతిహాసములు (2) పురాణములు (3) వృత్తాంతములు (4) సామెతలు (5) దృష్టాంతములు ఇట్టివియునవైన నటువంటివి ప్రయోగించి గృహస్థాశ్రమ ధర్మమార్గమున నుండి కష్టనష్టములు ద్రవ్యవయము కలుగకనే సునాయాసముగా బ్రహ్మజ్ఞానము పొంది మోక్షము చెందుటకై బ్రహ్మజ్ఞానానందమనే గ్రంథముగా చెప్పక అన్నిటికి సమానమైనటువంటి వాక్యములచే రచియింపబడ్డది

(6) బ్రహ్మజ్ఞానమే పరమపదమునకు ప్రధానమైనదని వేదములు ప్రతిపాదించుచున్నవి.

(7) ఈ బ్రహ్మజ్ఞానమనే బోధ శివమతస్థులకున్ను విష్ణుమతస్థులకున్ను అనుకూలముగా నుండును ఇందులకు సందియము లేదు.

(8) ఈ గ్రంథమునందున్న సంగతులు విన్నవారికి చెవులకానందమై వెలయుచుండును.

(9) ఈ గ్రంథమునందున్న శ్లోకములను భక్తితో విన్న మాత్రమున సత్ఫలము గలుగును.

10 ఈ గ్రంథమును నిత్యము పూజించినను దురితజాలంబులు తొలగిపోవును.

11 హిందువులలో నాలుగు వర్ణముల వారిలో బాల్యయౌవన కౌమార వృద్ధులు మొదలైనవారు పురుషులు స్త్రీలు ఈ గ్రంథమును పొంది ప్రతి దినము పారాయణము చేసినను వినినను విదేహకైవల్యంబునం బొందుదురనుటకు సందియంబు లేదు.

12 గృహస్థాశ్రమధర్మమార్గములో నున్న పెద్దలైనవారు బాలురకు బాలికలకు కూడా ఈ గ్రంథమునందు అన్వయమౌతూ నున్న (1) పతివ్రతాధర్మము, (2) రజోగుణము. (3) తమోగుణము (4) శాంతగుణము (5) జననమరణములు (6) ఆయుర్గుణము (7) పుణ్యపాపములు (8) సుఖదుఃఖములు (9) కలిమిలేములు (10) ప్రారబ్ధకర్మములు (11) పునర్జన్మములు (12) మతఆచారములు (13) హింస (14) అహింస (15) అరిషడ్వర్గములు ఆరు (16) రాగద్వేషములు ఏడు (17) ఈషణాత్రయములు. మూడు, (18) ఆశాపాశములు నాలుగు (19) పంచభూతములు ఆరు (20) మరంచి చెబ్బరలు (21) స్వర్గనరకములు ఇక ఉండబడ్డటువంటి నేలు తిను గల వంగతులను బోధించిన మొదల వారికి జ్ఞానము కలిగి యౌవనమునందే దుష్టకార్యములు చేయక బ్రహ్మజ్ఞానమును సాధించుచుందురు ఎవరైనను బ్రహ్మజ్ఞానమును సాధించినవారే బ్రాహ్మణులు బ్రహ్మజ్ఞానంతో బ్రాహ్మణో

13 ఈ కలియుగమునందలి జను లెల్లరును నల్పమతులు నల్పాయుష్కులు గనుక తపోయోగధ్యాన ధారణలచేత గడతే రుట మిక్కిలి దుర్లభమని యోచించి 'కలి సంతారణ' పరిషత్తులతో మొదలైన వేదములను పూర్వము నిర్మాణించబడ్డవి. ఆ వేదములను ఈ గ్రంథమునందు ముద్రించబడెను. వేదములను చదివిన మొదల మోక్షము లభించేలోనుండును

14 సప్తకోటి మంత్రములలో ఈ గ్రంథమునందు ముద్రించిన మంత్రములచే కలి మానవులు పఠించి కడతేరుటకు సులభమైన వని వేదములు తెలియపర్చుచున్నవి గనుక ఈ కలియుగమునందు ఆ మంత్రములే పఠించి చాలా భక్తులు కడతేరి యున్నారు. ఆ మంత్రములు ఆ మంత్రములయొక్క మంత్రార్థ, మంత్రమూల, మంత్రసారములతో బోధించిన వేదములను సహా ఈ గ్రంథమునందు సంపూర్తిగా ముద్రించబడెను వాటిని పఠించి మోక్షము సంపాదించవలెను గాని ఇంతకంటె ఎక్కువ ఉపాయము సమస్త వేదములయందు లేదు.

15 స్నానముల వివరణము అందుకు తగినమంత్రములు

16 మంత్రములు పఠించుట కై త్రికాలములు.

17 అన్నము భుజియించే కాలమందు పఠించె మంత్రము.

18 మోక్షలోకములు 5 నరకలోకములు 7 ఈ లోకములు వాటివాటిపేళ్లతో ఈ గ్రంథమునందు ముద్రించడమైనవి ఇవిగాక.—

19 ఈ కలియుగమునందు ప్రథమమున చరా—చరములను యింటిని సృష్టికర్త సృష్టించెను వాటి చర్యలన్నియు ఈ గ్రంథ

మునందు ముద్రించబడ్డవి ఈ రెంటివలననే ప్రపంచమున్ను ఈ గ్రంథమున్ను ప్రకాశింప బడుచున్నవి. దీని చూచి లోను కనుగొనవలయును. దీని చూచి రుచి తెలిసి కొనవలయును.

20 ఈ గ్రంథమును మొదటినుంచి తుదవరకు చదివి సారాంశమును గ్రహించిన వారికి సువర్ణము దొరుకును యేమో ప్రాప్తి నాను అనే తలంపు తలువకుడి [illegible].

21 ఈ గ్రంథమునందున్న ముఖ్య తాత్పర్యము

1 ప్రపంచసృష్టి క్రమము		1వ ప్రకరణము
2 బ్రహ్మలక్షణము		" " "
3 శరీరలక్షణము	సాంఖ్యము	2వ ప్రకరణము
4 తత్వజ్ఞానము	తారకము	3వ ప్రకరణము
5 బ్రహ్మజ్ఞానము	అమనస్కము.	4వ ప్రకరణము
6 బ్రహ్మములో ఐక్యమగుట పరిపూర్ణము		5వ ప్రకరణము

7 (19)వ సంఖ్యనందు చెప్పిన చరాచరముల రెంటి చర్యలు వీటియందున్నవి—వీటికి తగునైనట్టి (1) ఇతిహాసములు (2) ఉపాఖ్యానములు (3) వృత్తాంతములు (4) సామెతలు (5) దృష్టాంతములు ఇట్టి మొదలైనట్టివి చాలాగలవు.

22 ఇహలోక ఆనందము, పరలోక ఆనందములని రెండు గలవు చంకలు కొట్టుకుంటూ ఇహలోక ఆనందమహిమ గర్వము పొంది పరలోక కూపములోపడి దుఃఖించుటకంటె ఈ గ్రంథమును పొంది ఇహలోకములోనే పరలోక ఆనందము పొంది పరలోకములో సుఖించుట ఎంత మేలో గ్రహించుడి.

బ్రహ్మజ్ఞానానందము

బ్రహ్మ నిర్మించిన గృహస్థాశ్రమ ధర్మమార్గమున నీతి ప్రవర్తకగా సంచరించుచు ఆత్మజ్ఞానమువలన ప్రపంచమాయాశక్తిని మించి ఎప్పుడును భగవంతుని కొనియాడి చిద్విలాసము బ్రహ్మజ్ఞానానంద మనబడును. (సాంఖ్య, తారక, అమనస్క, యోగముల క్షేమ సాధనంగులుగా తెలిసియుండుట) ముక్తిపొందగలుగు

పరమపద మార్గము—వైకుంఠము

ఈ గ్రంథమునందున్న బ్రహ్మజ్ఞానమును సాధించుకొనవలెనే పరమపద మార్గము (Salvation) ముక్తి

మోక్ష మార్గము—కైవల్యము

ఈ గ్రంథము నందున్న మంత్రములను త్రికరణశుద్ధిగా త్రికాలములయందు అనగా ప్రాతః కాలము, మధ్యాహ్న కాలము, సాయంకాలము, లేక ఎప్పుడును, గీత, నిష్ఠ, దృష్టి, ధ్యాన, ఈ నాలుగింటిని మనస్సు నందుంచి నిలిపి పఠించవలెనే మోక్షమార్గము.

విదేహ కైవల్యము—బ్రహ్మైక్యము

ఈ గ్రంథము నందున్న సాంఖ్య, తారక, అమనస్క-ముల సారమును భుజించి పరిపూర్ణము పొంది బ్రహ్మములో ఐక్యము పొందిన వైకుంఠమే విదేహ కైవల్యము.

ఈ గ్రంథమును ఎవరు చదివినను ఆ వాక్యములు ఒకరికి బోధించినటువలెనన్ను ఆ భగవంతుని తాను స్మరించినటువలె నుండును..

అవతారిక ముగిసెను.

2 వ పీఠిక.

ప్రపంచ సృష్టిక్రమము ఆరంభము.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

బ్రహ్మజ్ఞానానందము

మొదటిప్రకరణము.

ప్రపంచసృష్టిక్రమము.

10 శ్లో॥ శివశంగేల ప్రాణుల సృజించునెవఁడు, కమలాసనుండవై,
(2) యనని సమస్తజంతునివహంబుల బ్రోవఁగ నచ్యుతుండవై
(3) ప్రబలజీవసంఘముల ప్రాణముఁ జంప హరింపరుద్రుఁడై
యనఁగ త్రిమూర్తులై లోకమ్ముఁ రగ నార్యుననంతుని మ్రొక్కి వేడెదన్

టీ॥ ఈ జగమునందు భూతములను సృష్టించను బ్రహ్మ వనట్టియు
(2) ఆసృష్టించిన సకల చరాచర జంతువులను పోషించను విష్ణు వైనట్టియు
(3) అట్లు పోషించుచున్న జీవులను చంపుటకు రుద్రుఁడైనట్టియు
యిట్టి త్రిమూర్త్యాత్మక స్వరూపుండైనట్టి భగవంతుని మ్రొక్కి వేడుచున్నాను ఇదిగువనున్న 18 వ సంఖ్యనున్న 8 వ ప్రకరణ తారకములో 6 వ ఇతిహాసమునుచూడండి.

12 శ్లో॥ ఆహారనిద్రా భయమైధునాని॥ సమానమేతత్పశుభిర్నరాణాం। జ్ఞానంనరాణా మధికం విశేషో, జ్ఞానేన హీనఃపశుభిస్సమానః

టీ॥ ఈ మానవ జన్మమెత్తినందుకు జ్ఞానము పొంది మోక్షము సంపాదించుటయే ఫలము అట్టి జ్ఞానములేని మానవులు పశుప్రాయులని యెంచబడుదురు.

1 కృతయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం, కలియుగం, ఇవి నాలుగు యుగములని ఎన్నబడును.

2 ఆదిని ఈయుగములు ఎటువలె ఎవరివల్ల ఉత్పత్తియైనదిన్నీ, ఉత్పత్తిచేసినవారు యేటువలె ఉద్భవించిరని గ్రహించుటకై గ్రంథములను చూడగా, ఆగ్రంథములలో అనేకవిధములుగా ప్రచురించబడియున్న వాటిలోనివి కొన్ని సంగతులున్ను ఈకలియుగమునందున్న ద్వీపాంతరములలో నివసించియున్న పండితజనులవలన వివిధములుగా గ్రంథములలో ప్రచురింపబడిన వాటిలోని కొన్ని సంగతులను, పరిశీలించిచూడగా ఒకటి కొకటి సంబంధించనందున ఈయుగముల ఉత్పత్తిన్ని, ఉత్పత్తిచేసినవారు ఇటువలె ఉద్భవించినారని వక్కాణించుటకు అలవికాదు.

3 తుదకు యోచించగా ఈదిగువ నుదహరించిన ప్రకారము జలప్రళయము నందంతట స్వప్రకాశుండై ఆదిని యుగములను సృష్టించినవిధము ఆసృష్టికర్తకే ఆయన మహిమ ఆయనకే తెలియును.

4 ఆయనే స్వాయంభువుడు వకరివల్ల సృష్టించబడనివాడు.

5 ఆభగవంతుడొక్కడే సర్వభూతములయందు రహస్యముగానున్నాడు.

6 మాయాశక్తి ప్రపంచమందంతటా అలుముకొనియున్నది

7 ఆయన మహిమ కనుగొనుటకు ఎవరి శక్యము కాదు.

8 సర్వ ప్రపంచమునందు వ్యాపించియున్నాడు.

9 పుణ్య పాపకర్మములచేతను, మాయచేతను, మొదలు, తుదయు, కనబడని ప్రపంచముచేతను, అంటబడక, సృష్టికిరాని లయమునకు పోని, కేవల జ్ఞాన రూపుచే పరిశుద్ధుడై యున్నాడు

10 సకలచరా—చర—భూతములుండే—ప్రపంచము సం

దు రూపులేని, కేవలజ్ఞానరూపముచే వ్యాపించియున్నాడు.

11 సర్వ ప్రపంచము, లోపల, వెలుపల, ముందు, వెనుక యిరుపార్శ్వముల, క్రింద, మీద, సర్వత్రా పరిపూర్ణముగా అన్నీ నిండియున్నట్టియు, పరబ్రహ్మమైనట్టియు, అనగా బాల్య, యౌవ్వన, కౌమార, వార్థక్యములు లేనివాడు, మరణము లేనివాడు నాశము లేనివాడు భయములేనివాడై యున్నాడు.

12 నామరూపములతో కూడియున్న ప్రపంచమును, మరల నామ రూపములు లేక లయముచేయు మహాబ్రహ్మము మూర్తియు వివికారములు లేక ఏకరీతిగానే యుండును.

13 ప్రపంచమాంత్యమున ఆయన మహిమచే గలిగిన జలప్రళయము సంభవించు సర్వకాలములందు లయముచేసిన ప్రపంచమును మరల కలుగచేయు నట్టియు. అదికాక నిజముగా వివరము లేకనే మహిమ వలన భూతముల వికారాలను సృష్టించి వాటు తరువాత ఆ భూతముల వికారములవలన భూతములను సృష్టించను. పోషించను, మ్మాగిబాదించను. శక్తిమైనట్టియగు భగవంతుని గొలచెదను.

14 పక్షులకు, పంజరమువలెను, చిత్రములకు వస్త్రదారమువలెను, పుష్పములకు సన్నపురికొసవలెను ప్రపంచముంనకును పునాదిగా నుండునట్టి భక్తవత్సలుని ప్రార్థించెదను.

భూమ్యాకాశములను సృష్టించిన విధము.

1 సృష్టికి మునుపు ఈప్రపంచము నామరూపములేక జలప్రళయమహిమగానుండెను ప్రపంచమునగా భూతములు నివసించు స్థలము

16 అంతట తనకు తానే స్వయంభువుడై సృష్టికర్త అయి జలప్రళయము నందంతట వ్యాపకుడై భూమ్యాకాశములను

సృజించెను. వీటి అంతుకనుగొనినవారు లేరు

17 ఆభూమ్యాకాశముల మధ్యను జలముగానున్ను చీకటిగా నుండెను.

18. ఆభగవంతుడు ఆజలమును వేరు పర్చుదలచి భూమి యొండి యుండుటకున్ను ఆభూమిమీద ద్వీపాంతరములను కలిగించి ఆద్వీపాంతరముల క్రింది భాగమునను, ఆద్వీపాంతరముల చుట్టును సముద్రముగా నుండుటకు ఆజలమునకు ఆజ్ఞాపించెను. అటువలెనే ఆ జలమాయెను ఆజలమువల్లనే పృథ్వి పండుచున్నది.

19 ఆసముద్రముయొక్క అంతు కనుగొనినవారు లేరు.

20 ఆకాశమునందు సూర్య, చంద్ర, నక్షత్రములను, వాయువును అగ్నిని సృష్టించెను. అప్పట్లో రాత్రి, పగలు, ఆయెను.

21 సూర్యకిరణములవలన వేడిగల వెలుతురు గలిగెను.

22. చంద్రకిరణముల వలన చల్లని వెలుతురు కలిగెను.

23 ఆరాత్రి, పగలు, వకరోజుగానున్ను, అట్టి యేడురోజులు వకవారముగానున్ను ముప్పది రోజులు వకనెలగానున్ను అట్టి పండ్రెండు నెలలు సంవత్సరముగానున్ను ఆపరబ్రహ్మమే ప్రపంచము నందంతటా ప్రకాశింపచేసెను.

24 తరువాత భూమియందు సంచరించుటకై సకలచరా—చర—జంతువులను, సృజించుటకు ముందే వారి వారికి కావలసిన పదార్థములన్ను, కలుగచేసెను. ఆరుఋతువులను ఏర్పర్చెను.

25 తరువాత సకలచరా—చర—జంతువులను వారి—వారికి—తగిన భాషాంతరములతో సృష్టించెను.

26 ఈవిషయమై 2 వ ప్రకరణ శరీరలక్షణములను చూడుము.

27 ఇట్లు సృజించిన జగమునకాధారభూతుండై ఆయన కృపచే సృష్టించిన మానవులలో విద్యాభ్యాసముపొందిన ఆర్యులచే అనంతనామములు ఆసృష్టికర్తకు కలిగెను.

28 ఆ అనంత నామములలో ఈగ్రంథమునందున ముద్రించిన

మంత్రములే ప్రధానమైనవని వేదములు ఘోషించుచున్నందున
ఆమంత్రములు జపించుచుండు వారికి నమః-నా-నమస్కారము.

29 ఇటువలె స్మరించిన భక్తులకొరకు ఈ కలిసిన యూను
యుగముల సంధ్యన్ను ఈకలియుగము సంధ్యన్ను కలసి యున్నారు.

పరబ్రహ్మలక్షణము

12 శ్లో॥ అచింత్యా వ్యక్తరూపాయ। నిర్గుణాయ గుణాత్మనే।
సమస్తజగదాధార। మూర్తయే బ్రహ్మణేనమః॥

30 అపరబ్రహ్మము పరిపూర్ణమైనది 2 పరిచే సృష్టిం
చబడనది 3 నామరూపము లేనిది 4 కులగోత్రములు లేనిది 5 అభేద
ముగానున్నది 6 నిరాకారిగానున్నది 7 నిరంజనమైనది 8 సృ
ష్టికి రానిది 9 లయముకుపోనిది 10 ప్రపంచసృష్టికి లయముకు క
ర్తగానున్నది. 11 యేకరీతిగానున్నది 12 అఖండజ్ఞానము క
గినది 13 సత్తుగానున్నది 14 అచంచలముగానున్నది 15 ద్వైతముగా
నుండనది 16 అద్వైతముగా నుండునది 17 ప్రత్యగాత్మగానున్నది.
18 ప్రపంచమంతయు తనకు తానే స్వప్రకాశముగానున్నది. 19
సదాశివానముగానుండునది 20 అంతములేనిది 21 నాశనముకానిది
22 శాశ్వతముగా నుండునది 23 సజాతియ 24 విజాతియ 25 స్వగత
భేదములు లేనిది. బట్టబయలుగానుండునది యిట్టి బట్టబైలైన సా శా
శ్వత బ్రహ్మమును ఈ సూత్రములవలన తెలిసికొన్నవారే ధన్యులు
వారెజ్ఞాని వారి మాటమునకు అర్థమగును. పరబ్రహ్మము భగ
వంతుండనియు ఈశ్వరుండనియు నారాయణుండనియు భక్తవత్సలుం
డనియు చెప్పబడుచున్నారు.32-33 సూత్రములను చూడుము

31 పైని చెప్ప లక్షణాలతో వేదాంత శబ్దములకు అర్థము.

15 ద్వైతము అనే శబ్దము, భగవంతుడు వేరు, జీవులు. జగత్తు వేరగుటవిన్ని జీవాత్మ పరమాత్మలకు భేదమున్నదను మతము.

16 అద్వైతము అనే శబ్దము, ("ఏకమేవా ద్వితీయం బ్రహ్మ" బ్రహ్మంబినహా అన్యవస్తువేదియు లేదు " సర్వం ఖల్విదం బ్రహ్మ" సమస్తము బ్రహ్మ మను మతము) అభేదము. భేదము లేదనుట.

17 ప్రత్యగాత్మ అనే శబ్దము, జీవాత్మగాను పరమాత్మయే ప్రత్యగాత్మగాను సమరసైక్యమును బొందుచుండును అని అర్థము, అభేదము.

-ఏకమేవా-

23 సజాతీయ మనగా సక్క మనుష్య జాతియందే బ్రహ్మ క్షత్రియ, వైశ్య శూద్రాది భేదములు బ్రహ్మకు లేదనుట

ద్వితీయం

24 విజాతీయ మనగా, మనుష్యులకును, మృగములకును, పక్షులకును పురుగులకును చెట్లకును తాళ్లకునుగల వేరు వేరు భేదములు బ్రహ్మకు లేదనుట

బ్రహ్మ

25 స్వగత మనగా ఒకదేహమందే అవయాంగములు, తల, కన్నులు, చేతులు, మొదలగు నట్టి భేదములు బ్రహ్మకు లేదనుట

32 ఈ బ్రహ్మజ్ఞానానంద మనే ఈ మొదటి ప్రకరణము యెవ్వరైనను భక్తియుక్తులై త్రికరణశుద్ధిగా దీక్ష। నిష్ఠ। దృష్టి। ధ్యాస। ఈ నాలుగింటిని మనస్సునందు నిలిపి సంపూర్తిగా చదివినను వినినను అట్టి వారలకు ఐశ్వర్య ఆయుస్సు వృద్ధి కీర్తియు కలుగును, మరిన్ని 2వ ప్రకరణము శరీర లక్షణము చూచేటంతి శక్తి కలుగును.

ప్రపంచ సృష్టి క్రమము ముగిసెను.

శివపీఠిక.

సాంఖ్యయోగము ఆరంభము.

శ్రీమదఖిలాండకోటిబ్రహ్మాండనాయకా సాంబశివా త్రిపురహరా స్మరహరా పాపవిదూరా పరమకళ్యాణగుణాకరా దయామయా ధర్మనిలయా పరమపావనా పాపహరణా చంద్రచూడావంతసా పరబ్రహ్మస్వరూపుడవైన సదాశివా సర్వలోకపూజితా నాయందు కృపగలవాడవై బ్రహ్మజ్ఞానానందములో చేరిన మొదటిది తమరుసృష్టించిన "సాంఖ్య" మనే శరీరలక్షణముయొక్క అవయాంగములుతరచి రచియించుటకై "శ్రీలక్ష్మి" దేవిని నామనస్సునందునిలిపి అమృతగుటికలతో సమానమైనటువంటి వాక్యములచే రచియింపం జేసి పామరులను ఇంద్రియజ్ఞానులుగాజేయుటకై నిన్ను ప్రార్థించుచున్నాడను.

2. నాకుపదేశమిచ్చిన గురువు కుంకుమతోటికురాలైన నందిగాం తులశమ్మగారికి సేవకదాసుడనై యున్నాడను.

3. ఇందలి తప్పులుమన్నింప పండితులు ప్రార్థితులు.

విధేయుడు,
యర్రా రామస్వామి,
హెడ్ మజుందార్.

పోషించే విష్ణువుకు సమః నమస్కారము.

అలకట్టితోట,
రాజమండ్రి.

బ్రహ్మజ్ఞానానందము

2 వ ప్రకరణము.

1 సాంఖ్యము

అనగా

శరీర లక్షణము.

18 గీ॥ చేతులారంగ శివుని పూజింపఁడేని
నోరునొవ్వంగ హరికీర్తి నుడువఁడేని,
దయయుసత్యంబు, లోనుగా దలచఁడేని,
కలుగ నేటికి తల్లుల కడుపుచేటు.

ఈ మానవజన్మంబెత్తి నందుకు పరమాత్ముని నామమును స్మరించి మోక్షము సంపాదించుటే ఫలము.

ఈ దిగువ నుదహరించిన "సాంఖ్యము" అనే శరీర లక్షణము ను చదివి, తాత్పర్యమును గ్రహించినయెడల, తేజః పుంజము అనే వెలుతురు, తిమిర సంఘమనే, చీకటిని హరించినటువలె, విద్య" అనే అమృత జ్ఞానము ఆత్మకు లభించి "అవిద్య" అనే లోభగుణము వలన పుట్టిన అజ్ఞానమును నశింపచేయును.

ఆత్మజ్ఞానమువలన మోక్షమార్గమును తెలిసికొనవచ్చును

ఆత్మజ్ఞానములేని యెడల నేర్చిన విద్యలన్నియు, సంపాదించిన ధనమంతయు నిష్ప్రయోజనమగును.

1 ఆకాశపంచభూతములు.

1 పృథివి అనగా భూమి
2 అప్పు అనగా నీళ్లు
3 తేజస్సు అనగా అగ్ని
4 వాయువు అనగా గాలి
5 ఆకాశమనగా ఆకాశము

2 జ్ఞానేంద్రియములు.

1 శ్రోత్రము-అనగా-చెవులు.
2 త్వక్కు-అనగా దేహమందు కప్పినచర్మము
3 చక్షువుఅనగా-నేత్రములు
4 జిహ్వాము-అనగా-నాలుక
5 ఘ్రాణము-అనగా-నాశికము

3 కర్మేంద్రియములు

1 వాక్కు-అనగా-నోరు
2 పాణి-అనగా-చేతులు
3 పాదములు-అనగా-కాళ్లు
4 గుహ్యముఅనగా-స్త్రీపురుషుల మర్మస్థానము
5 పాయు-అనగా-గుదము

4 పంచతన్మాత్రలు

1 శబ్దము-అనగా-ధ్వని
2 స్పర్శము-అనగా-దేహమునకు యేవస్తువైనా తాకడము

3 రూపము-వకవస్తువు రూపము

4 రసములనగా-సారము

5 గంధము-స్థానమీద అరగ తీసేటి గంధము.

5 అంతరేంద్రియములు.

(1) మనస్సు, (2) బుద్ధి, (3) చిత్తము, (4) అహంకారము.

6—ఇవి అన్నియు లెక్కించినయడల 24 యింద్రియముల గును లేక తత్వములగును ఇవి జడపదార్థములగును దీనినే క్షర మనబడును అనాత్మయన బడును ఈ 24 తత్వములు కదలవు, మెదల వు గనుక "సత్తుఅనబడును"

7 ఈ 25వ తత్వము "జీవము" ఈ జీవము 24 తత్వములతో చేరనప్పుడు చలనము గలిగి, కాయాపురమనిగాని, క్షేత్రమనిగాని స్థూలశరీరమని గాని, దేహమనిగాని, శరీరమనిగాని, ప్రకృతిఅని గాని అనబడును. ఈ శరీరము నాశమయేవస్తువు గనుక అసత్తు అనబడును.

8 ఈ "జీవి" చిత్తుఅనబడును. చిత్తుఅనగా జ్ఞానస్వరూపుడగుట ఇది నాశనముగాని-వస్తువుగనుక అక్షరు డనబడును సత్తు అనబ డును.

9 ఈ శరీరమునకు, రజోగుణము, తమోగుణము, సత్వగు ణము, ఈ మూడుగుణములు కలిగి యుండును.

10 రజోగుణమువల్ల, కామ, క్రోధ, లోభ, మోహ, మద మాత్సర్యంబులనే షడ్వర్గములున్ను, సుఖ దుఃఖాదిద్వంద్వములు కలుగుచుండును.

11 తమోగుణమువల్ల, పొరపాటు, భయము, నీచ స్వభా

వము, అలసట నిద్రించుట. మొదలగునవి కలుగుచుండును.

12 సత్వగుణము అనగా శాంతిగుణమువల్ల, ధైర్య శక్తియు జ్ఞానమ్ము, శ్రద్ధయు, జాగ్రతయు, దయానంతోషములను. ఈగుణములు కలుగుచుండును.

13 ఈ25వ తత్వమగు "జీవుడు" 26 వ తత్వమగు పరమాత్మఅనే అమృతమును తానుగా నెరిగి అపరమాత్మయే తానైయుండుటయే మోక్షమని చెప్పబడును.

14 లోకములో జనులు ఈ 26 వ తత్వమునే తనలో పరమాత్ముడున్నాడని చెప్పుదురు.

15 ఆ పరమాత్ముని యందు పైన ఉదహరించిన వికారపు గుణములులేవు నిరహంకారిగానున్నాడు సర్వప్రపంచమును వ్యాపించియున్నాడు.

జీవిలక్షణము.

16 ఈ 25 వ తత్వమనెడి "జీవి" లేక ఆత్మ తల్లి గర్భములోనున్న శిశువు గర్భమునందు ఎటువలె జొచ్చినదియు అసృష్టి కర్తకే గోచరముగానుండును. ఈ విషయమై మహా—మహా—గొప్ప తపశ్శాలులు సప్త మహారుషులు సహా కనిపెట్టలేక పోయిరి.

17 అయితే ఈ "జీవి" శిశువయి జన్మించి రేచక పూరకంబులనెడు ఉచ్ఛ్వాస నిశ్వాసలు విడుచుచుండును.

18 పూరకంలేక ఉశ్వాస, వెలపలనున్న ప్రాణవాయువును ఊర్ధ్వరూపముగా అనగా గర్భములోపలకి లాగునపుడు "హాం" అనే శబ్ధమునిచ్చును.

19 రేచకము, లేక నిశ్వాస, అధోరూపముగా అనగా గర్భములోనుంచి బైటికి విడుచు నపుడు "సోహాం" అనే శబ్ధము

నిచ్చును ఈ విషయమై 63 వ సంఖ్యను ముఖ్యముగా చూడుము.

20 వెలపలివాయువు లోపలికి, లోపలివాయువు వెలపలికి బట్టి విడిచినపుడు, ప్రథమది, పూరకం, రెండవది రేచకమనబడును.

21 పైన ఉదహరించిన „హం" అనే శబ్దమునున్ను „సో హం" అనే శబ్దమునున్ను, రెంటిని కలిపిన యెడల „హంసోహం" అనే అజపగాయత్రిమహామంత్రమగు.

22 ఈ „హంస" యే „జీవి" ఈ జీవియే హంసోహం అనే అజపగాయత్రీ మహా మంత్రమును ఇడాపింగళయనెడి „సూర్య చంద్ర నాడుల మార్గమున అనగా నాశికా ద్వారముల గుండా రేచకపూరకంబున తనకు తానే (నేనే బ్రహ్మము నేనే బ్రహ్మము)అని జపించుకొనుచుండును. ఇట్లు జపించుచు వెడచెవిని బెట్టి మోహాంధకారములో జిక్కి ఈ దిగువ 28 వ సంఖ్యలో చెప్పిన ప్రకారం జననమరణములకు లోబడుచున్నది 64వ సంఖ్యను చూడుము.

23 ఈ „హంస" ప్రభావము ఈ గ్రంథమునందు పరమ రహస్యమంత్రముల పత్రమునందు చూడుము.

24 ఈ „హంస" అనే „జీవి" సకలజంతు దేహ మధ్యంబున సంచరించుచుండుట వల్లనే వారు జీవించి యుందురుగాని, లేకున్న (ప్రేతములనగా) పీనుగులుగా నుందురు.

25 పైన ఉదహరించిన 24 తత్వములయందు రేచక పూరకంబులనెడు, లేక ఉచ్ఛ్వాస నిశ్వాసలు ప్రాణ అపానవాయువులు చొరబడనందున జడపదార్థములుగా కదలక మెదలక నుండును.

26 ఈ 24 తత్వములతో „జీవి" అనే 25 వ తత్వము రేచక, పూరకంబులనెడు, లేక ఉచ్ఛ్వాస నిశ్వాసలు అనే అజప కుండలి ప్రాణ అపాన వాయువులతో నాశికారంధ్రములగుండా

పొరబడినయెడల చలనము గలుగును. ఈ విషయమై 68 వ సంఖ్య చూడుము.

27. ఈ జీవిని (1) ఆత్మ (2) అఖండజ్యోతి (3) జీవనజ్యోతి, (4) పరంజ్యోతి, (5) జ్యోతి (6) హంస (7) పరమహంస అనబడును లక్ష్యార్థము ఇది గర్భములో వుండెడివస్తువ కనుబడని వస్తువ.

28 ఈ 25 వ తత్వమనే "జీవి"తో చేరిన 26 వ తత్వము పరమాత్మయని చెప్పబడును. గనుక 25 వ తత్వమనే "జీవి" పరమాత్మ ప్రతిబింబమగునుగాని ఈ "జీవి" అనే ఆత్మ, అంతఃకరుణ అనే నాలుగు అంతరేంద్రియములు అనగా—మనస్సు—బుద్ధి—చిత్తము—అహంకారము—వీటివలన షాడ్వర్గములనగా, కామ—క్రోధ—లోభ—మోహ--మద--మాత్సర్యములనున్ను, కర్తృత్వ, భోక్తృత్వమనగా, కర్తృత్వ, నేను కర్తను, నాదేహం నా భార్య, నాబిడ్డలు, నాయిల్లు, నాసంపాదన, అని అహంకారము గలిగి, భోక్తృత్వమనగా, ఆసంపాదన ఫలము అనుభవింపుచున్నాన. నిన్ని, మరిన్ని నేను సంపాదనపరుడను' నాకుటుంబమును నేను పోషించువాడను, అని ఆనందమహిమ గర్వముచే, యిట్టి వికారములను కలిగించుకొనెను గావున జననమరణములకు లోబడి మరణించిన తరువాత, ఈ "జీవి" స్వప్నవస్థలో శరీరము యొక్క ప్రతిబింబమును కనుగొని నటువలె తనస్థూల శరీరము విడిచిన తోడనే దయివ మాయ వలన తాను సూక్ష్మ శరీరమును పొంది స్వర్గనరకాదులకు జేరును ఈ విషయములో 3 వ ప్రకరణ పిండోత్పత్తిని చూడుము.

29 ఈ 26 వ తత్వము పరమాత్మ అతీయుడగును అవ్యక్తము నిర్మలుడు అనబడును. అమృతమనియు అనబడును సత్తు అనబడును నిత్యమైన వస్తువ నాశనములేని వస్తువు మూడులోకములకు

ఆధారమయిన పరమాత్మయగును. మూడులోకములనగా పరలోకము యిహలోకము, పాతాళలోకము, దేవస్వర్గలోకము, మర్త్యలోకము, నాగలోకము, లనబడును, మర్త్యలోకమనగా భూలోకము.

30 మనుష్యులు, పశువులు, చతుష్పాదజంతువులు, పురుగులు క్షయమగును ఇది నాశనమయ్యే వస్తువ అసత్తు అనబడును వ్యక్తము. జ్ఞాని అనబడును. మృత్యువు అవ్యక్త భూతములు.

31 జీవి, దేహి, ఆత్మ, భగవంతుని ప్రతిబింబము గనుక అక్షయుడగును సత్తు అనబడును. చిత్తు అనబడును దీనికి మరణము లేదు. నిలకడ అయినవస్తువు చిత్తు అనగా జ్ఞానస్వరూపడగుట ఈ పైన ఉదహరించిన 29-30-31-ఈ మూటియందున్న విషయములను తెలిసికొనిన వారికి మోక్షము లభించును ఈ గ్రంథము వలన తెలిసికొనవలయును.

32 „జీవి" పైన 28 దోసంఖ్యలో ఉదహరించిన వికారగుణములను కలిగించుకున్నందున అజ్ఞానమనే చీకటిలోపడి పూర్వము చేసిన సంచిత కర్మములను బట్టి గూడు మార్చి జీవి చేసిన సంచిత కర్మములు నశించే వరకు మరివక గూటిలోకి ప్రవేశించుచుండును. దీనినే పునర్జన్మ మనబడును యీవిషయమై మూడవ ప్రకరణ తత్వజ్ఞానము చూడుము

33 ఈ ప్రపంచమునందున జన్మించే జంతువులన్నియు పూర్వసంచిత కర్మములున్న వారవుదురు.

34 పూర్వసంచిత కర్మములేని వారయినట్టయితే బ్రహ్మములో ఐక్యమయి యుందురు ఈ విషయములో 4 వ ప్రకరణ బ్రహ్మజ్ఞానమును చూడుము.

35 అకాశ పంచభూతముల చర్యలు.

1 భూమి కఠిన గుణమే, మెత్తని గుణము, కలిగియుండును రూపము, రుచి, శబ్దము, వాసన, అను నాలుగుగుణములు ఈ భూమి వలననే లోకములు స్థావరమై యున్నవి, అధోముఖం లేక అధో కుండలి యనబడును. అనగా క్రింది భాగమని అర్థము.

2 నీళ్లు భూమియందు పుట్టి సంచరించుచుండును. రూపము, రుచి శబ్దము, నాలుగు గుణములు గలవు.

3 అగ్నికి స్పర్శము శబ్దము రూపము, 3 గుణములు.

4 వాయువు, చలన రూపము గలిగియుండును, శబ్దము, స్పర్శము 3 గుణములు.

5 ఆకాశము, మ్రోయునపుడు ఆకాశ శబ్ద రూపమైయుండును గొప్పశబ్దము గలుగును ఊర్ధ్వముఖంలేక ఊర్ధ్వకుండలి యనబడును. అనగా పైభాగమని అర్థము

36 (2) జ్ఞానేంద్రియముల చర్యలు.

(1) చెవులు నానావిధ శబ్దములను వినుచుండును.

(2) దేహచర్మము, ఇది, శీత, ఉష్ణ, మృదువు కఠినం అను నాలుగు విధములగు స్పర్శములను ఎరుగుచుండును.

(3) నేత్రములు, రూపములను యెరుగుచుండును.

(4) నాలుక, ఇది, తీపు, పులుసు, తీపు, చేదు, కారము వగరు అనెడి షడ్రుచులు ఎరుగు చుండును అంగిళ్ళి యెండకుండా గంగను నూరుచుండ్ల చేయును.

(5) ముక్కు, సుగంధ దుర్గంధములను, ఎరుగుచుండును.

37 (3) కర్మేంద్రియముల చర్యలు.

(1) నోరు మాట్లాడుచు, పాడుచు, దుర్భాషలాడుచు అన్నపానాదులు, మొదలయినవి, భుజించుచుండును.

(2) చేతులు యిచ్చుట, పుచ్చుకొనుట, పుణ్యపాప కార్యములను, సంచి, చేయును.

(3) కాళ్లు నడుచుట, కూర్చుండుట, నిలుచుట, పరుగెత్తుట. తీర్థయాత్రలకు, గ్రామాదులకు, పోవుట. ఈ మొదలగు కార్యములను చేయుచుండును.

(4) గుహ్యము, స్త్రీ, పురుషుల యొక్క మర్మస్థానము, ఇది, మూత్రము విడుచుట, సంభోగించుట శుక్ల, శోణితములు విడుచుట, మొదలగు కార్యములను చేయును. శోణితమనగా రక్తము.

(5) పాయువు అనగా గుదము ఇది అపాన వాయువును విడుచుట మల విసర్జనము చేసినమీదట, మరల మూసుకొనును.

38 (4) పంచతన్మాత్రలచర్యలు.

(1) శబ్దము-ఏ శబ్దము పుట్టినను, ఆకాశ శబ్దమైయుండును చెవులు వినును.

(2) రూపము-ప్రతి వస్తువ యొక్క రూపము నేత్రములు యెరుగును.

(3) స్పర్శము-ఇది వాయువుయొక్క, తన్మాత్ర. దేహమునకు, యేవస్తువు తాకిన, ఎరుగుచుండును.

(4) రసము-అనగా-ఉప్పు, పులుసు, కారము, చేదు, వగరు, తీపు, వీటి సారము, నాలుక ఎరుగును.

(5) గంధము-సుగంధ సుగంధ మిశ్ర దుర్గంధ దుర్గంధ దుర్గంధ మిశ్రసుగంధ, ఈనాలుగు విధముల వాసనలను, ముక్కు తెలియును.

39 (5) అంతరింద్రియముల చర్యలు.

(1) మనస్సుశ్శక్తి-ఇది ఒకటిని తలచుట, మరల మరచుట, మొదలయినవి-సంకల్ప వికల్పము లనబడును. కంఠస్థానము నం దుండును. మొదటిది సంకల్పము రెండవది వికల్పము.

(2) బుద్ధి-ఇది యేకార్యము లైనను చేయుటకు నిశ్చయిం చుచుండును. ముఖస్థానము నందుండును.

(3) చిత్తము-ఇది కర్మేంద్రియములకు చలనము కలిగించి, యింద్రియముల వల్ల కార్యములు చేయించును అనగా కాళ్లు చే తులు మొదలగునవాటితో, కార్యములు చేయించును. నాభిస్థాన మందుండును.

(4) అహంకారము-ఇది, నేను, నేను, అని అహంకరించి, యోచన లేక, పాపకర్మములను. చేయించును హృదయస్థాన మందుండును. ఈపైన ఉదహరించినమనస్సు బుద్ధి చిత్తము అహంకా, రము ఈ నాలుగింటిని,అంతఃకరణ యని అనబడును. ఈఅంతఃకరణ పీటిని ఆవరించుకుని యున్నది. కామాదులకులోనై యున్నది. ఈఅంతఃకరణ నేత్ర స్థానమందును హృదయ స్థానమందును యుం డును. ఈవిషయమై 12 వ పత్రము 28 వసంఖ్యను చూడుము.

40 పంచభూతములు శరీరమునందు మిళితమయిన వివరము,

(1) పృథివి-అనగా-భూమి — అరిపాదము

(2) అప్పు-అనగా-జలం — నాలుకయందువున్న గంగ

(3) తేజస్సు-అనగా-అగ్ని — గర్భములోనున్న జ్యోతి లేక ఝటరాగ్ని.

(4) వాయువు-అనగా — శ్వాస, పూరిక.

(5) ఆకాశం అనగా — బ్రహ్మకపాలం-అనగా-నెత్తి.

ఈ పంచభూతములు అయిదున్ను మిశ్రితమయినందున ఈ ప్రపంచమయినది.

41 చతుర్దశ వాయువులు.

1 ప్రాణవాయువు ఎగువకు నడుచును. భుజించిన పదార్థములను, జీర్ణము చేయును.

2 అపానవాయువు-దిగువకు నడుచును, మలమూత్రములను విడిపించును నరులను దివ్యానమును దిగింపుచుండును. దీనినే అధోద్వార మనబడును.

3 వ్యానవాయువు-మానవుడు భుజించు అన్నములు పిప్పివేరు రసమువేసినగా చేయు ఏంచును, ఈ రసము రక్తమయి దేహమంతట (సర్వాంగములను) వ్యాపించియుండును మరియు అన్నరసము వలన ఇంద్రియములుగలుగును. ఉదకమువలన మూత్రముగలుగును.

4 సమానవాయువు-నాభిస్థానమందుండుకొని ఆకలి, దప్పులు, పుట్టించుచుండును.

5 ఉదానవాయువు-అన్నము మ్రింగునట్లు, కక్కునట్లు చేయును.

6 నాగవాయువు-గీతరాగాదులను, చేయించును, సగ్గించును అనగా వల్లు ఇగువు

7 కూర్మవాయువు-ఎక్కిళ్లు, ఆవలింతలు, కన్నుల మొర్క ఉన్మీలనంబును అనగా కునికిపాట్లు చేయించును.

8 కృకరవాయువు-తుమ్మించును.

9 దేవదత్తవాయువు-నవ్వించును.

10 ధనుంజయవాయువు-కర్ణరంధ్రములలో ప్రవేశించి, సముద్రమువలె ఘోషించుచుండి, మరణకాలమున నిర్గమనమయిపోవును.

11 వైరంభవాయువు-కీళ్లయందుండి, వాత, పైత్య, శ్లేష్మ, రోగములచే, శరీరమును, క్షీణింపజేయుట మొదలుగాగలవి చేయును.

12 ముఖ్యవాయువు మోకాళ్లయందుండి, ముడుచుట. ఈ మొదలగు పనిచేయును

13 అంతర్యామివాయువు-అంతటనుండి, వాహనమువలె, నడిపించుట మొదలగుపని చేయును.

14 పుష్టివాయువు-ఆకలి, దాహము నిద్ర, స్త్రీకూటమి గలిగించును మల మూత్రములను, విడిపించును.

42 పంచాగ్నుల వివరం.

(1) జ్ఞానాగ్ని-ఆత్మయందుండును. జ్ఞానం

(2) కాలాగ్ని-పాదములయందుండును. తిరిగెడము.

(3) క్షుదాగ్ని-నాభియందుండును. ఆకలి.

(4) శీతాగ్ని-హృదయమందుండును. శీతలం

(5) కోపాగ్ని-నేత్రములయందుండును. తామసం.

43 పంచకోశములు. అంతరింద్రియములు.

1 అన్నమయకోశము.

అహంకారము (మనస్సు, బుద్ధి చిత్తము) వ్యష్టి,సమిష్టి, భూతములతో కూడిన అన్నమయకోశమనబడును. ఇదే స్థూలాంగము 17 వ పత్రమునందు చూడుము.

వ్యష్టి-అనగా-నీవు-నేను అని అహంకరించుట భిన్న భావము, గలవాడు—సమిష్టి-అనగా-భిన్న భావము. లేనివాడు
భూతములు అనగా మనుష్యాదులు. మృగములుపక్షులు వగైరాలు.

2 ప్రాణమయకోశము.

బుద్ధి, పంచప్రాణములతో గూడిన అనగా ప్రాణవాయువు అపాన వాయువు ఉదానవాయువు వ్యానవాయువు సమానవాయువులతో గూడిన ప్రాణమయకోశము. ఇదే సూక్ష్మాంగము. 41 వ సంఖ్యను చూడుము.

3 మనోమయ కోశము.

మనస్సు కర్మేంద్రియములతో గూడినది అనగా వాక్కు నోరు పాణిచేతులు పాదములు కాళ్లు ఉపస్థ మానము గుదము వీటితో గూడిన మనోమయకోశము ఇదియును సూక్ష్మాంగము. 16 వ పత్రమునందుచూడుము.

4 జ్ఞానమయకోశము.

బుద్ధి, జ్ఞానేంద్రియములతో గూడినది అనగా, శ్రోత్రము చెవులు, త్వక్కు చర్మము, చక్షువు నేత్రములు, జిహ్వ నాలుక వీటితో గూడిన విజ్ఞానమయకోశము ఇదియును సూక్ష్మాంగము.

5 ఆనంద మయ కోశము.

చిత్తము, జ్ఞాతయగు, సమిష్టిని గూడిన, ఆనందమయకోశమగును. అనగా మనస్సు, బుద్ధి, చిత్తము వీటి చెడువృత్తులు మాని జ్ఞానముతో చేరిన మొదల ఆనందమయకోశమగును ఇవి శాంతబుద్ధిగల వారియందు సమీపించియుండును.

44 ఈశరీరమునకు మూడు ప్రళయములు

1 వృత్తి ప్రళయము-వృత్తులు పుట్టుచు, గిట్టుచుండును.

2 అవస్థా ప్రళయము-పన్ను అవస్థలు.

3 శరీర ప్రళయము-మృతినొందుట

45 ఈ శరీరమునకు పద్రుచులును వికారములును గలవు.

(1) ఉప్పు (2) పులుసు (3) కారము (4) తీపు (5) చేదు

(6) వగరు ఇవి ఆరు షడ్రుచులు అనబడును.

46 1 ఆకలి, దాహము ఈ రెండున్ను ప్రాణవాయువు యొక్క వికారములు.

2 శోకము, మోహము ఈ రెండున్ను మనస్సు యొక్క వికారములు.

3 చావు, పుట్టుకలు ఈ రెండున్ను స్థూల శరీరము యొక్క వికారములు.

47 పురుష, స్త్రీ, దేవతారూపములు.

మొదటి ప్రకరణము 11-12-సూత్రములయందు చెప్పబడిన ప్రకారం సృష్టికర్త సృష్టించిన 1 ఆకాశమునను, ఆకాశవాసి అనిన్ని 2 భూమిని, భూమాదేవి అనిన్ని 3 పగలు ప్రకాశము నిచ్చు సూర్యునకు, సూర్యమండలమనిన్ని 4 రాత్రి వెలుతురు నిచ్చు చంద్రునకు చంద్రమండలమనిన్ని 5 నక్షత్రములకు నక్షత్రమండలమనిన్ని 6 సప్తద్వీపాంతరములనిన్ని 7 సప్తసముద్రములనిన్ని 8 పదునాలుగు భువనములనిన్ని (అనగా ఈ రేడులోకములనిన్ని) 9 భూమ్యాకాశమధ్యను, ఉత్పత్తి చేసిన గాలికి నధిపతి, వాయుదేవుడనిన్ని 10 అగ్నికి, అధిపతి, అగ్ని దేవుడనిన్ని 11 వర్షము కురిపించను, అధిపతి, ఇంద్రుడనిన్ని 12 జలమున కధిపతి, వరుణదేవుడనిన్ని 13 ఆహార మిచ్చుటకు, నధిపతి, కుబేరుడనిన్ని 14 చప్పన్న భాషలు, నేర్పించుటకు, సరస్వతీదేవి అనిన్ని; 15 అష్టైశ్వర్యములకు నధిపతి, లక్ష్మీదేవి అనిన్ని, అష్టకష్టములు నిచ్చుట కధిపతి, శనేశ్వరుడనిన్ని, లేక, మూదేవి అనిన్ని, ప్రపంచసృష్టిక్రమములో 37 వ సంఖ్య యందు చెప్పబడిన ప్రకారం ఆర్యులనగా సకలం తెలిసినవారు ఈ పేరులిడిరి.

(1) వసంతఋతువు అనగా చిగురుకాలము.

(2) గ్రీష్మఋతువు అనగా ఎండాకాలము.

(3) వర్షఋతువు అనగా వర్షకాలము.

(4) శరదృతువు అనగా మంచుకాలము.

(5) హేమంతఋతువు అనగా చలికాలము.

(6) శిశిరఋతువు అనగా వర్షాంగం శీతలం మిశ్రితమైన కాలం.

ఈ 6 కాలములు క్రమముగా వర్తించుని యెరుగలు ఇవే నామములనగా శరీరమునకు కారణగురువులు. ఇవి దైవమహిమయైయున్నవి.

48 సప్తద్వీపములు.	49 సప్తసముద్రములు.
జంబూద్వీపం.	1 లవణా ఉప్పుసముద్రం.
ప్లక్షద్వీపం	2 ఇక్షు చెరుకుపాలసముద్రం
3 శాకద్వీపం.	3 సురా కల్లుసముద్రం.
4 శాల్మలద్వీపం.	4 సర్పి నేతిసముద్రం.
5 పుష్కరద్వీపం.	5 దధి పెరుగుసముద్రం.
6 కుశద్వీపం.	6 క్షీరా పాలసముద్రం.
7 క్రౌంచద్వీపం.	7 శుద్ధోదక మంచినీళ్లసముద్రం.

50 ఈరేడు లోకములు.

ఊర్ధ్వలోకములు అనగా పైలోకములు	అధోలోకములు అనగా క్రిందిలోకములు.
1 భూలోకము.	1 అతల.
2 భువర్లోకము.	2 వితల.
3 సువర్లోకము.	3 సుతల.

4 మహర్లోకము.	4 తలాతల.
5 జనర్లోకము.	5 రసాతల.
6 తపోలోకము.	6. మహాతల.
7. సత్యలోకము.	7 పాతళ

51 అష్టైశ్వర్యములు.	52 అష్టకష్టములు.
1 దాసీజనము.	1 దాస్యము.
2 భార్య	2 సేవచేయువారు లేకుండుట
3 పుత్రులు.	3 భార్య లేక యుండుట.
4 మిత్రులు.	4 స్వయంకృషి.
5 బంధువులు.	5 చెయి జాచి యడుగుట.
6 వాహనములు.	6 అడిగిన లేదనుట.
7 ధనము.	7 అప్పుబడుట.
8 ధాన్యము.	8 త్రోవ నడుచుట.

పయిన ఉదహరించిన 17 వ సంఖ్యలో పాంప ప్రభావము, కారత, ఈదిగువ నుదహరించడ మయినది.

53 నాడుల వివరము.

1 ఇడానాడి అనగా, చంద్రనాడి, ముక్కుకు ఎడమ భాగ ద్వారమనబడును. ఈద్వారము గుండా, శ్వాస, వెలపలివాయువు గర్భములోపలికి లాగును, గర్భములోనుంచి బైటికి విడుచును.

2 పింగళనాడి అనగా, సూర్యనాడి, ముక్కుకు కుడి, భాగ ద్వారమనబడును. ఈ ద్వారముగుండా శ్వాస, వెలపలివాయువు, గర్భము లోపలికి లాగును గర్భములోనుంచి బైటికి విడుచును.

3 ఈ శ్వాస, వక నాశికా రంధ్రముగుండా, పొర్లుచూ, వచ్చుచుండును, గాని రెండు నాశికా రంధ్రములగుండా

వెళ్లుచు వచ్చుచుండును. ఈ నాశికారంధ్రములగుండా (ఊర్ధ్వరూపముగా అనగా) పైభాగముగా ఉచ్ఛ్వాసగర్భములోనికి పోవును అటులనే ఆనాశికారంధ్రమునుంచి (అధోరూపముగా అనగా) క్రిందిభాగముగా నిశ్వాస గర్భమునుంచి బయటికి వచ్చును ఇట్లు దినం ఒక్కంటికి సుమారు 21600 సార్లు "హంసోహం" అని జపించుచు--కుడి—యడమ—నాశికారంధ్రములకు—మారి—మారి తిరుగుచుండును. ఈ జీవియొక్క అనిత్య శరీరమునకు వ్యాధులుకలిగియుండును. అందుకు తగిన వనమూలికలు వల్ల స్వస్థనుగును. ఆత్మశ్వాసమునకు యేమూలికయు పనికి రాక పోవును.

54 పంచవన్నెలు.

1 తెలుపు, 2 పసుపు, 3 ఆకుపచ్చ, 4 నలుపు, 5 ఎరుపు వీటి మిశ్రితమువలన, అనేక రంగులు కలుగును అనేకరంగుల పక్షులు, పురుగులు, పుష్పములు, పండ్లు. వస్త్రాలు, వృక్షవి. మనుష్యులకు, మృగములకు, పుష్పతను యున చాయగలదు వీటి కన్నిటికి. రూపసౌంధర్యములుగలవు కురూపిరూపములు కూడా గలవు. ఆకాశమునందు అనేక వన్నెలుగలవు ఇదిఅంతయు దైవమాయ ఐయున్నది. వీటి కన్నిటికంటె కపటముల కలిమాయ మించిన వన్నెయగును.

55 పంచాంగగణితము యొక్క మేషరాసులు

1 మేషము అనగా—మేక	7 తులా అనగా త్రాసు
2 వృషభము ,, యెద్దు	8 వృశ్చికము ,, తేలు
3 మిధునము ,, జంట	9 ధనస్సు ,, విల్లు
4 కర్కాటకము ,, యండ్రకాయ	10 మకరము ,, మొసలి
5 సింహము ,, సింహము	11 కుంభము ,, కడవ
6 కన్య ,, పడుచు	12 మీనం ,, చేప


56 నవగ్రహములు	57 అష్టదిక్పాలకులు
1 సూర్యుడు	1

2 చంద్రుడు
3 అంగారకుడు
4 బుధుడు
5 బృహస్పతి
6 శుక్రుడు
7 శనైశ్చరుడు
8 రాహు
9 కేతు

2 అగ్ని
3 భరద్వాజుడు
4 విశ్వామిత్రుడు
5 వరుణుడు
6 వాయువు
7 కుబేరుడు
8 ఈశానుడు

58 అయనములు. చతుర్దిక్కులు అష్టదిక్కులు.

1 ఉత్తరాయణము. | 2 దక్షిణాయనము



59 భూతముల పుట్టుక.

1 అండజములనగా—గుడ్లు—వీటివల్ల—పక్షులు, సర్పములు, కీటకములనగా పురుగులు, తొండలు, బల్లులు చేపలు, మొసళ్లు, మొదలయినవి, ఇవిగూ బలుగలవి, గుడ్లలో నుంచి ఉద్భవించినవియగును గుడ్లు సంభోగమువల్ల కలిగినవి.

2 పిండజములు లేక జరాయుజములు అనగా పిండములు దీనివలన, నర అనగా మనుష్యాదులు, మృగ అనగా నాలుగుకాళ్ల జంతువులు అనగా పసు అనగా పశువులు, మర్కటము అనగా కోతి, మార్జాలము అనగా పిల్లి, శునకము అనగా కుక్క మూషక అనగా ఎలుకలు, పందికొక్కులు, ఇంకా ఉండబడ్డ మృగములు మొదలయినవి యోనివల్ల బుట్టినవి అగును పిండములు సంభోగ మువల్ల కలిగినవి యగును ఇవి చెవులుగలవి.

3 బుద్బుదములు అనగా నీళ్లమీద బుడగలు దీనివల్ల మత్స్య అనగా చేపలు, కూర్మ అనగా తాబేలు, మండూకము అనగా కప్ప, కీటకములు అనగా పురుగులు కర్కాటకము అనగా యెండ్రకాయ, శంఖ అనగా శంఖు, మౌక్తికములు నగా ముత్యములు మొదల యినవి నీళ్లయందుగలుగును. వీటికి నీళ్లే ఆధారము నీటిలో కొన్ని గుడ్లలోనుంచిన్ని కొన్ని నీటివల్ల ఉద్భవించినవి యగును. కొన్ని వర్షబిందువుల వల్ల, ముత్యములు వగైరాలు ఉద్భవించినవి యగును,

4 స్వేదజములు అనగా చెమట నీటివలన, చీరపేలు, పిడు దులు పేలు, మొదలయినవి పుట్టును ఇవిగాక మనము చూచే పురుగులలో, నవధాన్యములయందున్ను, అనేకవిధములయిన వస్తు

ఫలయందును, అనుభవించుట అనగా ఆవాలువిత్తనముకంటె మరెన్ని వటబీజమనగా మర్రి విత్తనముకంటే, చిన్న పురుగుల. ఉత్పత్తి, ఆసృష్టించే, సృష్టికర్తకే, గోచరము గాని, ఇతరుల నెవ్వరికీ గోచరము కాదు.

5 భూరుహములు లేక ఉద్భిజ్జములు అనగా తరులనగా చెట్లు, వృక్షములు, మానులు, లత అనగా పాకేతీగ, గుల్మము అనగాపొద, చిన్న చెట్లు మొదలయినవి, మరెన్ని ధాన్యాదులు మొదలయినవి, విత్తనములు, వలన బుట్టినవి యగును.

6 శిల అనగా రాళ్లు మొదలయినవి, భూమియందు ఉత్పత్తి అయినవి అగును.

60 ఇట్లు సృష్టించిన, సృష్టికర్తను, స్తుతించినందువలన మోక్షము పొందుదురనిన్ని విగ్రహారాధనచేయుట వలన మోక్షము పొందరని స్మృతి చెప్పుచున్నది. ఇట్లుండగా.

61 పారంపార పరంపరముగా "ఆర్యులు" అనగా సకలం తెలిసిన వారు విగ్రహారాధనచేసి, "దక్షిణాం సమర్పయామి" అన్న వచనము చెప్పిన అందున వచ్చే కానుక ఫలితము అనుభవించడము చూడగా మహాఅద్భుతముగా నున్నది నితరుల విషయమున గురించి, విచారింప నేల ఇప్పుడైనను బ్రహ్మజ్ఞానము పొంది విగ్రహారాధన నివర్తించుకుని, అందుకు బదులు నిర్గుణారాధనము నవలంభించి అనగా భగవంతుండొక్కడేయని తలంచి, ఆసృష్టించిన, సృష్టికర్తకు "నైవేద్యంసమర్పయామి" అన్న వచనము చెప్పిన వండిన పదార్థములను, ఫల, ఫలాదులను, ఆయనకు అర్పణచేసిఅనగా సమర్పించి భుజించడము వలన మోక్షముగలుగును ఈవిషయమై ఈగ్రంథము న 6 వ పత్రము, 18 వ సంఖ్యయున్ను 4 వ ప్రకరణములో పరమార

ముఖ్యమయిన మంత్రముల అర్థమున 37 వ సంఖ్యనుచూడుము. వీరికి ఈ విషయములో సగుణారాధన—నిర్గుణారాధన అని రెండువిధములయిన ఆరాధనలు గలవు

62 సగుణారాధన అనగా పైన చెప్పిన ప్రకారం విగ్రహారాధనయనబడును విగ్రహారాధనవలన హిందువులు మొద్దలయినటువంటివారు — "జీవ"—హింసచేసి అఫలమును. అనుభవించుచున్నారు పైన ఉదహరించిన కానుకల ఫలమున్నూ, ఈ జీవహింసఫలమున్ను ఈ రెండును ఇహలోకసౌఖ్యముకేగాని పరలోకసౌఖ్యమునకుంగాదు

63 నిర్గుణారాధన అనగా విగ్రహారాధన విసర్జించుచు, భగవంతుండొక్కడే యని, అర్థమునను ఆయనను స్తుతించినందున దోషమున్ను కలుగదు గనుక, ఇహ, పర, లోకముల రెంటియందును సౌఖ్యముగలుగును ఈ విషయము 4 వ ప్రకరణ బ్రహ్మజ్ఞానము ప్రథమ పత్రమునందు తెలియపర్చబడియున్నది దయచేసి చూడుము తుదకు, మేలు, కీడు, తెలిసిన వారి, వారి, యిష్టానుసారముగా నడుచుకొనవచ్చును

64 భూతములయొక్క పుట్టుక భేదములు:

కదిలెడిజంతువులయందును, కదలకయుండెడి వృక్షాదులయందును కదిలెడి జంతువులు శ్రేష్టమగును,

65 భూతములలో పుట్టుక (1) యోనివలనను (2) గుడ్లవలనను (3) భూమివలనను (4) చెమటవలనను (5) భ్రమరము నేతుమ్మెద, కీటకములు అనే పురుగులను దెచ్చి తాను చేసిన మట్టిగూటియందునుంచి మూతులు కప్పి, ప్రతిదినము, ఆగూటి చుట్టు, ప్రణవనాదమనగా "ఓం" అనే ఝూంకారమును (ప్రయోగించిన నాదట అనగా) చేసిన నాదట పక్వదినములు కాగానే, పురుగులు, తుమ్మెద

స్వరూపములు పొందిన వలనను (6) మలమువలనను (7) నీటి వలనను (8) విత్తనములవల్లన కదలక యుండెడి వృక్షాదులు, 9 శిలారాళ్లు భూమియందును పుట్టినవియగును. ఇట్లు, పుట్టిన జంతువులలో, అనేకములగు కాళ్లు కలిగియు, (2) భూమియందు పాకుటయు (3) నాలుగు కాళ్లు కలిగియు (4) రెండుకాళ్లు గలిగినవియు (5) కొన్నిటికి రెండుకాళ్లు గలిగియు రెక్కలు గలిగినవిగానున్ను, రెక్కలు లేనివిగానున్ను, మూడును (6) కాళ్లు రెక్కలు లేని చెట్లు మొదలయినవన్ని శిలారాళ్లు స్థావరముగానుండును అందు నీమనుష్యులు శ్రేష్టమైనవారు గనుక పైన చెప్పిన మనుషమునే తున్నది విషయములో "భగవంతుని" మహిమను యెంతని కొనియాడవచ్చును. గ్రహించండి.

66 అండాండం, పిండాండం, బ్రంహ్మాండం

అనుట బాంహ్యము.

అండం పిండం బ్రహ్మాండములు అనుట
లక్ష్యార్థము.

బాంహ్యము అనగా బట్టబయలుగా కను బడునది.

అండాండం అనగా:— చక్రం గుండ్రనివస్తువ పృథివి కెల్లను అవును.

పిండాండం అనగా:—స్థావర జంగములనబడును. అనగా నిలకడగా వున్న వస్తువులు అనగా భూమిలో మొలచేవి అన్నియు కదలని వస్తువులు అచరా అని కూడా అనబడును వీటికి "జీవి" కలదు గాని "అజీవికి" వికారపు గుణములు లేవు.

బ్రహ్మాండ మనగా:—అనేకరంగులు గల ఆకాశము.

67 లక్ష్యార్థము అనగా:—బట్టబయలుగా కనుబడునది.

త్రికూటము.

[illegible]ము అనగా:—1 కనుగ్రుడ్డు తెల్లనది ఉదకం (1) జ్ఞానశక్తి. ఆ తెలుపులో మెరుపు గీతలు పృథివి (2) క్రియాశక్తి

పిండము అనగా:—2 కనుగ్రుడ్డులో తెలుపు మధ్యను నల్లనిగ్రుడ్డుగా వుండే వస్తువు అగ్ని (3) ఇచ్ఛాశక్తి.

బ్రహ్మాండ మనగా:—3 నల్లని గ్రుడ్డులో మధ్యనున్న బిందువు అనే స్ఫటికపు శిలవంటి పాప వాయువు (4) ఆదిశక్తి, బిందువుమధ్యనున్న తళతళ యను చలికోటి అనే జ్యోతి ఆకాశము (5) పరాశక్తి. ఆజ్యోతి నిమ్మళి తాను అనే పరబ్రహ్మం. ఆనిమ్మళిలోనే పంచవర్ణకిరణములు గలవు ఆనిమ్మళియునే కాంతిచేతనే జగత్తు కానవచ్చును ఆనిమ్మళియునే శిలవంటి పాపను **ముక్తి కాంత** యనబడును పంచశక్తులే ఆకాశపంచ భూతములు.

68 శ్లోకం. భ్రమేణాహం భ్రమేణార్థం భ్రమోపాసకం మనః భ్రమేణేశ్వర శ్చాపత్యం భ్రమమూలమిదంజగత్। అని యున్నది గనుక;

భ్రమే భ్రాంతి భ్రాంతే వాంఛ భ్రమేమాయ ఈమాయను వదలనదే పాశ బంధకమనే భ్రాంతి పశురీరులందరును అనగా నాశరీరమనేవారు భ్రాంతిలోనే యున్నారు అశరీరులకు భ్రాంతి లేదు అనగా బ్రహ్మజ్ఞాని అని అర్థం సర్వము భ్రమ జగత్తంతా భ్రమే మూలకముగానున్నది ఈము క్రీగాంత,మూచే వస్తుటియందు భ్రమగలిగించుచు అవి యున్నయు "మిథ్య" అనగా నాశనము యేవస్తువులు "దృశ్య" దృశ్యము,, కనుబడెది .యావత్తు కల్ల ఈజగత్తు యావత్తు కల్ల మాయకు అంత్యము లేదు ఇట్టిమాయను గుర్తెరుగుటకై ఈగ్రంథమును చూచుము ఈగ్రంథము నందున్న వేదాంతమే భ్రాంతి రహితము వేదాంతమనగా బ్రహ్మజ్ఞానము ఈబ్రహ్మజ్ఞానమే బరమపదమని గ్రహించినవారు విదేహకైవల్యంబునం జెందుదురనుటకు సందేహము లేదు. విదేహకైవల్యమనగా బ్రహ్మము నంకైక్య మగుట జననమరణములు లేవని అర్థము.

జీవాంగతనువులు	70 ఈశ్వరతనువులు.
1 జీవాత్మ	1 ఆనంద
2 పరమాత్మ	2 చిన్మయ
3 అంతరాత్మ	3 చిద్రూప
4 నిర్మలాత్మ	4 శుద్ధ

71 బ్రహ్మజ్ఞానానందము.

అనగా

గృహస్థాశ్రమములోనుండి ప్రపంచమాయను మరచి యల్లప్పుడు భగవంతుని కొరకు యాడే చిద్విలాసమే బ్రహ్మజ్ఞానానందమనబడును.

73 సాంఖ్యము అనే శరీరలక్షణమునకు కలిగిన ద్వంద్వములు.

1 జననము మరణము
2 సుఖము దుఃఖము
3 సగుణము నిర్గుణము
4 పుణ్యము పాపము
5 స్వర్గము నరకము
6 సమిష్టి వ్యష్టి
7 ధర్మము అధర్మము
8 ఆకలి దప్పి
9 జ్ఞానము అజ్ఞానము
10 కర్తృత్వము భోక్తృత్వము
11 సత్తుపరమాత్మ చిత్తుజీవాత్మ
12 అవ్యక్తము వ్యక్తము
13 అక్షయుడు క్షయుడు
14 భ్రమ ఆశ భ్రాంతి పొంద
15 కలిమి లేమి
16 వున్నది లేనిది
17 బంధము నిర్బంధము
18 వివేకము అవివేకము
19 శోకము మోహము
20 ఎరుక మరుపు
21 సంకల్పము వికల్పము
22 చేయదగినది చేయరానిది
23 జీవి నిర్జీవి
24 ఆత్మ అంతరాత్మ పరమాత్మ. అనాత్మ
25 మేలు కీడు
26 స-శరీరము అ-శరీరము
27 సత్యము అసత్యము
28 రజోగుణము తమోగుణము శాంతము శమము దమము
29 మంచి చెబ్బర
30 దృక్కు మిథ్య
31 దృశ్యము అదృశ్యము
32 జన్మము పునర్జన్మము
33 స్థూలశరీరము సూక్ష్మశరీరము
34 తేజఃపుంజము తిమిరసంఘము
35 వెలుతురు చీకటి
36 విద్య అవిద్య
37 కామక్రోధములు రాగద్వేషములు
38 మోహము విరహా[illegible]

ఈ మొదలగు ద్వంద్వములను ఈ సాంఖ్యమనే శరీరలక్షణ ముసందలి. ఉన్న వాటిని గ్రహించి శాంతి శమదమాది గుణములు కలిగి ఈ దిగువ నుదహరించిన గురుబోధ ప్రకారము నడచుకున్న మొదల బ్రహ్మజ్ఞానము పొందేమార్గమును కనుగొనగలరు.

73 గురుబోధ

ఈ బ్రహ్మజ్ఞానానందమనే గ్రంథమునందున్న 3 వ పత్రములో, విషయాదుల ఫలసూచికయను మొదటి ప్రకరణము నందున్న ప్రపంచ సృష్టిక్రమము చక్కగా నెరింగి ఈ రెండవ ప్రకరణ "సాంఖ్యము "అనే శరీరలక్షణము" నందు—దృష్టి—నిలిపి—చదివి శరీరములో నుండు పరి—పరి—విధములయిన, శిల్పములు కీలు_నరములు—22, 23, 24, 25, 26, 27, 28, ఈ 7 పత్రములలో నున్న ఇంద్రియముల చర్యలు మొదలైన వాటిపని యేమిటో అని గ్రహించినవారినే ఇంద్రియజ్ఞానము తెలిసినవారనబడుదురు. మరియు, 3 వ ప్రకరణమునందున్న "తారకము" అనే దేహజ్ఞానము లేక తత్వజ్ఞానము చూచేటంత శక్తిగలుగును వీరిని అభ్యాసికులనబడుదురు. అభ్యాసికులనగా జ్ఞానబోధ నేర్చుకునే వారవుదురు జ్ఞానబోధ: ఆత్మస్వరూపానుభవమును కలుగజేయు జ్ఞానము ఈ జ్ఞానమును పొందనివారు పామరులనబడుదురు పామరులనగా. భగవద్భక్తులు కారని అర్థమగును జ్ఞానమార్గమున అజ్ఞానులనబడుదురు.

1 "సాంఖ్యముయొక్క"

ప్రథానము ముగిసెను.

మధురమైనటువంటి
పలుకులచే స్తుతింపబడ్డ అన్నసృష్టి కర్తకు
నమో—నా—నమస్కారము.

"ఓం శ్శాంతి శ్శాంతి శ్శాంతిః"

4వ పీఠిక

తారకయోగము ఆరంభము.

శ్రీ మదఖిలాండకోటి బ్రహ్మాండనాయకా పరమేశ్వరా పరమపావనా భక్తజనరక్షకా కరుణాకరా దీనజనశరణ్యా దీనరక్షకా దీనపరాయణా దీనబంధో దీనదయాపరమూర్తి భూతదయా పరమూర్తి నరకాంతకా జనార్దనా పరమపురుషా పరంజ్యోతిస్వరూపా పరంధామా పరాత్పరా సకలతత్వార్థ సిద్ధిప్రదానాయందుదయగలవాడవై బ్రహ్మజ్ఞానానందములో చేరిన "సాంఖ్య"మనే శరీరలక్షణమును సంపూర్తిగావించి నటువలె, 2 వది "తారక"మనే తత్వజ్ఞానము జననమరణాది విషయములను, పునర్జన్మ ప్రారబ్ధకర్మములు మొదలైనటు వంటివాటిని తరచి రచియించుటకై "సావిత్రి"దేవిని నామన స్సునయందునిలిపి అమృతగుటికలతో సమానమైనటువంటి వాక్యములచే రచియింపంజేసి ఇంద్రియ, జ్ఞానులను తత్వ జ్ఞానులుగా చేయుటకై నిశ్చలభక్తితో నిన్ను ధ్యానించు చున్నాడను.

2. నాకుపదేశమిచ్చిన గురువు కుంకుమతోటవారైన నందిగాం తులశమ్మగారికి సేవపదాశ్రితజ్ఞుడనైయున్నాడను.

3. ఇందలి తప్పులుమన్నింప పండితులుప్రార్థితులు.

విధేయుడు,
యర్రా రామస్వామి,
పెన్షను జమాదార్.
అలకట్టుతోట,
రాజమండ్రి.

భూతదయాపరుడైనట్టి
ఈశ్వరునకు
నమః నమస్కారము.

బ్రహ్మజ్ఞానానందము

3 వ ప్రకరణము.

2 తారకము.

అనగా

దేహాజ్ఞానము లేక తత్వజ్ఞానము

14 శ్లో॥ శ్రీవైకుంఠ పదంబు గోరి మదిలో, శోధింతు సల్లక్షణున్
శ్రీవత్సాంకుని నిష్కళంకుని మహా, శేషాహిపర్యంకునిన్
దేహాగ్రామణి నాశ్రితామరమణిన్, సత్యాక్షరజ్ఞానునిన్
భావాతీతుని భద్రశైలగుహలయున్, భద్రేంద్రమున్ రామునిన్

1 ప్రపంచ సృష్టి క్రమము.

12 వ పత్రములో 24-26 సంఖ్యలనందు సకల-చరా-చర- అని ఉదహరించిన వాక్యముల అన్వయం ఈ దిగువ ఉదహరించడనైనది.

2 సకల-చరా-చర-అనగా-కదిలెకగల వస్తువులు సకలభూతములన్నీ (2) కదలికగలగనవియున్ను యుస్థావరజంగములన్నీ, అర్థమగును. వీటిపుట్టుక విషయమై 33, 35 పత్రములలో 59,64 సంఖ్యలను చూడండి

3 ఈ కలియుగమునందు ఈ రెంటిని సృష్టికర్త సృష్టించెను. ఈ రెంటివలన ఈ కలియుగము ప్రకాశించుచున్నది. ఈ రెండింటి గతుల విభజన ఈ దిగువ నుదహరించబడినది.

1 వ తరగతి.

2। టీ: సకల, అనగా, సకలం, కొన్ని, అని అర్థమగును.

4 చరా అనగా కదిలెడి వస్తువులు అవి అనగా భూతముల నబడును భూతములు, అనగా, (1) మనుష్యాదులు, (2) జంతువులు లేక మృగములు, (3) పక్షులు (4) సరీసృపములు అనగా, క్రిమి, కీటకములు, పురుగులు మొదలైనవి నాలుగు విధములగును వీటిలో (1) మనుష్యాదులయందు కొందినాలుక యున్న, పరమాత్మ ప్రతిబింబమున్ను ఉన్నందున ఆత్మజ్ఞానము కలిగి మాట్లాడగల శక్తి కలిగెను. ఆత్మజ్ఞానము కలిగిన్ని కొండనాలుక లేనియెడల మాట్లాడ శక్తి కలుగదు (2 వ ది) జంతువులలోనున్ను (3 వ ది) పక్షులలోనున్ను, పరమాత్మ ప్రతిబింబము లేనందున మాట్లాడేటంత శక్తి కలుగలేదుగాని నాలుక వలన కూత అనే శబ్దము కలిగెను. ఆకూత శబ్దమే వాటికి భాషాంతరము (4 వది) పురుగులు మొదలైనటువంటి వాటికి నేత్రదృష్టి మాత్రం, కలదు ఈ భూతములు వారి వాటికి తగిన ఆహారములను భుజించుచుందురు.

2 వ తరగతి.

5 (2) అచరా అనగా కదలనివస్తువులు లేక స్థావరజంగములు అనబడును. స్థావర జంగములనగా (1) తరు (2) లత, 3 గుల్మము (4) పర్వతములు మొదలైనవి నాలుగు విధములగును ఉద్భిజ్జమై నేలను ప్రక్కలించు కొని పుట్టిన వాటిలో తరు అనగా వృక్షములు (2 వది) లత అనగా తాకేలిగ (3 వది) గుల్మము అనగా పొద, చిన్న చెట్లు కసవు (4 వది) పర్వతములు అనగా కొండలు

చెట్లవివరము

మొదలైనవాటికి "జీవి" కలదు గాని ఆత్మజ్ఞానము లేదు. అనాత్మ యనబడును.

6 ఈ చెట్లకు నీరే ఆధారము అనగా భూమియందుండి చెట్లువేర్లను కలిసి రసమగును. చెట్టు మొదటనుండి కొనవరకు చెట్టునంతటను వ్యాపించుచూ పోవును. ఆచెట్టు ఆహారమును తనవేరులచేతను ఆకులచేతను ఆకర్షించును. రావిమొక్కను, వేపమొక్కను కలిపి, భూమిలో మొలవేసిన మొదల, ఆ రెండున్ను కలిసి ఎదుగును. ఒకవృక్షము మీాది జంటలలో మరొక వృక్షపు, విత్తనము పడిన మొదల మొక్క మొలుచును. గాని అంతగా పెద్దచెట్టు కానేరదు. వీనిని "బదనిక" అనబడును. చెట్లమీాదికి తీగలుగల చెట్లు పెనవేసుకొంటూ పాకును మామిడి మొక్కకును మునుపుమామిడి చిన్నకొమ్మను కలిపిన మొదల అంటుమామిడి అనబడును. చెట్ల కొమ్మలు గాలివలన ఒకటికొకటి రాపాడిన మొదల అగ్ని ఉత్పత్తి యగును. ప్రపంచమునందుండు, వృక్షములన్ని రకములని చెప్పతరముగాదు ఈ చెట్లయందు మొండిపోకుటచేత. వాటంటము, వాయువువలన. కదలుట, శక్తియు కలుగును ఈ చెట్లలో వివిధములైన చెట్లుగలవు ఈ చెట్ల, ఆకులు, పుష్పములు, వివిధములైనట్టి రంగులుగలవిగానుండును. ఈ చెట్లలో సువాసన, పుష్పములు గల చెట్లు గలవు మరియొక విచిత్రము కలదు. అది అనగా గుల్మము అనే మూలికములు గల చిన్నచెట్లు భూమియందు ఉత్పత్తి యైనవాటికి ఎవ్వరైన తగిలినను ఆకులు ముడుచుకొనును మరల కొంతసేపటికి ఎప్పటివలెనే ఆ-ఆకులువికసించును. వీటిని స్ద్రకన్నిక అనబడును. మరియొక్క ఒక చిన్న

చెట్టు గలదు దాని ఆకులు స్థూల శరీరమునకు తగిలినచోటుకల దుర దగలుగును. దీనివల్ల కొద్ది బాధకలుగును. దీని పేరు దూల గొండి చెట్టు, అనబడును. ఈ చెట్ల వేరులు, దుంపలు, తీగెలు, బెరడు, ఆకులు పుష్పములు, కాయలు, పండ్లు, పాలు, రసము, జిగురు వీటిని వనమూలికలు అనబడును వీటిని బట్టి ఔషధములను పర్పరుచుదురు. «జీవిమొక్క- అనిత్య శరీరమునకు" వ్యాధులు కలుగును. ఈ వనమూలికల ఔషధముల వలన వ్యాధులు స్వస్థమగును. అంత్యశ్వాసమునకు యేవనమూలిక ఔషధము పనికిరాకపోవును. ఈ చెట్లకున్ను వ్యాధులు గలవు. చావున్ను కలదు ఈ ప్రపంచమునందున్న చెట్ల «సంఖ్య" సృష్టించిన సృష్టికర్త అంతరంగమున నుండును. గాని, సప్తమహాఋషులునహా కనిపెట్టలేక పోయిరి. ఈ చెట్లవేరులు, దుంపలు, తీగెలు, ఆకులు, పుష్పములు కాయలు, పండ్లు, నీటిమీాద తేలుచున్న చెట్ల కూరలు. కసవువగైరాలు, మానవులకును. మృగములకును, పక్షులకును, పురుగులకును. వారి వారికి తగిన ఆహారములగును. వీటికిన్ని వ్యాధులు, చావుగలదు.

7 వీటికి ఈ ఆహారములేనా ! మరియేవైనా, ఆహారములు గలవా అని శంకరాగా యిందుకు ఉదాహరణములు.

12 వ పత్రము_24 వ సంఖ్యానందున్ను 42 వ పత్రములో 4 వ సంఖ్యానందున్ను.—

1 టవ తరగతిలో

1 మానవుల

ఆహార విషయమై పున్న వాటి వివరము

8 (1) మానవులలో (1) పంచపదార్థములు (2) పిండివంట

లు (3) అన్నపానీయములు, మొదలైనటువంటివిన్ని (4) సాధాన్యము లనగా పప్పువగైరాలున్ను (5) కాయకూరలు (6) కందమూల పదార్థములు (7) ఫలఫలాదులు, ఇదిగాక, వారివారికి ఇష్టమైన (8) మాంసము (9) చేపలు వగైరాలు (10) పక్షులు అనగా కారము, వుప్పు, పులుసు, తీపు, చేదు. వగరు వగైరాలు, భక్షించుచుందురు. సుగంధ వాసనలలో మునుగుచుందురు. (11) మధుపానము వగైరాలు త్రాగుదురు. మరిన్ని అరణ్య ప్రదేశములలో నున్నవారిలో కొందరు నరమాంస భక్షణచేయుదురు.

2 వీటిలో మధుపానము, నీచుపదార్థములను, నివర్తించి, మిగలపదార్థములను, భుజించుచున్నవారు, శ్రేష్ఠులగుదురు. మరిన్ని ఉత్తములగుదురు.

ఈమానవులలో వున్నతమైన చాయ రూప సౌదర్యములు గలవు కురూపములు కూడాకలవు వారికి వివిధములైన గుణములు కూడా కలవు.

2 మృగముల

ఆహారవిషయము

9 (1) చతుష్పాద జంతువులలో అనగా నాలుగు కాళ్లజంతువులు (1) చెట్ల కొమ్మలపట్టున్ను చిన్నకొమ్మలు, ఆకులు. కాయకూరలు ఫలాదులు, సాధాన్యములు, తీపివస్తువులు, పిండివంటలు, తవుడు కసవు వగైరాలను భుజించుచుండును. జలము, కముగు, త్రాగును.

(2) పులులు వగైరాలు, మాంసము మాత్రము భక్షించును, జలము త్రాగును.

(3) కుక్కలు వగైరాలు, అన్నపానీయములు పిండివంటలు

ఫలాదులు, కూరలు, మాంసము, మత్స్యములు, వగైరాలను, భక్షించును.

(4) ఎలుగుగొడ్లు, అన్నపానీయములు, కందమూల, పదార్థములు పండ్లు వగైరాలు, భక్షించును. పుట్టలలోనున్న చీమలను పీల్చును. తేనె త్రాగును. మధుపానము వగైరాలు, త్రాగును.

5 పందులు వగైరాలు, మలము, అన్నపానీయములు, కందమూల పదార్థములు, పండ్లు, తవుడు భక్షించును. గేదెలువలె బురదలో ద్రొర్లును వీటిని పంచమహాపాతకులనబడును.

10 (2) ఈ జంతువులలో, మధుపానము, నీచు పదార్థములను నివర్తించి మిగత పదార్థములను భక్షించునవి శ్రేష్ఠమగును. ఇవి మధ్యమం

ఈ జంతువులలో, వివిధములైన జంతువులు ఉన్నవి వీటికి వివిధములైన గుణములున్ను కలిగిఉన్నవి,

3 పక్షుల,

ఆహారవిషయమై

11 (1) పక్షులు, అన్నపానీయములు, ఫలాదులు, తీపు, మాంసము మత్స్యములను, పురుగులను, భక్షించును మధుపానమును త్రాగును ఈపక్షులు, పురుగులను భక్షించనియెడల మనుష్యులకు, మృగములకు పురుగులవల్లచాలా హానికలుగును. ఇవి యేఅధమం.

12 (3) పక్షులలో, ఫలాదులు భక్షించినవి శ్రేష్ఠమగును.

ఈ పక్షులలో వివిధములైన పక్షులు ఉన్నవి. వీటికి వివిధములైన గుణములు కలవు.

4 పురుగుల,

ఆహారవిషయము

13 (1) ఫలాదులలోనున్ను, చెట్లయందున్ను, ఆకులయందున్ను, కసవులోనున్ను కాగపువస్తువులలోనున్ను, పుస్తకములలోనున్ను మట్టిలోపుట్టిన చెదలున్ను వస్త్రములయందున్న తేనెటీగలు, ధాన్యములలో ఉద్భవించిన పురుగులు శ్రేష్ఠమగును. ఇవి ఏటియందు పుట్టినవైనా వాటినే భక్షించును ఇవి అందునే నశించును పురుగులలో ఉత్తమైనవి అగును.

14 (2) చెమటవలననున్ను జలములోనున్ను భూమిలోనున్ను నీచువస్తువులలోనున్ను, భూతములశరీరమునందున్ను పుట్టినవి, పురుగులను పురుగులు చేపలను చేపలు, తినును నీచువస్తువులో పుట్టినవి అనీచువస్తువుననే తినును, నశించును ఈపురుగులు పశరీరమునందు పుట్టిన నులశరీరరక్తమును పీల్చును. నల్లులు నరశరీరరక్తమునుపీల్చును దోమలు వగైరాలు భూతములశరీరరక్తమునుపీల్చును. ఇవి మధ్యమమగును.

15 (3) మలములోనున్ను, బురదుగుంటలలోనున్ను భూతముల గర్భములలోనున్ను, పుట్టినవి, పంచమహాపాతకులనబడును. ఇవి అధమం ఈ 3 రకములు ఏవస్తువునందు పుట్టినవైనా ఆవస్తువుననే తినును ఆరక్తమునే పీల్చును అందునే నశించును.

16 ఈపైని ఉదహరించిన నాలుగు వర్ణములలో కాయకూర పదార్థములు, ఫలాదులు భక్షించినవి. శ్రేష్ఠమైన వర్ణములుగా కనుబడుచున్నవి. ఈపురుగులలో వివిధములైన పురుగులుగలవు. వివిధములైన గుణములున్ను కలవు.

భగవంతుడు,

(ఈ పైని ఉదహరించిన మానవులను, మృగములను, పక్షులను, పురుగులను, 42 వ పత్రము 1 టవ తరగతిలో వివరించిన ప్రకారము ఈ కలియుగమునందు ఈనాలుగు వర్ణములను సృష్టించిన సృష్టికర్త వారి వారి ప్రారబ్ధకర్మాను సారమును బట్టి వారి వారికి తగిన పదార్థములను నిర్ణయించి యున్న వాటిలో మనకు తగిన పదార్థములను భుజించుచు మనము అష్టైశ్వర్యములను, అష్టకష్టములను పొందుచు ఆసృష్టించిన సృష్టికర్తైన మహాదేవుని మనము మరచి అనిత్యమైనటువంటి వ్యాపారములను జరిగించుట వలన వారి వారి కర్మములు వారు వారు అనుభవించగలరని (కోపం తాపం పాపమెరుంగను అన్న తత్వజ్ఞానము చెప్పెను) ఆమహాదేవుడు లేశమాత్రమైన మన యందు కోపముంచక ప్రపంచమును పరిపాలించుచున్నాడు. ఈ విషయమై ఈ దిగువ ఉదహరించిన 29 వ సంఖ్యనందున్న ఆమహాదేవుడు నిర్ణయించిన ఆరు ఋతువులయొక్క చర్యలను శ్రద్ధతో చదివిన యెడల గోచరమగును.

17 ఈ పైని చెప్పిన చెట్ల విషయములో తాటిచెట్టు, ఈతచెట్టు; కొబ్బరికాయచెట్టు, జీలుగచెట్టు, అన్ని కార్యములకు ఉపయోగించును,)

18 ఈ చెట్లలో టేకు వృక్షము మహాశ్రేష్ఠమైనది అగును ఈ చెట్లవలన గృహములు వగైరాలు కట్టుకొని యెదరు.

19 ఈ చెట్లలో మర్రి వృక్షము విస్తారమైన నీడనిచ్చును.

20 ఈ చెట్లకు నీరే ఆధారము. గాలి వలన చాలావృద్ధి పొందగలవు. ఈ చెట్లలో సంజీవి అనే వనమూలిక గలదు.

21 సుగంధ వాసనలలో గంధవృక్షమును మహాప్రసిద్ధమైనది యగును. చెట్లలో విషముగల చెట్లు వున్నవి. సర్వవ్యాధి ఔషధములకు మిక్కిలి శాఖలలో యున్నది. భూమియందున్నూ కొండలయందున్నూ గొప్ప అరణ్యములు గలవు. అరణ్యమనగా ఈపై వివరించిన. చరా—చర—జంతువులు నివసించే స్థలము గును. భయంకరముగా ఉండే భూమియును. దిబ్బలమీద ఉండే చెట్లున్ను, దిట్టి అడవి అనబడును. ఈ మొదాలఅనే స్థలము లో చెట్లున్ను, ఉదకమున్ను ఉండవు మహారణ్యము ఎడారిఅనే స్థలము యిసుకభూమిగాఉండును. చాలా దూరము బట్టబయలుగా ఉండును.

22 చెట్లనున్ను, తుప్పలనున్ను, నరికి, వంటచెరకులు క్రింద వాడుకుందురు. ఈ చెట్లను, తుప్పలను, నరికే వాడికి పాపము పొందునా! పొందదా అని శంకరాగా ఇందుకు ఒక యుక్తివాదము చెప్పుటకు కారణమైనది అది అనగా మనుష్యులగువారు ఒక రిని చంపజాలరు. లోకమందుగల సకలకార్యములను ఈశ్వరుని ఆజ్ఞ చేత జరుగుచున్నవి. ఓధర్మరాజా! గొడ్డలిచేతబట్టుకొని చెట్లను నరికెడివాడు, ఆచెట్లను నరికిన పాపమును, పొందునా పొందడు—ఆగొడ్డలిచేత చెట్లను నరికెడి మనుష్యులు అందువలనవచ్చెడి పాపములను పొందరు. అటువలెనే, సమస్త కార్యములను చేయువాడు ఈశ్వరుడనెడి తలంపు మనస్సున దృఢముగా నుంచినను చాలును. అట్టి సంకల్పము మనస్సుయందున్న మనుష్యుడు కొంత దుష్కార్యములైనను కర్మానుసారము వలన చేసిన కొలది అట్టి పాపము వానికి రాజాలదు. ఓధర్మరాజా! మనము చేయు కర్మ ఫలమంత యు ఈశ్వరునిదేయగునుగాని మనది కానేరదు. కర్తృత్వము

యుద్ధము చేసి యుద్ధమందున చచ్చినందున నీకు పాపముకలుగదు ఆచచ్చిన వారియొక్క యే కర్మములు వారిని చంపినవో నీకు తెలియదు వారి వారి కర్మములను ఈశ్వరుడు యెరుగును. దానకొంచుటకు యెవరికిని శక్యముకాదు. వారి వారి పూర్వజన్మములయందు చేయబడిన కర్మములను బట్టి ఈశ్వరుడు వారి వారిని చంపుటకు సిద్ధపడియుండగా నీవు చింతనొంది యుండడము ఒక పిచ్చితనముగానున్నదని వ్యాసుడు ధర్మరాజుతో చెప్పెను. యుద్ధమునందు, చచ్చినవారు స్వర్గలోక సౌఖ్యములను అనుభవింపుచుందురు.

28 చెట్లు కాయకూరలు తేరాదని శంకరాగా ఈ పైని ఉదహరించిన ఇతి హాసమును బట్టి చూడగా చెట్లు కాయకూరలు తెంపి భక్షించుటవలన పాపముపొందదు.

చెట్ల ప్రథానము ముగిసెను.

కొండల వివరము.

24 (4 వది) కొండలనగా పెద్దపెద్ద పాషాణములు రాయి రప్ప గలది ఎత్తుగానుండునది కొండలనబడును. మిక్కిలి యెత్తు లేనిది దిబ్బ అనబడును. వీటికి జీవిగలదు. గాని ఆత్మజ్ఞానము లేదు అనాత్మయనబడును.

25 ఈ రాళ్లకు అన్న పానీయములు లేనందున "చమ్మ" అనే వస్తువలేదు. గాని జలమును ఆకర్షించే గుణముగలదు. ఈ రాళ్లయందు అగ్నిగలదు. చిన్నరాయిని చెక్కి ఆరాతిమీద దూది నునిచి ఉక్కుబిళ్లతో కొట్టిన యెడల అగ్నికలుగును. ఈ రాతిని ఛైకుముకిరాయి అనబడును. ఈ భరతఖండమునందు ఈ

గ్నిపెట్టెలు రాకముందు జనులు యావన్మంది చెకుముకి రాయివలననే అగ్నికలుగజేయుచుండిరి. గంధకము పుల్లలతో దీపములు వెలిగించుకుదురు. రాళ్లతో గోడలు కట్టడములకును విగ్రహములు చేయుటకును ఉపయోగమగుచున్నవి. రాళ్లలో పలకరాళ్లు భూమియందు బయలుదేరుచున్నవి. ఆపలకరాళ్లు ఇండ్లమీద కప్పుకున్న చావిళ్లలోను, అరుగులుమీద పరుచుటకును స్లేటుపలకలకును, ముద్దరాళ్ళ రాతిచిప్పలకును ఉపయోగించుచున్నవి. రాళ్లలో వివిధములైన రాళ్లు గలవు. వివిధములైన రంగులు గల రాళ్లున్నవి. రాళ్లలో సువర్ణమయరాళ్లుకూడానున్నవి. ద్రావకములవలన కరంగించి బంగారము చేయుదురు. పారావారపరంపరముగా ఆర్యులైన వారు శాస్త్రములను బట్టి రాళ్లున్న స్థలములలో త్రవ్వించి (1) వజ్రములు (2) వైడూర్యములు (3) గోమేధికములు (4) పుష్యరాగములు (5) మరకతములు (6) మాణిక్యములు (7) నీలములు మొదలైనటువంటివి ఆత్రవ్విన గనిలో కనిపట్టి తీసి సానపట్టించిన వాటిని విక్రయించుదురు. గొప్ప గొప్పధనాఢ్యులు వారివద్ద కొని ఆభరణములయందు పొదిగి పురుషులు స్త్రీలు ధరించుకొనుచున్నారు. మఱిన్ని గొప్పగొప్ప పట్టణముల మహారాజులు, రాజులు. వారివారి సింహాసనములకు స్థాపించుకొనుచున్నారు. కొండలయందు బంగారము వెండి, రాగి, ఇత్తడి, సీసము ఇనుము ఉక్కు మొదలైనట్టివి అన్యోవస్తువులు దొరుకును. వీటి మిశ్రితమువలన అనేక వస్తువులగును ముద్దబంగారము దొరుకును. దేవుని మహిమను గ్రహించుడి.

పాషాణాదుల ప్రకరణము ముగిసెను.

తీపుజలము విషయమై

26 ప్రపంచమునందు కొండలను భగవంతుడు సృష్టించెను సముద్రములోనున్ను దిట్టమీదనున్ను సృష్టించిన కొండల, రమారమి శిఖరమునుంచి గాని మధ్యనుంచి గాని ఉత్పత్తి ఏర్పడి మధురమైనటువంటి, తియ్యని, తేట, జలధారలు ఎల్లప్పుడు వెల్లువగా పారుచు నదులలో కలియును. ఆకొండల క్రింది భాగమునందున్న ద్వీపములలోనున్ను దిట్టమీదనున్న పట్టణములలోనున్ను గ్రామాదులలోనున్ను అడవి ప్రదేశములలోనున్ను నివసించుచున్న సకల చరా—చరములు చెరువులలో నిండిన వర్షజలము వలననున్ను నదులలో పారేజలము వలననున్ను బావులలో ఊరేన ఊటజలము వలననున్ను జీవించుచుందురు.

27 వర్ష బిందువుల జలము వలన పంటలు వగైరాలు పుష్కలముగా పండును. ఈనీటియందు చేపలు, పురుగులు వగైరాలు నివసించును. వీటికిన్ని, వ్యాధులు, చావులుగలవు.

28 పైని ఉదాహరించిన కొండలకు వ్యాధి, చావు, లేదు ప్రపంచము అంత్యమున జలప్రళయము వలన ఆపర్వతములు నశించును కాలములను ఆవిషయమై వాటిని సృష్టించిన సృష్టికర్తకే గోచరముగా నుండును. పర్వతములలో హిమాలయ పర్వతము గొప్పదియగును.

ముఖ్యతాత్పర్యము:

(పైని వివరించిన, మనుష్యాదులకు, మృగములకు, పశువులకు, చెట్లకు, తాళ్లకు, పిట్టకన్నిటికి, బావ్యా, మహాప్రళయ, కామా

ర, పృథ్వ్యాద్యములు, చాపుకలదు. కాశ్లసరింపు విషయమై సృష్టించిన, సృష్టికర్తకే గోచరముగా ఉండును. వీటిలో జీవరాసులకు మాత్రం ఉచ్ఛ్వాస, నిశ్వాసలుకలవు. జీవరాసులలో మనుష్యులకు మాత్రం, ఆత్మజ్ఞానము కలిగినందున పాపపుణ్యములుకలవు అందుకు తగిన ఫలములు వెంటనే కలిగియున్నవి. మృగములకు, పశువులకు, పురుగులకు, పూర్వజన్మమందు చేసిన ప్రారబ్ధకర్మ ఫలము అనుభవించవలెనే కాని, ఈ జన్మములయందు వీటికి ఆత్మజ్ఞానము లేనందున, పాప, పుణ్యములు, లేవు. వీటికి పూర్వసంచిత కర్మములు నశించే పర్యంతము పుట్టు, గిట్టుటలు కలవు.)

ఋతువులు.

29 కలిగలుగాము 29 వ పత్రములో చెప్పబడిన ప్రకారము ఆరు ఋతువులు జీవరాసుల విషయమై భగవంతుడు ఏర్పరిచెను. ఈ ఆరు ఋతువులు క్రమముగా వర్తించని మొదల ఏకే కాము మనగా కరువుకు కారణగురువులు క్రమముగా వర్తించక పోవడమునకు కారణమేమనగా మానవజన్మమెత్తిన వారి వలన భగవద్భక్తి తక్కువ వి కపటముల కలిగాయ ఎక్కువయిన మొదల ఈ ఆరు ఋతువులు క్రమముగా వర్తించవని స్పష్టముగా తెలుపవచ్చును. మానవుల వలన కపటముల కలిగాయ తక్కువ భగవద్భక్తి హెచ్చైన మొదల ఈ ఆరు ఋతువులు క్రమముగా వర్తించును. ఇందుకు సందియములేదు.

సముద్రము

యొక్క

ప్రభావము.

30 అర్ణవము అనగా సాగరము సముద్రము ఈ సముద్రము, లవణమనే ఉప్పు కడలి లేక ఉప్పు సముద్రముగా నుండును. సముద్రముయొక్క అంతు కనుగొనినవారు లేరు. సప్తమహాఋషులు సహా కనిపెట్టలేక పోయిరి. సముద్రమునకు అనేక శాఖలు గలవు. శాఖలు అనగా ఉప్పుకాలీలు అనబడును. ఈ ఉప్పు కాలీలు అనగా ఉప్పు కాలువలు నీటిజలమువలన ఉప్పు పండును సముద్రమునకు పోటు పాటుగలదు. పోటు అనగా నీరు ఎచ్చు అగును. పాటు అనగా నీరుతగ్గును. ఈ కాలీలుకూడా అటువలెనే అగును. ఎడతెగక సముద్రమునకు పోటు పాటు ఉండును. కొండలయందున్ను, అడవి ప్రదేశములయందున్ను, గ్రామాదుల యందున్ను, వర్షించె జలము కాలువలుగా నదులలో చేరి సముద్రమునందు కలియును. ఈ నదులకు సముద్రము, తల్లిగర్భముగును. ఈ నదుల జల ప్రవాహము, సముద్రము భరించనియెడల ఈ ప్రపంచము ఆ జలము వలన మునిగి పోవును.

31 సముద్రమునందు "రెండు అలలుగలవు." అలలు అనగా కెరటములు. ఈ అలలులో వకటి చిన్నది. మఱివకటి పెద్దది. చిన్న అల వడ్డుకు వచ్చినతోడనే దాని వెంటనే పెద్దఅల, దాని మీాద పడును. ఈ రెండు అలలలో, చిన్నది, వెనకకుతగ్గి వళించును. పెద్ద అల దానివెంటనే వెనకకు తగ్గి వళించును. ఈ

లాగుననే యెడ తెగక వస్తూ పోవుచూ ఉండును. మనుష్యుల ఉచ్ఛ్వాస నిశ్వాసలవలెనె పైకి వచ్చును. లోపలికి పోవును. మనుష్యులకు అంత్యశ్వాసగలదు. ఈ కెరటములకు అంత్యశ్వాస లేదు. ఈ కెరటములు, సముద్రము ఒడ్డున మాత్రము గొప్ప ధ్వని నిచ్చును. గాలి వాన విసిరినప్పుడు, గాలి వలన గొప్ప గొప్ప అలలును ఓడలు వగైరాలను ముంచును. గాలివాన అనగా తుపాను అనబడును. గాలి హెచ్చువిన కొలది కెరటముల ధ్వని హెచ్చగును.

32 సముద్రమునందు ద్వీపములుగలవు. ధాన్యపు పంటలు కాయకూరలు, కందమూల పదార్థములు, వనములు గలవు. వనములలో భరతఖండములో వున్న మృగములు పక్షులకంటె మంచి ఉన్నతమైన ముచ్చటగల పక్షులు మృగములు అనగా సింహములు రాజహంసలు రామచిలుకలు గోరువంకలు గండ భేరుండ పక్షులు, అగినిరిన పక్షులు, ఆద్వీపములయందు గలవు. మరిన్ని వివిధములైన వర్ణములు గల జీవరాసులుగలవు. సముద్రజలములో వివిధములైన జీవరాసులు నివసించుచుండును ఇవి అణువు మాత్రముగా ఉండినను కోట్లకొలది నీటనుండును. వీటిని మ్రింగి చిన్నచేపలు బ్రతుకును. వాటిని మ్రింగి పెద్దచేపలు మొదలగు జలచరములు జీవించును. నీటియందు జంతువులలో కొన్ని గాలిని పీల్చుటకు నీటినుండి వెలుపలికి రావలసియుండును. ఇందు భల్లూకములు, నీటికుక్కలు, నీటిపిల్లులు, నీటిమనుష్యులు మొదలగునవి పిల్లలకు పాలిచ్చు జంతువులు. చేపలలో. తిమింగలము అనేచేప మహాగొప్పది యగును. గాలి పీల్చుకొనుటకు నీటిపైకి వచ్చుచుండినను యితర జంతువులవలె నీటిని విడుచుటలేదు. గొప్ప గొప్ప ఓడలు వగైరాలను ముంచివేయును.

33 భూగోళము చూచుచు భూభాగము ఎంత ఉన్నదో గమనింపుడు జలభాగము, భూభాగముకంటె కనీసము రెండు రెట్లు ఎక్కువ అని కనుపడునుగదా! బీడుగా ఉండు ఉప్పునీరు ఇంత స్థలము ఆక్రమించుకొనుట యెందుకు ? భూభాగమే ఎక్కువ స్థలమును ఆక్రమించుకొని ఉండినయెడల పైని వివరించిన ప్రకారము ఎంత పంటపండును, ఎన్ని వృక్షములు వృద్ధియగును. ఎన్ని జంతువులు జీవించును, ఎంతమంది జనులకు ఇవి ఉపయోగకరముగా ఉండును. ఇటువంటి సముద్రమునే గొప్పచేసి భూభాగమును ఇరుకుచేసిన సర్వేశ్వరుని అభిప్రాయము ఏమై ఉండవచ్చును.

స్వాతీవర్షమునకు ముత్యపుచిప్పలు నోళ్లు తెరచుకొని ఉండు నన్న వచనము గొప్పవైన ద్వీపముల సముద్రతీరములయందు ముత్యపు చిప్పలలో వర్షబిందువులు పడగానే నోళ్ళుమూసికొనును ఆవర్షబిందువులు గట్టిపడి ముత్యములు అగును. పగడములున్ను ఆద్వీపముల యందే ఉత్పత్తిఅగును.

34 కలియుగ మంత్యమున అర్ణవము అనే సముద్రము సృష్టికర్తమహిమ వలన, ఉప్పొంగిన జలప్రళయము నందంతట అస్పృష్టికర్త స్వప్రకాశకుండై కలియుగమును లయింపుచేసి మరల యేయుగమును కలుగచేయునో అస్పృష్టికర్తకే గోచరముగా నుండును. ప్రస్తుతము అచ్చటచ్చట సముద్రము పొంగిన కెరటముల వలననున్ను నదుల జలప్రవాహము అనగా వరద వలననున్ను పట్టణములు పల్లెటిగ్రామములు నశించడము మనము వినడము చూడడము కూడా కలదు గనుక అస్పృష్టికర్తమహిమ యెవరున్ను కనుగొనలేరు.

సముద్ర ప్రభావము ముగిసెను.

35 ఇట్లు సృష్టించిన, సకల—చరా—చర—ములు జగము నందుంచినలసిన, "నిర్గుణసాక్షి" అన్వేషించిన. సృష్టి కర్త, అంతరంగమున ఉండునుగాని, ఇతరులకు, గోచరము కాదు, చెప్పుటకు అలవి కాదు.

సకలచరాచర అనే వాక్యముల అర్థము ముగిసెను.

36 పైని వివరింపబడిన, భూతములలో, ఎట్టివారైనను కాలము గిట్టకుండిన శోధనే, గ్రంథమునందున్న 3 వ ప్రకరణ 6-7 వ ఇతిహాసములలో, మృత్యుదేవతా ప్రభావములో చెప్పినట్లు మృత్యుదేవత వలలో చిక్కి, స్వర్గ నరకాదులకుచేరి వారు వారు చేసిన పూర్వసంచిత కర్మములనుబట్టి, మరల పునర్జన్మములో నరజన్మమై, జన్మించిన వారికి, లభించిన, సుఖ, దుఃఖాదులను, గురించి, (ప్రారబ్ధకర్మము అనుభవించక, పిసినాసి దేవ్వరికైనను అన్న తత్వజ్ఞానము చెప్పెను) పూర్వప్రారబ్ధసంచిత కర్మఫలమని, గ్రహించుకొని, ఈ జన్మమందైనను, దారిని తెచ్చుకొని తాను, మరల పునర్జన్మము పొందకుండుటకై, చరా—చర—ప్రపంచమునకు, అధిపతియగు, పరబ్రహ్మమును, స్తుతించుచు. మొక్షయు, జ్ఞానమయముల నడి, యొందుకిట్టలయందు, విజ్ఞానము నెడి, అగ్నిని, ప్రభల పర్చిన యెడల, ముదిమి చావులు మొదలగు దుఃఖములు లేని, అమృతత్వ రూపమగు మోక్ష స్థానము లభించి పునర్జన్మమనే జనన మరణములు నశించును.

37 ఈ గ్రంథము నందున్న, విషయసూచికనున్న 2 వ ప్రకరణ "సాంఖ్యము అనే శరీరలక్షణము" లోనుండు పలు-పలు-విధములైన, శల్యములు, కీళ్లు, నరములు, 22, 23, 24, 25, 26, 27,

37, ఈ 7 పత్రములలోనున్న ఇంద్రియముల చర్యలు మొదలైనవాటి పనియేమిటో అని గ్రహించవలెను. గ్రహించినవారినే ఇంద్రియ జ్ఞానానుభవము, తెలిసిన వారనబడుదురు. మరియొకటి, పరబ్రహ్మ స్వరూపము ఇట్టిదని తెలిసికొన్న వారనబడుదురు. పిమ్మట పైని దిగువ ఉదాహరించిన "తారకమనే" దేవజ్ఞానము, లేక తత్త్వజ్ఞానానుభవమునందు "దృష్టి" నిలిపి, చదివి, జనన, మరణముల, తాత్పర్యమును గ్రహించవలెను. మరియొకటి, మనస్సును పరిశుద్ధము చేయునట్టిది యగును. పిమ్మట కపటముల కలిమాయను మరచి "అవ్యక్తమనే దివ్యజ్ఞానము నుండి" "అవిద్యయనే అజ్ఞానము నుండి" నివర్తించు ఉపాయమును ఈ గ్రంథములవలన నేర్చి నివర్తించుకొని అనువక్తమనే పరబ్రహ్మముయొక్క జ్ఞానమునుపొంది, సచ్చిదానందము, పొందడము కంటె, సర్వోత్తమమైన సుఖము మరి ఒకటి లేదు.

38 "అవ్యక్తము" శ్రేష్ఠమగు ధర్మస్వరూపమని వేదములు చెప్పుచున్నవి.

39 ఈ విషయమై "సాంఖ్యము అనే తర్కలక్షణము"

20 వ పత్రములో 29 39 సంఖ్యలనందు చూడుడి.

40 "వ్యక్తము అవ్యక్తము" అని ఈ రెంటిని తెలియని వారికి మోక్షమార్గము లభింపనేరదు.

41 అవ్యక్తమనగా అమృతమనియు చెప్పబడును ఇట్టిదని చెప్పరానిదని కూడా అర్థమగును.

42 వ్యక్తమనగా మాయాకార్యములగు వికారములగును. ఈ విషయమై 20 వ పత్రము 30 వ సంఖ్యలో చూడుడి ఇటువలె ఈ గ్రంధమును తరచిచూడగాచూడగా ఈ గ్రంథములో సువర్ణము దొరుకును.

పిండోత్పత్తి

43 మొదటి ప్రకరణము, 11 వ ప్రకరణములో 13 వ సంఖ్యయందు వివరింపబడిన ప్రకారము సృష్టికర్త ఆదిని బీజమునగా విత్తనముతో కలిసి ఆయుతము గాను వలన 'మంటిలో' స్త్రీ, పురుషరూపములుగా, జీవరాసులను, ఒక్కొక్క జతగా, సృష్టించి, ఆటుతరువాత, ఆ జీవరాసుల బీజములవలన మిగిలిన జీవరాసులను, సృష్టించిన వాటిలో మానవులు పుట్టిన విధము ఈ దిగువ నుదాహరించబడుచున్నది.

44 ప్రథమమున స్త్రీని నారీ అనిన్ని, పురుషుని నరుడనిన్ని అనబడెను. శరీరము మంటిలో పుట్టినది గనుక మంటిలో కలిసి పోవుచున్నది

45 ధాన్యాదుల వలన అన్నము ఆయెను, అన్నము ఆహారము ఆయెను, పంచపదార్థములు ఆయెను అనగా భక్ష్యము, భోజ్యము, లేహ్యము, చోష్యము, అన్నపానీయంబులనగా, పరమాన్నము పులగము, పాయసము, హల్వా, అమృతము, మొదలైనటువంటి పదార్థములగును. భుజించే వస్తువులలో అమృతమును, స్తుతించే వస్తువులలో, సృష్టికర్త, నామామృతమును, ఈ రెంటికంటె, మధురమైనటువంటి పదార్థములు మరిలేవు. అన్నము అనగా ధాన్యపదార్థములు. పానీయములు అనగా త్రాగతగినవి అన్నియు అని అర్థమగును. మరియు, పిండివంటలు ఫలహారములు, నానా యకూరలు, (1) లవణము (2) కారము (3) పులుసు (4). వగరు (5) చేదు (6) తీపు మొదలగు, షడ్రసంబులను అనుభవించగా, జఠరాగ్నియందుపడి (1) మాంసము (2) రక్తము (3) క్రొవ్వు, మదము, జిడ్డు, (4) మజ్జ అనుమూలగ మెదడు (5) శల్యములు (6) నరములు (7) శుక్లము మొదలగు సప్తధాతువుల యుక్తంబై అందున, శుక్లము, తెల్లగను, చిముడినదై జిగటగనుండును

చూచి మొదట ఒకబొట్టు వీర్యమును తెచ్చి మైక్రాస్కోపు అనగా, భూతదర్పణయంత్రము అనే అద్దముతో పరీక్షించి చూచి నట్లైతే అందు మహాసన్న నూలుపోగులువంటి జీవ రేణువులు కానంబడును. వేడిమిచే ఆసన్న పోగులు కదులు చుండును. ఈ జీవరేణువులే జీవికి మూలాధారము. ఇవియే రక్తనరములు.

46 కాముని అనగా, పురుషుని, స్త్రీ సంభోగాంతమున, 2 వ ప్రకరణ 20, 21, వ పత్రములలో 28, 29, 31, సంఖ్యల యందు చెప్పబడిన, "సత్తు" "చిత్తులు" రెండున్ను, కలిసి, జ్ఞాన స్వరూపమగు ఆత్మ ప్రకాశము, శుక్లమునందు వ్యాపించుట వలన శుక్లము, స్త్రీ యొక్క స్థానమునుంచి, గర్భాశయమున, ఉదయించు అండరూపమగు, గ్రుడ్డులో, శుక్లముచే, గర్భమును కలిగించును.

47 కామునివలన, సర్వభూతోత్పత్తి ఆయెను. సత్తు చిత్తుల సంధానమే, యానందము ఇదియే తత్పదము త్వంపదము అసిపదము ఈ మూడు పదములు. తత్వమసియగును. ఇదియే సచ్చిదానందము. సచ్చిదానందమే జన్మరహితము అని అర్థమగును. 5 వ ప్రకరణము నందున్న మహావాక్యములను చూడుడి.

48 జీవరేణువులు, అనే, శుక్లము. శోణితము, శుక్లము అనగా, ఇంద్రియము, లేక వీర్యము, శోణితము అనగా, రక్తము, ఈ రెండున్ను అగ్రుడ్డులోగూడి, ఒకరాత్రి కలలబుద్బుదంబున నుండి మూడుదినములకు గుజగుజలై ఏడుదినములకు, పసపసలై అర్థమాసమునకు పిండంబగును.

49 జీవరేణువులు గ్రుడ్డుతో కూడినప్పుడే, స్త్రీ, పురుష, శిశు భేదమునకు మూలము ఏర్పడును.

50 రెండవ ప్రకరణ శరీరలక్షణమునందు 17 వ పత్రము 6-వ 7-వసంఖ్యలలో చెప్పిన ప్రకారం 24 తత్వములతో కూడా, 25 వ తత్వమనే "జీవి" చేరి ఒక రూపమునకు శిరము ఏర్పడును.

51 “జీవి” తల్లి గర్భమునందున్న శిశువు గర్భమునందు ఎట్లు పొందునో సృష్టించే సృష్టికర్తకే గోచరముగానుండును, ఈ విషయమై మహామహా గొప్ప తపసులు, వేదమహాఋషులు, మునీశ్వరులు యోగులు మునులు సిద్ధులు శుద్ధసాధులు మొదలైన టువంటి వారు సహా, కనిపెట్టలేక పోయిరి.

2 వ మాసమున బాహువులు ఏర్పడును.

3 వ మాసమున ఉదరము ఏర్పడును.

4 వ మాసమున సర్వాంగములు ఏర్పడును.

5 వ మాసమున “జీవుడు” గర్భమందు కొద్ది కదిలికగా నుండును. జీవుడు సంపూర్ణంబుగా నుండును.

6 వ మాసమున “జీవుడు” కదలుట తల్లికి తెలియును రోమంబులు ఏర్పడును.

7 వ మాసమున నఖంబులు ఏర్పడును.

మాసమున స్పష్టమైన తన జన్మ పరంపరలను తలచుచు, దుఃఖించుచు, పరాత్మరుని ధ్యానించుచుండును.

9 వ మాసము పూర్ణముకాగానే పసిశిశువై నేలంబడుటకు సిద్ధముగా నుండును.”

52 స్థూల శరీరము.

శిశువుయొక్క స్థూల శరీరము సృష్టికర్త యొకడు మాత్రము దానిని చేయగలడు. దానిలోని ప్రతిభాగమును ఆయన యొక్క జ్ఞానమును దయారసము బుద్ధిసూక్ష్మ గనుబడుచున్నది. దానికి పదునొకటి ద్వారములు గలవు ద్వారములనగా రంధ్రములనబడును,

ద్వారముల వివరణము

నేత్రములు రెండు నాసిక ద్వారములు రెండు చెవులు రెండు

నోరు ఒకటి గుదద్వారము ఒకటి మర్మస్థానమునకు ఒకటి నాభిస్థానము ఒకటి బ్రహ్మకపాలము ఒకటి ఇవి అన్నియు లెక్కించగా పదునొకటి ద్వారములగును. సాధారణముగా జనులు ఈ దేహమునందు నవద్వారములున్నవని చెప్పెదరు గాని కపాలమందు ఒక, రంధ్రమున్నది. అదియునగా తల్లిగర్భమునుంచి శిశువు జన్మమయ్యే సమయమందు ఆశిశువుకపాలముమీదనున్న బ్రహ్మరంధ్రము చర్మముతో కప్పబడి మెత్తగా నుండును. ఆరంధ్రమును సాధారణముగా మాడపట్టు అందురు. ఆమాడపట్టుమీద ఆముదము వ్రాయడము వాడుక గలదు. క్రమక్రమముగా ఆరంధ్రముగట్టి బడును.

53 ఒక భగవద్భక్తుడు తన హృదయకమల కర్ణికా మధ్యమున బరాత్పరుని నిలుపుకొని యవిచ్ఛిన్నముగా కొంతసేపు ధ్యానముచేసి మడిమల నపానస్థానమునమాని, యుచితాసనమున గూర్చుండి, ప్రాణవాయువును మూలాధారమునుండి లేపి, క్రమక్రమముగా నాభియందును, హృదయమునందును, వక్షమునందును కంఠమునందును, భ్రూమధ్యమునందును జేర్చి, కడపట, బ్రహ్మరంధ్రమును భేదించుకొని, దివ్యజ్యోతి రూపమున, నెగసిపోయి కైవల్యము నొందెనని ఒకగ్రంథమునందు ప్రచురింపబడెను. కాబట్టి కపాలమునందున్న రంధ్రము బ్రహ్మరంధ్రమని తెలిసికొనుము.

54 నాభిరంధ్రముకూడా శిశువు జననమయ్యే సమయమందు మూసికొని పోవును. అందులో నున్న పేగుకోసి వేయబడును.

55 స్త్రీ, పురుషులు, రమించుచుండగా జనులు పుట్టుదురు అట్టి జననమున చర్మము, మాంసము, రక్తము ఇంది స్త్రీ గుణము

వలన కలుగును, ఎముకలు అందునుండు మూలుగ, ఉదర నాళములు అనగా రక్తనరములు పురుషుని గుణము వలన కలుగును.

(1) ఎముకల విషయమై

ఎముకలలో ప్రధానమైనది మూలాధారము మొదలు కపాలము పర్యంతము, వీణాదండమువలె, బ్రహ్మదండి, మేరువు, వెన్నెముక, అనే వెన్ను పూసయున్నది. దీనిలో మెత్తని మూలుగ ఉన్నది. దీనిఅంటి 24 ఎముకలు చేరియున్నవి. అవియన్నియు నొకటితో నొకటి కూర్చబడియున్నవి. ప్రతి రెండెముకల నడుమను రబ్బరు వంటి మెత్తపదార్థము కలదు. దీనిమూలమున నవి యొకదానితో నొకటి రాచుకొనలేకపోవుటయేగాక మొటువంచినను నటు దారాళముగా వంగును, మరియు దానిఅంటి 24 ప్రక్కటి ఎముకలు కలవు. ఒక్కొక్క ప్రక్కను పండ్రెండుగలవు. మఱిన్ని దాని వంటి చక్రములున్నవి.

(2) చక్రముల వివరణము.

(1) ఆధార కమలము అనగా గుదస్థానము.
(2) స్వాధిష్ఠకమలము. ... . లింగస్థానము.
(3) మణిపూరకము. .... నాభిస్థానము.
(4) అనాహతకమలము. ... ... హృదయస్థానము.
(5) విశుద్ధ కమలము. ... ... కంఠస్థానము.
(6) ఆజ్ఞేయ కమలము. ... ... భ్రూమధ్యము త్రికూటము
(7) సహస్రారచక్రము బ్రహ్మరంధ్రము.

(3) చతుష్పాదములు.

(1) భ్రూమధ్యము (2) కంఠము (3) హృదయము (4) నాభి, ఈ నాలుగున్ను చతుష్పాదములనబడును.

(4) స్థూలశరీరము నందంతట నిండియుండు 180 కీళ్లుగలవు.

(5) తలలో 63 ను, వెన్నెముకలో 53 ను, చేతులలో భుజములలోను 64 ను, క్రింది అవయవములలో 60 యును, మొత్తము 240 యెముకలు శరీరములో నున్నవి.

(6) పసి శిశువుగా నున్నప్పుడు షుమారు 20 పళ్లుండును, వానిని పాల పళ్లనబడును. అవి యూడి పోయిన వెనుక వానికంటెను పెద్దవైన 32 పళ్ళువచ్చును. అన్నిటికంటెను వెనుకనుండి నాలుగు దంతములు యౌవనము వచ్చువరకు రావు పైవరుస 6 దంతములును 10 పళ్లును క్రిందివరుస 6 దంతములును 10 పళ్ళును మొత్తము 32 వుండును.

(7) కపాలము కోడిగ్రుడ్డువలెనుండును. దాని యెముకలు నుదురునుండి కపాలము క్రిందువరకు కుట్టినట్లు యుండియుండును. వానిని జనులు (నుదుటన్ వ్రాసిన వ్రాలుకన్న గలదా అన్న వచనము చొప్పున) బ్రహ్మవ్రాత యని యందురు. మనుష్యుల నుదుటను బ్రహ్మవ్రాసినట్లు అనుభవించవలెననియు బ్రహ్మవ్రాత నెవరు తప్పించ లేరనియు చెప్పుదురు. యీ విషయమై సృష్టించిన సృష్టికర్తకే గోచరముగా నుండును.

ఏర్పర్చ బడినశిరము.

(8) మెదడు శిఖరము, లేక శిఖరము, శిశువు తల, శిశువు స్థూల శరీరమునకు శిఖరము. దీనిలో మిక్కిలి మెత్తైన వస్తువులుంచబడినవి. దీనికి ద్వారములు గలవు. పైని వివరించిన 53 వ సంఖ్యను చూడుము శిరసు మధ్యనున్న మెదడు మిక్కిలి మెత్తని మిగుల శ్రేష్ఠమైనదు వస్తువు చేతను ముయాబడియున్నది. ప్రతి వారిలో మెదడు ఒకవిధమైన రెండుపొరగా నుండును. మనములో వృద్ధి తలంపులన్నియు మెదడు మెదడుగానుండని పెద్దలు చెప్పుదురు.

పైని వివరించిన వెన్నుపూస పైభాగమునందలి పుఱ్ఱెమీద తలయుంచబడినది.

(9) స్థూల శరీర మునందంతటను వెండ్రుకలు కలవు. అయితే అఱచేతులలోను, అఱకాళ్లలోను ఉండవు. తలమీద నెక్కువగా యున్నవి. వానికి కుదుళ్లుగలవు వాని చుట్టురక్త ప్రసారము లుండుట వలన అవి పెరుగును. బట్టతలమీద వెండ్రుకలు నుండవు. వృద్ధాప్యములో కొందరికి వెండ్రుకలుపూడి బట్టతలయగును. వెండ్రుకలు తలకు దెబ్బతగలకుండ తలను కాపాడును. గనుకనే పురుషులు, స్త్రీలు, వెండ్రుకలను మిక్కిలి జాగ్రతగా కాపాడుకొనవలయును. తలకు అందము కలిగించును.

(10) స్థూల శరీరమునకు చేతులు ననేకవిధముల ఉపయోగకరముగా నున్నవి. ప్రతి భుజముయెముక మోచెయ్యి వరకు వకటిగానే యున్నది. మోచెయ్యినుంచి మణికట్టువరకు రెండెముకలు కలవు. మోచెయ్యియెముకను మూరచెయ్యి అనబడును. మణికట్టులో 8 యెముకలును హస్తములో 19 యెముకలు గలవు. ప్రతి అఱచేతికి (5) వ్రేళ్లు కలవు. (1) అంగుష్ఠము లేక బొటనవ్రేలు (2) చూపుడువ్రేలు లేక తర్జనివ్రేలు జుట్టువ్రేలు (3) నడిమివ్రేలు (4) అనామికవ్రేలు పవిత్రమువ్రేలు లేక ఉంగరపువ్రేలు పెండ్లి కుమార్తె తరపున ఇచ్చిన ఉంగరము (5) చిటికెనవ్రేలు కనిష్ఠకవ్రేలు ప్రతివ్రేలుకి నాలుగు కణుపులు గలవు. బొటనవ్రేలుకు మాత్రం మూడు కణుపులు గలవు. ప్రతి వ్రేలికి గోళ్లు కలవు. కణుపులవల్ల వ్రేళ్లు ముడుచుటకు వీలుగా నుండును. గోళ్లువున్నందున వస్తువులు పైన సులభముగా తీయగలము.

(11) శరీరము నడుమునుండి, (1) తొడయెముక (2) కాలియెముక (3) పాదపు యెముక అనబడును. కాలిమధ్యనున్న కణుపు మోకాలి చిప్ప అనబడును. దీనివల్ల కాలు ముడుచుటకు వీలుగానున్నది. అరికాలు పల్లముగానున్నది. పాదము

ఒక్కొంటికి 5 వ్రేళ్లు గలవు. పాదములవలన కీళ్లవలన మనము నడువగలము. వ్రేళ్లకు అపాయము కలుగకుండా గోళ్లున్నవి.

(12) ఎముకలు తేలికగా వంగునట్లు బోలుగానుండును. బోలుయెముకలలో మజ్జ యనెడి మూలగ ఉండును.

(13) స్థూల శరీరముయొక్క కడుపులో తిత్తివంటి [illegible]. మనము భుజించే పదార్థములు గొంతుములోనికి కంఠ ద్వారము గుండ గుటకలో ప్రవేశించి పిప్పి అయి మలమై రెండవ ద్వారము గుండా బైటికి పోవును. అన్నరసమువల్ల రక్తమున్ను ఇంద్రియమున్ను కలుగును. ఉదకము వలన మూత్రము కలిగి శిశ్నము గుండ బైటికి పోవును. ఇంద్రియము కూడా శిశ్నముగుండ బైటికి పోవును. ఈ విషయమై 25 వ పత్రము 41 వ సంఖ్య చతుర్దశ వాయువులను చూడుము. పేగులు వున్నవాటిలో పెద్దపేగు యించుమించు 18 మూరల పొడుగుయుండును. మొత్తము 30 మూరల పేగులుండును రక్తము, గుండె, కాలిజము, పైత్యపు తిత్తి, శ్లేష్మము, మేదము, ఇవి యుండును. నరములు చాలా ఉండును. రక్తము రక్తనరములగుండ మాంసమునంతట వ్యాపించును. ("నీరే ప్రాణాధారము" అన్న వచనము చొప్పున) ఈ శరీరములో సుమారు తొమ్మిది భాగముల నీరు ఉండును. మిగత ఒక భాగము ఇతరపదార్థములున్నవి. నీరే పిపీలికములు మొదలు గాగల సమస్త జంతువులకును ఆధారముగా ఉండును ఈ విషయమై 56 వ పత్రము 88 వ సంఖ్యయందు జలభాగము భూభాగముకంటె రెండు రెట్లు ఎక్కువ అని చెప్పియున్నది. పిపీలికములు అనగా పురుగులు.

56 శరీరముపై చర్మము

స్థూలశరీరమంతయు చర్మముతో కప్పబడియున్నది చర్మము మెత్తగా ఉన్నతమైన ఛాయగలదిగా యున్నది అనగా పంచరంగుల మిశ్రితమైన ఛాయ. చెప్పుటకు అలవి కాదు.

పిండోత్పత్తిముగిసెను

శిశువు జననము

యొక్క

వివరణము.

57 పైని 39 వ పత్రమునందు చెప్పబడ్డ, పిండము, పంచభూతములతో సహా శిశువై తల్లిగర్భమునుండి జన్మించే వివరము.

పంచభూతముల వివరము.

(1)	పృథివి అనగా	భూమి
(2)	అప్పు, అపస్సు	జలము
(3)	తేజస్సు	అగ్గి
(4)	వాయువు	గాలి
(5)	ఆకాశము	ఆకాశము

ఈ పంచభూతములు శరీరములో మిళితమైన విషయము పై 2 వ ప్రకరణ 24 వ పత్రం 40 వ సంఖ్యను చూచినయెడల విశదమగును. స్త్రీ పురుషుల ఈ పంచభూతముల వలనను, శుక్ల, శోణితము, వలనను, కోమలాంగిగర్భమందు పైని చెప్పబడిన ప్రకారము పిండమై, రెండవప్రకరణములో శరీరలక్షణమునందు చెప్పబడ్డ అవయాంగములతో సీటిమూవిలో మలమూత్ర కుక్షిలో స్థూలశరీరముగా నగుచు నవమాసములు విను లభుక్త ఆహారములు బ్రహ్మరంధ్రము గుండా భక్షించుచు మరాతి తా, శిశువు, జనమును చేసిన పూర్వజన్మ ప్రారబ్ధ కర్మములనగా, పుణ్యపాపములనుబట్టి అందున కష్ట దుఃఖ సుఖభోగము లనుభవించుచు ఈ గ్రంథమునందున 4 వ ప్రకరణ బ్రహ్మజ్ఞానములో ప్రసూ: చవైరాగ్యమునందు వివరించినటువలె, తల్లి యైనటువంటి కోమలాంగి చింతించుచు, ప్రసవవేదనను సహించుకొని, శిశువు, మృత్యుదేవతను, తప్పించుకొని, కోమలాంగి, మర్మస్థానమునుండి, స్త్రీ రూపముగానో, లేక పురుష రూపముగానో, జన్మించిన తక్షణమే, తిరి

మాయలో జిక్కి జన్మమేనరకమని, ఘట్టిగా, అఱచి ఏడ్చుచు, శక్తి రలక్షణమునందు చెప్పబడ్డ, 36 వ తత్వమునున్ను, తానుతల్లి గర్భములోనుండి 8 వ మాసములో తనజన్మపరంపరులను తలచి తలచి దుఃఖించుచుండుటనున్ను, దివ్యజ్ఞానమునున్ను, మఱచి 'స్తనంధయు'

శిశువృద్ధి

చనుపాలుతో చిన్న పాపగా వృద్ధిపొందుచూ "స్వప్న" నిద్రయుందు నకప్పుడు, ముఖవర్చస్సు, దుఃఖంచెటట్టున్ను, నవ్వేటట్టున్ను, ఇట్టి చిన్నెలు కళిగించుకొనును. ఎందువలన ఆ-చిన్నపాప దుఃఖించునో, నవ్వునో, ఆకారణము అంతరంగమునసుండి ఆడించే, సృష్టికర్తకే, గోచరముగాని ఇతరులు కనిపెట్టలేకపోయిరి. అటు పిమ్మట అ చంటిబిడ్డ 44 వ పత్రములో మానవుల ఆహారవిషయమై చెప్పిన ప్రకారము అన్నపానాదులతో బాల్యుడై ప్రభలి యవ్వనమునందు ఆత్మ అంతఃకరణ రాగిద్వేష, కామాదులకు లోనై "అవిద్య" అనే అజ్ఞానమాయచే పామరంబులందు జిక్కి జిక్కక, సీమము తెలియనివాడై నప్పటికి, తెలిసినవాడై నప్పటికి, ధన, దారా, పుత్రా, పౌత్ర, మిత్ర బాహనాదులతో, మలదూగుచూ ఉండగా, గాని జీవితికముగా ఉండగా గాని వారి వారి పూర్వజన్మ ప్రారబ్ధసంచిత కర్మము అనగా పుణ్యపాపములను బట్టి వ్యాధుల వలన, తీరని బాధలనుభవించుచు ఔషధములవలన వ్యాధులుకుదురుచు కుదఱకను తుదకు మరణవ్యాధి వలన సునాయాసముగా గాని కష్టముగా గాని, స్వగృహమునో, పట్టణనో, పయనమునో, ఉదకమందునో, అగ్నియందునో, మఱిన్ని.

(మరణవ్యాధివలన)

(1) మాతృగర్భ, పిండః.	తల్లి గర్భమందు 1 మాసములోపుగా పిండముగా ఉండగానో, ఇది గడచి
(2) మాతృగర్భ, శిశుః.	తల్లి గర్భమునందు 9 మాసములు లోపుగా శిశువుగా ఉండగానో, ఇదికడచి
(3) స్తనంధయః, స్తనపాః.	తల్లిగర్భమునుండి జన్మించి 3 సంవత్సరములలోపుగా చన్నుగుడుచు చిన్న పాపగా, చంటిబిడ్డగా, ఉండగానో ఇదిగడచి
(4) బాలః.	అన్నపానాదులు భుజించుచు, 3 సంవత్సరములనుండి 12 సంవత్సరములకు లోపుగా, పసితనముగా ఉండగానో, ఇది కడచి
(5) మాణవకః, బాలః	12 సంవత్సరములనుండి 16 సంవత్సరముల కులోపునా, పూర్వ బాల్యముగా ఉండగానో, ఇది గడచి
(6) వయస్థః.	16 సంవత్సరములనుండి 50 సంవత్సరములకు లోపుగల (ఉత్తమ) యవ్వనమందునో, ఇది కడచి
(7) తరుణః.	50 సంవత్సరములనుండి 70 సంవత్సరముల లోపుగల (మధ్యమ) ముదిమి కౌమారమందునో, ఇది కడచి
(8) ప్రవయాః, వార్ధక్యః	70 సంవత్సరములనుండి 80 సంవత్సరములలోపుగా (అధమ) వార్ధక్యము ముదిమిగా ఉండగానో, ఇది కడచి
(9) వృద్ధః, వర్షీయాన్, వార్ధక్యః	80 సంవత్సరములు పైగా మిక్కిలి వృద్ధు ముదిమిగా ఉండగానో,

ప్రతిరోజనవచ్చే 8 ఘూములలో నేఘూమునవో, వనిము
పమునవో స్థూలశరీరమునకు గల నవరంధ్రములలో ఏకరంధ్ర
ము ద్వారా నిర్ణయప్రకారం ప్రాణవాయువును సూక్ష్మదేహము
లేక మాయాదేహమును పొందించి యమదూతలు యముని వద్దకు
తీసుకొని వెళ్ళి ఒప్పగింతురు (ఆయుష్యము పూర్తిగాని ప్రాణులను
తమగనమే వారి వారి దేహములయందు ప్రవేశపెట్టుదురు.) ఇట్లు
రానిమొదల,

చిన్నటు (1) జలసమాధినో, (2) భూసమాధినో, (3) శ్మశా
నాగ్నిలో దహించిపోవునో, (4) అరణ్యసమాధినో, ఈ స్థూలశరీ
రము నశించిపోవుట నిశ్చయమని, జగత్తుకంతా, తేటతెల్లనగా
తెలియును గావున వారి వారి పూర్వసంచితకర్మములను బట్టి ప్రాణ
వాయువు స్వర్గనరకాదులకుంచేరి "జీవి" బ్రహ్మమునందైక్యమవని
మొదల పునర్జన్మము పొందవలసి వచ్చును. కొందరు చావడము
తోనే పిశాచరూపమై మనుష్యులను బాధించుచుందురు. "జీవి"
యిటువంటి జననమరణములవలన బహువెతలు పొందుచు దరిగా
నక యుండుట నిజముగనుక జన్మమే నరకము, జన్మరహితమే మో
క్షము అని ఈగ్రంథమువలన గురుతు ఎరిగి "సంసార సాగరందుఃఖం"
అనే అసత్యవాక్యమంటి అనగా నిలకడలేని గృహకృత్యములన్నిటి
యందు నిత్యప్రవర్తనముగా నెరవేర్చుకుంటూ భక్తి శ్రద్ధలతో
ఈగ్రంథములోనున్న మంత్రములను, త్రికరణశుద్ధిగా అనగా ఇతర
తలంపులు మాని, చెవులతో వినినను గాని వాక్కువల్ల ఉచ్చరిం
చుటవల్లగాని మనధ్యానము వలన గాని "శివాయ విష్ణురూపాయ
శివరూపాయ విష్ణవే" అన్నశ్లోకము చొప్పున శివ మతమున్ను,
విష్ణుమతమున్ను, [illegible] ఫలము ఎంతక [illegible] వ్యాపించి

న మొదల గాని లేక వారి వారి ఇష్టప్రకారం (భక్తిమెండుగ) స్మరించి, సచ్చిదానందనుభవము పొందుటకంటే, సర్వోత్తమమైన సుఖము మరొకటిలేదు. అట్టివారికి నమః నానమస్కారము.

58 స్థూలశరీరముల వివరం.

స్థూలశరీరము, సూక్ష్మశరీరము, కారణ మహాకారణమని నాలుగు శరీరములని చెప్పుదురు కొందరు మూడు అని చెప్పుదురు.

ఏటిలో స్థూలశరీరము కనబడుచూ ఉన్నది స్వప్న అవస్థలో ఈశరీరము యొక్క ప్రతిబింబము కనబడుచూ ఉన్నది గనుక సూక్ష్మదేహమని చెప్పవచ్చును. తక్కినవాటిని గురించి వర్ణించుటకు వీలులేదు. ఈవిషయమై 20 వ పత్రము 28 వ సంఖ్యను చూడుడి.

జనన మరణములు ముగిసెను.

59 పునర్జన్మము విషయమై

పునర్జన్మము లేదని కొందరు వాదించుదురు.

ఇందుకు దృష్టాంతములు

(1) లోకమునందు పూర్ణముగా పాపము చేసినవారు కొందరుందురు.

(2) పుణ్యపాపములు సమముగా చేసినవారు కొందరుందురు.

(3) పుణ్యమధికముగాను, పాపమల్పముగాను చేసినవారు కొందరుందురు.

(4) పాపము యెక్కువగాను, పుణ్యము తక్కువగాను చేసిన వారు స్త్రీలగుదురు.

60 ఏరి కెట్టి వారి (ప్రారబ్ధకర్మమనగా) పాప పుణ్యముల ననుసరించి పునర్జన్మములు గలవు. అందులో మానవజన్మము తగిన అవయవాంగములలో భిన్నము లేక, కలుగుటయే మహాదుర్లభము మరియెన్ని మానుష జన్మములో పురుష జన్మము కలుగుట మహా అరుదు.

61 ఇట్లు జన్మించినవారిలో "ప్రారబ్ధసంచిత కర్మము అనుభవించక విడవాడ దెవ్వరికైనను" అన్న వచనము చెప్పను

62. (1) "కర్మ" అనగా చేసినపుణ్యపాపములు.

(2) "సంచిత" అనగా పుణ్యపాపములు పోగు అయిన మూట.

(3) "ప్రారబ్ధ" అనగా, అదృష్టము, పుణ్య పాపముల యొక్క ఫలము సుఖ దుఃఖములు అనుభవించుట

ఔ! "జీవుడు" పూర్వజన్మమందు యావజ్జీవపర్యంతం ఆర్జించిన పాప పుణ్యముల యొక్క ఫలము సుఖ దుఃఖములను ప్రాణులనుభవించవలయును.

(4) "ఆగామి కర్మమనగా" పూర్వపు సుఖ దుఃఖములనుభవించు "జీవి" ఈ జన్మమందు ఆర్జించే కర్మములు.

63 ఈ కలియుగమునందునే మానవులలోనున్ను మృగములలోనున్ను, పక్షులలోనున్ను, పురుగులలోనున్ను, జనన, మరణములు బట్టిన్ని అందున ప్రాణులనుభవించే, కష్ట, దుఃఖ, సుఖములను బుద్ధిమంతులైనవారు పరిశీలించి చూచినయెడల వేరేదృష్టాంతములు [illegible] అయినను ఇందుకు తగిన [illegible]ములు [illegible] పరిహరించదగినది. నమ్మవలసినది.

1 వ ఇతిహాసము.

63 మానవుల రోగుల వివరణము

మానవులలో కొందరికి పుట్టునుంచి గాని, లేక మధ్య కాలములోనుంచిగాని, కుష్టరోగములు, వాతరోగములు, చేతులు కాళ్లు లేకపోవుట, గ్రుడ్డివాళ్లుగా ఉండుట, పిచ్చి ఎత్తుట, మూగగా ఉండుట వివిధములైన కంఠరోగములుగా ఉండుట మూర్చ కలిగియుండుట ఇట్టి మొదలైనట్టి వ్యాధులు కలిగి ఉదిగువ ఉదాహరించిన 76 సంఖ్య ప్రకారం అష్ట దరిద్ర దశవలన అన్నపానాదులు దొరకక, సేవచేయువారు లేక, నరక మలినములో దొర్లుచూ ఉండడమున్ను ఉత్కృష్టకష్టము పొంది మృతిపొందడము మనము చూచుచుంటిమి కదా ? మరీన్ని ఇంతకష్టములో ఉండిన్ని ఒకప్పుడు వీరికి సంతోషమున్ను కలదు ఇది అటుండనిమ్ము,

64 (2) మరికొందరికి పైని ఉదాహరించిన వ్యాధులు కలిగిన్ని ఉదిగువ ఉదాహరించిన 75 సంఖ్య ప్రకారం అష్టైశ్వర్యముల వలన, అన్నపానాదులున్ను, సేవచేయువారున్ను, నరక మలినములో పడి దొర్లక సుఖ, భోగము, లనుభవించి మృతిపొందడము మనము చూచుచుంటిమి కదా ? మరీన్ని ఒకప్పుడు వీరికి దుఃఖమున్ను, కలదు అనగా ఇంత అష్టైశ్వర్యములు వుండిన్ని ఇట్టి వ్యాధననుభవించవలసి వచ్చెనని దుఃఖించుచుందురు.

: 65 మొదటి వాళ్లు రోగులుగా వుండి అష్టదరిద్రము వలన ఉత్కృష్ట కష్టము పొంది చావడమేమి ?

66 రెండవవాళ్లు రోగులుగా వుండి అష్టైశ్వర్యములు కలిగి భోగభాగ్యములు అనుభవించి చావడమేమి ?

67 కొందరు పుట్టుకనుంచి దేహసౌఖ్య మనుభవించి మధ్య కాలమును వ్యాధిపీడితులై మరణించడము.

68 కొందరు పుట్టుకనుంచి వ్యాధిపీడితులై మధ్యకాలమును దేహసౌఖ్య మనుభవించడము.

69 కొందరు పుట్టుకనుంచి అష్టైశ్వర్యములోనుండి చావడము

70 కొందరు పుట్టుకనుంచి అష్టకష్టములోనుండి చావడము.

71 కొందరు పుట్టుకనుంచి అష్టదరిద్రములోనుండి మధ్యకాలములో అష్టఐశ్వర్యము పొందిచావడము.

72 కొందరు పుట్టుకనుంచి అష్టఐశ్వర్యములోనుండి మధ్యకాలములో అష్టదరిద్రము పొంది చావడము.

73 కొందరు సాధారణమైన కలిమి లేమినుండి చావడము.

74 ఇట్టి మొదలైనటువంటి ద్వంద్వములను యోచించి పున ర్జన్మము వున్నది. లేనిది గ్రహించుకొనుడి

(75) అష్టైశ్వర్యములు	76 అష్ట కష్టములు
(1) దాసిజనము	(1) దాస్యము
(2) భార్య, దార, కళత్రము	(2) సేవచేయువారు లేకుండుట
(3) పుత్రులు	(3) భార్యలేక యుండుట స్త్రీకి పెనిమిటిలేక యుండుట
(4) మిత్రులు	(4) స్వయం కృషి
(5) బంధువులు	(5) చెయిజాచి అడుగుట
(6) వాహనములు	(6) అడిగిన లేదనుట
(7) ధనము	(7) అప్పుబడుట
(8) ధాన్యము	(8) త్రోవనడుచుట.

1 టవ ఇతిహాసము ముగిసెను.

2 వ ఇతిహాసము

77 పునర్జన్మమనగా మరల పుట్టుక అని అర్థమగును. శుక్లశోణితములతో పుట్టుట జన్మమనబడును. పునర్జన్మమువిష్యమై, దేవతలు సహా పునర్జన్మము ఉన్నదో లేదోయని సంశయింపుచుందురు, అట్టి సంశయము జనులకు కలుగుటతప్పదు. బ్రహ్మజ్ఞానము లేనివారికి పునర్జన్మము కలుగును గాని బ్రహ్మజ్ఞానము కలిగి బ్రహ్మములో ఐక్యమైన వారికి పునర్జన్మముకలుగనేరదు.

78 (1) స్త్రీ, పురుష సంభోగము, (2) పురుష బీజము, (3) స్త్రీయొక్క రక్తము, (4) పూర్వజన్మకృతకర్మ సంస్కారము, ఇవి నాలుగును గర్భమందు ఆత్మ ప్రవేశించుటకు కారణమగును. అట్టి ఆత్మ అహంకార సంబంధముచేత, జన్మమనెడి నరక మందు పడినవాడై అనేక విధములగు కష్టములను పొందుచున్నాడు. మఱియును అహంకారమువలన కర్మముకలుగును. అజ్ఞానమువలన, అవివేకము, అవివేకము వలన, నేను, నాది, అనెడి, అభిమానము, అభిమానమువలన, కామక్రోధాదులు, కామక్రోధాదులవలన అనేక కర్మములు కలుగును, ఆకర్మములవలన, దేహసంబంధము విడువక ప్రవర్తింప వలసివచ్చును; ఈప్రకారముగా ఇక మీదను అనేక జన్మములు కలుగుచుండును. శుక్లశోణితములతో ఆత్మ చేరిపుట్టుట జన్మమనబడును. అట్టి శుక్లశోణితములతో జీవుడు కూడుకొని గర్భమందు గలమూత్ర పురీషములలో వృద్ధిబొందుచు తుదకు స్త్రీయొక్క మూత్రస్థానమునుంచి బయలు బడి సంసారదుఃఖమందు మునిగి మనుష్యుడు దుఃఖించుచుండును. మఱియు (1) మనుష్యులు (2) మృగములు (3) పక్షులు (4) పురుగులు పూర్వము చేసిన పాపముపశమించే వరకు ఏదో ఒక జన్మమెత్తుచుండును.

3 వ ఇతిహాసము

79 లోకమునందు పాపాత్ములు నిర్దాక్షిణ్యముగా జనులను హింసించి పాపములను గట్టుకొని ఎవరు లోకములో ఒక్కడు పరుల సొమ్ము అపహరించినను, ప్రాణహింస చేసినను, పుత్రమిత్ర కళత్రాదులను, దిక్కులేని యొక్కరి గలిగి మత్స్యముతో నెంత పోషించినను, తుదకు సర్వమును విడిచి వెళ్ల వలసినవాడు తానొక్కడే గదా? ఇంతమాత్రమునకు పాపములను గట్టుకొననేల? గృహస్థాశ్రమధర్మము నందు నిత్యప్రవృత్తిగా సంచరించుచు ఇతరుల హింసించక యితరుల సొమ్ముఅపహరించక తన సంపాదన కొలది బంధువులతో ఆనందించుచు పెద్దల ననుసరించి బ్రహ్మజ్ఞానము పొంది మోక్షమార్గమును నెఱింగి విముక్తుడై కాలము తటస్థించిన తోడనే మరణించి బ్రహ్మైక్యమైన మొదల జననమరణములు పొందజాలడు.

80 ఇది తెలియక మూఢు లనేకులు దుర్మార్గములలో ప్రవేశించి పరులను హింసించి దుర్గతికి పోవుదురు. అనగా పైని ఉదాహరించిన కష్టములను బట్టి ఇహలోక దండనయు, పరలోకమున యమ దండనయు కలిగి మరల్ని గూడు మార్చి జీవిచేసిన సంచితకర్మములు నశించువరకు మరియొక గూటిలో ప్రవేశించుచుండును. ఈ విషయమై చాలా ఇతిహాసములు కలవుగాని యీమూడు ఇతిహాసము లనుబట్టి ఆలోచించి చూచినయెడల ఈవిషయమైయున్న సంశయములు నశించిపోవును. ఇందుకు సందేహము లేదు.

పునర్జన్మముయొక్క ఇతిహాసములు ముగిసెను.

81 ప్రారబ్ధసంచితఆగామికర్మ ఫలము

(1) "కర్మ" అనగా—మనచేసిన పుణ్యపాపకర్మములు

(2) "సంచిత" అనగా-పుణ్యపాపములు పోగైనమూట

(3) "ప్రారబ్ధ" మనగా-అదృష్టము పాపపుణ్యములమూట నుండి- ఫలము సుఖ దుఃఖము లనుభవించుట

(4) "ఆగామి కర్మమనగా" పూర్వపు సుఖ దుఃఖములను భవించుచు ఈజన్మమందు చేసే పాప పుణ్యములు

82 "ప్రారబ్ధ కర్మము లనుభవించక విడనాడదు వ్యక్తినను" అన్న వచనము ప్రపంచ మూలపులలో బ్రహ్మైక్యమును పొందినవారు తప్ప ఇతరుల నెవ్వరిని విడనాడినది కాదు. పూర్వజన్మమందు చేసిన పాప కర్మములచేత పిడుగుమీద పిడుగు పడినటుల లేదు, కొమ్మవిరిగి మీద పడినటులనెను, భయంకరమైన నష్ట తలంపులు కలుగును. మనుష్యుడు పూర్వ జన్మమందు చేసిన పుణ్యమువల్ల మంచి అదృష్టవంతుడై యుండెనేని తాను తలంచిన పన్ని కార్యములు సమకూడును అష్టైశ్వర్యములు పొందియుండును. పూర్వజన్మమందు చేసిన పాపమువల్ల దురదృష్టుడై యుండెనేని తాను తలంచిన అన్నియు భగ్నమగును. అష్టదరిద్ర దశ కలిగియుండును.

83 ఇందులో రెండు విధములు గలవు. అవి అనగా కొంత. కాలము అష్టైశ్వర్యములు పొంది మరి కొంత కాలము అష్ట దరిద్రము కలిగియుండును.

84 కొంత కాలము అష్టదరిద్రము కలిగి కొంత కాలము అష్టైశ్వర్యములు కలిగి యుండును.

85 పాపపుణ్యములు సమముగా చేసియుండిన నేని సుఖదుఃఖములు రెండున్ను సమముగా కలిసి వచ్చును.

86 చేసే పాప పుణ్యములు రెండున్ను తాను నడుచు నప్పుడు కూర్చున్నపుడు, పరుండినపుడు మరిశించి నపుడు నీడవలె కూడానే యుండును

4 వ ఇతిహాసము

87 ప్రారబ్ధకర్మ ప్రభావమును తప్పించుటకు ఎవరి శక్యముకాదు

88 రంజన జెడిపాండవులరి బంజనులై విరటుంగొల్వ పాలైరకటా సంజయవిధినేమందును కుంజరయూథంబుదోమకుత్తుక జొచ్చెన్

89 కర్మమెవ్వరికైన, కడకుద్రోయగ రాదుశివ్వగాజాను దెచ్చి తగనిచోట కంకుభొట్లను జేసెకటకటా దైవంబు యేమిచేయవచ్చు ఈశ్వరాజ్ఞ, అన్నట్లు

(1) ధర్మరాజు కంకు భొట్లు గానున్ను,

(2) అర్జునుడురథసారథిగానున్ను,

(3) భీముడు వంటలకిగా నున్ను,

(4) నకులుడు అశ్వశిక్షకుడుగానున్ను,

(5) సహదేవుడు పశువులుకాపరిగానున్ను,

(6) ద్రౌపది సైరంధ్రి గానున్ను వీరు ఒక సంవత్సర కాలము అజ్ఞాతవాసము గడుపలేదా ఈశ్వరాజ్ఞకు యేమిచేయగలము ద్వాపరయుగమునందు ఇట్టివారికే ప్రారబ్ధకర్మ తప్పలేదు గదా కలియుగమునందుండు వారివిషయమై జెప్పనేల.

పైని ఉదాహరించినవారు త్రేతాయుగమునందు చేసిన కర్మ ద్వాపరయుగమునందు వారు చేసిన యుద్ధములో ననుభవించిరి గాని విశేషమైకల్యాణంబునం జెందినారు.

5వ ఇతిహాసము

90 "ధనము విధిబలిమి దైవవశంబున [illegible] యున్న నైన, నడవిలోనిక లేని యుబలుండు వర్ధిల్లు రక్షితుండు మందిరమ్మున జచ్చు." అన్న వచనము చొప్పున పురుషుడు పుణ్యాత్ముడైన మొదల ఆర్జించిన ధనము విధివశ బడకేసినను మూలమందము. బాలుని అడవిలో పోషణ జరుగ పోయినను ఆయుష్మంతుడైన మొదల వర్ధిల్లును

91 ఆబాలుడు ధనధాన్యములనంతయు దూగుచున్నప్పటికి అల్పాయుష్మంతుడైయుండెనేని, మందిరములో నున్నను జచ్చును అయినలెనే పురుషుడు గొప్ప ప్రయత్నము చేత భాగ్యము కలుగు ననియు అట్టి ప్రయత్నము చేయనందున దరిద్రము కలుగుననియు తలచకూడదు. అట్లు తలంచుటయే పనికిమాలిన తనముగుచున్నది. ఆపురుషుని పూర్వజన్మ కర్మ సంస్కారము వలన సకలము లభించును. మరియన్ని నశించును, తాను కర్తనని చెప్పరాదు.

92 పురుషుడు సంపాదన కొరకై ప్రయత్నము చేయవలెను ప్రయత్నించిన పిమ్మట లభించినను లభించక పోయినను పూర్వసంచితకర్మమని తలంచి సంతోషించను కూడదు. నొచ్చుకొనను కూడదు. ఇట్లు కలిగిన సంపాదన లన్నియు నిత్యములుగావని అనిత్యములని తలంచవలెను. జనులకు కాలవశమున కీడు మేలుకలుగు చున్నవి గాని ఒకనివల్ల కలిగినదని చెప్పరాదు.

93 ఆగామి కర్మమనగా పూర్వపుణ్య దుఃఖముల ననుభవించుచు ఈజన్మమందు చేసిన పుణ్యపాపములు, ఫలితము ఈజన్మమందు లభించవు. మరుజన్మమునందు ప్రారబ్ధ సంచితకర్మము బట్టి లభించును.

94 పునర్జన్మములో అనేక జన్మములు కలవు. మానవులు [illegible]మృగములు, పక్షులు, పురుగులు, పరలోకములో [illegible] ఫలక

లోకములో నరకఫలము పొందిన యెగత వారివారి ప్రారబ్ధ సంచిత కర్మ ములను బట్టియెుదో ఒక జన్మము ఎత్తవలసివచ్చును ఆజన్మమందు కష్టదుఃఖ, సుఖములు ప్రాణు లనుభవించవలయును.

91వ కర్మానుభవము తప్పించుటకు ఎవరికిన్ని శక్యము కాదు, ఈ కలియుగము సంసారే జనన మరణముల బట్టిన్ని అందున ఈ ప్రాణు లనుభవించే దుఃఖ సుఖముల బట్టి బుద్ధి మంతులైనవారు పరిశీలించిచూచినయెడల వేదో దృష్టాంతములు వెదుకనేల ఈరెంటి వలనను పరలోకమునందు స్వర్గ నరకములు, పిమ్మట ఇహలో కమునందు కష్ట దుఃఖ, సుఖకములు, అనుభవించవలయును

(1) కాగల పనులెల్ల కానియ్యమనిన్ని,
(2) రాగలనిండెలెల్లరానియ్యమనిన్ని,
(3) పోగలకర్మములంతా పోనివ్వమనిన్ని,
(4) రానున్నది రాకమానదనిన్ని,
(5) పోనున్నదిపోకమానదనిన్ని,
(6) కానున్నది కాకమానదనిన్ని,
(7) కానిది కానేరదనిన్ని,
(8) అవవలసిన పనులు అవకమానవనిన్ని
(9) కాకన్ మానవు హానివృద్ధులు మహారణ్యంబులో దాగినన్ పోకన్ మానదు దేహ మేవిధమునన్ పోషించి రక్షించి నన్ అనునట్లుఅడవియందున్న నువచ్చెడుఆపదలు రాకమానవనిన్ని దే హమును నేవిధమును పోషించి రక్షించినను పోయేదేహముకాలము తటస్థించినతోడనే పోకమానదనిన్ని ఇవియున్ని యుపూర్వజన్మమందు చేసినప్రారబ్ధసంచితకర్మమువల్లలభించినవిఅని నిశ్చయించుకొనినిర్వికా రముగానుండి పెద్దలననుసరించి ఈగ్రంథములోనున్న సత్కార్యము లుచేయుచున్నయెడల భగవన్నరణ త్రికరణశుద్ధి గానునో భేద ము లేకస్మరించినయెడల మోక్షమార్గములభించును.

96 “జాతస్యహి ధ్రువో మృత్యుః” అన్న వచనము చొప్పున, పుట్టినప్పుడే జీవులను మృత్యువు కనిపెట్టుకొని యుండును “ఋణానుబంధ రూపేణ పశుపత్నిసుతాలయః” ఋణానుబంధము తీరినపోవనే ప్రేమానుబంధము తొలగిపోవు ఎవరెవరి ప్రకాల వారు పోవుదురు. ఇందుకై మతిమంతులు చింతించరు కర్మానుసారముగా దేహమునకు జననమరణములు సహజమైయుండును ప్రపంచమునందు జన్మించే జీవరాసులలో ప్రారబ్ధకర్మము లేనివారు లేరు.

97 క॥ “పుట్టినప్పుడె, మృత్యువు పొందియుండు,
చచ్చినప్పుడె జన్మంబు సంభవించు
దీనిమాన్పంగ బ్రహ్మాదిదేవతులకు
వశముగాకుండు దీనికై వగువనేల.

98 ప్రాణులు పుట్టగానే పుట్టినరోజు మొదలుకొని, ఒక రోజున కొక రోజు ఆయుర్ క్షీణము కలుగుటగుర్తు ఉంగక మానవులు శిశువు పుట్టగానే సంతోషింతురు.

99 కలియుగమునందున ప్రతివానికి—కష్ట—సుఖములు-- రెండున్ను— కలిమి—లేములు— రెండున్ను—కలవు— ఇవి వారి వారి ప్రారబ్ధ కర్మములను బట్టి లభించుచున్నవి.

100 గనుక—సుఖము—కలిమి—కలిగినపుడు సంతోషమున్ను కష్టము—లేమి—కలిగినపుడు--వ్యసనమున్ను పడకూడదు- వీటిని సమానముగా నెంచి ప్రవర్తించినవాడే ధన్యుడు.

101 జనన—మరణములు —రెండును, అందున కలిగిన, కష్ట దుఃఖములు— రెండున్ను ప్రాణులనుభవించ వలెను.

102 ఈ విషయమై చాలా ఇతిహాసములు కలవు గాని ఈ రెండు ఇతిహాసములను బట్టి ఆలోచించి చూచినట్లైతే ఈ విషయమై ఉన్న సంశయములు నశించి పోవును ఇందుకు సందియంబు లేదు.

ప్రారబ్ధకర్మ ఇతిహాసములు ముగిసెను.

మృత్యు దేవత ప్రభావము

సృష్టికర్తయొక్క చర్యలు.

6 వ ఇతిహాసము

1 శివశకరలీల ప్రాణుల సృజించు నెడన్ కమలాసనుండనై
2 యవనిసమస్త జంతు, నిహంబుల బ్రోవగ నచ్యుతుండనై
3 ప్రవిమలజీవ సంఘముల ప్రాణులజంపహరింప రుద్రుడై
4 యనల త్రిమూర్తులొక్కరగు నాద్యునసంతుని ప్రొక్కి వేడెదన్,,

ఈజగమునందు సకలచరాచరములను సృష్టించువ బ్రహ్మాదిన ట్టియు.

(2) ఆసృష్టించిన సకలచరాచరములను పోషించను విష్ణునైనట్టియు

(3) ఆపై పోషించుమన్న ప్రాణులను చంపుటకు రుద్రుడైనట్టియు ఇట్టి త్రిమూర్త్యాత్మక స్వరూపుండని ఋష్యులచే పరువహించి నభగవంతుం డొక్కడే యని గ్రంథమునందు మొదట ప్రపంచ సృష్టి క్రమము 12వ పత్రము 27వ పంక్తిలో చెప్పిన ప్రకారము జగమునకు నాధారభూతుండైన ఆయనకృపచే సృష్టించినమానవుల లోవిద్యాభ్యాసముపొందినఆర్యులచే అనగా సకలము తెలిసిన పెద్దలచే అనంతనామములు ఆసృష్టి కర్తకు కలిగెను శివాయవిష్ణురూపాయ శివరూపాయవిష్ణవే శివంశ్చ హృదయంవిష్ణుః, విష్ణుశ్చ హృదయంశివః అన్న వచనము నొప్పునహరి"హరు"లొక్కరేయని పఠింపవలెనుడి.

104 సకలచరా—చరములకు ఆధారమైన, (1) భూమి, (2) జలము (3) అగ్ని, (4) గాలి, (5) ఆకాశము, (6) సూర్యుడు, (7) చంద్రుడు, (8) ఆత్మయనెడిఅష్టమూర్తులైనట్టి—జనన మరణాది వికారములులేని—బ్రహ్మమే—(1) శివుడని, (2) సాంబశివుడని, (3). ఈశ్వరుడని, (4) మహేశ్వరుడని, (5)శివశంభుడని, (6) ఉమాపతియని, (7) రుద్రుడు (8) సదాశివుడని (9) పురహరుడని, (10). కమలాసనుండని, (1) విష్ణువని, (2) నారాయణుండని, (3) గోవిందుడని, (4) అచ్యుతుండని (5)శ్రీరామమూర్తి అని (6) కృష్ణుడని, దేవుండని,భగవంతుడని, భక్తవత్సలుండని ఇట్టి మొదలైనట్టి నామములుగల సృష్టికర్తకునమః నానమస్కారము

105 ఆదిని ప్రపంచము, నామరూపములేక, జలప్రళయముగా నుండెను, స్వయంభువుడైన సృష్టికర్త, ఆజలప్రళయమును సందంతట, స్వప్రకాశకుండై, భూమ్యాకాశములను సృజించెను. ఆసృష్టికర్త నిరాకారి గానున్న, నామరూపములేనివాడుగా నున్నాడు ఇట్లుండగా-ఆసృష్టికర్త "గుణరహితుడా-గుణరహితుడు కాడా"-అన్నశంకరాగా, "ఇట్టి ఎగరనివారు-స్వర్గమునకు ఎగురుదురా, అన్నట్లు మానవుల్కు ఇట్టి శంక తేవడము మహా అద్భుతముగానున్నది. ఈ విషయమై చక్రమువలె తిరుగుచూ గతించిన నాలుగు యుగములలోనున్న వారిలో, దేవతలు, ఋషులు, షట్ చక్రవర్తులు, త్రికాల జీవులు, వైకుంఠవాసులు సహా కనిపెట్టలేకపోయిరి. ఈ కీలుకనిపెట్టి నట్లైతే, దైవమని తలంచే వారు ఎవరు? గనుకనే ఆయన మహిమను చాలామట్టుకు కనుగొన నివ్వలేదు. మానవులగు వారము ఆ సృష్టికర్తను స్తుతించి "కడతేరే వారమేగాని ఆయన గుణరహితుడని, గుణము కలవాడో"

వర్ణించే అవసరము మనకు లేదు. అయిన మహిమ ఆయనకే తెలుసును. ఈ గ్రంథము నందున్న మొదటి ప్రకరణ ప్రపంచ సృష్టిక్రమమును చూచుడి ఈ విషయమును గురించి తన అల్పజ్ఞానము వలన తోచించినమొదల బోధపడును.

106 ఇట్లు సృజించిన భూతముల వలన భూభారమైనందున భూమాదేవి మొరలిడినందున ఆ మొరవిని బ్రహ్మ ఒకమృత్యుదేవతను సృజించి ఆమృత్యు దేవతతో ఇట్లనెను.

107 ఓ మృత్యువా! బలాబలములను తోచించక ప్రజలను సంహరించెడి నిమిత్తమై నీవు పుట్టితివి గనుక, పక్షపాతము లేనిదానవై, సకల జంతువులను సంహరింపుచుండుము.

108 ఆ మాటలను మృత్యుదేవతవిని, దుఃఖపడి కన్నులనుండి నీరు కార్చి, అట్లు దుఃఖించుచు నీకు పుట్టిన నేను క్రూరకర్మమగు ప్రజాసంహారమును చేయుదునా? చేయను గనుక పుణ్యకార్యములు చేయుటకు పంపినయెడల, చేయుదునని చెప్పగా, అప్పుడు బ్రహ్మదేవుడు, ఆ మృత్యుదేవత యొక్క కంటియందు కారెడు నీళ్లను దోసిలచేత పట్టుకొని యిట్లనెను లోకహితము కొరకు ఆ మృత్యుదేవతను అనేకవిధములుగా ప్రార్థించి అప్పుడు ఆ మృత్యుదేవత, గాలిచేత చలించెడి తీగవలె, గడగడవణకుచు, రెండుచేతులను జోడించుకొని నమస్కరించుచు బ్రహ్మదేవునితో నిట్లనెను.

119 ఓ దేవ, దేవ, బ్రహ్మదేవా! నీవలన నేను పుట్టితిని నీవు నాకుతండ్రి వగుదువు నీయంత మహాత్మునకు నేను పుట్టినదానవై, క్రూరకర్మమయిన ప్రజాసంహారమును చేసినపుడు వారి వారి బంధుజనులు దుఃఖించి అనేక విధములుగా నన్ను తిట్టుచుందురు. ఆ తిట్లను నేను వినజాలను. గనుక అధర్మమముగా ప్రజాసంహారమును చేయుటకు నేను భయపడుదును.

110 ఓ మహాత్మా! బ్రహ్మదేవా! సుఖించియుండెడి ప్రాణులను వాడలు విడిచిచంపుటకు నన్నునిర్మించెను ఈ పనిచేయుటకు నన్ను పంపితివి ప్రాణసంహారము చేయుట అధర్మమగును ఆ అధర్మభయముచేత నిన్ను ఆశ్రయించెదను. దుఃఖముచేత పీడింపబడుచున్నాను. నన్ను రక్షింపుము అని యిట్లు ప్రార్థించి నమస్కరించగా అప్పుడు బ్రహ్మదేవుడు యిట్లనియె.

111 ఓ మృత్యువా! ప్రజలను సంహరించుట అధర్మము గాదు. నా ఆజ్ఞప్రకారం నీవు ప్రజలను చంపినయడల నీకు అధిక పుణ్యము కలుగును. మరియు నీకు నిర్మలమయిన కీర్తియు గలుగగలదు. ఈ ప్రకారమునకు పుణ్యకీర్తులు గలుగునట్లుగా నేను, వరమిచ్చెదను. నేను, చేయదలచిన ప్రజాసంహారమునకు నీవు భయపడవలసిన పనిలేదు. భూమివలన పుట్టిన చెట్లు మొదలగునవి ఉద్భిజ్జము లనబడును, చమట నీటివల్ల పుట్టిన పేలు మొదలగునవి, స్వేదజము లనబడును, గ్రుడ్లవలన బుట్టెడి పక్షులు సర్పములు మొదలగు జంతువులు అండజము లనబడును, మావివలన పుట్టెడి మనుష్యులును, పశ్వాదులును, జరాయుజము లనబడును ఈ నాలుగు విధములయిన భూతకోటులను నీవు సంహరింపుచుండుము. అని యిట్లు బ్రహ్మదేవుడు చెప్పగా అపుడు మృత్యుదేవత యిట్లనియె.

112 ఓమహాత్మా! బ్రహ్మదేవా! నీ ఆజ్ఞను నాశిరస్సునయందుంచుకొని అవశ్యముగా ప్రజలను సంహరింపుచుండెదను ఒకవిన్నపము చేసికొనెదను చిత్తగింపుము లోభము, క్రోధము, ఈర్ష్యయు, అసూయయు, యీనాలుగు గుణములును జంతువుల శరీరములకు వికారమును కలిగించవలయును అని యిట్లు మృత్యుదేవత చెప్పుకొనగా అప్పుడు బ్రహ్మదేవుడు యిట్లనియె.

113 కంటియందు కారిన నీటిని నేను దోసిలతో పట్టివుంచితినిగదా, ఆకన్నీరు ఎన్ని బిందువులై యుండెనో, అన్ని బిందువులును, రోగములై జంతువులను బాధింపుచు చంపుచుండును మరియు, కామక్రోధములును, ఆవ్యాధులకు, సహాయములై జనులను బాధింపుచుండును, అట్టి కామక్రోధములచేతను వ్యాధులచేతను, జనులుచచ్చెదరు నీవు నిమిత్తమాత్రము కలిగి యుండుము. మరియు నీకు వరమిచ్చెద తీసుకొమ్మని, మరియు బ్రహ్మదేవు డిట్లనియె.

114 ఓ, మృత్యువా! నీవు మొగవాడవుగాను ఆడుదానివిగాను, నపుంసకుడవుగాను వుండుము నీవు మొగవానిని చంపినను, ఆడుదానిని చంపినను, నపుంసకుని చంపినను, ఆ పాపములు నీకు రానేరదు నీవు సకలజీవులయందును పక్షపాతము లేనిదానవై, ప్రాణములను తీయుచుండుము అట్లు ప్రాణములను నిష్పక్షపాతముగా తీయుచుంటివేని అధర్మస్వరూపమగుచు పాపాత్ములను వారి అధర్మమే, చంపుచుండును గనుక, నీవు భయపడక వెళ్ళి సకలభూతములను కాలపరిపక్వముచేత చంపుచు నిష్పక్షపాతముగా ప్రవర్తింపుచుండుము అని యిట్లు బ్రహ్మదేవుడు చెప్పగా ఆమాటలను మృత్యుదేవతవిని శాపముకలుగునని భయముచేతను పాపము కలుగదని బ్రహ్మదేవుడు చెప్పిన వాక్యము చేతను ప్రజాసంహారముచేయుటకు సమ్మతించి అప్పటినుంచి మృత్యుదేవత ప్రాణములను అపహరించుచుండె.

115 అంతట ఆ బ్రహ్మదేవుని వాక్యముల ప్రకారము లోభాదిగుణములను వ్యాధులను జంతువులయొక్క దేహములకు, వికార రూపములయిన, కీడును కలుగచేయుగా ఆ మృత్యుదేవత, జంతువుల ప్రాణములను తీసుకొనుచున్నది.

7వ ఇతిహాసము.

116 శాంతముగల గౌతమి అనెడి ఒక బ్రాహ్మణస్త్రీగలదు ఆ స్త్రీయొక్క కొమరుడు సర్పము కరచుటచేత కాలవశమువలన చచ్చె, అట్టి కొమరుని గురించి ఆగౌతమి దుఃఖించుచుండగా, అపుడు, ఒక కిరాతుడు కోపముచేత ఆ కఱచినపామును త్రాడులచేత కట్టుకొని వెచ్చి ఆ గౌతమియనెడి స్త్రీయొక్క బిడ్డ యీపామును కత్తిచేత రెండు తుండ్లుగా నరికెదను అని చెప్పగా ఆ గౌతమి యిట్లనియె.

117 ఓ కిరాతుడా! యీపామును చంపవద్దు దైవవశము వల్ల వచ్చిన కీడుకు అవివేకులు దుఃఖింతురుగాని వివేకులగువారు శాంతగుణములు గలిగి సంసారమందు మితప్రవర్తనగా ప్రవర్తించుచు కృతార్థులగుదురు, నీవు యీపామును చంపినయెడల నాకొమరుడు మరల బ్రతుకునా! బ్రతుకడు గనుక విడువుమని చెప్పగా కిరాతుడు యిట్లనెను.

118 ఓ తల్లిగౌతమీ. జనులకు బాధను కలిగించెడి జంతువులను చంపుటవలన, పాపము గలుగనేరదు, గనుక, చంపెదనని పామును చూడగా చంపవద్దని గౌతమిచెప్పె అపుడు కిరాతుడిట్లనియె.

119 ఓ తల్లిగౌతమీ! యీ పామును చంపి జనుల బాధను పోగొట్టెదను అని చెప్పగా.—

120 దయాబుద్ధిగల ఆగౌతమి, పామును చంపుటకు సమ్మతించక పోయె, అప్పుడా పాము కిరాతునితో నిట్లనియె.

121 ఓ కిరాతుడా! నేనేమి తప్పితమును చేయలేదు. మృత్యుదేవత ఆజ్ఞవలన, పిల్లవానిని కఱచితిని, గాని, నాకు నన్నునందు కామ క్రోధాదులు లేవు, ఆపిల్లవాడు కాలవశమున నైన చచ్చునని నీవు తెలిసియున్నావు, అని చెప్పగా ఆ కిరాతు డిట్లనియె.

122 ఓ సర్పమా! నీవు మృత్యుదేవతవలన ప్రేరేపింపబడి జనులను కఱచి చంపెదవు. గనుక నీవు మృత్యువునకు సహాయముగానున్నావు. గనుక నిన్ను చంపెదను. అని చెప్పి అపుడు పాముయిట్లనియె.

123 ఓ కిరాతుడా! నేను మృత్యువునకు సాధనముగా నుందును, నేను కఱచినను ఆయుస్సుగలవాడు చావడు ఆయుస్సు లేనివాడు నేను కఱవక పోయినను మఱియొక జంతువుచే నయినను చావగలడు. గనుక ఒకరిని చంపుటకు నాకు సాధ్యము గాదని పాముచెప్పగా, కిరాతుడిట్లనియె.

124 ఓ సర్పమా! మృత్యుదేవత పంపగా వచ్చి కఱచితిగాని, బాలుని నేను చంపిన దానను గానని చెప్పెదవు. నీవు చెప్పినది సరికాదు, గనుక, క్రూరజంతువగు నిన్ను చంపినమొదల నాకు పాపము కలుగదు నీవు మృత్యువునకు బుద్ధిగల సాధనములయి వున్నావు. గనుక, నిన్ను సకల విధములచేతను, చంపుదునేగాని, చంపక విడువనని చెప్పగా, సర్పమిట్లనియె.

125 ఓ కిరాతుడా! మృత్యువునకు మేము బుద్ధిగల సాధనములే యగుదుము, యజ్ఞమందు గల అగ్నిహోత్రమందు, హవిస్సులను ఋత్విజులు వేసి హోమము చేయుదురు, ఆ ఫలము, యజ్ఞకర్తకు వచ్చునే గాని ఋత్విజులకు రానేరదు. అటువలె

నే, మాకును చంపినదోషము రానేరదు, అని యిట్లు సర్పము కిరాతకునితో చెప్పుచుండగా, మృత్యుదేవత వచ్చి, అట్లువచ్చిన మృత్యుదేవత, పాముతో నిట్లనియె.

126 ఓ సర్పమా! యీ బాలుని చావుకారకునిన్ను నేను పంపినట్లు, యీ బాలుని చావుకారకే నన్ను కాలుడు పంపించె, గనుక, యీ బాలుని చావునకు, నీవును నేనును హేతువులముగాము, మరియు, సూర్య, చంద్ర, అగ్ని భూమి, ఆకాశ, జల, వాయువు, మొదలగు వస్తువులన్నియు, కాలుని ఆజ్ఞచేతలోనున్నవి యగును గనుక, సకలము, కాలుని అధీనమైయుండునని తెలిసికొనుము ఇట్లు కాలుని అధీనమునందు సర్వలోకములుండగా, అవివేకులగు వారు నన్ను నిందింపుచున్నారు. ఇట్లు నన్నే నిందించినవుడు నిన్ను నిందించుట యాశ్చర్యముగాదు, అని యిట్లు మృత్యుదేవత చెప్పగా సర్ప మిట్లనియె.

127 ఓ మృత్యుదేవతా! నీవలన గుణదోషము, లున్నవియని నేను చెప్పను, కాలుడు నన్ను పంపించినాడని చెప్పితివి, నామీదగలిగిన దోషమును నేను పోగొట్టుకొనుట ధర్మమే యగును గదా, అని చెప్పగా, అవుడు మృత్యువు యిట్లనియె.

128 ఓ సర్పమా! యిక్కడ కాలునియందు దోషము వున్నదనియు, లేదని చెప్పుటకు నాకు అవశ్యము లేదు. దోష విచారణచేయుటకు నేను తగను, అని యిట్లు మృత్యుదేవత చెప్పగా, పాము కిరాతుని మొగముచూచి ఆ కిరాతునితో నిట్లనియె.

129 ఓ కిరాతుడా! కాలుని అధీనమునందుండి, మేము ఆ కాలుడు చెప్పినట్లు ప్రవర్తింపుచున్నాము, మాకు పాపములు క

గద్య. ఇట్లు చెప్పినప్పుడు, అక్కడికి వాని వంశయముడును పోగొట్టుటకు కాలుడువచ్చి, ఆవచ్చినకాలుడు ఆకిరాతునితో నిట్లనియెను.

180 ఓ కిరాతుడా! మృత్యువుయు, నేనును, యీ బాలుని మృతికి కారణులము గాము, యీ బాలుడు పూర్వమునందు యేయే కర్మములను చేసియుండెనో ఆకర్మములవలన, యీ బాలుడు చచ్చెను. మరియు, ప్రతిజంతువునకును, కర్మము, జనన మరణములను, సుఖ, దుఃఖములను, కలిగించుచున్నది. తాను చేసిన కర్మమును, తాను తప్పించుకొనుటకు, అపరమేశ్వరుడగు, శివునికైనను సాధ్యముగాదు, అనియిట్లు కాలుడు చెప్పి, మరల యిట్లనియెను, మీరందరును. వాదమును వినుడు, సకల లోకములకును కర్మమే కారణముగాని మరియొకటి కారణము కాజాలదు, అని యిట్లు కాలుడు చెప్పగా ఆబ్రాహ్మణస్త్రీయగు గౌతమి, కిరాతకునితో యిట్లనియె.

181 ఓ కిరాతుడా ! నావంటి స్త్రీలు యిటువంటి పుత్రదుఃఖములను కలిగించెడి కర్మములను చేసికొన్నందున, యిటువంటి దుఃఖములు గలిగినవి. ఇట్లు మరణమును గలిగించెడి కర్మములను చేసినవారలు యిట్లు పుట్టి బాల్యమందే చచ్చుచుందురు, గనుక మీరు వాదించుట వలన, ప్రయోజనము లేదు, సకలజంతువులును కర్మమునకు సమానముగు ఫలములను బొందుచుందురు. ఇందుకు శోకదుఃఖములను విడువుము. శాంతమును ధరించుకొనుము అని యిట్లు గౌతమి చెప్పగా కిరాతుడు తెలిసి దెబ్బకొని పామును విడిపించె, అంతట మృత్యుదేవతయు, కాలుడును వెళ్లిరి.

132 స్త్రీ, పురుషుల చర్యలు.

స్త్రీలలోనున్ను, పురుషులలోనున్ను, నాలుగు తరగతుల వారుగా నున్నారు.

వారెవరనగా.

స్త్రీలలో	పురుషులలో
(1) పద్మిని	(1) ఉత్తముడు
(2) హస్తిని	(2) అబద్ధికుడు
(3) చిత్తిని	(3) జారుడు
(4) శంఖిని	(4) చోరుడు

133 పైన తెలుపబడిన స్త్రీ, పురుషులు, వారు వారు చేసే చర్యలు ఆగామి కర్మమనబడును. ఆగామి కర్మమనగా, పూర్వజన్మమందు చేసిన, పుణ్య-పాపముల-యొక్క, ఫలము-కష్ట-సుఖ-దుఃఖములు, ఈ జన్మమందు అనుభవించుచూ, అంత్యకాలము వరకు, చేయునట్టి, పుణ్య-పాపములు-ఆగామి సంచితముగానుండి, మఱుజన్మమందు లభించును. అప్పట్లో తన పుణ్యాతిశయముచేత, బ్రహ్మజ్ఞాని యయ్యెడి బ్రహ్మములో ఐక్యమైన యెడల, మఱు జన్మము లభించదు. లేదా-పూర్వజన్మమందు గొప్పదానము చేయగాని పుట్టినవారు అన్నపానము లేకను లేట్టో మంచి గొప్ప అదృష్టమంతులై జన్మించును (తనపుణ్యాతిశయము బాగుగా యుండకేని మరొక జన్మమందు జన్మించును.)

184 అశ్వమేధము [illegible] మంచిఫల మనుభవించుచు న్నవారు ఉదాహరించుట మంచిది సందేహము కాంకే అనునట్లు" పూర్వమందు చేసిన పుణ్య ఫలము ఇంత కల్పించినదని మనసున స్మృతికలదుకాని ఈ ఎన్నికైనయాత్ర గలదెవ్వరికైన పరోపకా రమ్ము, తన్ను గృహాదులేయుననే, తత్జ్ఞానము [illegible], పరోపకారార్థ మిదం శరీరం అనునట్లు" పరోపకారములు చేయుచు బ్రహ్మజ్ఞానము పొంది పరిపూర్ణుడైన మొదల బ్రహ్మముతో ఐక్యము గలుగునంతయుండుటలేదు. అట్లుకాని మొదల 5 మహాలోకములలో ఒక మహాలోకములో గల భోగభాగ్యములు లభించును.

ప్రారబ్ధకర్మ వల్ల

సేవాప్తి

సంభవించుట

185 ప్ర. ఒకడు చాలని పేద బ్రహ్మణుడైన, హీనంబు రసచేయు పని ఎక్కు, పశువులు కాచుట ఒక పేదు బ్రతుకుదా సహా కర్తృ పని చేయవచ్చు [illegible].

ఉ. పూర్వజన్మ ఫలము, ఎంత దెవ్వరికైన, మాన్పరాదు. కైవసమాయనేని, విద్య సలిపినను తర్వ శిక్షుడా తమ్ము, పని చేయ వచ్చు ఈశ్వరాజ్ఞ- ఉల్లంఘనములకే పూర్వ కర్మఫలమని కాదు గదా? మానవులకు తప్పవాకే తప్పదు. గనుక వారి వారి కర్మను పారము

కర్మవలన

పరాభవ-దారిద్ర్యములు

సంభవించుట

186 ఎట్టి శాస్త్రజ్ఞుడైనను, వేదాంతజ్ఞుడైనను, ఐశ్వర్యము [illegible] కలిగి ఉండలో పరిస్థితుల వలన కాలము తప్పించి

వలో చెనే అపూర్వకర్మ అనే కూటమి, ఎట్టి సత్కార్యమునైనను
చేసిన దుష్కార్యమునైనను, చేయుచున్నను. మాట మేలు గోలు
తను, మేలు గోరిన మాట వింటిందినందున ప్రయోజనము
లేదు. జరిగిపోయిన దానికి విచార పడినందున ఫలమేమి?

మృత్యువు సంభవించుట

137 క. కాలము వచ్చిన తఱిని, గోల్పడిపోవలె భాగ్యము
లావము తోడగ, కాలము దాటిన నేలం, పోలిపోవు పోలేసారి ఎట్టి
గుణవంతులకున్. అన్న శ్రుతి ప్రకారము

ఎట్టి గుణవంతునకైనను, కాలము తటస్థించిన తోడనే

(1) జీవహింస (2) అకస్మాత్తు (3) దేహబాధలు.
వీటిలో ఎట్టి దాని వలన దాన వలెను తీవ్రముగా అట్టి మృత్యువు
ను సంభవింప చేయును.

---

138 జీవహింసచేసి

(1) మాంసాదులు భక్షించుట.

(1) గరుడు-(జంతువు) పాముని చంపి భక్షించుచు
న్నాడు.
(2) మృగరాజు-(జంతువు) మృగములను చంపి భ
క్షించుచున్నది.
(3) పక్షి-(జంతువు) పక్షిని చంపి భక్షించుచు
న్నది.
(4) క్రూరులు (జంతువు) క్రూరములను చంపి భ
క్షించుచున్నది.

వీటిలో గొప్ప ఒకజాతి జంతువులను ఇంకొకజాతి జంతువు భక్షించి తృప్తిపొందుచున్నది

139 జీవహింస

(1) నరుడగువాడు-నరుని చంపుచున్నాడు.

(2) నరుడగువాడు-మృగమును చంపుచున్నాడు.

(3) నరుడగువాడు-పక్షిని చంపుచున్నాడు.

(4) నరుడగువాడు-పురుగును చంపుచున్నాడు.

(1) మృగము-నరుని-చంపుచున్నది.

(2) పక్షి-నరుని-చంపుచున్నది.

(3) పురుగు-నరుని-చంపుచున్నది.

వీటిలో గాన్ని ఒకజాతి జంతువు మరొక జంతువును చంపుచూనే ఉన్నది.

(1) నారియగు నది జీవరాసుల నన్నిటిని చంపుచున్నది.

(2) జీవరాసులన్నియు నారిని చంపుచున్నవి.

140 ఇట్లు చచ్చుచున్న వాటిలో, జీవహింస కాక, దేహ వ్యాధులవల్ల మరణములు కూడా కలుగుచున్నవి

141 ప్రపంచమునందు వ్యాపించిన-చరా-జీవరాసులలో రోజు 1 ట్కి- కోటాన కోట్లు చచ్చుచున్నవి. గణించుటకు అలవికాదు కోటానకోట్లు పుట్టుచున్నవి.

142 ప్రపంచమునందు వ్యాపించిన-అచరా-స్థావర జంగమముల లో రోజు 1 ట్కి- కోటాన కోట్లు నరక బడుచున్నవి. గణించుటకు అలవికాదు. కోటాన కోట్లు మొలచుచున్నవి.

143 పైని ఉదాహరించిన మరణించే వాటి విషయమై వాటి వాటి ప్రారబ్ధ కర్మానుసారముగ ఖర్తి కాలము తటస్థించి న తోడనే మృత్యుదేవత వలన మరణించుచున్నవి.

మృత్యుదేవత వాటియందు నిమిత్త మాత్రముగా

144 పైని ఉదాహరించిన-చరా-చర-ముల వల్లనే ప్రపంచము ప్రకాశింపబడుచున్నది.

145 ఏటాన్నిటికి అధారభూతుండైన
శ్రీమదఖిలాండ కోటి
బ్రహ్మాండ నాయకుండైన
పరమేశ్వరుడగు
నారాయణమూర్తి కర్తగా నున్నాడు.

146 మానవ జన్మమెత్తి ఇట్టి పరాత్పరుని జ్ఞానహీనత చేత మరచి పామరుడుగా యుండుటకంటె ఈ గ్రంథము ననుసరించి బ్రహ్మజ్ఞానము పొంది ఆ యనను స్మరించి స్వర్గలోకము చేరి సుఖము కుడుగుట ఉత్తమం పాఠకులారా, భగవంతుడొక్కడె సృష్టికర్త యని తలంచిన మానవులకు కేవలము పరమార్థము సిద్ధించును.

---

147 అనేక సంవత్సరముల నుంచి రాజాజ్ఞ ప్రకారం జీవహింస చేయుటకై నిర్ణయించిన కులస్థులలో తప్పక కులాచారము ప్రకారము జీవహింస చేయుచున్నారు యివ్వరు జీవ హింసచేయ కూడదని చెప్పుటకు అలవికాదు కనుక సర్వభూతములు పూర్వ జన్మమున తాము చేసుకొన్న కర్మమువలన నశించును కాబట్టి జంపి వేవారు నిమిత్తమాత్రులని పెద్దలు చెప్పుదురు. అది ఎట్లనగా దీపములో పతంగములనే ఎగిరే పురుగులు దోమలతో సమాన జీవులవంటివి దీపము యొక్క కాంతిని చూచి భ్రమసి అందుక

155 కావున మాంసము తిను మాంసభక్షణమే యధార్థమైనట్టి
భోగవంతుడు పెద్దలచే అందరికి తెలిసిన జంతువులను చంపుచున్నా
డు. అటువలెనే మాంసప్రియులు కూడా తినవలసిన జంతువులను
హింసచేసి యామాంసమును కొన్నవాని యమ్మినవాని కీనే చంపుట
పాపముగును.

156 మాంసమును భక్షించని వారు జీవహింస చేయుట
పాపముగును అయితే ప్రాణజంతువుల హింసించుట దోషము కా
నేరదు. యిందుకు ఒక దృష్టాంతము గలదు. అదియెట్లనగా.-

9 వ ఉల్లాసము.

157 భీష్ముడు ధర్మరాజునకు చెప్పుట, ఓ ధర్మరాజా! మను
ష్యులగువారు ఒకరిని చంప జాలరు. లోకమందు గల సకలకార్య
ములను ఈశ్వరుని ఆజ్ఞచేత జరుగుచున్నవి.

158 ఓ ధర్మరాజా! గొడ్డలి చేతబట్టకొని చెట్టును నరక
డు వాడు ఆచెట్టును నరికిన పాపము పొందునా! పొందడు. ఆగొడ్డలి
చేత చెట్టునరికెడు మనుష్యులు అందువలనైనది పాపములను బొందరు
అటువలెనే సమస్తకార్యములను చేయువాడు ఈశ్వరుడనెడి త
లంపు మనమున దృఢముగా నుండిన చాలును.

159 అట్టి జ్ఞానము మనమ్మున యుండిన్న మనుష్యుడు
ఎంత దుష్కార్యములైనను కర్మాధీనత వలన చేసిన యెడల అట్టి
పాపము వానికి రాజాలదు. గనుక వేదవేత్తలగు పెద్దలు వైదిక
ములగు సకల కర్మములను ఈశ్వరార్పణ బుద్ధిచే చేయుచుందురు.

160 ఓ ధర్మరాజా! మనము చేయు కర్మఫలమంతయు
ఈశ్వరునికే యగునుగాని మనది కానేరదు.

161 ఇట్లు ఈశ్వరార్పణ బుద్ధిచేత కర్మములను చేసిన యెడల అందుల కలిగెడు పుణ్యపాపఫలములు వానికి అంటజాలవు. మనుజునకు పుణ్యపాపములు అంటని యెడల ముక్తి కలుగుచున్నది.

162 ఈశ్వరార్పణచేయక తాను కర్తనని అభిమానించిన మనుష్యునకు పుణ్యపాపములు లభించుచున్నవి.

అహింసవిషయము

163 తను తనకు సాధ్యమయినంత వరకు జీవహింస చేయక తొలగి నడచినది మాత్రము ముఖ్యకర్తవ్యము అట్లు తొలగుటయే అహింసయని చెప్పబడును.

164 ఈశ్వరార్పణచేయక తాను వహించి తాను కర్తనని అభిమానించి దుష్కార్య హింసచేయుట మనుష్యునకు పాపపుణ్యములు లభించుచున్నవి.

165 తనకు తెలియకయే కర్మవచ్చి నాప్రారబ్ధకర్మమని చెప్పవచ్చును.

166 క॥ కరణత్రయంబు చేతను।
నరుడే కర్మంబు సేయ నయ్యీశునకు।
వానికర్పణమని పలుకుట।
నరుఁడది జ్ఞానమండ్రు నరసి మునీంద్రుల్।

తా॥ మనోవాక్కాయములచే నరుడే కర్మంబు చేసిన ఈశ్వరార్పణ చేయుటే నిర్మలమైన జ్ఞానమని పెద్దలు చెప్పుచున్నారు.

2 మత్స్యములను భక్షించుట

వివరము.

167 పారావార పరంపరముగా మత్స్యములను వలల
వలన పట్టుటకై గాలము మొనకెర పెట్టి వాడుగా వర్తించుచున్నారు.
వీరికుల వృత్తి జీవనములు పట్టుటకున్న ఓడలు, పడవలు, వాని
లు నడిపించి జీవనోపాయము జరిగించుకొనుటకై విధాయకముగా
నున్నది. వీరిది జీవహింస చేయకూడదని చెప్పుటకు అలవికాదు
అయితే గాలంబున మొన యందు గ్రుచ్చిన ఎఱకై తిన వాసనచే మాం
సంబునకై మొకమత్స్యము వచ్చి ఆగాలమును మ్రింగిన పిదప ఆగా
లము వేసినవాడు అదియానవము గాలమును మ్రింగిన సైగకని అదియానవము
ను గట్టుపైకి లాగివెయ్యగా అదియానము విలవిల తన్నుకొనుచు ప్రా
ణనొందనము పాపమగునని పెద్దలు చెప్పుదురు. ఇది జీవహింస
అని కూడా చెప్పుదురు. జీవహింస ఫలము గాలము వేసిన వాడు
అనుభవించవలెను.

168 సముద్ర తీరమునున్న కొందరు మానవులు మత్స్య
ములను భక్షించి జీవించుచున్నారు. గాని ఇతర భక్ష్య, భోజ్య,
అన్నము కాయకూరలు కందమూల పదార్థములు మొదలగు
సర్వరాలు భక్షించుట. ఒకవేళ యీ పదార్థములను బలవంతముగా
భక్షింపచేసిన పొడల రెండు మూడు రోజులలోగా చచ్చుదురు
వీరు నర్కులు కారు అనుకొనుచున్నారు. వీరు అడవి మనుష్యుల
వీరు కేటి అకులను నడుము చుట్టు కట్టుకొని మానమును కాపాడు
కొని ఎవరు, వీరు ద్రవ్యమును చేతులలో పట్టరు వీరికి ద్రవ్య అ
వసరము లేదు. వీరు చేప వల్ల పట్టి చేపలు పెద్దవిగానుండుట అనే
పలుకు కాల్చుకొని తిని ఎదరు. మనుష్యుల అన్న, తన్ను పూర్వు

కారము, తీపు, చేదు, వగరు, వగ్గరాలు వీరి కన్యాకు అంటకూ మధుపానము ఎట్టిదో వీరికి గోచరము లేదు.

169 కలియుగమునందు యిటువంటి వారిని కూడా ద్వైతవము స్పృశించి యున్నారు. అయితే మహిమను కనుగొనిన వారు ఎవ్వరు లేరు అట్టిమహాత్ములు ఎంతవెదకినా యూకవర్పురు.

3 బోధ అనగా కైపు

కైపువస్తువుల

విషయము.

170 సారాయి, కల్లు, నల్లమందు, గంజాయి, గుడాకు, చుట్టలు, బీడీలు సిగరెట్లు నశ్యం, భంగు, మునక్క, తాంబూలము మొదలైనటువంటివి నిషావస్తువులగును వీటియందు కాముము కలిగియున్నది. వీటిని నివృత్తిచేసినవాడే ధన్యుడు వీటిని భరించి భరించినవాడే ఘనుడు. భరించని వాన్ని ఈ మాటవదాపారింపవ ప్రకారం హీనుడగును.

171 ఇవి పానము చేసినందున మోక్షమార్గము కనుగొనలేడు. వీటివలన ద్రవ్య నష్టము, వయస్సు హీనత కలుగును.

172 వీటివల్ల అనేకులు ద్రవ్యము ప్రయోజనర్పుకొని విహీనులై, అష్టదరిద్ర దశనుపొంది యున్నారు.

173 అనేకులు ప్రాణహానులై మరణము చెందియున్నారు.

174 అనేకులు శిక్షలు వహించియున్నారు.

175 వీటిని విడనాడిన వారు అష్టైశ్వర్యము పొంది మోక్షమార్గమును కనుగొనగలరు మోక్షమార్గమును కనుగొనినవారే ధన్యులు

176 సన్యాసులు, భైరాగులు, మొదలైనటువంటి వారు గృహములను విడిచి ఈ యోగములో నిల్చుచున్నారు. గాని దాని వల్ల ముక్తి పొందనేరరు. వారు మార్గమునెరిగి భగవంతునియం టకీలను శివా సాక్ష్యముతో గాని వసించిన అందరు కారు.

177 పైన చెప్పిన వారలు సంసారమునందుటను, కొందరు సంసారములో నున్న వారు గృహయు ఈ యోగించి వర్తిల్లుచున్న వారు భగవద్భక్తిని చేయగలరా? ఆలోచించుడి.

178 సంసార సముద్రము.

స్త్రీలోనన్న, పురుషులోనన్న, ధనికులైన పెద్దవారిగా రాజకుమారులుగానన్న, ధనికులు చిన్నవారిగా పెద్దలుగానన్న, మనుష్యలోకములోనన్న, కుల మతములను వారి సరిసరిని తలపెట్టి నడచిన స్త్రీ, పురుషులను, దేవుడు కాపాడుచున్నాడు. అట్టి వారు, ఇహలోకమునందు కీర్తియు, పరలోకమునందు భోగభాగ్యములు, పొందగలరు.

మనుజుడు, లోకములోనున్న అన్ని వ్యాపారములను గ్రహించవచ్చును. సముద్రమును ఈదవచ్చునుగాని, "సంసారము ఈదరాదు, అందుచేతనే శ్రీరామ నామమే" అన్న వచనము చెప్పిన, మహా మహా గొప్ప ఋషులు సహా "సంసారబంధములు ఈదలేక" భగవంతుని సేవించుచుండిరని పూర్వపు ఆర్యులు చెప్పుచున్నారు.

అట్టి సంసారమునందు కొంత చిత్తమై చిత్త ప్రమాణముగా సంచరించుచు తనను సృష్టించిన భగవంతుని కొనియాడుచున్న వాడే ధన్యుడు.

179 ఆయుష్షు, చచ్చి[illegible] విషయమై

ఉ॥ మద్రిక ఏరికెళ్లి; బహుమాత్రము చోద్యము కేహి ఫుట్టుచుగా, చచ్చునుండ జూచెదరు, చావక మానరు వారి భంగి నీతచ్చినవారి కేడ్చెదరు, చావున గొల్లకదాగవచ్చునే, యువ్వుల ముట్టి నచ్చునికి, నేడు నైజము ప్రాణకోటికా, అన్నప్రకారం ఇట్టి భర్త, భార్యలు, పుత్ర, మిత్ర, బాంధువర్గములలో చచ్చినవారి విషయమై, ఇకను చావబోయ్యే వారు రోగములు గొట్టుకొనుచు తలకిం ద్రుకలు విడబోయుకాని అకీయుగవిరానపతి అనేక విధములుగా ప్రలాపించుచు ఏడ్చుదురు. కొందరు అంత రంగమునసే దుఃఖించుచు మనస్సు «జాతస్య మరణం ధృవం అనునట్లు» పుట్టినది చావక తప్పదు మనము చూచుచున్నాము కదా? చావున గొల్లకదాగదమునకు వీలు లేదు. ఎచ్చటనుండి వచ్చితిమో అచ్చటకు ఆయుష్కాలము ముగిసిన తోడనే వెళ్లుటకు విధాయకము. అట్లుండగా ఏడ్చుట వల్లను దుఃఖించుట వల్లను ప్రయోజనము మెంతయు లేదు. ఒకవేళ వంచనగా చేసే వారును చనిపోయినారు అనిన్నీ లెస్స చనిపోయెదమని ఏడ్చుదురేమో ఇందుకు ఇతిహాసములు కలవు.

10 వ ఇతిహాసము

180 క॥ [illegible] దానిని, [illegible]
గమువిన్నలమై [illegible]
[illegible]

181 క॥ ఎక్కడ న్యాయము ప్రాణుల [illegible] ప్రేమ
ము న్యాయవంతుండెవ్వడు విధమెవ్వడు వాడెవ్విధమున [illegible]

జెసుచు పీలారితుడై, అన్న శ్రుతి చొప్పున, పైని చింతించే మానవుల విషయమై వారిని సృష్టించిన సృష్టికర్త అనుతుండై వారి వారి ప్రారబ్ధ కర్మాను సారమును బట్టి గర్భములోనున్న శిశువును ఎటువలె పోషించెనో అటువలెనే వారిని సంరక్షణ చేయును. ద్వందము, కలుగినవారై యుండగా వారు చింతించ నవసరము లేదు.

11 వ ఇతిహాసము.

182 గీ॥ ధనము నీడ్చబడిన దైవ వశంబున నందు బోవ్రమూలమన్నదైన, నడవి చేయలేని యాచకులందు దక్షులు, రక్షితుండు వంశిరమునజచ్చు, అన్న శ్రుతిని బట్టి. పురుషుడు పుణ్యాత్ముడైన యెడల ఆర్జించిన ధనము నీడ్చని బడవేసినను మూలమందును. అడవిలో శాలునకు పోవగా జరగక పోయినను అయిష్మంతుడైన తొడల వర్ధిల్లును, అపాలుడు ధన ధాన్యమువందు దులదూగుచు యున్నప్పటికి అల్పాయుష్మంతుడై యుండనేని మందిరములో నున్నను జచ్చును, గనుక వ్యసనము పొందినందున లాభము లేదు.

183 నరుడు పుట్టినపుడు సంతోషించడమున్ను చనిపోయినపుడు దుఃఖించడము ప్రయోజనము లేదు. రెండున్ను సమముగానే ఎంచవలెను.

184 మానవులకు వారి వారి కర్మాను సారమును బట్టి ఇహ లయుర్దాయ గానవాలె, అన్న వార్యోక్తిని బట్టి పూర్ణాయుషు 100 లో ఆయుర్దాయము కావడమున్ను సుఖమున్ను, కష్టమున్ను, సంతోషమున్ను, దుఃఖమున్ను, కలిమి లేములున్ను, జనన మరణములున్ను, స్వర్గ నరకములు, ఇవి యన్నియు కలుగుచున్నవి. గనుక ప్రాణులనే భావించవలెను.

185 పశల జంతువులును కర్మమునకు సమానముగు ఫలము లను పొందుచుందురు. గనుకనే, మానవులు శాంతిగనుము [illegible] వనన్న భగవద్భక్తి వలననన్న ముక్తి పొందవలెను ఈ రెం డింటి లేకున్న తొడలు ముక్తి పొందరు

స్త్రీ

తలిదండ్రులకును భర్తకును

చేయవలసిన శుశ్రూషలు,

186 వ తల్లి గర్భమునందు 59-67 వ పత్రములో వర్ణించిన ప్రకారము నరక కుక్షిలో ప్రవేశించి స్త్రీగా జన్మించి తల్లిపాలు త్రాగి, పెరిగి, బాల్య అవస్థనుంచి కదలి యౌవన దశ పొందిన తన తలిదండ్రులకు శుశ్రూషలు చేయుచు; అన్నదమ్ములు అక్క చెల్లెళ్లు, ఇంకా ఉండబడ్డ బంధువులు మొదలైన వారితోనున్న (పాటశాలకు వెళ్లుచు) పాటశాలలోనున్న ఉపాధ్యాయునితోనున్న, బాలికలతోనున్న కలహించక వారికి అనుకూలముగా ప్రవర్తించుచుండుట స్త్రీకి విధాయకమై యున్నది. ఇట్లు ప్రవర్తించిన తొడల మంచిసుగుణముగల బాలికయని పేరువహించును.

వివాహమైన పిమ్మట

187 తన భర్తకు ఈ దిగువ ఉదాహరించిన ప్రకారము నాలుగు శుశ్రూషలు చేయుచు భర్తయొక్క అనుమతి ప్రకారం నడుచుకొంటూ ఉండవలయును.

188 వ. పూరవము గాయి ఎండబడి, మాబలి వచ్చిన ప్రాణ

వ ధుసి, [illegible] పాటకమాటల [illegible]

భిక్షమూ, యాచకము బెట్టి పిమ్మట, పతుల్యాచేత
విశేష శయ్యపై యాగ్రహాని చిత్తమునకు శాంత
పించుట ధర్మ మంటిరి.౮

అన్న వచనము విన్నవ, భర్తదూరము నుంచిగాని, యాచకుని
అలసి వచ్చియున్న ప్రాణాన్ని ద్వారకవాలము వరకు ఎదు
ర్కొని భిక్షమూ అనగా.—

(1) భిక్ష శుశ్రూష — చెంబుతో జలమునిచ్చి.

(2) స్నాన శుశ్రూష — స్నానము చేయునప్పుడు కావలసిన శు శ్రూషలు చేసి.

(3) ఆహార శుశ్రూష — అన్న పానీయంబులు వడ్డించి ఆయన భుజించు వరకు భక్తి శ్రద్ధలతో నిలవబడి యాహార శుశ్రూషలు చేయుచు ఆయన అన్నపానాదులు భుజించిన తరుణమే

(4) శయ్యా శుశ్రూష — శయ్యపై పరుండునప్పుడు ఆయనకు తగిన శుశ్రూషలు చేసి శయ్యపై భర్త్రుయొక్క పిమ్మట విశ్రమము కొనవలెను, అందుకు తగిన శుశ్రూషలు చేయుచు యాచక ప్రత్యేకము పైని వివరించిన నాలుగు శుశ్రూషలు వలన వినయము తో చిత్తము శాంతి చేయుట స్త్రీలకు ధర్మములైయున్నది. గనుక ఇట్లు చేయుట వలన అతిథి, అభ్యాగతులకు కీర్తియు పరలోకమునందు, భోగభాగ్యములు కలుగుటకు సందేహము లేదు.

189 భర్తనే తనకు దైవముగా భావించుకొనవలయును.

మున్నవి. భక్తిపూజ పురస్కారములు చేసినంతల ఆయా కాలము లయందు చేసే పూజలకు తగిన ఫలితములు త్రికరణ శుద్ధిగా భక్తి శ్రద్ధలతో చేసిన కర్మమునకు పరలోకమునందు ముక్తి పొందగలరు. కాని భక్తిలేని పూజా లెంగును ఫలితమీయగావని అనుమాన్లు గాక భక్తి శ్రద్ధలతో తామున్న పూజ పురస్కారములు చేయవచ్చును.-

మరియొక్క కాని "హాసియల్లు పగటికి లేగా అనువారు అనుకొన్న" స్త్రీలు ప్రాతఃకాలము నందు స్నానముచున్న వంట పాత్రలు మొదలైనటువంటి వాటిని ముట్టుకొని పిమ్మట స్నానము చేసికొని మడిచీర స్త్రీము కట్టుకొని మడిచాటి మును బట్ట కుంకుమ గొట్టు రాలై వంటపనులు పూనుకొనవలెను స్త్రీకి విధాయకమైయున్నది. ఇట్టి ఆచారము అభ్యసించినవారిని మంచి నడిగల వారనబడుదురు. వారియింట లక్ష్మీతాండవ మాడుచుండును: ఇట్టి ఆచారమును నభ్యసించని వారిని అనాచారులనబడుదురు, వారియింట దుర్గతాండవ మాడుచుండును.

190 వని గలుకు భార్యకు పాతివ్రత్యము ప్రధానమగును. తన పెనిమిటిని పూజించుట ముక్తిమార్గము ఇందుకు ఇతిహాసములు గలవు. అవి ఈ దిగువ నుదాహరించబడియున్నవి.

12 వ ఇతిహాసము.

191 స్త్రీకి తన భర్తయే ప్రభువగును, గతియగును, అతడే దైవముగా తలంచును, అగుని ఇట్టి ప్రకారము నడుచు కొనవలయును. అట్టి భర్తకంటె దైవము మరి ఒకటి ఇల్లింది తెలిసను కలుగు

దలేదు. గనుక సౌభాగ్యత గలదాననేని స్త్రీయనునది తనభర్తకు భక్తురాలై యుండవలెను. అట్టి స్త్రీకి సకల శుభములును కలుగ గలవు,

భర్తనడువడిక

192. చ. నడువడి కొరగాకున్నను, బధిరుఁడైన, కురూపి యైన,
పామరుఁడైనం జడుఁడైన, రోగియైనను, విడుచుట మర్యా
దగాదు విభునిం సతికిఁ అన్న వచనము చొప్పున

193 టీ॥ భర్తయొక్క నడువడి, కొరగాక పోయినను. బధిరుఁడైనను, కురూపిగానున్నను, పామరుఁడుగానున్నను, జడుఁడైనను, రోగియైనను, తనభర్తకు పైనవివరించిన నాలుగు శుశ్రూషలు చేయక విడనాడిన మొదల పాతి వ్రత్యముకు భంగము కలిగి, ఇహలోకమునం దపకీర్తియును, పరలోకమున యమదండనయును కలుగుటకు సందేహ మ్మియు లేదు.

194 ఆ॥ ప్రాణనాథ తనదు పతిని గొల్చుటకంటె,
వేరు పనులుగలవె చారు మతికి,
గాన నీదు సేవ గావించుటే కాని,
యొండు కోర్కె లేదఖండమూర్తీ.

195 తా॥ సర్వ పరిపూర్ణ పర బ్రహ్మ స్వరూపుండైన ఓ ప్రాణనా
థా జ్ఞానముగల స్త్రీకి తన మగనికి శుశ్రూషలు చేయు
చు నుండుట కంటె వేరైన పనులు లేవు గనుక నీకు
శుశ్రూషలు చేయవలయునని కోరిక తప్ప మఱియొక
కోరిక లేదు అని పార్వతీ దేవి పలికె నని తాత్పర్యము

196 ఓ ప్రాణనాథా! పరమేశ్వరా! స్వామి! స్త్రీయైనది తన స్వగృహమును కనిపెట్టుకొని, సర్వదా గృహమందే యుండి, భర్తకు కావలసిన, మంచి రుచిగల పదార్థములను చేయుచు భర్తకు తృప్తి గలిగించుచు తనతో భర్త రమింపదలచి నపుడు తన హృదయమును భర్తకు నిచ్చుచుండవలయును. మఱియు భర్త చెప్పిన పనులయందు మాఱు మాటలను చెప్పక ధర్మార్థములను కలుగజేసెడి కార్యములను చేయుచు భర్తయొక్క మనస్సును నొప్పింపక అతని అనుమతి ప్రకారము ప్రవర్తింపుచుండవలయును, అట్లు ప్రవర్తించెడి స్త్రీ దైవ స్వరూపమగును. అట్టి స్త్రీని సకల జనులును నమస్కరింపుచున్నారు. మఱియు భర్త తన చేతికి దాచుటకై యిచ్చిన పదార్థములను దాచిపెట్టి మరల భర్త తెమ్మని చెప్పినప్పుడు సమ్మతముచేత ఆపదార్థములను తెచ్చి భర్తకు యిచ్చుచుండవలయును. మఱియు భర్త తనకు నేపదార్థ మిచ్చినను అది తీసికొని సంతోషించవలయును. లేని పదార్థములను తెచ్చి యిమ్మని భర్తను తొందర పెట్టరాదు. మఱియు నేకాంత స్థలమందు ఒక పీటయందు గాడుకతో నైనను కూర్చుండకూడదు. అట్లు కూర్చుండిన మొదల తప్పకనింద రాగలదు మఱియు తన భర్త ధనవంతుడనియు ధనహీనుడనియు, రూపవంతుడనియు, అరూపియనియు, వివేకియనియు, మూర్ఖుడనియు, రోగవంతుడనియు, అరోగియనియు యెంచక యెటువంటి దుర్గుణము గలవాడైనను, అట్టి భర్తను పూజింపుచు భక్తిపూర్వకముగా ప్రవర్తింపుచుండవలయును. సర్వదా తనభర్తకు మేలు కలిగింపగోరి ప్రవర్తింపు చుండవలయును. అని పార్వతి చెప్పెను.

197 ఈ ఇతిహాసములను బట్టి స్త్రీలు పతివ్రత ధర్మమార్గముగా ప్రవర్తించిన యెడల ఇహలోకమునందు కీర్తియు పరలోకమునందు భోగభాగ్యములు పొందగలరు.

13 వ ఇతిహాసము

198 ఓ ధర్మరాజా ? లోకమునందు అనేకులగు స్త్రీలు సౌభాగ్యవతులైయున్నారు. అట్టి పతివ్రతా స్త్రీలవలన, భూమియు అపాయము లేక సుఖవంతమైయుండును, మరియు పతివ్రతయగు స్త్రీకంటె, దైవము మరియొకటి లేదు. అనగా పతివ్రతయగు స్త్రీయందు దైవము నివసించియుండు నని తెలిసికొనుము మంచి గుణవంతురాలగు భార్యవలన, ధర్మార్థకామములనెడి పురుషార్థములు గలుగుచున్నవి. అని భీష్ముడు ధర్మరాజునకు చెప్పె[illegible]

199 పద్యం॥ కలశాల ముక్కెరగతిగా పూసలలో దారంబు మా
ట్కి పతిమదిలోనం, మెలగెడు పురుషుడు కలుగుట,
లో విన్నము నోము ఫలము, లోయజ న్నేతి. అ
న్న వచనము చొప్పున..

200 గాం కలశాలమువ్వ ముక్కెరరీతిగా, పూసలలో దారముగుచ్చినట్లునటె, పతిముక్కు మదిలో మెలగి తిరుగు పురుషుడు కలుగుట, లోవిన్నములో చేసిన నోము ఫలమని యెంచుకొనవలెను.

201 [illegible] భోగభాగ్యము, రోగిగాయున్న, భర్త [illegible] పూర్వజన్మ ఫలమని యెంచుకొన[illegible] [illegible]

పాయుట అధర్మమగును. [illegible] మందైనను తెలిసి చెప్పుగా
అట్టి భర్తను శుశ్రూషలు చేయుచున్న యింతుల ముక్తిమార్గము నొం
ది మోక్షము లభించును.

202 పూర్వ పాపకర్మములను బట్టి మధ్యకాలములో సంభ
వించిన పైని ఉదహరించిన రోగముల పురుషునకు అట్టి పతివ్రత స్త్రీ
భార్యగా సంభవించియుండెననిన యిది తాను చేసిన పూర్వసంచిత
కర్మఫలమని యెంచుకొని సంతోషించుచు ఆ భగవంతుని స్మరణ
చేయుచు ముక్తిమార్గమును కనుగొన వలయును.

203 వీరువురు కలసియుండి గృహకృత్యములు నడిపి
కొంటూ ఆ భగవంతుని గొల్లప్పను స్మరించిన యెడల మోక్షము
లభించుటకు సందేహమేమియు లేదు.

204 స్త్రీ, పురుషులు వివాహమయ్యే కాలమందు క్షేమము
గానే యుందురు. వీరి వివాహ కాలమందు అరుంధతి సాక్షిగా మాంగ
ల్యమును కట్టుచున్నారు. అట్టి కట్టిన పురుషునకు మధ్యకాలము
లో వ్యాధిసంభవించి స్త్రీ క్షేమముగా యుండినను, లేక స్త్రీకి వ్యా
ధి సంభవించి పురుషుడు క్షేమముగా యుండినను వీరువురు వేరొక
రిని వివాహముట ధర్మముకాదు. వివాహించిన యెడల అఘోరమైన
పాపము సంభవించును. ఇట్లు అనేకులు వివాహి యున్నారు.
అనేకులువివాహముకను యున్నారు. పురుషులను వారు [illegible] వివాహ
ము చేసుకొని ప్రథమ స్త్రీని వివాహి పోషించుచున్నారు. ఆ
పురుషులు ధర్మాత్ములగుదురు. [illegible] చెల్లా
ప్రథమ స్త్రీని [illegible]చున్నారు. ఇట్టి వారు పాపాత్ములగుదురు
[illegible].

పద్మిని స్త్రీ

పతిని పొగడుట.

205 (1) పద్మిని స్త్రీ-పతిసందర్శనము చేయని యీ పాపపు కన్ను లేందుకనిన్ని, పతిని వినుతింపని యీ పాపపు నోరెందుకనిన్ని, పతి వచనములు వినని యీ పాపపు చెవు లెందు కనిన్ని, పతిపదము లొత్తని యీ పాపపు చేతు లెందుకనిన్ని, పతిని నమస్కరించని యీ పాపపు శిరము లెందుకనిన్ని, పతిసేవకు వుపయోగించని యీ పాపపు దేహ మెందుకనిన్ని, యోచించుచు యీపనులు నెరవేర్చుటపద్మిని స్త్రీ లక్షణమగును.

206 (2) హస్తిని-స్త్రీ సంసారమును సాధారణముగా జరుపుకొనుచుండును. హస్తిని స్త్రీలక్షణమగును.

207 (3) చిత్తిని-స్త్రీ వ్యభిచారము చేయును చిత్తిని స్త్రీ లక్షణమగును (పాపాత్మురాలు) .

208 (4) శంఖిని-స్త్రీ తలిదండ్రులను భర్తను నిర్లక్ష్యముగా చూచుచుండును. గృహకృత్యములో వస్తువులను స్వల్పముగా అమ్మి సొమ్ము చేసుకుని దాచుకొనుచుండును. అత్త మామలు చెప్పినను వారిని గద్దించుచు గృహకృత్యములో యిష్టమైన పనులు చేయుచుండును. కోపమువచ్చినప్పుడు యితర జంతువుల మీదచూపి తిట్టుచుండును. బిడ్డలను కొట్టుచుండును. యిట్టి విషయములో భర్త కొంచము తిట్టినను కొట్టినను, పెద్దరోధనపెట్టి ఎక్కి ఎక్కి యేడ్చును. పతిమాట అత్తమామల మాటలు వినక యింటింట తిరిగినప్పుడు తనయింటి సంసారము సంతయు వెల్లడిచేయు

మే. భర్తయుంటున్నప్పుడు ఆగ్రహముగా మాటలాడుచు అతను యిల్లు వెడలినతోడనే సంతోషముగా మాటలాడి వారిం ఛించును ఎల్లప్పుడు ఇంటి వారితోను ఇతరులతోను కలహములను కలిగించుచుండును. యిట్టి స్త్రీవలన ప్రాణహాని కలుగునని అర్థాలు చెప్పియున్నారు ॥సా॥ ॥ స్త్రీయొకవాదులాడకు 'అన్నవచనము చొప్పున' స్త్రీతో వాదాడిన నవ్వార్గములో ॥ తెచ్చిన భర్తనే భర్త అట్లు భర్తమాట వినని పురుషుడు అట్టి స్త్రీని విడనాడడము ఉత్తమమగును. అట్టి స్త్రీని కూడా హత్యగాని, ప్రాణహత్య గాని, చేసిన యెడల యిహలోకమునందు శిక్షయు పరలోకమునందు యమదండనయు కలుగును. అట్టి స్త్రీని శిక్షించుటకు భగవంతుడున్నాడని తలంచవలెను. అట్టి స్త్రీని కంటకి అపబుద్ధి. పాపాత్మురాలు. సాధారణముగా స్త్రీలు అల్పబుద్ధిగల వారగుదురు. పాప విశేషమువల్లనే స్త్రీలుగా బుట్టుదురు స్త్రీజన్మము కంటెను నీచమైనది యేదియు లేదు. గనుక ఈ జన్మమందే తన పాతివ్రత్యమును నిలుపుకొని, గృహస్థాశ్రమ ధర్మముల క్రమముగా నడుచుచు కేవల జ్ఞానరూపము పొందుటే పాతివ్రత లక్షణములను ను. యిట్టి పతివ్రత శిరోమణులు అనేకులున్నారు

209 మంచిగుణములు.

(1) ఉత్తములు. పురుషులు, స్త్రీలు, శాంతస్వభావము గల వారగుదురు.

210 చెడుగుణములు

(2) అబద్ధములు—పురుషులు గాని, స్త్రీలు గాని, మనఃపూర్వకముగా "అనేక మోసకేడు" అన్న [illegible]

దొప్పున ఆకయుండి భూతములో జక్క- నిలిచి వివహాకి అధర్మము చెప్పుటయు,

(3) దానవులు “కామాతురాణాం నభయం న లజ్జా” అన్న వాక్యార్థమునుబట్టి భయము లజ్జ మొదలగునవి విడిచి పరస్త్రీని పురుషుడు ఆకర్షించుటయు, పరపురుషుని స్త్రీ ఆకర్షించుటయు,

(4) చోరులు—పురుషుడు గాని స్త్రీగాని ఆత్మచౌర్యము చేయుటయు ఇచ్ఛాపూర్వకముగా ద్రవ్యము అపహరించుటయు “అహింసా పరమో ధర్మః” అన్న శ్రుతిని వినక జీవహత్య చేయుటయు జీవులు ఇహలోకమునందు శిక్షకున్ను పరలోకమునందు యమదండనకు పాత్రులై యుందురు ఈవిషయము లో ఉత్తరార్థ ప్రకారం జరిగినదని చెప్పబడినది,

211 శ్లో॥ ఒకవరికి జగము మునుకుదు, గుర్రాన స్త్రీలు కూడిన మొదలు సముద్రము, ముఖ్యముగా ముగ్గురు కూడిన మొదలు పట్టెపగులు మక్కలు ప్రాలుగ,

212 తాత్పర్యం-ఒకవరికి జగము మునుకునని అర్థము గుర్రాన స్త్రీలుకూడిన మొదల సముద్రము ఒణుకునని అర్థమగును. ముఖ్యముగా ముగ్గురు కూడిన మొదల పట్టె పగిలి మక్కలు ప్రాలునని అర్థమగును.

213 కులాంతర పనులు చేసి కులమునకు తలవంపు తెచ్చు స్త్రీ చాండాలి అనబడును.

214 స్త్రీ, పురుషులతో గాని అన్యులతో గాని పరయోషిత సంబంధమైన మాటలున్ను, నవ్వు కూడదు. అట్టి విషయములో ఆమెకు ఆసక్తి కలుగును. చెడిపోవును. అవి విసర్జించెను గాన్న స్త్రీ పతివ్రతాలనబడును.

215 శ్లో॥ నపితా నాత్మజో నాత్మా, నమాతా నసఖీజనః
ఇహ ప్రేత్యచ నారీణాం పతిరేకో గతిస్సదా,

216 తా॥ తండ్రి, తల్లి, బిడ్డలు బంధువులు వీరెవరు భర్త్రా
గా నాథుడు గనుక భర్తను సేవించి మోక్షపదవి
పొందవలెను. ఇదియే స్త్రీకి ముఖ్యసాధనము.

217 శ్లో॥ నాతంత్రీ వాద్యతే వీణా, నాచక్రో యాతి వై రథః,
నాపతిః సుఖమాప్నోతి, నారీ బంధుశతైరపి,

218 తా॥ తీగెలేని వీణకు వాద్యములు కలుగునా, చక్రము
లు లేని బండికి నడక కలుగునా? నూరుబాంధవులు
పుత్రులున్నను స్త్రీకి పతిలేనిచో సుఖము కలుగు
నా? కలుగదు గనుక స్త్రీకి పతియే ముఖ్యాధారము

219 శ్లో॥ దరిద్రో వ్యసనీ వృద్ధో, వ్యాధితో వికలస్తథా
పతితః కృపణో వాపి, స్త్రీణాం భర్తా పరాగతిః

220 తా॥ వృద్ధాప్యములో దరిద్రము వ్యసనము కలిగియుండు
వ్యాధిగ్రస్తుడు వ్యాధితోడ వగకు వ్యసనము వికల్పము
లోనుండును.

కృతిలో పమానమైనట్టి నదవానిలో పడ్డటువంటి పాపా
త్ముడు నరకకూపములో పడియుండును.
స్త్రీ, భర్తయొక్క సేవలోనే యుండవలయును.

221 శ్లో॥ పితా రక్షతే బాల్యే, భర్తా రక్షతే యౌవనే,
రక్షంతి వార్ధకే పుత్రా, నస్త్రీ స్వాతంత్ర్యమర్హతి,

222 తా॥ బాల్యమందు తండ్రి తల్లి సంరక్షణలోనుండును.
యౌవనమందు స్త్రీ భర్త సంరక్షణలోనుండును.
వార్ధక్యములో పుత్రుని సంరక్షణలోనుండును.

ఆయుష్యమునకు స్వాతంత్ర్యము చంపడము గాని ఇతర స్వాతంత్ర్యములు లేవు.

223 శ్లో॥ గంధైర్మాల్యైస్తథాధూపైః కేఽపి దైర్ద్యూషనైవహి
నానాభోగైశ్చయుక్తాస్సా విధవా కింకరిష్యతి॥

224 తా॥ భర్తవలన స్త్రీలకు పసుపు కుంకుమ, భూషణ, ద్రవ్య అలంకారములు, సుగంధ వాసన, శయ్యా సుఖములు కలుగుచున్నవి. విధవకు వీటివల్ల ప్రయోజనము ఏమి? తన పూర్వజన్మకృత కర్మ సంస్కారమును బట్టి విధవరాలగుట విధాయకమే? పురుషుడుండగా అపురుషుని విడనాడి విధవరాలగుట కూడదు. పాపాత్మురాలగును. ఇందుకు ఒక ఇతిహాసము కలదు.

225 విధవబాల్య స్త్రీలు పునర్వివాహము చేసుకున్న మొదల పైన ఉదాహరించిన అలంకారములన్నియు కలుగుచున్నవి.

14 ఇతిహాసము.

226 శ్లో॥ పురుషుడొకవేళ కోపంబు బూని సతుల,
బలిమములు బల్కి కొట్టిన తిరుగబలుక,
ఓర్చుకొని యుండి శాంతులై యున్న యపుడు,
హితము బోధింపవలయుఁగో యిందుముఖులు,

227 తా॥ ఒకవేళ పురుషుడు కోపముచే తిట్టినను కొట్టినను తిరుగబడక శాంతగుణము పొంది ఓర్చుకొని యుండి పురుషుడు శాంతుడై యున్నపుడు సందర మాచరించి ప్రియమైనటువంటి పలుకులచే ఆయనకు బోధ

వచ్చి మగనితో యుండుట స్త్రీకి పతివ్రత ధర్మమార్గమగును, అలాగున విధవై మూఢత్వము పొంది హింసింపుచున్న మొగలవారి దుర్మార్గ కార్యములు చేయక తన పెనిమిటికి మాంగల్యము తప్పవస్త్ర ఆభరణములు యిచ్చివేసి కట్టుకున్న బట్టలతో తన పుట్టింటికి గాని బంధువుల యింటికి గాని వెళ్లి తన స్థితి వారికి తెలియ వచ్చి కష్టము గలిగినది వారి యింటనుండినందున పెనిమిటి హింసించే ప్రవర్తన అంతటితో నిలచి పోవును ఇట్టి నడవడికకు ఆ స్త్రీకి దోషము లేదు లేక ఏమి వ్యభిచారమైనా చేసిన మొగల నరకప్రాప్తి ఆస్త్రీకి సిద్ధించును.

228 ఎప్పటికైనను తన పెనిమిటి దుర్మార్గములో ప్రవేశించి తనవద్దకు వచ్చినప్పట్లో తానున్న తన పెనిమిటి మతిభ్రమై యథా ప్రకారముగా ఉండవచ్చును.

229 ఒకవేళ ఆ స్త్రీ తనవద్దనుంచి తెలియచేసి తెలియచేయక ఆబాధ నివర్తిచేసుకొనుటకై వెళ్ళినప్పుడు ఆస్త్రీమీద ఏమొక్క అపవాదము పెనిమిటైనవాడు వెయ్యకూడదు. అపవాదము వేసిన మొగల యిహలోకములో దండన లేక పోయినను యమలోకములో దండన కలదు.

230 ఎవరైనను శరణుజొచ్చినవారిని రక్షింపవలయును.

231 స్త్రీ యెవడి ద్రోహ తలంపు చేసికాని పెనిమిటికి కోపము వచ్చేలాగు చేసినప్పుడల అట్టి స్త్రీకి నరక ప్రాప్తి సంభవించును.

232 పరమన్నై నమ్మి పురుషుని విడనాడిన స్త్రీ దౌర్భాగ్య స్త్రీ గతియగును. రెండవది నరక ప్రాప్తి సంభవించును.

233 స్త్రీ, పరపురుషుని వద్ద ఐశ్వర్యములు కలిగినప్పటికి యిరువరుకు తప్పక యమ దండన కలదు.

దేవతా పతివ్రతలు

224 పతివ్రతలు—(1) అనసూయ (2) రేణుక (3) బృంద (4) అరుంధతి (5) శచీదేవి.

ఇంతటితో స్త్రీల ప్రకరణము ముగిసెను.

గృహస్థమార్గము

---

225 గృహస్థాశ్రమధర్మ మార్గమునకున్న మానవుడు స్త్రీ వల్లగాని, తనగృహములో తనయిలాకాలో వున్నవారి వల్లగాని, గృహకృత్యములో గలిగే అనుమానకరమైన కలిగినయెడల, "అనుమానం పెను భూతమన్న" సామెత చొప్పున, అనుమానమును తన మనస్సులో యుంచుకొనక శాంతగుణము వలన తెలిసికొని మసలించడము ఉత్తమము.

226 గృహస్థాశ్రమధర్మ మార్గమునకున్న మానవుడు గృహకృత్యములలో ఏవిషయములోనైనా లోపాలోపములు కనిపెట్టిన యెడల విచారణ చేసి యుక్తము అట్లు చేయుకుంటా శాంత క్షమ దయాది గుణములను పొంది ధర్మ మార్గము బోధించుట ఉత్తమం.

227. గృహస్థాశ్రమధర్మ మార్గమున నున్న మానవుడు స్త్రీ యొక్క వ్యభిచార దుర్నడతలు కంటితో చూచినను చేతులతో పట్టినను ఆ స్త్రీ విషయములో అప్పుడు శాంతగుణముపొంది ఆ స్త్రీతో మాట్లాడకుండుట మంచి లేదా ఆ స్త్రీని త్యాగము చేయుట ఉత్తమము గాని ఆ స్త్రీని హింసగాని ప్రాణహత్యగాని చేయకూడదు. చేసిన యెడల అఘోరమైన పాపము కలుగును ఆ స్త్రీ దుర్నడతను గురించి శిక్షించే వాడు భగవంతుడు కర్త

వై యుండగా మానవుడు శిక్షించుటకు కర్త కాడు. అట్లు తొలగుట తప్పు అహింసయని చెప్పబడును. లేదా, తమోగుణమును నవలంభించి ఆ స్త్రీని దేహహింసగాని, ప్రాణహార్యగాని, చేసిన మొదల పాపాతో కమునంతా శిక్షనన్ను యమలోకమున యనుభవింపవలెను.

238 దేహ హింస గాని, ప్రాణహార్యగాని, చేయుట మొదలగు "అహంకారం, పాపకృత్యం" అనునట్లు అహంకరించి, హింస, ప్రాణహార్య చేసినదే యగుచున్నది. పాపము సంభవించును.

239 దేహ హింస గాని, ప్రాణహార్యగాని, చేయుటి మొదల శాంతి, శమ, దమాదిగుణముల వల్ల "అహింసా పరమో ధర్మః" అన్న స్మృతిని బట్టి అహింసయే యగుచున్నది. మోక్షము కలుగును.

240 ఈ విషయములలో ఈశ్వరాజ్ఞ ప్రాకారం వారి-వారి కర్మలవలన జరిగినదని చెప్పుటకు అలవికాదు. ఇదియు ఈ గంటి మర్మమున్న కీలుకు కనుగొనుటకు ఆ సృష్టించిన సృష్టికర్త విష్ణువుకే ఎవరున్ను కనుగొనలేరు.

241 మానవుని తల్లితండ్రి పుత్రికగా గాని, మానవుని పుత్రికగాగాని, వివాహము చేసుకున్న స్త్రీ సాధ్యముగానున్నను లేక అంధవికారముగానున్నను, ఆ స్త్రీ వస్త్రాభరణాలుగా పున్నప్పటికీ ఆమెను విసర్జించుట ఆమె మనస్సు ఎంత చింతించుచుండునో, అంతవరకు ఘోరమైన పాపము పొందగలడు.

242 (188) వ సంఖ్యయందు చెప్పిన ప్రకారం అట్టి స్త్రీ మానవునకు భార్యగా సంభవించవలెను నందు అదృష్టమని తలంచుకొని పెనిమిటి భార్యలు అన్యోన్యమైత్రిత్వముగా నున్న మొదలు గృహకృత్యములో మేలు కలుగుచుండును. ఇదే యిట్లున్న పిదప గృహస్థాశ్రమ ధర్మ మార్గమందు అంటె అంటుకొనగా

బురద కుమ్మరి పురుగునకుంటనట్టున్ను, భూచింతపండుపై బొబ్బరంటనట్టున్ను, తామరయందు జలమంటనట్టున్ను, యిటువలె వీరిరువురు సంసారమునందు ప్రవర్తించుట గృహస్థాశ్రమధర్మమగును ఈ గ్రంథమున గృహస్థాశ్రమ ధర్మములో ముద్రించిన నీతి వాక్యములను చూడుము.

పురుషుని నడవడిక.

243 పురుషుడు స్త్రీలతో యెగతాళి మాటలాడుటయు, విశేషముగా స్త్రీలయందు అనురాగము గలిగి చూచుటయు, ఇవి మొదలగునవి చెడు కార్యములగును. ఇట్లు సుందర స్త్రీల యెడల ప్రవర్తించిన యెడల, ఆ స్త్రీలు అట్టి జనుని మనస్సునందు ప్రవేశించెదరు. సుందర స్త్రీలను చూచినపుడు ఆ స్త్రీల దేహము రక్తమాంసమనియు, యెముకల నరములమయమనియు, వివేకించి చూచిన యెడల ఆ స్త్రీల యందు మనస్సు చిక్కుబడదు.

244 ఇంద్రియములను చెడుపనులకు పోనివ్వని వాడే ధన్యుడగును. పోనిచ్చిన యెడల పాపము సంభవించును.

245 పరస్త్రీలయందు ఆశపడిన పురుషునికి కలిగే ఫలములు ఈ దిగువ నుదాహరించిన పద్యము వలన గ్రహించుకొనుము.

16 వ ఇతిహాసము.

సీ॥ పరకాంతపై యాశపడిన మానవులకు,
వగబాటు మనసున దగని దిగులు.
(౨) నిగడు విరుద్ధంబు నాచారహీనత,
ఛీ సొమ్ము పోవుట సిగ్గు చెడుట.
(౩) అపకీర్తి బంధు జనాలి దూషించుట,

నీతియు దొలంగుట బుద్ధి చెడుట.

(4) పరలోకహాని సంపద నొంది మూల్గుట,

పరువు దప్పుట దేహబలము చెడుట.

(5) తనయాలి చేతి పోటున కృశించుట.

దాని వశమున గన్గొనిన జీవంబు గోనుట.

(6) ముజ్జగము నేలు వాడిరా స్త్రీకైన,

(7) కాని దుర్వృత్తి దగదెంత వాడికైన॥

అని వేణుగోపాలశతకములో చెప్పినట్లు యింద్రియములను
చెడువడతలకు పోనివ్వనివాడె మోక్షమార్గమును కనగలడు.
ఘనపాపములు మనల నంటుకొనుటలేదు.

పురుమడు,

246 స్త్రీలను మోసపుచ్చినట్లు దిగువ నుదాహరించిన పద్యములవలన తెలియబడుచున్నది:

అది అనగా:-

247 ॥ నమ్మరాదమ్మ తెలుగువారికైన గుణము,
ఇచ్చకపు మాటలాడి వీక్షించినైన,
కూడు వెళ్లల నిచ్చి కామువటంచు,
మాయచేతురు ఎటువంటి మగువనైనా.

248 అన్న స్త్రీవాక్యమును బట్టి చూడగా నిశ్చయమే? పురుషులైన వారిలో కొందరు దుర్మార్గులు మగని మత్తనిగల స్త్రీలను చెరిచి తియ్యడము వలన మహాపాతకము కలుగును ఆ స్త్రీలకున్ను యమదండనగలదు. ఈ పాపము పెరుగుచుండగా రెండవది అందులో కొందరి స్త్రీలను అధోగతి పాలు చెయ్యడమును గురించి నరకమును చెందుదురు. అధోగతి నిన స్త్రీలకు పాపము పె

నాగకన్యకలు

256 (1) కాంతామణి (2) చంద్రకాంతామణి (3) పూర్ణచంద్రకాంతామణి (4) పరిపూర్ణ చంద్రకాంతామణి (5) సర్వ పరిపూర్ణచంద్ర కాంతామణి వీరు నాగకన్యలు

257 ఇట్టి వారివలె ఉన్న కలివేశ్యలను చూచి, వారి కొఱకు చపలు చిత్తులై ఉత్తర పదవను చూడగా:-

258 సా॥ "కించిత్ భోగం భ్రష్టా కారత్వ" మన్న వచనము న చెప్పినను సా॥ కామాతురాణాం, నలజ్జ న భయం అన్న వచనము చెప్పినను, సా॥ మూరుని పదపద్మంబులు మరువక యుందురు దుర్జనులు, అన్న వచనము చెప్పినను సా॥ వినాశ కాలే, విపరీత బుద్ధి అనునట్లున్ను, మోహాంధ కారములో పడి ఏడ్చేడ్చుట కంటె పెద్దలననుసరించి ఈ గ్రంథము వలన నిర్గుణమైనట్టి బ్రహ్మజ్ఞానమును పొంది మోక్షమార్గమును గ్రహించి కడతేరుట ఉత్తముడగును. పైని వివరించిన మోహపాశములను నివర్తించుకొనినవాడే విముక్తుడు అనగా పరిశుద్ధముగానున్న వాడని అర్థమగును.

259 పైని ఉదాహరించిన అప్సరసలవల్లనున్ను నాగకన్యకలవల్లనున్ను ఋషులు మొదలైనటువంటి వారు మోసపోయి, తపసు, భగ్నము చేసికొనిరి. శుకమహాఋషి మాత్రమే మారుని పంచ బాణములను రామబాణమువలన ఖండించి రంభను జయించుకొనెను.

బాల్యవివాహము

260 శారా-తార-పరంపరముగా నీళ్లరత్నభండమునందు ప్ర

హ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రాదులలో, బాలికలకు వివాహము చెయ్యడము వాడుకగా ఉన్నది ఈ వాడుక తప్పించుటకు అలవి కాదు. ఇదివరలో ననేకులు అన్యులు పత్రికల వలన ఈ విషయమై ప్రచురపరచియున్నారు ఆ పత్రికలలో ఉన్న సుగుణమైనటువంటి వార్తలను చదివినవారున్ను, విన్నవారున్ను, మేలు, కీడు, విచారించక వెడచెవిని బెట్టి ఎప్పటి ఆచారములోనే ఆనందించుచున్నారు. ఇకను తలచి మరిచెప్పనేల.

బాల్యములో విధవలగుట

261 పైని ఉదాహరించిన ప్రకారం బాలికలకు వివాహము చేయుటవలన అనేకులు విధవలై యున్నారు ఎన్నతగము కాదు.

పునర్వివాహవిషయమై

262 కొన్ని సంవత్సరములనుంచి బ్రాహ్మణులలో బాల్యవిధవలుగా ఉన్న స్త్రీలు పుష్పవతి ఐన పిమ్మట వారి ఇష్ట ప్రకారం వారి కులస్థులలోనే భర్తలను ఏర్పర్చుకొని వివాహము చేసుకొనుచున్నారు. ఇది ధర్మకార్యమగును

263 ఇండియా నందంతటా శూద్రులలో మున్న పాటక వర్ణములలో పారా-వార-పరంపరముగా పునర్వివాహములు జరుగుచూనే ఉన్నవి. ఇదిధర్మ మార్గమగును వారి వారి కులస్థులలో శంక లేక పారా వారా పరంపరముగా మిశ్రితముగానే వున్నారు.

264 రాజాలు, వెలమలు, రెడ్లు, కమ్మవారు, వెలగాలు మొదలైనట్టివారికి పునర్వివాహము యొక్క తలంపు లేనే లేదు. మీరున్ను

బాల్యవిధవలగు స్త్రీలు పుష్పవతి కాగానే పునర్వివాహము చేయుట ధర్మమగును. ఆ స్త్రీలలో, పునర్వివాహమందు ఇష్టమైనవారికి వివాహము చెయ్యవచ్చును. అయిష్టమైనవారికి వివాహము చెయ్యక మానవచ్చును.

265 యథావిధవ స్త్రీలకు పునర్వివాహము చేసుకొనుటకు వారి పెద్దలు వల్ల అనుజ్ఞ పొంది సట్లు పాలించార్య ఇప్పటివరకు పునర్వివాహములు జరిగించుచున్నారు. ఇట్లుండినగా వారిలో కొందరు ఆ యాచారమును పూనుకొనక పోవడము అధర్మమగును. విధవ స్త్రీలుగా వున్న వారిని వరశాలలో ఉంచినటువలె ఉంచడము పాపమగును.

266 విధవ స్త్రీలు వారితల్లి దండ్రుల వద్దగాని అన్నదమ్ముల వద్దగాని బంధువుల వద్దగాని పోషవర్గము జరుగుచూ పెద్ద మొదల వారి అనుమతి కోప్పున నడుచుకొంటూ వారు చెప్పె వాక్యములను శిరసావహించుకొని కులములో తలవంపులు లేక కుమారి అన్నట్లు" గృహకృత్యములు జరుపుకొనుచూ వున్న మొదల వారిని పద్మిని స్త్రీలకంటె ఒకమెట్టు ఎక్కువ అనబడుదురు. వీరికి ఇహలోకమునందు కీర్తియు పరలోకమునందు భోగభాగ్యములుగలవు. ఇందుకు సందియంబులేదు.

267 ఆదిర అనగా పెనిటి బిడ్డలు ఎవ్వరు ఆధారములేని వారు పునర్వివాహము చేసికొన వచ్చును. లేదా, వారు దుర్మార్గ నడతలు నడువక యోగ్యమైన కూలివరులుగాని, వ్యవహారపరులు, గాని వారి బంధువుల యిండ్లలోవుండి, పనిపాటలు చేసికొని బ్రతికిన వారికి ఇహలోక కీర్తియు పరలోకమునా భోగభాగ్యములు పొందగలరు. ఇందుకు వివృతి:-

16 వ ఇతిహాసము.

283 — శ్రుతి॥ "కొలదినోములు నోచి ఎక్కువ ఫలంబులో నగనచ్చునే" అనునట్లు తక్కువ నోములు నోచి ఎక్కువ ఫలము కావలయునని కోరినయెడల కలుగునా? కలుగదు. మఱియు శ్లో॥ "లలాటలిఖితే ప్రాప్తిః" అనునట్లు పూర్వజన్మ పాపకర్మములను బట్టి "బ్రహ్మ" ఎంతకొంతట వ్రాసినాడో అంతే ప్రాప్తించును. చింతించినందున ఫలములేదు. మఱియు ॥వ॥ అనువుగానిచో నధికులమనరాదు. కాలముక్కిరి గడువకలయు ద్రౌపది ఒకపను తగఁబాటుచేయదా? ఏమిచేయవచ్చు ఈశ్వరాజ్ఞ" అను నట్లు ద్రౌపదీదేవికే ప్రారబ్ధకర్మ తప్పలేదుగదా? కలియుగమందు న్న మానవులకు తప్పునా? తప్పదు. గనుక విధవలలో ఆదరణలేని వారు పునర్వివాహము చేసి కొనవచ్చును. లేదా, వ్యవహారము గాని కూలిపనులు గాని లేక, తనబంధువుల యిండ్లలో పనిపాటులు అనగా ప్రాతఃకాలమున లేచి "శుద్ధికట్టవాండార మ్మను" చేతబట్టి ఇండ్లవాకిళ్లు ఊడిచి గోమయముతో ఇండ్లు వాకిళ్లు శుద్ధపరచి ముగ్గుపెట్టి పాచిపాత్రలు శుచిపరచి స్నానము చేసికొని మడిబట్టకట్టుకొని జలము తెచ్చి వంటప్రయత్నము చే యుట విధవస్త్రీలకు విధాయకము. ఇట్టి పనులవల్ల ఉదరపోషణగా చేసికొన్నందున దోషములేదు. ఇట్టి స్త్రీలకు భూలోకమునందు కీర్తియు పరలోకమునందు భోగభాగ్యములు గలవు. గాన వీరి బంధువులయిండ్లలో మినహా వేరేయితర ఇండ్లలో పనిపాటులు చేసి కొని జీవించుచున్నయెడల వారు దాసిపె వాళ్లని పిలువబడుదురు. పూర్వము చేసిన పాపము వలన ఈ పేరు గలుగును. ఈ జన్మమం దైనను ఈ పనులు చేసికొంటూ సుగుణవతిగానుండి భగవం తుని ధ్యానించుచున్నయెడల మోక్షమార్గము కలుగును.

269. ఇహమందు వారి పుణ్యాతిశయమువలన భాగ్యవంతులుగానుండి కేరి అట్టివారు "పురుషార్థమును" వహించి అనగా "ధర్మమార్గమును గ్రహించి" గృహకృత్యములను మిత పవిత్రవగా సంచరించుచు, వారి పుత్రమిత్రాదులనున్ను, చేతిక్రింద నున్న యుద్యోగస్థులనున్ను, పనివాండ్రనున్ను, మిక్కిలి ప్రేమగా చూచుచు, వారు చేయవలసిన పనులను వారికి చెప్పి "శాంతి" గుణము వలన కనికరముతో వారిచేత పనులు పుచ్చుకుంటూ సామెత "చల్లలో వెన్న కలయనటువలెనున్ను" "వెన్నవాలికకు అంటనటువలెనున్ను" అన్నట్లు మనయజమానురాలు మహాశ్రేష్ఠమైన మర్యాదగల దానని పేరువహించిన యెడల, పతివ్రతలకంటె నాక మహాగొప్పది అనబడుదురు. ఇట్టివారు భూలోకమునందు, కీర్తియు, పరలోకమునందు భోగభాగ్యములు పొందగలరు.

270—సామెత "పాపాయ పరపీడనం" ఇందుకు సమ్మతి శ్లోకం "నత్కృతి స్మృధర్మ సంహితా" అన్నస్మృతియనే ధర్మశాస్త్రమునుబట్టి కులను హింసించినపాపము సంభవించునని అర్థమగును. ఇది గ్రహించినడుచు చున్నవారే ధన్యులు.

271—ఈ గ్రంథమునందు 111 వ పత్రం 204 వ సంఖ్య యందు చెప్పిన "భర్త" భార్యను విడనాడిన విషయమై కొరత ఈ దిగువ నుదాహరించడమైనది.

272—వైవాహిక నిబంధన మీరి అనగా వివాహకాలమందు ముప్పది ముక్కోటి దేవతలు సాక్షిగానున్ను దేవతాపతివ్రతయగు "అరుంధతి"యనే జ్యోతి సాక్షిగానున్ను వధూవరులిద్దరున్ను ప్రమాణములు చేయించినటువలె మాంగల్యము కట్టించిన నిబంధనలను మీరుచు చున్నారు. అది అనగా:—

273—స్త్రీ వ్యాధిగ్రస్తగా నుండినను లేక మహామార్గగామి

గానుంచిన స్త్రీనిన్ని అన్యస్త్రీయందు పురుషుడు అభ్యుచ్చంపొంది విడనాడుట ఉత్తమము కాదు. ఆస్త్రీ[illegible]చే దోషము ఆపురుషునికి తప్పక తగులుచుండును. ఆపురుషుడు ఎంత సంపాదన గలవాడైనప్పటికి భార్యను విడనాడిన వాడు పాపాత్ముడగును. ఆస్త్రీనిర్దోషిగానున్నప్పుడు భర్త యెన్నడును విడనాడకూడదు.

274—పురుషుడు విడనాడిన స్త్రీ తలిదండ్రుల వద్దగాని అన్నదమ్ములవద్దగాని అప్పచెల్లెళ్లవద్దగాని వెళ్లిచేరవలసిన విధాయకము ఆస్త్రీకి దోషములేదు.

మనవర్తి విషయము

275—స్త్రీ తల్లిదండ్రిగాని అన్నదమ్ములుగాని బంధువులుగాని, భాగ్యవంతులుగా నుండినను లేక పేదవారుగా నుండినను, మా, నరాజధానివారి ధర్మశాస్త్ర ప్రకారం మనవర్తికి దావాచేసి మనవర్తి[illegible] బట్టుకొనుట నీచముకాదు. ధర్మమార్గమగును. పెనిమిటి సొత్తే ఆస్త్రీకి ఆధారమగును. పెనిమిటి ఆస్త్రీని విడనాడినప్పటికి ఆపెనిమిటిని మఱువచాలదు. అందుచే ఆపెనిమిటికి కొంత దోషము నివారణయగును.

276—స్మృతి॥ "దుష్టగో బాల్య వివాహో యోగాకో క్షదంకర॥" అనునట్లు బాల్యఅవస్థను విడచి యౌవన దశవచ్చినప్పుడు వధూవరులిరువురు లేక సుశ్రుతైన [illegible] వరిహోరములు వాడు స్వయముగా చేసికొన్న మొదలు ఇష్టదురవస్థ ఆస్త్రీకి కలుగనేరదు.

277—వధూవరులిరువురుకు తెలియకయే తలిదండ్రులు అన్నదమ్ములు బంధువులు మొదలైనవారు చేసిన వివాహము గనుక ఆస్త్రీ కెట్టిదుర్దశ కలుగదు.

278—స్త్రీయొక్క పెనిమిటికి మనవర్తి యిచ్చుటకు ద్రవ్యము లేని మొగలనున్ను చిన్నమొగలనున్ను స్త్రీని పోషించే భారము వివాహము చేసిన వారిదేయగును. స్త్రీనిమొగవరున్ను దుర దృష్టరాలని దూషించకూడదు. అతిప్వవివాహము చేసిన వారిదే యగును. స్త్రీని దూషించిన మొదటి నాడు మొంటిముక్కంటినా అంత దోషము దూషించిన వారికి తగులును తప్పదు.

స్త్రీ పురుషుల వివాహము

279—సారా—సార—పరంపరముగా బాలురకు, బాలికలకు, వివాహము చేయడము, ఈ భరతఖండమునందు, ముఖ్యాచారమై ఉన్నది. ఈ సదాచారమును విడనాడి ఇది కలియుగము గనుక—స్త్రీ—పుర్వ్వవతి నైమనిరువారిమున్ను, శ్లో॥ దుష్యాగో, బాల్య, వివాహో అనువచనము తెప్పించి, పురుషునికి 16 సంవత్సరములకు పైగా॥శ్లో॥ యావనో క్షమంకిరి అనువచనము అచరించి, యావనమునందు వివాహము చేయుటము ధర్మమార్గము. ఈ గ్రంథమునందు 63 వ పత్రములో చెప్పిన ప్రకారం 16 సంవత్సరములకు బాల్యవయస్సు వదలి యావనము కలుగును. శూద్రకులస్థులలో కొందరు ఇదే ప్రకారముగా జరిగించుచున్నారు.

280—బాలికలకు వివాహము చేసినప్పటికి వారిలో విధవలైన వారికి శ్లో॥ ...న ద్వేషి పునర్వివాహ॥ అనునట్లు పునర్వివాహము చేసినందున ఏదోషమున్ను లేదు,

281—స్త్రీ—పురుషులు. ఏకమనస్కులై, వివాహము చేసుకొనడము మహోత్తమము.

282—ఈ భరతఖండము నందున్న జనులు ఈ సదాచారములను విడచిపెట్టి, పూర్వపు ఆచారములనే కొని యుండుచున్నారు. అందువలన బాల్యవివాహములు గెలవురమున్నాములను, ఈ సదా

శాస్త్రములతో విరుద్ధ మగు నట్టి ఉద్దేశములు గల ఆచారము మూఢనమ్మ
కమేగాని ఉత్తమముకాదు.

233—పురుషుడు. భార్య చనిపోయిన పిమ్మట మరల వివాహ
ము చేసికొనవచ్చును గాని.—

234—స్త్రీ—పురుషుడు చనిపోయిన పిమ్మట పునర్వివాహ
ము చేసికొనకూడదా?—

235—ఈ విషయమునకై, సుగుణమైనటువంటి ఇతిహాస
ములు గలవు. ఆ ఇతిహాసములను దిగువ నుదహరించవలసియున్నది.
వాటిని బట్టి ఆలోచింపుము.

17 వ ఇతిహాసము.

236—"ఇప్పుడున్న మన రాజధాని వారిలో. ప్రతిదమువివాహ
మున్ను, పునర్వివాహమున్ను, గాంధర్వ వివాహమువలె, వధూవరు
లిరువురు, ఏకస్థులై వివాహమాడుచున్నారు. మూడు పద్ధతులు
మహోత్తమమైనవిగానున్నవి" ఘనతి పొందిన జర్మనీ దేశస్థురాలైన
"శేవింగర్" అనురాజ స్త్రీ విధవరాలై యుండి—"ఘనతి పొందిన
కెంటు ప్రభువైన ఎడ్వర్డుగారిని" పునర్వివాహము చేసికొనిన
పిమ్మట వారికి ఒక్క కుమార్తె మాత్రము 1819 వ సం॥ మేనెల
24 వ తారీఖున జన్మించెను. ఆచిన్నదియే మొన్నటివరకు మనదేశ
మునకు చక్రవర్తినిగా నుండెను. ఆమె నామధేయము "విక్టోరి
యా" అని ఆమె తల్లిపేరు పెట్టబడెను.

237—మహాఘనము పొందిన శ్రీ విక్టోరియా చక్రవర్తిని
గారు బాల్యమునుంచి మరణించేవరకు "కర్తవ్యో ధర్మసంగ్రహా"
అను "స్మృతి సూత్రధర్మసంహిత" యనే ధర్మశాస్త్ర ప్రకారము
చేసిన పుణ్యకర్మ ప్రభావము చెప్పుటకు అలవిగాదు. మరి
న్ని రాజధాని వహించి నప్పటినుండియున్నె సేవ. చేసిన మేలు చెప్ప

తరముగాదు. ఈ చక్రవర్తిగారు తనభర్త భక్తిలోనున్ను రాజ్యపరిపాలనలోనున్ను దానములోనున్ను దైవభక్తిలోనున్ను మిక్కిలి కీర్తికెక్కినవారని గ్రంథములవల్ల తెలియబడుచున్నది. ఈచక్రవర్తిగారిని మేమెన్నడుగాని యీడవచ్చునా? ఆలోచించుడి! ఈ విక్టోరియారాణీగారవనియందున్న పతివ్రత స్త్రీలకంటె 10 మడుగు తక్కువయగును. ఈమె పరిశుద్ధా ఆత్మమాతృ పదవి నొందియుండును. ఇందుకు సందేహమేమియు లేదు. ఈమె సంతానములో సంతోషించి కాలము చేసెను.

288—రెండవది, మహమ్మదీయులలో షారా—వార—పరంపరముగా పునర్వివాహాచారముకద్దు.

289—మూడవది, పైని ఉదాహరించిన 262 వ సంఖ్యయందు చెప్పినప్రకారం బ్రాహ్మణ వితంతువులలో కొందరు గాంధర్వవివాహమువలె వధూ—వరు—లిరువురు—ఏకమ్మగా పునర్వివాహము చేసుకొంటున్నారు. మరియన్ని అచ్చటచ్చట వీరిలోనే పునర్వివాహములు జరుగుచూనే యున్నవి.

290—నాలగవది, కోమట్లలోనున్ను కొంతకాలము నుంచి కోరిన వితంతువులకు పునర్వివాహము జరుగుచూనే వున్నది.

291—ఐదవది, పైని ఉదాహరించిన 265 వ సంఖ్యయందు చెప్పిన ప్రకారం శూద్రులలోనున్ను యాదవ విధవరాండ్రిలలో పునర్వివాహము కోరిన వారికి వారి పెద్దలు ఆ—ఆచారమును జరుపుచూనే వున్నారు.

292—ఆరవది, పైని ఉదాహరించిన 263 వ సంఖ్యయందు చెప్పిన ప్రకారం శూద్రులలో పాదక కులస్థులలోనున్న పెద్దలు ఆలోచించిన ప్రకారం విధవలలో కోరిన వారికి పునర్వివాహము చేయుచున్నారు.

293—ఇట్టిమతైనటువంటి ఆచారమును కొందరు విధవావా
దము ఉత్తమము కాదని తలంచవచ్చును.

294—హిందువులలో, పురుషులకు మరల వివాహము చేసి కొనుటకు అధికారము కలదుగనుక, ఆ ప్రకారమే వివాహము చేసికొనుచున్నారు.

295—హిందూవర్ణములోని పాతకకులస్థులు మినహా మిగత కులస్థులలో వివాహ విషయమై స్త్రీలకు అధికారము లేనందున విధవలైన వారిలో కొందరికి పునర్వివాహము చేసికొనుటకు మనస్సు యందున్నప్పటికి, కులకట్టడివల్ల పైటికి తెలపక మనస్సునందు కృశించుచున్నారనవచ్చును. వారు కృశించుచున్న మొదల వారిని పోషించేవారికి ఆదోషము తప్పక తగులును. సందేహము లేదు. ఈ దోషమును నివర్తించుకున్నవారే ధన్యులు. ఈ విషయములో ఈ దిగువ నుదాహరించిన 292-293 సంఖ్యలను ముఖ్యముగా చూడుము.

296—బ్రాహ్మణులలోనున్న, కోమట్లలోనున్న కులకట్టడికిలోబడనివారు, మేలు కలిగించునట్టి పునర్వివాహమును వశ్యసించుచున్నారు. ఇదిధర్మమార్గమగును.

297—కులకట్టడివారున్ను, పైన ఉదాహరించిన 292 సంఖ్యయందు చెప్పిన దుర్గుణముగల పూర్వపు ఆచారమును విడనాడి, 230 లో చెప్పిన ప్రకారం మేలుకలిగించునట్టి పునర్వివాహమను యాచారమును అభ్యసించడము ఉత్తమమగును. ధర్మమార్గమగును.

298—ఈ ధర్మమార్గమును పండితులైనవారున్ను బ్రహ్మజ్ఞానులుగానున్నవారు ఎవరెవరో ఆలోచించి, మేలుకలిగించునట్టి పునర్వివాహములు జరిగించుచున్నారనవచ్చును. వారు ధర్మాత్ములగుదురు.

299—వివరాంశమన్నింటిని తొలగించుటకై పైని ఉదాహరించిన మురుగారు కలిగినట్టువంటి ఇబ్బందులను జనులకు సద్జ్ఞానములో తెలుపుటకు కారణమైనది "తత్త్వ" మనగా (1) పరమాత్మ (2) నిశ్చయమైన వాక్యము అర్థమగును (**Knowledge of the eternal truth**)

ముఖ్యతాత్పర్యం

300— ఈ కలియుగమునందు మానవ జన్మమెత్తిన వారు మోక్షమార్గము కొరకై మేలుకలిగె ఫలములను పొందవలెనుగాని కీడుగలిగె ఫలముపొందడము ఆచారముకాదు.

301— నరునకు ఈ భూమియందు లేశమాత్రమైన హక్కులేదు. నరునకు గలిగిన, భార్యా పుత్రాదులు మొదలైనవారిని మక్కువతో నెంత పోషించినను, తుదకు సర్వము వదిలి వెళ్లవలసినవాడు తానొక్కడేగదా? తాను యీజన్మమందు చేసినపుణ్యాపాపములు, భార్యా—పుత్రాదులు మొదలైనవారు పంచుకొనజాలరు, ఇంతమాత్రమునకు మేలుగలిగించే పునర్వివాహమనే ఆచారమును అటంకపఱచనేల? ఆపాపమును నడికట్టుకొననేల? మనపాపములు మనలనట్టి కుడువక విడుచుటలేదు. గనుక పైని ఉదాహరించిన వివాహ సంగతులలో మేలు—కీడు—నెఱింగి—మేలుగల ఫలమును పొంది మోక్షమార్గమును చెందుట ఉత్తమమగును. ఈ విషయమై 76 వ పత్రం 79 సం[illegible]మూడును. ఈ పాఠ మీదిగువ నుదాహరించిన 302 వ సంఖ్యయందున్న 4, 5 సంఖ్యల పరేచ్ఛ అనిచ్ఛ కర్మములనబడును. అనగా ఇతరుల వల్లగాని తెలియకగాని కలిగిన శాపము.

పుణ్యపాపముల విషయమై

302 ప్ర (1) పుణ్యమనగా...ఎట్టిది? (5) నిత్యకర్మ అనగా ఎట్టిది?
(2) పాపమనగా ...ఎట్టిది? (6) అనిత్యకర్మ అనగా ఎట్టిది?
(3) ప్రారబ్ధకర్మ అనగా ఎట్టిది? (7) నిషిద్ధకర్మ అనగా ఎట్టిది?
(4) స్వేచ్ఛకర్మ అనగా ఎట్టిది? (8) ఆగామికర్మ అనగా ఎట్టిది?

303—ఈ కర్మములు ఎప్పుడు నశించును? ఉ॥ ఈ పైని దిగువనుదాహరించిన సంఖ్యలనుబట్టి గ్రహించుము.

1 జారత్వవ్యభిచారముల వివరణము.

304—జారత్వ, వ్యభిచారము (1) కొంపలుకూల్చునది (2) నీతిమాలినది (3) కులహీనత గలది (4) భ్రష్టాకారి (5) చండాలి (6) దరిద్రము పొందినది (7) అనాచారము కలిగినది (8) మానభంగముగలది (9) ప్రాణహానిచేయునది (10) లజ్జ, సిగ్గు, లేనిది (11) పరువు, ఉరువు, లేనిది (12) దుర్దశ గలిగినది (13) శిక్షకులోబడినది. (14) అన్నిటికంటె హీనమైనది (15) నీచమైనది, ఇట్టి జారత్వ, వ్యభిచారములకంటె హీనత పని మరియేదియు లేదు.

జారత్వ పుట్టుక.

305—ఇట్టి జారత్వమువలన అంటు రోగములు వాళ్లయొక్క పుట్టినదియగును. రోగమువాళ్లకు ద[illegible]లేదు. రోగము వాళ్లు ఎప్పుడైనను అంటుముగనిగా చేరనీయుకొనగలరు. మహాంధకారమైన మృదువాక్యములచే ఆటపాటలచే, సరసల్లాపములచే వానివద్ద ద్రవ్యము అర్జించుకొనిరాదగను. అంతా హరించిపోయిన పిమ్మట, వానితో మాటలాడను. ముఖము లివ్వకొని మెదరు. మరకు [illegible]

దపట్టుకొని గుహ్యము అవలీలగ గెంటి కయిపోవుదురు. కొందరువాని బు ర్ద్యార్ద ఉంచుదురు. వీరిలోకొందరు భగవద్భక్తులుగలరు. వాని ఉద్వే గమును భరించిరంకున, వానిని నమస్కరించి ఆదరించుదురు. ఏ రిజన్మ 302—వ సంఖ్యయందున్న శారీరకకర్మమువల్ల కలిగినదని, చెప్పవచ్చును. మరియొక్క, దిగువ నుదాహరించిన 307 వ సంఖ్యను చూడుము.

వ్యభిచార ప్రభావము.

306—పారావార పరంపరముగా గృహకృత్యములోనున్న ఇంటిలో కొందరు పురుషులు అట్టిపాపిష్టివ్యభిచారములో పడి (సా॥ "ముసిచెడివచ్చును ముందు, చేటువచ్చును వెనుక" అనుజనశ్రుతి చొప్పున అష్టదరిద్రముపొంది విఱ్ఱవీగి నశించి పోవుచున్నారు. అట్టివారినిమాది యైనను దురాత్ములు ఆ ఆచారము మానకయున్నారు. వారి భార్యలు ఎంత దుఃఖించుచుందురో అంత యమదండన ఆ నశించిన పురుషులకు సంభవించును. ఇందుకు సందేహమేమియు లేదు, ఈ పాపిష్టి ఆచారము నివర్తిచేయుటకై ఆర్యులు అనేక సామెతలు గ్రంథములయందు తెలిపియున్నారు.

307—(సామెత) "కలియుగ మందున కండలు పెంచుక కావరమెందుకె ఓ మనసా!" అన్న తత్వజ్ఞానము చొప్పున, పైని ఉదాహరించిన పురుషులు చేసిన చర్యలు కామముతో కూడిన కండకావర మనబడును. పైనుదాహరించిన 302 సంఖ్యయందున్న ప్రశ్నలకు ఉదాహరణ మిదియే (1) పాపమనబడును. (2) స్వేచ్ఛాపాపకర్మమనబడును. (3) నిషిద్ధకర్మమనబడును. (4) ఆగామికర్మమనబడును. అనగా పూర్వజన్మమందు చేసిన పాపపుణ్యములు ఈ జన్మమందు అనుభవింపుట, ఈ జన్మమందే క్రొత్తగా సంపాదించిన పాపములనబడును.

2 జారత్వ వ్యభిచారముల విషయమై.

308—శ్లో॥ జారత్వే వ్యభిచారే, పాపకృత్యం అనుష్ఠి[illegible]ము చేయ్యన, పారా—పార—పరంపరముగా, ఇట్టి పాపిష్ట, జారత్వ వ్యభిచారములను స్త్రీ, పురుషులలో కొందర[illegible]సించి, మానభంగమై వశించిపోతున్నారు। సామెత॥ "నేర్చిన విద్య నాల్చినను పోదనునట్లు" ప్రాణహాని కలిగించే జారత్వ వ్యభిచారములను ఇప్పటికి మానకయున్నారు. ఇట్టి స్త్రీ యొక్క పెనిమిటికి, పురుషుని యొక్క భార్యకు, బంధువులకు నలుగురిలో నగుబాటులు.

309—పైని ఉదాహరించిన స్త్రీలు, వారి పతివ్రత ధర్మమును భంగపరచుకొని జారునివెంట తగని పాలబడడమున్ను, పురుషులు గృహస్థాశ్రమ ధర్మమును విడచివిడి పెట్టి కొందరు భార్యలను విడనాడియు విడనాడకయు వ్యభిచారిణి అనే అంకటాలు పాలుబడడము, వీటివలన శిక్షలు పొందడము, ఏమికర్మమో తెలియదు. భోగమువాళ్లు నవ్వుచున్నారు.

310—ఇట్టి పాపకృత్యము విషయములో పరలోకములో యమునిచేత బడి యేమిశిక్షలు పొందుదురో తెలియదు. వినను 71 నుంచి 76 వ పత్రమువరకు ఈ గ్రంథములో చెప్పిన ప్రకారం భువిని ప్రజలు అనుభవించే, అష్ట కష్టములు, (2) తీరని వ్యాధులు (3) భిన్నముగల శరీరములను, వీటిని తలచి చూచిన మొదల ఏపాపమువల్ల అనుభవించుచున్నారో తెలియదుగాని "మిట్టుకు" పాపమువల్లనే ఆ బాధలనుభవించుచున్నారనవచ్చును.

311—ఇట్టి ఘోరకృత్యమైన వ్యాధులను చూచుచు [illegible] జారత్వ వ్యభిచారములనే అంటులను మానకయున్నారు.

312—పురుషులు పరస్త్రీలయందు గమనముంచినను అధికారుల వలన శిక్షనున్ను పరలోకములో యమదండన తప్పక గలుగును. ఇట్టి విషయములో ఈ భువిలో అధికారులవల్ల శిక్ష పొందడము మేమెను చూచుచున్నాము కదా? ఇకను తెలిచి చెప్పనేల? ఇందుకు సమ్మతి.

313—కోరికలు గోరువారికి ధారణలో నరకముందని అన్నవచనము చెప్పిన పైని ఉదాహరించి స్త్రీ—పురుషుల చర్యలు కోరికలనబడును. 302 సంఖ్యయందున (1) పాపము (3) స్వేచ్ఛకర్మ (4) నిషిద్ధకర్మ (5) ఆగామికర్మలనబడును. అనగా పూర్వజననమందు చేసిన పాపపుణ్యములు ఈ జన్మమందు అనుభవించుచు ఈ జన్మమందే క్రొత్తగా సంపాదించిన పాపములనబడును.

భోగముకాండ్ల విషయమై

314—సానికులస్థులు, భోగము కులస్థులు, గుడిసేటులు అని మూడురకములు గలవారు గలరు.

315—(91-92 వ పత్రములలో చెప్పిన ప్రకారం) వీరిలో నున్ను, పద్మిని, హస్తిని, చిత్తిని, శంఖిని అని పేర్లు గలవారు గలరు.

316—ఆర్యులనగా సకలం తెలిసినవారు. స్త్రీలు చేసే చర్యలను బట్టి అనగా వారి నడతలను బట్టి ఈ పేరు లిడిరిగాని మరి వకటికాదు.

317—సాని కులస్థులలోనున్న, భోగము కులస్థులలోనున్న కొందరు వివాహములు చేసికొని సంసారులుగానున్న మరికొందరు వ్యభిచారిణులుగా నున్నారు. వ్యభిచారులనగా జంకుటాలనబడుదురు.

318—పైని ఉదాహరించిన 200 వ సంఖ్యయందు చెప్పిన ప్రకారం సానులలోనున్ను భోగముకాండ్లలోనున్ను వ్యభిచారిణులుగానున్నవారు జంకుటాలనబడుదురు. ఈ జంకువారియింట పాతంశ ల్యముగా జరుగుచున్నది.

319—వీరిలో కొందరు నృత్యగీతాది విద్యలలో శిక్షణ పొందినవారు గానుందురు. వీరిలో భగవద్భక్తులు గలరు.

320—వీరిలో నాలుగు వర్ణములలో ఎవరినైనను ఒకరిని ఉంచుకొని వానివల్ల జీవనోపాధి చేయవచ్చును. ద్రవ్యము పుచ్చుకొనవచ్చును.

321—ప్రథమ పురుషుడు తనయిష్టపద్ధతిని విడిచిన మొదల మరి ఒకరిని ఉంచుకొనవచ్చును. ఇటువలె జరిగించుకొన్నయెడ జీవనోపాధి క్రమ ప్రకారము, చేసికొనవచ్చును. తనవద్దనున్న పురుషుని మినహా రెండవ పురుషునితో మన్ననదరి సంభాషణలు సంభాషించకూడదు. ఒకరి పుష్ప, ఫలము తింటూ మరియొకరికి కోర్కె చేయుదము యమదండనకు లోబడవలయును.

322—(2 వ ఆచారము) భోగమది తనగృహమునకు వచ్చే పురుషుని చేరదీసి వాని ద్రవ్యశక్తిమీద 106 వ పత్రములో చెప్పిన నాలుగు మహూర్తములలో ఆయన కోరిన కోర్కెలు చేయుచు చిత్తము రంజిల్లచేయుట వలన ఐహికాముష్మిక సుఖము లనుభవించగలదు.

323—ఇట్టి ఆచారముగల భోగమువాళ్లు పవిత్రులగుదురు. వీరికి మోక్షముగలదు. సందేహమేమియు లేదు. భోగవాళ్లు వారి తండ్రులను గుర్తెరగని వారగుదురు వీరికి గోత్రములు లేవు. వీరి జన్మ 302 వ సంఖ్యయందున 2 వ సంఖ్య ప్రతిష్ఠకర్మలో చేర్చవచ్చును.

324—వైవాహిక నిబంధన మీరి అనగా వివాహాల యందు ముప్పది ముక్కోటి దేవతలు సాక్షిగానున్న దేవతా పతివ్రతయగు అరుంధతియనే అరుంజ్యోతి సాక్షిగానున్న ప్రమాణము లు చేసికొని వివాహమాడిన వారు అట్టి నిబంధనలు మీరుచు

న్నారు. పైని ఉదాహరించిన 111 సంఖ్యలను బట్టిన్ని ఈ దిగువ నుదాహరించిన 222 సంఖ్యను బట్టిన్ని పరీక్షించి చూడగా నరకకూపమునకు అర్హులగుటకు సందేహము లేదు.

కామము విషయమై

325—బ్రహ్మ ఏర్పరచిన గృహస్థాశ్రమ ధర్మమార్గమును మీరి వివాహమైనవారున్ను, వివాహము కానివారున్ను, పురుషులు చాలామంది స్త్రీలను—స్త్రీలు చాలామంది పురుషులను తీసికొనిపోవుచున్నారు. ఇది అధర్మమార్గము.

326—"కాను చెడ్డకోతి, వనమంతా చెరిచినట్టు" కవిరాయలలో కొందరు వ్యభిచార కామకీర్తనలు పాడి వెల్లడి చేయుచున్నారు. ఇది వ్యభిచార, జారత్వమునకు పునాది యగును. ఇదిన్ని అధర్మమార్గము.

4 గుడిసేటుల విషయమై

327—పైని ఉదాహరించిన ప్రకారం, స్త్రీ—పతివ్రత ధర్మమును భంగపరుచుకొని, జారుడనే అంతు మగనిపాలు పడిగాని లేక, తనంతట తానుగాని, సంసారములోనుంచి బైటికి వచ్చిన స్త్రీ గుడిసేటిది యనబడును. ఇహలోకమునందు శిక్షపొందక పోయినను యమలోకములో తప్పక శిక్షకు అర్హురాలగును. గుడిసేటులలోనున్ను ప్రాణహత్య జరుగుచున్నది.

328—పెనిమిటిని, బంధువులు వగైరాలను, విడనాడినందున ఆ స్త్రీకి అపకీర్తికలుగును. సిగ్గుమాలినది అనబడును. ఈ స్త్రీ చేసిన చర్య, ఆగామికర్మ మనబడును. ఆగామి అనగా పూర్వజన్మమందు చేసిన పుణ్యాపాపముల యొక్క ఫలము, కష్ట, దుఃఖ, సుఖములు, ఈ జన్మమందు అనుభవించుచు ఈ జన్మమందే అంత్యకాలము వరకు చేయునట్టి, పుణ్యాపాపములు, ఆగామి సంచితము స్థా

ష్యంతి అనగా మూటగానుండి మఱుజన్మమందు లభించును. యిది యీ తనంతట తాను క్రొత్తగా చేసిన పాపమనబడును. 302 వ సంఖ్యయందున్న (1) పాపము (3) స్వేచ్ఛకర్మ (4) నిషిద్ధకర్మ (5) ఆగామికర్మలనబడురు. ఇట్టి, స్త్రీపురుషులు, పుణ్యాకర్మములుగాని, దైవభక్తిగాని చేసినయడల ఇవిన్నీ అగామి సంచితముగా, నుండును. అనగా మూటగానుండును.

329—ఇట్టి స్త్రీ, పురుషులు ఈ జన్మమందు అనుభవించుచున్న పుణ్యాపాపములు ఈ జన్మమందే శరీరముతో నశించి పోవును. పిమ్మట మఱల ఏజన్మమందు జన్మించుదురో ఆ జన్మమందు ఈపైని ఉదాహరించిన 320 వ సంఖ్యయందు క్రొత్తగా చేసినపాప పుణ్య ఫలములనుభవించుదురు. ఇందుకు సందేహ మేమియు లేదు.

330—॥హె మిత్ర॥ ‹‹శంఠ కావరమున శిరిగే నరులకు దండగయమబాదోరా›› అన్న తత్వజ్ఞానము చెప్పున పైని ఉదాహరించిన, స్త్రీ, చేసిన చర్యకూడ కావరమనబడును.

5 పెంపుడు బిడ్డలవిషయమై

331—గుడిసేటిలలో పుట్టిన బిడ్డలలో కొందరిని భోగము వాళ్లు కొని పెంచుకొని వారిలో చేర్చుకొని యెదరు.

332—అనేకులు బిడ్డలు లేనివారు బిడ్డల మీద ఆపేక్షచే కొని పెంచుకొని యెదరు.

333—ఏబిడ్డనైనను ఒకరియింటపుట్టి, మఱియొకరియింట పెరిగే విషయములో అందుకు తగిన సామెతలు గలవు. అవి అనగా

‹‹ప్రారబ్ధకర్మము అనుభవించక, విడనాడ దెవ్వరికైనను అనవట్టున్ను›› ‹‹యుగాను బంధరూ పేగా›› అనునట్లున్ను, ‹‹మరుమట వ్రాసిన వ్రాతకన్న గలదా›› అనునట్లు—విధి—అని చెప్పవచ్చును.

334—స్త్రీబిడ్డలను పెంచుకునే వారికి దోషములేదు.

335—గుడిసేటులకు పుట్టే బిడ్డల జన్మ 294 సంఖ్యయందున స్వేచ్ఛకర్త అని చెప్పవచ్చును.

ముఖ్యతాత్పర్యం

336—స్త్రీలలో పురుషులలో, దుర్ నడత చర్యలు జరిగించే చర్యలను బట్టి అర్హులైనవారు ఈ దిగువ నుదాహరించిన పేర్లు కలరు.

1 వ్యభిచారమనగా వ్యభిచారిణీ—లంకుటాలు.
2 జారత్వము అనగా జారుడు—లంకుమగడు.
3 చోరత్వము అనగా చోరుడు—దొంగ
4 అనృతము అనగా అబద్ధకుడు—అసత్యమాడేవాడు.

337—పారంపర్యా—స్త్రీ పురుషులు వల్ల జరుగుతూవున్న ఈ పాపిష్టిచర్యలు కలియుగము అంత్యమయ్యేవరకు నశింపవని తలంచవచ్చును పుట్టులు, గిట్టులు, జరుగుతూనే ఉండును. వీటివలన పాపపుణ్యములు, జరుగుతూనే ఉండును.

338—ఈ పాపిష్టి చర్యలను కలుగచేసి కొనని వారే ధన్యులు.

339—జగమునందు సకల—చరా—చర—జంతువులకు నాటి చర్యలకు, అర్హులు పెట్టిన పేర్లేయుగును.

340—ఈ పైని ఉదాహరించిన—3—వ సంఖ్య చోరత్వమున్ను, 4వ సంఖ్య అనృతమున్ను 302 సంఖ్యయందున్న (1) పాపము (3) స్వేచ్ఛకర్త (4) నిషిద్ధకర్త (5) ఆగామి కర్మలో చేరిస్తూ ఉండును.

పురుషుల విషయమై.

341—పురుషుడు పరస్త్రీలతో కూడిన యెడల (1) ఆయుర్హీనత కలుగును. (2) దుఃఖహేతువు గలుగును. (3) ఐశ్వర్యము నంటదు. (4) సముడు కాదు. (5) సరసంబు విరసంబగును. (6) సత్యహారము. (7) సౌఖ్యము కలుగనేరదు. (8) పొందు నాశనమగును. (9) భువిలో శిక్షలు కలుగును. 10 యమునిచే కొరత గలుగును. ఇట్టివన్నియు శాస్త్రముల వలన వినుచు పరస్త్రీలను కోరువాడే పాపివాడనబడును. భ్రష్టుడనబడును.

స్త్రీలవిషయమై.

342—స్త్రీ—పరపురుషునితో కూడిన యెడల (1) చాలా బాధకలుగును. (2) భువిని నపకీర్తి కలుగును. (3) వ్రతము చెడును. (4) బంధుహీనత గలుగును. (5) పొందు నాశనమగును. (6) ఐశ్వర్యము నంటదు. (7) సద్గతి కాదు. (8) భువిలో శిక్షలు గలుగును. (9) యమలోకదండన కలుగును. ఇట్టి వన్నియు పెద్దలవల్ల వినుచు పరపురుషుని భ్రమించినదే భ్రష్టవనిత యనబడును.

1—జారత్వ వ్యభిచారములు కూడి జరిగే చర్యంగును. సంతీర్థ పాత్రించును.

పాపము.

343—పైని ఉదాహరించిన పాపముల వలననే అష్టదరిద్రములు కలుగును, హింసబాధలు కలుగును. నరకవాసము కలుగును. ఇట్టి పాపములను చేయని వారే ధన్యులగుదురు.

కాల అకాల మృత్యువుల విషయమై.

344—పైని ఉదాహరించిన (1) జారత్వము వల్లనున్ను,

(2) వ్యభిచారత్వము వల్లనున్ను (3) చోరత్వము వల్లనున్ను, (4) ద్వేషమనే పగవల్లనున్ను, (5) దొమ్ములాట మొదలైనట్టి వాటివల్లనున్ను, ఈ ఐదింటిలో స్త్రీ—హత్య—పురుషహత్యలు, జరుగుచున్నవి. (6) హత్య జరిగించినవారికి ఇహలోకములోనే విచారణహత్య బహిరంగముగా జరుగుచున్నది. ఈ విషయములో—కాల—మృత్యువనిన్ని—అకాల—మృత్యువనిన్ని, చెప్పుటకు అలవి కాదు. జనులలో కొందరు ఈ విషయమై అకాల—మృత్యువులనిన్ని—కొందరు—కాల—మృత్యువులనిన్ని చెప్పుచు వాదాడెదరు గాని ముఖ్యతాత్పర్యము తెల్పుకొనుటలేదు. కాబట్టి ఈ కిటుకు కనుగొనుటకు వీలు చిక్కదు.

345—కొన్ని గ్రంథముల యందు (1) తాగుబోతుదనము వల్లనున్ను, (2) తిండిపోతుదనమువల్లనున్ను (3) పోకిరితనమువల్లనున్ను (4) దేహబాధవ్యసనమువల్ల, నూతులలో చెరువులలో, గుంటలలో నదులలో పడి చావడము. (5) స్వయముగా హత్యచేసుకొనడము. ఈ అయిదున్ను. అకాల—మృత్యువులని చెప్పియున్నది, గాని ఈ విషయములోనున్ను కాలమృత్యువనిన్ని అకాల మృత్యువనిన్ని, వాదించుటకు శంక గలదు.

ప్రపంచమంతటా మాయవేషధారియై సదా—(ఎల్లపుడు) జగజ్జ్యోతియై ప్రకాశించుచుండే ఆనిరామయము వెలుగులో ఆయా కాలములయందు జరిగేలయస్థితుల కిటుకు అన్వేషకర్తకే గోచరముగా నుండును. లయస్థితి కిటుకు అనగా మానవహత్య చరిత్ర మర్మము అని అర్థమగును. పైని ఉదాహరించిన హత్యవిషయములో ఈ గ్రంథమునందు 118 వ పత్రికయందున్న సంఖ్యలు 235 నుండి 240 వరకు ముఖ్యముగా చూడుము.

పృథివిలో ఈ జన్మమందు
346—జనులకు గలిగే ఫలాఫలములు.

(1)	జనన	మరణములు.
(2)	కష్ట	సుఖములు.
(3)	సుఖ	దుఃఖములు.
(4)	కలిమి	లేములు.
(5)	లాభా	(అ) లాభము.
(6)	జయా విజయము.	అపజయము.
(7)	అష్టైశ్వర్యములు	అష్టదరిద్రములు.
(8)	సంపద్గైశ్వర్యములు	సంపద దరిద్రములు.
(9)	వ్యాధి పీడితులు	భిన్నముగల దేహములు
(10)	సంయోగ	వియోగములు.
(11)	యోగా	(అ) యోగములు.
(12)	అదృష్టము	దురదృష్టము.
(13)	దశ	దుర్దశ.
(14)	భాగ్యవంతుడు	నిర్భాగ్యుడు దౌర్భాగ్యుడు
(15)	నిష్టా	అనిష్టాదశ ప్లస్ పారిభా

వశమున ప్రాప్తించును. గనుక 302 సంఖ్యయందున్న ప్రారబ్ధకర్మలో చేర్చవచ్చును,

కలిమి విషయమ్గా.

347—కోటిక పడగనెత్తినప్పటికి, హెచ్చుగా సంపదలు వచ్చినప్పటికి, ఏనుగ, గుఱ్ఱములు, పల్లకీలు, బండ్లు వగైరాలు ఎక్కినప్పటికి, అష్టైశ్వర్యములు గలిగి, భోగభాగ్యములతో తులదూగుచు ఉన్నప్పటికి, రా. రాజులని రాజులని జమీందారులని, బహద్దరులని.

పుత్రులు, కాలేని విషయము వహించి నప్పటికి, హెచ్చుగా ఐశ్వర్యము న్నప్పటికి, భూరివిద్యలు, శాస్త్రజ్ఞానములు, అనేక భాషలు, సర్వ విద్యావంతులై బిరుదులు వచ్చినప్పటికి, సకలశాస్త్రములు చదివి శాస్త్ర విదులై నప్పటికి (ద్రావిడ, కన్నడ, సంస్కృత, ఆంధ్ర). వ్యాకరణ, పద్యపరిచ్ఛేద పదపరిచ్ఛేద సులక్షణ సారములు తెలిసినవారై నటువంటివి చదివి పండితులై కవిరాయులై నప్పటికి, వేద ఉపనిషత్తుల సార మును సంగ్రహించి బ్రహ్మజ్ఞానము తెలిసినవారై, గురువులై, ప్ర బలి నప్పటికి (జనశ్రుతి) ఇంతటికంటె కలియు బలము లేదని జనులు చెప్పినంత మాత్రమున భ్రమింతక, పూర్వము చేసిన పుణ్యక ర్మ ఫలమువలన వచ్చిన వన్నీ ఇవియన్నియు శాశ్వతములుగావని యు అశాశ్వతములనియు "దృశ్య" కంటితో చూచుచున్నవన్నియు "దృశ్యము" చూడదగినవన్నియు "మిథ్య" అసత్యములని తలంచి "ముక్తి" పొందుటకై (శృతి) (శ్రీ త్యాగరాజ) "రాముని మఱవకువే మ నసా! రాముని మరవకే" అని భక్తులు పాడినటువలెనున్నా "ఈశ్వ రా! పరమేశ్వరా! కరుణించరా" అని పాడినటువలెనున్నా, "నమః శి వాయ మనసా" అనిపాడినటువలెనున్నా, ఈ గ్రంథము నందున్న మంత్రములను పఠించుచు అర్ధ తాత్పర్యములని మరవక, రాత్రిం బగళ్లు, తీరని గలవేళలో త్రికరణ శుద్ధిగా అనగా ఇతర తలం పులు మాని ఏకమనస్కులుగా ధ్యానించుచున్నయెడల మోక్షమా ర్గము లభించి జనన మరణములు నశించును. ఈ విషయమై 91-92 వ పత్రములయందున్న 133, 134 సంఖ్యలను ముఖ్యముగాచూడుము.

లేమివిషయమై.

348—ఈ జన్మమందు ముష్టి వ్యాధి బీదతనముగా నున్న నప్పటికి, అష్టదరిద్రములు కలిగి లేదరికముగానున్నా నిరుపేదరికము గా నున్నప్పటికి (జనశ్రుతి) "గోచికంటె లేమి లేదని పల్కినప్పు,

ఇష్టకంటకదరిద్రము చేయునట్లున్ను" దూలించుకొని ఇవి యన్ని యు పూర్వముచేసిన పాపకర్మ ఫలములని భావించుకొని కాలము గడుపుకుంటూ, ఇవి శాశ్వతములు గావనియు అశాశ్వతములనియు మనము చేసిన పాపములు మనకు కట్టి కుడువక విడుచుటలేదని, దూలించు కొని, భరించక స్మరణ! "శివ!—ఈశ్వర!—రామ! కృష్ణ!—గోవిందా!—నారాయణ! యని పలుకుచున్నయెడల ముందు జన్మమునందు క్షేమము గలుగును.

349—పైని ఉదాహరించిన వ్యాధులు పీడలకములు, ఈ జన్మముతో నశించిపోవును. ఈ జన్మమందు చేసిన భగవత్స్మరణ ముందుజన్మమునందు తలకాచును. పైని ఉదాహరించిన ఉత్కృష్ట కష్టములో నుండి పాపపుణ్యకర్మములు చేసియున్నయెడల అందుకు తగిన జన్మము తెత్తవలసివచ్చును.

350—శివత్వము అనగా బ్రతికియుండు శవము అని అర్థమగును. దేహమనగా శవించే పీనుగు అనబడును. కాక పీనుగు గనుక దేహమని యార్యులు పేరులిడిరి.

2—ఈ భువిలో లక్ష్మాధికారియనిన్ని, భిక్షాధికారియనిన్ని రెండు పేర్లు గలవు.

3—పూర్వజన్మములో చేసిన పుణ్యకర్మవలన ఈ జన్మమందు లక్ష్మాధికారియనిన్ని రెండవది పాపకర్మమువలన భిక్షాధికారియనిన్ని వాటి స్థితినిబట్టి యార్యులైన వారు ఈ పేరులిడిరి.

4—అంత్యకాలములో ఈ రెండున్ను, దేహ పతనముతో నశించిపోవును.

5—ఈ రెండు పేర్లున్ను మరుజన్మమున్ను రాకుండుటకై ఈ జన్మమందే అందుకు తగిన ప్రయత్నములు చేసి కొనినవారే ధన్యులగుదురు. ఇందుకు సమ్మతి.

(16)—శ్లో॥ అజగారియదాలక్ష్మీ ర్నారికేళ ఫలాంబువత్ నిజగారియదాలక్ష్మీ గ్గజభుక్తకపిత్థవత్ అనుశ్రుతి చెప్పున ॥తా॥ భాగ్యలక్ష్మి వచ్చినప్పుడు టెంకాయ యందలి జలము వచ్చి చేర్చును. భాగ్యలక్ష్మి పోవునప్పుడు ఏనుగ భక్షించిన వెలగపండులో గుంజు హరించునట్లు హరించిపోవును. ఇది గ్రహించినవారే తెలివిపరులు ఈ రెండున్ను, శరీరమునకు అనిత్యయములే యనబడును.

మానవ జననము.

251—శ్లో॥ దుర్లభో మానుషో దేహః దుర్లభో పురుషాకృతిః॥
దుర్లభో వ్యాధి గ్రస్తో దుర్లభో స అవయాంగ జనః

అన్నశ్లోకము చెప్పున ఈ కలియుగమునందు చరా—కదిలేటగల జగములో మానవజన్మమెత్తుటయున్ను, అందులో పురుషజన్మమెత్తుటయున్ను, వ్యాధిగ్రస్తుడుగాక యుండుటయున్ను, అవయాంగములలో చిన్నములేక జన్మించుట మహా అరుదు. ఇట్లు జన్మించుట పూర్వజన్మకృతుల సంస్కారము. కృతమనగా చేయుదము. సంస్కారమనగా వాసనాత్రియం అనగా పూర్వజన్మమందు చేసిన ఫలముఅని అర్థమగును.

పద్యావిచారణములు.

252—(1) అస్తితే అనగా — స్త్రీ గర్భములో నుండుట.

(2) జాయతే అనగా — స్త్రీ గర్భమునుండి శిశువు భూమి మీదబడుట.

(3) వర్థతే అనగా — బాలుడు దినదినము వృద్ధిపొందుట.

(4) పరిణమితే అనగా — బాలుడు తలితండ్రులకుముద్దుగా వుచు యౌవనవంతుడగుట.

(5) అపక్షీయతే అనగా బాలుడు వృద్ధాప్యమును బొందిశరీరము దిన దినము క్షీణించుచు వచ్చుట.

(6) వినశ్యతే అనగా క్షీణించుచు వచ్చిన దేహమును విడిచి మరణించుట.

7—శ్లో॥ సర్వస్యగాత్రస్యశిరః ప్రధానం సర్వేంద్రియాణాం నయనం ప్రధానం అనునట్లు దేహమున కంతటికి శిరస్సు ప్రధానం ఇంద్రియము లన్నిటికి కన్నులు ప్రధానము.

353—స్థూల శరీరమునకు అనేకద్వంద్వములు గలవు. వాటిలో ఈ దిగువ నుదాహరించిన ద్వంద్వములు మహాఘోరమైనవిగా నున్నవి. అవిఎవనగా.

1—పుట్టుమూగగా జన్మించుట. 2 బాల్య యౌవన, కౌమార, వార్ధక్యములో మూగవాడగుట.

2—పుట్టుచెవుడుగా జన్మించుట 2. బాల్య, యౌవన, కౌమార, వార్ధక్యములో చెవుడు తనము గలుగుట.

3—పుట్టుగ్రుడ్డిగా. జన్మించుట 2 బాల్య, యౌవన, కౌమార. వార్ధక్యములో అంధకుడగుట.

4—ఇట్టి ద్వంద్వములుగల జీవ జంతువులు ప్రపంచమందు పుట్టుట, పూర్వపాప కర్మదుఃఖములువార ననుభవించడమే కాక ప్రపంచ గోచరమై జ్ఞానము సంపాదించుటకే గాని మరి ఒకటికాదు.

354—(1) మూగవాడు మాట్లాడనేరడు.

(2) చెవిటివాడు శబ్దమును వినజాలడు.

(3) జనమాంధుడు అనగా పుట్టు గ్రుడ్డివాడు.

భూమ్యాకాశము సకల తత్త్వ— తరము లెట్టివో చూడజాలడు.

355—వీరిజన్మము పారిశ్వకర్మమని చెప్పవచ్చును.

356—ఇట్టివారిని జూచి జైవను భగవంతుని స్తుతించుట మేలు కలుగును.

షడూర్ములు.

357—(1) క్షుత్తు ఆకలి (2) పిపాస దాహం (3) నిద్ర (4) శోకము దుఃఖము (5) జననము పుట్టుక (6) మరణము చావు స్థూల శరీరము వీటితో పుట్టినది యగును.

358—ఇట్టి స్థూలాంగంబున, జీవాత్మ—పరమాత్మ—అంతరాత్మ—చిదాత్మ—నిర్మలాత్మ—మొదలగు—పంచాత్మలు—వ్యవించెను. ఇవి గాక పంచభూతములు గలవు. 14 వ పత్రం 1 వ సంఖ్యయున్ను. 24 వ పత్రం 40 వ సంఖ్యయున్ను చూడుము.

359—ఈ స్థూల శరీరముగలవారిలో, కొందరు 1 క్రూర మనస్సుగలవారును, (2) లోభగుణము గలవారును, (3) దురాచారము గలవారును, (4) లేని పోని మాటలు చెప్పెడి వారును (5) మందబుద్ధిగలవారును (6) ॥పా వెంత॥ ఉపకారమునకు అపకారమిచ్చినట్లున్ను భృత్యామునకులో తె పానంచెందునట్లున్ను (7) చేసిన మేలుమరచి ఎదిరించేవారును, (8) అబద్ధమాడుటకు కొంకుటకు నేర్పుగల దురాత్ములును (9) కపటము కలిగి పవిత్రించెడి వారును (10) అసత్యమాడేవారును, (11) భక్తజనుల బాధించువారును (12) గురువు (13) దైవము (14) వేదములను నమ్మనివారును (15) పరమాత్మ లేక విషము పెట్టి చంపేవారును (16) అపమానములు చేసెడివారును (17) నమ్మించి మోసపుచ్చువారును (18) చేసిన కూలి యివ్వక ఇబ్బందులు కలుగజేసే వారును, (19) ధర్మకార్యములకు విఘాతము చేయువారును, (20) యాచకుల తిరస్కరించు వారును (21) ఆశ పెట్టెడివారును (22) మతములను పాడుచేయువారును (23) సజ్జ

నులు నిందించెడివారును, (24) కొండెములు చెప్పెడివారును (25) కీర్తులను పొగడించేవారును 26 పెద్దలను గెద్దలని యవమానించే వారును ఇట్టిమున్నగునట్టి వారికి, దశ నరకభాగములు బాగుగాప్రాప్తి పొందియున్నవని తెలిసికొనవలెను. ఇట్టి వారికి నరకము సంభవించును. ఇహలోకమునందు కీర్తులు పొందరు.

360—(1) నీళ్లలో జాడలను తీయుచేర్పువాడును (2) అక్రలించిన శ్రోత్రియుల నరయువాడును (3) ముగిసిన గర్భ ధారణము గ్రహింపజేసినవాడును కొండలు తీయువారగుదురు.

361—అదిని భగవంతుని మాయవలన, భూతము సృష్టించబడిన తరువాత వారు వారు చేసిన కర్మానుసారమును బట్టి దప్పి స్వర్గ నరకాదులనుకేకి జీవి దశ్యుడవనియుతల వివరము:—

362 (1) మానుష జన్మమందునో,

(2) మృగ జన్మమందునో,

(3) పక్షి జన్మమందునో,

(4) క్రిమిపురుగుల జన్మమందునో,

363—వారి వారి—కర్మానుసారమును బట్టి అయుష్యకలిగి ఏకోయొక జన్మమందు బుట్టుచుండును. ఇట్లుపుట్టిన జంతువులలో మానుష జన్మమై పుట్టినవారిలో వారి—వారి—కర్మానుసారమును బట్టి సుఖఫలములొక్క భోగభాగ్యములు కష్టఫలములొక్క దుఃఖములు కలిగుచుండును. శ్రుతి॥ "అతన్మవతి సర్వభూతాని" అనుశ్రుతినిబట్టి, సకల భూతములను తనవలనే చూచుచు వీటికన్నిటికి నాధాభూతుండైన శ్రీమదఖిలాండకోటిబ్రహ్మాండనాయకుండైన భగవంతుండొక్కడే సృష్టికర్తయని తలచిన మానవులకు కేవలము పరమార్థము సిద్ధించును.

364—ఇదిగాక తపుడు ఇహసౌఖ్యంబులచే మదాంధుండై

కామాంధకారములో మునిగి తుచ్ఛభోగంబుల ననుభవించుచు తన్న ను శాస్త్ర సంకటములను గుర్తెఱుంగక తుదకు గాలము మ్రింగిన మీనంబు మిగుల పరితాపంబు చెందునటువలె తాపము చెందుచుం డును.

365—ఎట్లనగా నొక గ్రామంబున జాలరియొకడు తటా కంబునందలి మీనంబులబట్టనెంచి వలయు పరికరంబులం గొని యాతటాకమునం జారబోసి గాలంబున నొక యెఱ్ఱం గీలించి నీటవైచిన నాయెఱ్ఱమాంసంబునకై యొకమత్స్యం, బటనిటు పొంచి పొంచి తిరుగుచుండుటంగని గాలంబునందు నెట్టి యామి షంబుతో నిట్లనియె:—

366—"వస్తావుపోతావు,నాకొరకు, వచ్చికూర్చున్నాడు నీకొ రకూ పకయువచ్చియున్నాను నీకొరకు, వచ్చినా వచ్చేవు నా కొ రకూ" అనెడు మాటలు నామీనంబు వరకు గొనక గాలమును. మ్రింగి విల విల తన్నుకొని మృతినొందిన చందంబున నీప్రపంచ మునందలి మానవులు పాపకృత్యములను జేయుటవలన తమకు ముందు యమదండన గలుగునని తెలిపియున్నను కామాంధకార ముచే నొడలెఱుంగక తుదకు మిగుల వగచుచు నశింతురు, కాన భగ వంతుని భజింపనేరని నరజన్మంబు వృథాయయి యున్నది.

367—ఎట్టులన ॥గీతపద్యం॥ "చేతులారంగ శివుని పూజింపఁ డేని నోరునొవ్వంగ హరికీర్తి నుడువఁ డేని దయయు సత్యంబులోను గాఁ దలఁపఁ డేని కలుగనేటికి తల్లులకడుపుచేటు." అనుభాగవత ప్రమాణమువలన నరజన్మమెత్తినందుకు పరమాత్ముని నామమును స్మరించి తరించుటకు బదులుగా, సీమంతి[illegible]యములం జిక్కి మిక్కిలి ప్రయాసచే ధనమును సమకూర్చి:—

368—॥కందపద్యం॥ "కానసుభవింప నర్థము, మానవ పతి

పేను గొంతు మరి భాగవతము॥— అనినట్లు లాఘవముచే కాననుభ
వింపలేక యితరుల పాలుచేయుచున్నారు. కాబట్టి:—

369—చ॥ "తను తినుపాము బట్టుకొన తద్వదనంబున నుం
డి యాకలం గని తినసేగు కప్పగతిం గాలభుజంగము తన్నుమ్రింగ
గా॥" అను న్యాయంబున నొక కీటకము సంచరించుచుండ నందొక
ముకటి దానిని దినుటకయి దాని పాహారంబు చేయునప్పుడాగియుం
డు తరి నా రాత్రిగ్రింపనే నివాసంబుగనున్న పన్నగమొకటి యా
కప్పను బట్టి భక్షించుచుండె నా మండూకము తనవోటి చేరువ
సంచరించుచున్న ఫిగాలం బట్టి తినుచున్న గతి దినదినంబును తన
యాయువు క్షీణించుచుండ దెలియక కలకాలమును బ్రతుకుదునని
యెంచి యొకని కలిమికి యోర్వలేక యతనిని కష్టపరచి తాను వృ
ద్ధిజెందవలయునని గోరువానిని దైవము తప్పక శిక్షించుననుశం
దంబును మఱచి దీపమునం బడి నశించు పతంగములవలెనే జను
లు కలిమాయలలోన జిక్కి జగత్కర్తయగు శ్రీహరిని మరచి
ఘోరవాది మహానరకంబు లనుభవించుచుందురు.

370—ఇంతతో సమానమైన మఱియొక ఉపాఖ్యానము గ
లదు. అది అనగా:—

371—శ్లో॥ యథా హి గ్రాహగ్రస్తమండూకో దంశాన్ భక్షితు
మిచ్ఛతి। తథా మృత్యువశో లోకో। భోగాన్ భోక్తుమిహేచ్ఛతి॥

తిండిపోతు.

372 తా॥ పాముచేత చిక్కిన కప్ప, దోమలను భక్షింప
నిచ్ఛయించి నట్లు, మనుష్యులుకూడా తిండిపోతులై తినవారు
ఏదైనా ఉంటే కొందరికి అంతే చాలును. కడుపేవారికి దేవుడు, భా
జనము చూచితే వరి ప్రాణముపోయిన దానిని వదల రనునట్లు, మృ
త్యువుచేత చిక్కియుండు జీవులు అస్థిరమైనట్టియు, తుచ్ఛమైనట్టి

యు, ఐహిక భోగములను అనగా విషయ సుఖములను, అపేక్షిం చుచున్నారు. కాబట్టి విష తుల్యమైన విషయ భోగములను కాంక్షిం పక ముముక్షువుగా నుండి పరమ పురుషార్థమగు మోక్షసిద్ధికై భగవం తుని ప్రార్థింపవలయును.

పాప పుణ్యముల నశింపు.

302 వ సంఖ్యయందున 6 వ ప్రశ్నకు

ఉదాహరణము.

373—ఈ లోకములో మానవజన్మము ఎత్తి అనుభవించుచు న్న పూర్వజన్మపు పాప పుణ్యముల ఫలములు ఈ జన్మమందే శరీ రముతో నశించిపోవును. ఈ నశించిన శరీర ప్రారబ్ధకాలము వరకు జరిగిన దినములలో అంటుకొన్న జీవి మాటల చేయుకర్మములతో నీశ్వరార్పణముని అంటుకొనక యుండెనేని, ఆజీవి బ్రహ్మ ములో ఐక్యమై వైకుంఠ పదవిచెందును. ఈ జీవి పరలోక పదవికి నేగునప్పుడు పరిశుద్ధముగా వెళ్లి చేరవలెను. బాల్యమునుంచి ఏకర్మ లు చేయక భగవత్ స్మరణ చేయుచున్న మొదల అస్మరణ పాపము లకు బదులుగా జీవికి తోడుగా నుండును. ఇందుకు సమ్మతి:—

374—శ్లో॥ "ఎవరు వెంటరారు చూడు, యమునిచేత బడిన నాడు భువిని తాను చేసినట్టి పుణ్యపాపములె తోడు" అనువ ట్లు జీవి పరలోక పదవికేగునప్పుడు భగవత్ స్మరణతోడుగా నుం డునని అర్థం లేదా జీవితో ఈ మాటున్ను చెప్పెను.

375—(2 వది) పరుని పుణ్యకర్మ హెచ్చు పాపకర్మలేనిదాని కల పరలోకమునందున్న 5 మోక్షలోకములలో నొక మోక్షలోక

షములో గల భోగభాగ్యములు గలుగును. ఇవియు శాశ్వతములు గావు. మరల నీ లోకములోన గొప్ప యైశ్వర్యముపొంది, స్త్రీగానో, లేక పురుషునిగానో, జన్మించును.

376—(3 వది) నరుని పుణ్యకర్మ లెగ్గ పాపకర్మ హెచ్చై యుండెననీ, లేక, సమముగా నుండెనేని, వాటి ఫలము లనుభవించుటకై ఈ లోకములో నేదోయొక జీవిగా జన్మించును. ఈ విషయమై పైనిఉదాహరించిన 320, 321 వ సంఖ్యలను చూడుము, మఱియు పునర్జన్మ విషయమై 71 వ పటమునందు చూడుము.

377—జీవునకు పునర్జన్మము గలదు. ఇది సర్వశాస్త్ర సమ్మతమైన పద్ధతిగనుక పైని ఉదాహరించిన వాక్యములను ధారాళముగా నమ్మవలసినదే.

ముఖ్యతాత్పర్యము.

378—జీవి పరలోకమునకు నేగునపుడు పుణ్యపాపములు లేనితో లేక పరిశుద్ధముగా నున్నయెడలజీవి బ్రహ్మైక్యమొంది జనన మరణములు నశింపు చేసుకొనును.

కులమతములు.

379—సా॥ "ఆత్మా సర్వభూతాని" అనునట్లు సర్వభూతములయందు ఆత్మనిండి యున్నది.

380—సా॥ "జన్మనా జాయతే శూద్రః" అనునట్లు, తల్లి గర్భమునుంచి పుట్టిన జనులందరు. శూద్రులనబడుదురు

381—సా॥ "అన్నం పరబ్రహ్మ" అనునట్లు, అన్నమును వ్యర్థ చేయకూడదు.

382—వ॥ బ్రాహ్మణ బాలకులు వడుగు అయ్యే పర్యంతం శూద్రులుగా భావించబడుదురు.

383—స్త్రీలు అందరు అజ్ఞానముతో గూడుకొన్నవారు గనుక నే శూద్రులని చెప్పబడుదురు.

384—శ్లో॥ "జన్మనా జాయతే శూద్రః॥ కర్మణా జాయతే ద్విజః॥ వేదపాఠంతువిప్రాణాం॥ బ్రహ్మజ్ఞానంతు బ్రాహ్మణః"॥

జాతులవిషయమై

385—బ్రాహ్మణః, క్షత్రియః, వైశ్యః, శూద్రః, ఈ నాలుగు జాతులలో బ్రహ్మజ్ఞానము ఎవరైతే పొందుచున్నారో వారే బ్రాహ్మణులనబడుదురు.

386—కలియుగమునందు పూర్వపు ఆయావర్ణములకు తగిన ధర్మానుష్ఠానములును కర్మములును కులమతములు ఏర్పర్చినవి. ఏకముగా చేయుటకు నెవరికీ శక్యముకాదు. కులములు లేవని వాదించుట నిష్ప్రయోజనము. ఎందుకనగా:—

387—ఈ భరతఖండమునందున జనులు వారి వారి వృత్తులను బట్టిన్నీ, సీమ, నిష్ఠలను బట్టిన్నీ కులములు ఏర్పడినవి. యింతే కాని మరియొకటికాదు. ఇందున బట్టి కులభేదములు వాదించకూడదు.

388—కులభేదములు లేవని కొందరు వాక్కువల్ల బోధించటముకాని వారు బ్రహ్మజ్ఞానివలె బహిరంగముగా నడిచి ప్రవర్తనలో లేరు వ్యష్టిగానే యున్నారు.

389—స్వమతము వదలి ఇతర మతములలో ప్రవేశించువారు స్వమతమును గాని, ఇతర మతములను గాని నిందించకూడదు.

390—బ్రహ్మజ్ఞాని మాత్రం అభేదముగా నుండును. తే॥ గీ॥ "జాతిభేదంబు లెంచుటనీతిగాదు॥ జ్ఞానవంతుల జన్మమే జాతంబు॥" ఎందున జూచినా నందు లేకుండగా, పొందియున్నట్టిదే నిత్యమైనట్టి భగవంతుండొక్కడే గనుక ఆయా కులమతములలో నుండి శాంతగుణముతో భగవద్ధ్యానము చేసిన తొందర మోక్షము లభిం

భద్రా! గనుక వారి—వారి—కులములలోనుండి త్రికరణశుద్ధిగా భగవంతుని నామమును స్మరించిన మొదలు ముఖ్యముగా మోక్షము లభించును.

391 క. "వర్ణాశ్రమ ధర్మంబుల
నిర్మల కర్మములఁ జేసి నిఖిల జగత్సం
పూర్ణుఁడు హరియను నాతఁడె
వర్ణింపఁగ భాగవతుఁడు వసుధాధీశా!"

392—వారి—వారి—కులధర్మములు తప్పక చేయుచు సమస్తకర్మములు హరికర్పణచేయువాడు భాగవత శ్రేష్ఠుడగును.

393—మనము సకల మతములను గౌరవింపవలయును.

జాతిభేదములు.

394—ఈ భరతఖండమునందు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర, ఈ నాలుగు జాతులలోనున్న, సముద్రతీరము ద్వీపములలోనున్న జాతులలోనున్న అనేక జాతులు గలవు; వాటికి తగిన భాషాంతరములు, వేరు, మతములు వృత్తులు వేరు, దుస్తులు వేరు, వునికి వేరు. ఈ విషయమై భగవత్ సంకల్పము అనుకోవచ్చును.

395—అడవి మనుష్యులకు దైవ తలంపే లేదు.

ఆస్తిక మతము.

396—(1) ద్వైతము (2) విశిష్టాద్వైతము (3) అద్వైతము.

నాస్తిక మతము.

397—(1) బౌద్ధమతము (2) చార్వాకమతము (3) యోగ సాంఖ్యమతము (4) జైనశాక్తమతము, (5) తార్కికమతము (6) అర్హతమతము (7) పూర్వమీమాంసమతము.

విగ్రహారాధనములు.

398(1) సగుణ అవతార విగ్రహారాధన.

(2) నిర్గుణ అనగా విగ్రహారాధన నిషేధించుట.
(3) సగుణ ఆరాధన (1) బ్రాహ్మసమాజము (2) ఆర్యసమాజము అహమ్మదీయులు ఇవి నూతనమత సమాజములు.

మతములు.

399—(1) శివమతం (2) విష్ణుమతం (3) వైష్ణవమతం (4) వీరవైష్ణవమతం (5) శైవవైష్ణవమతం (6) సాతానిమతం.

400—(1) అయ్యారు వైష్ణవ సన్యాసి.

401—(2) బ్రాహ్మణులు—శివమతస్థులు.

(3)—శ్రీవైష్ణవులు వైష్ణవమతస్థులు.

(4)—కంసాలులు, లేక విశ్వబ్రాహ్మణులు వైష్ణవమతంలో చేరినయెడల సీలామంతులనబడుదురు.

(5) వైశ్యులు లేక కోమట్లు వైష్ణవ మతంలో చేరినయెడల త్రియవరకులనబడుదురు.

(6)—శూద్రులు శివమతం వైష్ణవమతం రెండు తెగలు.

(7)—శూద్రులు వైష్ణవమతములో చేరిన యెడల వైష్ణవులనబడుదురు.

(8)—మాలవాండ్లు వైష్ణవమతములో చేరిన యెడల నిశ్చయ్యులు లేక దాసులు సాతానులనబడుదురు.

(9) మాదిగ వాండ్లు వైష్ణవమతములో చేరిన యెడల వార్తికులు.

గోత్రముల వివరణము.

402—(1) భరద్వాజ గోత్రం (1) కాశ్యపగోత్రం.

403—(1) నేను పౌరాణికుడను, (2) నేను దత్తుకుడను (3) నేను అవధానిని, అనిన విశేష భేదములున్నా, ఇట్టి మొదలైనవి

ఉన్నాము; స్థూలశరీరము అన్నమయకోశము కంటె, సాక్షిస్వ రూపుడగు ఆత్మకు ఎంతమాత్రమున్ను లేదు.

404—ఆ ఆత్మయే శివుడనియు, "శివో" అత్మయనియు, "జీవో" పర బ్రహ్మయనియు, పరబ్రహ్మయే "శివు" డనియు దిగువ నుదాహరించిన శ్లోకార్థం అద్భుత మాయచే సృష్టించిన దేహమును భేదమెంచుటకు వీలు లేదు.

405—కొందరు తోచిందిగా త్రిలోకములకు యజమాన్యు భగవంతుడే అధికర్తయనియు, అందరికి తెలిసి యుండిన్నీ, అతడు సృష్టించిన దేహమును మలినమైనదనిన్నీ, ఇంద్రియములు భేదపర్చ దనియు, నిందించదగదు, శివమతమనిన్నీ విష్ణుమతమనిన్నీ కలహించుట ద్వైత అజ్ఞులు మీరినవారగుదురు.

406 శ్లో॥ మద్భక్తే శంకర ద్వేషీ,
మద్ద్వేషీ శంకర ప్రియః
ఉభయో నరకం యాతి
యావత్ చంద్రదివాకరౌ॥

407 తా॥ విష్ణుభక్తుడుగా ఉండి, శివునిద్వేషించరాదు.
శివభక్తుడుగా ఉండి విష్ణువుని ద్వేషించరాదు.
వీరియిద్దరు చంద్రమార్తాండులు
ఉండేవరకు నరకప్రాప్తులగుదురని—అర్థము.

భగవంతుని.

[illegible]

408—కొందరు హిందూమతస్థులలోనే భగవంతుడు లేడు, జగత్తు లేదు, జీవుడు లేడు, అని అనుకున్నట్లు వింటున్నాను. [illegible]

409—మరియు ఈశ్వరుడు శుద్ధసత్వోపాధి గలవాడగుటను, "జీవుడు మలిన సత్వోపాధి గలవాడగుట వలన నిట్టి తారతమ్యజ్ఞానాది భేదములకు గారణ మైన దనివించుచున్నాను.

410—సూర్య కిరణములు భగవంతునివే గనుక సుగంధ దుర్గంధములను, ఆసూర్యుడే ఆకర్షించుచున్నాడు.

411—ఇదియే గాక ఈ దేహ ఉత్పత్తి ఆయనవల్లనే కలిగినది. ఈ భూతముల దేహ మెంటువంటి దనగా, దుర్గంధ, మలమూత్ర, శుక్ల, శోణిత, మాంసము ఏగాదండము వలె బ్రహ్మరంధ్ర వెన్నెముకల, నరములతో కట్టబడియున్నది. అందుపైని చక్కని చర్మము కప్పబడియున్నది. ఇది అందరికి తేట తెల్లముగా తెలిసియున్నది.

412—ఇట్టి శరీరమునందు గర్భముకలదు. మధురమైనట్టి అన్నపానాదులు భక్షించితోదనే గర్భమందు ఇముడి మలినమై పోవుచున్నది. ఆ మలినమైన మలము, గుదముద్వారానున్ను మూత్రము మూత్రస్థానము ద్వారానున్ను విసర్జనము చేయుచున్నది. ఈ విగర్జాలములు, ఆత్మకు చేయరావు. ఇది యీవత్తు సృష్టికర్తమూర్తే గనుక "ఏకమే వాద్వితీయం బ్రహ్మ" "సర్వం ఖల్విదం బ్రహ్మ" ఆత్మయే "శివు" అనియు "శివ" "ఆత్మ" అనియు, "శివే" "పరబ్రహ్మ" మనియు, "పరబ్రహ్మమే" "శివు" డగుచున్నట్టున్ను, ఆత్మస్వరూపుడగు, శివ-బ్రహ్మము, అపరబ్రహ్మమే నేను అన్నట్టున్ను కలియుగమూడు అంతయు, కలియుగ మంత్యమున, బ్రహ్మైక్యమై యుండుమని ఈమహాను యంతయు సృష్టించిన సృష్టికర్తదేగనుక ఆయన మహాను ఆయనకే తెలుసునని ఈ గ్రంథము యొక్క 10 వ పత్రములో తెలియపర్చబడినది.

413—అట్లు ఆయన చేసిన వస్తువులను తెలుసుకొనుదము

భుజింపరాదు. ఆయన సృష్టించిన దేహమును మలినమైనది. అని చె ప్పుటకున్ను సంశయించుటకున్ను వీలులేదు.

414—ఆయన మహిమచే సృష్టించిన దేహమును స్నాన, పానాదులవల్ల, శుద్ధపరచుచు అన్నపానాదులవల్ల బలపరచుచు వస్త్రములు కట్టుకొని గృహస్థాశ్రమమునుండి అందు అంటి అంటక కామ్యార్థన లోభగుణములు మాని, ఈ గ్రంథమునందు అమనస్క-ములో ముద్రించిన మంత్రములవలన భగవత్స్మరణ రాత్రింబగళ్లు త్రికరణ శుద్ధిగా చేయుటవలన మోక్షము అందేరనుండునని త లంచవలెను. ఇదియే ముఖ్యమైన పని గనుక, వేరే గ్రంథములను బ్రహ్మజ్ఞాన విషయమై చూడవలసిన అవసరములేదు.

415—లోభగుణములను నివర్తిచేసుకున్నవాడె విమలుడు.

స్త్రీలకు పురుషులు రహస్యసంగతులు
తెలుపకుండుటకు సమ్మతి.

415—కుంతీదేవి సూర్యునికి కన్నకర్ణుడు తనకొడుకని ధర్మ రాజునకు తెలపకుందున ధర్మరాజు స్త్రీలకు రహస్య, రక్షణము, లేకుండ శపించుట.

417—సకల లోకములయందు స్త్రీలకు రహస్యమైన విషయమును పరులకు చెప్పక రక్షించుటయందలి శక్తి మనస్సుల యందు కలుగకుండ వలయునని ధర్మరాజు శపించెను. గనుక:—

418—"స్త్రీల నోట యుర్వ్యాగింప దాగ"దన్న పాండవాత్మజుని మనస్సుతో మనస్సు కలిసిన స్త్రీకైనను పురుషుని గుట్టు యివ్వ కూడదు. రహస్య సంగతులు చెప్పకూడదు. చెప్పకూడదు. చెప్ప కూడదు

419—పురుషుడు, స్త్రీలతోనున్ను, పురుషులతోనున్ను, స్త్రీ స్త్రీలతోనున్ను, పురుషులతోనున్ను, వాదాడకూడదు.

మునకు హరిబుద్ధిచే పూజింపవలెం చెప్పుదుము. అటులైన హరి ప్రీతి కలుగును. శాంతి, తృప్తి, గొప్ప సంతోషము కలుగును. ఒక్కరిగా తింటట ఉత్తమమగును. ఒక్కరిగా ఉన్నందున నలుగురు మెచ్చుదురు. అవతరం వారిని దూషించుదురు: ఈ వాక్యములను మనమ్ము యందుంచిన వారు ధన్యులగుదురు.

రాణివాస గృహస్థధర్మమార్గము.

120.—గార్హస్థ్యధర్మమార్గములోనున్న రాణివాస పుణ్యస్త్రీ శ్రీకాలము తమదేహ సౌఖ్యస్థితులను బట్టి కయ్యానుండి లేచి భర్త కన్యాపై నున్నను లేక రాణివాస స్థలమునందు ఎచ్చోట నున్నను, అయినను నమస్కారముచేసి గృహకృత్య పనులు నెరవేర్చుటకై అయనవద్ద సెలవు పుచ్చుకొని పనివాళ్ళవద్ద (శ్లో॥ "శాంతం భావగాం ధురితం మరణం॥" "అన్నవచనము చొప్పున శాంతగుణముతో, ఏకాగ్రయించి యున్న పనులు వారు చేసేవి కంటితో చూచుచు పనులుపుచ్చుకుంటూ॥ శ్లో॥ "నిత్యం సన్నిహితో మృత్యుః కర్తవ్యోధర్మ సంగ్రహః॥" అను ధర్మశ్రుతిని బట్టి తా మృత్యువు ఎల్లపుడు దగ్గరయుండును. కాబట్టి ధర్మమార్గమును చేబూని "శ్లో॥ భక్తి మోక్షము బాపును భక్తి చింతించు భోగభాగ్యము లిచ్చుగ భక్తి బ్రహ్మైశ్వర్యము నొందించును భక్తి సిధ్యానించు వారె ధన్యులగుదురు" అన్న వేద స్మృతిని బట్టి భక్తిని వహించి "స్వామి, చల్లలో వెన్నగలయు నటువలెయున్ను, వ్యాపించు పరమాత్మ యందంట నటువలెనున్ను" గృహకృత్యములు నెరవేర్చుచున్నప్పుడో పనివాళ్ల వల్లనున్ను, గ్రామస్థుల వల్లనున్ను మనరాణిగారు మహాకీర్తియైన మర్యాదగల వారనిన్ని పతిభక్తిగల వారనిన్ని పుణ్యాత్మురాలనీ దైవభక్తిగలవారనిన్ని ఇహలోకమునందు పేరు వహించుచున్న [illegible] పతివ్రతలకంటె ఒక [illegible]

ష్ఠించినా ముక్తి సుఖము ననుభవింపగలడు. మరియు "జనవా కర్మంతు కర్తవ్యం" అని యార్యుల వాక్యము.

గృహస్థ ధర్మమార్గము.

2—గృహస్థ ధర్మమార్గములోనున్న పుణ్యస్త్రీలు ప్రాతః కాలమున మంచి నిద్రనుండి లేచి శయ్యపైనున్న భర్తకు నమస్కార ము చేసి గృహకృత్య పనులు నెరవేర్చుటకై అరుణ వర్ణ కిరణ ప్రభ్యుతని కుడ్డికట్ట నాంచారమ్మను చేతబట్టుకొని ఇండ్లు వాకిళ్లు ఊడిచి పేడతో ఇల్లు వాకిళ్లు కుంచల్లి ముగ్గుపెట్టి పాచిపాత్రలు తు డిచర్చి స్నానము చేసి మడిబట్ట కట్టుకొని జలము తెచ్చి కులాచారపు బొట్టుపెట్టుకొని వంటప్రయత్నము చేసి ఇంటనున్న వారికంద రికి భోజన తృప్తి చేయుట పుణ్యస్త్రీకి విధాయకమగును. పుణ్యస్త్రీ అనగా పునిస్త్రీ స్త్రీ అనియు ముత్తైదువ అనియు పెనిమిటి గలస్త్రీ అనియు అర్థమగును. కుడ్డికట్ట నాంచారమ్మ అనగా చీపురుకట్ట అ నబడును.

3 ॥పద్యం॥ కార్యేషుదాసీ కరణేషుమంత్రీ
రూపేచ లక్ష్మీ క్షమయా ధరిత్రీ
స్నేహేచ మాతా శయనేచ వేశ్యా
షట్కర్మ యుక్తా కుల ధర్మపత్నీ

4—తా॥ (1) ఇంటి కార్యములయందు దాసివలెను, (2) ఆ లోచన యందు మంత్రివలెను, (3) ఇంటియందు లక్ష్మివలెను, (4) ఓ ర్పుయందు భూమివలెను (5) స్నేహమునందు తల్లివలెను. (6) శయనమం దు వేశ్యవలెను. ఈ ఆరింటి నీ రీతి నడిపించుచున్న ప్రవర్తించువారి కులస్త్రీ యనబడును. ఈ విధముగా 185 వ పద్యము మొదలుకొని 187 వ పద్యము వరకు ముఖ్యముగా చూడవలెను.

గృహస్థాశ్రమము.

421—భార్య భర్త లిరువురు ఎక్కడనో పుట్టి ఎక్కడనో పెరిగి అరణ్య ప్రదేశమునందు కాచు యుసిరిక కాయలు, సముద్రజలమునయుండు లవణము చేరి కొట్లు రుచియించునో అట్లే వీరిరువురు ఒక్కటి యగుచున్నారు: సృష్టికర్త చాతుర్యమును ఏమని కొనియాడవచ్చును. భర్త యగువాడు చక్కగా యోచించి ముందు తనకు గలుగబోవుటి మంచిగలదై తనభార్య పుత్రబంధువులయందు ప్రేమగా సంచరించుచు అందరి యందును కరుణగలిగి యుండుటయు ఓర్పుగలిగి యుండుటయు స్నానము చేయుటయు పూజా నమస్కారములు చేయుటయు తమయిష్టప్రకారము వండుకున్న అన్నము కూరలు. వగైరాలు దేవునకర్పణచేసి ఈ గ్రంథమునందున్న అనుబంధములో 37 వ సంఖ్యనున్న మంత్రమును చదివి భుజించవచ్చును.

422—దిగువ నుదాహరించిన ఇతిహాసములోనున్న ప్రకారము తామరాకునందు జలమంటనట్టున్ను, అద్దమునందు రూపమంటనట్టున్ను, కుమ్మరపురుగుకు బురదంటనట్టున్ను, వెన్న జిహ్వాయందంటనట్టున్ను, చింతపండు పైబొబ్బరంటనట్టున్ను వెన్నతో చల్ల యంటనట్టున్ను, చీకటిదీపము నంటనట్టున్ను, ఆకాశమునకు వాయువంటనట్టున్ను, బ్రహ్మవేత్తలు మాయా ప్రపంచమందు నిఖిల వ్యవహారములు చేసి, అంటకుండ నట్లున్ను సంసారమునందు కోపము వచ్చి మాట్లాడునప్పుడు మరియొకరు «పాపాత్మ, ఇట్టి పదక మిడిసిరాలక» అనునట్లు, గాక శాంతముపొంది «సహోర్యము» అనగా భూలోక సంబంధమైన కష్టసుఖములయు అంటి అంటక తాలినొందక యింత ప్రమాణముగా భార్యాభర్త లిరువురు సమాధానముగా సంచరించుట గృహస్థాశ్రమధర్మమార్గమగును. శ్రీ రత్నములో

నవహీనము పురుషుడు స్త్రీకి మనోహరముగా నుండుకొనవలెను. శ్లో॥ "అత్యంతం వస్తుగా భార్యా॥"

423—గృహస్థాశ్రమధర్మమార్గము బిక్షకులకును, అభ్యాగతులకును, పశువులకును, పురుగులకును, జీవనార్థము గలిగియుండును.

424—గృహస్థాశ్రమ ధర్మమార్గములోనున్న మానవుడు తనభార్య యుండగా ॥వైవాహిక నిబంధనమునకు॥ రెండవ వివాహము చేసికొనుట అధర్మమగును. శ్రుతిః ॥భార్యామూలమిదంగృహం॥ అనునట్లు గృహమునకు భార్య మూలము.

17 వ ఇతిహాసము.

425 (1) సీ॥ జలజ పత్రమునందు నలిల ముంటని యట్లు,
అద్దమందున రూపముంట నట్లు,
(2) బురద యాకమ్మర పురుగు కంటనియట్లు,
నాట్యంబు జిహ్వయందంట నట్లు,
(3) భువిచింత పండుపై బొబ్బరంటని యట్లు,
బలుచల్లలో వెన్న గలయునట్లు,
(4) చిత్రభానుందు చీకటి నంట నట్లు,
నాకాశమున వాయువంట నట్లు,

426 (1) బ్రహ్మవేత్తలు మాయా ప్రపంచ మందు,
(2) నఖిల వ్యవహారములు చేసియుంటకుందురు,
(3) రమ్యగుణధామ భద్రాద్రి రామ, నత్య
(4) కామకరుగా లలామ [illegible] భిరాము!

427—గృహస్థాశ్రమధర్మ మార్గమును ఇటువలె నంతరించిన వారే కడతేరగలరు.

(2) బ్రహ్మచర్యాశ్రమము.

428—గృహస్థాశ్రమధర్మము పొందకుండుటయు, వేద శాస్త్రములు చదువుటయు, హరిభజన చేయుటయు, భిక్షాన్నము భుజించుటయు, కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్య, రాగ ద్వేషములు లేకుండుటయు, శాంతి, శమ, దమాది, గుణములు కలిగియుండుటయు, కాషాయవస్త్రములు ధరించుకొని యుండుటయు, ఒకస్థలమునందు నిలకడగా నుండుటయు, నిలకడగా యుండ కుండుటయు, ఇది బ్రహ్మచర్యాశ్రమధర్మములగును.

(3) వానప్రస్థాశ్రమము.

429—వానప్రస్థాశ్రమమును కోరువాడు మహారణ్యము వెళ్లి ఫలపల్లవములు భక్షించుచు, పానీయంబులు త్రాగుచు, కాషాయవసను ధరించుకొని, వెండ్రుకలు జడలుగా కాపించుకొని, విభూది స్థూల శరీరమునందంతట పూసుకొని, కమండలువును, చేత నుంచుకొని, అడవియందు సంసార సంబంధముతో నుండినను, లేక నైనను, శాస్త్రములను చదువుచు సంసారమునందు మితపరివర్తనగా సంచరించును. తపస్విసన్యాసులతో గూడి వర్తించుచుండవలెను. ఇది వానప్రస్థాశ్రమధర్మములగును.

(4) సన్యాసాశ్రమము.

430—సన్యాసాశ్రమమును పొందువారు స్థూలశరీరము నంతంతట విభూది పూసుకొన వలయును రాత్రియందు ఎక్కడనైనను నిమ్మళముగా నుండుకొనవచ్చును. గాని స్థావరముగా నుండకూడదు. కాషాయము ధరించుకొని వెండ్రుకలు జడలుగా గాపించుకొని కమండలువును చేత[illegible]కొని, సూర్య, చంద్రాదులకు వలె లోకముల నంతట ప్రదక్షి[illegible] చేయుచుండవలెను. కామ, క్రోధ, లోభ రాగద్వేషములను తగించి, శాంతి, శమ, దమాది, గుణములను [illegible]వలెను.

431—ఆహారముకొరకు సాహాయ్యమ్మగాని, లేక భిక్షగాని దొరికినప్పుడుసంతోషించకూడదు. దొరకనప్పుడు దుఃఖించవుండకూడదు. సన్యాసులు సంసారము నివర్తించవలెను. ఇందుకు నొకసామెతగలదు. అనగా

432—సంసారి తిరిగి చెడ్డాడన్నా, సన్యాసి తిరగక చెడ్డాడని సామెతగలదు.

433—<u>పండారములుగువారు</u> కావి వస్త్రములు ధరించుకొని భిక్షాన్నము భుజించుట విధాయకము. సంసారములో మిశ్రప్రవర్తనగానుండవచ్చును. సంసారము లేకనైనను నుండవచ్చును.

434—<u>వైరాగులు</u> శాస్త్రములను చూచి ఇతరులకు శకునములు చెప్పుచు జీవించడము విధాయకము.

<u>సాధువులు</u> సన్యాసుల వలెనే ప్రవర్తింతురు.

435—పైనిఉదాహరించిన నాలుగు ఆశ్రమములలో గృహస్థ ధర్మము శ్రేష్ఠమైనదని పెద్దలుచెప్పియున్నారు. గృహస్థాశ్రమ ధర్మమార్గములో నుండి త్రికరణ శుద్ధిగా సృష్టించిన సృష్టికర్త యైన భగవంతుని స్తుతించినయెడల మోక్షము మాత్రముగా లభించును.

436—(1 వది) అరిషడ్వర్గములు ఆరును, (2 వది) రాగ ద్వేషములు పదియును, (3 వది) ఈషణత్రయములు మూడును, (4 వది) గుణములు మూడును, (5 వది) ఆశాపాశములు మూడును, వీటిచర్యలతోకూడా ఈ దిగువ నుదాహరించబడినది.

అరిషడ్వర్గముల చర్యలు.

(1 వ వది)

437—(1) <u>కామమనగా</u> [illegible], తోటలు, సౌఖ్యములు, ధనములు, పశువులు, స్త్రీలు, మొదలగు, వాని నెల్ల-వగా సంపాదించవలెననెడి చిత్తవృత్తి. దీనివలన పరకాంతలను అనేక స్త్రీలను

తెచ్చి చెరపెట్టినంతన, శ్రీకృష్ణమూర్తి వానిని చంపెను. [illegible] షయములను నివర్తించుటకై వైరాగ్యమును విడువ వలయును. [illegible] స్త్రీ, పురుషుని యొక్క అవయవాంగములు అనగా ముక్కు, నోరు, రక్తముతో నున్న, నరకల్యాకేశ, [illegible] మాంసముతో నున్న, మలమూత్రములతో నున్న, దేహము, దుర్గంధములతో, నిండియు న్నదని. శోధించిన యెడల, స్త్రీ, పురుషులయొక్క కామములు న శించుచున్నవి. కామములు నశించిన యెడల పరపురుష పరస్త్రీ గ మనము నుండ నేరదు. గృహస్థధర్మమార్గముగా నుండవలెను న్యా యమునను. పరస్త్రీ, పరపురుష పరియాచకము వలన పాతకము సం భవించునని శోధించవలయును. స్త్రీ, పురుషుడు గృహస్థమార్గ ముగా నుండినను వానిని అంటి, అంటకుండా ఇంద్రియములను ని గ్రహించడము వల్ల శాంతగుణములు గలిగి పరమపదమును బొం దగలరు. ఇంద్రియములకు చిక్కపడనివాడే ధన్యుడు, మనోవ్యా పారములను విడచినవాడే ఘనుడు.

438—(2) క్రోధమనగా కామము చేయునట్టి పనులకు విఘ్న ముచేయు వానిని శిక్షించ వలయునని యుగ్రముగలిగడి చిత్తవృ త్తి. యిందువలన బకాసురుడు ఏక చక్రపురిని వానులగు బ్రాహ్మ ణులను బాధించుచుండ వారల ప్రేరేపణంబున భీముడా రక్కసు జక్కాడెను. అట్టి క్రోధము మిక్కిలి చేటువలననున్ను, మనోనిగ్ర హము వల్లనున్ను, నశింపుచున్నది.

439—(3) లోభమనగా దేహములు అస్థిరమనే వివేకములే కుండున తనకు లభించిన పదార్థముల నితరుల కివ్వకూడదను చిత్త వృత్తి. ఇతరుల వద్ద [illegible] దుర్యో ధనుడు తన [illegible] నగభాగము [illegible]

[illegible] సహోదర తన సైన్యముతో కూడగూడి చేరను
[illegible] ములు స్థిరములు గాదని వివేకము చేరనున్న, స
జ్జన సాంగత్యము చేరనున్న, అట్టి లోభగుణము నశించును.

440—(4) మోహమనగా ఈ మనుష్యులు మోహము అనగా (ధనము) ధనధాన్యములు (దారము) భార్య (పుత్రులు) బిడ్డలు వీనియందు అజ్ఞానము చేత చిక్కి ప్రేమగల చిత్తవృత్తి. ఇందువలన దశరథ మహారాజు తన భార్యయగు కైక యందలి ప్రేమచేత సత్యశీలాది సద్గుణ విశిష్టుడైన శ్రీరాముని భార్యతో వన వాసమునకు పంపి భరతునకు పట్టము గట్టి అందువలన తాను వ్యసనము పొంది మృతిబొందెను, ఇందుకు కారణము కృతయుగమునందు రావణాసురుడు తన లంకలో మునులను, రాక్షసులను హింసించినందున వారి మొఱలిని ద్వాపరయుగమునందు రావణుని సంహరించుటకై భగవానుడు రామావతారమున అవతరించెను. గనుక ఇంద్రియ నిగ్రహము వలననున్న యముని చేత చిక్కినపుడు తన వెంట ఎవరు రారని తెలిసికొనిన మోహము నశించును.

441—(5) మదమనగా సకలసంపదలు గలిగి గర్వాంధుడై సోమి చేసినను చెల్లునని తోచు చిత్తవృత్తి. ఇందువల్ల జమదగ్ని మహా ఋషియొక్క హోమధేనువు వలన కార్తవీర్యార్జున పుత్రులు [illegible] తండ్రియగు కార్తవీర్యుడును, నిర్గర్వ అట్టి మదము నశించుటకు సకల సంపదలు తనకు ఎటువలె వృద్ధియైనవి తెలిసి వలన తెలుసుకొన్న మొదల మదము నశించును.

442—(6) మాత్సర్యము అనగా ఇతరులు తనకంటె ఎక్కువ విద్యయును, ఐశ్వర్యమును [illegible], భోగమును, శరీర బలమును, పరాక్రమము, గలవారై యుండగా వారి మీద ఓర్వ జాలక మండిపడు చిత్తవృత్తి. ఇందువలన కౌరవులు ధర్మజా

చేయు కాలనేమి యాగమందు కృష్ణుని వైభవమును జూచిరోష శ్వాంతమున చక్రాయుధముచేత గిట్టెను. మాత్సర్యము నశించు విధము పూర్వజన్మ సంచితార్థకమును బట్టి వారికి యిట్టి దైశ్వర్యము లభించినది. అనిన్ని యిప్పుడు తాను పూర్వజన్మమందు చెప్పిన ఫలితార్థముకు తగిన ఫలము తనకు ఈ జన్మమునందు లభించినది. అని తెలివిన్ని తెలిసికొన్నయెడల మాత్సర్యము నశించును పునర్జన్మము విషయమై ఈ గ్రంథము నందు తత్వజ్ఞానములో తేటగా తెలియపర్చబడ్డది.

రాగద్వేషములచర్యలు.

(2 వది)

443—రాగమనగా పరస్త్రీ విషయమై గలిగెడు చిత్తవృత్తి రెండవ భవంబునకై కేశియను రాక్షసికి ఈ దిగువ ఉదాహరించిన మడిసిన హిరణ్య కశిపు, హిరణ్యాక్షులు, రావణ, కుంభకర్ణులై సంభవించిన వారిలో రావణుడు, సీతాదేవిని చెరబెట్టినందున విశ్వంభరుండు రఘుకులంబున రాఘవుండై యవతరించి వారిని వధించె ఇంద్రియ నిగ్రహము వలన రాగము నశించును.

444—(2) ద్వేషమనగా వుపకారికి నపకారము చేయవలెననే చిత్తవృత్తి. ఇందువలన, శిశుపాల దంతవక్త్రులు దొల్లి విష్ణుమందిర ద్వారపాలకులు, విప్రశాపంబునం బదభ్రష్టులై, భూతలంబున, హిరణ్య కశిపు, హిరణ్యాక్షులన, దితికి జన్మించి రందుక నిష్టుండైన హిరణ్యాక్షుని, హరి వరాహరూపంబున సంహరించె నగ్రజుండైన హిరణ్య కశిపుండు సోదరుని జంపిన పగకై ద్వేషించినందున నరసింహ మూర్తియైన శ్రీహరిచేత విధతుండయ్యెను, శాంత గుణమువలన, ద్వేషము నశించును,

445—(3) ఈర్ష్యఅనగా నాకువచ్చిన కష్టములు యితరులకు రావలయుననే చిత్తవృత్తి యిందువలన అరుణాక్షుడను నాము తనతో

మానుడను శాంతనకు సుఖములు రాగోరి అతనిచేత ప్రాణములు గోలుపోయెను. పూర్వజన్మ ఫలము యెవ్వరికైనా విడువదు. నకులుడు విరాటరాజువద్ద అశ్వశిక్షకుడయిన విధములను తెలివివల్ల తెలిసికొనినను ఉద్రేకము నశించును.

446—(4)<u>అసూయ యనగా</u> తనకుతగిలిన సుఖములు యితరులకు గలుగ రాదను చిత్తవృత్తి. యిందువలన పౌండ్రక దేశపు రాజు వాసుదేవుడను పేరునాకు దగునుగాని యితరునికి దగునా యనెడు విరోధముచేత వాసుదేవుడయిన శ్రీకృష్ణమూర్తితో మత్సరించి చచ్చెను. పూర్వజన్మఫలమువల్ల అంతకంటె రెడంతలు ఫలముగలుగును, మూఢులు అసూయ తలచుదురేగాని, జ్ఞానులు త లవరు నాకంటె యెక్కువ యితరులకు కలుగవలెననే చిత్తవృత్తి గలవారు ఈర్ష్యపొందరు.

447—(5) <u>దంభమనగా</u> తాను చేసిన పనులు పరులెరింగి హెచ్చుగా మెచ్చవలయునను, చిత్తవృత్తి. యిందువల్ల అపూర్వుడు తనయాగమును జూడుమని దుర్వాసునితో బలికిన అతడు యిదిడంబ మనగా అందుకు అపూర్వుడలిగి దుర్వాసమునిని దూషించి విఫలము నొందెను. గనుక కలిగిన పట్టుకు భుజించుచు, ధరించుచు, యుండడమే యుక్తము గాని యితరులు మెచ్చుటకు యెక్కువ కార్యలు చేసిన యడల తుదకు నష్టము సంభవించును; శాంతగుణమువల్ల దంభము నశించును.

448—(6) <u>దర్పమనగా</u> నేను సర్వవిషయముల యందు సమర్థుడ నాకు సాటియయిన వేఱి యెచ్చోటను లేడను చిత్తవృత్తి. యిందువల్ల త్రిలోక కంటకుడయిన దశకంఠుడు క్రొవ్వి [illegible]వ్వరిని అణచిపెట్టి నాకెవ్వరీడని తిరుగుచుండ విష్ణుదేవుడు శ్రీరాముడై యుదయించి కదనంబున వానిని వధించెను. తనకు దగిన సమర్థ

తమోటుల కలిగినదని వివేకమువల్ల తెలిసికొనిన యెడల, దర్పము నశించును.

449—(7) <u>అహంకారమనగా</u> కోరి నన్ను శిక్షించువారెవరు కొరుకగవా నేను (అహం) పట్టినపట్టు "కొండముట్టేంవరకు వదలనదుము విడిచిపెట్టేట్టి వాడను గాను అని యితరుల నిందించు చిత్త వృత్తి. అహంకారము రజో, తమోగుణములలో చేరి యుండును శాంతిగుణమును పొందిన యెడల అహంకారము నశించును.

450—(8) <u>మమకారమనగా</u> ఇది నాది, ఇదినాకు కావలయును. అనుటయే మమకారము మమకారము లేదనుట జ్ఞానానంద సర్వ పరిపూర్ణ పరబ్రహ్మము నేను కాబట్టి ఈ దేహాది ప్రపంచము ఏదిన్ని నేనుకాను, ఏదిన్ని నాదికాదు. అని తలంచుటే, మమకారము లేక పోవుట, ఈ రెండు భావములే బంధముక్తులకు కారణములు. మమకారము వలన బంధము మమకారము లేక పోవుట దీని లక్ష్యము.

451—(9) <u>కోపమనగా</u> ఒకరు చేసిన పనిమీద సమ్మతించని చిత్తవృత్తి చండప్రచండముగా వచ్చే కోపము పాపముకు కుదురు. శాంతగుణము లభించిన యెడల కోపము నశించును.

452—(10) <u>రోషమనగా</u> శత్రువుని జయించవలెనను చిత్త వృత్తి మరిన్ని, అనేక దుర్వృత్తులు గలవు అవి తటస్థించిన యెడల రోషము కలుగును. శాంతము వలన నశించును. ఇట్టివి ఈ శర్వ రాక్షస ప్రకారము కలిగినవి అని చెప్పకూడదు.

452—మనుష్యుని హృదయము నందు ఇట్టి దుఃఖ విషయములు చిక్కు పెట్టుచుండగా జనుడు అయోగ్యకార్యములను చేయుచుండునుగాని ముదిమి చావులుచేత తనదేహము నశించెడి విషయమును తెలియక అజ్ఞానమందు మునిగియున్నాడు. గనుక, ధన, జం

భోగములు, పొందలగునవి యన్నియు స్థిరములు గావని తలచిన నాడల జ్ఞానముగలిగి అజ్ఞానము నశించి మోక్షమార్గము పొందగలరు.

ఈషణత్రయములు.

(3 వది)

454-(1) ధనేషణ అనగా — ధన సంపాదన.

(2) దారేషణ అనగా — వివాహము చేసికొన్న భార్య.

(3) పుత్రేషణ అనగా — బిడ్డలు.

455—పత్రము. — సంఖ్యనందు చెప్పిన ప్రకారం బ్రహ్మవేత్తలు మాయా ప్రపంచమందు నఖిల వ్యవహారములు చేసి పైని ఉదాహరించిన వాటియందు ఇంటి అంటక సంచరించిన వారు తరతే రగలరు.

గుణములు.

(4 వది)

456-(1) రజోగుణము — విగుల దట్టముగు దుఃఖమును పుట్టించుటకు కారణముగును.

(2) తమోగుణము — అజ్ఞాన యావమును గలిగించుటకు కారణముగును.

(3) సాత్విక గుణము — సౌఖ్యమును బుట్టించుటకు కారణముగును.

ఆశాపాశములు.

(5 వది)

457-(1) మంటి ఆశ — ధనముల సంపాదన

(2) స్త్రీల ఆశ — పరస్త్రీ గమనము.

(3) వస్తువుల ఆశ — పంచలోహముల సంపాదన

వీటియందు 3 —38— పీఠముల 68 సంఖ్యను చెప్పబడిన ప్రకారము నడుచువాడె జ్ఞాని అనబడును.

పంచమలముల

వివరణము.

453—(1) ఆణవమలము (2) కార్మికమలము (3) మాయికమలము (4) మాయేయమలము (5) తిరోధాన మలము

1—ఆణవ మలమనగా బ్రహ్మజ్ఞానము తలంచుచుండగా సంకల్ప వికల్పములను మనస్సుయందు తెప్పించి దానిని మరుగు పర్చును.

2—కార్మిక మలమనగా వేదాంత శాస్త్రవిషయమై ఎవరైనను బోధించుచుండగా శ్రవణముల యందు చొరనివ్వక భేద బుద్ధి గలిగించును

(3)—మాయిక మలమనగా పరబ్రహ్మ విషయిక జ్ఞానవాసనను ఎప్పుడున్ను, తలంచ నివ్వక మానపుచ్చును.

4—మాయేయిక మలమనగా ఎల్లప్పుడు పాపకార్యముల యందు మనస్సును పోనిచ్చును.

5—తిరోధాన మలమనగా పరబ్రహ్మకంటె వేరుగను అనిత్యమైనటువంటి వస్తువులయందు విగ్రహారాధనలయందు భ్రమకలిగించి పుట్టు గిట్టుటలు దుఃఖముల ననుభవింపజేయించును ఈ పంచ మలములు లేనివారే బ్రహ్మజ్ఞానులు వీటిని నివృత్తి చేసికొన్నవారె ధన్యులు ఇట్టి చంచల గుణమును తనలో నున్న అజ్ఞాన నివృత్తి వలనే పొంద మాత్రమున కర్తవ్యము తొడల బ్రహ్మజ్ఞానము పంచు తిరిగానుండును గాని ఇంతటికన్నా వేరొక్క ఉపాయముచేతను కట్టుబడి కుదిరికగా నుండదు.

459—శ్లో॥ విచిత్రా దేహసంపత్తి । రీశ్వరాయ నివేది తరి । పూర్వమేవ కృతా బ్రహ్మ । హస్తపాదాది సంయుతం॥

460—తా॥ మనము జీవించుటకు సాధనముగ, కరచరణా ద్యవయవములతో గూడిన విచిత్రమగు దేహసంపత్తి, భగవదను గ్రహముచే మనకు సిద్ధించెను. ఆయన వలన సిద్ధించిన యీ అవ యవ సహితమైన దేహమును ఆజగన్నాథుని విషయమున వినియో గించక పోతిమేని, మనము దానిని, దుర్వినియోగముచేసిన వార మగుదుము. అందుచే యమదండనకు తప్పదు. కాబట్టి మనము తెలి విగలవారమై వ్యక్తమైన అంహాకార మమకారములను త్రిగా వి. దనాది విషయములనెడి కూరవ్యాగముల బారికి దప్పి శ్రీ వాసుదే వుని పాదపద్మముల నాశ్రయించవలయును. అందుచే మోక్షము సిద్ధించును. 4 వ ప్రకరణ అమనస్కమును చూడుము. చూచి. ధ్యాని భావమును గ్రహించిన వారే ధన్యులు.

దేహము దహించే విషయము.

461—జీవి ఘటమ్ములో ఉండగానే ‹‹దేహతీతి దేహః” అనగా దహింపబడునది దేహమని భావము.

462—ఇందుకు సమ్మతి (1) “అధ్యాత్మికము” ఆత్మవలన గె లిగిన తాపత్రయము (2) ఆధిభౌతికము భౌతికమువలన గలిగిన తా పత్రయము (3) ఆధి దైవికము దైవము వలన గలిగిన తాపత్ర యము. ఈ మూటి తాపత్రయాగ్నివల్ల దేహము దహించబడుచు న్నది. ఈ మూటినిగ్రహించిన వారే ధన్యులు.

463—ఇట్లు దేహము దహించుచు, కాలము కట్టించిన తోడనే 70 వ పత్రములో చెప్పిన ప్రకారము దేహము లయమై పోతున్నది.

షట్కర్మల వివరణము.

364-(1) ప్రారబ్ధకర్మ అనగా—పాపపుణ్యముల మూటగొయ్య ఫలము సుఖ దుఃఖము లనుభవించుట.

(2) స్వేచ్ఛకర్మ అనగా—ఈ జన్మమందు స్వయముగా చేయు పాపపుణ్యములు.

(3) పరేచ్ఛకర్మ అనగా—ఈ జన్మమందు ఒకరివల్ల కలిగిన పాపపుణ్యములు.

(4) అనిచ్ఛకర్మ అనగా—ఈ జన్మమందు తెలియక వచ్చు పాప పుణ్యములు.

(5) నిషిద్ధకర్మ అనగా—పరస్త్రీ గమన నరహత్య పరద్రవ్య చోరత్వము మొదలైనవి.

(6) ఆగామికర్మ అనగా—పూర్వ జన్మమందు చేసిన పాపపుణ్యముల సుఖదుఃఖము లనుభవించుట.

స్వభావము.

365—శ్లో॥ "పితావత్పర పురుషాశ్చ" అనుశ్లోకము చెప్పిన పరపురుషుని తండ్రివలెను శ్లో॥ "మాతృవత్పరదారాశ్చ" అను శ్లోకము చెప్పిన పరస్త్రీని తల్లివలెను. శ్లో॥ "సుతావత్పర యౌవనాశ్చ" అను శ్లోకము చెప్పిన యౌవనములో నున్న పరపురుషుని సుతునివలెను ఎవరూ భావించుకొనుచున్నారో వారు తెలివి పరులనబడుదురు. శ్లో॥ "పరద్రవ్యాణిలోష్టవత్" అనుశ్లోకము చెప్పిన పరద్రవ్యము మంటి పెళ్లవలెనున్ను శ్లో॥ "ఆత్మవత్సర్వ భూతాని" అను శ్లోకము చెప్పిన సకలభూతములను తనవలె ఎవరు చూచుచున్నారో వారే ఉత్తము లనబడుదురు.

విమర్శము.

466—శ్లో॥ (1) ఉత్తమం క్షణకోపంచ,
(2) మధ్యమం క్షణబంగరం,
(3) అధమం అహోరాత్రించ,
(4) కపటీ మరణాంతకః

టీ॥ (1) ఉత్తమం క్షణకోపస్య అనగా సత్పురుషుల కోపం నీటి మీద గీతవలె క్షణమాత్రముండునని అర్థము

(2) మధ్యమంక్షణ బంగరం అనగా మధ్యముల కోపము బంగరం తిరిగేటంత సేపుండునని అర్థము

(3) అధమం అహోరాత్రించ అనగా దుష్టుల కోపం రేత్రి పంతటా నుండునని అర్థము.

(4) కపటీ మరణాంతకః అనగా కపటస్థుల కోపం చచ్చేవరకు నుండునని అర్థము.

467—ఇది కలియుగము గనుక ఉత్తమ సత్పురుషులు చేసే కర్మలు వలె నడుచుచున్నవారే ధన్యులు. మీటిన్నీ జనన మరణాద్యవస్థలున్ను, కించిత్ జ్ఞత్వాది స్వల్పగుణములు కలుగచేసుకొననివాడే ధన్యుడు.

468—మొదటి ప్రకరణము 23 వ సంఖ్యలో ఉదాహరించిన సంవత్సరము నెలలు వారములు దినములు ఆ సాక్షాత్తు పరబ్రహ్మము వలననే ద్వీపముల నందంతటా విశంబరమైనవి యగును.

469—భూత భవిష్యద్వర్తమానములు ఆ పరబ్రహ్మము నందే యున్నవి గనుక సకల—చరా—చరములకు కావలసిన పదార్థము లన్నియు వీటి సృష్టికి ముందే కలుగ చేసియుండెను.

470—భూతాత్మైన బ్రహ్మము మనల నందరిని మన ము చేయు కార్యములన్నిటిని. మనకు ప్రారబ్ధకర్మ వలన సంభవించ బోవువాటిని ఎరుగును. కాబట్టి మనము జాగ్రతగా మనలదము

మహోత్తమము· మనదేహమా! భూతాగ్రము.

471—భూత భవిష్యద్వర్తమానములు అనగా

(1) భూతకాలము—ఇదివరకు జరిగినట్టిది—యైనది.

(2) భవిష్యత్ కాలము—ఇకను జరగబోవునట్టిది—కాగలది.

(3) వర్తమాన కాలము—ఇప్పుడు జరుగుచున్నట్టిది.—జరుగుచున్నది.

తత్వజ్ఞాన శ్లోకములు.

472 శ్లో॥ సత్సంగత్వే నిస్సంగత్వం నిస్సంగత్వే నిర్మోహత్వం
473 నిర్మోహత్వే నిశ్చలతత్వం నిశ్చలతత్వే జీవన్ముక్తి

474 తా॥ సత్సంగత్వే అనగా భగవచ్చింతన గల మహాపురుషుల స్నేహము దొరుకుటచేత నిస్సంగత్వం అనగా పుత్రమిత్ర కళత్రాదులు అంటి అంటక పామర జనులను చేరక యుండుట కలుగును.

475 నిస్సంగత్వే యెవ్వడు పామర జనసాంగత్యము లేక పోవునో నిర్మోహత్వం ధన ధాన్యాదుల యందు గల యభిమానమును విడుచుచున్నాడు.

476 అట్లా నిర్మోహత్వే ధన, ధాన్య, దారా, పుత్రాదుల యందు గల యభిమానమును ఒదిలిన వాడు కాగానే నిశ్చలతత్వం అనగా విషయ రహితుడౌచున్నాడు.

477 ఎవ్వడు నిశ్చల తత్వే విషయ రహితుడౌచున్నాడో నిర్మల జ్ఞానము కలుగును. నిర్మల జ్ఞానము గలిగి సర్వసంగ పరిత్యాగుడగునో యటువంటి వానికి "జీవన్ముక్తినా" సునాయాసముగా విదేహ కైవల్యము చెందగలడు.

478—ఇందు సూత్రార్థాత

(1) సత్సంగత్వం — భగవచ్చింత గలవారి స్నేహితము.

(2) నిస్సంగత్వం — పుత్ర, మిత్రాదులయందు అంటీ అంటక యుండుట.

(3) నిర్మోహత్వం — ధన ధాన్యములు అనిత్య మనితలంచుట.

(4) నిశ్చల తత్వం — విషయ రహితుడగుట.

(5) జీవన్ముక్తిః — నిర్మల జ్ఞానము పరిపూర్ణము.

479 శ్లో॥ 1 జన్మదుఃఖం, జరా దుఃఖం జాయా దుఃఖంపునః పునః
సంసార సాగరం దుఃఖం తస్మాజ్జాగ్రత జాగ్రతః

480 2 మాతానాస్తి పితానాస్తి నాస్తిబంధు సహోదరాః
అర్థంనాస్తి గృహం నాస్తి తస్మాజ్జాగృధ జాగృధః

481 3 ఆశాయాబద్ధతేలోకో, కర్మణా బహుచింతయా
ఆయుః క్షీణంన జానాతి తస్మాజ్జాగృధ జాగృధః

482 4 కామం క్రోధశ్చ లోభంచ, దేహేతిష్ఠతి తస్కరాః జ్ఞాన
రత్నాపహారాయా, తస్మా జాగృధ జాగృధతః

అష్టమదముల వివరం.

483—కులమదం నేను కులముకు ఎక్కువ గల్గవాడనన్ని దర్పించుట బ్రహ్మజ్ఞానము విచారించిన యడల కులగర్వము నశించును.

484—(2) ధనమదం నాకు బాగుగా ధనమున్నదని గర్వించుట తన మనోధనములు, శాశ్వతము గావని ఓడలు బండ్లు అవును బండ్లు ఓడలవును అని తలంచిన యెడల ధనమదం నశించును.

485—(3) బలమదం నే నెల్లయిన పగసాధించెదననుట తన మనో శాంతమును పొందిన యెడల బలమదం నశించును.

486—(4) విద్యామదం నేను మహా పండితుడనని గర్వించుట సరస్వతి వలన విద్య లభించినదని యోచించిన యెడల విద్యామదం నశించును. శాంత చిత్తత గలిగి యుండవలసినది.

477—(5) రూపమదం నేను మిగుల రూపవంతుడననిన్నీ సౌందర్యవంతుడననిన్నీ గర్వించుట. రూప సౌందర్యములు శాశ్వతములు కావనిన్నీ వృద్ధరూపమును తలంచిన యెడల రూపమదం అణుగును.

488—యౌవనమదం నేను యౌవన ప్రాయముగల వాడననిన్నీ గర్వించుట. యీ దేహం స్థిరముగాదని వ్యాధులను గమనించిన యెడల యౌవనమదం నశించును.

489—రాజ్యమదం నాకు చాలా రాజ్యములున్నవనిన్నీ సైన్యము చాలా వున్నదని గర్వించడము యివి యన్ని దైవ అనుగ్రహము వలన పొందినవి. అని తెలిసికొనిన యెడల రాజ్యమదం నశించును..

490—తపోమదం నేను తపస్సు చేయుచున్నానని అన్నపానాదులువిడిచి వాయు భక్షణచే యుచున్నానని గర్వము సద్గురుమూర్తి కటాక్షమువల్ల తపోగుణం సంభవించినది. అని యోచించిన యెడల తపోమదం నశించును.

తను వ్యసనములు.

491—(1) మనోవ్యసనము (2) ధనవ్యసనము (3) రాజ్యవ్యసనము(4) విశ్వాస వ్యసనము (5) పుత్రాన్వహవ్యసనము (6) కలహవ్యసనము (7) తను వ్యసనము (8) సేవకావ్యసనము ఇట్టి వ్యసనములు మనో వ్యసనములనబడును. ఇవి కర్మాధీనత వలన కలుగును.

492—తన్నుతా తెలిసిన వాడు ఇట్టి వ్యసనములను పొందనేరడు. మరిన్నీ తాను చేసినటువంటి సత్కార్యముల వల్లను సద్గురుమూర్తి కటాక్షమువల్ల ఈ వ్యసనములు నశింపగలవు.

లక్ష్మీప్రభావము.

493—(1) విద్యాలక్ష్మి (2) వీర్యలక్ష్మి (3) విజయలక్ష్మి (4) ధాన్యలక్ష్మి (5) ధనలక్ష్మి (6) శాంతలక్ష్మి (7) సౌభాగ్యలక్ష్మి (8) సర్వలక్ష్మి ఈ 8 లక్ష్మి ప్రభావములు తాను పూర్వము చేసిన పుణ్య ఫలమువల్ల తనకు లభించునుగాని మరిఒకరి వల్లకాదు. ఈజన్మమందు చేసిన సత్కార్యములకు గాను దుర్ నడతలకు గాను మరివక జన్మమందు వీటి ఫలము లభించును.

సామెత.

494 (1) మిణుగురు పురుగు సూర్యుని గెలువ వలయు ననియు.
(2) రంకులాడి యరుంధతి పదవికి రావలెననియు
(3) నీటి బుగ్గ సముద్రమును మించవలెననియు
(4) పొగ, మేఘములను మ్రింగవలెననియు
ఎంత ప్రయత్నము చేసినను కానేరదు.

ఎఱుక మఱుపుల
ప్రభావము.

495—ఎఱుక—అనగా జ్ఞాత ఒకవస్తువ తోచుచుండుట.

496—మఱుపు—అనగా ఒకవస్తువు తోచకుండుట.

దృష్టాంతములు.

497—నిద్రయందుండు నపుడు స్థూల శరీరయు యొక్క ప్రతిబింబము కనుబడడము. ఎఱుక అనబడును. లేక మనస్సుచే తెలుసుకొనుట „స్వప్న అవస్థ"

498—నిద్రయందున్నపుడు ఏదిన్నీ తోచకుండుట మఱుపు అనబడును.

లేక మఱుగు „సుషుప్త్యవస్థ"

499—ఈ ఎఱుక—మఱుపులే—సంకల్ప వికల్పములు.

ముఖ్యతాత్పర్యము.

500—చూచిన వస్తువులన్నియు తలంచిన వస్తువు లన్నియు ఎరుక అనబడును. జ్ఞాత అనబడును.

501—చూచిన వస్తువు లన్నియు తలంచిన వస్తువులన్నియు కనుబడనియెడల మఱుపు అనబడు.

502—భ్రమే ఎఱుక అనబడును.

503—బ్రిమ లేనిదే మఱుపు అనబడును.

504—బోధ.

(1) బోధ అనగా	ఒకరి మనస్సునందు పట్టేటట్టు మాటలు చెప్పడము.
(2) బోధ అనగా	కైపు, లేక, నిషా, అనబడును
(3) గురువు అనగా	శ్లోకం ॥గు శబ్దో అంధకారశ్చ. రుశబ్దో తేజముచ్యతే॥ అన్నవచనము చొప్పున ॥గు॥ అనే అక్షరము అనే చీకటిని ॥రు॥ అనే అక్షరము. హరించె వెల్తురు గురువుల అనబడును.
(4) గురుబోధ అనగా	గురువు మాటలను మనస్సునందు పట్టేటట్టు చెప్పడము,
(5) అచల బోధ / వేదాంత బోధ — అనగా	॥ఏక మేవాద్వితీయం బ్రిహ్మ॥ అన్న సూత్రోక్తినిబట్టి బ్రిహ్మమినహా అన్య వస్తువ లేదని తెలియ చేయుట
(6) సన్మార్గబోధ అనగా	మంచిమాటలు మనస్సునందు పట్టేటట్టు చెప్పుట.

(7) దుర్ బోధ అనగా — పెద్దమాటలు మనస్సునందు పట్టి ట్టు చెప్పుట.

(8) కైవు బోధ అనగా — కైవు వస్తువులలో నున్నగుణము లు మనస్సు నరుదు పట్టునట్లు, చెప్పుట.

మాయయొక్క ప్రభావము.

505—(1) సమస్త దేశకాలముల యందును వ్యాపించి యుండి మాయ భగవంతుని గర్భస్థానమున నుండును.

(2)—మాయయొక్క స్వరూపము ఇట్టిట్టిదని చెప్పుటకుం అలవికాదు. మాయే లోకమాత.

(3)—మాయ చరా—చరముల యందు కప్పుకొని యున్నది.

(4)—మాయ యెండ మావులవలె భ్రమింప జేయుచున్నది.

(5)—భ్రమే మాయ, మాయే భ్రాంతి, మాయేము త్రి కాంత.

(6)—మాయను గణించుటకు అలవికాదు.

(7)—మాయ భూమి ఆకాశముల మధ్యను ఆలయము కొని యున్నది.

(8)—మాయ యొక్క స్వరూపము గుణారి కయముల్లు కనుగొనిన వారులేరు.

(9)—మాయ యైనటువంటిది శాస్త్రములలో «అధ్యారోపయుక్తివలె రజ్జువనే త్రాడునను గాని మరియేవస్తువునుగాని సర్పమువలె నున్న, చీకటి కాలమందు పాదములకు, పర్వర్చబడగిలినను సర్పమనే తలంపు కలిగించి భయము కలిగించును.

(10)—మనుష్యులకు జననమరణములయందు దుఃఖావేశము కలిగించును.

(11)—స్త్రీలయొక్క మాయ యిట్టిదే అనుకొనవచ్చును.

(12)—స్త్రీలయొక్క మాయలో పడినవారు కడతేరుట అరుదు

(13)—స్త్రీలయొక్క మాయ గణించుటకు అలవికాదు.

(14) స్త్రీ ఈ మాయను సా॥ ‹‹మాయను నటికే మర్మము లున్నవి›› అన్న సామెత చొప్పున, శాంత, గుణముచే అవ్యయుని యొక్క భక్తివైరాగ్యమనే ఖడ్గముచే ఖండించిన వాడే ధన్యుడు.

మనస్సు విషయమై.

506—మనస్సు యందు రెండు గుణములు గలవు.

అవిఏవనగా

507—(1) ఈ సద్గుణము—మంచిబుద్ధి.

508—(2) దుర్గుణము—చెడుబుద్ధి.

509— సద్గుణ, నిర్గుణములను వర్ణించుటకు అలవికాదు. ఐనను ముఖ్యమైనవి కొన్ని యీ దిగువ నుదాహరించడమైనది.

సద్గుణము విషయమై.

510 (1) మనస్సే సద్గుణములను కలిగించుచున్నది.

(2) మనస్సే దయా ధర్మములను కలిగించుచున్నది.

(3) మనస్సే సంతోష, భోగ భాగ్యములను కలిగించుచున్నది.

(4) మనస్సే భక్తి యందు ప్రేమించ చేయుచున్నది.

(5) మనస్సే మేలు కార్యములు మొదలైనటువంటివి రొనర్పుచున్నది.

(6) మనస్సే సంసార వృక్షమునకు దుంపగానున్నది.

(7) మనస్సే అష్టైశ్వర్యములను కలిగించుచున్నది.

(8) మనస్సే వైకుంఠమును కలిగించుచున్నది.

దుర్గుణముల విషయమై.

511 (1) మనస్సే మహామాయ యనబడును. ఈ మాయే మనస్సు అనబడును.

(2) మనస్సుకు వాత శ్లేష్మాదుల వలన వికారములు కలుగుచుండును.

(3) మనస్సే జనన మరణములు కలిగించును.

(4) మనస్సువల్లనే దుఃఖములు గలుచుండును.

(5) మనస్సువల్లనే సంకల్ప వికల్పములు పుట్టుచుండును.

(6) మనస్సు చంచలమువల్ల పరితపించుచుండును.

(7) మనస్సు ముక్తి కాంతను పొంది భ్రమ, భ్రాంతి, వాంఛ, ఆశ, ఈ నాలుగింటిని కలిగించును.

(8) మనస్సే బుద్ధి, చిత్తము, అహంకారము, మమకారములు 4 గింటిని, అరిషడ్వర్గములు 6 టిని రాగద్వేషములు 7 టిని, అంతఃకరణను ఆవరించువాని లోభాది గుణములుగా మారుచుండును.

(9) మనస్సే నానావిధ కార్యములను జరిపించును.

(10) మనస్సే వ్యాధి పీడితునిగా చేయుచున్నది.

(11) మనస్సే అష్టదరిద్రమును కలిగించుచున్నది.

(12) మనస్సే నరకమును కలిగించుచున్నది

ముఖ్యతాత్పర్యము

ఇట్టి, సద్గుణ దుర్గుణములు గల మనస్సు నానావిధక్కులయందు పరుగెత్తి సంచరించుచుండుటకు యుక్తులు పన్నే నక్కవలెనున్నది, రజ, స్తమో, శాంతగుణములుగలిగిన కుక్కవలెనున్నది, మోహాము

నే మదము పట్టిన ఏనుగవలెనున్ను, ఇతరుల కష్టార్జితమువల్ల లక్షిం చి అఫలమంతా దాచిపెట్టికొనే బద్ధకమునకును దొంగతనమునకును లోభత్వముగలిగే ఎలుక వలెనున్ను, గంతులువేసే కోతివలె నానా విషయములయందు విచ్చలవిడిగా వ్యాపించి తిరుగుచు భ్రమించు చుండే మనస్సును తనలోనున్న ఉచ్ఛ్వాస నిశ్వాసలనే హంససూత్ర మునందు కట్టివేసిన మొదల ఎక్కడికి పారిపోక అక్కడనే నెమ్మ దిగా నుండునుగాని, ఇంతకంటె వేరే ఏ యుక్తి ఉపాయముచేతను కట్టుపడి కుదురు పడదు.

ముఖ్యతాత్పర్యము.

512 (1) జీవము—ప్రాణవాయువు 68 వ పత్రిం 51 వ సంఖ్యనున్న ప్రకారం ఈ జాలమును కనుగొనుటకు నెవరి శక్యము కాదు.

513 (2) జ్ఞాత—ఒకదాని తెలిసి కొనుట లేక గ్రహించుట.

514 (2) మనస్సు-తలంచును. తెలిసికొనును "హితము" మీగా మనస్సు ప్రకారం జరిగించుడి.

515 (3) చిత్తము-మనస్సు కార్యములచేయించును. ఇందుకు "హితము" మీగా చిత్తప్రకారము జరిగించుడి.

516 (4) బుద్ధి—మరి ఇచ్ఛ తలంపు తెలిసికొనుట ఇందుకు "సాధ్యకము" ఏ కార్యము నైనను చేయుటకు నిశ్చయించును. ఈ మూడున్ను సమిధల నెడి ఉడుకలగును.

517 (5) అహంకారము—పాపమునకు కుదురు.

మనస్సు వాక్కు-కంఠ
ద్వారము విషయమై,

518—ఉదానవాయువు మనస్సు, ఇవిరెండున్ను గూడి, ప్రేర

క్షణిచేయగా ఆ రెంటి వలన వాక్కు కలుగుచున్నది. గనుక ఈ రెంటిలో వాగ్దేవి కంటె మనస్సు అధికమైన దగును ఇందుకు సమ్మతి—

419—ఈ శరీరమునందు స్థావర మనస్సనియు, జంగమ మ నవియు రెండుగలవు. ఆ రెంటిలో స్థావర మనస్సు శరీరము నందుండును. జంగమమనను వాగ్దేవివలన గలిగెడి నాగ వాయువుతో చేరిన వర్ణమంత్రకంఠ స్వరములు జంగ మన్నని తెలిసికొనుము.

520—ఆజంగ మనస్సు కంటె వాగ్దేవి అధికమైనదగును.

521—వాగ్దేవికంటె స్థావర మనస్సు అధికమైనది యగును.

422—వీటి కన్నిటికి "జీవి" ప్రధానమైనది యగును.

మనస్సు విషయమై

523—జీవి—అనే జ్ఞాతవల్ల మనస్సు చిత్తముగలుగును. మ నస్సు చిత్తమువల్ల బుద్ధి అనే తెలివిగలుగును. తెలివి అనే జ్ఞాన ము వల్ల భక్తి కలుగును. భక్తివిషయమై ఈ గ్రంధమునయున్న అమన స్కము చూడుము భక్తిని చేకొనినవారే ధన్యులగుదురు.

పాపము విషయమై.

524—మనస్సు అనే చిత్తము అవివేక బుద్ధి తెచ్చును. అ వివేకమనే అజ్ఞానము అహంకారము తెచ్చును. అహంకారము పా పము తెచ్చును. పాపము నరకము జెందించును. అష్టదరిద్రము ద చ్చును, తీరని వ్యాధులు దెచ్చును, పుట్టుగిట్టుటలు గలుగును. ఇది గ్రహించి పాపమును చేకొనని వారే ధన్యులగుదురు.

పద్యము—"పాపమె అష్ట దరిద్రం బిచ్చును, పాపమె చిం తించె హింసబాధలనిచ్చున్" పాపమె నరకము జెందించును. పాప ము చేకొనని వారే ధన్యులగుదురు.

నాలుక విషయమై.

శ్లో॥ "జిహ్వాగ్రే వర్తతే లక్ష్మీః (2) జిహ్వాగ్రే మిత్రబాంధవాః (3) జిహ్వాగ్రే బంధన ప్రాప్తిః (4) జిహ్వాగ్రే మరణంధ్రువం॥"

తా॥ నాలుక వలన సంపత్తు గలుగును. (2) నాలుక వలన చుట్టాలు స్నేహితులు వత్తురు. (3) నాలుక వలన సంకెళ్ల ప్రాప్తి యగును. (4) నాలుక వలన చావును గలుగును.

పుణ్యము లభించే మార్గము.

Charity Bgins At home.

525—గృహస్థా శ్రమి ధర్మమునుండి దారాపుత్రాదులను మిత పరివర్తనగా పోషించుచున్నదే దానము వారికి మించని ధర్మము చేయరాదు. శ్లో॥ "శర్తవ్యో ధర్మసంగ్రహః" అను శృతి చొప్పున అష్టైశ్వర్యములు పొందినవారు.

చేయవలసిన దానములు.

(2) భిక్షుకులకు భిక్షయిడిన దానము (3) ధాన్య, అవరాదులు దానము (4) అన్నదానము (5) పంచ భక్ష్యాదులు దానము (6) జలదానము (7) నవకాయ కూరల దానము (8) కంద మూల ఫలాదుల దానము. 9 సువర్ణదానము (10) ధనదానము (11) గోదానము (12) వస్త్రదానము. (13) గృహదానము. (14) గజదానము(15) అశ్వదానము ఈ దానములు రెండున్ను పాత్రాపాత్ర మెరింగి నడువవలయును. (16) బీదలకు వివాహ నిమిత్తమైన ధనసహాయము (17) పాఠశాల దానము (18)

బీద బాలురకు బాలికలకు విద్య ధన సహాయము (19) గురుబోధ సహాయము (20) వంశావళి గురువులకు యిచ్చే దానము (21) సద్గురువుని పేరు వహించిన వారు యితరులకు ఉపదేశముచే దానము (22) పుస్తకముల దానము వేసవికి వృత్తులు నేర్పిన దానము (23) తాను భిక్షయిడ శక్తిలేక పోయినను భిక్షయిడె స్థలము చూపిన దానము (24) పాత్రల దానము (25) పనిముట్ల దానము (26) ఔషధముల దానము (27) హరికథ, సంగీత, సాహిత్య, నృత్య, వినోదముల సత్కార్యములకు వినియోగ పర్చిన ద్రవ్య సహాయము (28) మృతి బొందిన శవమునకు ద్రవ్యసహాయము (29) కర్మ సహాయము (30) గురువులను వార్ధక్య పెద్దలగు మహనీయులకు స్థలము చూపి దానము (31) ముత్తైదువులకు బాలులకు పసుపు కుంకుమ గంధ, అక్షింత, పుష్ప, ఫలాదులు, పరిమళాదులు, వస్త్ర భూషణ, వగైరాల దానము (32) ఛత్రి, చామర, వింజామర, విసరుకర్రలు, పాదరక్షల దానము (33) గుళ్లు కట్టించే ద్రవ్య సహాయము. ఇట్టి మొదలైనట్టి దానములు, జనులు వారి వారి శక్తి కొలది ఏదానమైనను "ఈశ్వరార్పణ" "బ్రహ్మార్పణ" "రామార్పణ" "కృష్ణార్పణ" యని ఈ నాలుగింటిలో నొక వాక్యము నోట చెప్పుచు, భిక్షదానము యివ్వవలెను. వీటి వలన పుణ్యలోకములో భోగభాగ్యములు కలిగి మరు జన్మములో స్త్రీ గానో పురుషుడుగానో జన్మించి అష్టైశ్వర్యములను పొందగలరు. తాను కర్తృత్వమును శ్లాఘ పాత్రత్వము వహించిన యెడల ఫలము లేదు. ఫలము లేదు. ఫలము లేదు ముమ్మాటికి తెలియ చేయదగినది.

528—పైని ఉదాహరించిన దానములకన్నిటిలో జలదానము మిక్కిలి శ్రేష్ఠమైనది యగును ఎటులనగా జలము దప్పిక తీర్పును. సకల వృక్షాది ఓషధులను అనగా చెట్లు మొక్కలను రక్షిం

వు చున్నది. మఱిన్ని, బావులు చెరువులు, గోనెరులు, త్రవ్వించడము, చలి పందిళ్లు పెట్టడము, గోవులకు తొట్లు కట్టించి నీరు నివ్వడము, బాటసారులకు సత్రములు కట్టించడము ఇవి ఉన్నంతకాలము ఆ జీవికి పుణ్యము పెరుగుతూనే ఉండును. పుణ్యలోకములో భోగభాగ్యములు పొందుచునే ఉండును. ఇవియన్నియు 302 వ సంఖ్యనందు చెప్పిన పుణ్యకర్మలో చేర్చబడును.

సత్వగుణమనగా.

శాంతగుణ ప్రభావము.

527—శాంతము శిరోభూషణ మన్నమాట మఱచి పోయి దుష్కర్మాచరణమునకు దలపెట్టి దుర్గతి నొందుట కూడదు.

(2) హింస యన్న జంతువులను వధించుటయే కాదు. ఇతరుల మనస్సు నొప్పించుటయే హింస.

(3) పూజయన్న నూకలో నోటబలుకుట కాదు. మనశ్శుద్ధి కలిగి చేసిన భక్తియే పూజ.

(4) స్నానమన్న గంగలో మునుగుట కాదు. మనస్సున లేశమైన కల్మషము లేకుండుటే స్నానము.

(5) శుచియన్న మడి బట్టలు కట్టుకొనుట కాదు. బుద్ధిమాంద్యమును వదలి పరిశుద్ధ చిత్తముతో నుండుటే శుచి.

(6) పాండిత్యమన్న వేద శాస్త్రముల నభ్యసించి వివాదములకు బూనుకొనుట కాదు. బ్రహ్మజ్ఞానము పొంది బ్రహ్మానందము ననుభవించుటయే పాండిత్యము కాబట్టి. ముఖ్యముగా శాంతచిత్తత గలిగియుండ వలసినది.

(7) విశ్వామిత్రుడెంతయుడికి పడినను, వశిష్ఠుడెంత మాత్రమును గోపపడక, మనస్సున శాంతతను వహించి యున్నందునగదా యతనికాలాంతరమున సులభముగా జయించినది శాంత

మే బ్రహ్మజ్ఞానము శాంతమే జీవన్ముక్తి. శాంతమునకు సమానమైన సద్గుణ మొక్కటియు లేదు. శాంతిలేని వాని జన్మము నిరర్థకము. మోక్షాపేక్ష గలవానికి మనస్సులో నహంకార మమకారము లెప్పుడు నుండకూడదు. అహంకారమమకారములను భ్రాంతిగా వదులుకొని నిర్మల చిత్తత గలిగియున్న వాడొక్కడే ముముక్షువుగాని యితరులుగారు అహంకార మమకారములెంత పర్యంతము విడువవో అంత పర్యంతము అజ్ఞానాంధ కూపములోనే బడియుండవలసి వచ్చును.

528—సత్వగుణము సుఖము నందు గలుపుచున్నది. ముక్తుడగుచున్నాడు.

529—సత్వగుణము రజోగుణమును తమోగుణమును నణచ గలదు.

530—శరీరము నందుండు సమస్త ద్వారములయందుండు ప్రకాశించుచుండు జ్ఞాన మెప్పుడు కలుగుచున్నదో అప్పుడు సత్వగుణము బాగుగా వృద్ధి పొందియున్నదని తెలిసికొనవలెను.

531—శాంతగుణము పుణ్యమునకు కుదురు కోపము కలుగకుండుట.

532—శాంతమే బ్రహ్మజ్ఞానము.

533—శమమనగా మనోనిగ్రహము.

534—దమ మనగా ఇంద్రియ నిగ్రహము మంచిగుణము.

తమోగుణ ప్రభావము.

535—తమోగుణము వలన కోపము కలుగును. కోపము వలన అహంకార మమకారములు కలుగును. అవివేకము కలుగును, పరాకు, పోమరితనము నిద్ర, మొదలగు వానిచే బంధించును. అత

మానము ప్రాణహాని కలుగును. వీటిని నివర్తించుకొని శాంతి శమదమాది గుణములను పొందిన మొదల మోక్షమార్గమును కనుగొను శక్తి కలుగును. తమోగుణముచే కలుగు కర్మమునకు అవివేక ఫలము కలుగును. యీవిషయమైన పాపపుణ్యములకు ఈ గ్రంథమునందు 71 వ పత్రము 59 వ సంఖ్యను చూడుము.

536—కోపము పాపమునకు కుదురు.

రజోగుణ ప్రభావము.

537—రజోగుణము వలన రాగాదులతో కూడుకొనినదనియు అభిలాషను, అభిమానమున్ను, గలుగ చేయును. రాగమనగా పరస్త్రీ విషయముగా గలిగెడు చిత్తవృత్తి. యిందువలన ప్రాణహాని కలుగును. అవమానము గలుగు ఈ రజోగుణము వృద్ధిని బొందినదగుచుండగా పరద్రవ్యము స్వీకరించుట యందు కనబడు ప్రతివస్తువు సందాశయును గలుగును. యిందువలన రావణుడు దశ్చెను గనుక వీటిని నివర్తించుకొని, శాంతి, శమ, దమాదిగుణములను పొందిన మొదల మోక్షమార్గమును కనుగొన గల శక్తి గలుగును. రజోగుణముచే కలుగు కర్మమునకు దుఃఖఫలము గలుగును. ఈవిషయమైన పాప, పుణ్యములకు ఈ గ్రంథమునందు 71 వ పత్రము 59 వ సంఖ్యను చూడుము.

538—రజోగుణము పాపమునకు కుదురు.

539—తమో—రజో—గుణములను బొత్తిగా వదులుకొని శాంతగుణము కలిగి నిర్మల చిత్తత గలియున్న వాడొకడే ముముక్షువుగాని యితరులు గారు.

540—ముముక్షువు అనగా మోక్షము కలుగవలయునని మొదట కోర్కెగలవాడు సకలమునియును నిశ్చయగలవాడు.

ముఖ్యతాత్పర్యము.

541-(1) శాంతగుణము వలన జ్ఞానము కలుగును.

(2) రజోగుణము వలన విషయాసక్తి కలుగును.

(3) తమోగుణము వలన విపరీత జ్ఞానమును అవివేకమును కలుగుచున్నది.

542-(1) ఇంద్రియముల కంటె విషయములు శ్రేష్ఠమైనవి యగును.

(2) ఆశబ్దాది విషయముల కంటె మనస్సు శ్రేష్ఠమైనది యగును.

(3) ఆమనస్సుకంటె బుద్ధి శ్రేష్ఠమైనది యగును.

(4) ఆబుద్ధికంటె క్షేత్రజ్ఞుడనెడి ఆత్మ శ్రేష్ఠుడగును.

(5) ఇతర వస్తువులయందు గలబుద్ధికంటె ఆత్మ బుద్ధి శ్రేష్ఠమైనది యని లోక ప్రసిద్ధమైయున్నది.

543—ఇందుకు ఇతిహాసము కలదు అదిఅనగా

శ్లో॥ ఆత్మబుద్ధిసుఖంచైవా.
గురుబుద్ధి ర్విశేషతః
పరబుద్ధి ర్వినాశాయ
స్త్రీబుద్ధిః ప్రళయాంతకః

అన్నశ్లోకము చెప్పిన ఆత్మబుద్ధివలననే తెల్లునంగతులు తెలిసికొని ఆత్మలో ఊహించి పరమార్థమును కనుగొనవలయును. ఈ రహస్యమును కనుగొనినవాడే ధన్యుడు వీడె విముక్తుడు.

మాయమాటలు విషయమై

544—వ॥ పురుషులన్నా, స్త్రీలన్నా, మాయమాటలు, చల్లుబడిమాట లాడకూడదు. ఆడినవారు తప్పకూడదు. సా॥ ..మాటతప్పిన వాడు 'మాలవాడు' అను శ్రుతిని బట్టి మాయత్వమైవాం

ది ఏ విషయ మున్నదైనను అడినమాట తప్పకూడదు. వాగ్దత్తము తప్పిన మొదల పాపమునంభవించును. ఇది సత్యము ఇది తెలియక మానవులలో కొందరు యోచించక విజ్జవీగు మాటలాడెదరు తరువాత పశ్చాత్తాపమును తెచ్చుకొనెదరు ఇందువలననే మాటలాడు నపుడు యోచనచే మాటలాడ వలయును. ఒకరిచేత చిక్కుపడకూడదు. చిక్కు పడిన మొదల అప్రతిష్ఠకలుగును. భూమియందు లేశమాత్రమైనను మనకు హక్కులేదు. నాపాలం నా ఇల్లు నాసొత్తు నాతోటలనివాదాడెదరు తుదకు భూమియందున్నంత మట్టుకే గాని (తల్లి గర్భమునుంచి జననమైనప్పుడు తెచ్చినదేమియు లేదు.) అంత్యకాలములో యమచంచులు చేత బడినపుడు పట్టుకపో యేది యేమీ లేదు. ఈ రెండున్ను వృశ్లంకేయని, జనులందరికి తెలిసేయున్నది. తెలిసిన్నీ అందులో కొందరు అజ్ఞానములో పడి జనులను దుఃఖించెదరు. రారాజులకు నహా ఉన్నంత మట్టుకే గాని ఎందుననున్ను హక్కులేదు. తుదకు యోచించగా భూమికి కర్త భగనంతుడే గాని మరి యొకడు లేడు మనముచూచుచుండగా జనులు చేతులు చాచుకు రిక్తహస్తములతో పరలోకమునకు వెళ్లుచున్నారు. జనులుచూచుచుండగా మనము చేతులు చాచుకు రిక్తహస్తములతో పరలోకమునకు వెళ్లుచున్నాము. స్థూలశరీరమును ఈ లోకములోనే దహింప చేయుచున్నారు. ఇంతమాత్రమునకై, మిట్టి పడనేల! మిడిసిరా

మానవపాపములు

లనేల! తుల్లిపడనేల! ప్రజలను దుఃఖించనేల! దౌర్జన్యముచేయనేల! ఇతరులను బాధపెట్టనేల! అవగా రుణములు తీర్పకపోవుట, దొంగపనులు చేయ తలంచుట, ఇతరుల కిబ్బంది కలుగచేయుట ఇతరులసామ్ముహరించుట స్త్రీ—పరపురుషుని గమనించుట పురుషుడు

పరస్త్రీని గమనించుట వ్యవహారములలో మోసపుచ్చుట దురాలోచన చేయుట (కమము దప్పుట అక్రమముగా నడుచుట చండప్రచండముగా కోపము దెచ్చుకొనుట పాపకార్యములకు సమ్మతించుట ఇట్టివి మొదలైనటువంటివి మానస పాపము లనబడును.

చేతులతో చెయ్యబడిన పాపములు.

545—పరస్త్రీలతో భోగించుట, నరహత్యచేయుట కొట్టుట తన్నుట కట్టివేయుట దొంగిలించుట తన పశువుల నితరుల చేలలోనికి విప్పివేయుట చేలగట్లు దున్నుకొనుట ఇతర భూము లపహరించుట ఈశ్వరునితో సమానమైనటువంటి తరాజులో తక్కువ తూనికె తూచుట తాను ఎక్కువ తూనికె తూచుకొనుట 80 తులములకు తగ్గుగల సేరుతో తూనికె తూచుట తాను రయితులవద్ద నెక్కువ వీసెతో తూనికె తూచుకొనుట తక్కువ తూము తక్కువ కుంచము తక్కువసేరుతో కొలత కొలుచుట తాను రయితుల వద్ద ఎక్కువ తూము ఎక్కువ కుంచము ఎక్కువ సేరుతో కొలతకొలుచుకొనుట సిసలుకానిపిచ్చపడులు కొలతలు నుపయోగించుట కొలతలో మోసపుచ్చుట ఇట్టివి మొదలైనటువంటివి చేతులతోచేయు పాపము లనబడును. లేక కాయపాపము లనబడును. కాయమనగా దేహము సిసలుగా తూనికె తూచడము సిసలుగా కొలతలు కొలవడము ధర్మమార్గమగును.

నోటివాచక పాపములు.

546—అసత్యము చెప్పుట అబద్ధము చెప్పుట కఠినముగా మాట్లాడుట దుర్భాషలాడుట దొమ్మి జరిగించుట ఆడిన మాట తప్పుట యిస్తానని ఆశపెట్టుట ఒట్టుపెట్టుకొనుట ఇట్టివి మొదలైనటు

వంటివి వాచకపాపము లనబడును. నోటిమాట పాపములనబడును.

547—ఇట్టి చెడుకార్యములను చేసి, తరువాత పశ్చాత్తాపము పడనేల? ఇడుములు పడనేల? త్రొక్కుళ్లు పడనేల? చింతించనేల? ప్రాణమును అపాయములో తెచ్చుకొననేల? తుదకు అధికారుల యెదుటకు పోనేల, శిక్షలు పొందనేల? ఇహలోక శిక్షలుగాక పరలోకములో యమదండన కూడా కలదు. ఇందుకు సాదృశ్యము—

548—ఈ మాయ ప్రపంచములో జన్మించి కండకావరము వల్ల ఇట్టి తంత్రములచే అపకీర్తి బాధలు నొందుటకంటె, తత్వం “మురహరి నామము ముదముతో దలచుచు ముక్తి బొందవె ఓ మనసా” అనిపాడినట్లు ఈ గ్రంథము నందున్న మురహరి నామమును సంతోషములో భజించుచు ముక్తినొందడము ఉత్తమమగును. తంత్రమనగా—మాయ—మాయ—అనగా—లేనిది—రాని—పోనిది.—

తలిదండ్రులు మొదలైనవారి ప్రభావము.

549—(1) మొదటిది తల్లి (2)వ వాడు తండ్రి (3)వ వాడు గురుడు (4)వ వాడు దైవము.

550—(1) దైవముకంటె పదిమడుగు లెక్కువ గురువు గురువు అనగా (1) వంశావళి గురువు (2) బాల్యములో విద్య నేర్పినవారు గురువు (3) వృత్తిపనులు నేర్పినవారు గురువు (4) కారణ మిచ్చినవారు గురువు.

(2) గురువుకంటె పదిమడుగు లెక్కువ తండ్రి.

(3) తండ్రికంటె పదిమడుగు లెక్కువ తల్లి.

(1) కనిపెంచినందున తల్లి మొదటి దైవము.

(2) పాలి సంతరించినందున తండ్రి రెండవ దైవము.

(3) సన్మార్గములోకి తెచ్చినందున గురువులు మూడవ దైవము.

(4) మోక్షమునిచ్చుట వలన దైవము నాలగవ దైవమని పెద్దలు చెప్పుదురు.

551—నవమాసములు మోసి ప్రసవవేదనచే బాధ పడి తుదకు మహాకష్టముతో కనిపెంచిన తల్లినిన్నీ, నానావిధములైన వ్యథలకు తలయిచ్చిన తండ్రినిన్నీ ఎల్లప్పుడు భార్యయు తానును వారిని సంరక్షణచేసి పూజించుట, ఇహలోకమున కీర్తియు పరలోకమునందు భోగభాగ్యములు కలుగును. ఇట్లునడవని వారికి ఇహలోకమున నపకీర్తియు పరలోకమున యమదండన గలుగును. ఇందుకు సందేహము లేదు.

552 మంచిగుణములు గలవారు.

	పురుషులు.	స్త్రీలు.
(1) భగవత ధ్యానముచేసేవారు.	భక్తుడు.	భక్తురాలు.
(2) సత్యముగా ప్రవర్తించువారు.	నీతిమంతుడు.	నీతిమంతురాలు.
(3) మంచికార్యముల గ్రహించువారు.	బుద్ధిమంతుడు.	బుద్ధిమంతురాలు.
(4) శాంత శమ దమ గుణములు గలవారు.	ధీరశాంతుడు.	ధీరశాంతురాలు.
(5) మంచి చెష్టలు గ్రహించువారు.	తెలివి పరుడు.	తెలివిపరురాలు.
(6) ఆత్మానాత్మలు గ్రహించువారు.	వివేకి జ్ఞాని.	వివేకి జ్ఞాని.

	పురుషులు.	స్త్రీలు.
(7) అహంకార మమకారములు లేనివారు.	శాంతుడు.	శాంతురాలు.
(8) ఒకరి యందు ప్రీతి కలిగినవారు.	దయాపరుడు.	దయాపరురాలు.
(9) ఓర్వంచనలేక పలుకువారు.	నిష్కపటుడు.	నిష్కపటురాలు.
(10) అందరిని సమముగా చూచువారు.	సమదృష్టి.	సమదృష్టురాలు.
(11) ఆపత్కాలమందు ఆదుకొన్నవారు	ఆపద్బాంధవుడు.	ఆపద్బాంధవురాలు
(12) ఒకరి యిబ్బందిని తలంచేవారు.	కనికరుడు.	కనికరస్తురాలు.
(13) సమముగా పంక్తిభోజనము పెట్టువారు.	పక్షపాతము లేనివాడు.	పక్షపాతము లేనిస్త్రీ
(14) న్యాయముగా ప్రవర్తించే వారు,	న్యాయస్థుడు.	న్యాయస్థురాలు.
(15) సంకల్పము వికల్పము కోరికలు లేనివారు.	జ్ఞాని.	జ్ఞాని.
(16) తప్పిదము పొందనివారు.	నిర్దోషి.	నిర్దోషి.
(17) పరులకు ఉపకారముచేయువారు	ఉపకారి.	ఉపకారురాలు.
(18) మనస్సునందు కపటముంచనివారు.	నిష్కపటి.	నిష్కపటి.
(19) పుణ్యకార్యములు చేయువారు.	పుణ్యాత్ముడు.	పుణ్యాత్మురాలు.

పురుషులు స్త్రీలు ఇట్టిమంచి సైజ ఫలితము గలిగి ద్వంద్వములను వర్జించిన వారు ఇహలోకమునందు సౌఖ్యాది ప్రియము పరలోకమునందు మోక్షభోగ భాగ్యములను పొందగలరు.

553 చెడుగుణములు గలవారు.

	పురుషులు.	స్త్రీలు.
(1) భగవద్ధ్యానము చేయనివారు.	పామరుడు అజ్ఞాని	పామరురాలు.
(2) దూషణస్వభావము గలవారు.	అసమ్మతి.	అసమ్మతురాలు.
(3) చెడుకార్యమును పూనువారు.	దురాత్ముఁడు.	దురాత్మురాలు.
(4) మనస్సుయందు కపటముంచువారు.	కపటుఁడు.	కపటురాలు.
(5) ఇమ్మని గొంటిమాటలాడేవారు.	క్రూరుఁడు.	క్రూరురాలు.
(6) న్యాయమును తలంచనివారు.	నీతిలేనివాడు.	నీతిలేనిస్త్రీ.
(7) తప్పితమును పొందినవారు.	ద్వేషి.	ద్వేషి.
(8) ఒకరియందు ప్రేమలేనివారు.	నిర్దయుఁడు.	నిర్దయురాలు.
(9) పంక్తిలో వలి పకము చేసేవారు.	పక్షపాతకుఁడు.	పక్షపాతకి.
(10) మనస్సుయందున్న సంగతి తెలుపనివారు.	కుచ్ఛితుఁడు.	కుచ్ఛితురాలు.

(11) పనులు చేసిన మేలు మరచిన వారు.	విశ్వాసఘాతకుడు.	విశ్వాసఘాతకి.
(12) సత్యము తప్పి మాటలాడేవారు.	అసత్యుడు.	అసత్యురాలు.
(13) దుడుకు పనులు చేసే వారు	దుష్టుడు తుంటరి.	దుష్టురాలు.
(14) కొంటె మాటలాడేవారు.	పలుగాకి.	పలుగాకి.
(15) పోకిరి మాటలాడేవారు.	లుచ్చా	లుచ్చా.
(16) ఘడియకు ఒకతరహాగా మాటాడు వారు.	చపలచిత్తుడు.	చపలచిత్తురాలు.
(17) అసత్యముగా ప్రవర్తించేవారు.	అసత్యుడు	అసత్యురాలు.
(18) ఒకరికి అపకారము చేసేవారు.	కఠినచిత్తుడు	కఠినచిత్తురాలు.
(19) ఒకరితో నొకరు మాట్లాడునప్పుడు క్లేశము తెచ్చువారు.	కల్మషుడు.	కల్మషురాలు.
(20) ఒకరు తెచ్చిన వస్తువును నమ్మనివారు.	అనుమానికుడు అనుమానం	అనుమానకురాలు పెనుభూతము.
(21) పాపకార్యములు చేయువారు.	పాపాత్ముడు.	పాపాత్మురాలు.

పంచమహాపాతకములు.

22—(1) స్వర్ణ స్తేయము (2) సురాపానము (3) గురుపత్నీగమనము (4) బ్రహ్మహత్య (5) మహాపాతక సహవాసము యీ 5ను పంచమహాపాతకములనబడును

23—పురుషులు స్త్రీలు ఇట్టి చెడ్డచేష్టలు మొదలైనటువంటివి చేసుకొన్నవారికి భూలోకములో శిక్షయు యమలోకములో నరకదండనకలుగును.

విషజంతువులు.

(24)—వృశ్చికస్యవిషంపుచ్ఛం (2) మక్షికస్యవిషంశిరః (3) తక్షకస్యవిషందంష్ట్రా (4) సర్వాంగందుర్జనేవిషం. తా (1) తేలునకు తోకయందును (2) ఈగకు తలయందును (3) పామునకు కోరలయందును (4) దుర్జనునకు సర్వాంగములయందు విషముండును జంతువులకు వీటివలన మృత్యువుగలుగును జంతువులవలన వీటికి మృత్యువు గలుగును వీటికిన్ని జంతువులభయముగలదు. జంతువులకున్ను వీటి భయముగలదు.

పరువువిషయము.

25-4—జనశృతి॥ (1) పరువుపోగొట్టడమే—స్త్రీ
(2) పరువుతేవడమే—స్త్రీ.
(3) పరువుపోవడమే—స్త్రీవల్ల
(4) పరువురావడమే—స్త్రీవల్ల

5—అది గ్రహించి పరువుతోనున్నవారే స్త్రీలు. ఈ జగమునందు పరువు అనేవస్తువే మహాగొప్పదియగును. ఇట్టి పరువును సంపాదించుకొన్నవారే ధన్యులు జగమునందు పరువుగలవారనిన్ని ఆరిందాలు అనిన్ని పేరు వహించినవారే ధన్యులు.

6—పరువు పురువు లేనివారు జగమునందుండి ప్రయోజనము లేదు.

7—పరువుపోవడం క్షణమాత్రం పరువురావడం దినాలకేరట.

8—పరువు ఎట్లువచ్చును. మంచి నడతవల్ల వచ్చును.

9—అరిందా అనే పేరుపెట్టవచ్చును. సత్వర సాంగత్యముకల్గి వచ్చును.

పుత్ర—పుత్రీ—సంతానము విషయమై

10 జనులలో సంతానములేదని కొందరు వ్యసనమునొందుచున్నారు. కొందరికిసంతానము కలిగినంతో షించుచున్నారు. కొందరికి సంతానము కలిగి దుఃఖము నొందుచున్నారు. తలిదండ్రులకు సంతానము వలన హింస ప్రాప్తి కలుగుచున్నది. ఇట్టి సుఖదుఃఖములు మనము చూచుచున్నాము గదా? ఇందుకు నస్మృతి—

11—శ్లో॥ ఏకోపి గుణవాన్ పుత్రో దుష్టైర్న శతైరపి॥

12—టీక॥ తలిదండ్రులను పోషించను ఆయుష్షు కలిగిన కుమారుడొక్కడే చాలును కీర్తివహించను కుమారుడైనను ఒక్కడే చాలును దురాత్ములైనవారు నూరుగురున్నను నేమి ప్రయోజనము ఇట్టివారివల్ల తలిదండ్రులకు హింస ప్రాప్తులు కలుగును ఇందుకు నిదర్శనము.

13—ఏకచంద్ర ప్రకాశేన నక్షత్రైః కిం ప్రయోజనం॥

14—టీక॥ ఒక చంద్రుడుదయమైన లోకమంతా ప్రకాశింపుచున్నది. అచంద్రుడు లేక నక్షత్రము లెన్నియున్నను ప్రయోజనమేమిటి? కుదాక ఇది యంతయు తలిదండ్రుల ప్రారబ్ధకర్మమని ఎంచవచ్చును.

శ్లోకములు.

15—శ్లో॥ వేదమూలమిదం బ్రాహ్మణ్యం భార్యామూలమిదంగృహం కృషిమూలమిదంధాన్యం॥ ధనమూలమిదంజగత్.

తా॥ బ్రాహ్మణులకు వేదమేమూలము. గృహమునకు భార్యమూలము. ధాన్యమునకు కృషిమూలము. జగత్తునకు ధనమే మూలమని తాత్పర్యము.

శ్లోకములు

556—శ్లోకం॥ అనభ్యాసవిషంశాస్త్రం అజీర్ణే భోజనంవిషం దరిద్రస్యవిషంగోష్ఠీ. వృద్ధస్యతరుణీవిషం.

తా॥ అభ్యాసములేనివానికి శాస్త్రమేవిషము. అజీర్ణముగా యున్నప్పుడు భోజనమేవిషం. దరిద్రునకు వినోదగోష్ఠియేవిషము. ముసలివానికి పడుచుపెండ్లామేవిషము.

557—శ్లోకం॥ కోకిలానాంస్వరోరూపం॥ పాతివ్రత్యంతుయోషితా విద్యారూపంకురూపీణాం॥ క్షమారూపంతపస్వినాం.

తా॥ కోవిలకు స్వరముగూపము. స్త్రీలకు పాతివ్రత్యమురూపము. కురూపికి విద్యరూపము. తపస్వులులకు క్షమరూపము.

విద్యార్థులవిషయమై.

558—(105వ పత్రము 188వ సంఖ్యయందు చెప్పినప్రకారము తల్లిగర్భమునుంచి శిశువుగాజనియించి తల్లిపాలుత్రాగి పెరిగి బాల్యావస్థనుంచివెడలి యవ్వనదశపొంది తలితండ్రులు అన్నదమ్ములు అప్పచెల్లెళ్లు ఇంకాయింతబద్ధబంధువులు మొదలైనవారితోనున్ను పాఠశాలకువెళ్లుచు పాఠశాలలోనున్న ఉపాధ్యాయునితోనున్ను బాలురతోనున్ను కలహించక వారికిఅనుకూలముగా ప్రవర్తించుట విద్యనేర్చుకునే విద్యార్థులకు విధాయుకమైయున్నవి. ఇట్లుప్రవర్తించినచో తల మంచిసుగుణముగల విద్యార్థులనేపేరువహించగలరు. విద్యార్థి అనగా బడిలోచదువుకునేచిన్నవాడని అర్థము. విద్యార్థులనగా బడిలోచదువుకునే చిన్నవాళ్లనబడుదురు ఉదిగువనుదాహరించిన 560వ సంఖ్యలో చెప్పినప్రకారం ఉపాధ్యాయునివల్ల సకల విద్యలునేర్చి సంపన్నులైనచోమొదల ఇహలోకమునందు కీర్తిపొందగలరు. ఇందుకొక పద్యము. గీ॥ విద్యధనమివ్వ తొలగక వెలయజేయు, బంధువుల గూర్చు స్నేహిత వశ్యకరముగను। వైహికాముష్మిక సుఖములన్ని

కపరచు। గానమనుజుడు విద్యకై గడగవలయు॥శ్లో। శే॥ విద్యాతురాణాం నన్నిద్రానవాహారంఅను శ్లోకము చొప్పున విద్యయందుగాని ఈగ్రంథమునందున్న బ్రహ్మజ్ఞానము యందుగాని అపేక్షగలవారు నిద్రాహారములందు అంతగాప్రేమించరు. ఇట్లా కష్టపడి విద్యనేర్చిన మొదల ఇహిమా ముక్తిసుఖము లనుభవించగలరు. అనగా ఇహపరలోకము లందుగల భోగభాగ్యములు పొందగలరు. ఇందుకునిదర్శనము ॥శ్లో। అభ్యాసానుసరీవిద్యా। బుద్ధి కర్మానుసారిణీ ఉద్యోగానుసారీలక్ష్మీ। ఫలంభాగ్యాను సారిణీ ॥తా॥ అభ్యాసము వలన విద్యవచ్చును. కర్మానుసారముగా బుద్ధికలుగును. ఉద్యోగానుసారముగా నైశ్వర్యము వచ్చును. భాగ్యానుసారముగా ఫలముగలుగును. గనుక ఈగ్రంథమును నమ్మిన వారు పావనులగుదురు. మోక్షమటచేతనుండును. ఇందుకు సందేహమేమియు లేదు.

గురుబోధ

జీవిముక్త- లక్షణము.

559—పింఛోత్పత్తిలో 60 వ పత్రం 49 వ సంఖ్యయందు వివరించిన ప్రకారం తల్లిగర్భములోనున్న పిండమునందున్ను గుడ్లలోనున్ను మృగములలోనున్ను పక్షులలోనున్ను ఇతరపురుగుల స్వరూపములలో నున్ను స్త్రీ—పురుష నపుంసక స్వరూపములు కలిగియున్నవి. జీవి పూర్వజన్మ ప్రారబ్ధసంచిత కర్మములను బట్టి గూడుమార్చి గూటిలో ప్రవేశించినపుడు దేహమందు గలస్త్రీ—పురుషనపుంసక రూపములను తావనిగ్రహం సకొనుముగాని ॥జీవి॥ మాత్రం స్వరూపములు లేవు.

560—॥జీవి॥ విషయములు 20 వ పత్రం 28 వ సంఖ్యయందు వివరించిన ప్రకారం పరమాత్మ ప్రతిబింబమగును.

జీవియొక్క నామములు.

561—(1) జీవి (2) చిత్తుజీవాత్మ జ్ఞానస్వరూపము విద్యయనబడును

562—(1) జీవాత్మ (2) పరమాత్మ (3) అంతరాత్మ (4) చిదాత్మ (5) కమలాత్మ (6) నిర్మలాత్మ (7) ఆత్మ—బుద్ధాత్మ—జీవుడు—ముక్తాత్మ—శివుడు.

563—(1) ఆపోజ్యోతి (2) జీవనజ్యోతి (3) పరంజ్యోతి (4) జ్యోతి.

564—(1) రాజహంస (2) హంస (3) జీవహంస (4) పరమహంస, (5) రాయంచ.

565—(1) ప్రాణము (2) ప్రాణవాయువు (3) ఉచ్ఛ్వాస (4) నిశ్వాసలు ఇవియన్నియు లెక్కించగా 22 నామములగును.

లక్ష్యార్థము కనుబడని వస్తువ.

566—"జీవి" శరీరము నంతటా వ్యాపించియుండును. ఘటము ప్రకృతి కాయము స్థూలశరీరము శరకీము అనగా దేహము "ఓం" కారస్వరూపము అవ్యక్తమని చెప్పబడును.

567—ఈ జీవి ఏ తాను చేసిన పాపపుణ్యములు అంత్యకాలమందు తాను సాక్షిరూపముగా యముని ఎదుట నిలవబడి తెలియచేయును. అందుకు తగిన ఫలములు అనుభవించును.

568—సాంఖ్యమన్న శరీరలక్షణమునందు 17 వ పత్రములో 7 వ సంఖ్యయందు వివరించిన ప్రకారము "అవ్యక్త" తత్వమువలన ఏర్పడిన 25 తత్వములతో "సత్తు" "చిత్తులు" రెండున్ను చేరి శుక్లముచే వ్యాపించి "పిండోత్పత్తిలో" చెప్పినట్లు స్త్రీ మర్మస్థానము నుంచి పురుష రూపముగానో స్త్రీరూపముగానో జన్మించి తాను తల్లిగర్భములోనుండి ధ్యానించిన పరాత్పరుని దివ్యజ్ఞానమును మ

అది 69 వ పత్రములో వివరించిన ప్రకారం పటితనములో 6 సంవత్సరముల ప్రాయములో ఉండగా గురువు వలన విద్యాభ్యాసముపొంది పూర్వజన్మములో తాను చేసిన ప్రారబ్ధసంచిత కర్మమును బట్టి సకలవిద్యలు నేర్చి సంపన్నుండై గృహస్థాశ్రమ ధర్మమార్గము నమిత పవిత్రముగా సంచరించుచు "వేదపారాయణ విప్రాణాం" అన్నశ్లోకము చెప్పిన యిందున్న వేదాంత వాక్యములను గ్రహించి "బ్రహ్మజ్ఞానంతు బ్రహ్మణాః" అన్నశ్లోకము చెప్పిన అమనస్కమనే బ్రహ్మజ్ఞానము సద్గురువు వలన పొంది బాల్య యౌవన కౌమార వార్ధకములలోగాని "విద్యాతురాణాం ననిద్రా నహారం అన్నశ్లోకముచెప్పిన విద్యయందు అపేక్షగలవాడు నిద్రాహారమును తలంచ నటువలె ఇవి అన్నియు గ్రహించి తనను పుట్టించిన భగవంతుని తలంచుచు బ్రహ్మము కనుగొనినవాడే మానవుడనబడును బ్రహ్మప్రాప్తికలుగగలదు.

569—దూషణ, భూషణ తిరస్కారములు రక్తమాంసములు గల మానవ శరీరమునకేగాని "జీవిఅనే ఆత్మకులేవు అయితే" "జీవిఅనే ఆత్మకు" పుణ్య—పాప—కర్మములనుబట్టి (1) పరలోకమునందు 6 మోక్షలోకములు గలవు అందున భోగ, భాగ్యములును, (2) యమలోకమునందు 6 గలవు అందున యమదండనయున్ను, (3) ఇహలోకమునందు అనగా ఈ భూలోకమునందు జనన మరణములు రెండున్ను దుఃఖ సుఖములు రెండున్ను, గలవు. ఇవిమూడియుతప్పవు అయితే "జీవి" తనపుణ్యాధిక్యముచేత బ్రహ్మములో ఐక్యమైనమొదల జనన మరణములు దుఃఖ సుఖములు, నశించును.

570—కొందరు మానవులు, దేహము దహనమై పోయున్నదనిన్ని, ప్రాణ, గాలిలో కలిసి పోవునని చెప్పుదురు. ఇది పిచ్చిమాటలు, వీరే పామరులనబడుదురు. పైని ఉదాహరించిన పటిలో

కథలు ఈ గ్రంథమునందు ముద్రించబడెను. తరచి చూడుము.

571—నానావిధ శాస్త్రములను చదువవలయు ననెడి భ్రాంతిని విడిచిపెట్టి తత్త్వవిచారణము చేసి ఆత్మయే సత్యమను పరబ్రహ్మమని తెలియగవలయును.

572—యజన, యాజన, అధ్యయన, అధ్యాపన, దాన ప్రతిగ్రహ, స్నాన, సంధ్య, జప, తపహోమ—నేమ—యాగ—తీర్థయాత్రాది సకల సత్కర్మములు చేయుట వలన తత్త్వజ్ఞానము కలుగజాలదు. ఆత్మానుభవము గలుగజాలదు.

573—సకలవిద్యలు చదివినందున ఉదరపోషణ కొఱకేగాని ముక్తిపొందజాలరు. ఈ దేహమునందున్న ఆత్మను అంతరంగ దృష్టివలన కనుగొనినయెడల ముక్తిపొందగలరు. అంతరంగ దృష్టి అనగా ఆత్మలో ఊహించి చూచుట. మరిన్ని మనోనేత్రమనబడును.

574—దేహమునకే బాహ్య శౌచమనే స్నానాదులు కావలయునుగాని "జీవిఅనే ఆత్మకు శౌచమనే స్నానాదులతో పనిలేదు. దీనికి అంతర పరిశుద్ధజ్ఞాన స్నానమే ఉచితమైయున్నది. దేహస్నానాదుల వలన ఆత్మ పరిశుద్ధుడగుచున్నాడనుట వృథా భ్రమ. స్నానములు బాహ్య దేహస్వాస్థ్యమునకేగాని అంతరాత్మ స్వాస్థ్యమునకుకాదు. "జీవిఅనే ఆత్మకు" జ్ఞానశౌచమే స్వాస్థ్యము. మరిన్ని ఆత్మజ్ఞాన శౌచమువలననే పరిశుద్ధుడగుచున్నాడు. ఇందుకు సాదృశ్యము!

575 క. "శౌచములు రెండు తెరగుల్ దనరు ప్రసిద్ధి,
మృత్తికాజలముల చేత మెరయు బాహ్య
ములు నాభ్యంతరము శౌచమునగ భావ
శుద్ధియని కన దలియింత్రు బుద్ధిమంతులు"

576—తా॥ బాహ్య పరిశుద్ధమని అంతర పరిశుద్ధ మనే తే
క భావపరిశుద్ధమని రెండు విధములు.

577—తా॥ బాహ్య పరిశుద్ధమనగా మృత్తిక అనగా విభూ
తిచేతను జలముచేతను చేయబడునది బాహ్య పరిశుద్ధము. అంతర
పరిశుద్ధమనగా కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్య,
రాగ, ద్వేష, 'దంబములతోనున్న, ఆవణ, కార్మిక, మాయిక,
మాయేయ తిరోధినములనెడు పంచమలములు మొదలైన దుర్గుణ
సంఘములతోడను కూడక, మనస్సు నిర్మలమైయుండుటే అంతర
పరిశుద్ధమని విజ్ఞానసంపన్నులగు పండితులు పలుకుదురని తాత్ప
ర్యము.

578 శ్లో॥ ఆశయాబద్ధతే లోకః । నిరాశా పాశబంధకః॥
అత్యాశా పరమందుఃఖం । నిరాశా పరమం సుఖం॥

అనుశృతివలె భిక్ష, భ్రాంతి, వాంఛ, ఆశ, వీటియందు
మితపరిమాణముగా సంచరించినవారే ధన్యులు లేక వీటియందు మి
తపరిమాణము తప్పి అక్రమమునుబట్టి అధికముగా దురాశ వాం
ఛచేసినయెడల కలిగేనష్టము యింతంత యనిచెప్పుటకు అలవికా
దు. స్వల్పవిషయములలో పైతము యథార్థముగా నుండవలయును.

579—సి॥ జీవుడు॥ తనపుణ్యాతిశయమువలన తన్నుతానెరిగి
నవుడు సంసార—సుఖ—దుఃఖములు నిత్యములుగావనియు, సక
లప్రపంచ పదార్థములు అనిత్యములనియు, చెడుకర్మలను చేయుట
అజ్ఞానమనియు అట్లు ఊహించి, ॥శృతి॥ "అజ్ఞానతిమిరాంధస్య
జ్ఞానాం జనశలాకయా" అనునట్లు అజ్ఞానమనే చీకటిని జ్ఞానమనే వె
లుతురువలన పోగొట్టుకొని మోక్షమును కోరువారు సంసార సము
ద్రమునందు అపవర్తనగా సంచరించుచుందురు.

౫౮౦—అవివేకమువలన అజ్ఞానము, అజ్ఞానమువలన నేను, నాది అనెడి కర్తృత్వ శ్లాఘ ప్రాధత్వములనెడి అభిమానము, అభిమానమువలన కామ, క్రోధాదులు, రాగద్వేషములు వీటివలన అనేక చెడుకర్మములు చేయుచు "జీవాత్మ" జనన, మరణములను బొందుచుండును. ఇట్లు అనేక జన్మములు ఎత్తుచు దుఃఖించుచుండును. ఈ దిగువ నుదహరించిన నరక ప్రభావము చూడుము.

నరక ప్రభావము.

౫౮1—నరకముల వివరణము.

(1) రౌరవము.
(2) మహారౌరవము.
(3) కంటకావనము.
(4) అగ్నికుండము.
(5) పంచకష్టము.

582—అనియిట్లు అయిదు నరకములు గలవు.

ఈ నరకములలో మొదటి దానికంటె రెండవ దానియందు నధికదుఃఖము గలిగియుండును. ఈ ప్రకారమే రెండవదానికంటె, మూడవదానియందును, మూడవనరకముకంటె, నాలుగవ నరకమందును, నాలుగవనరకముకంటె అయిదవ నరకమందును, అధిక దుఃఖములు కలిగియుండును.

583—(1) రౌరవమను నరకము భూమిక్రింద నుండును.
(2) రౌరవముక్రింద మహారౌరవముండును.
(3) మహారౌరవముక్రింద కంటకావనమనెడి నరకముండును.
(4) కంటకావనమనెడి నరకము క్రింద అగ్నికుండముండును.
(5) అగ్నికుండముక్రింద పంచకష్టమనెడి నరకముండును.

584—ఇట్టి అయిదు నరకస్థలములకును పాపకార్యముల తారతమ్యములను తెలిసికొని యముడు ఆయాపాపాత్ములను పంపించుచుండును. అంతట ప్రాణులను యమభటులుతీసికొని పోయి ఆయానరకములయందుంచి అగ్నిచేత కాల్చుచు కత్తులచేతకోయుచు క్రిములచేతను సర్పములచేతను కట్టవేయుచు కొట్టుచు ప్రాణులను బాధింపుచుందురు. మరియు అట్టినరకస్థలములయందు ప్రాణులను కుక్కలు కరుచుచు పురుగులు దేహమును తొలుచుచు గ్రద్దలు ముఖమును పొడుచుచు బాధింపుచుండును. మరియు యమదూతలు నానావిధములగు కష్టములు కలిగించుచు బాధింపుచుందురు. ఈ ప్రకారము జనులు తాముచేసినపాపములప్రకారం పైనిచెప్పబడిన అయిదువిధములగు నరకములయందుపడి తమతమ పాపకర్మములకు ననుభవింపదగిన దుఃఖము లనుభవించి అటుపిమ్మట క్రమముగా మనుష్యులుగాను పురుగులుగాను పక్షులుగాను మృగములుగాను పుట్టుచు చచ్చుచు పిమ్మట మనుష్యులైపుట్టుదురు. ఈప్రకారము ఇనుము అగ్నియందుకాల్చబడి తనకల్మషమునువిడిచినట్లు ప్రాణులునరకములచేతను పురుగు, పక్షి, మృగములుమొదలగునవిగా పుట్టుటచేతను తమతమపాపకార్యములు పోగొట్టుకొని తుదకు మనుష్యులై మఱలపుట్టుచుందురు. ఇట్లు చెప్పుటచేత మనుష్యజన్మమందుచేయబడిన పుణ్యపాపములవలననే స్వర్గనరకములను పొందునట్లు ఏర్పడుచున్నదేగాని యితరజన్మములయందుచేయబడిన పుణ్యపాపములనుబట్టి స్వర్గనరకములుకలుగనట్లు స్పష్టమగుచున్నది.

585—ఈ విషయమై ఈ గ్రంథమునందు 25 వ పత్రం 28 వ సంఖ్యక్రింద ముఖ్యతాత్పర్యముచూడుము.

586—పైనిఉదాహరించిన పాములు కుక్కలు పురుగులు, గ్రద్దలు కాకులు మొదలైనవి నరకస్థానములలోవున్న ప్రాణులను

హింసించ నున్నవించిన వారా? లేక నరకకూపములోకి వెళ్లినపాపాత్ములలో వారేనా? అని అడుగగా.

587—నరకకూపములోకి వెళ్లిన పాపాత్ములలో వున్నవారే యగుదురనవచ్చును.

588—ప్రాణులను ప్రాణులే హింసించేలాగు యముని ఆజ్ఞ ప్రకారం జరిగించుచుందురు.

స్వర్గనరకములవిషయమై.

భక్తులవాక్యము.

589—కొందరు భక్తులు స్వర్గలోకమున్ను యమలోకమున్ను లేనేలేదనిన్ని ఈజగమందే పుణ్యపాపకర్మలు ప్రాణులనుభవించవలయునని "తత్వములు" పాడి ప్రచురపరచియున్నారు.

590—కొందరు భక్తులు స్వర్గలోకమున్ను యమలోకమున్ను ఉన్నవనిన్ని ప్రాణులు అందున పుణ్యపాపకర్మములు అనుభవించి శేషించిన పుణ్యపాపములు మరుజన్మమందు మానవజన్మము గానో మృగములుగానో పక్షులుగానో పురుగులుగానో జన్మించి అనుభవించుదురని తత్వములు పాడి ప్రచురపరచియున్నారు.

591—కొందరు భక్తులు పునర్జన్మము నున్నదని "తత్వములు" పాడి ప్రచురపరచి యున్నారు.

592—ఈమాటయందున్న లోటును కనుగొనుటకు ఎవరికిశక్యకాదు. అన్నిసృష్టించిన సృష్టికర్తకే గోచరముగా నుండునుగాని ఎవరున్ను కనుగొనలేరు.

593—ఎటులైనను మనము చేసే పనులన్నియు యుక్తమైనవి చేయవలెనుగాని అయుక్తమైనవి తలంపులోకి తేకూడదు.

504—॥సామెత॥ ''ఎవరికి వారే యమునాతీరే'' అనునట్లు సంసార సముద్రములో పామరులుగానుండి మునిగి తేలుతూ తుదకు 193వ పత్రము 544వ సంఖ్యయందు చెప్పినప్రకారం ॥శృతి॥ ఉ॥ ''ఎన్నియుగంబులేగె నరు లెందరు పుట్టిరో వానిలోన సంయమన్నులు బుద్ధిమంతులును పండితులెందరు గిట్టిరందు లో। కోన్నతికై పరోపకృతి సొప్పడు ధన్యులు కీర్తినొందగా। నున్నది పుట్టుగిట్టుటలు యూరును పేరును తక్కువారికిన్''॥ అనుశృతిచొప్పుననున్ను ॥కం॥ ''మన సాటివారలెందరో। మనయెదుటనె మరణమొంద మహిగన లేదే?। తనవారెవరో? తానెవరనియెడు వాక్యంబువినమె యార్యులు దెలుపన్'' అనునట్లు అంత్యకాలమునందు రిక్తహస్తములతో ''జీవి'' యమభటులతో స్వర్గనరకాదులకుం జేరిన పిదప ఇహలోకములో విశ్వాసముతో కేశవుని పొగడని పురుషులు స్త్రీలు ఏగతి అగుదురో ఈ గ్రంథమును తరచి చూచినయెడల గ్రహింపులోకి రాగలదు. గనుక బాల్యయౌవన కౌమార వార్ధక్యములోనున్నవారు 1 వ పత్రమునుంచి 14 వ పత్రమువరకు ప్రపంచ సృష్టిక్రమమున్ను 15 నుంచి 40 వ పత్రములలో వివరించిన ప్రకారం ''సాంఖ్యయోగమును'' గ్రహించినయెడల బ్రహ్మము-ఇట్టిదని తెలిసికొన్నవారనబడుదురు. మరిన్ని 41 వ పత్రముమొదలు ఈ తారకమనే పూర్వయోగము యొక్క ఆఖరు పత్రమువరకు వున్నసంఖ్యలను దృష్టినిలిపి చదివి జనన మరణములను పునర్జన్మఫలములను పుణ్యపాపములు మొదలైనటువంటివి తెలిసికొన్నయెడల ఆధ్యాత్మజ్ఞానమనే తత్వజ్ఞానము తెలిసినవారనబడుదురు. మరిన్ని ॥పద్యం॥ తారకంబు మనశ్శుద్ధికారకంబు అనునట్లు తారకమువలన మనస్సు పరిశుద్ధిచేసికొనినవారగుదురు. ఇందుకు సమ్మతి.

595—గీ॥ తరవతరవంగ బుట్టును తరులనగ్ని। తరవతరవంగ బుట్టును దధిని ఘృతము। తనువు నీకేతిదరిచియా తత్వమెరిగి। నిత్యముగ నీవు సుఖయింపు నిర్మలాత్మ!

596—"చిన్నతనమునుండి చదువు పెక్కులు చదివి చిత్తునుగనలేక చెడుట. ఛీ—ఛీ"—అన్నవచనము చెప్పిన 9 వ పత్రము 12 వ సంఖ్యలలోనున్న 21 వ పత్రము 31 వ సంఖ్యలోనున్న 60 వ పత్రము 46 వ సంఖ్యలోనున్న చెప్పిన ప్రకారము "సత్తు" "చిత్తుల" ప్రభావమును గ్రహించి రాబోయ్యే అమనస్కమనే పరయోగము యొక్క జ్ఞానమును పొంది సచ్చిదానందము పొందడముకంటె సర్వోత్తమ మయిన సుఖము మరిఒకటి జల్లించి వెదకినను కనుబడలేదు.

పక్షులు భగవంతుని స్తుతించడము.

597—(1)పక్షులలో రాయంచ లేక హంసబృందావనము వద్ద చల్లని జలము గాలి అనుభవించుచు దైవమును తలచి పాడడము మహావినోదముగా నుండునని పెద్దలు చెప్పుదురు. ఇందుకు సాదృశ్యము.

598—(2) వృక్షములు చిగిరించిపుష్పించేవసంత ఋతువుకాలములో చెట్ల కొమ్మలమీద చాతకమనే కోవెల కూర్చుని మహాసంతోషముతో సన్నగొంతుక స్వరముతో భగవత్ స్మరణచే కూయునపుడు వినినవాడు ఎవరైనను భగవత్ స్మరణచేయు గానములలో కోవెల కంఠమువలెనే యున్నదని జనశృతి చెప్పుచున్నది ॥శృతి॥ "అత్తవారి ఇంటివద్ద నోరుమూసుకొని పుట్టింటికివచ్చిన సంతోషపాట" అనిఆడు సామెతచెప్పునను ॥శృతి॥ శ్లో॥ "కోకిలానాం స్వరోరూపం" కోకిలకు స్వరమే రూపము గనుక ఆపాడే "కూత" (శబ్దము) మహావినసొంపుగానుండుననిన్ని; ఇటువలెనే.

599—(3) చక్రవాకమనే బ్రహ్మబాతు సూర్యకాంతితో రమటువలె.

600.—(4) పూర్ణచంద్రుని వెన్నెలకాంతి యందు చకోరమనే పక్షి మంచి చల్లని స్థలమందు నివసించి భగవంతుని మీద పాడేటటువంటి పాటవిని నందున ఆనందకరముగా నుండునని పెద్దలు చెప్పెదరు. ఇందుకు నొక ఇతిహాసముకలదు. అదిఅనగా.

ఇతిహాసము.

601 (1)సీ॥ మందార మకరంద మాధుర్యమున దేలు మధుపంబు వోవునే మదనములకు,

(2) నిర్మల మందాకినీవీచి కలదూగు రాయంచ చనునె తరంగిణులకు,

(3) లలిత రసాల పల్లవఖాదియై చొక్కు కోయిల చేరునే కుటజములకు,

(4) పూర్ణేందు చంద్రికా స్ఫురిత చకోరక మరుగునే సాంద్ర నీహారములకు,

(5) గీ॥ అంబుజోదరు దివ్యపాదారవింద। చింతనామృత పాన విశేషమత్త। చిత్త మేరీతి నితరుల జేరనేర్చు। వినుత గుణశీల ! మాటలు వేయునేల.

602—పక్షులు ఇటువలె భగవంతుని స్తోత్రముచేయుచుండగా. మానవులలోకొందరు భూరివిద్యలునేర్చిన్ని అవ్పృష్టించిన సృష్టికర్తయిన భగవంతుని స్తోత్రముచేయకపోవడము అద్భుతముగానున్నది. పామరుల విషయమై మరిచెప్పనేల ?

603—పా॥ పరము సాధింపను బ్రహ్మవిద్యయే విద్య।

604—ఇహము సాధింపను హేమవిద్యయే విద్య।

అన్నసామెతను బట్టి:—

605—పరమనగా—మోక్షముకొఱకు బ్రహ్మవిద్యయనే విద్యయును:—

606—ఇహమనగా:—భూలోకముకొఱకు హేమవిద్యయనే ద్రవ్యసంపాదనయున్ను "ధనమూల మిదం జగత్" అన్నట్లు. ఈ రెంటిని మరువక సాధించుకొనుచు "రామనామంబు మంత్రము రాజపదము" అనునట్లు ఆశ్రితవత్సలుని భజించుటవలన మోక్షము తప్పక లభించును. మఱిన్ని:—

607—"సంసారసాగరందుఃఖం" అనునట్లు ఇందు "జీవితకాలమంతయు పొద్దుగడిపెను" "అనునట్లుగాక దీనదయావరధ్యానంబు నిత్యజీవనంబు" అనురీతి ననుసరించి, భగవంతునిమీదనె ధ్యానముంచి ఏపొద్దు ఇదే దృష్టిగా సంసారమందు మెలపువర్తనగా గడుపుకొనుచుండక అనిత్యమైనట్టి తదితర బాధలనే వ్యవహారములు జరుపుకుంటూఉన్నయెడల ॥సా॥ "అనిత్యాని శరీరాణి" అన్నవచనము చొప్పుననున్ను సా॥ "నిత్యం సన్నిహితో మృత్యుః" అనిన్ని సా॥ "దినదినగడం నూరేండ్లు ఆయుసు" అనునట్లున్ను ॥సా॥ "కాలము వ్యర్థం బాయెను మృతికాలము సమీపం బాయె" అనునట్లు కాలము తటస్థించి నప్పుడు ఏమిచేయగలరుగావున ॥జనశృతి॥ "గాలి ఉన్నప్పుడే తూర్పారవలయును" అని వ్యవసాయదారులు చెప్పినట్లున్ను సా॥ "శుభస్య శీఘ్రం" అన్న వచనము చొప్పున నెప్పుడు చేయవలసిన పనులు నప్పుడే చేయుచు తేపుమాపని జాగుచేయక ॥సా॥ "ఘటము పగిలి ఘటాకాశములో చేరకముందే" అనగా "జీవి" ఘటములో ఉండగానే మైని ఉదహరించినప్రకారం గృహస్థమార్గమునుండి సా॥ "రామనామకీర్తనం పాపవినాశకారణం" అను వాక్యమునుబట్టి భగవంతుని స్తుతించుచు, జనన మరణములు నశించే మార్గమును కన్నవారు పరిశుద్ధులగుదురు. అంతట నిశ్చల చిత్తులై ఉండవచ్చును.

608—ఆర్యోక్తిని బట్టి అనగా అభిమాన మాన్యులై వైరాగ్య సంపన్నులై తిర్వ వేత్తలై తమ్ముతాము తెలిసికొని ధన్యులైనవారే గదా ఆర్యులనబడుదురు.

609—తమ్ముతాము తెలిసికొనిన వారనగా సాంఖ్య తారకములగ్రహించినవారే తమ్ముతాము తెలిసికొనిన వారనబడుదురు. కాబట్టి ఈ బ్రదుకు అశాశ్వతమని తత్వజ్ఞానమువల్ల కనబడుచున్నది. 70 వ పత్రమునందు చెప్పినప్రకారం ఏక్షణములోనైనను ఈ ఇహలోకమును విడిచి పోవలసివచ్చునని జ్ఞాపకముంచుకొని పరలోకమునకు పోవుటకు సిద్ధముగానున్నవారు మాత్రమే ధన్యులనబడుదురు.

కలియుగమంత్యకాల

జలప్రళయమువిషయమై

610—త్రిమూర్తులలో ప్రథమదేవతయైన «బ్రహ్మ» ఏర్పర్చిన కలియుగ మంత్యకాలమున జలప్రళయ మునకుఅధిపతియైన త్రిమూర్తులలో శివ దేవత«రుద్రుని» ఆజ్ఞవల్ల అర్ణవమనే సముద్రము చండప్రచండముగా పొంగినజలప్రళయము కలియుగమునంతానశింపు చేయువనిన్నీ, అనశించిన—చరా—చరములను అనంతుండై పోషించిన త్రిమూర్తులలో రెండవదేవత ఏకోనారాయణ మూర్తి గర్భమునందు ఇమిడి యుందుననిన్నీ, ఆఏకోనారాయణ మూర్తి ఆజలప్రళమునందు వటపత్రశయనుడై యుండుననిన్నీ ఆశయనించిన ఏకోనారాయణమూర్తి (సుషుప్తి) నిద్రనుంచి జాగ్రదవస్తలోకి ప్రవేశించి నపుడు, త్రిమూర్తులలో ప్రథమ దేవతయైన «బ్రహ్మ» ఎట్టియుగమును ఏర్పర్చునో ఆబ్రహ్మకే గోచరముగా నుండునని ఆర్యుల వాక్యము.

శ్లో॥ "ఏకోదేవః కేశవోవా శివోవా" అనుశ్రుతివాక్యానుదకుత త్రిమూర్తులు ఒకరే బ్రహ్మయని అర్థమగును. బ్రహ్మచర్యులవల్ల అన్యులు ఉత్పన్నమైరి. అనంత నామములు కల్పితనామ రూపములే యనబడును.

611—జనులారా! (1) భూమికంటె జలభూతము శ్రేష్టమగును (2) జలముకంటె అగ్ని అధికమగును. (3) అగ్నికంటె వాయువు అధికమగును (4) వాయువుకంటె ఆకాశమధికమగును (5) ఆకాశముకంటె అహంకార తత్వము అధికమగును. (6) అహంకార తత్వముకంటె బుద్ధి అధికమగును, (7) బుద్ధికంటె ప్రకృతియనెడి అవ్యక్త తత్వము అధికమగును. (8) వీని అన్నిటికంటె ఆత్మయనెడి పురుషుడు అధికమగును. ఈప్రకారము భూతతత్వములయొక్క హెచ్చు తక్కువులను గ్రహించినవారలు పరంజ్యోతి స్వరూపుడగు పురుషుని తెలిసికొని శాశ్వత సుఖముగల మోక్షమును పొందగలరు.

612—తారకముయొక్క ప్రభావము ముగిసెను.

613—భూతదయా పరుడైనట్టి
పరాత్పరునకు.
నమః నమస్కారము.

614—ఓంశ్శాంతి శ్శాంతి శ్శాంతిః

శ్రీవపీఠిక.

అమనస్కయోగము ఆరంభము.

శ్రీమదఖిలాండ కోటిబ్రహ్మాండనాయకా ఆదిమధ్యాంతరహితా ఆనందరూపా అనాథరక్షకా ఆపద్బాంధవా సదానందా సచ్చిదానందా జనార్దనా నిరాకారా నిరంజనానిర్గుణా అంతములేనివాడా శాశ్వతముగానుండువాడా సజాతీయవిజాతీయస్వగతభేదము లేనివాడా (శివ, విష్ణు, మతస్థుల మధ్య దుర్గుముగానున్న ఈశ్వరా మునిజనవందితా ముక్తిప్రదాయకా నిర్మలనామా సర్వేశ్వరా సత్యసంకల్పా సత్యజనకా శ్లో॥ "ద్వైవాధీనంజగత్సర్వ" అనునట్లు జగత్తుకంతా అధిపతియైనవాడా సర్వలోక పూజ్యుడా దీనునియందు కటాక్షించి తారకయోగమును సంపూర్తిగావించి నటువలె 3 వది అమనస్కమనే బ్రహ్మజ్ఞానమును తెలిచిరచియించుటకై భారతీదేవిని నాహృదయముననిల్పి సత్యవాక్యములచే రచియింపజేసి తత్వజ్ఞానులును బ్రహ్మజ్ఞాలుగామార్చి రక్షింప సదానిన్ను వేడుచున్నాను. గురువు కుంకమశోభితు రాలైన వందిగాం తులశమ్మగారికి నేనుసదాకృతజ్ఞుడనై యున్నాను. ఇందలి తప్పులుమన్నించ పండితులు ప్రార్థితులు.

సృష్టికర్తకు నమః నమస్కారము.	}	విధేయుడు యర్రా రామస్వామి, హెడ్ జమాదారు. అలకట్టుతోట, రాజమండ్రి.

బ్రహ్మజ్ఞానానందము.

4 వ ప్రకరణము.

అమనస్కము అనగా:

బ్రహ్మజ్ఞానము.

శ్లో॥ గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః । గురుర్దేవో మహేశ్వరః

గురుస్సాక్షాత్పరం బ్రహ్మ । తస్మై శ్రీ గురవే నమః ॥

ఓం ప్రణవము	అనేకబద్ధమై	బ్రహ్మ	బ్రహ్మ	అనేకబద్ధమై	ఓంఅర్థమగును.
హంసోహం	అనేకబద్ధమై	బ్రహ్మ	బ్రహ్మ	అనేకబద్ధమై	హంసోహం
శివోహం	అనేకబద్ధమై	బ్రహ్మ	బ్రహ్మ	అనేకబద్ధమై	శివోహం
హరిఓమ్	అనేకబద్ధమై	బ్రహ్మ	బ్రహ్మ	అనేకబద్ధమై	హరిఓమ్.
బ్రహ్మ	అనేకబద్ధమై	సృష్టికర్త	సృష్టికర్త	అనేకబద్ధమై	బ్రహ్మ
శివుడు	అనేకబద్ధమై	బ్రహ్మ	బ్రహ్మ	అనేకబద్ధమై	శివుడు
రుద్రుడు	అనేకబద్ధమై	బ్రహ్మ	బ్రహ్మ	అనేకబద్ధమై	రుద్రుడు
మహేశ్వరుడు	అనేకబద్ధమై	బ్రహ్మ	బ్రహ్మ	అనేకబద్ధమై	మహేశ్వరుడు
ఈశ్వరుడు	అనేకబద్ధమై	బ్రహ్మ	బ్రహ్మ	అనేకబద్ధమై	ఈశ్వరుడు
సదాశివుడు	అనేకబద్ధమై	బ్రహ్మ	బ్రహ్మ	అనేకబద్ధమై	సదాశివుడు
విష్ణువు	అనేకబద్ధమై	బ్రహ్మ	బ్రహ్మ	అనేకబద్ధమై	విష్ణువు.
నారాయణుడు	అనేకబద్ధమై	బ్రహ్మ	బ్రహ్మ	అనేకబద్ధమై	నారాయణుడు
రాముడు	అనేకబద్ధమై	బ్రహ్మ	బ్రహ్మ	అనేకబద్ధమై	రాముడు
కృష్ణుడు	అనేకబద్ధమై	బ్రహ్మ	బ్రహ్మ	అనేకబద్ధమై	కృష్ణుడు
భగవంతుడు	అనేకబద్ధమై	బ్రహ్మ	బ్రహ్మ	అనేకబద్ధమై	భగవంతుడు
దేవుడు	అనేకబద్ధమై	బ్రహ్మ	బ్రహ్మ	అనేకబద్ధమై	దేవుడు
త్రిమూర్తులు	అనేకబద్ధమై	బ్రహ్మ	బ్రహ్మ	అనేకబద్ధమై	త్రిమూర్తులు
అష్టమూర్తులు	అనేకబద్ధమై	బ్రహ్మ	బ్రహ్మ	అనేకబద్ధమై	అష్టమూర్తులు

2—ఈ బ్రహ్మ మొట్టమొదట ప్రపంచము నంతను సృష్టించను కడపట సర్వమును హరించను కర్తగా నున్నాడు.

3—పద్యం॥ శివకరలీల ప్రాణుల సృజించు నెడఁ గమలాసనుండవై । యనవినమ స్తజంతు నిహంబుల బ్రోవగనచ్యుతుండవై ప్రవిమల జీవసంఘముల ప్రాణుల జంప హరింప రుద్రుడై । యవని త్రిమూర్తులొక్కరగు నార్యుననంతుని మ్రొక్కి వేడదఁ.

4—భూతములను సృజించను పోషించను చంపను కర్తగా నున్నాడు.

5—బ్రహ్మ అనగా దుష్టభంజన లేక దుష్టసంహారణ సృష్టిరక్షణ లేక భక్తరక్షణ యనబడును.

ప్రణవము అనగా

6—ఓం అనే శబ్దమని అర్థమగును.

సప్తకోటిమంత్రములకు "ప్రణవమే తల్లి" సనకనందన సనత్కుమారనారదాది యోగులు అట్టిప్రణవముతో చేరిన మంత్రములను పఠించుట చేతనే త్రిలోకపూజ్యులైరి.

7—ప్రణవప్రభావము వర్ణింప నెవరికిశక్యముగాదు. ఈదిగువ నుదహరించిన 271 వ సంఖ్యను చూడుము

(1) వేదాంతము,

8—వేదాంతమనగా వేదములందు కడపటజ్ఞాన కాండంబున బ్రహ్మజ్ఞానమును దృఢముగా బోధించువాక్యములే వేదాంతములనియు ఉపనిషత్తులనియు చెప్పబడును.

(2) ఉపనిషత్తు.

9—ఉపనిషత్తు అనగా బ్రహ్మమిట్టిదని తెలియవచ్చి అజ్ఞానమును పారద్రోలి బ్రహ్మైక్యమును బోధించునదె ఉపనిషత్తనబడును,

10—ప్రపంచకమునందున్న మానవులు (1) బ్రహ్మచర్యాశ్రమము (2) సన్యాసాశ్రమము (3) వానప్రస్థాశ్రమము (1) తీర్థయాత్రలు (2) గంగాస్నానములు (3) వ్రతఉపవాసములు (4) భోగములు (1) యోగములు (2) మానయోగములు, (3) పంచముద్రలు (4) త్రివిధ దృష్టులు ఇట్టిమొదలైనట్టివి తెగద్రుంచి ॥పామెత కీర్తన॥ "ఉన్నతావున ఆత్మఉండేది తెలిసితే ఊరూరు తిరుగనేలా అన్న తత్వజ్ఞాము చెప్పిన ఉన్నతావుననే గృహస్థమార్గమునసుండి కష్ట—నష్ట—వ్రవ్యవ్రయము కలుగకయే సునాయాశముగా ఈ గ్రంథము ననుసరించి బ్రహ్మజ్ఞానము వలన మోక్షమార్గము కన్కొన గలరు.

బ్రహ్మజ్ఞానముఅనగా.

11—బ్రహ్మ —ప్రపంచ. సృష్టిక్రమము. మొదటిప్రకరణము 13 వ పేజీలో చెప్పిన ప్రకారము (1) విద్యలలో శ్రేష్టమైన వాడు (2) రహశ్యములో శ్రేష్ఠమైనవాడు (3) ఉత్కృష్టమైనవాడు (4) స్వానుభవమును కలుగచేయువాడు (5) ధర్మమార్గమును తప్పనివాడు (6) స్తుతించుటకు మిక్కిలిమలభమైనవాడు (7) పరిశుద్ధమైనవాడు (8) నాశములేనివాడే! "బ్రహ్మ"

జ్ఞానమః

12—ఈగ్రంథము నందున్నవాక్యము లన్నియు "బ్రహ్మజ్ఞాన" మనబడునే—మఱిన్ని—:

13—బ్రహ్మజ్ఞానం—రాజ యోగానందము అనగా బ్రహ్మజ్ఞానయోగమునుండి గృహస్థాశ్రమధర్మ మార్గమును వదలక ఆత్మజ్ఞానమువలన ప్రపంచ మాయాశక్తిని మఱచి సదా భగవంతునిప్రార్థించేలనదియే బ్రహ్మజ్ఞానందము రాజయోగానందమన బ

మును. సాంఖ్య, తారక, అమనస్కములచే ముక్తిరంగులుగా శ్లోకి ల్లుచుండును. రెండవది కులభేదములు లేవనుట—"అభేదం"

ధ్యానయోగమనగా

14—ధ్యానసమయమున నిశ్చలభక్తిని గురిగా మనస్సుయం దుస్థాపించి సకలబాహ్య విషయముల త్రోసివేసి ఈశ్వరతత్వము నే మాత్రము—"స్ఫురింప"—చేసికొనునో వాడే ధ్యానయోగు లలో నుత్తముడగును—"స్ఫురింప"—అనగా—బంగారపు వస్తు వులలో నవరత్నమును స్థాపించినటువలె—మనస్సునందు—ఈశ్వర తత్వమును స్థాపించుకొనుట అని అర్థమగును—ఇందుకుసమ్మతి ॥గీ॥ తరవతరవంగ బుట్టును తరులనగ్ని। తరవతరవంగ బుట్టును దధిని ఘృ తము।తనువు వాకిలి తరచియూ తత్వమెరిగి। నిత్యముగ నీవు సుఖయిం పుచిదాత్మ !

ముక్తివిషయమై.

15—వేలం వెఱ్ఱివలె గురువులవారి వద్ద ఉపదేశముపొందిన ను భూరివిద్యలు అధికప్రశ్నలుచెప్పన్న భావలు, సకలశాస్త్రము లు సంస్కృతములు మొదలైనటువంటివి నేర్చి నప్పటికిన్ని విగ్ర హారాధనలు దేవతార్చనలు చేసినప్పటికి శక్తి బలిఆరాధనలుచే సినప్పటికి యోగము మౌనము సాధించినప్పటికి ప్రపంచసృష్టిక్రమ ము బ్రహ్మలక్షణము సాంఖ్య తారకఅమనస్కయోగములు చూ డక మొదల ముక్తుడుకానేరడు.

16—నానావిధములైన గ్రంథములను చదువలేనని కి భ్రాంతిని విడచి పద్యం॥ "నికరమైన మంచి నీల మ్యుటిచాలు తళుకు బెళుకురాళ్లుతట్టెడేల"అనునట్లు ఈగ్రంథము ననుసరించి బ్ర హ్మజ్ఞానము పొంది అజ్ఞానము వలన గలుగు నరకదుఃఖ బాప్ప ములకు మూలమైన చీకటిని నివారణచేసికొని జ్ఞానమనే దేదీప్య

మోహనమైన వెలుతురు వలన. ఆనందబాష్పములను విడుచుట ఎంత మేలో గ్రహించుడి.

షోడశ కళలు.

17—ఓంకారం 16 విధములుగా భాగింపబడుచున్నది.

(1) అవిద్యాపాదము.

1/1 జాగ్రతలో జాగ్రత.

18—గురు సన్నిధానమున శాస్త్ర శ్రవణము జేయు సమయమున నడుగవలసిన విషయముల నెల్లనడిగి తెలిసికొని మరల మరవకుండుట.

2/2 జాగ్రతలో స్వప్న.

19—గురువుల నాశ్రయించి శాస్త్ర విషయముల నాలకించునపుడు ప్రమాదవశమున నావిషయములు జ్ఞప్తిలోనుండియు సందకపోవుట.

3/3 జాగ్రతలో సుషుప్తి.

20 గురువుల వద్ద సద్విషయములను వినవలెనన్నకుతూహలములు గలిగియు పకిని పూనుకొన్న. మీదట నెచ్చరిక తప్పుటచేత విన్నవిషయము లేమియును జ్ఞప్తిలో నిలవక పోవుట.

4/4 జాగ్రతలో తుర్యము.

21—గురువులవద్ద శ్రద్ధతో శ్రవణముచేసినందున వస్తుతత్వజ్ఞానము కలిగి తెలిసికొన్న వస్తువు నెప్పుడు చింతించుట.

(2) సువిద్యాపాదము.

5/1 స్వప్నములో జాగ్రత.

22—కలగని మేల్కొని కలలో కాగన్నవాని నెల్ల దప్పక

6/2 స్వప్నములో స్వప్నము.

23—కలగని మేల్కొన్న తరువాత, కలయందు కన్న విష యములను మరచియు మరవకుండుట.

7/3 స్వప్నములో సుషుప్తి.

24—కలగని మెలుకువ వచ్చినప్పటికి కలలో గన్నసంగతి ని మఱచి పోవుట.

8/4 స్వప్నములో తురీయము.

25—కలయందు గన్న విషయములను బట్టి కష్ట సుఖములు కలుగు నన్న ఫలము నందలి విచారము మాని ఇవియంతయు మనః ప్రవృత్తిగాని మరియొకటి కాదని నిశ్చయించుకొని బ్రహ్మానుసంధానమున నిలకడ గలిగియుండుట.

(౩) ఆనందపాదము.

9/1 సుషుప్తిలో జాగ్రత.

26—సుఖముగా నిద్రపోయి లేచిన తరువాత నిద్ర సుఖ మిట్టిదని తెలియజేయుట.

10/2 సుషుప్తిలో స్వప్నము.

27—సుఖనిద్రచేసి లేచినను దాని సుఖమిట్టిదని తెలిసియు దెలియకుండుట.

11/3 సుషుప్తిలో సుషుప్తి.

28—నిద్రపోయిలేచిన పిమ్మట తత్సుఖమిట్టిదని తోచకుండుట.

12/4 సుషుప్తిలో తురీయము.

29—సుఖముగా నిద్రపోయినను నిద్రావస్థ యజ్ఞానవిషయమేగాని ప్రజ్ఞాన ఘనప్రత్యగాత్మయైన తనకు విషయముకాదని తెలిసికొనుట.

(4) తురీయాపాదము.

13/1 తురియములో జాగ్రత.

30—బ్రహ్మాను సంధానము నున్నప్పుడు జాగ్రదవస్థయొక్క వృత్తులైన క్షుత్పిపాసలు తోచి ప్రపంచ వృత్తికలుగుట.

14/2 తురియములో స్వప్నము.

31—బ్రహ్మ నిష్ఠయందున్నప్పుడు జాగ్రతవస్థావ్యాపారములగు క్షుత్పిపాసలుతోచి ప్రపంచ వృత్తినే కలిగి కలిగియుండుట.

15/3 తురియములో సుషుప్తి.

32—బ్రహ్మ నిష్ఠయందు వికల్ప రహితముగా నుండుట.

16/4 తురియములో తురీయము.

33—జాగ్రత్స్వప్న సుషుప్తులవలన, కలుగు భేదములను అఖండ పరిపూర్ణ సచ్చిదానంద పరబ్రహ్మము తనకంటె అన్యముగాదను వృత్తి భేదమును లేక పరబ్రహ్మమైన తానే తానని యుండుట. మఱియును, పైచెప్పిన 15 భేదములు ఏదిన్ని లేక అఖండ సచ్చిదానంద సర్వ పరిపూర్ణ పరబ్రహ్మము తానే కాని తనకంటె వేరుగా లేదని నిశ్చయ జ్ఞానము కలిగి తాను తానై యుండుట. ఈ 16 వ భాగమే అన్నిటికంటెను ఎక్కువైన స్థితి. ఇంతకంటె ఎక్కుడు అనుభవము లేదు. ఇట్లు 15 భాగములలో నుండు "ఓంకారమే" ప్రకృతియనియు పరాపరబ్రహ్మమనియు చెప్పబడును.

34—పైని చెప్పబడిన వాటిలో చతుష్పాదములు నాలుగు—స్వప్న అవస్థలు నాలుగు—అవి ఎవనగా.—

(1)—అవిద్యాపాదము (2) సువిద్యాపాదము (3) ఆనందపాదము (4) తురీయపాదము—ఈ 4 గున్ను చతుష్పాదములనబడును.

(1)—జాగ్రదవస్థ (2) స్వప్నావస్థ (3) సుషుప్త్యవస్థ (4) తురీయావస్థ—ఈ 4 గున్ను స్వప్నావస్థలనబడును.

35—అవస్థాత్రయములవివరము.

(1)—జాగ్రదవస్థ—మెలుకవలో చేయుపనులు.

(2)—స్వప్నావస్థ—కలలోకనుబడేవన్నియు.

(3)—సుషుప్త్యవస్థ—సుఖనిద్ర.

(4)—తురీయము—బ్రహ్మనిష్ఠ.

36 అవస్థాత్రయములవివరము దిగువనుదాహరించడమైనది.

(1) జాగ్రదవస్థ.

(37)—జాగ్రదవస్థఅనగా మెలకువలో చిదాభాస రూపముగల జీవునకు (1) నేత్రము—స్థానము. మేలుకొని ఉన్నప్పట్లో జీవిశరీరము నంతటా వ్యాపించియున్నను దానివిశేషభాగము నేత్రమునున్నందున నేత్రమేస్థానమని ఎన్నబడ్డది. (2) వైకరి—అనగా—వాక్కు; (3) స్థూలమనగా—భోగం; (4) క్రియ—అనగా శక్తి; (5) గుణము—అనగా—సాత్వికము; జాగ్రతాభిమానము వల్ల విశ్వుడనిన్ని, వివరించేజీవుడనిన్ని పేరు; (7) వీటికిఅక్షరము—అ—కారము; ఈఅక్షరమునకు దేవత విష్ణువట.

(2) స్వప్నఅవస్థ.

38—స్వప్నావస్థ—అనగా—నిద్ర కల మెలకువలో జీవునకు (1) కంఠము—స్థానము; (2) మధ్యమము—అనగా—వాక్కు (3) సూక్ష్మము(వాసనామయము) అనగా—భోగము; (4) జ్ఞానము—అనగా—శక్తి; (5) గుణముఅనగా—రజోగుణము; (6) స్వప్నాభిమానమువల్ల తైజసుడనిన్ని, ప్రాదిపాసికజీవుడనిన్ని, స్వప్నకల్పితుడనిన్ని పేరు; (7) వీటికి—అక్షరము—ఉ—కారము; (8) ఈ అక్షరమునకు దేవత బ్రహ్మఅట.

(3) సుషుప్తి.

39—సుషుప్త్యవస్థ—అనగా—సుఖనిద్ర చీకటిలో జీవు

నకు (1) హృదయము—స్థానం; (2) పైనంది—అనగా—వాక్కు (3) ఆనందము—అనగా—భోగము; (4) ద్రవ్యము—అనగాశక్తి (5) గుణము—అనగా—తామసము; (6) సుషుప్త్యాభిమానమువల్ల ప్రాజ్ఞడన్నీ పారమార్థికజీవుడన్నీ పేరు; (7) వీటికి—అక్షరము మ—కారము; ఈఅక్షరమునకుదేవత రుద్రుడట.

(4) తురీయవస్థ.

40—తురీయమనగా—బ్రహ్మనిష్ఠ ఈ పైనిచెప్పబడ్డమూడవస్థలను అధిగించి చేసేభావము తెలిసికొని బ్రహ్మనిష్ఠయందుండుట పరమాత్మతో జీవుడు కలసిపోవుచున్నాడు. ఇట్టివారే విజ్ఞానులమనిఅనుకోవచ్చును.

41—పైని ఉదాహరించిన—అ—కార—ఉకార—మకారములనే మూడుఅక్షరములు చేరి "ఓం" అనేప్రణవమాయెను ఈ ప్రణవము త్రిమూర్తుల స్వరూపము.

42—ఈ ఓం కారము నుండి, ఘేత్రిలోకములున్ను సకల చరా—చరములు స్వరమున్ను బుట్టెను. కాబట్టి ఓం కారమే సర్వము దేహమున్ను జీవుడున్ను ఓం కారస్వరూప మగును.

43—(1) నానాజీవ వాదకట్టళ (2) వేదాంతచుళామణి అనే అరవ గ్రంథములలో పైని ఉదాహరించిన ప్రకారం అ—కారమునకు దేవత విష్ణువనిన్నీ ఉ—కారమునకు దేవత బ్రహ్మఅనిన్నీ చెప్పియున్నది.

44—తెనుగు గ్రంథములలో అ—కారమునకు దేవతంబ్రహ్మ అనిన్నీ—ఉ—కారమునకు దేవత విష్ణువనిన్నీ చెప్పియున్నది.

45—ఈ రెంటియందున భేదా భేదములు చదివినవారు నిశ్చయము తెలిసికొన వలయునని ప్రార్థన.

46—.ఓం కారంబు ప్రవణము శిరంబు శిరస్సు త్రినేత్రం

ము మూడవ కన్ను. అనగా జ్ఞాననేత్రము. జ్ఞాన నేత్రము అనగా మనో నేత్రము. అంతరంగ దృష్టియనబడును. అంతరంగ దృష్టియనగా ఆత్మలో ఊహించి చూచుట,

భక్తిమార్గములు.

47—భక్తి—అనగా—రెండు, మార్గములు.

(1)—జ్ఞానముతో కూడుకొనునది—భక్తి

(2)—అజ్ఞానముతో కూడుకొనునది—మూఢభక్తి

48—జ్ఞాన—మనగా—ఎనిమిది విధములు.

(1)	ఆత్మజ్ఞానం	(5)	జ్ఞానం
(2)	దేహజ్ఞానం	(6)	సుజ్ఞానం
(3)	తత్వజ్ఞానం	(7)	విజ్ఞానం
(4)	బ్రహ్మజ్ఞానం	(8)	అజ్ఞానం

49—ఆత్మజ్ఞానం—ఆత్మ అనగా (1 వది) బ్రహ్మము (2 వది) జీవుడు (3 వది) మనస్సు జ్ఞానమనగా చదివినది, విన్నది, మనస్సునందు ఊహించి మంచి చెడ్డలు తెలిసికొనడము (తెలివి)

ముఖ్యతాత్పర్యము.

50—(1) ఆత్మజ్ఞానమనగా—మనస్సునందు ఏఒక్క సంగతి, ఊహించి, మంచి, చెడ్డలు, తెలిసికొనడము. ఆత్మజ్ఞానమువలన, దేహజ్ఞానము కలుగును. దేహజ్ఞానమువలన తత్వజ్ఞానము కలుగును. తత్వజ్ఞానమువలన బ్రహ్మజ్ఞానము కలుగును. బ్రహ్మజ్ఞానమువలన పరిపూర్ణము చెందగలరు.

51—(2) దేహజ్ఞానమనగా దేహముయొక్క వరములు కల్యములు రక్తమాంసము తెలిసికొనడము. బ్రహ్మ ఇట్టిశక్తి కలవాడని తెలియబడును, ఈ గ్రంథమునందు 2 వ ప్రకరణ సాంఖ్యమును చూచినదే దేహజ్ఞానము.

52—(3) తత్వజ్ఞానమనగా జనన మరణములు సుఖ, దుఃఖ ములు మొదలైనటువంటివి తెలిసికొనడము. మనస్సు పరిశుద్ధమగును. 3వ ప్రకరణ తారకమును చూచినదే తత్వజ్ఞానము.

53—(4) బహ్మజ్ఞానమనగా మోక్ష (పదవులు) స్థావరములు గ్రహించడము 3వ ప్రకరణ అమనస్కమే బహ్మజ్ఞానము.

54—(5)జ్ఞానమనగా—దేహజ్ఞానములో 25 తత్వములయందు26వ తత్వము, ఆత్మపరమాత్మ, పరమాత్మఆత్మయని ఆత్మజ్ఞానమువలన తెలిసికొని, తనవల్ల ఎఱుగబడిన దేహేంద్రియాది నానావిధ నామరూప ప్రపంచంబు(దృశ్యం)అనగా చూచినదంతా కల్లనియు, సర్వప్రపంచంబును ఎఱుగుచుండెడు జ్ఞానానందమయుండగు తాను (దృక్కు)అనగా శాశ్వతుడు గాడనియు ప్రపంచంబు, అసత్యంబనియు ఆత్మస్వరూపుడగుతానుసత్యజ్ఞానానందపరబ్రహ్మమనియు ఎరింగి సకలసందేహములు మాని నిష్కాముండై నిర్వికల్పుండై, ఏతలంపులు లేక కేవలసాక్షి మాత్రుండై ఆత్మధ్యానపరుండై ఆనందించుట జ్ఞానమనబడును. ఆత్మధ్యానమనగా ధ్యానించడము.

55—(6)సుజ్ఞానమనగా—సాలోక్య, సామీప్య, సారూప్య, సాయుజ్యములు నాలుగింటిని స్వాధీనము చేసుకొన్నయెడల, సుజ్ఞానులగుదురు, మఱిన్ని—

56—(7)విజ్ఞానమనగా—అగ్నితో సమానమైనటువంటిదిఅరిషడ్వర్గములు ఆరింటిని రాగద్వేషములపదింటిని మలములుఅయిదింటిని అంటని వారేవిజ్ఞాన సంపన్నులనబడుదురు. ఇట్టిసుజ్ఞాన, విజ్ఞానులకే ముదిమిచావులు మొదలగు దుఃఖములు లేనిఅమృతరూపమగు మోక్షస్థానములభించి పునర్జన్మము అనేజనన మరణములు నశించును ఈక్రిగువ నుదహరించిన మంత్రముల సాధనము 264 సంఖ్యను చూడుము.

57—(8)అజ్ఞానము—అనగా దేహాజ్ఞానములో 25 తత్వము లందును 26వ తత్వములతీతమైన పరమాత్మ పరమాత్మ ఆత్మయని ఆత్మ జ్ఞానము వలన తెలిసికొనలేక దేహమే తానని తలంచి దేహాభిమానము గలవారై కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్య, ఈర్ష్యా అసూయాది "అవిద్యా" అనేకదుర్గుణములు గలవారై వ్యభిచార పరహింస చోరత్వ అనే "నిషిద్ధకర్మల"నాచరించి పాప కార్యములు చేయుచు, ధన, మద, గాఢాంధకార, తాపత్రయములచే దుఃఖం చుచుండుటే అజ్ఞానము. దీనివలన జనన మరణములు కల్గి గలుగును.

పామరుల ప్రభావము.

58—శ్లో॥ పునరపి జననం పునరపి మరణం

పునరపి జననీ జఠరే శయనం

అన్నవచనము చొప్పున పలుమారు చచ్చుచు పుట్టుచుందురు. తమ కాయుష్యాల మింతను విశేషముగా నున్నదన్న భావముచేత నింత వేగిరముగా మోక్షము కొరకు తాలుపడవలసిన దేమని యూపేక్షగా నుందురు. పామరులుగా నుండడము యుక్తముకాదు. "అనిత్యాని శరీరాణి" యన్నవచనము చొప్పున వ్యాధియమును కుదిరిగాని నిలుపుకొని శరీరాభిమానమునువదిలి ధర్మార్థ కామమోక్షములనెడు గ్రంథమునందున్న చతుర్విధ పురుషార్థములను గ్రహించవలసినది.

59—మందమతులు కొందరు, "నిత్యం సన్నిహితో మృత్యు" అన్నవచనమును మరచి నేడు చేయవలసిన పని రేపుచేయవచ్చునని రేపుచేయవలసిన పనిని ఆమరునాడు చేయవచ్చునని యు కాలము వ్యర్థపుచ్చుచుందురు.

60—అట్టివారు తుదకు తాముచేయవలసిన కార్యములను ఈ గ్రంథమునందు నుచ్చరించిన త్రికాలములయందు చేయక వ్యా

ఉన్నదేవర పరిత్యక్తమైవచ్చి నపుడు సత్కార్యముల నేమియుం జేయక పోతిమిగదాయని విచారపడుదురు. కాబట్టి యెవ్వడు చేయవలసినపని నప్పుడే చేయుట యుక్తము.

61—పాపములనగా—అజ్ఞానములనబడును. కారణమువలన అజ్ఞానము నశించి జ్ఞానము కలుగును. జ్ఞానమువలన దేహజ్ఞానము కలుగును. దేహజ్ఞానమువలన తత్వజ్ఞానము కలుగును. తత్వజ్ఞానమువలన ఆత్మజ్ఞానము కలుగును, ఆత్మజ్ఞానమువలన బ్రహ్మజ్ఞానము కలుగును. బ్రహ్మజ్ఞానమువలన మోక్షము లభించును. ఇది యంతయు మనస్సుతో సంబంధించిన ఈ గ్రంథమునందున్న ప్రపంచసృష్టిక్రమము, పరబ్రహ్మతత్త్వము, సాంఖ్య, తారక, అమనస్క పరిపూర్ణములవలన తెలిసికొనుము. తెలిసికొనిన వారే ధన్యులు. మఱిస్ని తే. గీ. "చెడ్డవారితో స్నేహంబు చేసితేని । కీడు తప్పక సంభవించుచుండు" అనుశృతిని వెడచెవిని బెట్టి తే. గీ. మంచివారితో మైత్రినటించితేని । మేలు జనులకు కలుగును చాలగాను। అను శృతిని మరిచి విడిచి దుఃఖసాగరములో మునుగుట కంటె సంతోషసాగరంబున మునుగుట ఎంత మేలు కలుగునో గ్రహించుడి.

పురుషార్థముల వివరణము.

62—(1)పురుషార్థము(2)పరమపురుషార్థమని రెండువిధములు.

63—పురుషార్థమనగా ధర్మ, అర్థ, కామములు, మూడును పురుషార్థములుగా చెప్పబడును.

64—పరమపురుషార్థమనగా మోక్షమని చెప్పబడును.

65—పైని ఉదాహరించిన పురుషార్థము, పరమ పురుషార్థములలో చేరిన ధర్మము అర్థము కామము మోక్షములనే నాలుగు పురుషార్థములలో సకల ప్రాణికోటులచే ఆచరింపదగినవి మూడు అనగా ధర్మము, అర్థము, కామము.

66—ఈ మూటిలో ఒకదానిని గ్రహించినవాడు అధముడనియు రెంటిని గ్రహించినవాడు మధ్యముడనియు మూటిని గ్రహించినవాడు ఉత్తముడనియు చెప్పవలయును.

67—ధర్మము ధనమునకు ఆధారము. ధనము ధర్మమునకు ఆధారము. ధనమును కామము వెంటనే దగిలియుండును. కనుక ధనము శ్రేష్ఠమైనదని కొనియాడ దగియుండును.

68—ఈ గ్రంథములో ఉదాహరించిన మంత్రములను గురువులవలన ఉపదేశము పొందినను గాని లేక పొందియున్నను గాని లేక గురువుల ననుసరించుటకు సామర్థ్యము లేని మానవులు ఆ మంత్రములను తమ యిష్టప్రకారం గనుక త్రికరణశుద్ధిగా మనస్ఫూర్తిగా మనోభేదము లేక పఠించిన మొదల మోక్షము లభించుటకు సందియంబు లేదు. త్రికరణశుద్ధి అనగా ఇతర తలంపులుమాని అనిత గ్రమగును.

69—శ్లో॥ ఆహారనిద్రా, భయమైథునాని,
సమానమేతత్పశుభి, ర్నరాణాం,
జ్ఞానం నరాణా, మధికో విశేషో
జ్ఞానేన హీనాః పశుభిస్సమానాః॥

70—టీ॥ మానవజన్మమెత్తినందుకు ఫలమేమనగా జ్ఞానము పొంది మోక్షము సంపాదించుటయే ఫలము. అట్టి జ్ఞానము లేని మానవులు పశుప్రాయులని చెప్పబడుదురు.

(1) మోక్షపదవుల వివరణము:

71—(1) సాలోక్యము (2) సామీప్యము (3) సారూప్యము (4) సాయుజ్యము అనినాలుగు విధములు.

72—ఈ మోక్షపదవులు ప్రాప్తించుటకు సాధనాంతరముల వివరణము.

73—(1) భక్తి (2) వైరాగ్యము (3) ధ్యానము (4) జ్ఞానములని నాలుగువిధములు.

(4) భక్తివైరాగ్యములవల్ల పొందదగినవి.

74—(1) సాలోక్యమనగా శ్రీహరిలోకమందుండుట.

75—(2) సామీప్యమనగా శ్రీహరిసాన్నిధ్యమును పొందుట.

76—(3) సారూప్యమనగా శ్రీహరిచతుర్భుజాదిచిహ్నములు కలవాడై యుండుట.

77—(4) సాయుజ్యమనగా శ్రీహరి యందైక్యమగుట.

(3) భక్తియొక్క విధములు.

78—(1) బాహ్యభక్తి (2) అనన్యభక్తి (3) ఏకాంతభక్తి

79—మఱి ''తనుహృద్భాషల సఖ్యమున్ శ్రవణమున్, దాసత్వమున్, వందనార్చనమున్, సేవయు, నాత్మలో నెఱుకయున్, సంకీర్తనల్, చింతనంబును నీతొమ్మిది భక్తిమార్గముల సర్వాత్మున్, హరిన్ నమ్మి సజ్జనుడై యుండుట భద్రమంచు దలతున్ సత్యంబు దైత్యోత్తమా!'' అన్నవచనము చొప్పున:—

(1) బాహ్యభక్తి

80—(1) బాహ్యభక్తి అనగా (1) సఖ్యము (2) శ్రవణము (3) దాసత్వము (4) వందనము (5) అర్చనము (6) సేవయు (7) ఆత్మనివేదనము (8) కీర్తనము (9) చింతనము అనెడి తొమ్మిదివిధములు.

నవభక్తుల వివరణము.

1 సఖ్యమనగా.

81—(1) అనేకవిధి. భగవంతునియందు భయభక్తులు కలిగి శ్రద్ధతో భగవత్స్మరణ చేయుట.

2 శ్రవణమనగా.

82—(2) దేవుని చరిత్రింబులు ప్రీతిచే విని ఆనందించుట

3 దాస్యమనగా.

83—(3) ఊడిగము. కొలువు. భగవంతునికి ఊడిగముచే యుట. అయ్యనను భక్తిశ్రద్ధలతో మననధ్యానమువల్ల స్మరించుట.

4 వందనమనగా.

84—(4) ప్రార్థించుట. నమస్కరించుట. మొక్కుటలనగా భగవంతుని ప్రార్థించుట.

5 అర్చనమనగా.

85—(5) మానసపూజ చేయుట.

6 సేవయనగా.

86—(6) హృదయమందున్న భగవంతుని సేవించుట.

7 ఆత్మనివేదనమనగా.

87—(7) తనచిత్తమును భగవంతుని యందు అర్పణచేసి ఇతర సంకల్పము లేమియు లేక నిస్సంకల్పుడై తదేకధ్యానముగా నుండుట.

8 కీర్తనమనగా.

88—(8) శ్రీహరి లీలావినోద చరిత్రములను అత్యాసక్తితో పాడునపుడు దేహపులకాంకురుండై నేత్రములందు ఆనంద బాష్పము లొలుకుచు గద్గదస్వరముతో కీర్తనలు పాడునపుడు భగవంతు డానందభరితుడై వారితో తాండవమాడుచుండునట.

9 చింతనం అనగా.

89—(9) భగవంతుని అనంత నామములు అత్యంత చింతతో స్మరించుట.

90—ఈనవ విధభక్తులు బాహ్యభక్తిలక్షణములైయున్నవి. వీటిలో నేదైనను ఒకటి దృఢముగా నాచరించినయెడల సంసారసాగరమును దాటి కడతేరవచ్చును. ఇట్టిబాహ్యభక్తి శ్రద్ధతో జరుపుచు రాగా అనన్యభక్తికి సాధనమై అట్టి అనన్యభక్తి లభ్యమగుచున్నది.

2 అనన్యభక్తి

91—అనన్యభక్తి అనగా—ప్రపంచమునందున్న సకల—చరా—చరము—లందును భగవంతుడే జీవస్వరూపంబుగా నున్నాడని యెరింగి సదా భగవంతుని భక్తి శ్రద్ధలతో ధ్యానించుట.

92—శ్లో॥ "ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశే ర్జున! తిష్ఠతి,
భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా"

93—తా॥ ఈశ్వరుడు సర్వభూతముల హృదయమున వసించి సూత్రధారి బొమ్మలనాడించు నట్లు సకలప్రాణులను తనమాయచేత భ్రమింపజేయుచున్నాడు.

94—ఆ.వె. "నాకుమేలుగోరు నాభక్తుడగువాడు.
భక్తజనులకేను పరమగతియు,
భక్తుడెందు జనిన బరతెంతు వెనువెంట,
గోవువెంట దగులు గోడెభంగి."

95—తా॥ ఈ గీతముయొక్క అన్వయం స్పష్టముగా తెలియుచున్నది.

96—ఇట్టి అనన్యభక్తి ఏకాంతభక్తికి సాధనమగుచున్నది.

3 ఏకాంతభక్తి.

97—ఏకాంతభక్తి అనగా—చరా—చర—ప్రపంచముక కు అధిపతియగు పరబ్రహ్మమును ఏకాంతముగా ని[illegible]

లేకున కూర్చుని ధ్యానంబు చేయుచు తేజోమయ స్వాంతులై యుండుట.

98—ఇట్టి ఏకాంతభక్తి వలన బ్రహ్మానందమును అనుభవించుచు శిష్యుల జ్ఞానము కలిగియుండును.

1 త్రివిధభక్తి మార్గములలో మోక్షపదవులు.

యిచ్చేవివరణము,

99—(1) బాహ్యభక్తి సాలోక్య, సామీప్యంబులనిచ్చును. అనగా శ్రీహరిలోకమందుండుట శ్రీహరి సాన్నిధ్యమును పొందుట.

100—(2) అంతర్భక్తి సారూప్యంబునిచ్చును. శ్రీహరివలె చతుర్భుజాది చిహ్నములు కలవారై యుండుట.

101—(3) ఏకాంతభక్తి—సాయుజ్యంబు నిచ్చును. అనగా శ్రీహరి యందైక్యమగుట.

102—(1) "బ్రహ్మానందం పరమ సుఖదం కేవలం జ్ఞానమూర్తిం
(2) ద్వంద్వాతీతం గగనసదృశం తత్త్వమస్యాదిలక్ష్యం
(3) ఏకం నిత్యం విమలమచలం సర్వధీసాక్షిభూతం
(4) భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తం నమామి."

103—కావున బాహ్యభక్తి అంతర్భక్తికి సాధనము అంతర్భక్తి ఏకాంతభక్తికి సాధనము. అట్టి ఏకాంతభక్తివలన బ్రహ్మానందమును పొంది సుఖము ననుభవింపగలరు.

104—శ్లో॥ "అచ్యుతుడీకాలంబున కృపామాత్రులై సదయవరి ముక్తులై పుట్టుచు పుట్టుమార్గ మరల అర్చిత చర్యాపరులైన వారికిని కర్మ్యరబుట్టునే వసులు చెప్పిన శైన విశేష్యనై సేవించినైన గా నలసనేసినైన హరిభక్తియోధనల॥"

105—కాబట్టి సంసారవిషయాసక్తులయందు విరక్తివ్రత సగానందకేరచుచు నిరతరంబును భగవంతుని స్మరించుచుండ వలయును.

106—శా. నిన్నుంగానక నీకథల్ వినక నీ నిర్వాణమార్గంబులో నన్నుంబాలక నిన్ను గొల్వక నిన్నే వేడుకొనంగలేక నన్నా! యా ర్తని కెలనాంగనవిధీ! యయ్యోగ్య ద్రవ్యవారధీ! యెన్నెదిం దినముల్ గ్రమించితి వృథాయాసంబు నొందుచున్.

1 బాహ్యార్థకులవారుచేయుకర్మ.

107—నిజవర్ణాశ్రమోచితమైన సకల కర్మములను యథావిధిగా అనుష్ఠించి ఈశ్వరార్పణ చేయుచు ఫలకాంక్షితుడై యుండును. ఇది ఫలముకోరుటచేత సకామ కర్మమగుచున్నది. ఇట్లు సకామ కర్మలు చేయు బాహ్యార్థకులకు మనశ్శుద్ధిని పొందుట కష్టము కాబట్టి అట్టివారు మనశ్శుద్ధి లేక పోయినను భక్తితో భగవన్నామోచ్చారణ [illegible] చేయుచుండవలెను. ఇందుకు సమ్మతి

108—క॥ కర్మంబులు సెల్ల బాయును
మర్మము దెలుసంగ లేము మధురిపు పేరన్
పేర్మిని నొడువుటకంటెను
దుర్మదమున సత్త్రమున్నిలలో ప్రబలనుగన్

109—తా॥ ఇట్లు బాహ్యార్థకులు చేయుచు రాను రాను క్రమముగా వృద్ధినొంది అవస్థార్థకులౌచున్నారు.

2 అవస్థార్థకులవారుచేయుకర్మ

110—నిజవర్ణాశ్రమోచితకర్మలను శ్రద్ధతో క్రమముగా ఆచరించి కర్మఫలమును కోరక తానుచేయు సకల కర్మలు ఈశ్వరాజ్ఞయని సంగరహితుడై చేయుచుండును.

111—క॥ వర్ణాశ్రమధర్మంబుల
నిర్ణయకర్మముల విడక నిష్ఫలసంగత్వం
బూర్ణుడు హరియను నాతడె
వర్ణింపగ భాగవతుడు వసుధాధిపా!

112—తా॥ వారి వారి కులధర్మములు తప్పక చేయుచు నను త్తికర్మలు హరికర్పణచేయువాడు భాగవత శ్రేష్ఠుడగును.

113—ఇట్టి అవస్థయందు కర్మఫలత్యాగముచేసి కోరికలు లేనివారై పరిశుద్ధులగుచున్నారు. ఇదే నిష్కామకర్మలక్షణము.

114—గీ॥ "కరణత్రయంబునందైన
నడచు కర్మంబు సేయునయ్యెడల
హరికర్పణమని పలుకుట పదు
నది సుజ్ఞానమందు పరమము నింద్రుల"

115—తా॥ మనోవాక్కాయములచే నరుడు చేకర్మంబు చేసినను ఈశ్వరార్పణచేయుట నిర్మలమైన జ్ఞానమని పెద్దలు చెప్పచున్నారు.

3 ఏకాంతభక్తిగలవాడు చేయుకర్మ

116—కర్మ ఈశ్వరాజ్ఞ గావున యథా—"విహిత" అనగా విధింపబడిన కర్మలను (ఫలకాంక్షిగాక) ఈశ్వరార్పణచేయుచుండును.

117—గృహస్థాశ్రమధర్మ మార్గమునందుండి అందున అంటి అంటక సంచరించుచు భక్తిసంపాదించినవారే ధన్యులు. భక్తి అన్నిమార్గములలో గొప్పది. ఇందుకు సమ్మతి:—

118 సీ. (1) "జలజపత్రమునందు సలిలమంటనియట్లు,
అద్దమందున గూడమంట నట్లు.
(2) ఉరద యాకుమ్మరపురుగు కంటని యట్లు,
నాట్యంబు కవ్వాయుందంట నట్లు.
(3) భువిదింకపండుపై బొబ్బరంటనియట్లు
బలువల్లలో తెన్నగలయనట్లు

(4) ధరిత్రియందు చీకటుండని యట్లు
నాకాశమున వాయువుండు నట్లు
(1) బ్రహ్మవేత్తలు మాయా ప్రపంచమందు
(2) సకల వ్యవహారములు జేసి యంటకుండ్రు
(3) రమ్యగుణ ధామ ! భద్రాద్రిరామ ! సత్య
కామ కరుణాలలామ ! లోకాభిరామ !

119—తా॥ బ్రహ్మవిదుడు ప్రపంచ జ్ఞానము గలవాడైన ప్పటికి బ్రహ్మజ్ఞానమును విడువక దిగువ నుదాహరించిన లౌకిక కర్మములలో నిషిద్ధకర్మ మనగా మిగత మూడుకర్మలు చేయుచు ఆ కర్మఫలముల యందు అభిలాష లేక భక్తితో భగవన్నామోచ్చా రణ విడువక చేయుచున్న యెడల మోక్షమార్గము కనుగొనగలడు.

120—గీ॥ విద్యచే భూషింతుండై వెలయుచున్న దోషకరి వర్జింపబడు సుమీ దుర్జనుండు చారుమాణిక్య భూషిత శస్తమస్త కంబైన పన్నగము భయంకరముగాదె ?

121—తా॥ శృంగారమైన మాణిక్యమును శిరస్సున ధరించిన సర్పమువద్ద జేరుటకు భయపడులాగుననే కేవల అహంకారముతో నుండు దుర్జనుడు విద్యచే ప్రకాశించుచున్నవాడైనను అట్టివాని వి ద్యను మనము గ్రహించరాదు.

122—కాబట్టి కర్మలలో ప్రయోజనము లేదని తలచరాదు. కర్మవలననే జ్ఞానమును పొందవలయు. కర్మాచరణము వలన జ్ఞా నము కలుగుట ఎటులనగా పాలలో నెయ్యి కలదు. చెరుకులో పా నకము కలదు. నువ్వులలో నూనె కలదు. పాలు పెరుగుచేసి కవ్వము తో చిలుకుటయను కర్మచేయుటవలన వెన్నయు తద్ద్వారా నె య్యియు దొరుకుచున్నది.

123—. చిలుకను గానుగలో నాడుటవలన శానక్కము బోదు కుదున్నది. నువ్వులను గానుగలో ఆడుటవలన నూనెదొరుకుచున్నది. అపరిశారముగానే కర్మాచరణమువలన నంతఃకరణమందు నిగూఢముగానున్న జ్ఞానము సంప్రాప్తమగును. కాబట్టి ఫలాభిసంధి రహితముగా కర్మనాచరింపవలెను.

124—బాహ్యభక్తివలన సాలోక్యమును, నీభక్తి దృఢముగా నున్నయెడల సామీప్యంబును నిచ్చుచున్నది.

125—అనన్యభక్తిసామీప్యమును నిచ్చుచున్నది.

126—ఏకాంతభక్తి సాయుజ్యమును నిచ్చుచున్నది. కాబట్టి భక్తి అన్నివిధములలో గొప్పది. అట్టి భక్తిని బాగుగా సంపాదించవలెను. భక్తుల సాంగత్యము సదాచేయుటవలన భక్తి వృద్ధియగుచున్నది.

127—సాధుసంగతి సకల శుభముల నిచ్చుచుండును.

పారబ్ధకర్మములు.

128—(1) స్వేచ్ఛ—స్వయముగా చేయుకర్మ.

129—(2) పరేచ్ఛ—పరులవల్ల కలిగినకర్మ.

130—(3) అనిచ్ఛ—తెలియక వచ్చుకర్మ.

(1) లౌక్యకర్మములు.

131—కర్మఅనగా పుణ్యకర్మములు పాపకర్మములని రెండు. అవి అనగా మంచి చెడ్డలు లేక పుణ్య, పాపములు (1) మిశ్రకర్మ.

(2) లౌకికకర్మ

132—వ్యవహార కార్యములన్నియు లౌకికర్మములని చెప్పబడును.

(3) వైదికకర్మమనగా.

133—(1) నిత్యకర్మ (2) నైమిత్తికకర్మ (3) కామ్యకర్మ (4) నిషిద్ధకర్మ (5) ప్రాయశ్చిత్తకర్మ.

(1) నిత్యకర్మమనగా.

134—స్నాన, సంధ్యావందన, జప: తప, హోమ, దేవతర్పణ, వైశ్వదేవ, అతిథిపూజ, మొదలగునవి,

(2) నైమిత్తికకర్మమనగా

135—ఒకనిమిత్తమును అనుసరించి చేయునది అనగా సంక్రాంతి, ఉత్తరాయణ, దక్షిణాయన, అర్ధోదయ, మహోదయములు మొదలగు పర్వదినములయందు కాలము తప్పకుండా, స్నాన జపాదులు చేయుట.

(3) కామ్యకర్మమనగా.

136—అశ్వమేధ, రాజసూయ, పౌండరీక హోమము మొదలగు యజ్ఞములను చేయుట.

(4) నిషిద్ధకర్మమనగా.

137—శాస్త్రములయందు నిషేధించబడ్డది అనగా పరద్రవ్యాపహార, పరనింద, పరదారగమన, పరహింస, మద్యపాన, చోర, అన్యాయాదులు ఈ కర్మచేసినట్టయితే నరక ప్రాప్తికలుగును.

(5) ప్రాయశ్చిత్తకర్మమనగా.

138—శాస్త్ర, నిషిద్ధకర్మ లాచరించినందువలన వచ్చిన దోషములను పరిహరించుటకై చేయు కర్మలనగా అరణ్యవాసము జలభక్షణ, వాయుభక్షణ పర్ణభక్షణ తీర్థయాత్ర, చాంద్రాయణ, పంచగవ్యాదికర్మములు చేయుట.

139—ఇట్టి కర్మ లాచరించి నందువలన కలుగు ఫలమే మనగా.

140—(1) నిత్యకర్మ (2) నైమిత్తికకర్మములు యావజ్జీవ పర్యంతం చేసినట్లయితే ప్రారబ్ధకర్మములు నశించును

141—(3) కామ్యకర్మమువల్ల స్వర్గాది భోగములు కలుగును గాని విదేహకైవల్యము దొరకదు. తిరిగి జన్మమరణము గలుగును.

142—(4) నిషిద్ధ కర్మచేసినట్లయితే నరక ప్రాప్తి కలుగును.

మూఢభక్తి.

143—మూఢభక్తి అనగా ఏకులములో నైనను ఉన్న మనుజులు మూఢులుగానున్నవారు పెద్దలవల్ల వాచామాత్రముగా అనగా నోటిమాటలవల్ల వినబడినది అనగా భగవంతుండొక్కడేయని అందుకు తగిన మంత్రములను [illegible] దుర్వ్యాప నిశ్వాసలు వదులుతూ ఉన్నట్టువారి నర్పించిన తోడల తప్పక మోక్షములభించును ఇందుకు సందేహమేమియు లేదు. అనేకమంది మూఢులు ఒకని అడగా, అయినా [illegible] నర్పించినవారు కడతేరియున్నారు.

144—ఈ కలియుగమునందలి జనులెల్లరును అల్పమతులు న ల్పాయుష్కులుగనుక తపోయోగధ్యానధారణలచేత గడతేరుట మిక్కిలి దుర్లభము, గనుక మోక్షము పొందుటకు భక్తి, జ్ఞానము, ఈ రెండును ముఖ్యసాధనములైయున్నవి, అందులో పూర్వులైన నారదులు భక్తిసాధనము నవలంబించి ప్రసిద్ధిజెందిరి. శుకాదులు కేవలము జ్ఞానంబున ప్రసిద్ధివహించిరి. కావున జనులు తమతమ అధికారానుసారముగా ఏరెంటిలో [illegible] భక్తియైనను నోటి [illegible] సాధింప [illegible] భక్తి [illegible] గాక, భక్తి లేక ఏది యును సాధించుటకు సాధ్యముకాదు.

145—క. ఎక్కుడు వ్రతములు గ్రంథము
లెక్కుడు దానములకంటె నెలితపములుం
జక్కుడు వృత్తిని భక్తిని
ఎక్కువకీర్తనచయ్యమందు సిద్ధమునుండీ!,

కాబట్టి భక్తి శ్రేష్ఠమైనది,

146—భక్తి అనునది (1) బాహ్యభక్తి (2) ఆభ్యంతరభక్తి (3) ఏకాంతభక్తి అని మూడువిధంబులు గనుకనే మానవులు శాంతిగుణములవారైనను భగవద్భక్తిలనన్నుముక్తిపొందవలెను. ఈరెంట నొకటి లేకున్న మొదల ముక్తిపొందరు,

147—గీ. సర్వభూతమయుండైన సరసిజాక్షుఁ
డతఁడె తనయాత్మయందుండె ననెడివాఁడు
శంఖచక్రధరుండంచు ఁగనెడివాఁడు
భక్తిభావాభిరతుఁడగు భాగవతుఁడు.

148—తా॥ సమస్తభూతముల యందుండు, పరమాత్మ తన యందును నున్నవాడనియు ఆయనకంటె వేరెవ్వరు లేదని అభేదబుద్ధితో వర్తించు నిశ్చలభక్తిగలవాడే, భాగవతుడని చెప్పబడుచున్నాడు. ముఖ్యతాత్పర్యములు. మాయాకాంతను జయించినది విరక్తికాంత, విరక్తికాంతను జయించినది భక్తికాంత, భక్తికాంతను జయించినది ముక్తికాంత ఈనాలుగింటిని పొందినవారలే సభక్తులనబడుదురు.

ముఖ్యతాత్పర్యము

149—(1) భగవద్భక్తియు (2) శాంతగుణము ఇవి గలవారి మనస్సునందు భగవంతుండు నిలిచియుండును.

150—(2). ఈరెంటిలో ఒకటి లేకున్నను అజ్ఞానతిమిరమున్నంత మట్టుకు [illegible] [illegible], [illegible]

151—(8) సుగ్రంథకును పఠించి సకాలమును సార్థకముగా జేయుచున్నవారు వైకుంఠవాసులు.

152—భక్తి అనగా దైవసేవ అని అర్థమగును.

153—శ్లో॥ జిహ్వే కీర్తయ కేశవం మురరిపుం చేతో భజ శ్రీధరం
పాణిద్వంద్వ సమర్చయాచ్యుతకథాః శ్రోత్రద్వయ త్వం శృణు
కృష్ణం లోకయ లోచనద్వయ హరేర్గచ్ఛాంఘ్రియుగ్మాలయం
జిఘ్ర ఘ్రాణ! ముకుంద పాదతులసిం మూర్ధ్న నమాధోక్షజం.

154—తా॥ అనగా నాలుకచే కేశవుని కీర్తింపుము. మనస్సుచే మురవైరిని భజింపుము. చేతులతో శ్రీధరుని నర్చింపుము. చెవులతో నచ్యుతుని దివ్యచరిత్రములను వినుము. కన్నులతో శ్రీకృష్ణుని దర్శింపుము, పాదములతో శ్రీహరిసన్నిధికి నడచి పొమ్ము ముక్కుతో ముకుందుని పాదతులసిని అఘ్రాణింపుము, శిరముతో నధోక్షజునికి వందనములు చేయుము.

155—భక్తి మోక్షము చూపును భక్తిచింతించు భోగభాగ్యము లిచ్చుగా భక్తి బ్రహ్మైశ్వర్యము చెందించును భక్తినిచేకొనినవారు ధన్యులనగుదురు. తా॥ భక్తి మోక్షమార్గము చూపును. భోగభాగ్యములిచ్చును. బ్రహ్మైశ్వర్యము చెందించును. జనన మరణములు నశింపచేయును. బ్రహ్మైశ్వర్యమనగా వైకుంఠమని అర్థమగును.

భగవంతుని విషయమై

156—భగవంతుడు గుణరహితుడా? గుణసహితుడా? మాయారహితుడా? మాయాసహితుడా? అని శంక రాగా 83 పత్రి 105 వ సంఖ్యలో చెప్పిన ప్రకారము మానవులగువారము అన్యాప్తంచే సృష్టికర్తను స్తుతించి కడతేరవలసిన వారమేగాని అమహానుభావుడు గుణరహితుడా? గుణసహితుడా? మాయారహితుడా?

ష్టాయోనహితుడా ?. అని వ్యాఖ్యానించే అవసరములేదు. అలదిగా దు. ఈ విషయములనుగురించి తెలిసికొనవలయునని అపేక్షగలిగిన ట్లయితే ఆత్మజ్ఞానమువలన శోధించిన మొదల బోధపడును. ఇందుకు సమ్మతి:—

157— వాదభేదములుమాని, బ్రహ్మజ్ఞానముచే గాని అన్నసత్తృప్తినిబట్టి ఈ విషయములో వాదభేదములు నివర్తించి, ఆత్మజ్ఞానమువలన తెలిసికొనదమే ఉత్తమము.

158—సమాధిలక్షణము.

(1)—సమాధి—ఆత్మస్వరూపుడగు నేనేబ్రహ్మము అని ఐక్యభావము దృఢముగా గలిగి సకల మనోవృత్తులు శూన్యమై తలంపులులేక సకల దృశ్యములు మఱచి నిష్క్రియగా తాను తానై సాక్షిమాత్రముగా నుండుటే సమాధియనబడును.

(2)—నిష్ఠసమాధి—నేనే బ్రహ్మము బ్రహ్మమే నేను అని ధ్యానించువాడు, ధ్యానము. ఈ రెంటినీ మఱచి గాలిలేనిచోట కదలక మెరలకయుండు దీపమువలె సకలసంకల్పములు నశించి బ్రహ్మమునందు మనస్సులయించి తాను బ్రహ్మాకారముగానుండునిష్ఠయే, సమాధియనబడును.

(3)—సవికల్పసమాధి—నేనే బ్రహ్మము బ్రహ్మమే నేను అని ఏకాంతస్థలమునందు గూర్చుండి చిత్తము నానావిధముల పోకుండ తదేక ధ్యానముగా ధ్యానించుట సంప్రజ్ఞాత సమాధియనియు సవికల్పసమాధియనియు చెప్పబడును.

(4)—నిర్వికల్పసమాధి—నేనే బ్రహ్మము బ్రహ్మమే నేను అను ధ్యానమున్ను మఱచి మనోబుద్ధులు రెండున్ను శూన్యమై సకలతలంపులు మఱచి దేహాదిప్రపంచము మొదలగు సకలదృ

ర్యములు మాని తాను తానై తన్మయుండుగా కేవల చిన్మాత్రుడై సాక్షిగానుండుట అసంప్రజ్ఞాత సమాధియనియు, నిర్వికల్పసమాధియనియు చెప్పబడును.

(5)—నిర్వికల్పసమాధి—నిష్ఠాభ్యాసముచేత అజ్ఞానమయమగు సమస్తహృదయ గ్రంధులు నశించి, అనగా సంకల్పవికల్పములు నశించి కేవల అద్వయ బ్రహ్మమగు ఆత్మసాక్షాత్కారము కలుగును.

(6)—సదా, నిర్వికల్పసమాధి నిష్ఠాభ్యాసము చేయుచు నిర్వికారముగా నుండుటకు ప్రయత్నపడుచుండుము.

(7)—ఈ నిర్వికల్పసమాధిని. ధర్మమేఘమని పెద్దలు చెప్పెదరు. దీనివలన, స్వానుభవానందామృతము అమితముగా వర్షించి దేహవాసన శాస్త్రవాసన ప్రపంచవాసనలనెడు వాసనాత్రయములనెడి తాపము చల్లార్చును.

వాసనాత్రయములు.

159—శ్లో|| వాసనా ద్వివిధా. ప్రోక్తా । శుద్ధాచ మలినా తథా
మలినా జన్మ హేతుస్స్యాత్ । శుద్ధా జన్మవినాశినీ.

శుద్ధవాసన మలినవాసన అని రెండువిధములు.

(1) మలినవాసన.

పాపకార్యములు చేయుట వలన జననమరణములు కలుగుటకు కారణముగా నుండును.

(2) శుద్ధవాసన.

సదా యెల్లప్పుడు భగవత్స్మరణ చేసినందువలన జననమరణములు లేకుండ చేయును.

160—శ్లో॥ లోకవాసనయా జంతో । శ్శాస్త్రవాసనయాఽపి చ
దేహవాసనయా జ్ఞానం । యథావన్నైవ జాయతే॥

161—లోకవాసన అనియు శాస్త్రవాసన అనియు దేహవాసన అనియు మూడువిధములు.

(1) లోకవాసన.

162—లోకములో తాను చేయు సత్కార్యములవలన తన పేరు ప్రఖ్యాతి పొందవలయునని తలంపే లోకవాసన లేక ప్రపంచ వాసన యనబడును.

(2) శాస్త్రవాసన.

163—తానే సకలశాస్త్రములు చదివినానని గర్వించడమే శాస్త్రవాసన.

(3) దేహవాసన.

164—దేహ పటుత్వము చెడకుండవలయుననియు వృద్ధాప్యము, వ్యాధులు, చావు, మొదలైనవి రాకుండవలయుననియు, వనమూలికౌషధములు మొదలైనవి భక్షించి కాయసిద్ధి పొందవలయుననెడి దేహాభిమాన తలంపే దేహవాసన యనబడును.

165—పైన ఉదాహరించిన వాసనలు నశించువరకు ఆత్మజ్ఞానము కలుగ జాలదు.

166—గీ॥ జాతిభేదంబు లెన్నుట•నీతిగాదు.
జ్ఞానవంతుల జన్మమే•జాతకంబు
అదియు లేకున్న నన్నియు•వ్యర్థమగును
జ్ఞానశీలంబు నెఱుఁగుము•నిర్మలాత్మ !

తా॥ కులాభిమానము మతాభిమానము దేశాభిమానము ఈ మూంటిని సమముగా చూచినవారే భిన్నభావము లేనివారనఁబడు

దురు. (జనశ్రుతిః శ్లో॥ అన్యథాచింతితంకార్యం దైవమన్యత్ర చింతయేత్। తా॥ తాను నొకటితలపదైవ మొకటి తలచును.

167—పైని ఉదాహరించిన లోకవాసన, శాస్త్రవాసన, దేహవాసన, అనెడు మూడువాసనాత్రయములు బంధములనబడును. గనుక నిర్వాసనగానుండుట వలన ముక్తిబొందగలరు.

పంచముద్రలు

168—(1) భూచరీముద్ర (2) ఖేచరీముద్ర (3) అంతర్లక్ష్యముద్ర (4) షణ్ముఖీముద్ర (5) శాంభవీముద్ర.

169—కొన్ని గ్రంథములలో వీటిచర్యలు వివిధములుగానున్నవి. ఐనను ఈ ముద్రలు పట్టినందున నేత్రదృష్టి తగ్గి దేహము శుష్కించును. వీటివలన ముక్తి పొందలేరు.

త్రివిధ దృష్టులు.

170—(1) అమావాస్య దృష్టి (2) పాడ్యమి దృష్టి (3) పౌర్ణమిదృష్టి ఈత్రివిధదృష్టులవల్ల నేత్రదృష్టితగ్గి దేహము శుష్కించును. వీటివల్ల ముక్తి పొందనేరరు.

ఆకాశములు.

171—(1) ఘటాకాశము (2) చిదాకాశము (3) ధారాకాశము (4) మహాకాశము (5) హృదయాకాశము. ఈ ఐదును పంచాకాశములనంబడును.

ఆధారములు.

172—(1) మూలాధార (2) స్వాధిష్ఠాన (3) మణిపూరక (4) అనాహత (5) విశుద్ధ (6) ఆజ్ఞేయములని ఆధారము లారు విధములు.

శరీరములు.

173—(1) స్థూలము (2) సూక్ష్మము (3) కారణము (4) మ

భాగాకారము (5) సమ్మరసము (6) వ్యక్తము. అని లక్ష్యములు (శరీర రము) ఆరువిధములు. 71 వ పత్రిం 59 వ సంఖ్యచూడుము.

174—(1) మంత్రయోగము (2) లయయోగము (3) హఠయోగము (4) రాజయోగము. అని యోగములు నాల్గువిధములు.

175—(1) అణిమ (2) మహిమ (3) గరిమ (4) లఘిమ (5) ప్రాప్తి (6) ప్రాకామ్యము (7) ఈశిత్వము (8) వశిత్వము. అనునవి అష్టసిద్ధులు.

176 తా॥ (1) అణిమాదిసిద్ధి యనగా లేశముకంటె లేశముగానుండువాడు. బ్రహ్మ

(2) మహిమసిద్ధి యనగా గొప్పవానికంటెగొప్పగానుండువాడు. బ్రహ్మ

(3) గరిమసిద్ధియనగా గొప్పతనముగా నుండుటకంటెగొప్పగానుండువాడు బ్రహ్మ

(4) లఘిమసిద్ధియనగా తేలిక తేలికకంటె తేలికగానుండువాడు. బ్రహ్మ

(5) ప్రాప్తిసిద్ధి యనగా అనుభవము. అనుభవించేవానికంటె అనుభవించేవాడు భాగ్యవంతుని కంటె భాగ్యవంతుడు చక్రవర్తివాని కంటె చక్రవర్తిహాడు సూర్యచంద్రాదులకంటె తేజోరూపమైనవాడు. బ్రహ్మ

(6) ప్రాకామ్యసిద్ధి అనగా ఇష్టము. బ్రహ్మ తనకోరిక ప్రకారము నిరాటంకముగా విచిత్రముగా జరుపుట.

(7) ఈశత్వమనగా ప్రభుత్వం. సంపన్నులలో ప్రధానసంపన్నుడగు బ్రహ్మం.

(8) వశిత్వమనగా అధీనము. స్వయంభువుడైన బ్రహ్మ తాను సృష్టించిన చరాచరప్రపంచమంతయు తనయధీనముగా నుంచుకొనుట.

అష్టాదశయోగముల పేర్లు

177—విషాదయోగం (2) సాంఖ్యయోగం (3) కర్మయోగం (4) సన్న్యాసయోగం (5) అభ్యాసయోగం (6) విజ్ఞానయోగం (7) అక్షరపరబ్రహ్మయోగం (8) రాజగుహ్యయోగం (9) విభూతియోగం (10) విశ్వరూపసందర్శనయోగం (11) భక్తియోగం (12) ప్రకృతిపురుషవివేకయోగం (13) గుణత్రయవిభాగయోగం (14) పురాణపురుషోత్తమవిరక్తియోగం (15) దైవాసురసంపద్విభాగయోగం (16) శ్రద్ధాత్రయవిభాగయోగం (17) జ్ఞానయోగం (18) సకలోపనిషత్ప్రతిపాదన మోక్షయోగం ఈ 18 న్ని అష్టాదశయోగముల పేర్లు.

షడ్విధసంబంధములు:

178—జన్యజనకత్వము (2) పాల్య పాలకత్వము (3) అధిపత్యదాసత్వము (4) ప్రేర్యప్రేరకత్వము (5) వేద్యవేదకత్వము (6) అంశాంశికత్వము అను నీయారు సంబంధములు కలిగి భక్తిచేయవలయును.

తాత్పర్యం.

179—(1) జన్యజనకత్వమనగా నారాయణుడు మనలను పుట్టించువాడు. మనము అవిద్యావృత్తి అనగా అజ్ఞానము వలన తల్లి గర్భమునుండి బుట్టినవారమనుట.

(2) పాల్యపాలకత్వమనగా జ్ఞానభక్తివైరాగ్యము వలన మన మతని చేరవలసిన వారము. అతడు మనలను తనలో చేర్చుకొనువాడనుట.

(3) అధిపత్యదాసత్వమనగా మనము అతని సృష్టికి లోబడిన వారము కాబట్టి అతడు మనలను రక్షించు ప్రభువు, మనము అతని యాజ్ఞకు లోబడినవారమనుట.

(4) ప్రేర్యప్రేరకత్వమనగా మనము చేయు పుణ్యపాపకర్మములకు తగినట్లుగా మనము స్వర్గనరకములను, చేరువారము. అతడు మనలను స్వర్గనరకములందు మన కర్మానుసారముగా చేర్చువాడనుట.

(5) వేద్యవేదకత్వమనగా మనము మన నేత్రములకు కర్ణములకు గోచరించు పదార్థములను ఎరుగువారము. అతడు ఆపదార్థములను ఎరుగుజ్ఞానమును మనకు గలిగించు వాడనుట.

(6) అంశాంశకత్వమనగా మనము అతని యంశముగా బుట్టినవారము. అతడు మనజన్మములకు ఆశ్రయమయిన వాడనుట. ఈషడ్విధ సంబంధములను దెలిసికొని ఆ భగవంతుని మనము భక్తిచేసిన యెడల అతని యనుగ్రహమువలన మనము బ్రహ్మజ్ఞానము గలిగి ముక్తిపొందగలము.

బోధ.

180—బోధ అనగా ప్రపంచము సర్వము మిథ్యఅనియు ఆత్మస్వరూపుడగు తానే సత్యమయిన బ్రహ్మమనియు తత్వవిచారణవల్ల తెలిసి ఆనందించుట.

ఉపరతి.

181—సకల సంకల్పములు నశించిన పిమ్మట మరల ఏ సంకల్పమున్ను పుట్టకుండా సదా జాగ్రతగా ఆత్మానుసంధానము చేయుటే ఉపరతి యనబడును. ఈ వైరాగ్యబోధ యుపరతులు గలిగి చంచలము లేనట్టి ప్రజ్ఞగలవాడే బ్రహ్మానందమును అనుభవించును.

ఉపనిషత్తు

182—ఉపనిషత్తు అనగా నువ్వులయందు నూనె ఉండునట్లు

వేదములందు కడపట జ్ఞానకాండంబున బ్రహ్మజ్ఞానము ప్రధానముగా బోధించు వాక్యములే వేదాంతములనియు ఉపనిషత్తులనియు చెప్పబడును.

183—ఉపనిషత్తు అనుశబ్దమునకు అజ్ఞానబీజమగు సంసారవృక్షమును నిర్మూలముగా ఖండించి బ్రహ్మలక్షణమున్ను తదైక్యజ్ఞానమున్ను బోధించి జననమరణములులేక చేయునది అని వ్యుత్పత్తి అర్థము.

184—బ్రహ్మమిట్టిదని తెలియజేసి అజ్ఞానమును పారద్రోలి బ్రహ్మైక్యమును బోధించునదే ఉపనిషత్తు అనబడును.

185—వేదాంత విచారణయందు అధ్యారోపయుక్తి అపవాదయుక్తి అని రెండుయుక్తులుగలవు. అధ్యారోపము బంధమును అపవాదము మోక్షమును పొందజేయును. ఇవి విచారించుటవల్లనే తన నిజస్వరూపం తెలిసి ముక్తుడగుచున్నాడుగాన జగత్తు జీవుడు బ్రహ్మము వీని లక్షణంబుల బోధించు నీ రెండుయుక్తులున్ను సదా విచారించుచుండవలయును.

అధ్యారోపయుక్తి.

186—రజ్జువు సర్పముగా దోచునట్లు ఒకవస్తువు మరియొక వస్తువుగా దోచుట అధ్యారోపమనబడును.

అపవాదయుక్తి.

187—కారణము వినా కార్యము లేదనియు కారణమే కార్యముగా తోచుచున్నదనియు చెప్పుట అపవాద యుక్తియనబడును.

బ్రహ్మసాక్షాత్కారము.

188—దేహమే నేను అనెడి అజ్ఞానమున్ను నాకన్ను నాముక్కు నాదేహమనెడి దేహాభిమానమున్ను బ్రహ్మజ్ఞానికి ముఖ్యముగా

విడిచిపెట్టవలయును. మానగా భూషగా తిరస్కారములు కులగోత్రములు జాతినీతులు సుఖదుఃఖంబులు శరీరమునకే గాని ఆత్మస్వరూపమగువానికి నెంత మాత్రము లేదు. స్త్రీకాదు పురుషుడుకాడు. దేహమునకే కన్ను ముక్కు చెవులు మొదలగు అవయవములు గలవుగాని ఆత్మస్వరూపుడగువాడు అవయవములు లేనివాడగును సుమా!

189—యోగములకన్నిటికి జ్ఞాన అష్టాంగములు ఉచితమైనవి యగును.

190—(1) యమము (2) నియమము (3) ఆసనము (4) ప్రాణాయామము (5) ప్రత్యాహారము (6) ధారణ (7) ధ్యానము (8) సమాధి.

యమము.

191—(1) దేహేంద్రియంబు లందు వైరాగ్యము అనగా యంబులను దాని దాని యిష్టప్రకారము విడిచిపెట్టక జాగ్రతగా నుండుట. ఇదే యమము అనబడును.

నియమము

2 సదా పరబ్రహ్మమునందు ప్రియముగా నుండుట నియమము అనబడును.

ఆసనము.

192—(3) సకలవస్తువులందును ఆశ లేకుండుట ఆసనము అనబడును.

ప్రాణాయామము.

193—(4) జగత్తు సర్వము స్వప్నమువంటి దనియు మిథ్యయనియు, దృఢముగా తలంచుట ప్రాణాయామము అనబడును.

ప్రత్యాహారము.

194—(5) చిత్తమును బాహ్య వ్యాపారములందు పోనియ్యక సదా అంతర్ముఖమున దిప్పుట ప్రత్యాహార మనబడును.

ధారణ.

195—(6) చిత్తమును చలింపక నిశ్చలముగా నిలుపుట ధారణ అనబడును.

ధ్యానము.

196—(7) సత్యజ్ఞానానంద మయమయి సర్వసాక్షిగా నుండు పరబ్రహ్మము నేను నేనే ఆపరబ్రహ్మమనెడు (సోహంభావమే) ధ్యానము అనబడును.

సమాధి.

197—ధ్యానమున్ను సకల తలంపులున్ను సకలదృశ్యములున్ను మఱచి తాను తానై కేవల సాక్షిమాత్రముగా నుండుటసమాధి అనబడును. ఇవియే జ్ఞాన అష్టాంగములు.

198—పూజవిషయమై

(1) పృథివీ తత్వాత్మనే శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః గంధం పరికల్పయామి నమః

(2) ఆకాశ తత్వాత్మనే శ్రీరామచంద్ర పుష్ప, అక్షతాః, పరికల్పయామినమః

(3) తేజస తత్వాత్మనే శ్రీరామచంద్రదీపం దర్శయామి నమః

(4) వాయుతత్వాత్మనే శ్రీరామ చంద్ర ధూపం సమర్పయామి, నమః

(5) అమృతతత్వాత్మనే శ్రీరామచంద్ర, అమృతమహా నైవేద్యనారికేళం సమర్పయామి నమః

(6) సకలశతాంగయైన (శ్రీరామచంద్ర) తాంబూలాది దక్షిణా సకలోపచారాం పూజాం సమర్పయామి నమః పంచామృత స్నానం సమర్పయామి నమః

(7) ఉగ్రగ్రంథమునందున్న 361–362 సంఖ్యలందున్న 41–44 సంఖ్యలందున్న మంత్రములను పఠించుచూ అభ్యంగన స్నానముగా శిరస్స్నానము చేయించి పైని ఉదహరించిన ప్రకారము దేవునికి పూజా నమస్కారము చేసి బ్రహ్మక్షత్రియ వైశ్య శూద్రాదులలోనున్న జనులు పైన ఉదహరించిన పూజలో 10వ సంఖ్యయందు తెలుపబడియున్న అన్నము కూరలు పండ్లు ఫలహారము పక్వాన్నాలు దేవునికి అర్పణ చేయునది 364 సంఖ్యయందున్న 45–46 సంఖ్యలనున్న మంత్రముల పఠించి ఆ అన్నపదార్థములు భుజించినవారికి మోక్షము చేకూరును.

జ్ఞానపూజ.

119 (1) ధ్యానము (2) ఆవాహనము (3) ఆసనము (4) పాద్యము (5) అర్ఘ్యము (6) స్నానము (7) గంధము (8) అక్షతలు (9) జ్ఞానాక్షి (10) పుష్పము (11) జ్ఞానాగ్ని (12) ధూప దీపము (13) నైవేద్యము (14) ప్రదక్షిణము (15) నమస్కారము (16) స్తుతి. వీటి అన్వయం దిగువ నుదహరించడమైనది.

(1) ధ్యానము—నిశ్చింతగానుండుటే ధ్యానము.

(2) ఆవాహనము—సర్వకర్మలను విడచిపెట్టుటే ఆవాహనము.

(3). ఆసనము—బ్రహ్మము సత్యము, జగత్తు మిథ్య. అను దృఢనిశ్చలజ్ఞానమే ఆసనము.

(4) పాద్యము—ఆనందభావమే పాద్యము.

(5) అర్ఘ్యము—సదా ఆమనస్కభావమందుండుటే అర్ఘ్యము.
(6) స్నానము—సదా జ్ఞానాకారముగా నుండుటే స్నానము.
(7) గంధము—సర్వము బ్రహ్మమని భావించుటే గంధము.
(8) అక్షత—దృష్టి సదా బ్రహ్మమందు చెదరకుండా ఉండుటే అక్షతలు.
(9) జ్ఞానాప్తి—ఆత్మదర్శనము చేయవలయునను తలంపే జ్ఞానాప్తి.
(10) పుష్పము—ఈజ్ఞానాప్తియే పుష్పము.
(11) జ్ఞానాగ్ని—ఆత్మదృష్టియందు బుద్ధి ఇట్టట్టుకదలక స్థిరముగానుండుటే జ్ఞానాగ్ని.
(12) ధూపము—ఈజ్ఞానాగ్నియే ధూపము—దీపము—(నేతి నేతి)అని నేను దేహముకాదు. నేను మనస్సు జీవుడుకాదు ప్రపంచము సర్వము నేనుకాదు. ఇన్నిటిని ఎరుగుచుండెడి సర్వసాక్షియగు ఆత్మయే నేననిఎఱింగెడు తత్వవివేకమే జ్ఞానసూర్యుండనబడును. ఈజ్ఞానసూర్యుడే దీపము.
(13) నైవేద్యము— నేనే బ్రహ్మము బ్రహ్మమే నేనని సర్వపరిపూర్ణమగు పరబ్రహ్మమందు ఐక్యభావమే నైవేద్యము.
(14) ప్రదక్షిణము— చలనము లేక నిస్సంకల్పముగా నుండుటే ప్రదక్షిణము.
(15) నమస్కారము— సోహంభావమే నమస్కారము.
(16) స్తుతి—నిర్వాసనా మౌనమే స్తుతి. సర్వసంతోషమే విసర్జనము. ఇవియే జ్ఞాని చేయునట్టి షోడశోపచార ఆత్మపూజయనబడును.

బ్రహ్మకుశిష్యులుచేయుశుశ్రూషణలు

1 స్థాన శుశ్రూష.

200 ఏసుకమునుష్యులు లేని యునికితో విచారణ చేయుటయే స్థానశుశ్రూష.

2 అంగశుశ్రూష.

201 సూర్య, చంద్ర, బ్రహ్మ, విష్ణు, రుద్రాదులే, కన్నులు మొదలగుసవయములని విమర్శించియుండుటయే అంగశుశ్రూష.

3 భావశుశ్రూష.

202 పరబ్రహ్మము, త్రికాలసాక్ష్యమైనది. అపరబ్రహ్మమే తానని భావించుటయే భావశుశ్రూష

4 ఆత్మశుశ్రూష.

203 కూటస్థాభిన్నమైన బ్రహ్మమైన తనయందు ఆత్మప్రీతి ఫలించి తాను గానున్నాననియుండుటయే ఆత్మశుశ్రూష.

గృహకృత్యబంధములు.

---

204 శ్రుతి॥ చిత్తం సంజాయతే—జన్మ జరామరణ—కారణం అనునట్లు మనస్సే జనన మరణములు కలిగించుచుండును.

జననమరణములే బంధము. బాల్య, యౌవన, కౌమార, వార్ధకములేబంధము. సకలవ్యాపారములు కలుగి చేసి కొనడమేబంధము. తండ్రి, తల్లి, అన్నదమ్ములు, అప్పచెల్లెళ్ళు, భార్య, బిడ్డలు, బంధు, మిత్రులు, ధన, ధాన్యములు, మేడలు, గృహములు, పొలములు, తోటలు, గ్రామములు, వస్తువాహనములు మొదలయినటువంటివి ఇన్నిగల సంసారిగాతలంచుట బంధము॥ నేను—నాది—అ

నకి అహంకార మమకారములు గలిగి నేనే యజమానుడను నేనే-
బాంధవ్యాదిష్టులు మొదలయినవారిని పోషించువాడనను సంకల్పమే
బంధము. గృహ స్త్రీ పుత్రత్వములే బంధము. దానధర్మ పరో-
పకారములు చేయువాడనను తలంపు బంధము. కులగోత్రము
లు, వర్ణాశ్రమాచారములు గలదను సంకల్పమే బంధము. సంక
ల్ప వికల్పములే బంధము. ఆకలి, దప్పికే బంధము. జననమరణ
ములు గలవని భయపడుటయే బంధము. "నేను అధికారిని, నాసాటివారు
లే"రనుతలంపే బంధము. అరిషడ్వర్గములు రాగద్వేషములు ఈషణ
త్రయములు గుణములు, తాపత్రయములు, పంచమలములు షట్క-
ర్మలు అష్టమదములు, దుర్వ్యసనములు మొదలయిన యీవంటివి
బంధము. ఈవిషయము 167, 168, 169, 170, 171, 172, 173, 174,
176; 179, 180, పత్రములను చూడుము.

(2) శ్రుతి "బంధాయ—విషయాసక్తం" అనునట్లు మన
స్సువిషయములందు తగులబడుట వలన పైనిఉదాహరించిన బంధ
ములు ప్రాప్తించును.

(3) శ్రుతి "ముక్త్యై—నిర్విషయం—స్మృతం" అనునట్లు మనస్సు
విషయాదులందు తగులుపడకుండుట వలన బంధము ప్రాప్తించదు.
గనుక పైనిఉదాహరించిన వాటియన్నిటియందు అంటీఅంటక నిమి
త్తమాత్రుడుగానుండి ఈగ్రంథము ననుసరించి జ్ఞాన, భక్తి, శాంతి
శమదమాది గుణములను బ్రహ్మజ్ఞానానందమును సాధించి జనన
మరణములు నశింపచేసికొన్న వాడే బంధరహితుడయి ముక్తి
పొందగలడు.

యోగబంధములు.

205 తీర్థయాత్రలు, గంగాస్నానములు వ్రతఉపవాసము
లు భోగములు నారదీయోగములు మౌనయోగములు పంచముద్ర

లుగ్రివిధ కృష్టులు వాసనాత్రయములు షట్కర్మలు అనగా యజన యాజన, అధ్యయన అధ్యాపక, దాన, ప్రతిగ్రహ, ఇవి ఆరు షట్కర్మలు. స్నాన, సంధ్య, జప, తపహోమ సేవ— రాగ తీర్థయాత్రాది సకల సత్కర్మములు మొదలయినట్టివి బంధములు. ✓ ఈవిషయమై 207—221—247—248— పద్యములను చూడుము.

యోగ బంధరహితము.

206 పైనిఉదాహరించిన వాటియందు దృష్టినిలపక ఈగ్రంథమువననుసరించి బ్రహ్మజ్ఞానానందమును సాధించి—సునాయాసముగా జననమరణములు నశింపచేసికొన్న యోగి బంధరహితుడయి ముక్తి పొందగలడు.

యోగములవిషయమై.

207 ఉ॥ వారధికట్టవచ్చు భగవంతుని కన్నులజూడవచ్చు వ్యా
వానముచేయవచ్చు బడబాగ్నిగణంబుల మ్రింగవచ్చు సం
సారము నీదరాదు జల జాక్షుడనాకిక తోత్రిజూపవే
ధాముడ కాళహస్తి ధరణీశ్వర సాంబశివా మహాప్రభో॥

అని చెప్పినదానిలో బ్రహ్మ మేర్పర్చిన సంసారములో మితవ్రవర్తనగా సంచరించుచు వాని[illegible]మాత్రముగా ఈగ్రంథమునందున్న సాంఖ్య తారక అమనస్కములనుచదివి దేహమునకు అలసటగలిగే యోగములు మాని యోగములను తెగదుంచి రాజయోగాఖండమనే బ్రహ్మజ్ఞానము పొంది ఆభగవంతుని ప్రార్థించి కడతేరినవారే ధన్యులు.

2 మూగవాడు వాక్కుకొరకై భగవంతుని ధ్యానించుచుండును. ఇట్లుండగా భగవంతుడు ఇచ్చిన వాక్కునుబంధించకూడదు. వాక్కును బంధించి మౌనముగా భగవంతుని ధ్యానించినందున మోక్షము పొందజాలరు.

3 దేహమునకు శ్రమగలిగే యోగసాధనము గారడీవిద్యయ నబడును. దేహమును బలపరచును. శుష్కింపచేయును. గాని మోక్ష ముపొందజాలదు,

4 ఈకలియుగమునకు రాజయోగాభ్యాసమునే బ్రహ్మజ్ఞాన ము ప్రధానమైనదని వేదములు ఘోషించుచున్నవి. మఱి తెఱచి చెప్పనేల. యిందుకుసమ్మతి — ఈగ్రంథమునందు 49పత్రం 174 వ సంఖ్యను చెప్పినప్రకారం (1) మంత్రయోగమనియును (2) లయ యోగమనియును (3) హఠయోగమనియును (4) రాజయోగమని యును నాలుగువిధములయిన యోగములుగలవు. ఆనాలుగు యో గములలో నీరాజయోగమే శ్రేష్ఠము. ఈరాజయోగమును రెండు విధములుగా పెద్దలుచెప్పుదురు. రాజయోగమనియును. మానరాజ యోగమనియును రెండువిధములుగలవు. ఈరెంటిలో రాజయోగ మే విశ్రాంతిమార్గము—ఇట్టివిశ్రాంతి మార్గమును నవలంబించిన వారు పరమపదము జెందగలరు. పరమపదమనగా వైకుంఠము.

5 మానరాజ యోగమనగా అభిప్రాయమును ఆత్మలో నూహిం చడమేకాని వాక్కుబంధనకాదు. వాక్కుబంధన చేసుకొని చేతుల తో సైగచేసినందున ఫలమేమి?—వాక్కుబంధనమున మోక్షమా ర్గముకనుగొనలేరు. పరమపదము కలుగదు. యోచించుడి— ఈవిష యమయి నాలుగవప్రకరణము పూర్తిగాచూడుడు.

వేదవాక్య శ్లోకములు.

228 శ్రుతి॥ వేదాంతసారం ప్రథమ స్స్వరాణాం। త్రియ తత్వసారం ప్రణవ సమాధి॥

టీక॥ వేదములకు స్వరాక్షరము. "ఓం" అనే బీజము ప్రథ మాక్షరమైయున్నది."హరిః ఓం"యనినాద బ్రహ్మమైన ఓం కార మాది స్వరమునెత్తుకొని శ్రుతులు జదివెదరుగదా?ఆ ఓం కారమందే

వేదములు పుట్టినవి. రెండవది—త్రియతత్వసారం అనుటకు—త్రియ—మూడుతత్వములతో కూడినది. ప్రణవము అనేమూడ్రి త్రిగుణమైనది. ఆ వేదసారమనెడి త్రిమూర్తులను పఠనచేసి ధ్యానము చున్నాము.

మఱియు బాల్యమునందే గురుసమక్షముగా నక్షరాభ్యాసముచేసినప్పుడే "ఓం-న-మః-శి-వా-య-సి-ద్ధం-న-మః-" యని తెలుగులో నేర్చినవాక్యము యెట్టిదనముగానున్నదో బాగుగ ఆలోచించండి—నాడే అక్షరాభ్యాసము చేసినప్పుడు చెప్పినపదం బ్రహ్మజ్ఞాన …బోధించి యుంటిమి. అపదమే ఈగ్రంథమువలన గురుపదేశంబుగా దెలుసుకొన్న మహాత్ములు మోక్షమార్గం కనుగొనగలరు. గనుక నిందున్న వేదములు చదివిగ్రహించుకొన వచ్చును.

గీ. విద్యనొసగు సౌభాగ్యత వెలయజేయు
బంధులనుగూర్చుస్నేహితప్రకరమొసగు
నైహికాముష్మికసుఖంబులధికపఱచు
గాన మనుజుడు విద్యకై గడగవలయు॥

శ్లో॥ కోకిలానాం స్వరోరూపం। పాతివ్రత్యం తు యోషితాం। విద్యారూపం విరూపాణాం। క్షమారూపం తపస్వినాం॥

తా॥ కోకిలమునకు స్వరమేరూపము—స్త్రీకి పాతివ్రత్యమే రూపము—కురూపికి విద్యయే రూపము—యతికి (లేక) తపసికి శాంతియేరూపము. గనుక విద్యాభ్యాసముపొంది జ్ఞానము అనతెలివిని దెచ్చుకొని బ్రహ్మజ్ఞానము ననుసరించి గృహస్థాశ్రమధర్మమార్గమునందుండి అంచున అంటిఅంటక మోక్షమార్గమును కనుగొనినవారేధన్యులు.

209 జ్ఞానవేద సారసంగ్రహము.

శ్లో॥ ఉల్లంఘ్య వేదవాక్యాని కారణం నరకం వ్రజేత్

టీక॥ వేదవాక్యములను ఎవరు ఉల్లంఘన చేయుచున్నారో వారు రౌరవాది నరకప్రాప్తి నొందుచున్నారు.

(2) శ్లో॥ వేదశబ్దమహావాక్యం । విశ్వాసే పాపనాశనం॥

టీక॥ వేదవాక్యము ఉత్కృష్టమైనది యటువంటిది గనుక ఆవేదమును ఎవరు విశ్వసిస్తున్నారో వారికి పాపములు నాశనమౌచున్నవి.

(3) శ్లో॥ తద్విద్వా వేదవిశ్వాసః । కర్తవ్యో జ్ఞానబోధకః॥

టీక॥ ఆవేదమును ఎవరుబోధించుచున్నారో వారు జ్ఞానబోధచేత కర్తవ్యం గలిగినవారగుచున్నారు.

(4) శ్లో॥ పరాత్పరం పరం వేదాః వేదాంతే పరబ్రహ్మణః॥

టీక॥ ఈవేదం పరాత్పరునియొక్క పరిణామమైనది. ఆవేదం యొక్క-సారమే పరబ్రహ్మమని చెప్పబడుచున్నది.

(5) శ్లో॥ వేదోక్తాచారహీనశ్చ । వృథావాగ్వాద దుర్గుణః॥

టీక॥ వేదంయొక్క ఆచారం లేనివారు వృథావాగ్వాదము చేత దుర్గుణంగలవాడని చెప్పబడుచున్నది.

(6) శ్లో॥ జ్ఞాతవ్యం వేదవాక్యంచ । బుద్ధిస్సర్వప్రియత్నతః॥

టీక॥ వేదవాక్యమును ఎవరుబోధపడుచున్నారో వారు సర్వప్రియత్నములయందున్నూ బుద్ధిగలవారని చెప్పబడుచున్నది.

శ్రీమత్సద్గురుశోణాద్రిస్వామిం చ్చిదానందవిద్యార్థ్యాం నమోనమః

అఖేదప్రస్నమ్.

210 వస్త్రమునందంచి పోట్లనురాలకొట్టుటవలన వానియందు మురికలౌనట్టి శక్తి అణగిపోయినట్లు మాయాసంబంధమగు పంచకోశాత్మకమయిన శరీరత్రయ అవస్థాత్రయముల యందు నామనమ్మనవాసనలతోగూడ చలించనీయక-విజ్ఞానస్వరూపినిగాచేసిన హేగురు

స్వామి పరబ్రహ్మమే కాక తేజోమయుడును. బ్రహ్మజ్ఞానము తో నతనికిని శ్రుతి, స్మృతి, పురాణాదులు బాహాటముగా ఘోషించు చున్నవియు. పరమపురుష బ్రహ్మ మొదలగు ముప్పదిమూడుకోట్ల దేవతలనియు నాలోని త్రిమూర్తులు శ్రేష్ఠులనియు ఆ త్రిమూర్తులలో నారాయణనామస్మరణ శ్రేష్ఠమని వైష్ణవులు శివనామస్మరణ శ్రేష్ఠమని శైవులు చెప్పెదరు. మరియు కొందరు వైష్ణవ శైవులలోను కొందరు పరస్పరముగా కలహించుకొనుచున్నారు.

211 అనేక నామముల మహిమయు అర్థభేదములున్న పరబ్రహ్మపేరము లేదని ఘోషించు శ్రుతి, స్మృత్యాది సారము నా బ్రహ్మవేత్తలు సమన్వయపరచుకొని ఆనందించుచున్నారు.

"బ్రహ్మ" అను శబ్దాదిక్రియల వలన వాదములేని పరమాత్మస్వరూపులముగా నుండియు మరి వేరుగా ప్రవర్తించుటచే గలుగు అనర్థములను గాలి మబ్బును చెదరగొట్టినట్లు పారద్రోలి అద్వయబ్రహ్మను యుక్తిగా శిక్షించు మంత్రముల చేయునవియు అయిన శ్రీమన్నారాయణ శివరుద్రాది నామముల మహిమ నేమనిపలుకుదును? ఆమహిమలిట్టివని నిరూపింప వాగ్బుద్ధీంద్రియ మానసంబులకలవి గావు. వేదశాస్త్రముల కగోచరమైనను "ఈదివ్యనామములలో నొక్కటి భవసాగరము నింకఁజేయు"నని వేదశాస్త్రములు మొరపెట్టుచున్నవి.

212 నారాయణ పరబ్రహ్మ— నారాయణ నమోస్తుతే—

213 ...... (మహానారాయణోపనిషత్తులో) రామఏవ పరబ్రహ్మ—

214 (రామరహస్యోపనిషత్) శివఏవ స్వయం సాక్షాదయంబ్రహ్మ—

215 (మహోపనిషత్) పురాణాని సమస్తాని—బుధాస్తాత్వగ మాస్తథా—శైవాశ్చవైష్ణవాశ్చైవ—మదుక్తాఅగమాఅపి—శోతిసంహి—ఇత్యాద్యనేక శృతి, స్మృతులచే, "నారాయణుడే పరబ్రహ్మము"—"శివుడే పరబ్రహ్మము"—"రాముడే పరబ్రహ్మమని ఇట్లుబహుముఖములుగా బ్రహ్మత్వమును ప్రతిపాదించుచున్నవి.

216 సమస్తశాస్త్రములను పరీక్షించి మాటిమాటికి విచారించగా నారాయణుడొకడే ధ్యానింపబడువాడుగా నిశ్చయబడుచున్నాడని వేదవ్యాసులు మహాభారతాంతరమందు, "ఆలోక్యసర్వ శాస్త్రాణి, విచార్యచపునః పునః ఇతి సుక్ష్మిసునిష్పన్నం, ధ్యేయోనారాయణస్సదా" అనిచెప్పియున్నారు. ఇట్లనే ప్రకృతికి మహత్తుకంటె, మహత్స్వరూపముగా వెలుగునట్టి పురాణపురుషుడయిన, శివస్వరూపమును, సమస్తదేవతలు పూజించుచున్నారు. అట్టిదేవదేవుడయిన పరమేశ్వరుని సదా ధ్యానించవలెననుటకు, ప్రమాణములు.

217 శ్లో॥ పరాత్పరం యన్మహతో మహాంతం
స్వరూపతేజోమయశాశ్వతం శివం
కవిం పురాణం, పురుషం సనాతనం
సురేశ్వరం, సరసుర్త్రైరుపాస్యం.

(మహోపనిషత్)

సతతం ధ్యాయేద్దేవదేవం సనాతనం,

(శాండిల్యోపనిషత్)

మరియు— నారాయణఅనెడు మంగళనామమెవనివాక్యయం దుండునో వానివెంట నారాయణుడు, గోవు, దానిదూడను, అను

నశింపజేసినట్లు, అనుభవించియుండునని. అనగా, సర్వాభీష్టములను లభింపగ చేయునని కైలాసయాత్రయందు, శ్రీమహేశ్వరుడు.

శ్లో॥ "నారాయణేతి యస్యాస్తి । దశే నామ మంగళం ।
నారాయణ స్మరన్నాత్మా । పతిన్ గారిప పలాయతః॥"

అని చెప్పియున్నాడు.

218 మఱియు—

“శివుడు పరమాత్మస్వరూపమునుగలిగియున్న దైవము. లేని మనోవాంఛా ఫలదాయకుడనియు. యెవనియొక్క చిత్తము పద్మములవంటివాని. పాదములయొక్క సేవచేయుచున్నదో అట్టి భక్తునకు యీలోకమందు, సర్వమును స్వాధీనమాయియుండును—

శివానందలహరియను గ్రంథమునందుండు శ్రీమత్ శంకరభగవత్పాదాచార్యుల వాక్యములు—

219 “ప్రసన్నమూర్తిః అగణితఫలదాయకః ఓంనమో నారాయణాయ ఇతిమంత్రోపాసకః వైకుంఠ భవనమ్ గమిష్యతి” అను నారాయణోపనిషద్వాక్యరీతిని, “ఓంనమోనారాయణాయ” అను మంత్రము నుపాసించువాడు వైకుంఠమునుపొందును. అనగా మోక్షములభించును. కలిసంతారణోపనిషత్తులో, “ఆదిపురుషుడయిన, భగవంతుడయిన, నారాయణునియొక్క నామము నుచ్చరించిన మాత్రమున కలిదోషమునుపారద్రోలినవాడగునని బోధించుచున్నది—

220 ఇట్లనే శరభోపనిషత్తులో “ఓం మహాగ్రాసాయ మహాదేవాయ శివః” అని సదాస్మరించుటచే మోక్షములభించుచున్నదనియుం

ము వాక్యము—ఓంనమో భర్గాయ మహాదేవాయ శూలినే మహేశ్వరాయ మృత్యుంజయాయ త్రిపురాంతకాయ నమో అస్తు శివ సోమవదాన్యాయ స్వాహా నమః ।

———

224 మంత్రము —

శ్లో॥ "హరే రామ హరే రామ। రామ రామ హరే హరే।
హరే కృష్ణ హరే కృష్ణ। కృష్ణ కృష్ణ హరే హరే॥"

శ్లో॥ ఇతి షోడశకం నామ్నాం। కలికల్మషనాశనం।
నాతః పరతరోపాయః। సర్వవేదేషు దృశ్యతే॥
ఇతి షోడశకలావృతస్య। జీవస్యావరణవినాశనం లగ॥
ప్రకాశతే పరబ్రహ్మ। మేఘాపాయే రవిరశ్మిమండలీవ (ఇతి)॥

"హరే రామ హరే రామ" అను పదియారు నామములు కలి దోషమును నాశనము చేయును. ఇంతకన్న యెక్కువ ఉపాయము సమస్త వేదములయందు లేదు. ఈ పదియారు నామములు పదియారు కళలచే చుట్టబడియుండు జీవునియొక్క ఆవరణమును నాశనము చేసి, మేఘావరణము పోయిన వెనుక సూర్యమండలము ప్రకాశించునట్లుగ పరబ్రహ్మ ప్రకాశము కలుగజేయును.

222 ఈవిధముగనే

"శ్రీరుద్ర రుద్ర రుద్రేతి। యస్తం బ్రూయాద్విచక్షణః।
కీర్తనాత్సర్వదేవస్య। సర్వపాపైః ప్రముచ్యతే॥

223 రుద్రహృదయోపనిషత్తులో —

శ్లో॥ అచింత్యమవ్యక్తమనంతరూపం।
శివం ప్రశాంతమమృతం బ్రహ్మయోనిం।
తమాదిమధ్యాంతవిహీనమేకం।
విభుం చిదానంద మరూప మద్భుతం।

ఉమాసహాయం పరమేశ్వరం ప్రభుం।
త్రిలోచనం నీలకంఠం ప్రశాంతం।
ధ్యాత్వామునిర్గచ్ఛతి భూతయోనిం।
సమస్తసాక్షిం తమసః పరస్తాత్

కైవల్యోపనిషత్.

శ్రీమదశ్రీ మదశ్రీ మదశ్రీయని ధ్యానించువారు సమస్త పాపములనుండి విముక్తులగుదురు అనియు, సమస్త జీవులను పోగడిన వారలందరిన్ని, చింతించుటకు, చూచుటకు శక్యముగానివాడును, అంతము లేని రూపముగలవాడుగానున్న (ప్రతిదేహమునందున్ను వేరువేరుపట్టుడక, అఖండమైయున్నదో అది అనంతం) మంగళస్వరూపిగాను, ఆదిమధ్యాంతరహితుడుగాను మోక్షస్వరూపుడుగాను, మాయాప్రవృత్తికి కారణుడుగాను, అద్వితీయుడుగాను, సర్వవ్యాపకుడుగాను, జ్ఞానానందరూపుడుగాను, ప్రకృతిసంబంధరూపములేనివాడుగాను; అవ్యక్తవిగ్రహముగానున్న, ప్రభువుగాను, త్రినేత్రములు నీలకంఠముగలిగి పార్వతితోగూడియుండెడు పరమేశ్వరుని ధ్యానముచేసి మననశీలురు సమస్తమునకు ఉపద్రష్టయు, అజ్ఞానముకంటె పరమై సమస్తభూతములనిష్టించియుండు పరబ్రహ్మమును పొందెదరు.

---

224 మరియు శ్లో॥ ఏన ఏకోనారాయణః। నద్వితీయోస్తికశ్చిత్।
నారాయణునికంటె వేరే దేవుడు రెండవవాడు లేడు.

2.5 (నారాయణోపనిషత్)

శ్లో॥ ఏకోవా రుద్రో నద్వితీయాయతస్థుః।

రుద్రుడద్వితీయుడగుటవలన బ్రహ్మవేత్తలు, వేరొకవస్తువ కొరకు నిలువకపోయిరి.

226 (శ్వేతాశ్వతరోపనిషత్).

శ్లో॥ ఏక ఏవ శివో నిత్య స్తతోన్యత్సకలం మృషా।

నిత్యుఁడగు శివుఁడొక్కఁడేను. వానికన్యమంతయు లేనిది.

---

227 (శరభోపనిషత్)

అతః పరం నాన్యదణీయసంహి।
పరాత్పరం యన్మహతో మహాన్తం
యదేకమవ్యక్తమనన్తరూపం
విశ్వం పురాణం తమసః పరస్తాత్॥

ఏది పరాత్పరమై మహత్తుకంటె మహత్తైనదియో అది సూక్ష్మముకంటె సూక్ష్మమైనది దీనికంటె సూక్ష్మమైనది మరేదియు లేదు. అది అజ్ఞానముకంటె పరమందుండునదియును ఇంద్రియములకగోచరమును అనన్తస్వరూపమును ప్రపంచరూపమును ఒకటియునై యున్నది.

228 (తైత్తిరీయోపనిషత్తు)

శ్లో॥ ఏకస్తథా సర్వభూతాన్తరాత్మా రూపం
రూపం ప్రతిరూపో బభూవ

సమస్తభూతములయందుండు ఒకటియైన పరమాత్మ ప్రతి ఆకారమునుగురించి సమానరూపముగలవాఁడై యున్నాఁడు.

శ్లో॥ నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానాం॥

నశించేవాటిలో నశించనివాఁడై బ్రహ్మాదిసర్వజీవులకు చేతనస్వరూపుఁడై యుండు పరమాత్మయొక్కఁడు రెండవది లేనివస్తువకటే.

229 శ్లో॥ ఏకో దేవ స్సర్వభూతేషు గూఢః

స్వయంప్రకాశమానుఁడగు పరబ్రహ్మ మొక్కఁడే సర్వభూతములయందు రహస్యముగానున్నాఁడు.

230 శ్లో॥ ఏకోవిష్ణురనేకేషు । జంగమస్థావరేషు చ
తైలంతిలేషు కాష్ఠేషు । వహ్నిః క్షీరే ఘృతంయథా॥

తా॥ నువ్వులయందు నూనె—అగ్నిమథనకాష్ఠములయందు నిప్పు—క్షీరమందు నెయ్యివలెనే ఒక్కఁడగు విష్ణువు జంగమస్థావరాములయందున్నాఁడు.

231 (వాసుదేవోపనిషత్॥)

శ్లో॥ ఏకఏవహి భూతాత్మా భూతే భూతే వ్యవస్థితః। ఏకధా బహుధా చైవ
దృశ్యతే జలచంద్రవత్

తా॥ సర్వస్వరూపుఁడగు నొక పరమాత్మ ప్రతిభూతమందున్నవాఁడయి, జలమందుండు చంద్రునివలెనె, ఏకవిధముగాను బహువిధములుగా చూడఁబడుచున్నాఁడు.

232 శ్లో॥ ఏకమేవాద్వితీయం బ్రహ్మ॥

తా॥ సజాతివిజాతి స్వగతభేదరహితముగ ప్రకాశించునది పరబ్రహ్మమొక్కఁటను.

233 (అధ్యాత్మోపనిషత్.)

శ్లో॥ సర్వభూతేషు యేనైకం । భావమవ్యయమీక్షతే
అవిభక్తం విభక్తేషు । తత్ జ్ఞానం విద్ధిసాత్త్వికమ్॥

తా॥ ఏజ్ఞానముచేత సమస్తభూతములయందు అఖండమయినట్టిన్ని, నాశనరహితమైనట్టిన్ని, ఏకమైనపరమాత్మస్వరూపమును ఎవ్వఁడుచూచుచున్నాఁడో ఆజ్ఞానమును సత్వగుణమువలన, పుట్టిన దాన్నిగాను తెలియుము.

234 శ్లో॥ ఏకస్తద్వేద భగవాన్ । ధాతానారాయణప్రభుః

తా॥ సమస్తమువిష్ణు ప్రభువగు భగవంతుఁడయిన నారాయణుఁడొక్కఁడేయని తెలిసికొనుము.

235 (మహాభారతము.)

శ్లో॥ ఏకఏవపరోహ్యాత్మా। భూతేష్వాత్మన్యవస్థితః॥

తా॥ సమస్తభూతములయందుండు నారాయణమూర్తికి నమస్కారము.—

236 (శ్రీవిష్ణుపురాణమ్) ఇత్యాదిశ్లోక సప్తతిప్రమాణములు సర్వపరబ్రహ్మమైన కేశవుడొక్కడేయని నిస్సంశయముగ సిద్ధించెను.—

237 (నిరాలంబోపనిషత్.)

శ్లో॥ శివాయవిష్ణురూపాయ । శివరూపాయవిష్ణవే
శివస్యహృదయంవిష్ణు । ర్విష్ణోశ్చహృదయంశివః
యథాంతరంనపశ్యామి । తథామేస్వస్తిరాయుషి
యథాంతరంబిభేదాస్స్యు । శ్శివకేశవయోస్సదా॥

తా॥ విష్ణురూపముగానుండు శివునిగురించియు, శివరూపముగానుండు విష్ణువునుగురించియు నమస్కారము. శివునియొక్క హృదయమే విష్ణువు. విష్ణువుయొక్క హృదయమే శివుడు. ఎట్లు యిరువురిలోభేదము నాకగుపడదో అట్లు నాకుసంతోషము, ఆయుస్సు కలుగుగాక. శివకేశవులలో భేదములేదు.

238 శ్లో॥ విష్ణోరన్యంతుపశ్యంతి । యేమాంబ్రహ్మాణమేవచ
కుతర్కమతయోమూఢాః । పచ్యంతే నరకేష్వధః
యేచమూఢాదురాత్మానో । భిన్నంపశ్యంతిమాంహరేః
బ్రహ్మాణంచతథాతేషాం । భ్రూణహత్యాసమంత్వఘం॥

తా॥ నన్నైనను బ్రహ్మదేవునైనను, విష్ణునికంటె, అన్యముగానెవరు జూతురో॥ మరియు॥ మామువ్వురకు భేదంబెవ్వరు కల్పింతురో వారలు మహానరకంబు లంబొందుదురనియు భ్రూణహత్యాదోషమును జెందుదురనియు శ్రీమహేశ్వరుండు చెప్పియున్నారు.

239 (భవిష్యత్పురాణం॥)

శ్లో॥ హరిరేవశివస్సాక్షా । చ్ఛివఏవహరిస్స్వయం
తయోర్భేదం ప్రకుర్వాణః । రౌరవంనరకం వ్రజేత్॥

తా॥ హరిస్సాక్షాత్ శివుడు శివుడే స్వయం హరిస్స్వామును ఇరువురకును భేదం ఎవరు కల్పింతురో వారు, రౌరవనరకము పొందుదురు.

శ్రీ

వినాయకచవితిపద్యములు.

240 విఘ్నేశ్వరషోడశనామశ్లోకాః.

(1) సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః।
లంబోదరశ్చవికటో విఘ్నరాజోగణాధిపః॥
(2) ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రోగజాననః।
వక్రదంతశ్శూర్పకర్ణో హేరంబస్స్కంధపూర్వజః॥
(3) షోడశైతాని నామాని యఃపఠేచ్ఛృణుయాదపి।
విద్యారంభేవివాహేచ ప్రవేశేనిర్గమేతథా॥
సంగ్రామేసర్వకార్యేషు విఘ్నస్తస్యనజాయతే॥

విఘ్నేశ్వరషోడశనామావళిః.

(1) సుముఖాయనమః
(2) ఏకదంతాయనమః
(3) కపిలాయనమః
(4) గజకర్ణికాయనమః
(5) లంబోదరాయనమః
(6) వికటాయనమః
(7) విఘ్నరాజాయనమః
(8) గణాధిపాయనమః
(9) ధూమకేతవేనమః
(10) గణాధ్యక్షాయనమః
(11) ఫాలచంద్రాయనమః
(12) గజాననాయనమః

(13) వక్రతుండాయనమః (15) హేరంబాయనమః
(14) శూర్పకర్ణాయనమః (16) స్కందపూర్వజాయనమః

ఇతిషోడశనామావళి స్సమాప్తః.

---

241. భగవంతునిస్మరించే పద్ధతులు

(1) దీక్ష— మనస్సు పట్టుదలగానుంచుట.

(2) నిష్ఠ—శుచిగానుంచుట.

(3) దృష్టి—ఏవస్తువుమీదనైనను భ్రూమధ్యమునుండి నేత్రములనుగురిగానుంచుట.

(4) అంతరంగదృష్టి— } అనగాలోలేక "మనోనేత్రదృష్టి"
(5) మనోనేత్రదృష్టి-- } మనోనేత్రముచే చూడడము—త్రినేత్రమనబడును. మఱియన్ని ఆత్మలో ఊహించుట.

(6) నేత్రదృష్టి—ఏవస్తువునైనా కళ్లతో చూడడము.

(7) జ్ఞానదృష్టి—తెలివితో చూచుట.

(8) ధ్యాన—తలచుట.

(9). అద్వైతమంత్రము—పరమరహస్యమైనమంత్రము రాజయోగము.

10) ద్వైత తిరుమంత్రము—పరమ రహస్యమైన మంత్రము.

(11) విశిష్టాద్వైతమంత్రము—పరమరహస్యమైనమంత్రము.

(12) నియమము—నీతి—తిన్నటిమార్గము మంచినడత సత్యప్రవర్తనగానడుచుట.

(13) జపము—103 పూసలుగల తులసిమాలతో పరమరహస్యమైన మంత్రమును నేత్రములను మూసుకొని కుడిచేతి అంగుష్టము పవిత్రపువేలు అనగా నడిమి పెద్దవేలు మధ్యనుంచి అరచేత నునిచి రెండువేళ్లగోళ్లుకలిపి కో

మన్యనుంచి చిన్న వ్రేలుమధ్యనుంచి చిన్నవ్రేలితో ఒక ఒక పూస మొదటిపూస మొదలుకొని తుదిపూసవరకు ఒకపర్యాయము మనస్సును ధ్యానముగా నుచ్చరించుచు జరుపునది జపమనబడును.

(14) ప్రార్థన—ప్రాగడడము— భగవంతుని వేడుకొనుట.

(15) నుతి—
(16) స్తోత్రము—
(17) స్తవము—
} కీర్తి-నిష్ట-దృష్టి-ధ్యాన-వీటిని మనస్సుయందు నిలిపి భగవంతుని కొనియాడుట.

(18) స్మరించు—స్మరించు—ఒక వస్తువును తలంచడము. జ్ఞాపకము చేయుట.

(19) స్మరణము భగవంతుని పలుమారు లేక వేమారు జ్ఞాపకములోనికి తెచ్చుకొనుట.

(20) మనోధ్యానము—మనస్సునందు తలంచుట

(21) ఆత్మధ్యానము—ఆత్మలో తలంచుట

(22) వాగ్రూపముగా ధ్యానించుట—నోటిలో తలంచుట—ఉచ్చరించుట.

(23) మౌనము—గృహస్థమార్గమునందుండి కొంతసేపు పెదవి తెరవక మనస్సున ధ్యానించుటగాని వాక్కుబంధనకూడదు.

(24) విగ్రహారాధన—విగ్రహమునకు శుద్ధోదక గంధ పుష్ప దీప ధూప అక్షత నారికేళ తాంబూల దక్షిణ పంచామృత పండ్లు ఫలహార అన్నముకూరలువగైరాల నైవేద్యములపూజతో 197 వ సంఖ్యలో చెప్పినప్రకారం స్వామికి అర్పణచేయుట.

(25) శ్రీ-అమ్మవార్లు-పోతురాజు మొదలైన విగ్రహారాధన విగ్రహములకు పైన ఉదహరించిన ఆరాధనలతో సేవ హించన అనగా దున్నపోతులను మేకలను కోళ్లను బలియిచ్చుట.

(26) పూర్వ—గ్రంథములో దున్నపోతులను మేకలను కోళ్లను నరబలి యిచ్చుట. భరతఖండమునందు ఇప్పటి రాజధానిలో నరబలి నివర్తించినారని స్పష్టముగా చెప్పవచ్చును. ఢిల్లీ ఈ రాజధాని మహా (Highness) గొప్పరాజధానియగునని జనులు పొగడుచున్నారు. గనుక ఈ రాజధాని ఈ యుగము మారేవరకు స్థిరముగనుండునని నమ్మవలసినదే!

(27) (1) దేవాలయములకుగాని (2) గొప్పగొప్ప ప్రభువుల దర్శనమునకుగాని (3) గురు సన్నిధానమునకు వెళ్లినపుడుగాని (4) బంధువర్గ సమూహములకు వెళ్లినప్పుడుగాని (5) స్నేహితుల కలుసుకొనుచున్నపుడుగాని (6) వేశ్య గృహములకు వెళ్లునపుడుగాని రిక్త హస్తములతో వెళ్లుట ఉచితము గాదు. ఐతే వారి వారి అంతస్థును బట్టి నడువవలెను. గొప్ప ప్రభువులకు పుష్పగుచ్ఛంబిన్ని నిమ్మపండున్ను వారి చేతికి యిచ్చుట మహా గొప్పమరియాదయగును.

మంత్రములను జపించే విధము.

243 ఈ కలియుగమునందలి జనులెల్లరును, నల్పమతులునల్పాయుష్కులు గనుక, తపో యోగ ధ్యాన, ధారణలచేత కడతేరుట మిక్కిలిదుర్లభమని యోచించి కలిసంతారోపనిషత్తు అనే మొదలయిన వేదములనునిర్ణయించబడ్డవి—ఆ వేదములను ఈ గ్రంథమునందు ముద్రించబడెను. వేదములను చదివిన మొదలే మోక్షము అతి చేతనుండునని యోచించుకొనవలయును.

244 అథర్వణంబుని అనంతనామములకు ఋగ్గ్రంథమునందు ముద్రించిన మంత్రములే ప్రధానమైనవి. అనివేదములు ఘోషించుచున్నవి—గనుక వాటిని పఠించి మోక్షమార్గము నెరుగవలెను. గాని యింతకన్న యెక్కువ ఉపాయము సమస్తవేదములయందు జల్లించి వెదకి చూచినను కనుపడలేదు.

245 సప్తకోటిమంత్రములలో ఉదిగువముద్రించిన మంత్రములే కలిమానవులు పఠించి కడతేరుటకు సులభమయినవని వేదములు తెలియపర్చుచున్నవి. గనుక కలియుగమునందు ఈమంత్రములేపఠించి చాలాభక్తులు కడతేరియున్నారు.

మంత్రములను జపించేవిధము.

246 నానావిధగ్రంథములను చదువవలయుననెడి భ్రాంతిని విడిచిపెట్టి భగవత్స్మరణచేయుటకు ఆధారమైనట్టి, దీక్ష, నిష్ఠ, ధ్యాన,దృష్టి, ఈనాలుగింటిని మనస్సునందునిలిపి దిగువనుదహరించిన ప్రకారం మంత్రములను పఠించవలెను.

247 మానవజన్మమందు పుట్టినజనులలో పామరులు గార్హస్థ్యమనగా గృహస్థుడగువాడు, తన, భార్య, పుత్ర,బంధువులతోందు లీలగా సంచరించుచు వ్యాపకములవల్ల తగనిబాధలుపొందుచున్నవారున్ను, మరిన్నిపైని ఉదాహరించిన ప్రకారం కలియుగమునందున్న జనులందరు, అల్పమతులు, స్వల్పాయుష్కులు, గనుక, తపోయోగ, ధ్యాన, ధారణలచేత కడతేరుట యుకాదుగనుక, దిగువనుదహరించినమంత్రములను, దీక్ష, నిష్ఠ, ధ్యాన, దృష్టి, ఈనాలుగింటిని నీపూర్ణమనస్సునందు నిలిపి భక్తిశ్రద్ధలతో త్రికరణశుద్ధిగా అనగా—యితర తలంపులుమాని— చెవులతో వినినదుగాని, చదివి వాక్కువల్ల ఉచ్చరించుటవల్లగాని మనన ధ్యానమువలనగాని, ప్రత్యే

మందయినా పులిచర్మముగాని, కృష్ణాజినము అనే లేడిచర్మముగాని: దర్భాసనమనగా, దెంట్రికలతో చేసిన చిన్నఆసనముగాని లేదా తెల్లనిదుప్పటిమీద పద్మాసనమువలె మఠము వేసుకొని కూర్చుని 108 తులసిపూసలుగల జపమాలతో 242పద్ధతి 12వ సంఖ్యలో వివరించిన ప్రకారము జపించవలెను. ఉత్తభూమిమీద కూర్చుని జపించకూడదు. గృహస్థాశ్రమస్థులకు పద్మాసనము శ్రేష్టమైనదియగును. అనగా బాసికపట్టుఅనబడును.

248 శివమంత్రమనిన్నీ, విష్ణుమంత్రమనిన్నీ వీరిద్దరికు భేదమెంచక. సమముగా స్మరించినగాని, లేక వారి—వారి—ఇష్టానుసారమైన మంత్రములను త్రికాలములయందు అనగా ప్రాతఃకాలము! మధ్యాహ్నకాలము, సాయంకాలములయందుగాని, లేక తీరుబాటున సమయములయందు ధ్యానించినగాని మోక్షము కరస్థమైయుండును. అనగా అరచేతనుండును. ఇందుకు సందేహమేమియు లేదు.

249 శివకేశవులలో భేదమేమియు లేదు.

శ్లో॥ శివాయవిష్ణురూపాయ । శివరూపాయవిష్ణవే
శివస్యహృదయంవిష్ణు । ర్విష్ణోశ్చహృదయం శివః
యథాంతరంనపశ్యామి । తథా మేస్వస్తిరాయుషి
యథాంతరంనభేదశ్స్య । చ్ఛివకేశవయోస్సదా॥

250 శ్లో॥ ఏకోదేవః కేశవోవా । శివోవాఏకఏవనః॥

తా॥ విష్ణువయినను శివుడయినను నొకడేదేవుడని తలంచుము. వీరిద్దరికు భేదమెవరు కల్పింతురో వారు రౌరవనరకముం బొందుదురని భవిష్యత్పురాణమునందు చెప్పియున్నది. మంత్రములు పఠించేవిధము ముగించబడినది.

---

251 శ్లో॥ (1) క్షుధాతురాణాం న రుచి ర్న పాకం
(2) కామాతురాణాం న భయం న లజ్జా
(3) నిద్రాతురాణాం న సుఖం న శయ్యా
(4) విద్యాతురాణాం న నిద్రా నహారః॥

---

252 శ్లో॥ జన్మనా జాయతే శూద్రః। కర్మణా జాయతే ద్విజః।
వేదపాఠం తు విప్రాణాం। బ్రహ్మజ్ఞానాత్తు బ్రాహ్మణః॥

253 శ్లో॥ ఆత్మబుద్ధిస్సుఖం చైవ। గురుబుద్ధిర్విశేషతః
పరబుద్ధిర్వినాశాయ। స్త్రీబుద్ధిః ప్రళయాంతకః॥

254 ఈశ్లోకములను పఠించి అన్వయమును గ్రహించినవారు పూర్ణులగుదురు.

౬౫.

పరబ్రహ్మసేవనః

255 శ్లో॥ దైవాధీనం జగత్సర్వం
మంత్రాధీనంతు దైవతం
తన్మంత్రం బ్రాహ్మణాధీనం
బ్రాహ్మణో మమదేవతా॥

256 తా॥ ఈలోకమంతయు దైవాధీనమై యుండును.
ఆదైవము మంత్రాధీనమైయుండును.
ఆమంత్రము బ్రాహ్మణాధీనమై యుండును.

257 కాబట్టి బ్రాహ్మణులు నాకు దైవమని కృష్ణమూర్తి ఆనతిచ్చెను.

258 బ్రాహ్మణులనగా— శ్రుతి॥ శ్లో॥ బ్రహ్మజ్ఞానాత్తు బ్రాహ్మణః అనునట్లు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రాదులు ఈనాలుగు వర్ణములలో ఎవరైనను బ్రహ్మజ్ఞానము పొందినవారె బ్రాహ్మణులనబడుదురు.

259 శ్రుతి శ్లో॥ "అభ్యాసానుసారీ విద్యా" అనునట్లు అభ్యాసమువలన విద్యవచ్చును. గావున ఈదిగువనుదాహరించిన మంత్ర మంత్రార్థ మంత్రమూల మంత్రసారములనెడు మంత్రముల సాధనముచే పఠించినమొదల మోక్షము చేతనుండును.

260 శ్రుతి॥ శ్లో॥ "అనభ్యాసే విషం మంత్రం" అనునట్లు అభ్యాసములేనివారికి మంత్రమే విషముగానుండును గావున చరించుటకు ముఖ్యముగా మంత్రసాధనము నభ్యసించి మోక్షము చెందినవారు ముక్తులగుదురు. వైకుంఠము చేరుదురు.

మంత్ర మంత్రార్థ మంత్రమూల మంత్రసారములయొక్క అర్థము దిగువ నుదహరించబడినది.

261 "మంత్ర మంత్రార్థ" మనగా॥ శ్లో॥ "మంత్రాధీనంతు దైవతం" అను వేదశ్రుతినిబట్టి ఆదైవము మంత్రాధీనమై ఉన్నది. ముఖ్యమైన దైవమే మంత్రమనబడును. ఇట్లు వివరించి చెప్పడమే అర్థమగును"

262 "మంత్రమూల" మనగా అద్వైతముయొక్క చర్యలనబడును.

263 "మంత్రసార" మనగా "మోక్షవైకుంఠములే" మంత్రసారములనబడును.

మంత్రములయొక్క సాధనము.

264 ఈదిగువ నుదహరించిన మంత్రములు మరణకాలమునందు పలికినమొదల పుణ్య పాపములు రెండున్ను నశించి బ్రహ్మ

ఘటయుటకలుగుచున్నది. సాధారణముగా మంత్రములు మరణకాలమున వాక్కు-యందు రానేరవు గనుక-శ్రుతి—అభ్యాసానుసారిణీవిద్యా''

తా॥ అభ్యాసమువలన విద్యవచ్చును''గావున, నీవు మంత్రములసాధనము నభ్యసించవలయును. శ్రుతి॥ ''అనభ్యాసే విషం శాస్త్రం''—తా॥ "అభ్యాసములేని వానికి, శాస్త్రమే విషముగా నుండును."గావున ముఖ్యముగా మంత్రసాధనము నభ్యసించవలయును. లేనియడల పట్టుబడనేరదు. శ్రుతి॥ "అభ్యాసేనాధికవిద్యా'' అనగా అభ్యాసలో చేతికి అందేమార్గము.

265 ॥ కలియుగమునందున్న జనులు కుక్షికొరకు పాటుపడి ద్రవ్యము సంపాదించితేగాని జరుగదు. గనుక ఎప్పుడైతే తీరుబాటు సమయముకలుగున్నదో ఆయావేళలయందు మంత్రములను సాధనము చేయవలయును.

266 ఎటువలె ననగా—నీ—మెలకువలో—నీ—ఉచ్ఛ్వాస-నిశ్వాసముల-మార్గముగా "హంసోహం"అని అజపగాయత్రియనెడి బ్రహ్మగాయత్రిని జీవాత్మ తనకు తానే—॥ నేనే—బ్రహ్మము-నేనే బ్రహ్మము—అని (నీవుఎంతపనిలోనున్నప్పటికి) ఎట్లు జపించుచుండునో అటువలెనే నీమనస్సుమంత్రములను జపించుచున్నయెడల మరణకాలమున నీబంధుజనముల, నీవ్యాధిని మరిపించి, నీవాక్కు-మంత్రములు పలుకును.

267 నీవు నిద్రించుచున్నప్పుడు నీ—జీవాత్మ—నయిన ధ్యానించిన ప్రకారము ఎడతెగక జపించుచునే యుండును.

268 అటువలెనే—నీమనసు—నీమాటలు నిద్రయందున్ను, మరణకాలమున—నీ—నిజ నిద్రలో నున్ను, మంత్రములను జపించుచున్న యెడల (1) నీ జీవాత్మ (2) నీ పుణ్యాత్మ

(గ) పాపకర్మ (4) నీవు పఠించుచున్న మంత్రములు ఈనాటికున్న పరలోకమునకు చెప్పినను. అప్పుడు నీ భక్తివల్ల పఠించిన మంత్రముల బలముచే నీ పుణ్య పాపములు నశించి యున్న యెడల బ్రహ్మైశ్వర్యమును పొందుదువు జనన మరణములు నశించి వైకుంఠమునందే యుందువు కాబట్టి—

269 ఈదిగువనున్న మంత్రములను ఏదినమునుంచి పఠించుచున్నావో అప్పటినుంచి మరణాంత కాలమువరకు పఠించుచున్న యెడల నీ సాధనముచే—నీ మనస్సునందే—ఆ మంత్రములు నిలిచి మరణనిద్రలో పఠించుచూ (పైనిఉదహరించిన ప్రకారము) పరలోకమునకు జేరి చేరుదు. ఈవిషయమై 154 పత్రము 373వ సంఖ్యను చూడుము.

270 ఏమీ వ్రాసినాను అనే తలంపు తలచుకుడీ. సమ్మతి "భగవంతునివాచ"

గీ॥ "నన్ను చేరంగదలంచెడు నరుల కెల్ల
కర్మలేపంబు గూడదు గాన నతని
కర్మసంతతియు కీర్తినగా తనను
కాచియుంచితి కర్మ ముగ్గడచిచని యు॥"

అను శృతి చెప్పిన మానవుడు పూర్వజన్మ కర్మవశంబున సుఖ దుఃఖములు పొందుచు పైని 264-265-266-267-268-269 సంఖ్యలలో ఉదహరించియున్న ప్రకారం భగవత్ స్మరణ స్ఫురింప చేసికొని ఈజన్మయందు చేసిన పుణ్యపాప కర్మలు భక్తివలనే నశింపుచేసుకొనిన యెడల పైని భగవంతుని వాక్యలో ఉదహరించిన ప్రకారము అభగవంతుడు కా[illegible] మానవుడు పరలోకము చెందినవుడు మానవుడు చేసిన భక్తి విషయమై అమానవునకు బ్రహ్మైశ్వర్యము కలుగ జేయును.

గీ॥ భక్తి మాత్రంబె ముక్తిప్రదము
భక్తి దొరికించు భాగ్యభాగ్యమునిచ్చు
భక్తి బ్రహ్మైక్యంబిడు
భక్తి నిచ్చేకొనినవారె ధన్యులు ధరణి.

ఈవిషయము స్త్రీలకుకూడా చెందుచున్నదిగాన స్త్రీలకు గూడ యీ గ్రంథమునందున్న మంత్రములను సాధనములలోనికి తెచ్చుకొనినచో ముక్తి పదవి చెందవచ్చును.

మంత్ర—మంత్రార్థ—మంత్రమూల—మంత్రసారము.

తారకమంత్రమనగా.

ఓమ్

ప్రణవా.

—ఏకాక్షరి—

271 సప్తకోటి మంత్రములకు ప్రణవమే తల్లి. సనకసనందన సనత్కుమార నారదాది యోగులు అష్టాక్షరముతో చేరిన మంత్రములను పఠించుటచేతనే. త్రిలోకపూజ్యులైరి. ప్రణవప్రభావము వర్ణింపనెవరికి శక్యముకాదు

272 సకలమంత్రములకు మొదట ప్రణవమనే ఓమ్ కారము ప్రధమస్వరముగానున్నది. ఒకపర్యాయము ఓంకారము నుచ్చరించినమాత్రమున—హరి—హర—బ్రహ్మలను—ధ్యానము చేసినట్లగును. వేదములయందు ప్రతిపాదింపబడి యున్నది. అజపగాయత్రిమహామంత్రమగును. అజప అనగా. ప్రకృతి—గాయత్రి—అనగా—ఓం—కారమును నమ్మి యెవరు జపించుచున్నారో వారిని రక్షించు పదనిధానము.

273 అద్వితీయ బ్రహ్మ భగవంతుడని నిశ్చయింపబడినది. ఆభగవంతుడే ఓం కారస్వరూపుడని చెప్పబడును, ఆ ఓం కారము

[మంత్ర — మంత్రార్థ — మంత్రమూల — మంత్ర సారము.]

"అ-కార-ఉ-కార-మ-కారములు" చేరి ప్రణవమాయెను. అ-కార మనగా బ్రహ్మ. ఉకారమనగా విష్ణు. మకారమనగా మహేశ్వరుడు. వీరినే త్రిమూర్తులు, ప్రణవమని చెప్పుదురు. ప్రణవమనే ఓంకారమును పరబ్రహ్మమని వేదములు ఘోషించుచున్నవి.

274 అఖిల ప్రపంచ నిర్మాణమునకు నాధారాధేయ రూపముగ నున్నదియు, 'ప్రణవమే' ప్రణవార్థము నెరిగినవారే బ్రహ్మజ్ఞానులనియు మంత్ర తంత్రములెల్ల ప్రణవమైయున్న ప్రణవముయొక్క అర్థమును దెలిసికొనక యాచరించిన జప తపో యోగ ధ్యాన మౌనాది సాధనము లెల్ల నిష్ఫలమగుననియు పెద్దలు చెప్పుదురు.

275 తరువులకు జలమును వనితలకు పాతివ్రత్యమును పురుషులకు వివేకమును గృహములకు బునాదియు నాధారముగా నున్నట్లు సకలమంత్రములకును ప్రణవమనే ఓంకార మాధారముగా నున్నది. ఇందుకు సమ్మతి:—

276 శ్లో॥ ఓంకారంప్రణవో దేవ ఓంకారం ప్రథమస్వరం
ఓంకారాత్ ప్రభవం సర్వం త్రైలోక్యం సచరాచరం.

277 తా॥ ఈ చరాచరాత్మకంబగు త్రిలోకములున్ను, సమస్తమైన వేద వేదాంగేతి హాసంబులును, ఓంకారమువలనే జనియించెను. ఈ ప్రణవ స్వరూపుండగు పరబ్రహ్మ పంచముఖములై, పంచ కర్తలై, పంచభూతములై, పంచవర్ణములై యున్నాడు.

278 శ్లో॥ "పంచబ్రహ్మ పరబ్రహ్మ పంచరూపం తు ఈశ్వరం
పంచభూతాత్మకో ఈశ । పంచవింశతితత్వతః."

అనియున్నది గనుక సమస్తమునకు సృష్టిస్థితిలయముల కారణభూతుండు సర్వేశ్వరుండొక్కడే యని భావము.

279 శ్లో॥ బ్రహ్మావిష్ణుశ్చరుద్రశ్చ। ఈశ్వరశ్చసదా శివః॥

తా॥ బ్రహ్మ విష్ణు, రుద్ర, ఈశ్వర, సదాశివులు ఈఐదుగురున్ను పంచభూత అధి దైవతములని తెలిసికొనవలయును.

280 తత్వం॥ నాదంబరి జాగ్రతగా వినుమనసా,

ప్రణవా నాదం స్వాదంబరి జాగ్రతగా వినుమనసా॥"

అని పాడినటువలె, ప్రణవనాదము ఎటువలె ధ్వని నిచ్చుననగా:—

ఇందుకు సమ్మతి:—

281 పద్యం॥ "కీటకము నుదెచ్చి భ్రమరము
పాటవమున పరిభ్రమింప భ్రాంతంబై
తత్కీటకము భ్రమరరూపము
పాటించి వహించు గాదె భవయోగముచే."

అను శృతిసారంబున 35 వ పత్రి 65 వ సంఖ్యయందు చెప్పినప్రకారం భ్రమరమనే తుమ్మెద కీటకములు అనేపురుగులను దెచ్చి తాను చేసిన మట్టిగూటియందు నునిచి ఝూంకారముచేసి ప్రదిక్షిణము ఆగూటిమట్టు తిరుగుచు ప్రణవనాదం అనగా తనయందున్న ఓం అనే ఝూంకారనాదమును ప్రయోగించినమీదట వర్వదినములు కాగానే పురుగులు తుమ్మెదస్వరూపముల బొంది ఎగిరిపోయినటువలె ప్రణవమనే ఓంకారనాదము జీవమిచ్చునదని భావము. ఓం—రక్షించునని అర్థమగును.

282 శ్లో॥ "అకారోవహ్నిరిత్యుక్తం। ఉకారస్సూర్య ఉచ్యతే।
మకారశ్చంద్రయిత్యుక్త। ఏతత్తారక లక్షణమ్."

283 తా॥ బ్రహ్మప్రణవమందలి అకార ఉకార మకారములతో అగ్ని సూర్య చంద్రుల గాభున ఆమండలత్రయ మధ్యగతంబై వెలుగునది తారకము అనగా ప్రణవము॥

[మంత్ర-మంత్రార్థ-మంత్రోద్ధార-మంత్రసారము]

284 శ్లో॥ అకారం బ్రహ్మరూపంచ
ఉకారం విష్ణురూపకం
మకారంరుద్రరూపంచ
త్రిమూర్తి ప్రణవాత్మకం

టీక॥ ఈబ్రహ్మ విష్ణు రుద్రాదులయందు అంగముగైన విరాట్ అనే ప్రణవము ఓం కారమాయెను.

శ్లో॥ అకారాత్ప్రభవేత్ బ్రహ్మ జాంభవానసంఖ్యా ఉకారాత్ప్రభవే దుపేంద్రోహరినాయకః మకారాత్ప్రభవేత్ శివస్తు హనుమాన్ కృతః॥

శివ

(1) ద్వ్యక్షరి-రెండు అక్షరముల మంత్రము

285 శివ—అనగా—భువనేశ్వరి—లక్ష్మి—పార్వతి యని అర్థమగును.

286 లోకములో శివ—శివ—యని అందురు. పార్వతిమొదలైనటువంటి వారిని తలంచినట్లగును.

287 (2) శ్లో॥ "శివరూపాయ విష్ణవే" యని వేదమందును చెప్పబడియున్నది గావున విధిశివుడనికూడా భావించుకొన వచ్చును. శివ గా పైని ఉదాహరించిన ప్రకారం లోకములో "శివ-శివా" యని కలిసి ఎవరైతే పలుకుచున్నారో వారు ఈశ్వరుని పార్వతి మొదలైనటువంటి వారిని కూడా తలంచినవారగుదురు.

288 (3) శివ అనగా శుభప్రదమైనటువంటి స్వరమగును.

బ్రహ్మ.

(2) ద్వ్యక్షరి. రెండు అక్షరముల మంత్రం.

269 బ్రహ్మ—అనగా త్రిమూర్తులలో మొదటి ప్రపంచమునున్ను, భూతములనున్ను విచిత్రముగా సృష్టించిన వానికి నామము. శివుడు. లోకేశుడు. భువనత్రయుడు—మూడు లోకములకు కర్త.

విష్ణు.

(3) ద్వ్యక్షరి. రెండు అక్షరముల మంత్రం.

290 విష్ణు—అనగా—త్రిమూర్తులలో 2 వ దేవత. అనంతుడయి ఆసృష్టించిన భూతములను పోషించు వాడనబడును. విష్వక్సేనుడు.

రుద్రుడు.

(4) త్ర్యక్షరి మూడు అక్షరముల మంత్రం.

291 రుద్రుడు—అనగా—త్రిమూర్తులలో 3 వ దేవత. జీవములను చంపను కడపట జగమును హరించువాడనని నామము. శివుడు. సాంబమూర్తి.

292—త్రిమూర్తుల ఒక దేవుని నామము.

[మంత్ర—మంత్రార్థ—మంత్రమూల—మంత్రసారము.]

ఈశ్వర

(5) త్ర్యక్షరి. మూడుఅక్షరముల మంత్రం.

293 ప్రణవ శబ్దమందలి ఈశ్వర ప్రభువులైన బ్రహ్మ విష్ణు రుద్రేశ్వర సదాశివులన బడుదురు. సర్వవ్యాపి అంతటా నిండియున్నవాడు. ప్రపంచమందు అంతరాత్మ అంతర్యామి ఐనవాడు.

294 ఈశ అనగా ప్రభువు.

295 పరమేశ్వరుడు అనగా కేవలము జగత్తుకుప్రభువనే అధిపతి శివుడు.

296 పరమేష్ఠి అనగా కేవలము సాక్షాత్కారముగా బ్రహ్మ

297 కేవలుడు అనగా పరమాత్మ

298 ఇట్టి సుగుణమైనట్టి నామములుగల ఈశ్వరునిధ్యానించిన కొంచెల మోక్షము అఱచేతనుండును.

శివుడు

(6) త్ర్యక్షరి— మూడుఅక్షరముల మంత్రం.

299 శివుడు—అనగా—త్రిమూర్త్యాత్మకనులో రుద్రుడై జగమును లయింపుచేయువాతని భావము. మఱిన్ని, ప్రసాదోన్ముఖమైన స్వభావమును గలిగినట్టిన్ని, లెక్కలేని మనోవాంఛాఫలదాయకుడన్ని, ఎవనియొక్క చిత్తము పద్మమువలవంటి వాని పాదములయొక్క సేవచేయుచున్నదో అట్టిభక్తునకు ఈలోకమందు, సర్వమును స్వాధీనమై యుండుననుట. శివానందలహరీయనుగ్రంథమునందుండు శ్రీమత్ శంకరభగవత్పాదాచార్యుల వాక్యములు.

శివోహం

(7) త్ర్యక్షరి — మూడక్షరముల మంత్రం.

300 శివోహం — అను పదముగా పాల్గొనుచుండగా సంధి వశమున ఓం అనే శబ్దము మిళితమైయున్నది. అట్టి మహామంత్ర మగును.

శ్లో॥ "శివఏవసదా ధ్యేయః । శివస్సంసారమోచకః॥"

అను ప్రమాణప్రకారం "శివోహం" అనే మంత్రమును పఠించినయెడల మోక్షము లభించును.

నమశ్శివాయ

(8) పంచాక్షరి — ఐదక్షరముల మంత్రం.

301 నమశ్శివాయ అనగా ఖ్యాతమైన పంచాక్షరములనబడును. శివాయ — అనగా — శుభప్రదస్వరూపమైనటువంటి శివునకు నమః నమస్కారమని భావము.

302 (9) "ఓం మహాగ్రాసాయ మహాదేవాయ శివాయ" అనిసదా స్మరించుటచే మోక్షము సంభవించు చున్నదనియుండు వాక్యము:

303 (10) ఓం మహాగ్రాసాయ మహాదేవాయ, శూలినే, మహేశ్వరాయ, అమృతాయ, త్రిపురుద్రాయ నమో అస్తు॥ శివఏవసదా ధ్యేయః శివస్సంసారమోచకః॥ ఇట్లు శరభోపనిషత్తులో చెప్పియున్నది.

[మంత్ర—మంత్రార్థ—మంత్రమూల—మంత్ర సారము.]

జగద్బ్రహ్మాహం

304 "జగద్బ్రహ్మోహం" అను పదములో వాల్గులుగోపింప గానర్థితమున "సోహం" అనే శబ్దము యిమిడియున్నది. జగత్తునకంతా బ్రహ్మత్వ కర్తయని అర్థమగును. ఇట్టిబ్రహ్మమంత్రమును పఠించిన యెడల మోక్షములభించును.

305 శ్లో॥ శ్రుతి॥ "దైవాధీనం జగత్సర్వం
మంత్రాధీనంతు దైవతం॥"

అను శ్రుతివాక్యాన—

306 తా॥ ఈలోకమంతయు దైవాధీనమైయుండును. దైవము మంత్రాధీనమైయుండును. గనుక ఆమంత్రమును పఠించిన వారికి మోక్షము చేకూరుచుండును.

శ్రీ రుద్ర రుద్ర రుద్రాయ

(12) అష్టాక్షరి—ఎనిమిదక్షరముల మంత్రం

307 "శ్రీ రుద్ర రుద్ర రుద్రాయ" అని ధ్యానించువారు సమస్త పాపములనుండి విడువబడుదురు అన్ని సమస్త దేవతలను పొగడినవారగుదురు నన్ని చింతించుటకు చూచుట కలవిగానివాడును, అంతరములేని రూపముగలవాడుగానున్న, ఏది దేనివల్లనున్న వేరు పరుపబడక అఖండమైయున్నదో? అది అనంతమంగళ స్వరూపిగాను, ఆదిమధ్యాంత రహితుడుగాను, సాక్షిస్వరూపుడుగాను, మూలోత్పత్తి కారణుడుగాను, అద్వితీయుడుగాను, జ్ఞానానంద రూపుడుగాను, ప్రకృతిసంబంధరూపములేనివాడుగాను, అద్భుతవిగ్రహముగానున్న

పవిత్రులగుదురు. త్రిమూర్తులు విలక్షణముగ లీనమైన పరమేశ్వరుని ధ్యానము చేసి మానవులు సమస్తమైన దుష్కృత్యములు నశించి సకల భూతములయందు ప్రీతిచేయుచు పవిత్రమగు పదమును; అద్వైతవస్తువునందు చేరుదురు.

309 (13) హర హర శంభో మహాదేవ. } (శ్రీమద్భాగవత
310 (14) హర హర ఉమాపతి త్రిపురాంతక. } ము.)

అని స్మరించినవారలు మోక్షము లభించును.

మ

(15) శ్రీ-రామనామములమంత్రము.

310 "రా"—యన్న మాత్రమున సకల పాపములు ముఖము నుండి పోవుననియు—"మ"—యన్న మాత్రమున అవి తిరిగి పోయిన పాపములు మరల ప్రవేశింపవనియు పెద్దలు చెప్పెదరు. ఇది సత్యమనుటకు—"రా"—యన్న నోరు తెరవబడుటయు "మ"—యన్న నోరు మూయబడుటయు ముఖ్యనిదర్శనముగా నున్నది. (2) "రా"—యన్న మాత్రమున యముడు గడ గడ వణకును. (3) "మ"—యన్న మాత్రమున నరకనివాసము తొలగిపోవును. (4) "రామ"—యన్న మాత్రమున భవబంధములు నశించును. (5) "రామా"—యన్న మాత్రమున సమస్త కర్మలు భస్మమగును. (6) "రామా"—యన్నను సర్వసంపదలు కలుగును. (7) రామనామస్మరణ చేసెడివారికి మోక్షము కరస్థమైయుండును—అనగా అరచేతిముత్యమై యుండును. (8) తారకనామప్రభావము లోకములో వెల్లడిపరచి పామరులనెల్ల నుద్ధరించుట ఉత్తమము గదా! ధర్మ—అర్థ—కామ—మోక్షములనిచ్చునది.

[మంత్ర—శాస్త్ర—మంత్రమూల—మంత్ర సారము.]

కృష్ణ.

16 ద్వ్యక్షరి—రెండక్షరముల మంత్రం.

311 కృష్ణా—యని సదా ధ్యానించుటచే మోక్షము లభించును. ఎవ్వని నేత్రములు ఫలించునట్టి కృష్ణుని పదములు మనస్సుయందు తలంచువారికో అట్టి జనులకు అసాధ్యకార్యములయ్యేదయినను ఏ కాలమందయినను భయముగలుగ జాలదు. నల్లనిఛాయగల వాడయినందున కృష్ణుడని చెప్పబడును.

క. హరియను రెండక్షరములు
హరియించును పాతకంబు లంబుజనాభా
హరి నీ నామ మహాత్మ్యము
హరియని పొగడంగ వశమె హరి శ్రీకృష్ణా.

గోవింద

17 త్ర్యక్షరి—మూడక్షరముల మంత్రం.

312 గోవిందా—యని సదా ధ్యానించుటచే మోక్షము లభించును: భూమి నిపడిపోకుండునట్లు ఎత్తుటచేత గోవిందుడని చెప్పబడును.

రంగ

(18) ద్వ్యక్షరి—రెండక్షరముల మంత్రం.

313 రంగ అనగా విష్ణు, పోషించువాడు. రక్షించువాడు, ఆనందము అని అర్థమగును.

ఉదా॥ శ్రీరంగ రంగనాయక, శ్రీ రంగేశ్వర రంగధామ, రంగనివాస, రంగప్ప రంగమందిర, శృంగారరంగయ్య మమ్ము రక్షింపగదే॥ అనునట్లు రక్షించు వాడనబడును. శ్రీరంగపట్టణమునందు గొప్పదేవాలయములోనున్న శ్రీరంగనాయకులు అనబడును.

దేవుడు

(19) త్ర్యక్షరి—మూడక్షరముల మంత్రం.

314 దేవుడు అవ్యక్తముగా ఉత్పత్తి పొందనివాడనబడును. స్వయంభువు: 'స్వప్రకాశకుడు' జగత్తు కలుగజేసినవాడు 'పరిపూర్ణు' డు భేదము లేనివాడు. (త్రిమూర్తులు.)

315 ఈ గ్రంధము యావత్తు ఈ పేరుపూర్వకము యొక్క మహిమతో ప్రకాశించుచున్నది.

వరద

(20) త్ర్యక్షరి—మూడక్షరముల మంత్రం.

316 వరద—అనగా విష్ణు. వరమునిచ్చువాడని అర్థమగును. కంచిఅనే పట్టణమునందున్న గొప్పగోపురముగల దేవాలయములోనున్న వరదరాజులుఅనబడును. సంవత్సరమునకు ఒకపర్యాయము గరుడసేవఅనే ఉత్సవము 10 రోజులవరకు జరుగును. గరుడుఅనగా గరుత్మంతుడు, శ్రీకృష్ణుని వాహనము. ఈఉత్సవమునకు అనేకజనులువచ్చెదరు. చెప్పతరముగాదు. చూచితీరవలెను.

[యంత్ర-మంత్రార్థ-మంత్రమాల-యంత్రసారము]

హంసోహం

(21) త్ర్యక్షరి—మూడక్షరముల మంత్రం.

317 'హంసోహం' అనేశబ్దములో హల్లులు లోపింపగా సంధి వశమున ప్రణవమే ప్రధానమైయున్నది. ఆ జపగాయత్రీ మంత్రము. జీవియే హంస-హంసయే జీవి అనగా కొంగయున్న హంసయున్న సమముగానుండుననిన్ని భేదము చిక్కదనిన్ని పెద్దలు చెప్పెదరు. నీరున్న పాలున్న కలిపి వాటిముందు పెట్టినయెడల పాలనుపీల్చి నీటినివేరుచేయగలశక్తి హంసముక్కుయందున్నది. గనుక హంస పక్షియనబడెను. కొంగకు అంతశక్తి లేనందున కొంగయనబడెను. హంసప్రభావము చెప్పుటకు శలవికాదని పెద్దలు చెప్పుదురు.

318 ఇడానాడి పింగళనాడులనే రెండునాడులుగలవు.అవి అనగా:—

319 ఇడానాడి అనే చంద్రనాడి ముక్కుకు నెడమభాగద్వారమనబడును.

320 పింగళనాడి అనే సూర్యనాడి ముక్కుకు కుడిభాగమనబడును.

321 రేచకపూరకంబులనెడు నిశ్వాస ఉచ్ఛ్వాసలు ఏదో యొకముక్కురంధ్రముగుండా వెళ్లుచు వచ్చుచుండును. గాని రెండుముక్కురంధ్రములగుండా కలసి వెళ్లుచువచ్చుచుండవు.

322 కుడిముక్కు రంధ్రమునుంచి ఎడమముక్కు రంధ్రముకు ఎడమముక్కు రంధ్రమునుంచి కుడిముక్కు రంధ్రముకున్ను ఇటుల కుడి ఎడమలకు మారి మారి తిరుగుచుండును.

323 శ్లో॥ "ఉచ్ఛ్వాసంచ అకారం" అను శ్రుతి చెప్పిన ప్రకారము లేక ఉచ్ఛ్వాస వెలుపలనున్న వాయువును ఊర్ధ్వరూపముగా అనగా ముక్కు-రంధ్రముగుండా పైభాగముగా గర్భములోనికి లాగునపుడు హం అనే శబ్దమునిచ్చును.

324 శ్లో॥ "నిశ్శ్వాసంచ సాకారం" అను శ్రుతి చెప్పిన ప్రకారము లేక నిశ్శ్వాస అధోరూపముగా అనగా ముక్కు రంధ్రముగుండా గర్భములోనున్న వాయువును బైటికి విడుచునపుడు సః అనే శబ్దమునిచ్చును.

325 శ్లో॥ "శ్వాసనిశ్వాసహంసశ్చ" అనుశ్రుతి చెప్పిన ప్రతి(?) ఉచ్చరించిన "హం" అనే ఉచ్ఛ్వాసశబ్దమును "సోహం" అనే నిశ్శ్వాసశబ్దమును ఈ రెంటినీ కలిపిన మొదల హంసోహం అనే అజపగాయత్రి మహామంత్రమగును. ఈ హంసయే జీవి ఈ జీవియే హంసోహం అనే అజపగాయత్రి మహామంత్రమును పైన చెప్పిన ముక్కు-ద్వారములలో ఒక ముక్కు-ద్వారముగా రేచక పూరకంబులవగా నిశ్శ్వాస ఉచ్ఛ్వాసలుగా శ్లో॥ "జీవస్సర్వదపేశ్రుతిం" అను శ్రుతి చెప్పిన జీవి తనకు తానే నేనే బ్రహ్మం నేనేబ్రహ్మమని(హంసోహము) జపించు కొనుచుండును. కుడియెడములకు మారుచుండును.

326 ఈ "హంసోహం" అనేశబ్దము బ్రహ్మమని అర్థము తెలియక అట్లు జపించుచు బెడచెవిని బెట్టి మోహాంధకారములో జిక్కి 2వ ప్రకరణసాంఖ్యమనే శరీరలక్షణము 20వ పత్రము 87వ సంఖ్యయందు చెప్పినప్రకారం జనన మరణములకు లోబడుచున్నది.

327 ఈ హంసోహం—అనేమంత్రమును జపించిన మొదల ఏ(?) దేహాకయివల్యంబును బెందుదురు.

328 శ్లో॥ అకారం నాదరూపంచ। సాకారం బిందురూపకం॥
నాదబిందుశ్చ హంసశ్చ। జీవస్సర్వదపేశ్రుతం॥

[మంత్ర-మంత్రార్థ-మంత్రయోగ-మంత్ర సారము.]

329 శ్లో॥ ఆకారం శివరూపంచ, సాకారం శక్తిరూపకం।
శివశక్త్యా హంసశ్చ! జీవసర్వాత్మకేశ్వరం॥.

తా॥ నాదబిందుకళలు రెండున్ను, శివశక్తిరూపములు రెండున్ను, హంసయందున్న కలిసిన హంసనుచేరి జీవి జపించుకొనుచుండును.

క. శివశివాద్యమహాక్షర
త్రికూటమధ్యంబునందు దీపముతోనై
జపియించుచు రామ మంత్రము
తపియించిన యతడు ధన్యుడనఘుడా.

హరిహోం

(22) త్ర్యక్షరి—మూడక్షరముల మంత్రము.

330 హరిహోం—అను పదము హల్లులు లోపింపగా సంక్షేపమున ఓం అనేశబ్దము మిళితమైయున్నది.

హరి—యనగా, హేయగుణముల నెల్ల విరసించు నిమిత్తమై "అపహతపాప్మా" అను శ్రుతిచొప్పున పాపములనుహరించువాడని అర్థమగును. "హరిహోం" అను మంత్రమును పఠించినమొదల మోక్షపదవి కలుగును. "హరిఃఓం" అను మంత్రవాక్యమున, శబ్దము తెలిసికొన్నమీదట మఱిచదివి తెలిసికొనవలసిన రహస్యము మరి యొకటియున్నదా? లేదు.

నారాయణా

(23) చతురాక్షరీ-నాలుగక్షరముల మంత్రం..

331 నారాయణా—యని స్మరించిన మాత్రముననే పూర్వకర్మ మును పారదోలిన వాడగునని శ్రీవైకుంఠారణ్యోపనిషత్తులో బోధించు చున్నది. నారాయణుడనే శబ్దమునకు నీరములనగా జలమగును. ఆయన మనగా స్థానమగును జలమునందు నివసించుటకు పేరుగల యున్నందున జనులు నారాయణుడని చెప్పెదరు.

శ్రీ రామ రామా

24 పంచాక్షరీ-ఐదక్షరముల మంత్రం.

332 శ్రీరామరామా—యని తలంచిన మొదల చేసిన పూర్వ కర్మములు "తారాకులు మల్లినట్లు" అనునట్లు నశించిపోవును.

333 "శ్రీరామ రామ"యనుచును ఏకాగ్రచిత్తుడై పఠానిచే? మదిలో ఆ రాముని ధ్యానించిన తారాకులు మల్లినట్లు కర్మములు పోవును.

భగవంతుడు

25 పంచాక్షరీ-ఐదక్షరముల మంత్రం

334 భగవంతుడు అనగా మంగళకరమైనటువంటి పంచాక్షరములవలనను. లోకములను సృష్టించినకర్త యగును-(శ్రీసూక్తము.)

[మంత్ర-తంత్రార్థ-యంత్రములు-మంత్ర సారము]

ఓం, హ్రీం, శ్రీం, హాం, సం

ఈ హంసపంచాక్షరి.

395 ఈ 'హంసపంచాక్షరి' సాధారణముగా పఠించుటకు అలవి కాదు.

న మో నా రా య ణ

(27) షడక్షరి—ఆరక్షరముల మంత్రం

396 నమోనారాయణా—అని ధ్యానించుచు, నమస్కరించుచున్నవారు తప్పక మోక్షపదవి చెందగలరు.

నమోనారాయణాయ

(28) సప్తాక్షరి—ఏడక్షరముల మంత్రం

397 నమోనారాయణాయ—అని మరణకాలమందు పలికిన కొడల సట్టివనులకు (బ్రహ్మపదవును గలుగు చున్నవి. అట్టినారాయణ పదమును మాటిమాటికి వినుచున్నను, తలచినను, పొగడినను, ముక్తిఫలము కలుగఁ గలదు. గనుక సర్వదా నారాయణ పదము స్మరించుచుండవలెను. ఆనారాయణునకు భక్తవత్సలుండని పేరు గలిగియున్నది. అందుచేత భక్తులకు కనఁబడఁగలఁడు.

ఓం నమో నారాయణాయ

(29) అష్టాక్షరి—ఎనిమిదక్షరముల మంత్రము.

338 ఓం నమో నారాయణాయ—అని సర్వదా జపించుటచేత జననమరణములు లేని బ్రహ్మైక్యమును విదేహముక్తిని బొందుచున్నారు. మఱియు ఈమంత్రమును ఎవరుప్రసిద్ధముగా జపించుచున్నారో వారు పూర్ణాయువును బొంది ప్రజాపశ్వైశ్వర్యమును బొందుచున్నారు. ఇట్లు సామవేదమందలి యుపనిషత్తుల బోధించుచున్నది.

339 నా—కాల—స్వాంతర్యా—మిత్రిత్వగాత్రుడు "నా" లనగా—చేతనా చేతనలు—అనగా—జీవేశ్వరులు—అంతర్వేశ్వరులకు ఆధారమైనవాడు—శ్రీమన్నారాయణమూర్తి యొక్కడే యని యున్నదిగావున పైన నుదాహరించిన అష్టాక్షరీమంత్రము జపించుచున్నవారికి మోక్షము లభించును.

ఓం నమో నిరంజనాయ నమస్తే

(30) ద్వాదశాక్షరి—పండ్రెండక్షరముల మంత్రం

340 ఓం నమో నిరంజనాయ నమస్తే—అని పఠించినమాత్రమున మోక్షము తప్పక కలుగును. "ఓం" త్రిమూర్త్యాత్మకమైనటువంటిన్ని—"నిరంజనాయ" చింతలేనటువంటిన్ని నిరాకారుడైన భగవంతునకు "నమోస్తుతే" నమస్కారమని భావము.

[సూత్ర—శాస్త్ర—మంత్రమూల—మాత్ర సారము]

ఓం నమో భగవతే వాసుదేవాయ

(31) ద్వాదశాక్షరి—పంచాక్షరముల మంత్రం.

341 ఓం నమః భగవతే వాసుదేవాయ—అని సదాస్మరించినవారికి విదేహకైవల్యము లభించును. ఈ స్తోత్రము విష్ణుదేవుని మనస్సునకు ప్రియమైయుండును.

342 ఓం నమో భగవతే వాసుదేవాయ—అనగా—ఓం, శ్రీమాన్ జ్యోతిర్మయమైనటువంటిన్ని, ప్రణవస్వరూపమైనటువంటిన్ని, భగవతే, మాయకు నిగళింపనటువంటిన్ని, వాసుదేవాయ, సకలలోకములు భగవంతునియందు నివసించియున్నందుననున్ను, సకలలోకములయందు భగవంతుడు నివసించియున్నందుననున్ను, వాసుదేవుడని చెప్పబడ్డ భగవంతునకు, నమః నమస్కారమని భావము.

343 ద్వాదశాక్షరి యనగా—శరీరరహితులయి, కర్త, కర్మ, క్రియలంబాయమిక, సంకల్ప, వికల్పములు లేని వారయి, కలిగినప్పుడు, భుజించుచు, ధరించుచు ఉండుచు, కోరికలు లేనివారయి, యుండుట, అనగా—శాంతము, శమము, దమము, ఉపరతి, తితిక్ష, శ్రద్ధ, సమాధానం, ఈ షట్కంబులో—శాంతము—శమము-దమము సమాధిగుణములు గలిగి సర్వసములయి యుండుట.

నిర్మలమేకదాకారా । శరీరం నాస్తి కేవలం॥
నిరాధారం పరిపూర్ణం । పరశివోహమస్మి॥

(2) షోడశాక్షరీ—పదునారక్షరముల మంత్రం.

344 శ్రు॥ కుమారాలంబేన గర్భేన శరీరస్థుడు లేడు. ఈ దశాక్షరీయుగా—నేను – నాది-నీవు—నీది-నాను-రక్షది-అనునా. కృత్యములకు జన్మబడక స్థూల సూక్ష్మ కారణ దేహములను విడుచుటే పరమ పదము.

345 (16నామములు | శ్లో॥ "హరే రామ హరే రామ,
32 అక్షరములు | రామ రామ హరే హరే.
మంత్రం | హరే కృష్ణ హరే కృష్ణ,
| కృష్ణ కృష్ణ హరే హరే."

యను పదియారునామములు కలిదోషమును నాశనముచేయును. ఇంతకన్న యెక్కువయుపాయము సమస్తవేదములయందు లేదు. ఈ పదియారు నామములు పదియారుకళలచే చుట్టబడియుండు జీవుని యొక్క ఆవరణమును నాశనముచేసి ఆ ఘనావరణము పోయిన వెనుక సూర్యమండలము ప్రకాశించునట్లు పరబ్రహ్మము ప్రకాశము కలుగఁజేయును. అని కలిసంతరణోపనిషత్తులో చెప్పియున్నది.

346 (2వది—కలియుగమునందు జనులు మిక్కిలి అల్పాయుష్కులు అల్పమతులు గనుక ఎవరూ ధ్యాన ధారణలచేఁ గడతేరుట మిక్కిలి కష్టమని తలంచి ఈ పదునారు నామములను భక్తులనుచ్చరించిన మాత్రమున భవసాగరమును దాటి పరమ పదమునొంద ననుగ్రహించితినని భగవానులు ప్రత్యక్షమై, కబీరుదాసునకు చెప్పిరని కబీరుదాసుచరిత్రలో వ్రాయఁబడియున్నది.

347 (34) శ్లో॥ అష్టాక్షరే నామ్నద్వౌ జపదర్శ్రాం। ఘోరేషు ధ్యాంతరచక్రివర్గే। అనంతకోటి ప్రభసూర్యరూపం ధ్యాయేత్ శివం శాంత మఖండ తేజసం॥ ఓం నమో నారాయణాయ। ఓం నమశ్శివాయ॥ "హరే రామ—హరే రామ. రామ రామ హరే హరే—హరే కృష్ణ

[మంత్ర-మంత్రార్థ-మంత్రమూల-మంత్రసారము]
హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే" యని చెప్పుచు త్రికరణ శుద్ధిగా నిర్మల మనస్సుతో నేకమనస్సుగా ఈమంత్రములను పఠించువారలు మోక్షపదవి సిద్ధించును.

35 మంత్రం.

349 "రామకృష్ణ గోవింద నారాయణా" అని ప్రాతఃకాలము ఎవరుపఠించు చున్నారో వారు తప్పక పరలోకపదవి చెందుదురు. సందేహము లేదు.

పార్వతీదేవికి ఉపదేశించిన

36 తారక మంత్రం

349 "రామ రామ రామ రామ—రామ రామ యంచు శ్రీ
(2) రామ రామ రామ రామ—రామ రామ యంచు శ్రీ
(3) రామ రామ రామ రామ—రామ రామ యంచుఁ జే
(4) న్నామకీర్తనంబుఁ జేసినం గలుగు మోక్షముల్.

(ఆమంత్రము—మంత్రార్థ—మంత్రాధిమాన దేవతాస్వరూపంబున్నునీకు స్వదాపకేన్ను నెఱుగ నుపదేశమిచ్చితివింతకంటె ఘన విధానంబు లేదు నామనమునందు.

350 తా॥ ఓపార్వతీ! నీకు నేనుఈరామమంత్రముయొక్కయు ఆరామ మంత్రాధిమాన దేవతయగు పరబ్రహ్మముయొక్కయు, వ్యాఖ్యానములను బాగుగ బోధించితిని. నామనస్సునందింతకంటె గొప్పనిక్షేపమేదియును లేదని పార్వతిదేవితో నీశ్వరుడుచెప్పెనని తాత్పర్యము" శీతారామాంజనేయ సంవాదము చూడుము.

37 మహాజపమంత్రము.

భీష్ముడు ధర్మరాజునకు ఉపదేశించిన మంత్రము.

శ్లో:—

1 నమో భగవతే వాసుదేవాయ.
2 నమః పురుషోత్తమాయ.
3 నమస్స్వర్లోకగురవే.
4 నమస్స్వర్లోకపిత్రే.
5 నమస్స్వర్లోక పితామహాయ.
6 నమస్స్వర్లోక ప్రపితామహాయ.
7 నమస్స్వర్లోకప్రధానాయ
8 నమస్స్వర్లోకేశ్వరాయ.
9 నమస్స్వర్లోకవశిష్ఠాయ.
10 నమస్స్వర్లోక సుఖప్రదాయ.
11 నమస్స్వర్లోకకర్త్రే.
12 నమస్స్వర్లోక భర్త్రే.
13 నమస్స్వర్లోక హర్త్రే.
14 నమస్స్వర్లోక నిధయే.
15 నమస్స్వర్లోక నిదానాయ.
16 నమస్స్వర్లోక హితాయ.
17 నమస్స్వర్లోక హితకరాయ.
18 నమస్స్వర్లోకోద్భవాయ.
19 నమస్స్వర్లోకోద్భవకరాయ.
20 నమో విష్ణవే.
21 ప్రభవిష్ణవే" అని ఇట్లు పఠించుట మహాజపమగును.

351 ఈమహాజపమువలన, సకలపాపములును, భయములును, ఆపదలును, నశించుచున్నవి. భోగములును, ధర్మసిద్ధియు, కలుగుచున్నవి.

38 ఆపత్కాలమందు పరమేశ్వరుని స్మరించువిధము.

352 (1) పరమేశ్వరా, పార్వతీమనోహరా, పురహరా, స్మరహరా, పాపవిదూరా, పరమకల్యాణగుణాకరా, దయామయా, ధర్మనిలయా, భవబంధవిమోచనా, భక్తవత్సలా, చంద్రచూడావతంసా, భక్తజనరక్షకా, నీకు నమస్కారము, నమస్కారము.

353 (2) పరమదయాళో, ఆపద్బాంధవా, పరమేశ్వరా, నీకు నమస్కారము, నమస్కారము.

[మంత్ర—మంత్రార్థ—మంత్రమూల—మంత్ర పారము.]

354 శుక్రవారము ప్రాతఃకాలము నిద్రించి లేవగనే ప్రార్థించుచున్నవారికి ఆపత్కాలములు తొలగిపోవును. సందేహము లేదు, మోక్షము లభించును.

355 వ॥ కబీరుదాసుగారు రామదాసుగారిని ప్రతిదినము రేలు—పగలు—"రామ, రామా" యనిపలుకుమని బోధించిన శ్లోకము.

39 శ్లో॥ శ్రీరామ రామరామేతి । రమే రామే మనోరమే
సహస్రనామతత్తుల్యం । రామనామవరాననే॥

356 వ॥ కబీరుదాసుగారు రామదాసుగారికి నుపదేశించిన రామమంత్రంబును ఇట్లనికొనియాడుచున్నారు.

40 (1) దశరథసుతమంత్రం—చైతన్యసాగరమంత్రం.
(2) విబుధవినుతమంత్రం—విశ్వవిఖ్యాతమంత్రం.
(3) మునిగణనుతమంత్రం—ముక్తిమార్గైకమంత్రం.
(4) రఘుపతినిజమంత్రం—రామరామేతిమంత్రం.

357 వ॥ రామదాసుగారు రాములవారిని ప్రార్థించిన శ్లోకము దిగువనుదాహరించబడినది.

41 శ్లో॥ (1) సకలసుకృతరత్నం । సత్యవాక్యార్థరత్నం
(2) శమదమగుణరత్నం। శాశ్వతానందరత్నం
(3) ప్రణవనిలయరత్నం । ప్రస్ఫుటజ్యోతిరత్నం
(4) పరమపదవిరత్నం । పాతుమాంరామరత్నం॥

42 క. యిలలోన రామనామము
సులభంబై వెలుగుచుండఁ జాలక గొలుకఁ
గలనాలుక గలుగఁగ
పల్కులు మన్నక నరకములను బొందెద రకటా॥

తా॥ లోకమందు శ్రీరామమంత్రము, గుణగణాగ్రేస ముదలయిన కష్టములులేకనే సులభముగ దొరకుచున్నది. పలుక నాలుకకు చులకనగానున్నది. అయ్యో యిట్లుండినను మూఢులు శ్రీరామనామ స్మరణచేయక పొరలుమాలి వ్యర్థముగ నరకములపాల గుచున్నారని తాత్పర్యము. (సీతారామాంజనేయము చూడుము)

358 ఇప్పైని ఉదాహరించిన శ్లోకములనుమంత్రములనుభక్తి శ్రద్ధలతో పఠించుచుండువారికి తప్పక మోక్షములభించును.

(42) రామకోటి వ్రాయుటకు ఆరంభము.

(1) రామ రామ రామ రామ రామ రామయంచు శ్రీ
(2) రామ రామ రామ రామ రామ రామయంచు శ్రీ
(3) రామ రామ రామ రామ రామ రామయంచు శ్రీ
(4) రామ రామ రామ రామ రామ రామయంచు శ్రీ
రామకోటి వ్రాసినంత రాదె మోక్షమెదురుగా.

359 ఇట్లు నిశ్చయమనస్కులై రామకోటి వ్రాసి భద్రాచలములో స్వామివారిగుడిలో సమర్పింతపెట్టు వారికి మోక్ష మటి చేరినంచును.

360 స్నానముచేయునపుడు జపము

361 (43). శ్లో॥ అంబ! త్వద్దర్శనాన్ముక్తిః నజానే స్నానజంఫలం।
స్వర్గారోహణసోపాన। మహాపుణ్య తరంగిణి॥

శ్రీవిష్ణు పాదోదకం, పావనంశుభం, గంగాస్నానం క్షేమ్యాదిః కావేరి రంగ మందిరం, వరవాసుదేవ ప్రత్యక్షం గోవిందం, గోవిందం.

362 (44) కేశవా, మాధవా, మధుసూదనా, గోవిందా,

[అమనస్కము మంత్రమంత్రార్థ మాలికయను మంత్ర సారము.]
అచ్యుతా, పన్నగశాయీ, భక్తవత్సలా, అనాథరక్షకా, అప్రమేయస్వరూపా, హరిముకుందా, దీనరక్షకా, దీనపోషకా, [illegible], పంచాననా, సర్వేశా, సాంబశివా, ద్రౌపదీ మానరక్షకా, కుచేలుని రక్షించినటువలె నన్ను రక్షింపుము, అనాథ [illegible]కునకు దర్శనమిచ్చినటువలె నాకుదర్శనమీయుము. కరిరాజవరదా కాపాడుము. ఈదిగువ నుదహరించిన స్నానములు చేయుము.

363 (1) అభ్యంగిస్నానము—శిరస్నానము

(2) కంఠస్నానము—మెడనుంచిపాదముల వరకు

(3) నాభిస్నానము—బొడ్డునుంచి పాదములవరకు

(4) పాదప్రక్షాళనము—మోకాళ్లనుంచి పాదములవరకు

364 అన్నముభుజయించేవిషయము.

పవిత్రము బుద్ధిపరిశాంతం పొందుతున్న అన్నము—కూరలు—వస్త్రాలు—దేవునికి అర్పణగా చేయక భుజించుట—పాపమగును. గనుక ఈదిగువ నుదహరించిన మంత్రమును మూడుపర్యాయములు స్మరించి భుజింపవలెను.

మంత్రము.

45 శ్లో॥ అన్నం బ్రహ్మరసోవిష్ణు। భోక్తాదేవో మహేశ్వరః

46 ।వ। సకలదోషనివారణ సకలపాపనివారణా, సర్వేశ, సాంబశివా, సకలంనీవేగనుక నీకేఅర్పణ చేయుచున్నాను. నామనస్సు నీకేసమర్పించెదను.

మంత్రములపరిశోధనము

ముగిసెను.

365 ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః అనెడు మూడుపదములు ప్రతి కథలు చదివి ముగించినను ప్రసంగమైన నాలోచించి ముగించినను ఏ కార్యమైనను ముగించినను అవలంబించుటవల్లను ఇట్టివిషయముల ముగించినపిమ్మట ఓం శాంతి శాంతి శాంతిః అని మూడుమార్లు చెప్పిన మాత్రమున సకలదోషములు శమించునని భావము.

366 ఏ పుస్తకమునైనా వ్రాసి ముగించిన తరువాత ఓం శాంతి శాంతి శాంతిః అని వ్రాయవలెను.

367 మనశ్శాంతి కలిగిన ముముక్షు అద్వైతానుభవులతో సహవాసము చేసి వారి వాక్యములను మనస్సునందుంచి మోక్షసామ్రాజ్యమును పొందవలెను. అట్టి మోక్షము నిత్యసుఖమని తెలిసికొనుటయే నా ఉద్దేశము. లోకము తప్ప నాకేమియు తెలియదు.

368 మోక్షపదవుల వివరము.

(1) నిత్యసూరులతో విలసిల్లుచున్న వైకుంఠము.

(2) ప్రమథగణములతో ప్రకాశిల్లుచున్న కైలాసము.

(3) బ్రహ్మర్షులతో శోభిల్లుచున్న సత్యలోకము.

(4) దేవతలతో భాసిల్లుచున్న స్వర్గలోకము.

(5) యక్షకిన్నరులతో వెలయుచున్న అలకాపురము.

369 ముఖ్యమైనట్టి తీర్థయాత్రలు
హిందుస్థాన దేశ ప్రాంతము.

1—అయోధ్య
2—మథుర
3—బృందావనం
4—గయా
5—చిత్రకూటం
6—హరిద్వారం
7—బదరీనారాయణం

ఈ పట్టణముల యందున్న దేవతలను సేవించుటకై, సన్యాసులు, సాధువులు వైరాగులు, పండారులు నానావిధ దేశస్థులు కోటానకోట్లు ఎడతెగక వెళ్ళుచుందురు.

8—కాశీ—కాశీవిశ్వనాథుని సేవించుటకై కోటానకోట్ల జనులు ఎడతెగక వెళ్ళుచుందురు.

9—జగన్నాథం
10—కోనగిరి

జగన్నాథ స్వామిని సేవించుటకై కోటానకోట్లుజనం ఎడతెగక వెళ్లుచుందురు. అలాగుననే కోనగిరి దేవలింగమును సేవింతురు. మహా గొప్పలింగమని చెప్పుదురు.

370 మరాటిదేశప్రాంతము.

11—పండరపురము—విటోబా అనే కృష్ణమూర్తిని సేవించుటకై కోటానకోట్లుజనం ఎడతెగక వెళ్లుచుందురు.

12—రామటెక్ కొండ—రాములవారిని సేవించుటకై మితములేనిజనం వెళ్లుచుందురు. గొప్పతీర్థము జరుగును.

13—మహాదేవుపాడ్—మహాదేవుల అనేశివుని సేవించుటకై సంవత్సరమునకు శివరాత్రియందు జరిగేఉత్సవమునకు కోటానకోట్ల జనంవెళ్లుదురు. ఆకొండనిలువుగానుండును. ఎక్కువారు మహాశ్రమ సహించుకొనియెదరు. కాబట్టిఆకొండఎక్కి స్వామిని సేవించుకొనిఆకొండ దిగునప్పుడు రామనాథుని అస్థిపాస్థియానవస్తు వారిపుత్రమిత్రకళత్రా

ములకు గొప్పగింత పెట్టి వారిబంధువులు వగ్గరాలకు భోజనములు పెట్టి వారివద్దసెలవు పుచ్చుకొని వెళ్లుదురు.

371 తెలుగుదేశ ప్రాంతము.

14—సింహాచలం—అప్పన్న అనేవరాహావతారమును సేవించుటకై ఆప్రాంతము జనము అప్పుడప్పుడు యాత్రకు వెళ్లుచుందురు. సంవత్సరమునకొక గొప్పఉత్సవంజరుగును. ఆవరాహావతారమునకు పక్కలో ఒక బల్లిరుపుపాటువున్నది. ఆగాయమునకు ప్రతిరోజు గంధము అంటించుదురు.

15—భద్రాచలం—రాములవారిని సేవించుటకై సంవత్సరమునకు ఒకపర్యాయము జరిగేఉత్సవమునకు కోటానకోట్లు జనంవెళ్ళుదురు. ఎన్నతరముగాదు.

16—అంతర్వేది
సముద్రతీరము
కృష్ణాడిస్ట్రిక్టు } నృసింహస్వామి గొప్ప దేవాలయము గలదు. జనులు సముద్రస్నానములు చేసికొని కోవెలలో నున్న నృసింహస్వామిని సేవించుటకై సంవత్సరమునకొక పర్యాయముజరిగే ఉత్సవమునకు కోటానకోట్లు జనం వెళ్ళుదురు. ఎన్నతరము గాదు. రథఉత్సవము జరుగును.

17—కాళహస్త్రి—సాంబశివాలయముగలదు. ఇందుకేసమస్త ఉదక్షిణ కాసిగంగ యరుదైనసువర్ణముఖ మహానదియు, యక్షసుదానవసాధ్యముని యక్షులు తుంబురునారదాదులున్, దక్షుల్లైరే సిద్ధులు కృతార్థులు నైన మహాస్థలంబు పంచాక్షరి మంత్రపూరితరసామృతసాంద్రిల దివ్యక్షేత్రమౌదక్షిణకాశీక్షాస్త్రి ధరణీశ్వర సాంబశివా మహాప్రభావాలున్నకృతిచే నవనగొప్పపుణ్యక్షేత్రమగును. సంవత్సరమునకొక గొప్పఉత్సవంజరుగును.

18—తిరుపతికొండ—వెంకటేశ్వరుని సేవించుటకై మొక్కుబడులు చెల్లించుటకై కోట్లానకోట్లు జనం వెళ్ళుచుందురు.

19—నంది—మూలవిగ్రహము వరదరాజులు కొలువుండియుందురు. సంవత్సరమునకు నొకపర్యాయము జరిగే ఉత్సవమునకు కోటానకోట్లు జనం వెళ్ళుదురు. 10 రోజులు ఉత్సవము జరుగును. శివేశ్వరుడు. ఏకాంబరేశ్వరుడు ఇక్కడ 10 రోజులు ఉత్సవము జరుగును.

372 చెన్నపట్నము జిల్లా ప్రాంతము.

20—అహోబిలం—నృసింహస్వామిని సేవించుటకై సంవత్సరమునకొక పర్యాయము జరిగే ఉత్సవమునకు కోటానకోట్లు జనం వెళ్ళుదురు. నృసింహస్వామి స్తంభమునందు జనించి హిరణ్యకశిపుని సంహరించి ప్రత్యక్షమైన స్థలం.

21—శ్రీశైలం—మల్లిఖార్జునస్వామిని సేవించుటకై సంవత్సరమునకు మహాశివరాత్రి పండుగ ఉత్సవమునకు కోటానకోట్లు జనం వెళ్ళుదురు.

22—శ్రీరంగము—శ్రీరంగనాయకులను సేవించుటకై కోటానకోట్లు జనం ఎడతెగక వెళ్ళుచుందురు. అచట బ్రాహ్మణులకు సంతర్పణ ప్రతిరోజు జరుగును. సంవత్సరమునకొక పర్యాయము గొప్ప ఉత్సవము జరుగును. అన్నదాన దేవాలయమగును. భూలోకవైకుంఠమనబడును.

23—జంబుకేశ్వరం—అప్పులింగమను స్వామిని సేవించుటకై సంవత్సరమునకొకపర్యాయము జరిగే ఉత్సవమునకు కోటానకోట్లు జనం వెళ్ళుదురు.

24—త్రిచనాపల్లి—తాయుమానస్వామి అనే లింగమును సేవించుటకై సంవత్సరమునకొకసారి జరిగే ఉత్సవమునకు కోటానకోట్లు జనం వెళ్ళుదురు.

25—కుంభకోణం—సార్ఙపాణి, చక్రపాణి, కుంభేశ్వరుడు. వీరిని సేవించుటకై సంవత్సరమునకొక పర్యాయము మహామఖోత్సవము నకు కోట్లకొలది జనం వెళ్ళుదురు.

26—తిరువణ్ణామలై—అరుణాచలస్వామి అగ్నిలింగము సంవత్సరమునకొక పర్యాయము గొప్పఉత్సవము జరుగును. చాలాజనం వెళ్ళుదురు.

27—[illegible]—తిరుపతిరాముడు విష్ణువు. సంవత్సరమునకొకపర్యాయము గొప్పఉత్సవము జరుగును.

28—[illegible]—దేవనాయక స్వామి విష్ణువు సంవత్సరమునకొక పర్యాయము గొప్పఉత్సవము జరుగును.

29—మధుర—మీనాక్షిసుందరస్వామి, శివుడు, [illegible] ఉత్సవములు జరుగుచుండును.

30—మధుర—[illegible] విష్ణువు సంవత్సరమునకొకసారి గొప్పఉత్సవము జరుగును.

31—మధుర—సుందరరాజస్వామి. విష్ణువు, సంవత్సరమునకొకసారి గొప్పఉత్సవము జరుగును.

32—చిదంబరము—} నటేశమూర్తి శివుడు. గోవింద
33—చిదంబరము—} రాజులుస్వామి విష్ణువు. సంవత్సరమునకొక పర్యాయము గొప్పఉత్సవముజరుగును.

34—రామేశ్వరం—రామలింగస్వామిని సేవించుటకై దేశాంతరదిక్కులనుంచి కోట్లకొలది జనం సదావచ్చుచుందురు. కాశీగంగాతీర్థమున్ను గోదావరిగంగనున్ను కలిపి రామేశ్వరలింగస్వామికి అచ్చటతీర్థముతో అభిషేకము చేయించుదురు. అచ్చోటనే ధనుష్కోటి శ్రీరాములవారికట్ట సేవించుదురు.

35—శ్రీవిల్లిపుత్తూర్—వటపత్రశాయి, విష్ణువు, వటపత్ర శయనుడై యుండును. గొప్ప గోపురముగల దేవాలయము. అర్థ భాగమునందు, పెరియాళ్వారు—శ్రీఆండాళ్—వీరిరువురు అవతరించినస్థలము.

36—శ్రీవైకుంఠము—వైకుంఠనాథుడు విష్ణువు ప్రతిరోజున గొప్ప పాలతో అభిషేకమగును. సంవత్సరమున కొక పర్యాయము గొప్ప ఉత్సవము జరుగును.

37—ఆళ్వార్ తిరునగరి—నమ్మాళ్వార్ అవతరించినస్థలము. సంవత్సరమున కొకపర్యాయము వైశాఖమాసమందు జరిగే ఉత్సవమునకు కోటానకోట్లు జనంవత్తురు.

38—అనంతశయనము—అనంతపద్మనాభస్వామి దేవాలయమందు ప్రతిరోజున సుమారు వెయ్యిబ్రాహ్మణులనంతర్పణ జరుగును. ఇది మహా పుణ్యక్షేత్రము.

39—కంచికామాక్షి—మధుర మీనాక్షి, వీరిరువురు అప్పచెల్లెళ్ళు అవుదురు.

పుణ్యనదులు.

40 (1)గంగ (2)యమున (3)సరస్వతి (4)గౌతమి (5)నర్మద (6)కావేరి (7)గోదావరి (8)కృష్ణ (9)తుంగభద్ర (10)ఐరావతి (11)సింధు (12)శోణ (13)తామ్రపర్ణి (14)పుష్కరిణి (15)సువర్ణముఖి (16)పెన్న (17)మహానది (18)తపతి. ఈపదునెనిమిదియు పుణ్యనదులనబడును.

41 శ్రీరాములవారిజననము.

అయోధ్యాపురమందు ఇక్ష్వాకువంశస్థుడైన రఘువంశమున శ్రీరామచంద్రుడు పుట్టెను, విశ్వామిత్రునితో ముసుపదిలతనియో

గమును రోధసాగించుటయును, అహల్యాశాపమును దీర్చి శివుని విల్లువిఱిచి మాయాసీతను పెండ్లాడుటయును, పరశురాముని భంగపెట్టి అయోధ్యానగరమున ప్రవేశించుటయును, దండకారణ్యమునకు పోయి విరాధునివధించి చుప్పనాతిముక్కు-ను చెవులుగోయుటయును ఖరుడు దూషణుడు త్రిశిరుడు మొదలయిన రాక్షసులను. చక్క-చేయుటయు, మాయామృగమైన మారీచుని జంపుటయును, రావణుఁడుమాయాసీత నెత్తుకొని పోవుటయును, జటాయువునకున్ను కబంధునకు మోక్షమిచ్చి శబరిచేత పూజింపఁబడుటయున్ను, సుగ్రీవునితో స్నేహముచేసి వాలినిచంపుటయును, వానరులుమాయాసీతను వెదుకుటయును, సముద్రమునకు వారధికట్టి లంకాపట్టణమును ముట్టడించి ఘోరయుద్ధమందు తోడబుట్టినవారలు కొడుకులు ప్రధానులు చుట్టములు స్నేహితులు మొదలయినవారితోడ రావణునిచంపుటయును, విభీషణునకు లంకారాజ్యమున పట్టముకట్టి పుష్పకవిమానమెక్కి- సీతతోడ అయోధ్యాపురమునకువచ్చి శ్రీరాముఁడు పట్టముకట్టుకొనుట మొదలయిన పనులన్నిటిని నేనేచేసితిని. అట్లుండఁగా జననమరణాది వికారములు లేనివాఁడును సర్వలోకవ్యాపకుఁడును అయిన యీశ్రీరాముఁడే రావణసంహారాదికార్యముల నన్నిటిని చేసెనని మూఢులు పలుకుదురని తాత్పర్యము.(సీతారామాంజనేయము చూడుము.)

374 సగుణారాధన, నిర్గుణారాధన విషయము.

1 సగుణారాధన అనగా, విగ్రహారాధన.

2 నిర్గుణారాధనఅనగా, విగ్రహారాధన విసర్జించుట.

375 సగుణారాధనలో నానావిధములు గలవు. అవిఏవనగా:

(1) శివ ఆరాధన
(2) విష్ణు ఆరాధన } శిష్టదైవములు.
(3) శక్తి ఆరాధన — దుష్టదైవములు.

376 పిటవిషయమై అన్యులైనవారు పారా—వార.—పర్యం కరముగా ఉండేటట్టు గొప్పగొప్ప గోపురములతో దేవాలయము లను సదాచార సంపన్నుల కొరకు కట్టించి యున్నారని అనుకొన వచ్చును. ఇప్పటికి యింకా అన్యులైన వారు గుళ్లు కట్టించు చునే యున్నారు. ఇతరులకు ఇతిహాసములు గలవు.అవిఅనగా.

377 క॥ ఇంపుగలదంను లేదని। సందేహమువలదుచక్రిసర్వోప గతుం॥ డెందెందు వెదకిచూచిన। నందందేకలదు దానవాగ్రణీ!వింటే॥ అన్న వారోక్తి నిట్టిన్ని:—

కీర్తన॥ అందిందనకను ఎంత నజూచిన। అందం దమరుం డెమనే మం॥ అన్న బ్రిహ్మజ్ఞానము చెప్పచున్నా॥ వ॥ ఆపరాత్మ యము అన్నిటియందు అమరి యున్నట్టి శ్రీవల్ల తెలియబడు చున్నది గనుక—

378 శిష్టదైవములకొరకై కట్టించిన దేవాలయములలోఉన్న శిష్టదైవములు.

379 (1) శివదేవాలయములలో శివ లింగాకారము ఏర్పర్చి

380 (2) విష్ణుదేవాలయములలో విష్ణువిగ్రిహములు ఏర్పర్చి ధూప దీపఫల నైవేద్యాములతో విగ్రిహారాధన చేయుచు-దత్తగాం పతుర్భుయూమి" అన్న వచనమునొప్పారి అందుననచ్చే కానుక ఫల ములు శ్రూలాన్లముననై శవారలు అనుభవించు చున్నారు.

దుష్ట దైవములు.

(3) దుష్టదైవములకొరకై కట్టించిన దేవాలయములలో వివిధము లైయున శక్తులను,

(4) వివిధములైన అమ్మవార్లు మొదలైన నటువంటివారిని ఏర్ప ర్చుచు, దీప, ధూప, ఫల నైవేద్యాములను కర్మ ప్రిపత్తి అనగా శివారాంధనచేసి ఫలమనుభవించు చున్నారు.

381 ఆ భగవంతుడు, రక్తమాంసముల కుక్షి లేనివాడు ఆయన స్వరూపము ఇట్టిదని తెలుపుటకు ఆధారముకాదు. ఇట్టిందిగా ఆయనకు కల్పితవిగ్రహ స్వరూపముగా ఏర్పాటైనది మహాఅన్యాయముగా నున్నది. ఆ విషయము.—

382 పారావార పరంపరముగా "విగ్రహారాధనమన్న" "శక్తిమొదలైన ఆరాధనలనున్న" ఇట్టి ఆరాధనలను చేసేవారిని ఆటంకము పరచకూడదు. వారి వారి ఇష్టానుసారముగా జరిగించు కొననివ్వవలెను. మరియు, వారి వారి మతాచారములననుసరించి, వారు వారు చేసే, నీమ, నిష్ఠలు, మొదలైనటువంటి వాటినిగురించి భేదా భేదములు ఎంచకూడదు.

విగ్రహారాధన విసర్జించే విషయమై,

383 పారావార పరంపరముగా విగ్రహారాధనవలన ఫలమనుభ వించేవారు విగ్రహారాధన విసర్జించి నిర్గుణారాధనమునకు రావలె ననుట మహామూర్ఖతయగును.

384 భూలోక మంతమయ్యేవరకు విగ్రహారాధన విసర్జించుట కానేరదు.

385 ఈ విషయమై నెంతట చలనశీలమైన మనస్సు స్థిరముగా నిలుపుటకు సామాన్యులకు సాధ్యముకాదు.

386 మనస్సు నొకచోట కుదురుగా నిలుపువరకు విగ్రహారాధన విసర్జించే ధ్యానము పట్టుపడదు.

387 భరతఖండములోనున్న జనులందరి నిర్గుణారాధనము చేసి తేవడమును, అవతరించిన సృష్టికర్తకు విశేష మానవులలో ఉన్న జ్ఞానులు ఎంతపోరాడి బోధించినను, విగ్రహారాధన ఫల మనుభ వించేవారికి వారిబోధ ఏదీ అంటజాలదు.

388 కారణమునను మహాకార్యము జరుగదన్నట్లు పాపములు తెలిసి తెప్పించుకొనుటకై దేహాభిమానములను కట్టించి, అందుల పరి పాపములనువిడిచి, పాపములవల్ల ప్రాణింపను ఉండిన కడప, కొంత కాలమునకు తెలిసి తెప్పించుకొని బ్రహ్మజ్ఞానము పొందగలిగిరి పూర్వపు ఆచార్యులువారు ఆలోచించి చేసినవిగాని మాటకట్టు కాదని తెలుపుచున్నారు.

389 గృహస్థాశ్రమ ధర్మమార్గములోనున్నవారు, బ్రహ్మజ్ఞాని ఐన యెడల వారిని అంటి అపరాధముని చేసిన కైనగా సంచరింపను తనభార్యా పుత్రమిత్ర బంధువులు మొదలయినవారిచేసి ఆవాహనములను విసర్జించేట్లుచేయు నాలుగురితో నారాయణ, కులములో గోవిందా యనుచు ఉగ్రింపమూలోనున్న బ్రహ్మజ్ఞానమును వారికి బోధపరిపించి సన్మార్గము లోనికి వచ్చేలాగు చేసిన యెడల, వారికి వారే ఆత్మజ్ఞానముపొందినవారు, జ్ఞానాధన, భేదాభేద మును తెలిసికొని, పామరత్వమునువిడిచి నిర్వాణానవలోనికి క్రమ క్రమముగా ప్రవేశింపగలరు.

390 చిత్తశుద్ధి లేనియెడల నిగ్రహారాధన నివర్తించేటంత శక్తి కలుగదు.

391 కలకాలము నిగ్రహారాధన మునవే ఉన్న యెడల, కడ తేరుట దుర్లభము.

392 జీవుడు తన పుణ్యాతిశయముచేత తన్ను తా నెరిగినపుడు దేహ మనిత్యమనియు, సకల పదార్థములన్నియు అనత్యమని నిషిద్ధ కర్త అనగా, పాపకర్మములు" చేయుట అజ్ఞాన మనియు, అట్లు ఊహించి తనకుకప్పిన అజ్ఞానమనెడి చీకటినిపోగొట్టుకొని ఇంద్రియ నిగ్రహమనగా. చెవులును, దేహముమీద కప్పిన చర్మమును, నేత్ర ములను, జిహ్వను, ముక్కును, ఈ ఐదింటిని నుజ్ఞేవ యనులయందు

స్త్రీనివ్వక, పురుషుని వశము చేసుకొని వ్యవహరించుట ఇంద్రియ నిగ్రహ మనబడును.

303 శాంతి, శమ దమాదిగుణములు ఏవియన్న,

(1) శాంతమనగా— క్రోధము రాకుండుట.

(2) శమమనగా— మనోనిగ్రహమగుట.

(3) దమ మనగా— ఇంద్రియ నిగ్రహమునకు, మంచిగుణము.

304 అన్ని ఆశ్రమములకు భగవద్భక్తి, శాంతము, ఈ రెండున్ను ముఖ్యములైయున్నవి.

శాంతి శమ దమాది, గుణములు గలవారికే దేవతాప్రీతి కలుగుదురు.

305 ఏకాంతిక ధర్మమునకు "అహింసా పరమోధర్మః" అన్న శ్రుతినిబట్టి అహింసయే మూలమని యున్నది.

306 అన్ని ఆశ్రమములకున్ను శాంతము ముఖ్యమై యున్నది. గనుక శాంతగుణమును వహించి, భక్తిశ్రద్ధలతో సత్కర్మములు చేసి, మనస్సు చక్కగా కుదిరియుండి, నారాయణుం దోక జేయని తలంచినవారికి స్వర్గాధ్యానము పట్టుపడును.

307 "శాంతిం భూమహాం" అన్న శ్రుతినిబట్టి, శాంతము అనేనిదానమును నభ్యసించినమానవులు స్వర్గలోకము చెందగలరు.

308 "దురితం మరణం, శౌర్యం సదావర్జనే" అన్న నారాయణ వాక్యమునిబట్టి దురితమనే తోందరను నభ్యసించిన దురాత్ములు నరకలోకము చెందగలరు.

309 వారా వార పరంపరముగా, నిగ్రహారాధన చేయువారు, దాని కీడు మేలు తెలియగ ఇహ పరము లనిత్య మనిన్ని, సా॥ "బ్రహ్మసత్యం జగన్మిథ్య" అను శ్రుతి చొప్పున, సత్యమైన పదార్థమును దెలిసికొని, ఆశాపాశములను జయించి, దేహాభిమానములను పరిత్యజించిన వారలే సద్గురారాధనమునకు అర్హులగుదురు.

ముఖ్య తాత్పర్యము.

400 సగుణారాధన, నిర్గుణారాధనలలో మేలు, కీడు, వితర్కించి వారి వారి యిష్టానుసారముగా నెంచుకొనవచ్చును.

401 కలకాలము విగ్రహారాధనలో నున్నవారు కడతేఱరని తెలిసికొనుము.

402 పంచామృతము.

(1) గోమూత్రము. నీరుడు—లేదా తేన	హిందూమతస్థులలో పెండ్లి ప్రధానము మొదలైనవి చేయునప్పుడు బ్రాహ్మణులు ఈపంచామృతమును తీర్థముగానిచ్చెదరు.
(2) గోమయం—పేడ—లేదా—చక్కెర	
(3) గోఘృతం— గో నెయ్యి	
(4) గోదధి—గో పెరుగు	
(5) గో క్షీరము — గోవు పాలు	

అభ్యంతరభక్తి పదవులు.

404 (1) సద్భక్తి (2) వైష్ణవభక్తి (3) అవధానభక్తి (4) అనుభవభక్తి (5) ఆనందభక్తి (6) సమరసభక్తి ఈ6న్ను అభ్యంతరభక్తుల కలవును.

(1) సద్భక్తి వివరము.

4?4 పూర్వోక్తమైన తనయిష్టదేవతను తనహృదయకమల కర్ణికమధ్యంబున నిలుపుకొని యామూర్తియందు భావంబునిల్పుటే సద్భక్తియనిపించుకొనును.

(2) వైష్ణవ భక్తివివరము.

405 బహిర్ద్వార వ్యాపారములను వర్జించి అంతరంగంబున స్నానసంధ్యావందనంబులగు నిత్యకర్మంబు లంగీకరించుటయే వైష్ణవ భక్తియనిపించుకొనును.

(3) అవధానభక్తి వివరము.

406 ఆమూర్తికి షోడశోపచారపూజాదిభావనలం జేసి యూహాపోహంబులు లేక స్వస్థచిత్తమైయుండుటయే అవధానభక్తి యనిపించుకొనును.

(4) అనుభవభక్తి వివరము.

407 దృఢచిత్తంబునందు ఆమూర్తి కళావిశేషముతో అవయవ సుందరాకారములను హృదయకమలంబున నిల్పి ఇతర వ్యాపారంబులు మరచియుండుట అనుభవభక్తి యనిపించుకొనును.

(5) ఆనందభక్తి వివరము.

408 ఈప్రకారంబుగా ప్రపంచకం బేమియు దోచకుండునప్పుడు ఆనంద సాగరమున మునిగి తన మేనుమఱచి యుండుటే ఆనందభక్తి యనిపించుకొనును.

(6) సమరసభక్తి వివరము.

409 తనశరీరంబు తానెఱుంగకయున్నప్పుడు తాను లేకయుండు మూర్తియందలి తానేకస్వరూపమై పూజ్యపూజకులను భావంబు లేకయుండుటయే సమరసభక్తి యనిపించుకొనును.

410 ఇత్తెరంగునం గలసి యుండిన ఈశ్వరుండే భావ్యానందాకారరూపంబై సమస్తబంధంబులం బరిహరించును.

వైరాగ్యముల యొక్క వివరణము.

1 ప్రసూతివైరాగ్యము.

411 స్త్రీయొకతె ప్రసవవేదనపుసమయమున ... యమున కాముకు పూనుకొంటినని యిమ్మడి ముక్కోటి దేవతలను, వేడుకొనుచు (సా॥ యుగంశముగడచి పిండమూడిపడబిడ్డలు సుఖం బిప్పున్నతొదలం పురుషసాంగత్యముచేయకూడదని తలంచుచుండె మాలాంగి ఉల్లింగముచు ప్రసవవేదనను తప్పించుకొని [illegible]

దేవతను జయింపకొని జనన మైనవిగ్రహ్మాటి గల్గి అనేకవృద్ధ దేవాది
సంతోషముపొంది ఎప్పటివలె జననసాగబాధములోపడి సుఖించుచు
(సా। "మూసుని పదపదత్రాబులు మనుపక యుండుదు" అనునట్లు భోగ
ములకే ఇచ్ఛయుంచుచుందురు. బ్రహ్మపర్యంత మాయాపాశమును
మార్కకాంతముపలె త్రిపాలాగుచుండును.

2 పురాణ వైరాగ్యము.

412 పురాణశ్రవణము చేయుచుండు మార్గము (పురుషులు,
స్త్రీలు చప్పిదములు మొదలగు కథలను వినవలెనియు, ధనధాన్యములను మ
రువవలెదనియు తిలచుచుందురు. అకాలక్షేపముగ చదివిన పిమ్మట (సా।
"యథాపూర్వం తథాపరం" అన్నట్లు స్వాభావిక ఇంటికి రావడము
తోన కొందరు అవలంబులు గా వస్తువులు చేసిపోవుదురు.

3 ఉపదేశ వైరాగ్యము.

413 ఉపదేశముపొందవలయునని కోరికగలవారు సురుస్తులకు వా
రి శుశ్రూషలు చేసి ద్రవ్యము వ్యయపరచి ఉపదేశము పొందిన వా
రిలో కొందరు (సా। "దంభిగ గురుఉపదేశిస్తె యుండి దేవతాలను
ములు ఖండన చేయవు" అన్నట్లు త్రిసిబట్టి తిమానముపొంచి యున్న
కామక్రోధ రాగద్వేషములను మతిమాలిన అజ్ఞానములను ఖండన చేయు
నుపాయము బుద్ధిగురుడు తెలిసిన పరమరహస్యమును (ఆకరణశుద్ధి
గా పరీక్ష చేయకపోవడమే వెఱ్ఱి భ్రమవల్ల ఉపదేశము పొందినవారవ
బడుదురు.

4 గ్రంథ వైరాగ్యము.

414 గ్రంథములు చదువవలయునని కోరికగలవారు ద్రవ్య
[illegible] పెట్టి కొనినవారిలో కొందరు అందుసారాంశములు గ్రహిం
[illegible] బుద్ధిచే [illegible] వ్యాదము మహాత్మ్యమునకు బడును.

శ్మశానవైరాగ్యము.

415 శవమును మోసికొని కాటికి పోవునప్పుడుమాత్రము ఎందుకు వచ్చిన బ్రతుకు ఎక్కడిసంసారము ఎక్కడిధనధాన్యములు ఎక్కడిజీవితము ఎక్కడిసుఖదుఃఖములు ఈ ప్రపంచమంతయు ఇంద్రజాలము స్వప్నజాలమువంటిది. ఇంత మాత్రమునకు ధనము, కల్గియుండి మొదలు మనముకూడా ఒకదినము పోవలసినవారము యశాశ్వతమును పీనుగతో వదలెదరు, శవముదహించి పోయినపిమ్మట ఎవరివారిని వారు ఒకరికి నొకరు చెప్పక యింటికిపోవుదురు. సాయంకాలా, అంటే, ఎప్పటివలె తాతా॥ అనుకొనుచుండగా వచ్చినవారిలో కొందరు భార్యాపుత్రాదులు రుషియైయుండు ఆ—తపోవనమందే యేభావప్రకారముగా వచ్చుచుకొని యెదరు. "బ్రతికియుండగా బల్లుసుకూర్చి బ్రతికినదే" యన్న సామెతనుబట్టి, ప్రాణమును అంతరిక్షముగా కాపాడుకొనియెదరు.

416 ఇట్టిమొదలగునట్టి వైరాగ్యములు చాలాగలవు.

417 ఈప్రాణిఎట్టికార్యములవలన నరక కూపములో ప్రవేశించుచున్నదో ఎట్టికార్యములవలన మోక్షలోకమును ప్రవేశించుచున్నదో, గ్రహించినవారేజ్ఞానులు.

418 కరతలామలకముగా అనగా అరచేతిలో ఉసిరికఫలమును పెట్టినట్టుఅయితే ఆఫలముయొక్క గీతలుఎటువలె స్పష్టముగాచూచుటకును బడుచున్నవో అటువలెనే భక్తిమార్గము కనుగొనుటకు న్నా, ధ్యానించుటకును అరటిపండు ఒలిచిఅరచేత పెట్టినటువలె పరమ

పదములకేటు తెల్లముగా తెలియపరచియున్న సుధురమైనటువంటి వేద శాస్త్రము అనుగ్రహించుటకున్న, ఈరెంటిని అనుభవములోనికి తెచ్చుకొన్న ఈఅమనస్కయుక్తులనందరేనవారే ధన్యులు.

అమనస్క ప్రకరణము

ముగిసెను.

420 భక్తులనుపాలించేసద్గురునకు

నమః నమస్కారము.

ఓం శ్శాంతిశ్శాంతిశ్శాంతిః.

6వ పీఠిక.

పరిపూర్ణయోగము ఆరంభము.

శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకా, యోగీశ్వరా సుస్థిర స్థిరా విశ్వనాథా విమలచరిత్రా జీవశివైక్యమూర్తి కల్పా నిష్కళంకా దివ్యప్రకాశ సదా జీవాత్మగానుండు వాడా అత్మయముగానుండువాడా అవ్యక్తముగానుండువాడా తైజసుడుగానుండువాడా ఈశుడుగానుండువాడా అతీతుడుగా నుండువాడా విరాట్టుగానుండువాడా పరిపూర్ణజ్ఞానప్రకాశా! శీతలకృపచే బ్రహ్మజ్ఞానానందములో చేరిన బ్రహ్మజ్ఞానమును సంపూర్తిగావించి నటువలెనె యందుచేరిన పరిపూర్ణమును తనచే రచియించుటకై "వాణీదేవిని" స్వాహృదయమందు నిలిపి వేదాంతవాక్యములచే రచియింపంజేసి బ్రహ్మజ్ఞానులను పరిపూర్ణులుగా గావించుమనిన సదా నిన్ను ఆత్మధ్యానముచే యుంచున్నాడను.—నాకుపదేశమిచ్చిన గురువు కుంకుమకోటివారైన వందిగాం తులశమ్మగారికి సదా కృతజ్ఞుడనై యున్నాడను.—ఇందలి తప్పులు మన్నింప పండితులు ప్రార్థితులు.—

భగవంతునకు
నమః నమస్కారము.

యజ్ఞా రామస్వామి
హెడ్మాజమాదారు.
ఆల్కట్టుతోట.
రాజమండ్రి.

బ్రహ్మజ్ఞానానందము.

5 వ ప్రకరణము

4 వ ఘట్టము

శ్లో॥ అచింత్యావ్యక్తరూపాయ। నిర్గుణాయ గుణాత్మనే ।
సమస్తజగదాధార। మూర్తయే బ్రహ్మణే నమః ॥

శ్లో॥ అజ్ఞానతిమిరాంధస్య। జ్ఞానాంజన శలాకయా॥
చక్షురున్మీలితం యేన। తస్మై శ్రీగురవే నమః॥

పరిపూర్ణము.

2 పరిపూర్ణమనగా— అంతటా చక్కగా నిండియుండునది. మఱియు, తాను, నేను, అని చెప్పకుండుటయే (అహంభావము) పరిపూర్ణమనబడును. జననమరణములేని పరిపూర్ణము చలనమేమియు లేక స్థిరముగానుండును. పెరుగుట, విరుగుట, తొరుగుట, తగ్గుట, కరుగుట, మొదలగు వస్తులేమియు లేవు, చలికి వణకదు, ఎండకు మాడదు, వానకు తడవదు, చెదరదు, ఎల్లప్పుడును నొకటిరీతిగా నుండును. తన శక్తిని నితరులకు తెలుపదు. తన్ను; నితరులు భూషించినగాని దూషించినగాని బదులు పలుకదు. విగ్రహముల నారాధించుట, జపతపములు, తీర్థస్నానములు, ఇట్టి ప్రపంచ సంబంధమైన విశేషము లేదు. గావున దానికి నేను, నీవు, అను భేదబుద్ధి లేదు. అది సర్వత్రా వ్యాపించియున్నది. దానికి, 148 వ పత్రం, 352 వ సంఖ్యను వివరించిన ప్రకారం (1) అస్తితె, (2) జాయతె, (3) వర్ధతె, (4) పరిణమతె, (5) అపక్షీయతె, (6) వినశ్యతె, అను షడ్భావ వికారములు, స్థూల శరీరము మొదలగు శరీరములు లేవు. నిద్రావస్థలు లేవు. 107 నుండి 174 పత్రములలో 437 నుండి 458 సంఖ్యలలో వివరించిన ప్రకారం

తానువర్తృత్వ (1) అరిషడ్వర్గములకు (2) రాగద్వేషములకు (3) ఈషణ త్రయములకు (4) గుణములకు (5) ఆశా పాశములకు, పంచ క్లేశములకు లోబడడు. పుణ్య పాపములు దానిని అంటవు. ముల్లుచోట్ల యందును, కల్లు గ్రామములయందును, ఒకటే విధముగా సర్వత్ర వ్యాపించియుండుటవలన పరిపూర్ణమును అనాదియని చెప్పుటకు అలవి కాదు.

బ్రహ్మలక్షణము.

3 అఖండ జ్ఞాన దివ్యజ్ఞాన చిన్మయ సద్రూప చిద్రూప చిత్కళా తేజోమయుడైనట్టిన్ని, సర్వము శిరస్సునందు ధరించిన శ్రీరంగారత్నమైన మాణిక్యప్రకాశముకన్నను, వైశ్వానరుడనే అగ్ని, చీకటియందు ఎట్టికాంతి యిచ్చుచున్నదో, అట్టికాంతికన్నను, సూర్యజ్యోతి కన్నను ప్రకాశుండైన భగవంతుడే బ్రహ్మ. ఆబ్రహ్మ ఎట్టివాడనగా:—

వేదశ్రుతి॥ స్వయంభూ శ్చతురాననః॥ అనునట్లు, తా॥ చతురతగలవారికంటె, చతురతగలవాడు, ప్రకాశముకంటె, స్వప్రకాశకుడు (అనుమయశాస్త్ర 249వపత్రం 176వ సంఖ్యనుచూడుము) మరియున్ని నామరూపములేనివాడు, కల్పితనామరూపములు గలవాడు బ్రహ్మ అవి ఏవనగా, ముఖ్యమైనవి:—

అవ్యయుడు — లింగవిధ స్త్రీ రూపనామక్రియలు లేనివాడు
అక్షరుడు — నశింపనివాడు, నిష్కాముడు, కోరిక లేనివాడు
అతీంద్రియుడు — ఇంద్రియములకగపడనివాడు
తైజసుడు — సుగుణబ్రహ్మము, బంగారు వెండిలో నుండు ధాతుద్రవ్యము
ఈశుడు — పరమేశ్వరుడు, శివుడు, భూమీశుడు

విరాటు— ఆదిదేవుడు, నిర్గుణాకారుడు
అచలుడు— కదలనివాడు, పరబ్రహ్మము
అతీతుడు— అంకలేనివాడు, లోకాతీతుడు, శుద్ధ, నిర్గుణ, నిరా కార, అద్వితీయ, పరబ్రహ్మ స్వరూపుడు.
అమలుడు— నిర్మలుడు
నిష్కాముడు— కోరికలేనివాడు
అజుడు— జనన మరణములు లేనివాడు
అకర్త— ఒక కార్యమును చేయనివాడు.
అభోక్త— కర్మానుభవము లేనివాడు
నిర్వికారుడు— రాగాది వికారములు లేనివాడు
నిరామయుడు— అశరీరుడు
అసంగుడు— దేనియందు ఇష్టతలేనివాడు
నిరాకారుడు— ఆకారము లేనివాడు
నిరంజనుడు— ఎంతను అంటనివాడు, దోషము లేనివాడు
నిర్వికల్పుడు— ఎందున కల్పము లేనివాడు
ధ్రువుడు— శివ, విష్ణు, మతస్థుల మధ్యమున్నవాడు.

4 సప్త మహా ఋషులు.

(1) కశ్యపుడు (2) అత్రి (3) భరద్వాజుడు (4) విశ్వామిత్రుడు (5) గౌతముడు (6) జమదగ్ని (7) వసిష్ఠుడు ఈ యేడుగురున్నూ సప్త మహాఋషులు.

5 షట్చక్రవర్తులు.

శ్లో॥ హరిశ్చంద్రో నలోరాజా పురుకుత్సః పురూరవః।
సగరః కార్తవీర్యశ్చ షడైతే చక్రవర్తినః॥

(1) హరిశ్చంద్రుడు (2) నలుడు (3) పురుకుత్సుడు (4) పురూరవుడున్ను (5) సగరుడు (6) కార్తవీర్యుడు, ఈ ఆరుగురున్ను షట్చక్రవర్తులు.

6 షోడశ మహారాజులు.

(1) గయుడు (2) అంబరీషుడు (3) శశిబిందువు (4) అంగుడు (5) పృథువు (6) మరుత్వంతుడు (7) మరుత్తు (8) సహోత్రుడు (9) పరశురాముడు (10) శ్రీరాముడు (11) దిలీపుడు (12) నృగుడు (13) రంతిదేవుడు (14) యయాతి (15) మాంధాత (16) భగీరథుడు ఈ 16 గురున్ను షోడశ మహారాజులు.

7 వేదముల వివరము

శ్లో॥ ఋగ్వేదోథ యజుర్వేదః సామవేదో హ్యథర్వణః॥

(1) ఋగ్వేదం (2) యజుర్వేదం (3) సామవేదం (4) అథర్వణ వేదం

8 ఈవేదములలో మొదట ఏర్పడిన ఋగ్వేదము ముఖ్యమైనదన్ని, ఈవేదముచే ఇతరవేదములు పుట్టబడ్డవన్ని తెలియబడు చున్నది.

9 ఋగ్వేదము ధూత్రిమే నిశ్చయమైన వేదమను నన్ని, పూర్వికులు ఈఋగ్వేదమునే నమ్మియుండిరని గ్రంథములవల్ల తెలియబడుచున్నది

10 మొదట ఋగ్వేదమును ఏర్పర్చిన ఋషులపేర్లు.

(1) వేదవ్యాస (2) గృత్సమద (3) విశ్వామిత్ర (4) వామదేవ (5) అత్రి (6) బుధ (7) భరద్వాజ (8) వసిష్ట (9) కణ్వ (10) అంగీరస. వీరితోనున్నవారు—(1) అగస్త్య (2) కశ్యప (3) జమదగ్ని (4) పరాశర (5) గౌతమ (6) బృహస్పతి (7) నారద (8) మధుఛంద్ర (9) నన్యాసివ (10) కటసా (11) హిరణ్యస్తూప (12) వాల్మీకీ

11 వేదములు—మహావాక్యములు.

1 ఋగ్వేదమందు 1 ప్రజ్ఞానంబ్రహ్మమనియు.

2 యజుర్వేదమందు 2 అహంబ్రహ్మాస్మియనియు.

3 సామవేదమందు 3 తత్త్వమసి, యనియు.

4 అథర్వణవేదమందు 4 అయమాత్మబ్రహ్మయనియు.

12 ఇట్లుపరబ్రహ్మమును తెలియజేయునవియై పరబ్రహ్మ ముఖవలన కలిగినవియే ప్రకాశించు నాలుగువేదములలో ఈనాలుగు మహావాక్యములు వచించియున్నారు.

13 ఇవిగాక చిత్తశుద్ధికలుగుటకు(1)కర్మకాండమును, గురువులయందును, జ్ఞానశాస్త్రములయందును, నమ్మకముగలుగుటకొరకు.(2)భక్తి కాండమును.బ్రహ్మసాక్షాత్కారజ్ఞానము కొరకు (3) జ్ఞానకాండమును అనెడుమూడుకాండములుగానున్నవి.

14 నాలుగువేదములలో ఒక [illegible] ండే వేద రహస్య [illegible] యమంతయును ముగియునందున తొలుత ఋగ్వేదమందు ప్రజ్ఞానం బ్రహ్మయను, సాక్షాత్కారవాక్యమును నిరూపించి, దానిచేత అనుభవము గలుగవలెను యజుర్వేదవాక్యమును అహంబ్రహ్మాస్మి యను మహావాక్యములచేత అనుభవమును చూపెను.

15 అయ్యర్థముచక్కగా తెలియుటకు మూడవదియగు సామ వేదమందలి తత్త్వమసియను మహావాక్యముచేత ఉపదేశక్రమమును తెలిపెను. అదే సంపూర్ణమని సమాప్తినిపొందుటకు, అథర్వణ వేద మందు అయమాత్మబ్రహ్మయను మహావాక్యము జనించెను గనుక వేదములు నాలుగే అయ్యెను.

16. శ్లో॥ ఋగ్వేదో౽థ యజుర్వేద
స్సామవేదో౽ప్యథర్వణః॥

1 ఋగ్వేదమందు ప్రజ్ఞానం బ్రహ్మయనెడుసాక్షాత్కారమహా వాక్యమును—

2 యజుర్వేదమందు అహంబ్రహ్మాస్మి యను అనుభవ మహా వాక్యమును—

3 సామవేదమునందు తత్త్వమసి యను ఉపదేశ మహావాక్యము —

4 అథర్వణ వేదమందు అయమాత్మ బ్రహ్మయను సమాప్తి మహావాక్యములు దెలిపెడుగనుక వేదములు నాలుగింటికి కారణమైనది.

17 ఋగ్వేదమందు.

(1) ప్రజ్ఞానం (2) బ్రహ్మ — అని రెండు పదములు. ప్రజ్ఞాన మను పదమునకు సర్వవిషయములను సాక్ష్యాకారముగ ఎరుగుచున్నదో — అజ్ఞానమే ప్రజ్ఞానమను పదమునకు అర్థము. ముఖ్యతాత్పర్యం — నేనే బ్రహ్మమని నిశ్చయము. 25—26 తత్వం.

18 యజుర్వేదమందు.

(2) 1 అహం 2 బ్రహ్మ 3 అస్మి యనుమూడు పదములు. అహం అనేపదమునకు — నేనే — బ్రహ్మమనియు — అస్మి — అనేపదమునకు ఐక్యమును ప్రతిపాదించుచున్నది. గనుక ముఖ్యతాత్పర్యం. నేనే బ్రహ్మమని నిశ్చయించుకొనుము.

19 సామవేదమందు

(3) 1 తత్ త్వమసి, తత్పదము, త్వం, పదము, అసిపదము అని మూడు పదములు.

తత్ అనుశబ్దమునకు బ్రహ్మము — త్వం — అనుశబ్దమునకు జీవుడు. అనియును అసియనుశబ్దమునకు ఈరెంటియందు నైక్యమును పొందించును. ముఖ్య తాత్పర్యం — జీవుడు — బ్రహ్మములో నైక్యమైయున్నట్టు అర్థము.

20 అథర్వణ వేదమందు.

(4) అయమాత్మబ్రహ్మ అయం ఆత్మ బ్రహ్మ యనిమూడు పదములు గలవు. అయం — అనుపదమునకు ప్రత్యక్షమై నిత్యాపరోక్ష

మాయయందుండి జనిత్వమే యని చెప్పబడుచున్నది. త్వమనుపదము, ఘటనాదేహమని తెలిసికొను చైతన్యము ప్రత్యగాత్మ యనబడును. బ్రహ్మమనెడి శబ్దమునకు తనకుతానే పరిపూర్ణమయిన పరమాత్మ—మాయాకార్య రహితం. అన్ని కర్తృత్వాదివికారములు లేక నిర్వికారముగా సాక్షిమాత్రముగానున్నది. అని అర్థమగుచున్నది.

21 ఇట్లు తత్ బ్రహ్మము త్వం. తెలిసికొనుచున్నట్టి పరబ్రహ్మము వలన కలిగినవిద్య ప్రకాశించు నాలుగు వేదములలో నాలుగు మహావాక్యములు వసియించియున్నవి.

22 చైతన్యం బ్రహ్మయను, పదమునకు, నిర్వికల్ప, శుద్ధజ్ఞానమే పరబ్రహ్మము అని అర్థమగును.

(1) శబ్దార్థం—శ్రుతి, (3) బాహ్యార్థము— బహిరంగము
(2) వాచ్యార్థం—గురు, (4) లక్ష్యార్థము, అంతరంగము }
స్వానుభవము }

23 ప్రత్యగాత్మయే— పరమాత్మ. పరమాత్మయే ప్రత్యగాత్మగాను సమన్వయమును బొందుచుండును:

మాయా ప్రతిబింబమగు ఈశ్వరునికి అధిష్ఠానమయి సాక్షిగానుండు చైతన్యమే పరమాత్మ అనబడును. అంతఃకరణ ప్రతిబింబమగు జీవునకు అధిష్ఠానమయి సాక్షిగానుండు చైతన్యమే ప్రత్యగాత్మ అనబడును. ఒక్క ఆకాశమే ఘటోపాధివలన ఘటాకాశమనియు, మఠోపాధివలన మఠాకాశమనియు, గృహోపాధివలన గృహాకాశమనియు, గోపురోపాధివలన గోపురాకాశమనియు, నానావిధములుగా చెప్పబడినట్లు, పరబ్రహ్మమగు ఆత్మ ఒక్కటే, జీవజంతువుల శరీరమందు వసించుటవలన ప్రత్యగాత్మయనియు, బ్రహ్మ విష్ణు రుద్రేంద్రాది దేవతాశరీరములందు వసించుటవలన, పరమాత్మయనియు చెప్పబడును. మహాకాశమే ఘటాకాశమయినట్లున్ను, ఘటాకాశమే, మహాకాశమైనట్లున్ను, ప్రత్యగాత్మయే పరమాత్మగాను, పరమాత్మయే ప్రత్యగాత్మగాను. సమ

బ్రహ్మైక్యమును పొందుచుందురు. ఈరెంటికిన్ని వస్తుజ్ఞానానంద లక్షణ సమానములుగాని నిమిత్తములుగాని ఎంతమాత్రమున్ను భేదము లేదు.

24 శాస్త్రములయొక్క అర్థము తెలిసికొనుట పరోక్షజ్ఞానమ నబడును. ఆ జ్ఞానమువలన విచారణచేసి బ్రహ్మమే నేనని తెలుసుకొనుట అపరోక్షజ్ఞానమనబడును. ఈ అపరోక్షజ్ఞానమే—విజ్ఞానమనబడును. ఈ జ్ఞాన విజ్ఞానములు రెండును మోక్షసాధనములగును. మోక్షమార్గ మును కోరినవాడు ఈ రెంటివలనకిది బ్రహ్మైక్యము నొంద గలడు. ఇందుకు శ్రుతి:—

25 శ్రుతి॥ అస్తి, బ్రహ్మేతి, విజ్ఞానం। పరోక్షజ్ఞానముచ్యతే।
బ్రహ్మేతి, విజ్ఞానామపరోక్షజ్ఞానముచ్యతే

26 ద్వైతం॥ పరోక్షజ్ఞానమనగా తనకంటె వేరుగా బ్రహ్మము కలిగియున్నదని దానినుపాసించుమతము దానివలన జన్మాంతరంబున ముక్తి కలుగును. అనేమతము.

27 అద్వైతం॥ అపరోక్షజ్ఞానమనగా బ్రహ్మమే నేను—నేనే బ్రహ్మమునని తెలిసి ఐక్యభావముపొందుట. దీనివలన ఈ జన్మమందే యిప్పుడే ముక్తి కలుగును అనేమతము. ఇటువంటి ఒక గ్రంథమునందు చెప్పియున్నది.

జీవైక్యసంధానము.

28 బ్రహ్మైక్యమును బొందించునట్టి నాలుగువేదములతో చేరిన నాలుగు మహావాక్యములవల్ల జీవునియొక్క విచారణచేయుట వలన జననమరణములు లేనివాడై బ్రహ్మైక్యమును పొందిముక్తిపొందునుగాని ఇతరవాటివల్ల కైవల్యము నొందజాలడు.

29 పైని ఉదాహరించిన, ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అథర్వణవేదం, ఇవి (1) విధివాదం (2) అర్థవాదం (3) మంత్రవాదం (4) నామధేయమనెడు నాలుగు విధములుగా, సమస్తధర్మములను బోధించును.

30 (1)వీటిలో రాజాగ్ని... పుణ్యకర్మములను, నిత్యనైమిత్తికకర్మము లనుష్ఠేయమగు నట్టి కర్మములు చేయ విధించునదే, విధివాదమనబడును.

31 (2) వేదములయొక్క మహిమలను స్తుతించునదే అర్థవాదమనబడును.

32 (3) ఆచార్యులచే జరిగినది ఇదియని అనువదించునదే మంత్రవాదమనబడును.

33 (4) జననీ జనకులవలె యాగాదికులకు పేరుపెట్టునది నామధేయమని చెప్పను.

34 ఈనాలుగున్ను కర్మకాండప్రతిపాదకమగును.

ఉపవేదములు.

35 ఆయుర్వేదం—(2) అర్థవేదం (3) ధనుర్వేదం (4) గాంధర్వ వేదములని నాలుగు.

36 (1) వ్యాధి నిదానమున్ను (2) వ్యాధిచిహ్నలున్ను ఔషధి సిద్ధి నిమిత్త అనుపానాలతో చికిత్సవల్ల ఆయురారోగ్యములను చెప్పునదే,ఆయుర్వేదం.

37 (2)దక్షిణములయిన ఉపాయాలములు నిర్మాయించి ధర్మాదిచతుర్విధ పురుషార్థములకు స్వాధీనముగా ఉంచుటయే—అర్థవేదము.

38 (3)మంత్రప్రయోగములను చెప్పునదియే—ధనుర్వేదము

39 (4) స—రి—గ—మ—ప—ధ—ని—స—యనుసప్త స్వరగీతప్రబంధనలు ,వివరించునదే గాంధర్వవేదము.

40 స్మృతిధర్మములు.

(1) కృతయుగమునందు మనుస్మృతిధర్మమున్ను,

(2) త్రేతాయుగమునందు గౌతమస్మృతి ధర్మమున్ను,

(3) ద్వాపరయుగమునందు శంఖలిఖితస్మృతిధర్మమున్ను,

(40) కలియుగమునందు పరాశర స్మృతి ధర్మమే ముఖ్యముగా నున్నది.

(41) ఈస్మృతులు మూడుకాండములుగా చెప్పబడ్డవి—అవి అవగా:—(1) కర్మకాండము (2) వ్యవహారకాండము (3) ప్రాయశ్చిత్త కాండము.

42 (1) జాతి—వర్ణాశ్రమాలు మొదలైనటువంటివి చెప్పేది కర్మ కాండము.

43 (2) నిగ్రహ, దండన, దాయాదిభాగములు మొదలైన 18 భేదములు చెప్పేది వ్యవహార కాండము.

44 (3) బ్రహ్మహత్యాదంచమహాపాతకములు మొదలైనమహాపాతకులకు శిక్ష చెప్పేది ప్రాయశ్చిత్తకాండము.

45 (1) జాతి అనగా కర్నాట, కన్నడ, ఆంధ్ర, ద్రావిడ, మని నాల్గు ఇవిగాక (1) వేదాంతవాక్యములు (2) సంస్కృతవాక్యములు (3) ద్రావిడ వాక్యములు (4) ఆంధ్ర వాక్యములని ఇవిగాక వ్యాకరణ (శబ్దములు) ఒకటి.

వర్ణాశ్రమములు రెండువిధములు.

46 వర్ణములనగా (1) బ్రహ్మ (2) క్షత్రియ (3) వైశ్య (4) శూద్రులని నాలుగు.

47 ఈ నాలుగు వర్ణములలో గ్రంథములయందు దైవభక్తి కొరకు ఆచారములకొరకు ఉదరపోషణకొరకు చెప్పబడిన చర్యల ప్రకారం, కృతయుగం త్రేతాయుగం ద్వాపర యుగముల యందు జరిగి యుండును.

48 శ్లో॥ కలౌ పంచ సహస్రాణి జాయతే వర్ణసంకరః॥ అన్న శ్లోకమునొప్పునవారి వారికి, తగినట్టుగా దైవభక్తి ఆచారములున్ను ఉదరపోషణకొరకు ఉద్యోగములున్ను చేయుచున్నారు. ఇవియు ధర్మమార్గముగానే యున్నవి.

49 భక్తులలో కొందరు కలియుగముకంటె సమానమైన యుగము లేదని చెప్పుచున్నారు.

50 వర్ణాశ్రమములు.

1 గృహస్థాశ్రమము (2) బ్రహ్మచర్యాశ్రమము (3) వానప్రస్థాశ్రమము (4) సన్యాసాశ్రమము. ఈవర్ణాశ్రమముల విషయమయి 165, 166, 167, వ పత్రములలో 427, 428, 429, 430, 431 సంఖ్యలయందు చూడుము.

51 జ్ఞానబోధ నేర్చుకొనేవారు.

1 అభ్యాసుడు / అభ్యాసులు } జ్ఞానబోధ నేర్చుకొనేవాడు, నేర్చుకొనేవారు.

జిజ్ఞాసువు— తెలియ నిచ్ఛగలవాడు.

2 సాంఖ్యుడు— ఇంద్రియజ్ఞానము తెలిసికొని పరబ్రహ్మస్వరూపము ఇట్టిదని తెలిసికొనేవాడు.

3 తారకుడు— జననమరణములు గ్రహించి మనస్సును పరిశుద్ధము చేసికొనేవాడు.

4 అమనస్కుడు— బ్రహ్మసాక్షాత్కార జ్ఞానమును పొందేవాడు.

పరిపూర్ణుడు— బ్రహ్మమును తెలిసికొనినవాడు. సకలం తెలిసినపిమ్మట.

6 ఆర్యుడు / ఆరూఢులు } సకలం తెలిసినవాడు. సకలం తెలిసినవారు. అభిమానశూన్యులై, వైరాగ్య సంపన్నులై తన్నుతా తెలిసికొనినవాడు (ప్రాజ్ఞుడు పండితుడు)

7 వ్యష్టి — నీవు నేను అని భిన్నభావముకలిగినవాడు.

8 సమష్టి — భిన్నభావము లేనివాడు.

9 విలక్షణుడు— అన్నిటియందు విరక్తి పొందినవాడు.

10 నిర్మలుడు— లౌకిక కర్మలయందు అపేక్ష లేనివాడు.

11 దాసుడు — జ్ఞాని. అభేదముగా [illegible] కొలుచువాడు.

12 సుమవు — భక్తియుత వరలించు వాడు.

13 ముముక్షువు — శాంతగుణములుగలవాడు. భక్తుడు సుజ్ఞానుడు.

14 ముముక్షువు — మోక్షము కలుగవలెనని మోక్షాపేక్షగలవాడు. సకలము విడువనిచ్ఛగలవాడు. విజ్ఞానుడు.

15 జీవన్ముక్తుడు — పరమాత్మతో సమానము.

16 జీవన్ముక్తుడు — బ్రహ్మలో ఐక్యమయ్యేవాడు. అనగా, వైకుంఠము చెందువాడు.

52 ఇట్టి మొదలైన శక్తివన్నియు గ్రహించి సకలం మనో త్యాగము జేసినవారికి సిద్ధులును. ముముక్షువు. జీవన్ముక్తుడు.

53 ప్రపంచమును విడచినవాడు. వాడే పరిపూర్ణుడు.

54 జ్ఞానమార్గములో రెండువిధములు.

1 సకలం త్యాగం చేసినజ్ఞాని

2 గృహస్థమార్గమునవున్న జ్ఞాని.

55 గృహస్థ మార్గమున నుండి, సకలం త్యాగంచేసిన జ్ఞానిలేడుగాను.

56 "గృహస్థధర్మమేవాచ" అన్న వచనముచొప్పున,గృహస్థుండగువారు తినకుల వృత్తివల్లగాని, లేక ఉద్యోగమువల్లగాని, వ్యవసాయమువల్లగాని, కూలిపనుల వల్లగాని, తానుకష్టపడి ద్రవ్యమును సంపాదింపుచు, పుత్రపౌత్రాదులతో అంటీఅంటక అనగా, తామరాకులయందు జలం అంటనట్లున్న, బురద నుండి వచ్చినకుమ్మరి పురుగువలెనున్న, భూదింత పండుపై బొబ్బరంటనట్టువలె, భార్యాభర్తలు వీరిరువురు సంసారమునందు మిత ప్రవర్తనగా సంచరించుచు, వీరిరువురుగాని. వీరిరువురులో ఎకరుగాని, బ్రహ్మజ్ఞానముపొంది,సంసారమునందుండి ముక్తిపొందినమొదల ధన్యులగుదురు.

57 ఇట్లుండగ "బహ్మజ్ఞానాత్తు బ్రాహ్మణః" అన్నట్లున్న, "తొండముపరి ఊనకపిల్లి అయినట్లు" వీరిరువురుభార్యాభర్తలుగాని,

(లేక వీరిలో నొకరుగాని) బ్రహ్మజ్ఞానులై బహిరంగముగా, అభేదముగా సంసారమునుండి తొలగిపోవడము తటస్థించు. ఒకవేళ వారి పుణ్యాతిశయమును బట్టి ఈశ్వరాజ్ఞవలన వారిసంసారమునుండి బ్రహ్మజ్ఞానులై బహిరంగములో అభేదముగా చేరిపోయిన మొదల వారి ననుసరించియున్న పుత్రమిత్రాదులు పోషించు కర్తలేదని, చింతించుచున్న విషయములో అందుకు ఒక ఇతిహాసము కలదు.

శ్లో॥ ఎవ్వడు సృజించు ప్రాణుల, నెవ్వడు రక్షించు ద్రుంచు నెవ్వ డనంతుం, డెవ్వడు విభు డెవ్వడు, వాడీశ్వరు డతని మనుచు లెవ్వ హేయాగరమ్ము లై॥

(1) సీ॥ ఘనము వీక్షింపబడిన దైవవశంబున, నందు లోతు మూలల నున్నా గాదనిపి రక్షలేని యటులుండు వజ్రల్లు, రక్షతుండు మందిరము వ దర్శ్యు॥ అన్న పద్యమునందు పైని ఉదాహరించిన పుత్రమిత్రాదులను పోషించు కర్త లేదని చింతించుచున్న విషయములో వారిని సృష్టించిన సృష్టికర్త అనంతుండై, వారి వారి ప్రారబ్ధ కర్మానుసారమును బట్టి వారిని సంరక్షణచేయను ద్రుంచను దలంచినవాడై యుండగా వారు చింతించ నవసరము లేదు.

59 భార్యాభర్తలు ఏకీభవించి భగవంతుని ప్రార్థించిన మొదల వారి పుణ్యమేమనవచ్చును.

60 భార్యాభర్తలు బ్రహ్మజ్ఞానముపొంది వీరువురుబహిరంగముగా బ్రహ్మజ్ఞానులై సంచరించిపోవడమునకు లేదా, వారి పుణ్యాతిశయమువలన, ఒకరికి లభించిన వస్తువు ఒకరికి లభించక పోవడమువల్ల ఒకరుబహిరంగముగాసంచరించిపోవడము ఒకరుగృహకృత్యములో నుండడమువల్ల వారి వారికి తగిన ఫలము కలుగును. అయినను కాలము తటస్థించకమునుపే వీరువురిలో ఒకరినొకరు నిర్వాదిన మొదల, దోషముసంభవించును. ఆదోషఫలము అనుభవింప

పలుకును. ఈవిషయమై దిగువ నుదాహరించిన 119 వ సంఖ్యను చూచుము. అట్టి క్షుధలైనటువంటిబాహ్యజ్ఞానిని మొదల నొకళ్ళను సంయమంచకు. శ్రీమునిదత్తాదని ముక్తుడగు చున్నాడు. వసిష్ఠ. పరమాత్మ స్వరూపమును పొందిన యోగ్య. వాస్తవమైన శబ్దార్థమును ఎవడు తెలిసికొను చున్నాడో అట్టివాడే జీవన్ముక్తుడు. దిగువనున్న 67 వ సంఖ్య చూడుము.

61 ఇట్టి పరిపూర్ణను చెందినవారై ఈకలియుగమునందు గురు వులనియు ప్రఖ్యాతివహించి పరలోకమున బ్రహ్మైక్యము పొందుదు రని శాస్త్రమందు బోధించుచున్నది.

62 ఇట్టి జ్ఞానులు నేను కర్తనుగాను, ఏమిన్ని చేయుటలేదు. నేను భోక్తనుగాను. ఏదిన్ని కోరికతో అనుభవించుటలేదు. నేనుఇత రులకు అనుభవింపజేయు వాడనుకాను. కేవల సాక్షిమాత్రుడను. అకర్తను, అభోక్తను, అని విశ్వసించుకొని కర్తృత్వ అహంకార మమకారములు లేక జ్ఞానిగానుందును. ఇట్టిజ్ఞానులు బాలోన్మత్తపిశా చాదుల వలెగా నుందురు. ఒకప్పుడు పిచ్చివాని వలెను, ఒకప్పుడు బాలునివలెను, ఒకప్పుడు ఎవరుపలిచినను వినకయునునుందును. ఇట్లు పెక్కువిధములుగా గనబడుచుండును. ఇట్టివారినిచూచి ఆక్షేపించ కూడదు.

63 శ్రుతి: గురువును పూజించుటలో, గురుపుణ్యము పంచు కొనుట శక్యమునుండి: అనునట్లు పైనిఉదాహరించినజ్ఞానినిఎవరైనను పూజించుటమొదల అతనికొన్నపుణ్యమును పంచుకొని యెదరు.

64 శ్రుతి: గురువును దూషించుటలో, గురుపాపము పంచుకొ నుట శక్యమునుండి: అనునట్లు దూషించిన మొదల అతనికొన్న పాపమును పంచుకొనియెదరు.

65 ఇట్లు అతని పుణ్యపాపములను పంచుకొనిన యెడల, అజ్ఞాని ముక్తుడగుచున్నాడని శృతులు చెప్పుచున్నవని యాచార్యులు చెప్పియున్నారు.

66 భగవానువాచ — శ్లో॥ సన్న్యాసేరంగ దలచెని సర్వ లోట్లు। కర్మశేషంబుగూడదు గానవలెను। కర్మమంతయు దీరిన గాని తనువనుచు కాచియుంటిని కర్మము గడచిన గాని॥ అనుభవించి చూచిన రామదాసు గారి కర్మములన్నియు, తొలగే పర్యంతము కారాగారము కాచియుండి కర్మము లన్నియు తొలగిన పిమ్మట రామదాసుగారికి వైకుంఠము చెందించెను. గాన, ప్రతిజ్ఞానికిని అంత్యకాలములో, పాపపదమున కేగునప్పుడు పరిశుద్ధునుగా వెళ్ళవలెను లేదా, అజ్ఞానితో కర్మము లున్న యెడల ముక్తుడు కానేరడు. కర్మము లున్న యెడల, వాటి ఫలము లనుభవించుటకై పుణ్యలోకము, లేక నరకలోకము జేరును. పుణ్యలోకము జెందిన యెడల భోగము లనుభవించి, మరల పుణ్యజన్మములో పురుషుడుగానో, స్త్రీగానో, జన్మించి గొప్ప ఐశ్వర్యమును జెందును. లేదా — నరకలోకము జెందిన యెడల కష్టమనుభవించి మరల పాపజన్మములో ఏదో ఒక జన్మము ఎత్తి మిక్కిలి కష్టమనుభవించును.

శ్లో॥ ఈశ్వరానుగ్రహాదేవ పుంసామద్వైతవాసనా। మహాభయకృతత్రాణాత్ । విప్రాణామపజాయతే॥ తా॥ ఈశ్వరానుగ్రహము లేనట్టి వారలకు బ్రహ్మాద్వైత జ్ఞానము గలుగజాలదు. బ్రహ్మజ్ఞానము లేనియెడల జననమరణముల ప్రవాహంబును దాటి మోక్షంబును జేరుటకు సాధ్యపడదు.

67 శ్రుతి॥ కారణేన వినా కార్యం — నోత్పద్యతే భక్త్యా వినా — బ్రహ్మజ్ఞానం భక్తిమార్గేయా భక్తిర్విశేషతః। భక్త్యా సర్వసిద్ధయస్సిద్ధ్యంతి భక్త్యసాధ్యం — నక్వ — విజ్ఞానం — ప్రాప్య అనుభూతి విలక్షణ కారణము లేనిదే కార్యోత్పత్తి లేనట్లు, భక్తి లేక బ్రహ్మజ్ఞానము గలుగ

దాలము. భక్తి ప్రధానముగా వలెను. గృహస్థమార్గమునందుండియే భక్తి వల ననే సకలసిద్ధులు పొందవలయును. గాన సమస్తఉపాయములన్నిటిలో భక్తి సర్వశ్రేష్ఠము. సమస్తఉపాయములను వదలి అనగా ఉపాయ ములనగా— సామము, సామగ అనగా వేదము, దానము— దానమ నగా దానమిచ్చుట. భేదమనగా— భేదాభేదములు ఇవియన్నియు వదలుట అని అర్థమగును. భక్తిసాధించనిదే భాగ్యము కొంచెమైనను లేదు. భక్తి విజయముచేత జ్ఞానము లభించును గాన బ్రహ్మ యందు దృఢభక్తి గలిగిన వైరాగ్యము గలుగును. అట్టివారికి విజ్ఞాన ప్రాప్తి యున్న అవిజ్ఞానము క్రమముగా నశించును. అట్టి జీవన్ముక్తుడగుచున్నాడు శ్రుతి॥ అభ్యాసా— త్కిల— జ్ఞానం— క్రమేణ పరిపక్వాంధవతి। పక్వవిజ్ఞానం—జీవన్ముక్తోభవతి॥ అను శ్రుతి ప్రకార అభ్యాసమువలన జ్ఞానం క్రమముగా వృద్ధియగును. జ్ఞానము వలన క్రమముగా విజ్ఞానం వృద్ధియగును. విజ్ఞానమువలన క్రమముగా జీవన్ముక్తు డగునని శ్రుతులు పలుకుచున్నవి— గాన.—

68 పద్యం॥ భక్తే మోక్షము మార్గము

భక్తి దింతింతె భోగభాగ్యము లిచ్చు

భక్తే బ్రహ్మత్వము నొందిరమను

భక్తిచే నిర్వాణకథన్యులగుదురు.

69 భక్తి విషయము స్తుల గ్రంథమునందు 223వ పత్రము మొదలుకొని 244వ పత్రమువరకు చూడుము.

జీవన్ముక్తుడు— విషయాస్తి.

70. శ్రుతి॥ ప్రారబ్ధకర్మపర్యంతం। దేహివర్తేత్ప్రవత్॥ అను దట్లు ప్రారబ్ధకర్మము నశించువరకును ఎట్టివారికిని దేహము నశించదు గాన జ్ఞానికి ప్రారబ్ధకర్మము నశించువరకును దేహ ధారుణియుండును. అయితే, జ్ఞానికిని ప్రారబ్ధ- ఆగామి- సంచితము మూడు ముగియుచుండును

మగు [illegible] జ్ఞానాగ్నివలన ఇకమీఁద కలుగు పుణ్యపాపములు క్షయమగుటకుఁ జేసి గాని
వర్తమానదేహప్రారబ్ధమాత్రముగా నిమ్మళించునదయి ఏదోషములున్ను లేనివాఁడై
కృత్య [illegible] కృత్యములనెడు అహంకార శూన్యుఁడయి సంకల్పశూ
న్యుఁడై ... [illegible] లోకులకు [illegible] కట్టిన
2?వ పరిచ్ఛేదము 118వ సంఖ్యయందు చెప్పిన ప్రకారమున్ను సంసారము
నుండియు దానియొక్క [illegible] ముక్తుఁడుగా నుండి సకలజను
లకు సుఖకరుఁడయి అతిదయార్ద్రహృదయముగలవాఁడయి ఓర్పుగలవాఁడయి
[illegible] సమాధానము [illegible] గుణములుగలవాఁడై
దినదినము [illegible] దేశసంచారి కేయుచు జనులకు జ్ఞాన
బోధ చేయుచు తనకు ఇష్టమగు పదార్థములు లభించుటవలన సం
తోషమున్ను తనకు ఇష్టములేని పదార్థములు లభించుటవలన దుఃఖ
మున్ను లేనివాఁడయి [illegible] శాస్త్ర ప్రకారముగా ఏదియేది ప్రా
ప్తమగునో దానితోఁ దృప్తిఁ బొందుచు తనకు లభించనివస్తువులకుగాను
దుఃఖించక మానావమానములు సమముగా తలచుచు సదా బ్ర
హ్మాత్మానుసంధానము చేయుచుండును. ఇతఁడే జీవన్ముక్తుఁడు. ముఖ్య
తాత్పర్యం [illegible] ప్రారంభము లేక [illegible]
[illegible] తృప్తిఁ జెందని మనుజుఁడు సప్తద్వీపంబులందు చ
క్రవర్తి [illegible] అనుభవించినప్పటికి ఆయావేళలయందు రాగలవన్నిటిని
భరించి ధైర్యముగా నున్నవాఁడే జీవన్ముక్తుఁడు.

71 పైనుదాహరించిన అంశములలో సరూపమనోనాశన
మనియు, అరూపమనోనాశనమనియు రెండు విధములుగా గలవు.
జీవన్ముక్తియందు సరూపమనోనాశనమున్ను, విదేహముక్తియందు
అరూపమనోనాశనమున్ను గలుగును.

సరూపమనోనాశనము.

72 అహంకారమమకారములు, సంకల్పవికల్పములున్ను
మనోవికారములని యనబడును. ఇవియెల్లవిగించి మనస్సు నిర్వికారముగా

కర్తృత్వ శూన్యమై జీవకారుణ్య మైత్రి మొదలగు సద్గుణములు గలిగి పరమశాంతిని బొందియుండుటే సరూప మనోనాశన మనబడును.

— గ్రసా॥ అగ్నియందు కాలినగుడ్డ మునుపటిరూపుతోడ కనబడుచున్నను ఉపయోగపడనట్లు జ్ఞానులగువారు సకలగృహకృత్య కార్యములు చేయుచున్నను వారి మనస్సు బ్రహ్మనిష్ఠ జ్ఞానాగ్నియందు దగ్ధమై యుండుటవలన నిర్వికారమై కర్తృత్వ శూన్యమైయుండును. కాబట్టి అదిసరూప మనోనాశనమును జెందియుండును. ఇందువలన వారికి పునర్జన్మములు లేక పోవును.

అరూపమనోనాశనము.

73 పైనిఉదాహరించిన కాలినగుడ్డ మడత చేతితో నలిపిఊదినట్లైతే రూపులేక ధూళిగా నెగిరి పోవునట్లు మనస్సు రూపులేక బొత్తిగా నశించిపోవుట. ఇదివిదేహముక్తియందు గలుగును. ఎటులనగా ప్రారబ్ధమునశించినంతనే జ్ఞాని 24 తత్వములున్ను దేహత్రయమున్ను రూపులేక బొత్తిగా నశించిపోవును గాన అటువలెనే జీవబ్రహ్మైక్యము జెందుచున్నది. ఇదే అరూపమనోనాశన మనబడును.

74 (25) వ తత్వముగా జీవాత్మగానుండెడు తాను దేహేంద్రియాది 24 తత్వములుతాను గాదనుచు వాటియందలి భ్రాంతినివిడిచిపెట్టి 25 వ తత్వమైన పరబ్రహ్మమే తానని దృఢనిశ్చయము గలయాతడే జీవన్ముక్తుడు ఈగ్రంథమునందున్న 17 వ పత్రము 6,7,8, 13, 14, 15 సంఖ్యలను చూడుము.

జీవన్ముక్తి విషయమై—

75 సకలవ్యాపారములు నశించినమొదల, చింత లేకుండును. చింత లేకుండుటవలన వాసనాత్రయము నశించును. అట్లునశించుటే జీవన్ముక్తి యనబడును.

జ్ఞాని, దేశసంచారవిషయము.

76 శ్రుతి॥ పరమాత్మగగనేబంధుః॥ అనుశ్రుతివిధ్యర్థ, జ్ఞాని బట్టబయలైన బ్రహ్మము యందే బుద్ధినిలిపి॥ శ్రుతి॥ సర్వదేశసంచారశీలః॥ అనునట్లు, యథేచ్ఛగా, నిర్భయముగా సర్వదేశ సంచారి యుండి॥ శ్రుతి॥ సర్వదేశజ్ఞానబోధః॥ అనునట్లు సర్వదేశస్థులకు జ్ఞానబోధ తెలిపినవాడై॥ శ్రుతి॥ సర్వదేశస్తుతిపాత్రః॥ అనునట్లు సర్వదేశస్థులచేత స్తుతింపబడినవాడై సహజ అమనస్క యోగనిద్రాతురుండై సదా అఖండజ్ఞానానంద వృత్తితోనుండునట్టి యాతడే జీవన్ముక్తుడు. అతడే దేశసంచారజ్ఞాని యనబడును. అట్టిజ్ఞాని గృహస్థ ధర్మ మార్గముననుండి దేశసంచారముచేయవచ్చును.

బట్టబయలు విషయము.

77 బట్టబయలుఅనగా (బయలు బయలు) నిక్కమైనబయలు. (బట్టబయలు, బిట్టాకబయలు) మరియన్ని ఎటులుండుననగా భూమ్యాకాశములకు మధ్యనున్నదే బట్టబయలు. ఆబట్ట బయలైన భూమియందు సకల చరాచరములు నివసించుచున్నవి.

బట్టబయలు అనే శబ్దమునకు సాదృశ్యము.

78(1) సూర్యకిరణములవల్ల కలిగె తెల్లగల వెలుతురుగలపగలుగానున్న (2) చంద్రకిరణములవల్ల కలిగె చల్లనినైవెలుతురుగలరాత్రిగానున్న (3) నల్లనిచీకటిఛాయగల, రాత్రిగానున్నదే బట్టబయలు. బ్రహ్మ సృష్టించినదేయగును. ఆసృష్టించిన బట్టబయలులోనే ఆదిమధ్యాంతరహితుడుగా బ్రహ్మ ప్రకాశించు చున్నాడు. ॥శ్రుతి॥ పరమాత్మగగనేబంధుః అన్నశ్రుతి చొ॥ అపరమాత్మ బట్టబయలై యున్నట్టి బ్రహ్మమని అర్థమగును. భూమ్యాకాశములు సృష్టికమునుపు బట్టబయలు లేనేలేదు. ఈవిషయమై॥ శ్రుతి॥ సృష్ట్యంతర్గత [illegible]

అనుక్రమణిక బట్టి 11వ పత్రం 15వ సంఖ్యనుంచి 29వ సంఖ్యవరకు చూడవలెను.

భగవంతుని నెఱుగుట.

79 సాంఖ్య, తారక, అమనస్క, పరిపూర్ణ యోగాభ్యాసులైనను కైటచూపుదు, నిశ్చయము లేక యుండునట్టి గల్పిట్టివారు భగవత్స్వరూపమును తెలుసుకోజాలరు. మఱియు అజ్ఞానమనెడి బురదయందు మునిగినవారు ఉపవాసముల చేతను, వ్రతముల చేతను, గానకీర్తనముల చేతను భగవంతుని తెలుసుకొనజాలరు. ఈగ్రంథమునందున్న 234వ పత్రం 47వ సంఖ్యయందును 236వ పత్రము 101 సంఖ్యలలో చెప్పిన ప్రకారం యోగాంతిక ధ్యానపరులను అద్వైతజ్ఞాన భక్తులు ఈయోగముచేతనే భగవంతుని తెలియగలరు.

భగవంతుని స్వరూపము.

వాసుదేవనామముచేత—ఆత్మగాను,
సంకర్షణనామము చేత—బుద్ధిగాను,
ప్రద్యుమ్ననామముచేత—అహంకారముగాను,
అనిరుద్ధనామముచేత—మనస్సుగాను,

ఇట్లు నాలుగువిధములుగా విభజింపబడియున్నాడు. గాన పైనదాహరించిన ఏకాంత ధ్యానపరులగు అద్వైత జ్ఞానభక్తులు, అట్టి స్థూల వ్యాపకమును నెఱుగగలరు.

ముక్తుల చర్యల విషయమై

81 ॥పద్యం॥ ఏకర్మ చేసినను, ఏఅవస్థ పొందినను, ముక్తులచిత్త ముండు మూలమందు, విజ్ఞానవారి అటలాడుచు నలుదిక్కుల తిరిగి [illegible] ముండుచుండు అనుచు [illegible] బట్టి— [illegible] శ్రీ [illegible] ఆనందము [illegible] కొని [illegible]

మాటలాడుచు, కథలు చెప్పుచు, నవ్వుచు చేయుచు ఏమరపాటు వచ్చుచున్నను, స్త్రీచిత్తము అఖండముగ నుండునటుల బ్రహ్మవిదుడు ప్రపంచజ్ఞానముగలవాడై జీవనోపాధికొరకు ప్రవృత్తిచేయుచున్నను, పతివ్రతలు పనిచేయుచున్నను ముక్తుల చిత్తము మౌనముద్ర నుండును. దోషము లేదు.

౪౩ (1) బ్రహ్మజ్ఞానము వచ్చినవారికి కాలకర్మాదు లన్నియు నశించును.

(2) బ్రహ్మజ్ఞానులు నిష్కాములై సకల కోరికలను విడిచి పెట్టి సదా పరబ్రహ్మమగు తమ ఆత్మస్వరూపమందే తృప్తిగలవారై యుందురు.

(3) బ్రహ్మజ్ఞానులు పక్షపాతములేక సర్వమును తమవలెనే చూచుచుందురు.

(4) బ్రహ్మజ్ఞానులు ఆకలి దప్పులు మరచి నిత్యానందులై నిత్య తృప్తులుగా నుందురు.

(5) దైవాధీనముగా తమకు లభించిన వాటిని అనుభవించుచు, తమకు లభింపని వాటికొరకు కించపడక యుండి నిరాశగా నుండువారు జ్ఞానులన బడుదురు. ఇటులగాక భోజనమందు రుచులు కోరువాడు జ్ఞానికాడు.

(6) ఇసుక చక్కెర చేరియున్న మొసలు చీమ చక్కెరను గ్రహించి యిసుకను త్రోసివేయునుగదా! అటుల జ్ఞానులు ఇతర దోషములను త్రోసివైచి సత్త్వాదిగుణముల గ్రహింతురు.

(7) శిష్టప్రాయముగా నుండువారే జ్ఞానులు. గర్వముగా మర్యాద విచారించక మాటలాడేవారు జ్ఞానులుకారు.

(8) దీపస్తంభము క్రింద నీడగానే యుండును. అదివరకు దూర మున్న వస్తువులను కనుపట్టును. గాని దానిక్రింద నున్న వస్తువులను

కేనువర్చుడు. అటువంటి జ్ఞానుల పదిరాగముః సుంస్కారాదు, నాకే మోక్ష
ర్యము కన్యగాన తేరు. దూరము గా నుండు వాడు, గా తెలిసి పర
మార్థము పొందుదురు.

84 శ్లో॥ ఉత్తమం క్షణకోపంచ॥ అనునట్లు సత్పురుషుల
కోపము నీటిమీది గీతవలె క్షణమాత్రముండునని యర్థము

(2) మధ్యమం ఘటికాధికం—మధ్యముః॥ బంగారము, తెలి
వంటి సేవు కోపము ఉండునని అర్థము.

(3) అధమం అహోరాత్రించ॥ అనునట్లు దుష్టుల కోపము, ఒక
రాత్రింబవలుండునని అర్థము.

(4) కపటః మరణాంతకః॥ అనునట్లు కపటము కలిగినవానికోపం
చచ్చేవరకు ఉండునని అర్థము.

85 శ్లో॥ అగ్నికుండ సమానారీ। ఘృతకుండ సమానరః
జానుబంధు పయోస్త్రీణాం। కన్య నిశ్చలతో మనః
86 శ్లో॥ మాతా పతివ్రతాచేనాం। పితాయాం సదాచారః।
ఉభయోర్వర్య సంబంధే। కన్యనిశ్చలతో మనః॥
87 శ్లో॥ కోకిలానాంస్వరోరూపం। పాతివ్రత్యంతు యోషితాః।
విద్యారూపంగురుమూర్తి। సదాచారిత్వంతు పురుషః॥

యీశ్లోకముల భావము గ్రహించినవారే జ్ఞానులు.

88 బ్రాహ్మణః॥ జ్ఞాన యోగమునుబట్టి బ్రహ్మమును తెలిసి
కొని అటువలె నడచినవాడే బ్రాహ్మణుడు.

89. వాకము గానిదిగానున్న, శ్రేష్టముగా వున్నటువంటి
బ్రహ్మము ఏదో ఆబ్రహ్మమును మాత్రముగా (నూలుపోగును జన్ని
దముగా) ధరించుకొనవలెను. ఏర్పాటుగా (గురిగా) కనుపర్చుచున్నం
దున [illegible]మని చెప్పుచున్నారు. మాత్రమనేది పరమపదము.
(ఉత్తమమైన బ్రహ్మము) గనుక ఆమాత్ర భావమును కనినవాడే

బ్రాహ్మణః। నారదం...వాన్ని కోపనిమిత్తుర్లో ఘూదవ ఉండ దేశమంచు చెప్పుచున్న దానిని మెనించ తగినది. (మూర్తి మనగా మూలువోను. దర్శనము, వాడుక మూర్తి జందెము — పర్యాయపదాలు)

91. (శు 3) బ్రాహ్మణ్యాన్ని బ్రాహ్మణులు అన్నట్లు ఎవరైతే బ్రాహ్మణ్యము ఇట్టిదని తెలిసికొనుచున్నారో, వారే బ్రాహ్మణ్యమును పొందిన వారగుచున్నారు. గనుక, జందెము అవసరము లేదన వచ్చును.

కామ్యగురువుల లక్షణము.

91 బ్రాహ్మణులు అయినవారు వారి పుణ్యాతిశయము వలన వాని స్వగృహమే మఠముగా ఏర్పరచుకొని ఉండినను గాని లేక ఇతరస్థలమునందు మఠముగా ఏర్పరచుకొనినను గాని భగవత్ స్మరణ చేయుచు జనులకు సుబోధ చెప్పుచు, నా॥ "కారణమే గురుధర్మ" మనునట్లు ఉపదేశమిచ్చుచు అందుకుతగిన పూజసత్కారాలు స్వీకరించుచున్న యెడల ఇహలోకములో విహితగురువులనే పేరుగలిగియున్న పరలోకములో భోగ భాగ్యములు లేక, బ్రహ్మైక్యమును పొంద గలరు.

92 గురువులైనవారలు తనయొక్క శిష్యుని సుతునిగాను, అన్నగా కుమారునిగా తలచినన్ను, స్త్రీశిష్యురాలును సుతసీగానున్న లేదా కుమార్తెగా తలచినన్ను భావించుకొని శిష్యపాదములను నోనగవలెను. ఇట్టివారు విహిత గురువులనబడుదురు.

శ్లో॥ కనకాగతుడగు శిష్యుని కరుణించియు సాంఖ్యశాస్త్రము సన్యాసంబులలోనగా మనమునకు సుఖావని గురువులు కామ్యగురువులే గాని విహితగురువులుగారు

93 విహితగురువులనగా శిష్యులకుగలిగినట్టి సకలసందేహ

ములను బోగొట్టి నిరతానంద కైవల్యమును బొందునట్లు చేసిన యెడల విద్యాగురువులనబడుదురు.

౯౪ శ్రుతి॥ శ్లో॥ "విద్వాన్ సర్వత్ర పూజ్యతే"॥ అన్న శ్రుతిని బట్టి విద్వాంసుడు సకలదేశములయందును పూజింపబడును. అటువలెనే విద్యాగురువులనువారే సకలదేశములయందును పూజింపబడుదురు గనుక గురువులనువారలు దినములకు గాని లేక ఒక సంవత్సరముకుగాని శిష్యులను చూచి వారి క్షేమ సమాచారములను విచారించి అచ్చటచ్చట పూజా పురస్కారములు శిష్యులవల్ల జరిగించి అందుకు రావలసిన గురుకట్నములు శిష్యులిచ్చినంత పొందవలెను గురుధర్మము. శిష్యులు గురురాకకెదురు చూచుచున్న వారే శ్రేష్ఠులైన గురు శిష్యులనబడుదురు.

శివమతము.

తీర్థప్రసాదముల వివరణము.

౯౫ గురువులనువారలు శిష్యులకు తీర్థమిచ్చునపుడు పరిశుద్ధమైనట్టి భగవంతుడు సృష్టిచేసిన సారములైన తేట జలమునున్ను, పంచామృతమున్ను పులగము పరమాన్నము పాయసము పండ్లు ఫలాహారములు అన్నము నవకాయ కూరలు పిండివంటలు మొదలైనవి శివునికర్పణచేసి శిష్యులకు తీర్థప్రసాదములుగా నిచ్చుట ధర్మమున్నదగును. ఇది శివమతపూజావిధానమనబడును. స్ఫటికమైనట్టి తీర్థజలముగా ఏదయినా మిశ్రము చేసినయెడల అధర్మమగును. పాపము బొందగలరు.

విష్ణుమతము.

తీర్థప్రసాదముల వివరణము.

౯౬ గురువులనువారలు శిష్యులకు తీర్థమిచ్చునపుడు పంచామృతము (భక్తిం చేసేవారము [illegible] మొదల మధురపదార్థములనే

జ్యాదికం, మాంసాదులు నిర్మాల్యములు మొదలైనవి మంటపకూరలు ముద్రాపానకములో (ట్టున్న.) ఇంకను ఫలహారములు పుల్లగుమ్మడి వర మాన్నము పాయసము మొదలయినటువంటివన్ని అన్నము. వరాహా కూరలు పిండివంటలు మొదలయినటువంటివన్ని విష్ణువునకర్పణచేసి శిష్యులకు తీర్థప్రసాదములుగా ఇచ్చుటధర్మమార్గమగును. ఇది విష్ణు మతపూజ యనబడును. మధురిత్య సారాయ ద్రావకము వీ తీర్థములో జలమువినా ఏవస్తువయినా మిశ్రము చేసిన మొదల పాపాత్ములగుదురు.॥ శ్రుతి॥ దానరిపాట్లు పెరుమాళ్లవారు కనుకట్లు గాక ఏవస్తువునైనా మిశ్రముగాభుజించడము ఉత్తమము—ఏమో వ్యాసులవారు శి తలంపుతలచకుడి—శ్రుతి—."శివాయవిష్ణురూపాయ।శివరూపాయవిష్ణవే" అన్న వేదశ్రుతిచొప్పున శివుడేవిష్ణువు। విష్ణువేశివుడు గనుక భుజించేవారయిన మొదల విష్ణుపూజ శివపూజకు ఒనరించవలెను. ఇందుకునస్మృతి—

97 మనము చేసే వంటలన్నియు పానీయము లన్నియు ప్రతి దినము దేవునికర్పణచేయక భుజించడము పాపమగును.

98 మనముకట్టికొను వస్త్రము లన్నియు దేవునికి అర్పణము చేయక కట్టుకొనడము పాపమగును,

తీర్థప్రసాదముల విషయము.

(1)పైనిరూపించిన 96—98వసంఖ్యలలో చెప్పినతీర్థప్రసాదములు శివ—కేశవులకర్పితమైనందున శ్రేష్ఠమైనవిగా నగును. మనకు శివకేశవులు ఒకటేయగుదురు. వినను మనములోనున్న మనలోనున్న [illegible] మాంసాదులలో భుజముగలదు. మధు మలా, పానము [illegible] పాపముచేసినవారల [illegible] మారిపోవును. [illegible]

మాంసాదులు భక్షించుట మానుకొన్న వంశములుగలవు. వారింవాళ్ళు మధు, సురా, మాంసాదులు భక్షించేవంశములు గలవు. వారిలో కొందరు విహీనవర్ణులు మధుసురామాంసాదులు భక్షించుట మానుకొనుచున్నారు. వీరు శ్రోత్రియులు. బ్రాహ్మణులలో కొందరు మధు సురా మాంసాదులు భక్షించనివా రున్నారు. కొందరు మధు సురా మాంసాదులు భక్షించేవా రున్నారు. ఐతే మధు సురా మాంసాదులు భక్షించనివారికి మోక్షముగలదనిన్ని భక్షించేవారికి మోక్షముగలుగదనిన్ని చెప్పుటకు అలవిగాదు. ఎవ్వరైనను దైవనామ త్రికరణశుద్ధిగా ధ్యానించిన యెడల మోక్షము గలుగుటకు సందేహంబులేదు. గనుక మానవుల యిష్టప్రవృత్తిని శివపూజ చేకొనిన వారు శివపూజ నిర్గుణారాధనగా చేసికొనవచ్చును. కేశవుని పూజదలంచేవారు కేశవుని పూజ నిర్గుణారాధనముగా చేసికొనవచ్చును. తుదకు శోధించగా శివకేశవులు ఒక్కరేయగుదురు. గాని యిరువురుగాను గనుక ఈరెండు పూజలున్ను ఇహపరలోకములకు పూజ్యులైన శ్రీ స్వయంభూశ్చతురానన అనుశ్రుతినిబట్టి ఆస్వయంభువులైన ఈశ్వరునికే చెందును. ఈరెంటియందున మోక్షముగలదు. గనుక గృహస్థ ధర్మమార్గములోనున్న బ్రాహ్మణులు వారి వారి స్వంత గృహములలో వారి, వారి, స్వంత గురువును రప్పించుకొని ఈపూజలు నెరవేర్చుకొనవచ్చును. గురువును రప్పించుటకు శక్తిలేనియెడలనున్ను, గురువు గతించిపోయినను, గురువులేని యెడలను ఈగ్రంథమునుబట్టి స్వయముగా అప్పుడప్పుడు 95,96వ సంఖ్యలలో చెప్పినట్లు నైవేద్యతీర్థప్రసాదములుగా సమర్పించి 254వ పత్రములో 198వ సంఖ్యలో చెప్పినట్లు పూజ నెరవేర్చుకుంటూ శక్తికొలది గృహస్థమార్గమును తప్పక జ్ఞానులన్నుగాని, ఇతరభిక్షుకులన్నుగాని సంతుష్టిపరచుచున్న యెడల మోక్షము చెందుటకు సందియ్యంబులేదు.

అఖండజ్ఞానిగురుపూజ.

2 అఖండజ్ఞానిగురుపూజ అనగా బ్రహ్మజ్ఞానులందరును అచ్చటచ్చట సమూహముగా చేరి, నిర్గుణారాధన మవలంబించి పూజచేయుట ఎటులనగా పైని 95, 93వ సంఖ్యలలో చెప్పినప్రకారం నైవేద్యతీర్థప్రసాదములుగానర్పించి 264పత్రములో 198సంఖ్యలో చెప్పినప్రకారం పూజనుచేసి బ్రహ్మజ్ఞానులందరు సమిష్టిగాభుజించి ఆనందించుటయే అఖండజ్ఞానిపూజ యనబడును. ఈపూజలో నుండు వారికి మోక్ష మతిచేరువ నుండును.

సమిష్టివిషయము.

3 సమిష్టిలో రెండువిధములు గలవు. అవియనగా:-

4—(1)అంతరంగసమిష్టి (2)బహిరంగసమిష్టి

—అంతరంగసమిష్టి—

5 గృహస్థమార్గములోనున్న బ్రహ్మజ్ఞానులు రహస్యఅంతరంగ సమిష్టిగా నుండవలెను. వీరు అంతరంగ సమిష్టులనబడుదురు. బహిరంగములో వ్యష్టి అనబడుదురు. అనగా భేదముగా నుందువారు. మోక్షముగలదు.

— బహిరంగసమిష్టి —

6 గృహస్థమార్గమును విడిచినజ్ఞానులు బహిరంగ సమిష్టిగా నుండవలెను. వీరుబహిరంగ సమిష్టులనబడుదురు. బ్రహ్మజ్ఞానులలో ముముక్షువులనబడును. అనగా సకలము త్యాగముచేసినవారు. అభేదముగానుండువారు. మోక్షము గలదు. ఇందుకుసమ్మతి:—

ముముక్షువులు.

7 గీ॥ జాతిభేదంబు లెన్నఁ బట్టరిగాదు
జ్ఞానవంతులసద్భావజాతకంబు

అదియు లేకున్న సన్నియు వ్యర్థమగును
జ్ఞానశీలం బెఱుంగుము నిర్మలాత్మ!
కనుక ముముక్షువులగువారు ఈవిధముగానుందురు.

9 రహస్య అంతరంగ సమష్టిలోనున్న గురువులున్ను బ్రహ్మజ్ఞానులున్ను బహిరంగ సమిష్టిలోనికి రాగలరు. ఇందుకు సమ్మతి తొంక మూదిరి ఉనరవల్లె యగును.

10 ముముక్షువులకు అఖండజ్ఞాని గురుపూజలు అవసరము లేదు.

ఉపదేశ పద్ధతులు.

11—గురువువద్ద ఉపదేశము పొందదలంచినవారు ఉపదేశమయ్యేసమయమున శిరస్స్నానము చేసికొని, పట్టుపీతాంబరముగాని, లేక క్రొత్తవస్త్రమునుగాని మడికట్టుకొనవలయును.

గురు శుశ్రూషలు.

12—(1) గురుస్థానమందు గురుపీఠమొకటియేర్పర్చి, ఆపీఠము మీద క్రొత్త వస్త్రమును పరుచవలెను. (2) గురువుకు స్నానము చేయించి (3) పట్టుపీతాంబరముగాని, లేక క్రొత్తకావి వస్త్రమునుగాని లేకక్రొత్తనన్న తెల్లటి వస్త్రమునుగాని, ధరియింపఁజేయించి (4) గంధ పరిమళాదులు గురుదేహమునకు పూసి (5) గురువుకొరకు ఏర్పరిచిన గురుపీఠముమీద కూర్చుండబెట్టవలయును. ఒక బ్రహ్మజ్ఞానిని సాక్షి మాత్రుడుగానుండుటకున్ను, ఉపదేశపద్ధతులు ఆశిష్యునకు నేర్పుటకున్ను, గురువువద్దకూర్చుండ పెట్టవలెను. శ్రుతి: "తాంబూల దక్షిణాం సమర్పయామి" అనునట్లు తాంబూలముతో గురుకట్నం, తనద్రవ్యసంపాదనకొలది సమర్పించవలెను. గురుమూర్తిని సదా ధ్యానించు చుండవలెను.

తీర్థ ప్రసాదములు.

13 శిష్యుడుపదేశము పొందే మొదలు పైనుదాహరించిన, 95 వ సంఖ్యలో చెప్పిన పద్ధతిగానున్న శిష్యుని ఉపదేశము పొందే మొదలు 96 వ సంఖ్యలో చెప్పిన పద్ధతిగానున్ను, తీర్థప్రసాదములు సమర్పించవలెను. శ్రీమత్కుట గురువగువారు "నిర్గుణారాధనగా"254 వ పుటలో 197 వ సంఖ్యలో చెప్పినప్రకారం శిష్యునకుబోధపర్చి పూజ పునస్కారములు చేయించి శిష్యునకు ఉపదేశమిచ్చి తీర్థ ప్రసాదములు నొసగవలెను. గురువు, శిష్యుడు, సాక్షి ఈ ముగ్గురు లోనే ఈయుపదేశపద్ధతులు జరుగవలెను॥ గురుమూర్తి రహస్యముగా ఉపదేశించిన మూలమంత్రమును సదా ధ్యానించు చుండవలెను.

14 స్త్రీ—శిష్యురాలైన మొదల గురువునకు శుశ్రూషలు ఈ పైన ఉదాహరించిన పద్ధతిగానే జరుపవలెను. గురువుపైనుదహరించిన ప్రకారం శిష్యురాలకుఉపదేశమిచ్చి తీర్థప్రసాదములనొసగవలెను.

గురువులు.

15— గురువులలో, స్త్రీలు—పురుషులుగలరు. పామరులుగానున్న స్త్రీలుగాని, పురుషులుగాని వీరిరువురిలో ఎవరి వద్దనైననొకరివద్ద ఉపదేశము పొందవచ్చును.

ధర్మమార్గము.

99 అనేకవిధములుగా అనేకధర్మములు గలవు. అట్టిధర్మములకన్నింటికితగిన ఫలములున్న వేగాని ఫలములేనిధర్మమొక్కటియు లేదు. ఈఫలములననుభవించుటకయి పునర్జన్మముగలదు. జలదానమునకు పునర్జన్మము లేదు. 188—189—190 పత్రములందు చూడుము.

100 అట్టి ధర్మములకంటె ఆత్మసాక్షాత్కారము కలుగజేసెడి ధర్మములు శ్రేష్ఠమైనవియగును. అవిఎట్లనగా—.

101 విషయములవలన కలిగెడి సుఖదుఃఖములను టంగన్న నందు (నిశ్చలబుద్ధి వలన) తేర్చుకొనుటయే మోక్షధర్మమగును. గ్రహించుడి—

శిష్యులవిషయమై.

1వ పద్ధతి

102 గృహకృత్యములలో నున్నవారు గురుబోధ పొందుటము మహాఅరుదు గనుకనే అనేకులు పామరులుగానున్నారు. ఉపదేశము పొందినాననే పేరు వహించుటకాదు. బ్రహ్మజ్ఞానమునే బోధకావల సియున్నది. ఉపదేశముపొందినవారైనను ఉపదేశముపొందని వారైనను. ఈగ్రంథమును బట్టి ఇందులోనున్న బ్రహ్మజ్ఞానము నున్ను. మంత్రములనున్ను, గురిగా పఠించినయెడల కడతేరగలరు. ఇందుకు సందియంబు లేదు.

2 వపద్ధతి.

103 ఈగ్రంథమున్ను తెలిసిచూచి బ్రహ్మజ్ఞానము పట్టుబడిన పిమ్మట గురూపదేశము పొందుటము మహాఉచితమగును.

104 పామరులుగానున్నవారు గురువును ఏవిషయమైఅడుగగ లరు వారుఏవిషయమునుగురించిచెప్పగలరు.ఐనను వారు యోచించి ఎంతని చెప్పగలరు. అట్లుచెప్పినయెడల యెంతని గ్రహించగలరు. "శ్రుతి" అడిగినవారికస్తురు అడగనివారెట్లుఇచ్చు అనునట్లు కాబట్టి ఈగ్రంథమును పఠించి అందున విషయములను గ్రహించని వారు అప్పుడప్పుడు గురువులనుగాని పెద్దలనుగాని విచారించినయెడల సంశయము తీరుచుండును. అట్టిసంశయములు ఉండనేవుండవు.

105 పురుషులుగాని, స్త్రీలుగాని, గురువులను, పెద్దలను, దూషించ గూడదు. దూషించినను గాని నిందించినను గాని ఘోరవాతి నరకములను చెందుదురు.

106 గురువుల నమసంధించినమొదల వారివారికి తగినమర్యా
దలు జరుపవలయును. గురురాక గోరుచుండవలయును.

శిష్యులిను తెగలుగా నున్నారు.

107 ఇహాముష్మికమైన యుపదేశమును గురువులవల్ల ప్రకారము
తి మంతటనుంచుకొను వారుసిద్ధులనబడుదురు.

108 ఇహాముష్మికమైన యుపదేశమును తమంతటనమితరులకొరక బహిరంగపఱచి అందరు సుత్తమగతి పొందేటట్టు చేయు
పరోపకారులు అవతారపురుషులనబడుదురు.

109 ఇట్టి యాత్మార్థధారకమగు విషయమును గురువల్ల పొంది
మతివక్రలకు ఉపదేశమివ్వవచ్చును.

శిష్యులవిషయము.

110 శిష్యులగువారు గురువును నాశ్రయించి మిక్కిలిభయభక్తు
లతో పరమార్థముకొరకై తపనమనస్కులై యున్నశిష్యులకు పరి
పూర్ణములోకివచ్చేమార్గమును గురువు కనుపర్చనిమొదల ఆశిష్యులు
ఇతరగురువులను నాశ్రయించి కడతేరవచ్చును. గాని గురునిందచేయ
కూడదు. అట్లుగురునిందచేసినమొదల పాపియశ్శత్రుము పొందగలరు.

111 శిష్యులగు వారు గురువునకు భిక్ష జరిపించవలెను.

శిష్యులగువారు మతములో నిష్టావస్తువు నుపయోగించకూ
డదు.

112 శిష్యులగువారు గురుమతమును ఏర్పర్చిదానిని వృద్ధిపొం
దించినవారికిఇహలోకములోకీర్తియు పరలోకములోమోక్షపదవియు
గలుగును.

113 శిష్యులగువారు గురుమతమునందున్న కార్యమునకు రాలు
దుర్బుద్ధి ఆమతమును భ్రష్టుచేసినవారు రౌరవ నరకంబునకుం బొందు
దురు.

114॥ శ్రు॥ మాతృవత్పరదారాంశ్చ। అనుసక్తాశ్చ స్త్రియః ... ర లుగాని ఇతరులుగాని పర — స్త్రీని — తల్లివలె భావించుకొనవలెను.

115॥ శ్రు॥ పితృవత్పరపురుషాంశ్చ। అనుసక్తా — స్త్రీలు — పరపురుషుని తండ్రివలె భావించుకొనవలెను.

శిష్యులారా!

116 జగమునందు గురుబోధకంటె మించినబోధ మఱి ఎచటను చూచినను మఱియొకటిలేదు. గురువుగారితగలవాడనబడును. గురువు కంటె గారత గలవారులేరు. నిహితగురువైనమొదల మోక్షమార్గము చూపును. దైవముమోక్షమిచ్చును. ఈవిషయమై 190వపత్రమున 540వ సంఖ్యనుచూడుము.

117 ॥శ్లో॥ గుకారో అంధకారశ్చ
రుకారో తేజముచ్యతే.

అనుశ్రుతిచెప్పిన — గు — అనేశబ్దము అజ్ఞానమనే చీకటిని రు — అనే శబ్దముహరించి జ్ఞానమనే వెలుతురును కలుగ చేయును గురువుయందు ఇంత శక్తి కలిగియున్నది.

118 శ్లో॥ గురుతీర్థోదకంపీత్వా। గురోరుచ్ఛిష్టభోజనం।
గురుమూర్తిస్సదాధ్యానం। గురుమంత్రంసదాజపేత్॥

119॥ తా॥ గురుతీర్థప్రసాదమును భుజించుచు గురుమూర్తిని సదా ధ్యానించుచు గురుమంత్రమును సదాజపించుచుండవలెను.

శిష్యులకువారలు గురువుకుచేయవలసిన
—శుశ్రూషలు—

(1) స్వాగతశుశ్రూష.

120 గురుగృహకృత్యములు వగైరాలు రక్షించుటకు తలంచుట.

(2) అంగశుశ్రూష.

121 దేశికునకు అభ్యంగస్నానములు మొదలైనవి చేయించుట.

(3) భావశుశ్రూష.

122 గురుడు శిష్య మోక్షమార్గము చూపునని మనస్సునందు తలంచుట.

(4) ఆత్మశుశ్రూష.

123 గురువునకు కొరత లేకుండా ఇష్టమైన పదార్థములను తెచ్చియిచ్చి తృప్తిబొందించ తలంచుట.

124 గురువునకు ఈ చతుర్విధశుశ్రూషలు అనగా నాలుగు శుశ్రూషలు చేసి గురువును ఆనందము పొందించిన వారే శిష్యులు.

125 బ్రాహ్మమత ధర్మములు:

(1) పుట్టించువాడును రక్షించువాడును ముక్తి నిచ్చువాడు నగు సర్వేశ్వరు డొక్కడే కలడు. అతడు పరమాత్మ. అతని కద్వితీయమగు శక్తి, బుద్ధి, ప్రేమ, న్యాయము, పవిత్రత గలవు. ఆయన సర్వవ్యాపి, ఆద్యంతరహితుడు, ఆనందమయుడు.

(2) మానవుని యాత్మకు గూడ వినాశము లేదు. ఆ యాత్మకు గూడ హద్దులేని వ్యాప్తి కవకాశము గలదు. తన యాచరణమున కా యాత్మ పరమాత్మ కుత్తరవాదియై యున్నది.

(3) భగవంతుడు సత్యస్వరూపుడనియు పరమాత్ముడనియు నారాధింపబడదగినవాడు. పరమసుఖానుభూతికిని మోక్షప్రాప్తికిని భగవంతుని యారాధన మవసరము.

(4) భగవంతుని ప్రేమించి తనయాత్రయందన్ని విషయముల నాతని చిత్తి ననుసరించుటయే నిజమైన భగవ దారాధనము.

(5) ప్రార్థనము చేయుట. భగవంతుని నమ్ముకొనియుండుట. భగవత్సన్నిధానమును నిరంతరమును గమనించుట యనునవియే ఆముష్మిక వాంఛాభివృద్ధికి ముఖ్యసాధనములు

(6) పరమేశ్వరునిచే సృష్టింపబడిన ఏపదార్థమునుగాని భగవంతునిగ నెంచి పూజింపగూడదు. ఏ దైవనొక గ్రంథముగాని ఎవడైననొక పురుషుడుగాని పరిపూర్ణతను కలిగియుండు నట్లుగాని ముక్తికి ముఖ్యసాధనమగునట్లుగాని తలంపగూడదు. గాని అన్నిమత గ్రంథములలోను అందరు మతకర్తలవలనను అని దేశములలోను వ్రాయబడినయంశములలో సత్యపరములగునట్టియంశములను భక్తిపూర్వకముగ నంగీకరింపవలయును.

(7) సర్వేశ్వరుడు జగత్పిత. మానవు లందరును సోదరులు. సమస్త జీవకోటిని ప్రేమించ వలెను. అనునవియే నిజమైన మతముయొక్క ముఖ్యధర్మములు.

(8) భగవంతుడు పుణ్యమును బహూకరించును. పాపమును శిక్షించును. ఆయనశిక్ష పాపపరిహారార్థముగాని నిరంతరసంతాపార్థము కాదు.

(9) పాపి తానొనరించిన పాపకార్యములకు పరితాపముచెంది అదిమొదలు పాపకార్యములను చేయకుండుటయే ప్రాయశ్చిత్తము. బుద్ధియందును యోగ్యతయందును పవిత్రతయందును భగవదైక్యము నిత్యమైనముక్తి అనునీతొమ్మిదియును బ్రాహ్మ మతధర్మములు.

128 బ్రాహ్మలమతము బ్రాహ్మ్యమతము. బ్రాహ్మల మతము బ్రాహ్మమతము. బ్రాహ్మము అనగా సర్వేశ్వరుడు. బ్రహ్మము నెరిగినవాడు బ్రాహ్ముడు. బ్రాహ్మ శబ్దముకూడ బ్రహ్మమంది వచ్చినదియే బ్రాహ్మణులనునది యిచ్చట. నద్వైతపరము బ్రాహ్మణులనుగూడ భగవంతుడు నిరాకార నిర్గుణుడు పరమాత్మ యనియే

కావించి. అతనినే బ్రహ్మమని పిలచుచున్నారు. కాని అద్వైతులు బ్రాహ్మణులు వేదము లాధారములని యొప్పుకొను చున్నారు. బ్రహ్మజ్ఞానియగువరకును జాతి మతభేదమును కర్మయును అవశ్యక మనుచున్నారు. సోహంబ్రహ్మయను జ్ఞానము స్వానుభవమునకు వచ్చినపిమ్మట కర్మలతోను జాతి మతభేదములతోను, అవసరము లేదని (అద్వైతులు) బ్రాహ్మణులనుచున్నారు. వారికి వేదములతో పని లేదు.

127 సర్వేశ్వరుడు తండ్రి. మానవులందరును సోదరులు. జీవకోటులనన్నిటిని ప్రేమించవలెను. అహింస పుణ్యము. అసత్యమాడరాదు. వ్యభిచారము చేయరాదు. స్వార్థత్యాగము, పరోపకారము, భూతదయ, ఇంద్రియనిగ్రహము నిర్డాంభికత్వము, కలిగి యుండవలెను. శౌచముండవలెను. కాని షట్కర్మలతో పని లేదు. (షట్కర్మలనగా యజనయాజన అధ్యయన అధ్యాపక దానప్రతిగ్రహ) స్నానము పరిశుద్ధికొరకు, పశ్చాత్తాపమే పాపమునకు ప్రాయశ్చిత్తము ప్రార్థనమే భగవంతుని కరుణపడయుటకు సాధనము. భగవంతుడు రూపరహితుడు, సర్వశక్తి భరితుడు, కరుణామయ విగ్రహుడు. సర్వపరిపూర్ణుడు, సర్వవ్యాపి సర్వసమర్థుడు న్యాయైకరతుడు పుణ్యాత్ములనాతడు గౌరవించును, పాపయుతులనాతడు శిక్షించును. ఆశిక్షయైన హరినరకాది మహానరకముల పాల్సేయుటకాదు. వారికి పరితాపము కలుగుటకు, వారికి పశ్చాత్తాపము కలుగుటకు, వారి తప్పువారికి తెలియుటకు, వారిబుద్ధిపాపములనుండి మరలుటకు మాత్రమే భగవంతుడు పాపులను శిక్షించును. తండ్రి తప్పుచేసినబిడ్డను శిక్షించినటులనే, రాజు దోషిని శిక్షించినటులనే శిక్షించును. కాని పగచేత గాదు.

128 పరిపూర్ణభక్తగణవానికి జాతి భేదము లింగభేదములు

దలగువానితో సంబంధము లేదనియుకూడ భక్తులంగీకరించియున్నారు. కాని అట్టిసంపూర్ణ భక్తి కలుగువరకును కర్మలును జాతిభేదములును అవశ్యకమని భక్తులనుచున్నారు. భక్తి కుదిరేవరకును భక్తులకును బ్రహ్మజ్ఞానము కుదిరేదువరకు అద్వైతులకును కర్మలను జాతిభేదములును అవసరములు.

(ఇట్టుత్తరముకు మద్రాసులో ప్రచురించినారు.)

129 ॥శ్లో॥ అన్నాతేనతుప్తస్య పయసాకిం ప్రయోజనం।
ఏవంస్వాత్మంజ్ఞాతాస్యా వేదైః ప్రయోజనంకింభవేత్॥

(1) తా॥ అన్నపానము చేసినవానికి జలపానము చేయుటవలన ఫలములేనట్లు వేదాంతవిచారణచే ఆత్మను భజము జెందినవానికి వేదములతో పనిలేదు.

బొట్టువిషయము

130 అడ్డబొట్టు, నిడివిబొట్టు, చుక్కబొట్టు, జన్నిదమువేసూత్రముతో పనిలేదు. ఇవి జాతి, మత, భేదములు కనుపర్చుచున్నవి. ఇంతేగాని మరివకటిగాదు. గనుక సర్వసమానబ్రహ్మజ్ఞానికి, జాతి, మత, భేద, కులగోత్రములు కర్మలు దేశాభిమానములు వుండవు గనుక వీటితోపని వుండకూడదు. మానవులు వేదాంతవిచారణ చేసేవరకు నివి యున్నియు అవసరములు. ఈ గ్రంథమును పరిశీలించి చూడుము

131 ఎవనియొక్క మనస్సు చంచలములేక వాక్కు రాజమానముగా ఇంద్రియములు స్వేచ్ఛగా విహరింపకను పరిశుద్ధముగానుండు వాడే వేదాంతమునందు చెప్పబడిన ఆత్మానుభవమును పొందును. యితరులు పొందజాలరు. శుద్ధనిర్గుణపరబ్రహ్మము తానని తెలిసికొనిన వాడే జ్ఞాని. కర్తృత్వ, అహంకార, మమకారములు, శ్లాఘానిషేధత్వములులేక రాజయోగమానముగా నుండువాడేజ్ఞాని యిట్టివాడే జ్ఞాని

స్వేచ్ఛాకృత్యమును చేయుచున్నట్లు లోకమాయచేత [illegible] మలిన [illegible] యుండు ను. బాలోన్మత్త, పిచ్చి, పిశాచాదుల రీతిగానుండినట్లు, ప్రకృతుల రాజయోగ్యమానములగా నుండును. [illegible] [illegible] [illegible] మాటలలా [illegible] కొన్ని [illegible] వ్యవహారము [illegible] వర్ణనైన వాక్యములు బోధించుచు [illegible] అటులనంతో [illegible]గానుండును. [illegible] విరచి [illegible]ముల లో నానుండినను దోషము లేదు. మాయామోహ [illegible] మలచిరించిన ఇది [illegible] అగ్నిహోత్రము ఇవి రాజుల, [illegible]. [illegible] ఇది ముఖ్యమాదిగల వాటలన్నియు భేదము లేక [illegible] సమముగా అశేషముగానుండును. దోషము లేదు. సత్యజ్ఞానిపాలనము [illegible] [illegible] శరీరము [illegible] [illegible] అటు [illegible] పరిణమించినను దోషము లేదు. అట్లు [illegible] జ్ఞాని [illegible] శరీరమును ఎట్టివర్ణస్థులైనను సమాధి చేయవచ్చును. దోషము లేదు. గాని దహింపకూడదు. ఇతని దేహము జ్ఞానాగ్నివలన దహింపబడియుండును. ఇందుకు స్మృతి:—

132 దగ్ధస్య దహనం నాస్తి పక్వస్య పచనం యథా ।
జ్ఞానాగ్నిదగ్ధదేహస్య న చ శ్రాద్ధం న చ క్రియా ॥

133 తా॥ జ్ఞాని, జ్ఞానాగ్నిదగ్ధశరీరుడని యెరుగుము. అగ్నిలో కాలి బూడిదగా పోయిన వస్తువును మరల కాల్చుట లేదు. అట్లు జ్ఞానాగ్నివలన దేహము తానని భ్రాంతి నశించిన జ్ఞాని మరణించిన తర్వాత అతని మూలశరీరమును మరల శ్మశానాగ్నిలో దహనము చేయరాదు. అయితే అతని శవమును భూమిలో సమాధి చేసి సమారాధనలు చేయవలయును గాని ॥ (న చ శ్రాద్ధం న చ క్రియా ॥) అనునట్లు అతని తిలోదకదానము, పిండప్రదానము మొదలగు కర్మక్రియలు శ్రా[illegible]

ముగించవలె నని చేయరాదు. సమాధిక్రియలు మూడురీతుల శాస్త్రోక్త ముగా చేయవలెను.

184 సమాధిక్రియలనగా మూడువిధములు. అవియేవనగా (1) శివపూజ (2) అన్నదానము (3) వస్త్రదానము, వీటిలో శక్తి కొలది ఏదియైనను చేయించవచ్చును. ఎటులనగా:—

185 బ్రాహ్మణులలో సన్యాసియైనను గాని శివభక్తులలో సన్యాసి యైనను గాని వీరశైవులలో జ్ఞాని పూజనొసంగిన వారిలో నొకరు సమాధి చేసిన రెండవదినముగాని మూడవదినముగాని పదియవను దాహించిన ప్రకారం జ్ఞాని పూజ సమాధివద్ద శివపూజ చేయవలయును.

—శివపూజ—

186 స్నానం సమర్పయామి, (2) గంధం సమర్పయామి (3) అక్షతాన్ సమర్పయామి (4) పుష్పం సమర్పయామి (4) దీపం సమర్పయామి (6) ధూపం సమర్పయామి (7) పంచామృత స్నానం సమర్పయామి (8) నైవేద్యం సమర్పయామి (9) వస్త్రం సమర్పయామి (10) నారికేళం సమర్పయామి. ఇటుల పూజచేసి పిమ్మట కలిగివున్నట్లైతే అన్నదానం, కలిగివున్నట్లైతే వస్త్రదానం చేయించవలెను. ఇటుల సమాధిక్రియలు చేయించిన పుణ్యాత్ములకు గాని లేక పుణ్యాత్మురాలకుగాని ఇహలోకమునందు కీర్తియు, పరలోకమునందు మోక్షభాగ్యములు కలుగును.

దానములవిషయమై.

187 సమాధి స్థలం దానము చేసినవారికి (2) సమాధి కట్టించిన వారికి (3) సమాధి పూజలొనర్చు వారికి (4) గుళ్లలో దీపములు పెట్టు వారికి (5) సమాధుల గూళ్లలో దీపములు పెట్టువారికి (6) మఠములలో దీపములు పెట్టుటకు చందా పంపించిన వారికి పైన యీయబడిన మంచి చేసినవారి పుణ్యములు వర్ణించి గ్రంథములలో చెప్పిన ప్రకారం వైకుంఠపదవి పొందగలరు. నమ్మవలసినది.

138 సుకృతులగు వారలు పరమాత్మయందు ప్రతిమాదిస్థిర
చిత్తులై ఉపాసించి ... శిష్యులుగాని ... ఇతరులు
గాని చేసి సమాధిచేసి సమాధి క్రియలు జరుపవలయును. తగుదత్త
గారిష్ఠానే వారివారి సపత్న్యము కలవారునిగాని శిష్యులలో గుణవం
తునిగాని వారికి ఏర్పాటుచేయవచ్చును

ద్వైత మతములు.

139 హిందూ మతములలో మూడు విధములు.— అవి ఏ
వనగా—

(1) ద్వైతము (2) విశిష్టాద్వైతము (3) అద్వైతము అనువిధమ
ములు. అవి ఏవనగా—

1. ద్వైతము.

140 భగవంతుడు వేరు, జీవుడు వేరు, జగత్తు వేరు, ఈ మూడు
పదార్థములకు భేదమున్నదను మతము,

2 విశిష్టాద్వైతము.

141 జీవుడు, జగత్తు, ఈశ్వరుడు ఏకవస్తువులను మతము.

142 ఈ రెండు మతముల వారిలో కొన్ని అభిప్రాయభేదములు
తప్ప తక్కిన అంశములన్నియు సమములుగానే యున్నవి—

143 ఈ రెండు మతముల వారును భగవంతుని సాకార
మనుటవలన ఆస్తిక మతము అనబడును.

144 శ్రుతిః అస్తి బ్రహ్మేతి, చేద్వేద
పరోక్ష జ్ఞానము ద్వైతే—

145 అను శ్రుతి ప్రకారము ఆస్తిక మతమున పరోక్ష జ్ఞానమనగా
తనకంటె వేరుగా బ్రహ్మమొకటి యున్నదని దాని నుపాసించు
మతము. దానివలన జగత్కారణంబైన ముక్తి కలుగునని మతము. ఇది
ఆస్తిక మతముల విషయము.

3 అద్వైతము.

146 సూత్రః ఏకమేవాద్వితీయంబ్రహ్మ అనునట్లు బ్రహ్మం వినా అన్యవస్తువేదియు లేదు. శ్రుతి, సర్వంఖల్విదం బ్రహ్మ అను వస్తువేమ వేరు బ్రహ్మమను మతము అభేదము. భేదము లేదనుట శ్రుతి॥ బ్రహ్మైతి విజ్ఞాన, మహతో జ్ఞాన ముచ్యతే॥ అను శ్రుతిని బట్టి ద్వైతమతమున అహం జ్ఞానమునగా బ్రహ్మమే—నేను—నేనే—బ్రహ్మము అని వాక్యార్థమగును కుట. దీనివలన ముముక్షు మాంద్యే ఇప్పుడే ముక్తుడగుననే మతము. ఈ బ్రహ్మజ్ఞానానందము రాజయోగానంద మనగను అనబడును.

147 మతములసిద్ధాంతములు.

1 సర్వజ్ఞత్వ—సర్వలోక వ్యవహారములను తెలియుట.

2 సర్వేశ్వరత్వ—సకలచరా—చరములకు అధిపతిగానుండుట.

3 సర్వాంతర్యామిత్వ—త్రిలోకములయందువ్యాపించియుండుట.

4 సర్వభోక్తృత్వ—త్రిలోకములయందు ప్రాణులచే పొందబడు వ్యాపారములు తానుపొందుట.

5 సర్వస్వతంత్ర—అన్నిటియందు స్వతంత్రుడనుట.

6 సర్వస్రష్టృత్వ—సకలచరాచరములనువిచిత్రముగాకల్పించుట.

7 సర్వపాలకత్వ—సకలచరా—చరములను రక్షించుట.

8 సర్వసంహారకత్వ—లోకములను లయింప చేయుట.

9 సర్వసమత్వ—అన్నిటియందు సముడుగా నుండుట.

10 సర్వజీవదయాపరత్వ—అన్ని జీవములయందు దయాళుడుగా నుండుట.

11 సత్క్రియా శూన్యత్వ—సత్క్రియలయందుశూన్యుడుగా నుండుట.

12 నిస్సంగత్వ—దేనియందు అంటకయుండుట.

13. నిరస్త—అవగుణములు లేనివాడగుట

148 ఆసర్వేశ్వరుడు ఎన్నగనిని శోభనగుణములు గలవా
యును ఎందువలనంటే ఇది గ్రంథాంతముగానున్నాడు. యితనికి లీలా
వినోదమందలి యిచ్ఛచే నడచు జగత్తును సంబంధించినదు. వ్రికి
యమానమగు యిచ్ఛానుసారము గాను జరుగుచున్నది. అయినప్రికా
రముగ్గరని నిర్మాణముపరికర్మముగాదు. అయిన హేయగుణరహితుండును
దుఃఖశూన్యుడును సర్వదా యానందమగల వాడయియున్నాడు.

149 ఈశ్వరుడు శుద్ధసత్త్వోపాధి గలవాడును జీవుడుమలిన
సత్త్వోపాధిగలవాడునగుటవలన సర్వజ్ఞత్వ అజ్ఞానాది భేదములకు
కారణమునదని అద్వైతమతమువారు చెప్పుదురు. ఈవిషయమై ఈగ్రం
థమునందు 159 వ పంక్తిమొదలు 161 వ పంక్తివరకు చూడ
వలయు.

150 జీవులకు అంతఃకరణభేదములును ఈశ్వరునకు ప్రికృ
తము స్థూలశరీరములు యున్నవని ద్వైతులు చెప్పుదురు. ఈవిషయ
మై ఈగ్రంథమునందు 36 వ పంక్తియు 37. వ పంక్తియు చూడుము.

151 ప్రళయకాలములో ఏశ్వరుని యందు జీవులు లీనమై
యుందురు. సృష్టియందుస్థూలశరీరములను ధరించి జనానాత్మకులనైయుం
దురు ఈవిషయమై ఈగ్రంథమునందు 216వ పంక్తియు 610వ సంఖ్యను
చూడుము.

152 జలూకమనగా జలగ గడ్డిపోచనుండు జలగ యేలాగున
తనముందటి గడ్డిపరకను పట్టుకొని వెనుకటి గడ్డిపరకను వదలివేయు
నో యాలాగునకే జీవులుమరణమున ముందటిశరీరమును నవలంబించి
వెనుకటిశరీరమునువిడిచిపెట్టుదురు. దీనికే పునర్జన్మమని చెప్పుదురు.
ఈవిషయమైయిందు 71 వ పంక్తిమొదలు 76 వ పంక్తియు వరకు
చూడుము.

153 ఇట్టి శరీరము పొందింపకనే ఈశ్వరుడు ఆయా పా-
యములుగా జీవులకు వారు వారు చేయు పుణ్యపాపములకు
తగినట్టి సుఖదుఃఖముల ననుభవింపఁజేయుటకు శరీరములను కలుగఁజేయుచున్నా-
డని చెప్పుదురు. ఈవిషయమై ఈగ్రంథమునందున్న పునర్జన్మ ప్రకరణము-71వ పరిచ్ఛేదము.

154 జీవుడు సద్గురూపదేశము వలనను ఈశ్వరానుగ్రహము వల-
నను శాశ్వతసుఖములను గోరునే యతని దనకలోకప్రాప్తిగా సం-
పాదించి జనన మరణములులేని నిత్యపదవిని పొందును ఇదే
మోక్షము.

155 ఇట్టి మోక్షమునందలి భేదములు.

(1) ద్వైతులు—సాలోక్య, సామీప్యములు, ఈశ్వరుని స-
న్నిధి కలుగు నందురు.

(2) విశిష్టాద్వైతులు—సారూప్యము గలిగి ఈశ్వరాంశులయి
యుందురందురు.

(3) అద్వైతులు—సాలోక్య, సామీప్య, సారూప్య, సాయు-
జ్యములు నాల్గింటి యుందురందురు. ఈవిషయమై 230వ ప్రకరణ-
ము మొదలు 241వ ప్రకరణమువరకు చూడుడు.

156 నాస్తిక మతములు. [1 బౌద్ధమతము.]

(1) జ్ఞానము వస్తువు కూడా గలదను వారిమతము.

(2) జ్ఞానము మాత్రమే కలదను వారి మతము విజ్ఞానో-
త్పత్తి—క్షణికవినాశములు గలదని చెప్పుదురు.

(3) జ్ఞానవస్తువులు రెండును లేవను వారిమతము.

2 చార్వాక మతము.

157 ఐదుభూతములలో నాలుగింటిని నిత్యమని చెప్ప

పంచభూతపదార్థములే జగత్కారణము అనుమతము.

ఇది కేవల నాస్తిక మతములు.

3 యోగి సాంఖ్య మతములు.

158 మాయాజగత్కారణమగునవి.

(1) పతంజలిశ్వరము, ఆస్తిక సాంఖ్యము. ఇదే యోగి మతము.

(2) కపిలశ్వరము. నాస్తిక సాంఖ్యము ఇదే సాంఖ్యమతము

4 శైవశాక్తమతము.

159 ఇది చిచ్ఛక్తి జగత్ కారణమగునవి.

160—(5) తార్కిక మతములు, పరమాణువులు జగత్కారణమని వాదించు వారి మతములు.

(1) న్యాయాయిక మతము గౌతమ సిద్ధాంతము.

ఇది నాస్తిక తర్కము.

(2) వైశేషిక మతము— కణాదసిద్ధాంతము . ఇదే నాస్తిక తర్కము.

6 అర్హత మతము.

161 యిది జైనుల సిద్ధాంతము. పంచపదార్థములు. జగత్కారణమగునట్టివి.

7 పూర్వమీమాంస.

162 కర్మ జగత్ కారణమనునట్టిది. ఇది పరిచ్ఛిన్నాస్తిక మతము.

163 అన్ని మతములలో, బద్ధులు, ముముక్షువులు, నిత్యులు. కేవలులు, నాలుగువిధములుగ విభజించబడ్డవి—వీటివివరణము.

(1) బద్ధులనగా—అనిత్యములను ననుభవించు వారు.

(2) ముముక్షులనగా — శాంతిగుణములయందు ముక్తి ననుభవించు వారు.

(3) నిత్యులనగా— ఎల్లప్పుడు వైకుంఠమున నుండువారు.

(4) కేవలులనగా— మనస్సు పరిశుద్ధము చేసుకొనిన వారు. పరమాత్మతో సేవారతము.

164 యీభూమి యందు నాలిపరసలు గ్రహించక మనస్సున తోచిన విధముగా పొందువారు బద్ధులనబడుదురు. అనగా ప్రకృతినించి ద్వారా [illegible] అనిత్యమును అనుసరించువారు వారలనబడుదురు వారికి [illegible] కలుగుదు. సందియము లేదు.

హరినామస్మరణ

165 శ్లో|| ప్రహ్లాద, నారద, పరాశర, పుండరీక, వ్యాసాంబరీష, శుక, శౌనక, భీష్మ, దాల్భ్యాన్, రుక్మాంగద, అర్జున, వసిష్ఠ, హనుమద్ [illegible], విభీషణాద్యాన్, పుణ్యానిమాన్ పరమ భాగవతాన్ స్మరామి. వీరందరును హరిభక్తియందగు నారాయణనామమును పఠించి కృతార్థులైనారట.

166 శ్లో|| [illegible] || [illegible] మనస్సు [illegible] యమదూతల [illegible] చేసి, నింద చేసినముగా [illegible] దేవుని [illegible] అని [illegible] అనిత్యమునించి కాలహరణచేయక భగవత్ స్మరణ చేయుడని [illegible] మహాభక్తులైన దేవుని [illegible] మరల [illegible].

167 [illegible]

1 వ్యాసులు [illegible] జయదేవులనియు,

2 వాల్మీకులు [illegible] తులసీదాసులనియు,

3 శుకులు [illegible] త్యాగరాజులనియు,

4. ఆచార్యులు మధుర బృందావనములందలి పూర్వకాలమందున
5 శివకృష్ణ పండరిపురములందు నామధేయములుండిరి. నింక మనకే ములు అనేకస్థలములు ననేక నామములతో నవతరించి తత్త్వ ద్యుత కృత్యములు పెక్కులు చేసి జనుల హృదయముల నావరించు కొని యున్న యజ్ఞానాంధకారములను తొలగించి ధన్యులుగా చేసి ధర్మ మును లోకమునందు స్థిరముగా నిలిపి పిదప భగవంతుని అనుగ్రహ మువల్ల వారి వారి నివాసస్థానములకు వెళ్ళిపోయిరి.

168 యుగముల పరిమాణము.

1 కృత యుగమునకు— పది యేడు లక్షల యిరువది యెనిమిది వేల సంవత్సరములు. (17 28 000) సం॥ లు.

2 త్రేతాయుగమునకు—పన్నెండులక్షల తొంబది యారు వేల సంవత్సరములు. (12 96 000) వ॥ లు.

3 ద్వాపరయుగమునకు—యెనిమిదిలక్షల యరువది నాలుగువేల సంవత్సరములు. (8 64 000) వం॥ లు.

4 కలియుగమునకు—నాలుగు లక్షల ముప్పది రెండు వేల సంవత్సరములు. (4 32 000) వం॥ లు.

169 ముక్తినిర్ణయము.

1 కృతయుగము నందలి జనులనేక వేలాది సంవత్సరములు పంచభూతములను ధరియించి అష్టాంగ యోగములను సాధించి అణి మాది సిద్ధులను గాంచి జ్ఞానులై ముక్తి ప్రయాణంతో ముక్తి నొందిన వారట.

2 త్రేతాయుగమునందు జనులు గొప్ప గొప్ప యాగము లనేక ములు చేసి ముక్తి కర్మమున పద్ధతి నొందినారట.

3 ద్వాపరయుగమునందు జనులు వలు మార్గములచే దానధర్మ ములు, తీర్థయాత్రలును చేసి, జన్మసాఫల్యమును గాంచినారట.

4 కలియుగమందు క్రీస్తుని మహాపాపులైన కోతులను కొందరి కేవలము, భగవంతుని గుణగణములను కీర్తించుటవలననే ముక్తిని బహు సులభముగా పొందిరని కొందరు భక్తులు కలియుగమునకు సమానమైన యుగము లేదని నిశ్చయించినారు.

170 రామాయణము.

1 పరస్త్రీల నపేక్షించకూడదని రామాయణము బోధించు చున్నది,

171 భాగవతము.

2 భగవంతునియందు నెల్లపుడును ధ్యానముగలిగి యుండవలె నని భాగవతము బోధించుచున్నది.

172 భారతము.

3 నీతిమార్గముగా ప్రవర్తించుటకును, భగవంతుని స్మరించుట కును అన్నదమ్ముల మోసపుచ్చుట యెన్నటికిగూడదని భారతము బోధించుచున్నది.

173 భగవంతుడు వైకుంఠమునందుగాని, లేక యోగిజనుల హృదయకమలములయందు గాని యుండడనియు, భక్తులచేత భగవన్నామ సంకీర్తన చేయుదురో యచ్చట ప్రకాశించునట్లు స్పష్టముగయున్నది. గనుక నటువంటి పరమాత్మునియొక్క అనుగ్రహ సంపాదనకు భగవంతుని జ్ఞానమువలనగాని, స్మరణవల్లగాని, భగవన్నామ పరవశులై యానందనృత్యము సేయుటవలన కనుగొనవచ్చును.

174 మరియొక్కటి, మొదటనైతే భగవన్నామమును చేయదలచి తంబూరయొక్కగాని, లేక మృదంగముయొక్కగాని, ధ్వనిని మొదట చేయుదురో యాధ్వనివినిన తోడనే భక్తులను కాపాడ భగవం తుండప్పుడు ప్రవేశించి కాపాడుచుండును.

175 ఉత్తమ భగవన్నామ కీర్తన చేయువారల అనగా, దేహము పులకాంకురంబులును నేత్రములందు ఆనందబాష్పంబులు రాలుచు గద్గదస్వరంబుగలిగి మైమరచి భగవన్నామకీర్తన చేయుచున్న సమయమున ఆభక్తవత్సలుడు నిలువబడి నృత్యము చేయుచుండును.

176 యిచ్చోటనైనను భగవత్స్మరణ చేయుచున్న భక్తుల నాడుగలు అస్మరణపనులకై వచ్చిన వారు అస్మరణవిని అందువలన గలిగే ఫలమును అనుభవించ నేరక అనాదిగావ్యమున భోగమువాండ్లు నాట్యమాడుచున్నయెడల (అశబ్దము విన్నమాత్రమున నే దీపమును నుంచి పతంగములు అనగా రెక్కలుగల మిడతలు వగయిరాలు భ్రమపడి నశించునటులనే) నాట్యముచూచుటకై వెళ్ళి మోహాంధకారములో ప్రవేశించి "కృతే కించిత్ భోగం భ్రష్టాకారత్వం" అనునట్లు, కించిత్ భోగము అనుభవించి, అందువలన కలిగినట్టి కష్టములకులోబడి దుఃఖించుచు కేగాని ముందువ్యాధిభజనవలన గలిగే ఫలమును అనుభవించకపోతిమని చింతించజాలరు. గనుకనే వారు లిట్టివారని గ్రహించవలెను— యిదిన్నీగాక గ్రామాదుల వీధులయందు భజనభక్తులు హరిస్మరణ గానవినోదములచే నృత్యము సలుపుచు ఆనంద భరితులై వెళ్లుచున్నయెడల అభజనభక్తులే యుందురు గాని మత్తయితరులు నెవ్వరు వారితో నుండరు. వారివెనుక భోగమువాళ్లు నాట్యమాడుచు వెళ్ళుచున్నయెడల నా. "పిలువనిపేరంటము" అన్న వచనము చొప్పున అభోగమువాళ్ల చుట్టు యెంతమంది జనం గుంగూడియుందురో చెప్పుటకలవిగాదు.

భగవానువాచ.

177 గీ॥ నాకు మేలుగోరు నాభక్తుడగువాడు
భక్తజనులకెన్న పరమగతియు

భక్తవత్సలుడనిన బిరుదొందు వెనువెంట
నీశ్వరుండెంత దయగలుడో కదా!॥

తా॥ సత్పురుషులైతే, ఇతరాపేక్షలేకనన్ను శరణుపొంది భజించుచున్నారో, అట్టి అచంచల భక్తులయొక్క యోగక్షేమములను వహించుచున్నాను. అని కృష్ణ పరమాత్మ చెప్పియున్నాడు,

178 భగవద్విలాసము,

1 భగవంతుని భక్తులెలాగున సాధించిన, తాను నాలాగు నాడుచుండును.

2 భక్తులు సంతతము, భగవంతునకు మేలుకోరుచుందురు. భగవంతుడు సంతతము భక్తులకు మేలుకోరుచుండును,

3 భక్తు డెక్కడకు బోయినా భగవంతు డక్కడకు బోవుచుండును.

4 భక్తుల హృదయము భగవంతునిది, భగవంతుని హృదయము భక్తులది.

5 భగవంతుని భక్తులెరుగుదురు, భక్తులను భగవంతు డెరుగును. గనుక విచిత్రముగా గొనియాడేవారి చిద్విలాస మునే అనంతమే మనవచ్చును. చెప్పతరముగాదు.

6 ఒకభక్తుడు యింకొక భక్తునితో చేరుటవలన నిరువురు ముఖ్యముగా భగవత్కథలను తెలిపించుకొనుచు కాలక్షేపము చేయుదురు. ఒక్కరినొకరు వదులుటకు సమ్మతింపరు.

7 తాబేలుపిల్లలు వేనవేలు సంవత్సరములు నీటియందున్నను, తనయందుండు జ్యోతిగలదివ్వెను పోగొట్టుకొనదు గనుక అట్టిజ్యోతి కంటె అధిక పవిత్రుండైనట్టి భగవంతుని స్మరించినభక్తుల ముక్తి పొందగలరు, పరమపదమునే హస్తములో నిక్కముగాగలదు. ఇట్టి

మరగియుండు. వశించి ముక్తి సాయుజ్యము నందు ననిర్ధారత్ వైకుంఠ వాసులై యుందురు. బ్రహ్మైశ్వర్యముగా వైకుంఠ మున్నభాగము.

179 ఈపరి పూర్ణాఖండ రహస్యమును తెలిసికొన్న వారు ఇందు చెప్పబడిన పూర్ణఫలమును పొందగలరు.

180 ఇంతటి తప్పులు మన్నించ పండితులు ప్రార్థితులు.

181 ఓం శాంతి శ్శాంతిః

182 పరిపూర్ణము ముగిసెను.

యర్రా రామస్వామి దాసు.

హెడ్ మజుందార్

ఆలకట్టుతోట

రాజమండ్రి.

శ్రీ బ్రహ్మజ్ఞానానందము

వేదములు మొదలైనటువంటి వాటివివరణములు.

183 పైనిచెప్పబడిన నాలుగువేదములలో శ్రేష్ఠమైనది సామవేద మనబడును. యిందులో 4 మహావాక్యములు, 3 కాండములు గలవు. ఇదిగాక 6 శాస్త్రములు, 18 పురాణములు భాగవతం, భారతం, రామాయణము, చౌషష్ఠిభాషలు, మన్వాదిధర్మశాస్త్రములు, శిల్పిశాస్త్రము, కోకశాస్త్రము, సాముద్రికము, యింద్రజాల మహేంద్రజాల గోకర్ణ గజకర్ణవిద్యలు, అరువదినాలుగువిద్యలలో శ్రేష్ఠమైన అధ్యాత్మవిద్యయును, బ్రహ్మవిద్యయును. ఆరువేదాంగములును అనగా (1) శిక్ష, (2) వ్యాకరణము, (3) ఛందస్సు (4) నిరుక్తము (5) జ్యోతిషము (6) కల్పము ఇవి ఆరువేదాంగము లనబడును. ధర్మవేత్తలు చెప్పబడిన ధర్మశాస్త్రములు, మీమాంస శాస్త్రములు, వైద్యశాస్త్రములు, మనువు చెప్పిన భక్తిజ్ఞానభావములు, తర్కశాస్త్రములు. బ్రహ్మతత్వవిచారణరూపమగు వేదాంతశాస్త్రములు, ధనుర్వేదము ఆయుర్వేదము గాంధర్వవిద్య అర్థశాస్త్రమగు నీతివిద్య అనీతివిద్యతో సహాయముగానుండెడి నీతిశాస్త్రములు ద్వైతము విశిష్టాద్వైతము అద్వైతము ఉపనిషత్తులు 28 అంగములు. సప్తకోటి మంత్రములతో అనంతనామములు పంచముద్రిలు త్రివిధదృష్టులు ప్రాణాయామ లక్షణము అంతఃప్రాణాయామ లక్షణము. సమాధిలక్షణము సులక్షణసారము జపతపములు తపోయోగములు

వైరాగ్యములు వేదాంత సంస్కృత చాత్రిక, ఆంధ్ర వ్యాకరణ కవ్య కన్నడ గాతభాషాంతర్యాది శాస్త్రములు సనాతనిగల కరణములు చరిత్రములు కథలు ఇట్టి మొదలైనటువంటివిద్యాలాగలవు. ఇవి సాధించుటకు గ్రంథస్థధర్మమార్గములలోనున్న, మానవులకు అలవి గాదు. కనుక ఈగ్రంథములోనున్న జ్ఞానమార్గములను మొదటగా గ్రహించవచ్చును. మరియు, ఇందున్న మంత్రములను పఠించుటకై పూజాసమన్వితములు మొదలైనటువంటివి చేయుటకై మూడుకాలములు గలవు. అనగా ఉదయం, మధ్యాహ్నము, సాయంకాలము, ఇవి భగవంతుని స్మరించుటకై ఉచితకాలములగును. ఈత్రికాలములయందు అనగా ఈమూడుకాలములలో త్రికరణశుద్ధిగా అనగా, భగవంతుని స్మరించునపుడు ఇతరితలంపులు మాని అనగా వ్యవహార వ్యాపకములను మనస్సునందు రానీయక వాక్—వాక్—ఇస్త్రాన, నామముగా ఈగ్రంథమునందున్న మంత్రములను మనస్ఫూర్తిగా స్మరించినయెడల అధికఫలము గలుగును. ఇంతకంటె మరియొక ఫలము వేదములయందు వెల్లించి వెదకిచూచినను లేదు.

184 ఈగ్రంథమును బాల్య, యౌవన, కౌమార, వార్ధక్యములుగల పురుషులు, స్త్రీలు, వారివారి కరమున (అనగా చేతియందు) నుంచుట మహా ఉచితమగును.

185 మరియు బంగారువస్తువులలో వజ్ర, వైడూర్య, గోమేధిక, పుష్యరాగ, మరకత, మాణిక్య, నీలములు మొదలైనటువంటివి స్థాపించినటువలె ప్రపంచ సృష్టి, సాంఖ్య, తారక, అమనస్క, పరిపూర్ణములలోనున్న అమృతగుటికలతో సమానమైనటువంటి వాక్యములను చదివి వారిమనస్సునందు స్థాపించుకొన్నయెడలనై కుంఠపదవి పొందుటకు సందేహము లేదు.

186 ఈ బ్రహ్మజ్ఞానానందమును భక్తి శ్రద్ధలతో చదివిన వారును విన్నవారును జగద్గురుని కటాక్షంబున ముక్తిఁజెందగలరు. (ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.)

గ్రంథరచన కిదియే ప్రథమప్రయత్నము గనుక ఇందలి తప్పులు మన్నించవ పండితులు ప్రార్థితులు.

యర్రా రామస్వామి దాసు

పెన్షన్ జమాదార్.

ఆలకట్టు తోట

రాజమండ్రి

ప్రపంచ సృష్టికర్తయైన

ఈశ్వరునకు

నమః నమస్కారము.

7 వ పీఠిక

6 వ ప్రకరణము

శ్రీ గ్రంథ ప్రారంభః

నిరామయుని విజ్ఞప్తి.

—:(o):—

188(1) శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకా శ్రీకృష్ణమూర్త్యా ర్త్రకా హిరణ్యాక్షుని వధించి ప్రహ్లాదుని కాపాడిన మహాత్మా(2)నిత్యశివ లింగమును పూజ చేసిన మార్కండేయునికి యముని పాశమును ఖండించి యున్నట్టు 16 సంవత్సరముల చిరంజీవిబాల్యునిగా యుండునట్లు వర మిచ్చిన దాతవుగావా (3) అశ్వమేధయాగములో అనాగుడైన శ్రీ రాములవారి పాదస్పర్శ తగిలినంతమాత్రమున శిలఅనగా రాతినుంచి శాపవిమోచనమై వెడలిన మునిభార్యఅయిన అహల్యకు మోక్షమి చ్చిన శ్రీరాములవారవుగావా(4)ఆనాడు రామ,లక్ష్మణ,సీతామూర్తుల్లియూ యూశీతమ్మ ముగ్గురు వనములో శబరిదెచ్చిన యెంగిలిపండ్లను భక్షిం చి ఆశబరికి నేమోలదానికి మోక్షమిచ్చిన శ్రీరాములవారవుగా వా(5) రావణాసురునిజంపి శరణుజొచ్చిన విభీషణునకు పట్టము గట్టి ఆరావణ కుంభకర్ణాదులతో యుద్ధములో జచ్చినవారందరికి మోక్ష మిచ్చిన పదునాలుగు లోకములకు కర్తవైన శ్రీరాములవారవుగావా (6) కౌరవయుద్ధములో అర్జునునకు రథసారథివై యున్నదమున్ను భా గము నివ్వక లోభగుణముగలిగిన దుర్యోధనునితో సహా యుద్ధ ములో చనిపోయినవారికి మోక్షమిచ్చిన [శ్రీకృష్ణమూర్తివిగావా.

(7) ఘోరారణ్యములో ... భారతపుగావా? (8) పంచపాండవులకు ప్రాణ దాతయై హాలాహలమును ద్రాగిన మహానుభావుడవుగావా? (9) అనాథుడైన ... మానవమునొసఁగిన పరిభ్రుడవుగావా? (10) ధర్మరాజునకుపదేశమి చ్చిన భీష్మునకు, శుక్లపక్షములో మోక్షమిచ్చిన శ్రీకృష్ణుడవుగావా? (11), కావుకావుమని శరణుజొచ్చిన గజేంద్రుని గాచి రక్షించిన ధారివిగావా? (12) ద్రౌపదీ ... నకు మాయమైన ... అక్షయము ... విదురు నింటఅన్నపానాదులు భక్షించినకృష్ణమూర్తివిగావా (13) అనాథుడ వారిని బంధించినపుడు సహాయము చేసినదరిపివ్రై ప్రేమ తోడున్న శ్రీరాములవారవుగావా? (14) నీతో విద్యార్థిగాను న్న కుచేలుడు నీవున్నస్థానమునకు పోవునప్పుడు కుచేలునితో సమ్మతముగ కమని అనతిచ్చినవారము ఆకుచేలుడు స్వస్థానమునకు వెళ్ళి దా రాపుత్రాదులతో మిక్కిలి పేదరికముగా నుండినప్పుడు. భార్య. నాథా! మీ బాల్యస్నేహితుడు కృష్ణుడు ద్వారకకు ... అతనిచెంత కేగిన మనదారిద్ర్యము నశించుననితోచుచున్నది. అట్లు చేయుమని చెప్పగా మిత్రదర్శనమునకు వెళ్ళునప్పుడు రిక్తహస్తములతో వెళ్ళరాదని భార్యయిచ్చిన గుప్పెడటుకులు బట్టచెంగున మూటగ ట్టుకొని కుచేలుడు ద్వారకాపురము చేరి కృష్ణుని దర్శనము చేయగా కృష్ణుడు ... పెండ్లియైనదా? భార్య గుణవతియేనా! పిల్ల లుగలరా! మనము గురుసన్నిధానమున్ననాటి చేష్టలు జ్ఞాపకమున్నవా!" అని క్షేమసమాచారములు అడుగగా కుచేలుడు పెండ్లియైనది పిల్లం డ్రున్నారు. భార్య గుణవతియే! బాల్యావస్థయందలి జ్ఞాపకము న్నదని చెప్పెను. మిత్రుడా! ... నాకేమైనా తెచ్చితివా! అని అడిగి బట్టచెంగున నేదో మూటయున్నది అని చూచి అటుకులున్నవని విప్పి గుప్పెడు తీసి నోటి లో తినబోగా, రుక్మిణి, నాథా! (తనాన్యముగా) ... తినవ

[illegible] అని చెప్పగా కృష్ణుడు [illegible] [illegible] అని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గావా?—

దశావతారములు.

(1) మత్స్యావతారమున [illegible] సోమకాసురుని జంపి వేదములను బ్రహ్మదేవున కిచ్చి, దేవతలను రక్షించిన కృష్ణుడవుగావా? (2) కూర్మరూపముఁ బొంది దేవదానవులు [illegible] సముద్రమును మథించునపుడు దేవతలను సంతోషపరచిన కృష్ణుడవుగావా? (3) వరాహరూపముఁ బొంది [illegible] సముద్రమునందున్న భూమి నెత్తినట్టి యజ్ఞవరాహమూర్తివి గావా? (4) నృసింహరూపమునొంది హిరణ్యకశిపుని గోళ్లచేత జీల్చి భక్తుడగు ప్రహ్లాదుని రక్షించినట్టి నారసింహ రూపుడవుగావా? (5) వామనరూపము నెత్తి [illegible] తన విశ్వరూపము చేత మూడు లోకములను ఆక్రమించుకొని బలిచక్రవర్తిని అణచి దేవేంద్రుని రక్షించినట్టి వామనరూపుడవు కృష్ణుడవు గావా? (6) పరశురామావతారము నొంది జమదగ్ని మహర్షి గర్భమందు పరశురాముడై పుట్టి రాజుల నిరువదియొక్కమార్లు వధించిన క్రోధరూపుడైనట్టి పరశురాముడగు కృష్ణుడవుగావా? (7) శ్రీరామావతారము నొంది దశరథుని గర్భమందు శ్రీరాము డనెడి నామమున జన్మించి దేవశత్రువగు రావణాసురుని సంహరించినట్టి శ్రీరామరూపుడగు కృష్ణుడవుగావా? (8) బలరామా

అవతారము పొంది రోహిణీదేవి గర్భమందు బలరాముడవతరించి నాగేటిని రోకలిని ఆయుధములుగా ధరించి యోగరూపుడైనట్టి బలరామరూపధరుడు కృష్ణుడవుగావా? (15) కృష్ణావతారము నొందియా యాదవకులమందు శ్రీకృష్ణుడుగా దేవకీదేవిగర్భమున బుట్టి సకల రాక్షసులను దండించి అర్జునునకు సారథివై సకలరాజులను సంహరించి కౌరవులను జంపి భూభారమును పోగొట్టినట్టి కృష్ణుడవుగావా? కలియుగావసానము పొంది కలియుగాంతమునందు ధర్మమార్గము ప్రవర్తింపజేయుటకొరకు కల్కిరూపమునొంది గుఱ్ఱమునెక్కి సకలమ్లేచ్ఛులను సంహరింపబోయెడి కల్కిరూపుడవు కృష్ణుడవుగావా? (16) ఈ అవతారములన్నియు నీయొక్క అంశ (కళ)గా ఉద్భవించిన వారికి నీవు తోడుగానుండి వారి కార్యములను నెరవేర్చినవాడవుగావా! ఇట్టి తెలియని జనులు (జననమరణాదివికారములు లేని వాడవు, సర్వలోక స్వరూపుడవు) నీవుద్భవించినావు అని పలుకుదురు.

అనాదికాలము నుండి ముక్తిని సత్యచంద్ర తేజోమయమైనట్టి చక్రముతో ఖండించి అసురులకు మోక్షమిచ్చిన ప్రభుడవుగావా! (17) కృతయుగ, త్రేతాయుగ, ద్వాపరయుగములలో, మిక్కిలి క్రమముతో అనగా జనులు పంచముద్రలు అష్టాంగయోగములు అణిమాదిసిద్ధులనుగాంచి గొప్పగొప్ప యాగములనేకములు చేసి భూప్రదక్షిణములు తీర్థయాత్రలు చేసి జన్మరాహిత్యమును గాంచినారట. (18) కలియుగమునందు ఈ వైదికదారాహించిన క్రియలను కొందరు కేవలము భగవంతుని గుణగణములను కీర్తించుటవలననే ముక్తిసులభముగా పొందిరనికొందరు భక్తులు కలియుగముతో సమానమైన యుగములేదని నిశ్చయించియున్నారు. (19) మహర్షి ఈగ్రంథమునందు ముద్రించిన మంత్రములోని వస్తోటమంత్రకములలో ప్రకాశ

స్థితవని వేదములుఘోషించు చున్నవి. ఈ గ్రంథములు మంచి మహామహా కొవ్వలి వస్తువు వరకన్నందన సిద్ధపురుషార్థ నారదాదులు, మునులు, యోగులు, సురలు, కిన్నర కింపురుషులు, దేవతలు, మొదలైనట్టివారు కొనియాడినారట. (20) గాన నీవు స్త్రీలుగను కంట మజ్జోభిముత్యాన్న నందిగాం తులశమ్మగారికలస్వప్నోపదేశముచ్చు బ్రహ్మజ్ఞానబోధను నాగముగ్రియుంచచేసి మరియున్ను—సమస్త శక్తి స్వరూపములవల్ల— శారద, శ్రీలక్ష్మి, సావిత్రి, భారతి, వాణి, ఇత్యాదులైనట్టి వంటి నామములుగల సరస్వతీదేవిని నావాక్కు యందు నిలిపి ఈ కలియుగమునందున బ్రహ్మజ్ఞానానందము నీ గ్రంథమును సంపూర్తిగావించచేసి ప్రచురింప చేయించిన మహానుభావా! (21) ఈ గ్రంథమును చదివి తరించినను పొందినవీళ్ళ స్త్రీల అంత్యకాలములోనీళ్ళనులను పంపి వారిజనములన్నును నాయావనముగారక్షించుకొని బ్రహ్మైక్యమునగా వైకుంఠము చెందించుటకై మిక్కిలి వినయముతో నా అంత్యకాలమువరకు పూర్వజన్మ ప్రారబ్ధకర్మము లనుభవించుచు త్రిలోకముననుగ్రహించు శ్లో॥ "సర్వేశ్వరీ" మమ్మునియుండుటవలన నీవాక్కుననే ప్రధానమైన దైవముని సమస్త త్రికరణశుద్ధిగా అత్యంత నిశ్చలభక్తితో నిన్ను ప్రార్థించుచున్నాదను.

189 నాకుజ్ఞానోపదేశమిచ్చిన గురువుకందుకనోభవానాద్రిన

గం తులశమ్మగారికి—నేను—సదా—కృతజ్ఞురాలనై యున్నాను మరియున్ను— ఈగ్రంథములోనున్న జ్ఞానమార్గము గాక, చరిత్ర, ధర్మముల యందున్ను, పునర్జన్మ, ప్రారబ్ధకర్మముల యందున్ను, పుణ్య, పాప, కర్మముల యందున్ను, వేదాంత వాక్యముల యందున్ను, ఇంకా అనేక సాధారణమైన, వాక్యములయందున్ను, ఈగద చదివటానికి సంవత్సరములనుండి, శ్రీకు చెప్పుగాని—నా చేత తెల్లముగా—తెలియవచ్చి నయమునా మార్గమా శక్తము,

మస్తు మకేదార్ నందిగాం రామస్వామి నాయుడుగారినిన్నీ, అద్భుత ప్రియమతిన్నీ, శ్రీకృష్ణరాయడుగారు [illegible] సాధించిన ప్రకారం వారిద్దరూ గోపదేశమిచ్చిన శ్లోకాలకు గల గురువగుతుంగ్రామద్మగారిని [illegible] ఏమని గొనియాడ్నగలను. ఇందుకొక స్మృతి:—

100 శ్లో॥ గురుమూర్తింసదాధ్యాయేత్। గురుమంత్రం సదా జపేత్। గురువేదశ్రుతి వాక్యవత్॥ తా॥ గురుమూర్తిని సదాధ్యానించుడు। గురుమంత్రమును సదాజపించుడు అన్నాడను.

101 ఇందలి తప్పులు మన్నింప పండితులు ప్రార్థితులు.

102 గ్రంథపూర్తి యగినది.

శుభం.

ఉప్పల రామస్వామిదాసు, కూచిపూడి జమీందార్, అంకె [illegible] ట,, రాజమండ్రి.

---

103 బ్రహ్మానందము.

సంపూర్ణము.

104 ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

---

195 ఈ గ్రంథమును

అచ్చువేయించి

పూర్తిగావించి

ప్రకటింపం జేయించినట్టి

శ్రీ కృష్ణదయకు

నమోనమస్కారము.

106 జ్ఞానకళింగనగల సుబ్బమ్మకును శ్రీభద్రరాజైన వందినాం తులశమ్మగారును గ్రంథమునకు మిక్కిలి తోడ్పడిన వారగుటచే వారి నిర్ణయము వలన ఈ గ్రంథము సంపూర్ణమాయెను.

వి క్రే త లు.

యుద్ధా రామస్వామిగారు, పెద్దాపురం జమీందారు

ఆలమూరు తాలూకా, రాజమండ్రి.

ఇ ట్లు.

జ్ఞానకళింగనగల సుబ్బమ్మకును శ్రీభద్రరాజైన

వందినాం తులశమ్మగారు

ఆశ్రిత.

ఈ గ్రంథమును చదివినవారును, వినువారును, సకలైశ్వర్య సామ్రాజ్యపదవులను బొందుదురు. గా౹ (గురువాక్యము.)

సమాప్తము.

పరిపూర్ణము యొక్క ముఖ్యలక్షణము

1 వ్యాఖ్యానములు [illegible] గోచరము కానిదనియు, మనో వాక్కులకు [illegible], [illegible] [illegible] చెప్పబడినది [illegible] మాటలకు పరిపూర్ణ ముకందను. నానుమాటములతో గూడిన ప్రకృతి యొక్క పరిపూర్ణము [illegible] వివేకమును, యుక్తిని వదులుము.

2 అపరోక్షము, నిరావరణమని రెండుగలవు. అపరోక్షమునే వ్యాఖ్యానమనియు, నిరావరణమును పరిపూర్ణమనియు మహాత్ములు చెప్పుదురు. అపరోక్షము వ్యాఖ్యానములకు గోచరముగా నుండును. నిరావరణము వ్యాఖ్యానములకు గోచరము కానిది. మనోవాక్కులకందనిది. [illegible] మని అజ్ఞానమువలన నిరావరణమను పరిపూర్ణమును తెలిసికొని అదే అపరోక్షమును పొరబడుదురు.

3 పరిపూర్ణము [illegible] [illegible] తెలుపుట. [illegible] [illegible] బడదు. [illegible] వలన [illegible] దానిని [illegible]. [illegible] దూషించినను [illegible], [illegible] [illegible] పలుకరు. [illegible] పరిపూర్ణము [illegible]. [illegible] [illegible] [illegible] [illegible].

4 జననమరణములు లేని పరిపూర్ణము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పరిపూర్ణము [illegible] [illegible] [illegible].

5 ఏపరిపూర్ణమైతే శరీరమెల్లను వెలుపల బట్టబయలై వ్యాపించి యున్నదో ఆపరిపూర్ణము ప్రపంచముయొక్క లోపలను వెలుపలనుండి యున్నదని తెలిసికొనవలెను. పరిపూర్ణజ్ఞానము తెలిసినపిదప, శరీరప్రపంచములు రెండును లేకపోవును.

6 పూర్ణానిదైన పతివ్రతకు మాంగళసూత్రమెట్లాగు ప్రధాన భూషణమో అట్లే పురుషులకు స్త్రీలకు పరిపూర్ణజ్ఞానమే ఉత్తమ భూషణము.

7 ఈ శరీరమునకు నవరంధ్రములు గలవని పిండోత్పత్తిలో తెలియజేయబడినది. అవిఅనగా ముక్కురంధ్రములు 2, నేత్రరంధ్రములు 2. చెవిరంధ్రములు, 2, నోరు 1, గుదరంధ్రము 1, మర్మస్థానము 1, వీటిలో నేత్రరంధ్రములు రెంటికి నాలుగు తుల్కలు. అనగా పోరకుల్లా—అనగా—కండ్లకు నాలుగుమారులు రెక్కలువలె గలవు. వాటిలో మొదటిది యెఱ్ఱది అనగా, కంటిరెప్పలు రక్తనాళము లోనుకలమున యెఱ్ఱఘాతలు. రెండవది తెల్లదిఅనగా కంటిపాపున నుండు తెల్లపొర. మూడవది నీలవుగుడ్డు. నాలుగవది, నలుపుగుడ్డులో నల్ల దానిఎదుట ఏవస్తువుకనుబడినను ఆవస్తువే కనుబడును. ఆకృతి అద్దమువంటిది. ఈనాలుగింటికి పైనను౦డు నాళమునే వివేకములో చేరక దృష్టి(చూపు)ఈదృష్టియందు పొందుచుండును. అవాంగ్మన— గోచర— అనిరుక్త—ముక్తకాంత— అముక్తకాంత—శక్తి— [illegible]— పేరులు [illegible]యున్నది. ఇది మహా రహస్యమైనవస్తువు—ఈగుట్టు కనుగొనుటకు ఎవరి శక్యము గాదు. సద్గురువు వలన [illegible]

8 వైరాగ్యాభ్యాస[illegible] శక్యమవ్యక్తంబైనదియు [illegible] [illegible] నామమనదియు [illegible] అత్యంతమైన[illegible] [illegible] చెప్పుదురు. [illegible] వచనీయము గాదు. [illegible]

నదుఛు ప్రకృతమైయున్నదం. పెనుమాయయని తెలిసికొనుము. [illegible] నమ్మాయ లోకమునంతటా వ్యాపించియున్నది. [illegible] చిక్కుకుము.

9 పరిపూర్ణమునిర్ణయము. పరిపూర్ణమునందు మాయలేదు. ఈ మాయ చిత్రముగా నుండలేదా! మాయయొక్క పుట్టినిల్లు. మాయ తప్ప యింకేదియు నెరుగజాలదు. తనమూలమును తెలియగలిగినప్పుడు, తానే మాయమైపోవును. ఈమాయ పోవశాతురియన [illegible] మునందు కూడియున్నది. మహాత్మ్రియనేమ్మాత్రముతో ఆమ్నాయము పారవోలుము.

10 దేవుడెట్టివాడో నీకు తెలియదు. నీవు ఎట్టివాడవయినది నీకు తెలియదు. ఈగ్రంథమును తెరచి దేవుని చూడుము. నిన్ను — [illegible] చూడుము.

11 ప్రకృతిద్వయంబొకటి, పరిపూర్ణమొకటి, రెండుగలవు. ఈ రెంటిభావము దెల్పినవారే సద్గురువులు.

12 ఈగ్రంథములోనున్న గ్రంథ ప్రభావములో చెప్పిన ప్రకారము, పరమపదము, బయలు. గుహ్యగుహ్యము, అనంతము, గోప్యము, పరమాత్మ, పరిపూర్ణము, అచలము, యింకా ఉండబట్ట [illegible] నామములు, బయలునకు పర్యాయనామములుగా గ్రహింపుము. పర్యాయ నామములనగా క్రిందనైన కల్పిత నామము లనబడును. వీటిని [illegible] బుద్ధితో నెఱింగి అవివేకమును వదలిపెట్టుము. నామరూపము [illegible] — మరపులు లేనిదియైన యుత్కృష్టవస్తువే పరిపూర్ణము.

13 లోక పెనుమాయ అనగా (పెనుభూతము ప్రకృతిద్వయము) బ్రహ్మాదిదేవతలు గొరకబద్ధుల [illegible] జనావళి సద్గురువు పరిపూర్ణబోధవలన విడిచి [illegible] పరిపూర్ణమును పొందినపుడు [illegible] తనకుతానుపారిపోవును. [illegible]

సద్గుణ స్వరూపులైన ముముక్షువులగుదురు. ఆట్టి ముముక్షువులు అంత్యకాల ములో బ్రహ్మోపాసన — పునరావృత్తి లేక, బ్రహ్మసాయుజ్యము నొందుదురు. పరిపూర్ణమును సేవించని మూఢుల, జనన మరణములు కలుగుచునే యుందురు. కనుక పక్షములను వదలి రాజయోగానందమునే, బ్రహ్మజ్ఞానమును సంపాదించి సద్గురువు కటాక్షమువలన పరిపూర్ణము నొందుము.

14 కనుక ముఖ్యముగా బ్రహ్మజ్ఞానమునకు పాటుపడవలెనని సర్వ తులగుదు.

15 ప్రకృతి ద్వయమునకు అనేక అర్థములు గలవు — ప్రకృతి అనగా — మాయా — ప్రధానము — శరీరము, మూలము లేనిది. ప్రకృతిద్వయమనగా రెండు చేతనది. త్రయరహితము.

16 పరిపూర్ణమూర్తికి గల అనంతనామములు "బ్రహ్మాయనే" కల్పితనామము అని అర్థమగును.

17 శ్రుతి॥ "నామరూపము లేనిది. అది నాశమున్నది గానిది." అను శ్రుతినిబట్టి ఆదిని నామరూపము లేనివస్తువగా నుండెను. నాశము కానిది.

18 పరిపూర్ణమూర్తియొక్క పుట్టుకను పరిపూర్ణము తప్ప ఇంకెవ్వరూ తెలియజాలరు.

19 శ్రుతి॥ స్వయంభూ స్వతస్సిద్ధః అను శ్రుతిని బట్టి బ్రహ్మ స్వయముగా తనకు తానే పుట్టినది.

పరిపూర్ణబోధను

సమాప్తము.

20 ఈ ప్రపంచమునందున్న భక్తులలో కొందరు విగ్రహారాధనలయందును, కొందరు ముందున్న వారిని [illegible] కొలుచుట యందును, కొందరు ఆకాశమునందును, సముద్రమునందును, గంగాది నదులయందును, అగ్నియందును, [illegible] సాగించిన [illegible] పాలు పోయుటయందును, కొందరు గారడీ [illegible] మొదలగు యోగములందును, నవమాంసభక్షణ [illegible] దశవిధ నాదములయందును అనగా (1) ఓం అనే ప్రణవనాదము (2) భ్రమరమనే తుమ్మెదనాదము (3) ఘంటానాదము (4) శంఖనాదము (5) వీణానాదము (6) తాళనాదము (7) వేణునాదము (8) భేరీనాదము (9) మృదంగనాదము (10) మేఘనాదము అనెడి నాదములయందును, ఇట్టి దశవిధ నాదములను వివిధములుగా భక్తులు వారివారి అనుభవస్థితిని ఏర్పరచియున్నవాటి నాదములందున్నారు, కొందరు పంచముద్రలయందును అనగా (1) ఖేచరి (2) భూచరి (3) మధ్యచరి (4) షణ్ముఖి (5) శాంభవి అనెడు పంచముద్రల యందును, ఇట్టి పంచముద్రలను వివిధములుగా భక్తులు వారివారి అనుభవస్థితిని ఏర్పరచియున్నారు. ముద్రలయందును కొందరు వివిధములైన [illegible] వ్రతములయందును పొద్దాంటిపూట ఉపవాసములయందును, వాయుభక్షణయందును, ఫలకందమూల పదార్థముల భక్షణయందును, చెట్ల ఆకుల భక్షణయందును, కొందరు పాలు, పెరుగు, పండ్లు, ఉడికిన కాయల ఫలహారములు మొదలైనటువంటి వాటియందును బుద్ధినిలిపి ధారణచేసి యుందురు. అనగా మీర దేహము కుదించునటువంటి ఫలమూలమే ఓం అనే ప్రణవనాదమును భ్రమరమనే తుమ్మెద నమ్మినటువంటి [illegible] మున్నదు.

21. కొందరు కష్టములయందును అనగా నేత్రముల ప్రక్కలను ప్రత్యేకించి కోణాలుగల ప్రదేశమునుజూచి యుక్కడయుండు బ్ర యలును కనుపించుచు దీనగా బ్రహ్మమనుచూచుచుందురు. ఇట్టివి అనేక కష్టములకు చెప్పియున్నారు. వీటియందు శరీరకష్టమనుభవించడమే కాని ఫలములేదు. ఇవిఅనుభవములోకి తెచ్చినవారు అనిత్యము లనిచూచి పరిపూర్ణబోధలోకి ప్రవేశించియున్నారు.

22 కొందరు ఆత్మసాక్షా అనుభవమానగా—ఆత్మనుదెలుసుకొనుటయే మోక్షమందురు. కాదు, తత్వజ్ఞాన లనబడుదురు.

కొందరు తన్నుదా దెలుసుకొనుటయే మోక్షమని చెప్పుదురు. కాదు, ఇంద్రియజ్ఞాన అనబడుదురు.

23 ఈబోధలన్నియు గురుకయని దెలుసుకొనుము. ఇవియన్నియు గణక్రమ—గోకర్ణ—యింద్రజాల—మహేంద్రజాల—గారుడతంత్రములు—మాయా—మహిమలు—మంత్రమనే జాలవిన్యాతంత్రమనే మాయ—వీటివలన మోక్షము తెంపనేరదు. ఈబోధవలను నమ్మకుము.

24 ముందుచెప్పినటువలె గురుకవలన పరిపూర్ణబోధ సద్గురువులవలననున్ను వారుచేసిన పరిపూర్ణ గ్రంథములను చూచి నమ్మము పొందుము. ఈగ్రింద నుదాహరించిన ఇతిహాసములను చూడుము.

25 "పద్యం. చూపుచేతను రూపముల్ దోచుచుండు। చూపులోకల రూపము పోవయునదు। చూపులేవట్టివారలు మదనులర యీ" అనుటన్ను—చూపే—గురుక—గురుక అబద్ధము—నిజము పరిపూర్ణము గాకున పరిపూర్ణమును ఈగ్రంథములో అనువన్నములో నున్న పంచాక్షరి—ద్వాదశాక్షరి, అష్టాక్షరి—షోడశాక్షరి—అనే మంత్రములను పఠించక తేరుము—త్రిమూర్తులు ఓ

కేవలీపూర్ణపదవి పొందగుదుము — లేదా మరుకటి మరల [illegible]
యుండా మానవ్యాస దీక్షవహించినంత [illegible] [illegible] గుణము.

26 కందార్థము. గురునాథ! నీకెందుకు [illegible] నిపాక! కవిరాదు.
వినరాయుడయ్యా, నీనామ్యపదేశ్యము! యేపాత్రవర్తేవిరోధ! మరింత
నీకు, సాధనలంతయునటికి తెరాతు! యేసాధ! [illegible] యేనామ్య[illegible]
పాసకేవలిదేశి పరిపూర్ణబోధ చేసి నీకు, సాధనలందుకు తెరాకు. అను కందార్థము చెప్పిన పైని ఉపదేశించిరి యోగములు
మొదలయినటువాటివలన ఉపయోగములేదని అనుభవజ్ఞానులు చె
ప్పియున్నారు. గనుక తోలుత, సాంఖ్య, తారక, అమనస్క యోగ
ములు ఈగ్రంథమునందున్నవి. వాటినిచూచనగా పాఠకులు అనగా
బాగ తెలుసుకొని — తేలిన పరిపూర్ణబోధకూడా ఈగ్రంథ
మును సమనరించి అనుభవముతో నిశ్చయించుకొనుము. కాదు, వివర
భేదము లేకయుండు పరిపూర్ణబోధ ఈగ్రంథమునందు [illegible]
బాగుగా గ్రోలును. ఇదినిశ్చయము. ఈగ్రంథమునందు యేనంగతిన్ని
గూఢార్థముగా తెలియచేయలేదు. గూఢార్థముగా రహస్యము
మరిన్ని తెలిసి తెలపవట్టే అనికూడా అర్థమగును.

27 పద్యం. కర్తచేతను కర్మయు గలుగుచుండు। కర్త
కర్మకర్మేండుగాదు కాదు। ఉత్తరములందు [illegible], కర్త లేదు
కర్త లేకున్న కర్మముల్ తొలగిపవారు।

28 తా॥ మొదట, చూపే, కర్తయని అర్థమగును.

29 కందార్థము — పంచాక్షరములుగల పదమ్ముల [illegible]
మరిగి నన్నుదక్కవచే, పదియారక్షరములుగల "దధమెట్టిరో తెలి"
సని యడుగ చేవద్దురు। ఈరెండెటిగినవారే ధీరుడు" అనుసర్వ
తా॥ "కందార్థ" అను అయిదక్షరములతోగూడిన నిర్మల
మయిన [illegible] [illegible] [illegible] [illegible]

శ్రీ గురుచరణ మంత్రము ఈరెంటి శబ్దార్థములను జెప్పిన యాతడే సద్గురువు. పరిపూర్ణమైన గ్రంథమును ఇట్టి సద్గురువువలన పరిపూర్ణగోష్ఠి యెఱుంగవలెను.

30 క్రమ. మనోవాక్కులకు రెండక్షరము. మొదటి మంత్రము భావము. ఈ భావమందు తెలియగలిగిన ప్రత్యక్షమనేమము

2 ఆదిమధ్యాంతములు లేనిదే ద్వాదశాక్షరీ న్యాయము. ఆ ముఖ్యము తెలిసి నిలచిన వేదసారార్థము. సూ॥

3 గురూపదేశము తెలియచేసే షోడశాక్షరీభావము. ఇది యుండబోయిన యోగము దీనిపోగితే నిర్వాణము. సూ॥

4 ప్రపంచమునకు అంటనటువంటిదే. పంచదశాక్షరీ భావము. కల జగముల్లో నిండియున్నట్టు గాలిపోవు న్యాయము. సూ॥

5 స్థిరముగను పట్టనియ్యగవలెను. జనన మరణములున్నవి. గురు కరుణచే [illegible] జనన మరణములు లేవు. సూ॥

31 వా॥ పీటిలన్నియు అమనస్కములో నున్న మంత్రము భావములో దరచిచూడవలె.

32 క్రమ. అనాది జములకు అచలభావము. సూక్ష్మమార్గమై యున్నది. ఈసారము తెలియనివారికి చాలగాఢగా యున్నది. సూ॥

2 నిత్యమై యున్నది—దీని నెన్న శక్యముగానిది. సత్యవంతుల కెవ్వరికి నుండుది. నిత్యపదమై యున్నది. సూ॥

3 రెంటిని నిండున్నది—రెండుండినప్పుడు యున్నది. ఈ రెండు జరిగినను—ఆదరగ లోపల దండిగా నిలచున్నది. సూ॥

4 తెన్నివచ్చిన తెన్నిపోయిన. తెలియకుండగ యున్నది. కన్నకెదుట ఉన్నది—అది రాకపోకలు లేనిది. సూ॥

5 ఎంతయెంతకు—నాద కెవ్వరు అలవడనియది లేనిది. నిత్య నిజముగ తెలిసినవారికి ఫలితమై యున్నది. సూ॥

6 నామరూపము లేనిది అదివాఙ్మనస్సులకుగానిది [illegible]ని ఉపచారవా క్రమ అవనిలో చెప్పబడ్డది। సూ।

7 అది అంగము లేనిది అది అవయవములేనిది। నిట్టలయై యున్నది—అది భయము—భ్రాంతులు లేనిది। సూ।

8 చాంచల్యము లేనిది—అది సత్యమై యున్నది। సాక్షాత్కా రించినది నిగుణభేదము లేనిది। సూ।

9 రత్నములను మీరినది—అది—మహారత్నమైయున్నది—దీనిమహిమను గనినవారికి మోక్షప్రదమై యున్నది। సూ।

10 రెండుజూచిన అచలము పరిపూర్ణమైయున్నది। వంత బుద్ధి విడచి మాయను ముందుగా నేయున్నది। సూ।

11 స్థిరముగను దీనిఁ గనకు జనన—మరణములున్నవి. గురుకరుణచే ఇది గనినమీదట జనన—మరణములు లేవివి। సూ।

33 తా। పరిపూర్ణము ఇట్లు వర్ణించబడుచున్నది గావున సంగ్రహమునందున్న పరిపూర్ణ మంత్రములను సదా ధ్యానించి మోక్షప్రాప్తి చెందుము.

84 (1) మొదటిపుష్పము—జీవహింస చేయకుండు వ్రతము.

(2) రెండవపుష్పము—ఇంద్రియనిగ్రహము అనగా. కర్మేంద్రియములను, జ్ఞానేంద్రియములను అవి యధేచ్ఛగా వ్యవహారములు చేయకుండగా పాపకార్యములకు పోకుండా [illegible].

(3) మూడవపుష్పము—పశ్చాత్తాపము. దుష్ట జంతువులను మిగుల భూతదయ పశ్చాత్తాపముగా నుండుట. అన్ని జంతువుల యందు కృపగలిగి బీద భిక్షకులకు అన్నపానాదుల నిడుట. దుర్గుణములను ప్రవహింపచేసేవారికి విక్రయించకుండుట. వాటిఫలి [illegible]ంచి వాటియందు ప్రేమాబుద్ధి కలుగుట పాపాత్ములగుదురు.

(4) నాలుగవపుష్పము—క్షమ యనగా శాంత [illegible]మాది

...కలుగుట, ప్రీతిగలిగియుండుట, క్షమించుట.

(5) అయిదవ పుష్పము—శాంతి—తాను చేసిన పాపములను మన్నింపుమని ఈశ్వరుని వేడుకొనుట.

(6) ఆరవ పుష్పము—తపస్సు—సదా బ్రహ్మ విచారము చేయుచుండుట—దేవోపాసన చేయుట.

(7) ఏడవపుష్పము—ధ్యానము—సదా బ్రహ్మమును మానసమున ధ్యానించుట.

(8) ఎనిమిదవ పుష్పము—సదా సత్యవాక్యము లాడుట—పక్షపాతములేక—తీర్పు చేయుట.

(9) తొమ్మిదవ పుష్పము—తల్లిదండ్రులను పూజించుట.

(10) పదవపుష్పము—గురువచనము మరవకుండుట.

(11) పదకొండవపుష్పము—ఏకపత్ని సదాచారిగా నుండుట.

(12) పన్నెండవ పుష్పము—సదా భర్తను పూజించుచు పతివ్రతాధర్మములను విడువకుండుట.

(13) పదమూడవ పుష్పము—పరుల ద్రవ్యము అపహరించకుండుట.

(14) పదునాలుగవ పుష్పము—సాధు సజ్జనుల భగవద్భక్తుల నింద చేయకుండుట.

(15) పదియేనవపుష్పము—కైపువస్తువులను నివర్తించుట.

(16) పదునారవపుష్పము—పరదార—పరపురుష గమనమును నివర్తించుట.

(17) పదియేడవ పుష్పము—అధిక నిద్రాహారములు నివర్తించుట.

(18) పదునెనిమిదవపుష్పము—పెద్దలనిందించకుండుట—పెద్దలన్నగా తెలిసినవారు—వయస్సు చేతగాక బుద్ధిమంతులు.

శ్లో॥ పూర్వజన్మకృతం పాపం। వ్యాధిరూపేణ బాధతే॥
తచ్ఛాంతిరౌషధైర్దానై। ర్జపహోమసురార్చనైః॥

తా॥ పూర్వజన్మమందు చేయబడిన పాపము ఆజన్మమందు రోగరూపమై బాధించునని యు— పరిహారము వ్యాధి అయినా మొదల నివర్తింపగాదనియు చెప్పబడుచున్నది. కావున పరిపూర్ణమును తెలిసికొనవలెను

1 శ్రీగిరిశిఖరదర్శనము చేయుజనంబుల పాపకర్మముల్,
రోగదరిద్రదుఃఖములు రూపిగ వశ్యము చేసి, మోక్షసం—
భోగము నొసంగి బ్రోతువని భోగిధరుండు ప్రతిజ్ఞచేయు—
జాతక నేల శంకరుని సన్నిధిజేరవె మూఢచిత్తమా॥

2 కాయము బలిమి యౌవనము కలిమియు సంపద తల్లిదండ్రుల్
ప్రియము సోదరుల్ మిగుల బాంధవవర్గము ఆప్తకోటి పు—
త్రాయువులపరిపంచములు గారడితంత్రము కల్లగాని తు—
మాయయనునమ్మరాదు పరమార్థము శివుడని నమ్మవె చిత్తమా

3 కామమతంబు పౌరుషము కామము క్రోధము లోభమోహ
క్రూరము మదము మత్సరము నీచవృత్తి దురాభిమాన
జాతగుణంబు తస్కరము చంచలబుద్ధి దురాశ తమక ము—
గోరకుయీవికారములు కూడవు పురహరు చేరుచిత్తమా॥

4 బొమికెలు మాంసఖండలును బొక్కలు ముదిగిన చొక్క—[illegible]
జిగజిగ లాడుర క్తమును, చీముదరాలు పురీష మూత్రము
అమరినట్టి బొమ్మ ఘనగౌరవమైన సువర్ణఘటంబుగాదు
[illegible] త్రిపురారిని గొల్చి తరించు చిత్తమా॥

5 మితముకొ కాయమంచు పరమేశ్వరు లక్షించిన కల్ల వార్త[illegible]
[illegible] వ్యర్థముగ కాలము పోకడ బెట్టి మత్త[illegible]
ర్తిని [illegible] మార్గముగానక పోయి [illegible]
గతి [illegible] చిత్తమా॥

6. కాలము వృథాపోవు గన కాలము మేలని తెలియదా మన
పెద్దవాక్యములను కలికాలము సంకటమైనందున నీ
కాలము సద్వినియోగము చేసి రాముని కొలుచు చిత్తమా!!

7 విద్యబుద్ధిజ్ఞానసంపన్నులయి వృత్తినిచేసి ధనంబు రాశిలో
కడబడబట్టలేక ధనము బాధపడక బహుప్రయాసచే
సంపాదించినద్రవ్యపుత్రధనవాంఛను తొలగించెంగనేల
అడుగడుగున గోవిందుని శివనాథుని గొల్చి తరించు చిత్తమా!!

8 స్నానసంధ్యతర్పణము సంధ్యవందనంబులు బ్రహ్మయజ్ఞము
గానము వేదశాస్త్రములు కావ్యపురాణము యోగసాధనల్
దానము యాగయోగములు ధర్మములు సత్యవ్రతంబులన్ని సు
జ్ఞానమ్ముసాటిరావు శివనాథుని గొల్చి తరించు చిత్తమా!!

9 ఎవ్వరు నీకు దిక్కు మరి యెవ్వరు నీ మొర యాలకించు వా
రెవ్వరు లేరు భాగ్యములు ఎవ్వరికి శ్రీమంతులెవ్వారు యిం
కెవ్వరు నీదు గోడు ఫలియింపగ జేసెడి బాంధవాళి వా
రెవ్వరు లేరు శివుడగతి యంచు దలంచు తరించు చిత్తమా!!

36 ఈపైని ఉదహరించిన యుపాసనములనుబట్టి గృహస్థబ్రహ్మచర్యముననుండి వృత్తిపనులు నెరవేర్చుకొంటూ హరిపూర్ణము నొందగలరు. ఇదవ వారివారి యిష్టానుభవముచొప్పున—(1) బ్రహ్మచర్యాశ్రమ (2) వానప్రస్థాశ్రమ (3) సన్యాసాశ్రమములు పొందవచ్చును.

37 ఈహరిపూర్ణబోధగొన్నవారు జనన—మరణరహితుల గుదురు.

38 ఈగ్రంథమునందలి సారాంశమును గ్రోలిన చిన్న—పెద్దలు అంత్యకాలమున మోక్షము నొందుదురు. ఈభూమియందు ఉన్నంతకాలము కీర్తివహించి సుఖపడుదురు.

హరిపూర్ణబోధ సంపూర్ణము.